ముని భావ బోధిని

MOHAN PUBLICATIONS
Mohanpublication.com
Granthanidhi.blogspot.in



ఓం తత్సత్.

శ్లో- దంతులూర్యన్వయ క్షీరవారిరాశి హిమాంశునా।
నారాయణగజపతిరాజ్ఞేయం రచితా ముదా।
ఆహ్నికాచారవిషయా చతుర్వర్గ ఫలప్రదా।
మన్వాదిస్మృతివిఖ్యాత శాస్త్రసారేణ యోజితా।
సంబోధినీ సత్క్రియాణాం మునిభావసుబోధినీ।
తద్రాజవర్యా దత్తస్వాతంత్ర్యం పరిగృహ్ణతః।
విన్నకోట్యన్వయోత్పన్న నరసింహాఖ్యశ్రేష్ఠినః।
శారదాముకుటాఖ్యాయాం మమ వైశాఖపట్టణే।
శ్రీముద్రాక్షరశాలాయాం జయనామకవత్సరే।
మాఘమాసి సితే పక్షే ద్వితీయాభానువాసరే।
వెంపరాలాన్వయోద్భూత శ్రీజగన్నాథశాస్త్రిణా।
సమ్యక్సంశోధయిత్వావై ధీమతా బుధసేవినా।
సుష్ఠు ముద్రాపయిత్వేషు ప్రచురీక్రియతే మయా॥

శ్రీమన్నారాయణపూర్ణమణిపుత్రులును
శ్రీబుచ్చివేంకయాంబా గర్భశుక్తి ముక్తామణులునగు
శ్రీదంతులూరి నారాయణగజపతి రాజశిరోమణులచేత
మన్వాది ధర్మశాస్త్రములనుండియు, తదితరగ్రంథములనుండియు
ఆహ్నికాచారాద్యశేషవిశేషంబుల సంగ్రహించి
తత్తద్గ్రంథాసిత శ్లోకవాక్యంబులకు తెలుగుపదంబుల స్ఫుటతరంబగు
భావంబులం దెలిపి రచింపబడిన

ముని భావ బోధిని

౧. తద్రాజశిరోమణులవలన స్వాతంత్ర్యమును పొందిన
విన్నకోట అప్పల నరసింహులుగారిచేత
స్వకీయ శ్రీశారదాముకుట ముద్రాక్షరశాలలో
ముద్రింపించి ప్రచురింపబడియె.

VIZAGAPATAM:
Printed by A. VENKATAREDDI, at the S. S. M. Press. 27-1-95

మునిభావబోధిని ప్రథమాధ్యాయము విషయసూచిక.

ఉపోద్ఘాతము.

ఈగ్రంథము, శ్రుతాధ్యయనసంపన్నులకును, వేదాంతులకును, భోగరాగాదులయందాసక్తిగలవారికిని, కృషివాణిజ్యాదికార్యములయందభిరుచిగలవారికిని, ఐహికాముష్మికములను గోరువారికిని, శరీరారోగ్యాది సంరక్షణలయందపేక్షగలవారికిని, గృహారామాదిసమస్తస్థితుల నభివృద్ధిచేయుటయందు వేడుకగలవారికిని, పండితులు పామరులు మొదలగు ప్రపంచమందలి సర్వజనులకు నావశ్యకంబైన ప్రతియంశము నితరగ్రంథాపేక్షలేకుండ మన్వాద్యష్టాదశ ధర్మశాస్త్రములనుండియు, సష్టాదశపురాణేతిహాసాదులనుండియు, చరకసుశ్రుత చాహటాది వైద్యగ్రంథములనుండియు, నానావిధ జ్యోతిష గ్రంథములనుండియు నింకననేకేతర గ్రంథములనుండియు మిగులశ్రద్ధతోను జాగ్రతతోను సంగ్రహింపబడినశ్లోకంబులకును వాక్యంబులకును మృదుశైలితో బాలబోధకంబగునటుల తెలుగుటీక జేర్చి శ్రీదంతులూరి నారాయణ గజపతి రాజశేఖరులచే రచియించి మొదటముద్రింపించి ప్రచురింపంబడినది.

ఇదిపైని వివరించినప్రకారమనేకోపయుక్తాంశంబులుండుటచే మొదటి కూర్పు పుస్తకములన్నియు నచిరకాలములో విక్రయమయినవి.

పిదప నీగ్రంథమందత్యాసక్తిగలవారనేకులు పదేపదేకోరగా నీగ్రంథకర్తలగు నారాజశ్రేష్ఠు లితరవ్యాపారములచేత తిరిగి ముద్రింపించుటకు నవకాశములేకయును మాకృతముగనైనయెడల గ్రంథము జగద్విశ్రాంతిగ ప్రచురమగునని యెంచి మాయందలి దయచేత నేతద్గ్రంథస్వాతంత్ర్యమును మాకొసగినందున మేమదిగైకొని సంతసముతో రెండవపర్యాయము విషయసూచికా సహితంబుగ లేఖక ప్రమాదజనితదోషంబు లపనోదింపించి ముద్రింపించి ప్రచురించడమైనది.

దీనివెల అంచెకూలిసహా రు 3-0-0 లు.

పిన్నకోట అప్పలనరసింహులు,
శ్రీశారదామకుట ముద్రాక్షరశాల ప్రొప్రయిటరు.

శ్రీ గ ణే శా య న మః.

———(౦)———

శ్రీ ర స్తు.

———

ము ని భా వ బో ధి నీ.

———(ూ)———

యేనేదం నిర్మితం విశ్వం తద్విశ్వముపజీవితుం । అంతఃప్రవిష్టశ్చాస్తా యస్సవిష్ణుశ్శరణం మమ॥ * * * * *

ఎవనిచే నీపరిదృశ్యమానప్రపంచము నిర్మించబడినదో ఆజగత్తును బ్రవర్తింపజేయుట కంతర్యామియగుచు నెవడునియామకుడై యుండెనో, అట్టివ్యాపకుడగువాడు నాకు రక్షకుడని గ్రంథకర్త యనును.

ధర్మశాస్త్రార్థ సంఘాతవిమర్దవిశదీకృతం । యస్యచేతో విధిసతీ వినోదము కురాయతే॥ సోయంనారాయణగజపతి రాణ్మునిభావబోధినీంధర్మ్యాం। యశసేఽదధాత్యేతాం బహుమునికృత శాస్త్రపద్ధతిం దృష్ట్వా॥

ధర్మశాస్త్రార్థ శాస్త్రములయొక్క సంఘర్షణముచేత నిర్మలముగ జేయబడినదై యెవనిచిత్తముసరస్వతికి విలాసార్థమగు సద్దమువలె నుండునో, అట్టి నారాయణగజపతిరాజు, ధర్మము నెడబాయకుండునటుల మునిభావబోధినియను గ్రంథమును, ఋషులచే జేయబడిన శాస్త్రమార్గమునుజూచి, తనకు కీర్తిని శాశ్వతముగ నుంచుటకు రచించుచుండెను.

పృథువిరచితమేతద్ధర్మశాస్త్రం మునీంద్రైస్తదను లఘుమయేదంతత్ప్రదిష్టార్థమేవ। కృతమిహహి సహేతుజ్ఞాపకం నోక్తపూర్వం యది నసదిదముక్తం సజ్జనైః క్షమ్యతాం తత్ ॥

మునులచేతను విస్తృతముగ ధర్మశాస్త్రములురచించబడెను. వారిమతములననుసరించి సంగ్రహముగ పూర్వమందనుక్తమైన హేతువులనునాచే జెప్పబడెనట్టి యుక్తులలో నయుక్తముండిన నది సత్పురుషులచే క్షమించబడుగావుత.

ఇహఖలు పాణినామాయురారోగ్యైశ్వర్యాది ప్రాపణాయనిష్కామనయానిత్యనైమిత్తిక కర్మాచరణేన దురితక్షయద్వారాజ్ఞానినః కర్తుం మోక్ష

సామ్రాజ్యం ప్రాపయితుంచ సర్వజ్ఞాస్సకల నిగమాగమ శాస్త్రజ్ఞా స్త్రికాల జ్ఞాస్సకల కళావిదో మునయః పరమకారుణికా జగత్ప్రవృత్త యే ధర్మాననూచు రితివదామః ప్రత్యక్షాగమానుమానైః ॥

ప్రాణులకాయురారోగ్యైశ్వర్యములనొందించుటకును, విధిచోదితుడై పరమేశ్వరారాధన బుద్ధిచేతను సంధ్యాపంచయజ్ఞాది నిత్యకర్మములను వ్రతపూజాదినైమిత్తిక కర్మములను, జేయుటచేత పాపనివర్తనపూర్వకముగా జ్ఞానవంతులను జేసి, మోక్షరూపపూజ్యరాజ్యమునొందించుటకు, సర్వనిగమాగమములను దెలసినవారలగుటచే, సర్వజ్ఞులు, భూతభవిష్యద్వర్తమానములను దెలసినవారలు, సకలవిద్యావేత్తలతిదయాళులు, మననశీలురగు ఋషులచే నీప్రపంచమును నడపించుటకు నిశ్చయముగా ధర్మములు జెప్పబడెనని ప్రత్యక్షశబ్దప్రమాణోక్తులచేత నీగ్రంథమందున జెప్పుచున్నారము.

అథజీవాత్మా నిరూప్యతే.

పృథివ్యాది మహాభూతాని సత్యాని ప్రమాణగమ్యత్వాత్తథాత్మాపి సత్యఇతి సూక్ష్మదృష్టయోమన్యంతే । అన్యథా యది బుద్ధీంద్రియవ్యతిరిక్తో జ్ఞాతాధునః సస్యాత్ । తర్హ్యేకేన నేత్రేంద్రియేణ దృష్టం నస్త్వితరేణ స్పర్శనేంద్రియేణ కో విజానాతి । యమహ మద్రాక్షం తమహం స్పృశామీతి తథా కస్యచిత్పురుషస్య వాచం పూర్వం శ్రుత్వా పునశ్శ్రావయమాణాం వాచం తస్య వాగియమితి తత్ప్రత్యభిజానాతి । తస్మాజ్జ్ఞానేంద్రియవ్యతిరిక్తోజ్ఞాతా నిశ్చిత ఇతి సిద్ధం । ఉత । యద్యాత్మా ధ్రువో నస్యాత్తర్హ్యనుభూతార్థగమ్యాస్మృతిః పూర్వానుభవభావిత సంస్కారోద్బోధ నిబంధనాకస్య భవేన్నహ్యన్యేన దృష్టేవస్తున్యన్యస్య స్మృతిరుపపద్యతే । తథాకస్స్వస్వజ్ఞానస్య కారకః । నహీంద్రియాణా ముపరతవ్యాపారాణాం తత్కారకత్వం । తథాహ మేవాభిజనత్వాది సంపన్న ఇత్యేవం విధానుసంధాన ప్రత్యయః కస్యభవతి । స్థిరాత్మవ్యతిరిక్తస్య తథా శబ్దస్పర్శాది విషయోపభోగ సిద్ధ్యర్థముద్యోగం మనోవాక్కాయైః కః కుర్యాత్తస్మాదపి బుద్ధీంద్రియ వ్యతిరిక్తాత్మాస్థితః । అపిచ మమేదంశరీరమిత్యాది దేహాతిరిక్తాత్మానుభవైఃజన్మమరణాభ్యాంజన్మాంతరానుష్ఠిత ధర్మనియతాభ్యాం దేహాతిరిక్తాత్మానుమానంజన్మాంతరగతకర్మానుష్ఠాతృనియతతయా తథాగమనాగమనాభ్యాంజ్ఞానేచ్ఛాప్రయత్నాధారనియతాభ్యామపి భౌతికదేహాతిరిక్తాత్మానుమానంతథాశుభకర్మానుష్ఠానా శుభకర్మపరిత్యాగైశ్చ జ్ఞాననియతైర్దేహాతిరిక్తాత్మానుమానం భూతకం

పశకునజ్ఞానగ్రహాదిసంయోగజఫలైశ్చ నక్షత్రసంచారజాగరావస్థాజన్యసచ్చిద్రాదిత్యాదిదర్శనైశ్చ స్వప్నజైః ఖరవరాహాదియుక్తరథారోహణాది జ్ఞానైశ్చ సాక్షాత్పరంపరయావా ఆత్మనోద్యోతకాని దృశ్యంతే తస్మాదస్తి దేహాతిరిక్త ఆత్మేతి సిద్ధం॥

ఈపైని జీవాత్మను నిరూపింతుము.

భూమిమొదలైనమహాభూతపంచకము సత్యము- ప్రమాణముచేత నగపడుటవలన ఆలాగుననే ఆత్మయును సత్యమని సూక్ష్మదృష్టిగలవారలు తెలచవలెను. ఆలాగునగానుండిన బుద్ధీంద్రియములకంటె వేరైన జ్ఞాత లేకపోవును- అయితే ఒకటియగు నేత్రేంద్రియముచే జూడబడిన వస్తువితరమగు స్పర్శేంద్రియముచేత నెవడు తెలిసికొనును- ఎవడు నాచే జూడబడినాడో వాడు స్పృశింపబడినాడనియును ఆలాగుననే పూర్వమొక పురుషునిమాట విని కాలాంతరమందున తిరుగ విను నామాటను మునుపటి వినినవానిగా తెలిసికొనును గనుకను జ్ఞానేంద్రియాదులకు వ్యతిరిక్తుడగు జ్ఞాత నిత్యుడని చెప్పగలము. ఇంతియెకాదు ఒకవేళ ఆత్మ నిత్యుడు గానట్లైతే అనుభూతమగు ప్రయోజనమును గోచరించు స్మృతి పూర్వమనుభవించుటచేత నూహింపబడిన వాసనచేతను స్ఫురించడముయొక్క- సంబంధమెవ్వరికయ్యెను. ఇతరునిచేత జూడబడిన వస్తువునందు మరియొకనికతిశార్థముల గోచరించిన జ్ఞానము సంభవించదు. ఆప్రకారముగానే స్వప్నవిషయజ్ఞానమును బుట్టించువాడెవడు- వ్యాపారశూన్యమైన చక్షురాదీంద్రియములకు స్వప్నమును బుట్టించుట సంభవించదు- నేనే కులము ధనము గలుగువాడనను అనుసంధానజ్ఞానమెవనికవుచున్నది. నిత్యుడగు నాత్మకంటె వేరగు నెవనికి శబ్దస్పర్శాద్యనుభవసిద్ధికొరకు ప్రయత్నము మనోవాక్కాయకర్మములచే నెవడొనర్చును- ఈ హేతువులవలనను బుద్ధీంద్రియములకంటెను వేరైన ఆత్మ గలదు- భౌతిక దేహము లింద్రియములు బుద్ధి మొదలగునవియాత్మ కాదని- అణుస్వరూపము, స్వల్పము కానిది, కురచ కానిది, హస్తపాదములు లేనిది యాత్మయని వేదప్రమాణములచేతను ఇది నాశరీరమను మొదలగు దేహముకంటె వేరైన ఆత్మానుభవములచేతను జన్మాంతరమందు చెయ్యబడిన ధర్మము నియామకముగాగలిగిన జన్మమరణముల వలన దేహాతిరిక్తాత్మానుమానము జన్మాంతరమును బొందినట్టువంటి కర్మను జేయుటకు నియామకమగుటచేత నాప్రకారముగానే జ్ఞానము ఇచ్ఛ ప్రయత్నమాధారముగాగల గమనాగమనములచేతను పృథివ్యాదిభూతవికారమైన దే

హముకంటె వేరగువాడాత్మయని యనుమానము. * * *

ఆ ప్రకారముగానే జ్ఞానముచేత నియమించబడిన శుభకర్మముల నాచరించుటయు నశుభకర్మముల బరిత్యజించుటచేతను దేహముకంటె భిన్నమైన ఆత్మానుమానము- భూకంపము శుభాశుభసూచక శకునజ్ఞానము- శుభారిష్టగ్రహముల సంయోగవియోగములవలనగలుగు ఫలములచేతను నక్షత్రగమనములవలన వచ్చెడి యనిష్టము నిష్టమును జాగ్రదవస్థలయందుత్పన్నముల య్యెడి ఛిద్రయుక్తమైన సూర్యదర్శనముచేతను స్వప్నమందునబుట్టు గర్భభవరాహాదులను బాన్పిన యరదమందధివసించిన జ్ఞానముచేతను స్వతహా లేక పరంపరచేతనైనను ఆత్మయొక్క స్థితిని సూచనజేసినవియై చూడబడుచున్నవి గనుక దేహాతిరిక్తుడును సర్వవ్యాపియునగు నాత్మ కలడని స్పష్టము.

హతం జ్ఞానం క్రియాహీనం హతాస్త్వజ్ఞానతః క్రియాః । అపశ్యన్నంధకోదగ్ధః పశ్యన్నపిచ పంగుకః ॥

ఆచరణకు దేకుండిన తెలివియును, తెలివిలేక జేసినదియును వ్యర్థము. చూడక గుడ్డివాడును, చూచి నడువలేక కుంటివాడును గాలునింటిమంటచే మంటినంటును.

అథాతో ధర్మం వ్యాఖ్యాస్యామః

ఇదం ధర్మలక్షణమసూత్రయత్। చోదనాలక్షణార్థో ధర్మ ఇత్యుభయం చోదనయా లక్ష్యత ఇతి జైమినిః॥ శ్రేయస్సాధనం ధర్మః ప్రత్యవాయసాధనమధర్మ ఇతి సూతార్థః॥ తత్ర ధర్మోద్వివిధః పరోఽపరశ్చ। అత్ర పరమధర్మో నిరూప్యతే। ఆత్మజ్ఞానమేవ పరమధర్మః। తదుక్తం యోగీశ్వరేణ॥ అయంతు పరమో ధర్మో యద్యోగేనాత్మదర్శనమితి॥

ఆత్మసద్భావే కింప్రమాణమితిచేత్తన్నిరూప్యతే। తథాచ శ్రుతిః॥ యతోవా ఇమాని భూతాని జాయంతే। యేన జాతాని జీవంతి। యత్ప్రయంత్యభిసంవిశంతి। తద్విజిజ్ఞాసస్వ। తద్బ్రహ్మేతి॥ 'జగదుత్పత్తిస్థితిలయోపాదానత్వం బ్రహ్మణో లక్షణం॥ ఏతదాత్మలక్షణమనుమానసిద్ధమపి॥

నిర్విఘ్నపరిసమాప్తికొరకు మంగళాచరణమొనర్చి గ్రంథారంభప్రయోజనమును జెప్పి యనంతరము ధర్మమునుం బల్కుదుము.

శ్రేయస్సాధనము ధర్మమనియు, ప్రత్యవాయజనకమగునది యధర్మమనియును జైమినిసూత్రము.

ధర్మము పరమనియు నపరమనియు రెండు విధములు. ఈపైని పరమధర్మము నిరూపింపబడును. ఆత్మను తెలిసికొనుటయే పరమధర్మము. యాజ్ఞవల్క్యర్షి యుపాయముగా నాత్మను దర్శించుటయే పరమధర్మమనిబల్కెను.

ఈ ప్రపంచనిర్మాణపాలన లయములకు కారణమగుటయే బ్రహ్మలక్షణమని శ్రుతి.

అట్టిబ్రహ్మమును బొందించుటకు హేతువగు నాత్మజ్ఞానమే స్వరూపముగాగలది పరమధర్మము. ఈఆత్మలక్షణము శబ్దప్రమాణముగాక ననుమానసిద్ధమును.

నను ఆత్మనః ప్రకాశాదేతజ్జగత్కథముత్పన్నమిత్యాకాంక్షాయామాహ యథాహి కుంభకారః చక్రమృత్తికాదికం కరణజాతం స్వీకృత్య కరక శరావాదికం నానావిధం ద్రవ్యజాతం రచయతి యథా వా వర్ధకి ర్వాసమృత్యాద్యైః పరస్పరసాపేక్షైః సాధనైః గృహాదికం కార్యం కరోతి। యథా వా స్వర్ణకారకః కేవలం హేమసాధనాయ కటకమకుటాదికార్య ముత్పాదయతి। యథా వా కీటవిశేషో నిజలాలాభి ర్నిర్మితమాత్మబంధనం కోశాఖ్య మారభతే। తథాత్మాపి పృథివ్యాదీని సాధనాని పరస్పరసాపేక్షాణి తథాకరణానిచ శ్రోత్రాదీని స్వీకృత్య అస్మిన్ సంసారే నానుతాసు సురాదియోనిషు స్వయమేవాత్మానం స్వకర్మబంధబద్ధం కరోతి తథా సృజతి॥

యద్వాపి - ఈశ్వరః స్వరూపేణ సర్వజ్ఞానానంద లక్షణః స్వధావ్యావిద్యాసమావేశవశాన్మోహరాగాదిభావై రనుభూయమానో నానాహీనయోనిజననసాధనం మానసాదిత్రివిధం కర్మనిచయ మాచరతి తేనచాంత్యాదిహీనయోనిషూత్పద్యతే ॥తథాచమనుః॥ పరద్రవ్యేష్వభిధ్యానంమనసానిష్టచింతనం। వితథాభినివేశశ్చ త్రివిధంకర్మ మానసం। పారుష్యమనృతంచైవ పైశున్యంచాపిసర్వశః। అసంబద్ధప్రలాపశ్చ వాఙ్మయం స్యాచ్చతుర్విధం। అదత్తానాముపాదానం హింసాచైవావిధానతః। పరదారోపసేవాచ శారీరంత్రివిధంస్మృతం। మానసం మనసైవాయముపభుంక్తే శుభాశుభం। వాచావాచాకృతంకర్మ కాయేనైవచ కాయికం। శరీరజైఃకర్మదోషైర్యాతిస్థావరతాంనరః। వాచికైఃపక్షిమృగతాం మానసైరంత్యజాతితాం। వాగ్దండోథ మనోదండః కాయదండస్తథైవచ। యస్యైతేనిహితాబుద్ధౌ త్రిదండీతిసఉచ్యతే॥ త్రిదండమేతన్నిక్షిప్య సర్వభూతేషుమానవః। కామక్రోధౌతు సంయమ్య తతస్సిద్ధింనియచ్ఛతీతి॥

ఆత్మవలన సకలమగునీజగమేరీతిని బుట్టినదని శంకించుకొని బల్కుచున్నారము.

కుమ్మరి మన్ను, చక్రము మొదలగు పరికరములను బరిగ్రహించి నానావిధమ్ములగు పాత్రల నెట్లు రచించునో, ఒడ్డరి గడ్డి, కర్రలు, మృత్తిక మొదలగు నన్యోన్యాపేక్ష గలవాటిచేతను గృహనిర్మాణ మెట్లొనర్చునో, బంగరు పనివాడొక బంగారమును మాత్రమే గ్రహించి కడియము కిరీటము మొదలగు నలంకారకార్యముల నెట్లు బుట్టించుచున్నాడో, కీటవిశేష మెట్లుటునిటులకదలకనుండ దనదొంగచే నారంభించినకోశమును దనబంధమును జేయునో ఆరీతి నాత్మయును నన్యోన్యాపేక్షితములగు పృథివ్యాదిసాధనములను శ్రోత్రాదీంద్రియములను స్వీకరించి యీసంసారమందాయా సురనరాదియోనులందు తానే దనకర్మబంధమువలనబద్ధుడై శరీరమును సృజించుకొనును. ఆలోచించగా నీశ్వరుడు సర్వజ్ఞానానందస్వరూపుడైనప్పటికిని మాయాగమావేశములన మోహరాగాదిచేష్టలచేతను ధరిస్యపుడై యనేకవిధములైన హీనయోనులందు జనించుటకు కారణమైన మనోవాక్కాయకర్మములను జేయుచున్నాడు. పరద్రవ్యాభిలాష, ఇతరులకనిష్టచింతనము, దేహాత్మభ్రమయు, నీమూడువిధములగు మానసకర్మయును పరుషము, అనృతము, కొండెము, వ్యర్థప్రలాపము యీనాలుగువిధములగు వాగ్వ్యాపారమును- దొంగలించుట, వేదచోదితముగానిహింస, పరదారాగమనము యీమూడువిధములగు శారీరకర్మములు- నీయడుగున వివరించురీతి ననగా, మానసికకర్మము మనస్సుచేతను, వాక్కృతము వాగ్వ్యాపారముచేతను, శారీరము శరీరముచేతను శుభాశుభములను దేహియనుభవించును. శరీరముచే జేయబడు కర్మలచేతను స్థావరత్వమును, వాచకముచేతను పక్షిమృగత్వమును, మానసికముచేత సంత్యజత్వమును నరుడొందును.

వాగ్దండమనోదండ కాయదండములనగా, సత్యప్రియవచనశీలతయును, అసత్యసంకల్పశూన్యతయును, నిషిద్ధవ్యాపార రాహిత్యమేవని బుద్ధియందుండు నట్టివాడు త్రిదండియనంబడును. త్రిదండమును సర్వభూతములకు నుపచరించునటుల జేసి యనగా మనోవాక్కాయదమనమును జేసి క్రోధనియమనమొనర్చి, మోక్షసిద్ధినాబరిశుద్ధుడొందగలడని మనువచనములు.

నను ప్రాకృతికప్రళయసమయే మహదాద్యఖిల వికారనాశే కర్మణో నాశాత్కథం తన్నిబంధనః ప్రథమపిండపరిగ్రహ ఇత్యాశంకాయాం బ్రూ-

మః । మనోహంకారౌ సంసరణహేతుభూతో దోషరాశిశ్చ । కర్మఫలం లింగాత్మకం శరీరంచ బ్రహ్మసాక్షాత్కారం వినా నముచ్యతే । అతః బ్రహ్మసాక్షాత్కారాదయమాత్మా ముచ్యతే॥

ప్రాకృతిక ప్రళయ సమయమున మహదాది సకల వికారములకును వినాశము గలుగుచుండగా కర్మములకును నాశము గలుగుచునున్నవి. ప్రథమపిండపరిగ్రహమునకట్టి కర్మములు లేకున్ననెట్లు మొదటిపిండ పరిగ్రహము గుచున్నదని శంకించుకొని జెప్పుచున్నారము.

మనోహంకారములు, సంసరణకు కారణమైన దోషరాశియు, కర్మఫలమైన లింగశరీరము బ్రహ్మసాక్షాత్కారము లేకుండిన విడువబడవు.

ననుప్రాగ్విషయజ్ఞానస్యాప్యాత్మప్రకాశత్వాత్తస్యచ స్వతస్సిద్ధిత్వాన్నానుపలంభో యుక్త ఇత్యాశంక్య యోగీశ్వరేణోక్తం॥ మలినోహి యథాదర్శో రూపాలోకస్య నక్షమః। తథావిపక్వకరణ ఆత్మజ్ఞానస్య నక్షమః। కటూర్వ్వారాయథాపక్వా మధురస్సన్రసోపిసన్। ప్రాప్యతే హ్యాత్మని తథా నాపక్వకరణేజ్ఞతా। సర్వాశ్రయాన్నిజేదేహే దేహీవిందతివేదనాం। యోగముక్తశ్చ సర్వాసాం యోనచాప్నోతి వేదనాం॥ యఃపునర్దేహీ దేహాభిమానయుక్తః సనర్వాత్మికా మాధ్యాత్మికాది రూపాం వేదనాం స్వకర్మార్జితఏవ దేహే ప్రాప్నోతి । దేహాంతరంగత భోగాయతనారంభాదృష్ట వైలక్షణ్యాదేవ యస్తుయోగీముక్తో ముక్తాహంకారాదిః సకలక్షేత్రజ్ఞగతానాం సుఖదుఃఖాది సంవిదాం వేత్తా భవతి పరిపక్వకరణత్వాత్॥

ప్రాగ్జన్మజ్ఞాన మాత్మను ప్రకాశింపజేసెదవుటవలన నది స్వతస్సిద్ధమైనందువలన, నిందయుక్తముకాదని శంకించుకొని యోగీశ్వరుని చేతను జెప్పబడినది.

మలినమగునద్దములో రూపమును జూచుటకుపయోగించదు. ఆలాగుననే ఇంద్రియజయము లేనివాడు ఆత్మజ్ఞానమునకసమర్థుడు. చేదుదోసకాయయందు మధురరసము మొదటనుండును గాని పండనిది మధురరసముగపడదు. ఆలాగుననే ఆత్మయందు అపక్వేంద్రియుడగుటవలన నజ్ఞానుడై యుండును. వాడు దేహాభిమానయుక్తుడై ఆధ్యాత్మికాది రూపమైన నానావిధపీడను దనప్రాగ్జన్మకర్మచే నార్జించబడిన యాదేహమందుననే బొందును. దేహాంతరమును బొందినటువంటి సుఖదుఃఖములకు సాధనమైన శరీరమునకు జనక

మైన యదృష్టవిశేషమువలన విడువబడిన యహంకారముగల ముక్తుడైన యోగిచేతే గుణస్థజీవులను బొందినట్టి సుఖదుఃఖాది జ్ఞానమును, పరిపక్వమైన ఇంద్రియములు గలవాడౌటవలన జ్ఞానము గలవాడగును.

నన్వేకస్మిన్నాత్మని దేవమనుష్యాది శరీరేషు భేదప్రత్యయోనఘటత ఇత్యాశంక్య వదామః॥

యద్వైకమేవ వియత్కూపకుంభాద్యుపాధిభేదం నానేవానుభూయతే। యథావైకో విభాకరో విభిన్నేష్వూదకభాజనేషు కరక మణిక మల్లికాదిషు నానేవానుభూయతే। తద్వైకో హ్యాత్మా అంతఃకరణోపాధిభేదేన నానా ప్రతీయతే। కించాత్మనస్సర్వాత్మకత్వదర్శనేన రాగద్వేషాభావా దధర్మనివృత్తిరూపం దృష్టఫలంచ దృశ్యతే॥ సర్వమాత్మని సంపశ్యన్నాధర్మే కురుతే మన ఇతి మనుః।

ఒకడగునాత్మయందు దేవమనుష్యాది శరీరభేదజ్ఞానము సంభవించదని శంకించుకొని బల్కెదము. ఒకటియైన యాకాశము, నుయ్యి, కుండ మొదలగు నుపాధిభేదమందనేకాకాశములవలె నగుపడుటకును, సూర్యుడొకడే నానావిధములైన కమండలము, కాగు, మండిగ మొదలగు జలపూరిత పాత్రలందనేక సూర్యులవలె గోచరుడగునో ఆప్రకారముగా నొకడగు నాత్మయంతఃకరణోపాధి భేదములవలన ననేకాత్మలుగా ప్రతీయమానమగును- సకలమాత్మగా చూచుటచే సమతగలిగి యధర్మమును జేయకుండును గాన దీనిచే దృష్టఫలంబును గనబడుచున్నదని మనువు.

చతుర్వింశతితత్వాని క్షేత్రమితి పంచవింశకోజీవః క్షేత్రజ్ఞ ఇతి యోగీశ్వరేణోక్తం ॥తద్యథా॥ బుద్ధీంద్రియాణి సార్థాని మనః కర్మేంద్రియాణిచ। అహంకారశ్చ బుద్ధిశ్చ పృధివ్యాదీనిచైవహి। అవ్యక్తమాత్మా క్షేత్రజ్ఞః క్షేత్రస్యాస్య నిగద్యత ఇతి॥

ఇరువది నాలుగు తత్వములు క్షేత్రమనియు నిరువదైదవవాడు జీవుడు క్షేత్రజ్ఞుడనియును యోగీశ్వరునిచేతను జెప్పబడెను. అది యెటులనిన, త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణములైదును జ్ఞానేంద్రియములు. వాటివిషయములగు శబ్దస్పర్శ రూపరస గంధములైదు మనంబొకటి వాక్పాణి పాదపాయూపస్థలైదు కర్మేంద్రియములు. అహంకారము, బుద్ధియును, రెండు-పృథివ్యాపస్తేజో వాయ్వాకాశములైదు, నవ్యక్త మొకటి- యీ యిరువదినాలుగును క్షేత్రమనబడును. క్షేత్రజ్ఞుడిరువదైదవవాడు.

నను దేహేంద్రియవ్యతిరిక్తాత్మసద్భావేసత్యాధిభౌతికాధ్యాత్మికాధిదైవికదుఃఖమనుభవామీతి పురుషః కథమన్యతే। వస్తుతోపి తథైవదుఃఖం సుఖంచానుభూతఇవ దృశ్యతేచ తస్మాదస్మాద్దేహాద్వ్యతిరిక్తః క్షేత్రజ్ఞఇతి కథంమన్యామహే ఇత్యాశంక్యవదామః॥

సత్యజ్ఞాననిర్మలనిర్వాణమయోప్యాత్మా సుఖదుఃఖాజ్ఞానాదయోధర్మాః ప్రకృతివికృతయఏవ యథా స్థాల్యగ్నిసంపర్కాత్తద్గతోదకస్యశబ్దోద్రేకాదయోధర్మాస్సృశ్యంతే। తద్వత్ప్రకృతిసంసర్గాదహంభావాదిదూషితః ప్రాకృతాన్ధర్మాన్భజతివభాతి। అవ్యయస్సపురుషో గగనేభ్రఇవ నిర్లేపశ్శరీరే తిష్ఠతీత్యవగంతవ్యం॥

తథాచ శ్రీవిష్ణుపురాణే॥ నిర్వాణమయఏవాయమాత్మాజ్ఞానమయోఽమలః। దుఃఖాజ్ఞానమయాధర్మాః ప్రకృతేస్తేతు నాత్మనః। జలస్య నాగ్నిసంసర్గస్థాలీసంగాత్తథాపిహి। శబ్దోద్రేకాదికాన్ధర్మాన్సంకరోతి యథానృప। తథాత్మా ప్రకృతేస్సంగాదహంమానాదిదూషితః। భజతే ప్రాకృతాన్ధర్మానన్యస్తేభ్యోహిసోఽవ్యయ ఇతి॥

దేహేంద్రియములకంటె వేఱైనవాడాత్మయైనట్లైతే భూతములు నిమిత్తముగా జేసికొనువచ్చునది యాధిభౌతికమనబడు ననగా వ్యాఘ్రములు మొదలగువాటివలన గలుగు దుఃఖము. ఆత్మను దేహాదికమును నిమిత్తముగ జేసికొనివచ్చేదాధ్యాత్మికము. రోగాదులను, కామక్రోధాదులను, కేవలము దైవమునే నిమిత్తముగా జేసికొనివచ్చేది యాధిదైవికము. శీత వాతాదులచే బుట్టినవి. ఈదుఃఖములననుభవించుచున్నాడనని పురుషుడేలతలచును. నిజముగా సుఖదుఃఖములననుభవించువానివలె గనబడుచున్నాడు. గాననీదేహముకంటె వేఱైనవాడు క్షేత్రజ్ఞుడని మేమెటులదలచెద మీలాగునశంకించుకొని జెప్పుచున్నారము.

సత్యజ్ఞాన నిర్మలకైవల్యస్వరూపుడాత్మ. సుఖదుఃఖాదిధర్మములు మాయాకార్యములు స్థాలికగ్నిసంపర్కము గలుగుటచేతను దానియందుండు నుదకమునకు పొంగుట, కాగుటచే బుట్టుశబ్దము మొదలగు ధర్మములెటులగ పడుచున్నవో, అటువలెనే ప్రకృతిసంబంధమువలన యహంకారమమకారముల చేతను దూషితుడై మాయాజనితకృత్యములను బొందుచు నున్నవాడువలె నుండును. నిత్యుడగు నాపురుషుడు, ఆకాశమందు మేఘునివలె నిర్లిప్తుడై శరీర

ముందుండునిందువిషయమై వ్రాసిన విష్ణుపురాణ వచనములనఁ జూడుఁడు.

అపిచ నను జాగ్రదవస్థాయామనుభూత శీతోష్ణాదిరూప సుఖదుఃఖాదికంచానుభూత నదనదీ పురపల్లీ పర్వత సురనర నగసర్పమృగ కీట పక్ష్యాద్యఖిల జీవకోటీశ్చ, బాల్య యౌవన వృద్ధత్వాద్యవస్థాశ్చ, స్వర్గనరకాద్యనుభూతీశ్చ, కథం విస్మృత్యేంద్ర జాలికావస్థావద్భ్రుదయే ధారయామ ఇతిచే ద్బ్రూమః యథాస్వప్నానుభూత పూజ్యరాజ్య లలిత వనితాస్రక్చందనాద్యఖిలభోగ్యాని జాగ్రద్వేళాయామసత్ప్రతీతి రేతదితి మన్యామహే తద్వద్బ్రహ్మమాత్రధిషణావస్థాయామేతజ్జాగ్రదపి సర్వం మనఃపరిణామ ఏవ॥ తథాచ శ్రీవిష్ణుపురాణే॥ మనఃప్రీతికరస్స్వర్గో నరకస్తద్విపర్యయః। నరకస్వర్గసంజ్ఞే వై పాపపుణ్యే ద్విజోత్తమ। వస్త్వేకమేవ దుఃఖాయ సుఖాయేర్ష్యోద్భవాయ చ। కోపాయచ యతస్తస్మాద్వస్తువస్త్వాత్మకం కుతః। తదేవప్రీతయే భూత్వా పునర్దుఃఖాయజాయతే। తదేవకోపాయచ పునఃప్రసాదాయచ జాయతే। తస్మాద్దుఃఖాత్మకంనాస్తి నచకించిత్సుఖాత్మకం। మనసఃపరిణామోయం సుఖదుఃఖాదిలక్షణః। జ్ఞానమేవ పరంబ్రహ్మ జ్ఞానం బంధాయ చేష్యతే। జ్ఞానాత్మకమిదంవిశ్వం నజ్ఞానాద్విద్యతేపరం। విద్యావిద్యేచ మైత్రేయ జ్ఞానమేవోపధారయేతి॥ శ్రీభాగవతేపి॥ మనోమయత్వాత్సర్వథా స్వప్నజాగరయోస్సమా ఇతి॥ * * * * * * *

ఇంతియేకాదు- జాగ్రదవస్థయందనుభవింపబడు శీతోష్ణాదిరూప సుఖదుఃఖములనుభూతములైన పురములు పల్లియలు పర్వతములు సురనరనదీ నదసరీసృపపశుపక్ష్యాదికమగు జీవసముదాయమును బాల్యయౌవనవార్ధకావస్థలను స్వర్గనరకములననుభవించుటయును మేమెట్లుమరచి యింద్రజాలికావస్థలవలె దలంచెదమని శంకించి సమాధానమును జెప్పుచున్నారము.

స్వప్నమందనుభవింపబడిన పూజ్యరాజ్య రమారమణీపరిగ్రహము పరవనితాస్రగ్దామచందనాద్యఖిలభాగ్యైశ్వర్యములును జాగ్రద్దశయందలి యసత్యయును మాయాజనితములని దలంచినటులనే యాత్మానుభవసమయమునను నీజాగ్రదవస్థయును దలంపబడునుగాన సుఖదుఃఖాద్యఖిలమును మనోవికారము లేను. * * * * *

శ్రీవిష్ణుపురాణవచనములిందుకుప్రమాణములు- స్వప్నజాగరాను

భూతాన్న కలాగములును మనంబుచేసినను గాన స్వప్నజాగ్రదవస్థలకు భేదములే దని తెలియవలెను. * * * *

శ్రుతిః॥ య ఏనం విదురమృతాస్తే భవంతీతి బ్రహ్మవిద్బ్రహ్మైవ భవతి చ యదుక్తం తద్వివరీకరోమి యే పురుషా ఏనం పరమాత్మానం ఏకాగ్రేణ మనసా విదుః సాక్షాత్కుర్వంత్యపరోక్షజ్ఞానినో భవంతి తే పురుషా అమృతా మరణరహితా భవంతి దేహాత్ప్రాణానాముత్క్రాంతిర్మరణం తచ్చ తత్త్వవిదాం నాస్తి న తస్య ప్రాణా ఉత్క్రామంత్యత్రైవ సమవలీయంత ఇతి శ్రుతేః॥ ఘటాశ్రితాకాశో విభిన్నే ఘటే మహాకాశే యథైకత్వమాపద్యతే తద్వత్ బృంహతీతి బ్రహ్మ తద్వేత్తీతి బ్రహ్మవిత్ విదజ్ఞానే తస్మిన్వ్యాపకే బ్రహ్మణి తత్ప్రతిబింబచైతన్యాని వ్యాప్యాన్యైకీభవంతీత్యర్థః॥

ఎవనియాత్మను ఏకాగ్రమగు మనంబుచేతను సాక్షాత్కరించుకొనుదురో వారలు మోక్షమునొందుదురని బ్రహ్మను తెలిసినవాడు బ్రహ్మమునొందునని చెప్పిన శ్రుత్యర్థములను స్పష్టపరచుచున్నారము- దేహమువలన ప్రాణములు బయలుదేరుట మరణము- అది తత్వమును దెలసినవారలకు లేదు. ముక్తిని ప్రాణములకుత్క్రమణము లేదు. అచటనే అంతర్యామియందణగును. ఘటమందగునాకాశమాఘటమునకు విఘాతమైన మహదాకాశమందెటులణగునో అటువలెనే బ్రహ్మశబ్దమునకు విస్తృతమర్ధమట్టి వ్యాపకమైన బ్రహ్మమందున నాబ్రహ్మముయొక్క ప్రతిబింబచైతన్యము లేకమగుచున్నవి.

సాంఖ్యయోగాదయో ఉపాసనావిధయశ్చ గాంధర్వాదయశ్చ విద్యాస్సకలాశ్చ త్రైకాగ్ర్యతాముపపాదయంతశ్చోత్పన్నా ఇతి వదామః॥

సాంఖ్యా నిరీశ్వరాః కేచిత్కేచిదీశ్వరదేవతాః। పంచవింశతితత్త్వానాం వివేకేనాత్మదర్శనం। యస్మిన్భవతి తత్సాంఖ్యం వదామస్స్మృతిబోధనాత్। సాక్షాన్నారాయణోవ్యాస స్స్వస్మృతావుక్తవానిదం। శుద్ధాత్మతత్త్వవిజ్ఞానం సాంఖ్యమిత్యభిధీయత ఇతి॥ సమ్యఖ్యాయతె అనయేతి సంఖ్యా సంఖ్యాయాఃభవం సాంఖ్యం యోగ్యయయాబుద్ధ్యా తత్త్వాని విమృశ్య తత్సాక్షిత్వేన ప్రకాశమానమాత్మానమహమితి నిశ్చినోతి సజీవన్ముక్తోభవతి తథాచ శ్రుతిః జీవఃపంచవింశకః స్వకల్పితచతుర్వింశతితత్వం పరిత్యజ్య షడ్వింశకపరమాత్మాహమితి నిశ్చయాజ్జీవన్ముక్తోభవతీతి॥ ఆత్మా క్షేత్రజ్ఞసంజ్ఞోయం సంయుక్తః ప్రాకృతైర్గుణైః। తైరేవ విగతశ్శుద్ధః పరమాత్మా నిగద్యత ఇతి శ్రీవిష్ణుధర్మోత్తరే॥

సాంఖ్యము, యోగము, ఉపాసనావిధులు, గాంధర్వాది సకలవిద్యలును చిత్తైకాగ్రతను గలుగజేయుటకు నుత్పన్నమైనవని జెప్పగలము.

నిరీశ్వరసాంఖ్యులనియును, సేశ్వరసాంఖ్యులనియును ద్వివిధమం ఇరువదైదుతత్వములయొక్క వివేకముచేత నాత్మదర్శనమునర్పడను దేనియ దగుచున్నదో అదియే సాంఖ్యమని వ్యాసులవారు తమస్మృతియందు చెప్పడముచేతను శుద్ధమగు నాత్మతత్వవిజ్ఞానమే సాంఖ్యమని జెప్పుచున్నారము. దీనిచేతను లెస్సగా జెప్పబడుగాన సాంఖ్యమనబడును. సంఖ్యావలన బుట్టినది సాంఖ్యమనబడు నెవడు నిశ్చయాత్మికమైన బుద్ధిచేతను తత్వవిచారణనుజేసి వాటికి సాక్షియగుటచేతను ప్రకాశమానుడైన యాత్మ నేనని నిశ్చయముకలవాడగునో వాడు జీవన్ముక్తుడగుచున్నాడు.

ఇరువదైదవవాడగు జీవుడు తనచేతను గల్పించబడిన యిరువదినాలుగు తత్వములను త్యజించి యిరువదారవవాడగు పరమాత్మ నేనను నిశ్చయమువలన జీవన్ముక్తుడగుచున్నాడని శ్రుతిప్రమాణము. ప్రకృతిగుణములతో గూడినయాత్మ క్షేత్రజ్ఞుడనబడును. ప్రకృతిగుణముల నొందని బరిశుద్ధాత్మ పరమాత్మయని విష్ణుధర్మోత్తరమునందుండెను.

చిత్తవృత్తేర్విషయాంతరతిరస్కారేణాత్మని స్థైర్యం యోగః॥ యోగశ్చిత్తవృత్తినిరోధ ఇతి పాతంజలం సూత్రం॥

శ్రీవిష్ణుపురాణేపి॥ ఆత్మప్రయత్నసాపేక్షా విశిష్టాయా మనోగతిః। తస్యాఃబ్రహ్మణిసంయోగో యోగఇత్యభిధీయతే ఇతి॥ అస్యార్థః॥ ఆత్మనః ప్రయత్నో యమనియమాదివిషయః। తత్సాపేక్షా। తదధీనా విశిష్టా। సత్వమయీ। మనసోవృత్తిః। తస్యాః బ్రహ్మణ్యేవ సంయోగో యోగః॥

చిత్తవ్యాపారమునకు నితరవ్యాపారస్పర్శనములేక నాత్మయందే నిశ్చలమైయుండుట యోగము. చిత్తవృత్తినిరోధమే యోగమని పాతంజలసూత్రము, యమనియమాదియత్నముచేతను తదధీనమైన సత్వవృత్తిగలమనంబును బ్రహ్మయందుసగూర్చుటయే యోగమని శ్రీవిష్ణుపురాణము.

ఆత్మవ్యతిరిక్తవిషయేభ్యో మనోబుద్ధిస్మృతీంద్రియాణి ప్రత్యాహృత్య ఆత్మైకవిషయాణి కృత్వా ఆత్మా ధ్యేయః యోసౌ ప్రభుర్నివాతస్థదీపవద్దేదీప్యమానో నిష్ప్రకంపో హృది తిష్ఠతి। ఏతదేవ తస్య ధ్యేయత్వం। యశ్చిత్తవృత్తేర్బహిర్విషయావభాసతిరస్కారేణాత్మప్రవణతానామ శరావసంపుటనిరుద్ధప్రభాప్రతానప్రసరస్యేవ ప్రదీపస్యైకనిష్ఠత్వం తథాచ యోగీశ్వరః॥ అన

స్వవిషయంక్ృత్వా మనోబుద్ధిస్స్మృతీంద్రియం ధ్యేయ ఆత్మాస్థితో యోసౌహృ
దయే దీపవత్ప్రభుః॥ * * * *

ఆత్మకంటె వేరైనవిషయములవల్లనుండిసంకల్పవికల్పాత్మికయగుమ
నంబును, నిశ్చయాత్మికయగు బుద్ధిని, వ్యతీతవిషయికజ్ఞానముగల స్మృతిని, ఇం
ద్రియములను మళ్లించి యాత్మను గోచరించునటుల జేసి ధ్యానగోచరునిగ జే
యవలెను. ఏయీజగదుదయస్థితిలయకర్త నాతరహితస్థలదీపమువలె నచలు
డై దహరాకాశమందుండును. * * *

మనోవ్యాపారమునకు ప్రాపించికవిషయములందున స్ఫురించకుం
డ మళ్లించి ఆత్మయందునకూర్చుటనగా సభియుఖముగ జోడించబడిన రెండ
గు మూకుడులమధ్యను వెలగు దీపదీప్తిప్రసారమువలె నితరమునందు వ్యాపిం
చక నిశ్చలముగ విశేషదీప్తిగలుగుటదియే యట్టి యాత్మను ధ్యానించదగుట
యోగీశ్వరుండగు యాజ్ఞవల్క్యర్షి యిటులనెను.

మంతారం త్రాయతఇతి మంత్రాః మంత్రాస్సర్వే బ్రహ్మైక్యానుసం
ధానచణాఏవ మహావాక్యానుబోధేన తదుపాసకాన్బ్రహ్మీభూతాన్కృ
త్వా సంసారార్ణవాత్త్రాయంతే తథాచ శ్రుతిః॥ నమస్త్వమర్థోవిజ్ఞేయోరా
మస్త్పదముచ్యతే। అసీత్యర్థే చతుర్థీస్యాదేవంమంత్రేషుయోజయేదితి॥

నన్వఖిలవాఙ్మయబీజభూతపంచాశద్వర్ణపఠనేనాశేషవైశేషికాముష్మి
కాది ఫలదాయినో మంత్రాస్సర్వే జపితాఇతి మన్యామహఇతిచేత్తన్నసదితి
సదృష్టాంతం బోధయామః॥ * * *

క్షారగంధకాంగారకా యథాభాగమేళనేన బహువిధాగ్నిబాణా భ
వంత్యేవ సఏవ భాగమేళనమనాదృత్యైకీకృత్యాగ్నినా దహ్యతేచేత్కిమపి వై
చిత్రిం నరచయతి తద్వత్పంచాశద్వర్ణాః నిగమాగమోక్తరచనేన మంత్రీభూ
తా జప్తౄణాం ఫలదాభవంత్యేవ నకేవలమఖిలవర్ణపఠనేన॥

మననముజేయువానిని రక్షించునదిగాన మంత్రములనబడును. అట్టి
మంత్రములన్నియును బ్రహ్మైక్యబోధకములగుట ప్రసిద్ధములయ్యున్నవి. మహా
వాక్యానుసంధానమువలన నట్టి యుపాసకులను మంత్రములు బ్రహ్మీభూతు
లను జేసి సంసారార్ణవమును దరింపజేయుచున్నవి.

నమః యనుశబ్దము త్వమనియెడిపదమునకర్థము. రామః యనునది
తత్పదవాచ్యము. చతుర్థీవిభక్తి యసియనుబదార్థబోధకము. ఈరీతి నన్నిమం

త్రములయందు నర్థసందర్భమొనర్చుమని శ్రుతి. ... ...

నిఖిలశబ్దములకు మూలమైన పంచాశద్వర్ణపఠనమువలన సకలమగు నిహపరఫలముల నిచ్చుననియును మంత్రములన్నియు జపించినవాడగునని యనుశంకించి యదియుక్తముగాదని దృష్టాంతయుక్తముగ బోధించెదము.

గంధకము సూరాకారము, బొగ్గును వాటివాటి పాళ్లచొప్పున మేళనచేసిన తుపాకిమందు, మహతాబ్, చక్రములు, బుడ్లు, బువ్వాలు, నైజవము, రవ మనేకచిత్రవిచిత్రవరవర్ణములుగలవయ్యగపడును. అవి యేభాగాతిక్రమమైనను ప్రత్యేకమైన నట్టిగుణమేమియును బుట్టించవు. అటువలెనే పంచాశద్వర్ణములు నిగమాగమోక్తరీతిని గూర్చిన మంత్రములై జపితలకు ఫలములనిచ్చును గాని యఖిలవర్ణములు పఠించుమాత్రముచేత నేమియును గార్యకారులు గావు. * * * * *

గాంధర్వవిద్యాచణస్తు తదనువిద్ధబ్రహ్మోపాసనతయా తాలాదిభంగభయాచ్చిత్తవృత్తేరాత్మైకాగ్రతాయాం సుకరత్వాదల్పాయాసేనైవ ముక్తిపథం నియచ్ఛతి తథాచయోగీశ్వరేణోక్తం॥ వీణావాదనతత్త్వజ్ఞశ్శ్రుతిజాతివిశారదః। తాలజ్ఞశ్చాప్రయాసేన మోక్షమార్గం నియచ్ఛతీతి ॥

గాంధర్వవిద్యావేద్యుడైతే దానితోగూర్చబడిన బ్రహ్మోపాసనగలవాడాటచేతను తాలరాగాదిభంగభయమువల్లనుండి చిత్తవృత్తికి ఆత్మయే ముఖ్యస్థానమగాగలుగుటయందును సాధ్యమైనదాటవల్లనుండి యల్పశ్రమచేతను ముక్తిమార్గమునుబొందుచున్నాడని యాజ్ఞవల్క్యచే జెప్పబడెను.

అవిద్యాయాస్స్వరూపజ్ఞానేసతి విద్యావిర్భావో భవతీత్యాశయేన తత్స్వరూపం వివృణ్మహే॥ * * *

అర్థమృతే యత్ప్రతీయేత ఆత్మని యన్నప్రతీయేత తదాత్మనో మాయామితి వింద్యాత్ యథా ద్విచంద్రాదిప్రతీతిరసతోపి సదితిభ్రాంతౌ దృష్టాంతః యథా గ్రహమండలే రాహుస్థితోపి నదృశ్యతె ఇతి సతోప్యసత్ప్రతీతౌ దృష్టాంతః తథాచ పాతంజలంసూత్రం॥ అవిద్యావిపర్యయరూపాయా అనిత్యాశుచిదుఃఖానాత్మసు నిత్యశుచిసుఖాత్మఖ్యాతిరవిద్యేతి॥ శ్రీవిష్ణుపురాణేపి॥ అనాత్మన్యాత్మబుద్ధిర్యా చాస్వే స్వమితి యామతిః। సంసారతరుసంభూతిబీజమేతద్ద్విధాస్థితమితి॥ * * * *

అవిద్యను నిరూపించుటచేత విద్యాసంపత్తి యగునని మాయాస్వరూపమును జెప్పుచున్నారము. * * *

వాస్తవము వినాగా నేది తోచబడుచున్నదో సత్యమగునాత్మయం దేదితోచబడదో అది ఆత్మయొక్క మాయనుగా దెలసికొనదగును. ప్రతిబింబాదికమువలన రెండవచంద్రుడున్నటులదోచుట లేనిది యున్నట్లగపడుటకు దృష్టాంతము. గ్రహమండలమున రాహువుండియు తమోమయుడైనందున యగపడకనుండుట సత్యవస్తువుయందయథార్థజ్ఞానము గలుగుటకు నిదర్శనము. విపర్యయముగ స్ఫురించుట స్వరూపముగాగలదియు నశాశ్వతము. దుఃఖదాయియు నిత్యవస్తువందు విపరీతభావనలను బుట్టించునదియును మాయయని పాతంజలసూత్రము. శ్రీవిష్ణుపురాణమునందునగూడ నీరీతినే జెప్పబడెను.

అష్టాదశసు పురాణేషు సర్గాదిపంచకోక్తి హేతుః కిమిత్యాశంక్య వదామః॥ * * * *

సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశమన్వంతరాణిచ। వంశానుచరితంచేతి లక్షణానాంతు పంచకం॥ పంచలక్షణాన్యస్యేతి పంచలక్షణం ॥ పురా పూర్వస్మిన్భూతమితి పురాణం॥ యథోక్తం మాత్స్యే॥ పురాణం సర్వశాస్త్రాణాం ప్రథమం బ్రహ్మణా స్మృతం। అనంతరంతు వక్త్రేభ్యో వేదాస్తస్య వినిర్గతాః। పురాణమేకమేవాసీచ్ఛతకోటిప్రవిస్తరమితి॥ ధర్మసంహితాయాంచ॥ బ్రహ్మమేవకృతంచాద్యం పురాణం శ్రుతిసంమితం। అష్టాదశవిధంతచ్చ శతకోటిప్రభేదతః। తస్మాత్త్రేతాయుగే ప్రోక్తం శతమేకాదశోత్తరం। పురాణసంహితాకర్తా ద్వాపరే వ్యాసఏవహీతి॥ పునర్మాత్స్యే॥ తదర్థోత్ర చతుర్లక్షైస్సంక్షేపేణ నివేశితః। పురాణాని దశాష్టౌచ సాంప్రతంతదిహోచ్యతఇతి॥ సర్గస్సృష్టిః॥ ప్రతిసర్గఃప్రళయః॥ ఉభయమప్యారోపాపవాదాభ్యాం సర్వదా కేవలం బ్రహ్మైవావశిష్యతఇతి బోధయితుముక్తం తథాచశ్రీమద్భాగవతే॥ అహమేవాసమేవాగ్రే నాన్యద్యత్సదసత్పరం। పశ్చాదహంయదేతచ్చ సోవశిష్యేత సోస్మ్యహమితి॥ కళాకాష్ఠాదికాలనిర్ణయ భూర్భువస్సువ మహర్జనస్తపస్సత్యలోకాదిసంస్థితిశ్చ మన్వంతరాద్యనువర్ణనంచ వేదతదంగస్మృతిపురాణేతిహాసాద్యశేషవాఙ్మయంచాత్మని సర్వాత్మకత్వ దృష్టిదార్ఢ్యాయ తచ్ఛక్తికాలరూపేణచ తత్సృష్టలోకరూపేణచ తత్తల్లోకస్థభూతరూపేణచ తద్బోధకశబ్దబ్రహ్మరూపేణచ చతుర్ధోపాసనార్థముచ్యతఇత్యవగంతవ్యం॥ వంశో మనుపుత్ర పృథు ప్రియవ్రత వంశానువర్ణనం వంశానుచరితం సూర్య చంద్ర

వంశీయరాజానుచరితకథనం వంశవంశానుచరితస్యోక్తిః త్రైరాశ్యేత్పాదనార్థంచ తదుక్తం శ్రీవిష్ణుపురాణే॥ భగీరథాద్యాస్సగరః కకుత్స్థో దశాననో రాఘవలక్ష్మణౌచ। యుధిష్ఠిరాద్యాశ్చ బభూవురేతే సత్యం నమిథ్యా క్వను తే నవిద్మః॥ యేసాంప్రతం యేచనృపాభవిష్యాః ప్రోక్తామయా విప్రవరోగ్రవీర్యాః। ఏతే తథాన్యేచ తథాభిధేయాస్సర్వేభవిష్యంతి యథైవ పూర్వే॥ ఏతద్విదిత్వాననరేణకార్యం మమత్వమాత్మన్యపి పండితేన। తిష్ఠంతి తావత్తనయాత్మజాయా క్షేత్రాదయో యేచ శరీరిణోన్యే ఇతి॥

తస్మాత్సృష్టూక్త మాత్మజ్ఞానం పరమోధర్మఇతి॥

పదునెనిమిదిపురాణములయందును సర్గాది పంచకకథనమొనర్చుటకు హేతువేమియని శంకించి చెప్పుచున్నారము.

ఐదులక్షణములుగలదియైనందున పంచలక్షణమనిపురాణమునకు పేరు. వేదములకంటెనుపూర్వమునందావిర్భూతమైనందునపురాణమనియును. శతకోటిగ్రంథమైన పురాణమును ముందుగా బ్రహ్మ చెప్పినాడనియును దరువాత నతని ముఖములనుంచి వేదములావిర్భూతములైనవనియును మత్స్యపురాణమందును, త్రివర్గమునుదెలుపునట్టి బ్రాహ్మ్యమను సంజ్ఞకలదియై మొదట శతకోటివిస్తృతమై పదునెనిమిదివిధములను జెప్పబడినదనియును, విస్తారమగుటవలన త్రేతాయుగమున నూటపదునొకలక్షగ్రంథమునుగానది జెప్పబడెననియును ధర్మసంహితలోను జెప్పబడెను. ఆఅర్థమును నాలుగులక్షల సంఖ్యకలదిగా సంగ్రహమొనర్చి త్రేతాయుగమున పదునెనిమిది పురాణములనుగా వేదవ్యాసమహర్షి యొనర్చుచున్నారని తత్కాలకృతమగు మాత్స్యమున దిరుగ వివరించబడెను. సర్గమనగా సృష్టి. ప్రతిసర్గమనగా ప్రళయము. ఇవి రెండును శుక్తియందురజితమువలె నారోపించడమువల్లను నట్టిభ్రాంతి నశించడముచేత నెల్లప్పుడొకబ్రహ్మమే మిగిలియుండునని బోధించుటకొరకు చెప్పబడెను. సృష్టికంటెను బూర్వము స్థూలసూక్ష్మములకును వాటికి కారణమగు ప్రధానమునకును పరుడగు తనకంటె వేరగునదిలేక తానే యుంటిననియును సృష్ట్యనంతరమందు నీదృశ్యమగు ప్రపంచమే స్వరూపముగా గలవాడనైయుంటిననియును ప్రళయానంతరమవశేషించినవాడనై యుంటిననియును శ్రీమద్భాగవతమున భగవంతునిచేతను జెప్పబడెను. ఈలాగనుట ఆద్యంతములులేక నద్వితీయుడగుటవలన పరిపూర్ణుడని తెలియవలయును. కళయు కాష్ఠయు మొ

దలగు కాలనిర్ణయమును, భూర్భువస్సువర్మహర్జన స్తపస్సత్యలోకముల స్థితి యును, మన్వంతరాదులును, వేదములును, వాటికవయవభూతములగు మన్వాదిస్మృతులు, బ్రాహ్మ్యాది పురాణములు, భారతాదీతిహాసములు మొదలగు నఖిలవాఙ్మయమును, ఆ యాత్మయొక్క కాలరూపకమగు శక్తివలన నాయాత్మచే సృజించబడిన లోకరూపముచేతను, ఆయాలోకములందుండు భూతములయొక్క రూపము చేతను, ఆ యాత్మను బోధించు వేదాది రూపము చేతను ఆత్మయందు సర్వస్వరూపుడను దృష్టి దార్ఢ్యముకొరకు నాలుగు విధముల నుపాసననిమిత్తమై జెప్పబడెనని తెలియవలయును.

వంశమనగా మనుపుత్రులగు పృథు ప్రియవ్రతాదుల వంశవర్ణనము. వంశానుచరితమనగా సూర్యచంద్రవంశీయులగు రాజన్యుల చరిత్రను జెప్పుట నివి రెండును వైరాగ్యమును బుట్టించుటకు జెప్పిరి. భగీరథులు, సగరకకుత్స్థులు, దశాననుడు, రామలక్ష్మణులు, యుధిష్ఠిరాదులగు నధికబలశాలురు పూర్వముండిరను నది నిజమదియసత్యముకాదు. వారిపుడెచటనుండెనదియును దెలియదు. ఇపు డెవరుండిరో ముందెవరు కాగలరో వారలందరును బూర్వులవలెనే కాగలరు. ఈ సంగతిని దెలిసికొని తన శరీరమందును, బుత్రకళత్ర వైభవములందును, జీవితమందును మమత్వాద్యభిమానముంచకూడదని శ్రీ విష్ణు పురాణమందున జెప్పబడె నిందువలన నాత్మజ్ఞానము పరమధర్మమని యోగ్యముగ మాచేతను జెప్పనైనది.

అపరఃపంచవిధః। తథాచ భవిష్య పురాణే॥ ధర్మశ్శ్రేయ స్సముద్దిష్టం శ్రేయోఽభ్యుదయలక్షణం। సతుపంచవిధః ప్రోక్తో వేదమూలస్సనాతనః॥ అస్య సమ్యగనుష్ఠానాత్స్వర్గో మోక్షశ్చ జాయతే। ఇహలోకేసుఖైశ్వర్య మతులం ఖగాధిప ఇతి॥ శ్రీమహాభారతేస్య వివరణంకృతం॥ ప్రభవార్థాయ భూతానాం ధర్మప్రవచనంకృతం। ధారణాద్ధర్మ మిత్యాహుర్ధర్మో ధారయతేప్రజాః। యస్స్యాద్ధారణ సంయుక్త స్సధర్మ ఇతినిశ్చయః॥ అహింసాసత్యవచనం సర్వభూతాను కంపనం। శమోదానం యథాశక్తి గార్హస్థోధర్మ ఉత్తమః॥ పరదారేష్వసంసక్తో న్యాసస్త్రీపరిరక్షణం॥ అదత్తాదానవిరమోమధుమాంసస్యవర్జనం। ఏషపంచ విధోధర్మో బహుశాఖ స్సుఖోదయః। దేహిభిర్ధర్మపరమైః కర్తవ్యో దేహసంభవ ఇతి॥

అపరమైన ధర్మమైదువిధములు. ధర్మమనగా శ్రేయ మది యభ్యుదయము స్వరూపముగాగలదది నైదువిధములై వేదము దానికి మూలము

అది యనాదియనియును, దాని జక్కఁగ నాచరించుటచేతను స్వర్గము, మోక్షము నీ లోకమునందమిత్తైశ్వర్యమును బొందునని భవిష్యోత్తర పురాణము॥ భూతహితార్థము ధర్మము జెప్పబడెను. ప్రజలను ధరించునది గనుక ధర్మమనబడును. అహింస, సత్యవచనము, భూతదయ, ఇంద్రియనిగ్రహము, యథాశక్తి దానము నివి గృహస్థధర్మములు. పరదారయందనాసక్తి, రక్షణార్థముంచబడిన స్త్రీని సంరక్షించుట, దొంగలించమి, మద్యమాంసత్యాగము నీ యైదు విధములగు ధర్మము ధర్మేచ్ఛగల వారలచే నాచరింపదగినదని శ్రీ మహాభారతోక్తి.

ననుధర్మప్రతిపాదక వేదోప బృంహకత్వేన బ్రహ్మ విద్యాస్థానే ష్వంతర్భూత పురాణేషు- సర్గప్రతిసర్గ రామకృష్ణాద్యవతార రాజవంశాది ఘట్టేషు వివిధవిచిత్ర చరిత్రేషు భేదాభిధానాత్పురాణ సంహితాయాం కథంప్రత్యయం ప్రాప్నువామ ఇత్యుచ్యతే చే త్తద విమర్శక పౌరాణిక జల్పాకత్వమితిబ్రూమః॥

తథాహి కల్పభేదేన సర్గప్రతిసర్గాదయో భిన్నభిన్నతయా పురాణసంహితామష్టాదశధా విభజ్య భగవతా నారాయణాంశ సంభూతేన వేదవ్యాసాచార్యేణ ప్రకటీకృతాః॥ తదుక్తంమాత్స్యే॥ బ్రహ్మణాభిహితం పూర్వం యావన్మాత్రం మరీచయే। బ్రాహ్మంతద్దశ సాహస్రంపురాణంపరికీర్త్యతే। ఏతదేవచ యైద్బ్రాహ్మం పాద్మకల్పేజగద్ధితం। పాద్మం తత్పంచపంచాశత్సహస్రాణి నిగద్యతే॥ వరాహకల్పవృంత్తాంత మధికృత్యపరాశరః। యాన్ప్రాహధర్మానఖిలాన్తద్యుక్తంవైష్ణవంవిదుః। విష్ణ్వాఖ్యమష్టసాహస్రంతత్పురాణంవిదుర్బుధాః। శ్వేతకల్ప ప్రసంగేన ధర్మాన్వాయు రివాబ్రవీత్ । యత్రతద్వాయవీయంస్యాద్రుద్రమాహాత్మ్య సంయుతం। చతుర్వింశత్సహస్రాణి పురాణం శైవముచ్యతే॥ యత్రాధికృత్యగాయత్రీం వర్ణ్యతె ధర్మవిస్తరః। వృత్రాసురవధోయత్రతద్భాగవత ముచ్యతే॥ సారస్వతాయమునమె యచ్చుధ్యేయు ర్నరామరాః। అష్టాదశ సహస్రాణి తద్భాగవత ముచ్యతే। యత్రాపినారదోధర్మాన్బృహత్కలాశ్రయాణిహ। పంచవింశత్సహస్రాణినారదీయంతదుచ్యతే। యత్రాధికృత్యశకునేర్ధర్మం ధర్మవిచారణాత్ । తద్వాత్రింశత్సహస్రంవై మార్కండేయమిహోచ్యతే।శాపావసానె భృగుణాఋషిణా సంప్రకాశితం। చ. యనానాం సముత్పత్తి రిష్టకాగణనంతథా । క్రతు సంఖ్యాదితః కృత్వా హ్యాగ్నేయంతదిహోచ్యతే। ఆగ్నేయం చాష్టసాహస్రం సర్వక్రతుఫలప్రదం। శతానీకేనపృష్టేనవ్యాసశిష్యేణ ధీమతా। సారాధర్మావిశేషేణవ్యాఖ్యాతాస్తు సు

మంతునా । ఏకత్రింశత్సహస్రాణిభవిష్యాఖ్యం సుభాషితం। యత్ర వై వైష్ణవా
ధర్మా వశిష్ఠేన మహాత్మనా। అంబరీషస్య వై ప్రోక్త స్సర్గో బ్రాహ్మ స్తదైవచ।
పురాణం బ్రహ్మకైవర్తం తద్ద్వాదశ సహస్రకం ॥ యత్తదీశానకల్పస్య వృ
త్తాంతమధికృత్యచ। నందినా లైంగ్యమిత్యుక్తమేకాదశసహస్రకం। మహావరా
హస్యవపుర్మాహాత్మ్యమధికృత్యచ। విష్ణునాభిహితం శ్లోకా స్తద్వారాహమి
హోచ్యతే॥ మానవస్య ప్రసంగేన కల్పస్య మునిసత్తమాః। చతుర్వింశత్సహస్రాణి
తత్పురాణ మిహోచ్యతే॥ యత్ర మాహేశ్వరాన్ధర్మా నధికృత్యచ షణ్ముఖః।
కల్పేతత్పురుషే రుద్రచరితైరుపబృంహితం। స్కాందం నామ పురాణం తత్సహస్రశ
తసంమితం॥ త్రివిక్రమస్య మాహాత్మ్యమధికృత్య చతుర్ముఖః । త్రివర్గంచ త్రిదైవ
త్యం వామనం పరికీర్త్యతే॥ చతుర్దశసహస్రాణి శ్వేతకల్పానుగం శివం। యత్ర ధర్మా
ర్థకామానాం మోక్షస్యచ రసాతలే। మాహాత్మ్యం కథయామాస కూర్మరూపీ
జనార్దనః। ఇంద్రద్యుమ్న ప్రసంగేన ఋషిభ్యశ్శక్రసన్నిధౌ। కౌర్మం తత్షట్సహ
స్రాణి అగ్నికల్పానుషంగికం। శ్రుతీనాం యత్ర కల్పాదౌ ప్రవృత్త్యర్థం జనార్దనః। మ
త్స్యరూపీచ మనవే నరసింహోపవర్ణనం। అధికృత్యాబ్రవీత్సప్తకల్పవృత్తం సహ
స్రతం। తన్మాత్స్యమితి జానీధ్వం సహస్రాణి చతుర్దశ॥ యథాచ గారుడే కల్పే వి
శ్వాండం గారుడోద్భవం। అధికృత్యాబ్రవీద్విష్ణుర్గారుడం తదిహోచ్యతే। తష్టో
దశ సహస్రాణి నృప తేత్విహ పఠ్యతే॥ బ్రహ్మా బ్రహ్మాండమాహాత్మ్యమధికృత్యాబ్ర
వీత్పునః। తచ్చ ద్వాదశ సాహస్రం బ్రహ్మాండం ద్విశతాధికం। భవిష్యాణాంచ
కల్పానాం శ్రూయతే యత్ర విస్తరః। తద్బ్రహ్మాండ పురాణంతు బ్రహ్మణా స
ముదాహృత మిత్యాది॥

ధర్మమును విస్తృతమొనర్చి ప్రతిపాదించెడి వేదార్థములను జెప్పు
టచేతను బ్రహ్మవిద్యకు స్థానములగు నాటిలో నంతర్భూతములగు పురాణము
లందున విచిత్రచరిత్రములైన సృష్టి ప్రళయ రామకృష్ణాద్యవతార రాజవంశ
ముల నచటచటను భేదముగ జెప్పుటచేతను పురాణసంహితయందు మే మెటు
టుల విశ్వాసమును బొందగలమని శంకించిబలికినట్లయితే యది విమర్శించబడ
ని పౌరాణిక వచనములు గలుగువారగుటయని జెప్పుదుము- అదియే జెప్పుచు
న్నారము. నారాయణాంశముచేత నవతరించిన వేదవ్యాసభట్టారకులచేతను
పురాణసంహిత నష్టాదశవిధముగ విభజించి సృష్టిస్థితిలయములను జెప్పుట
లో కల్పభేదముననుసరించి వేరువేరు ప్రకారములను ప్రచురపరచబడెను. మ
త్స్యపురాణమందటుల జెప్పబడినది. పూర్వము బ్రహ్మచేతను మరీచికొరకు
పదివేల సంఖ్య గలదిగా నేదిచెప్పబడినదో యదియే బ్రాహ్మ్యపురాణము.

పాద్మకల్పవృత్తాంతమనుసరించి యేదిజగదుత్పత్తికొరకేబడినైయె దువేలసంఖ్యగలదిగ జెప్పబడినదో యది పద్మపురాణము. పరాశరులవారు వరాహకల్పవృత్తాంతమనుసరించి సకలధర్మముల నష్టసహస్రసంఖ్యతో జెప్పినదియే విష్ణుపురాణమని పెద్దలు తెలుసుకొనుదురు.

శ్వేతకల్పమును జెప్పెడి ప్రసక్తిచేతను వాయుదేవుడు రుద్రమహిమను ధర్మములతో నెచట జెప్పెనో యది యిరువది నాల్గువేల సంఖ్యగలదినైయె శైవపురాణమగు వాయుపురాణమని చెప్పబడుచున్నది. గాయత్రినుద్దేశించి యచట ధర్మములు విస్తృతముగ వర్ణించబడుచున్నవో, వృత్రాసుర వధకథన మెచట కలదో, సారస్వతమునికొరకు జెప్పబడిన దేని శ్రవణ పఠనములచే సురనరులు శుద్ధులగుదురో పదునెనిమిది వేలసంఖ్యగల యది శ్రీమద్భాగవతమని పలుకబడుచున్నది. బృహత్కల్పము నాశ్రయించబడిన ధర్మములనెచట నారదునిచే జెప్పబడినదో యిరువదైదు వేల సంఖ్యగలయది నారదీయమని చెప్పబడుచున్నది. ధర్మవిచారణవలన బక్షులెచట జైమినినుద్దేశించి ధర్మములను జెప్పినవో యది ముప్పదిరెండువేల సంఖ్యగల మార్కండేయమని యిచట జెప్పబడుచున్నది.

శాపాంతమునందు భృగుమహర్షిచేతను జైనములయొక్క పుట్టుకయు, నిష్టకలగణనయును, క్రతుసంఖ్యయును మొదలుగ జేసుకొని యెనిమిది వేల సంఖ్యగలదినైయె సకల క్రతుఫలముల నిచ్చునది యాగ్నేయను-

ప్రశ్నను జేసిన శతానీకునితో వ్యాసశిష్యుడును సుబుద్ధియునగు సుమంతునిచేతను సారములగు ధర్మముల జెప్పబడిన ముప్పదియొక వెయ్యిసంఖ్యగలది భవిష్యమను బురాణము. బ్రహ్మసర్గవృత్తాంత మంబరీషునికొరకు వైష్ణవధర్మములను మహాత్ముడగు వశిష్టునిచేతను జెప్పియున్నది. బ్రహ్మకైవర్తమను బురాణము పదియు రెండువేలు. ఈశానకల్పవృత్తాంత మనుసరించి నందిచే పదకొండువేల సంఖ్యగలది లింగపురాణమని జెప్పబడినది.

మహావరాహమూర్తి మాహాత్మ్యమునసుసరించి భూదేవికొరకు విష్ణుదేవునిచేతను మానవకల్పవృత్తము నిరువదినాలుగువేల సంఖ్యగల గ్రంధముచేతను జెప్పునది వారాహమని పలుకబడుచున్నది. మాహేశ్వర ధర్మముల నుద్దేశించి కుమారస్వామిచేతను తత్పురుషకల్పమందలి రుద్రచరిత్రమును విస్తరింపజేసి నూరువేల గ్రంథమును జెప్పినయది స్కాందమను బురాణము.

వామనమూర్తిమహిమననుసరించి బ్రహ్మప్రోక్తము, ధర్మార్థకామప్రదము, త్రిమూర్తిదేవతాకము, శ్వేతకల్పముననుసరించినదియు, మంగళప్రదమును పదునాలుగు వేలసంఖ్యగలదియు వామనపురాణమని చెప్పబడుచున్నది.

ఇంద్రసన్నిధినింద్రద్యుమ్నప్రసక్తిచేతను ఋషులవలన ధర్మార్థకామమోక్షములయొక్క మహిమను పాతాళమందగ్నికల్పముననుసరించిన చరిత్రలు గలుగునట్లుగాను కూర్మరూపముగల విష్ణువుచేత నారువేల సంఖ్యతో జెప్పబడినది కౌర్మమనుపురాణము. భగవంతునిచేతను గల్పాదిశ్రుతులయొక్క ప్రవర్తనకొరకు నరసింహమహిమానువర్ణనమనుసరించి యారునొక కల్పముల వృత్తమును వ్రతములతోగూడ పదునాలుగు వేలసంఖ్యగలదిగా మత్స్యమూర్తిచేతను మనువుకొరకు జెప్పబడినది మాత్స్యపురాణమని దెలసికొనుడు. గరుడకల్పమందు గరుడునిచే సృజించబడిన బ్రహ్మాండముననుసరించి పదారువేలసంఖ్యగలదిగా విష్ణువుచే జెప్పబడినది గారుడమని బలుకబడుచున్నది. భవిష్యకల్పవృత్తమెచటవిస్తారముగ వినబడునో యది పది రెండు వేలనిన్నూరుసంఖ్యగలిగి బ్రహ్మచేతను బ్రహ్మాండమాహాత్మ్యమనుసరించి జెప్పినది బ్రహ్మాండపురాణము. * * * * * *

నను మహీయం పంచాశత్కోటివిస్తారేతిశతకోటివిశాలేతిచ పురాణేషూక్తం సూర్యసిద్ధాంతాదిషు భూకర్ణోషోడశశతమిత్యూచుఃఏతద్విరోధపరిహారో కథమనూన్యస్తుశోభూపరిమితిఃకియతీతి వ్యవస్థా ఇష్యతఇతిచేత్॥ పంచాశత్కోటివిస్తారా సేయముర్వీమహామునే। సప్తైవాండకటాహేన సద్వీపాబ్ధిమహీధరేతి శ్రీవిష్ణుపురాణే॥ సూర్యాండగోళయోర్మధ్యే కోట్యస్స్యుఃపంచవింశతిరితి శ్రీనుకోక్తిః॥

భూమండలంతు శతకోటివిస్తారం సాండకటాహమితి వారాహే॥కోటిద్వయం త్రిపంచాశల్లక్షాణిచ తతఃపరం। పంచాశచ్ఛ సహస్రాణి సప్తద్వీపాస్ససాగరాః। తతో హిరణ్మయీభూమిర్దశకోట్యో వరాననే। దేవానాం క్రీడనార్థాయ లోకాలోకస్తతఃపరం। పర్వతో వలయాకారో యోజనాయుతవిస్తృతః। తస్మాద్బాహ్యం తమోఘోరం దుష్ప్రేక్ష్యం జీవవర్జితం। పంచత్రింశత్సృతాకోట్యో లక్షాణ్యేకోనవింశతిః। చత్వారింశత్సహస్రాణి యోజనానాం వరాననే। సప్తసాగరమానస్తు గర్భోదస్తదనంతరం। కోటియోజనమానస్తు కటాహశ్చ వ్యవస్థితఇతి స్కాందే శివరహస్యేచ॥ కల్పభేదాదిభిః న్యూనాధికభేదోక్తిరితి శ్రీధరాచార్యాదికృత విష్ణుచిత్తీయాది టీకాకారాదిభిరుక్తం॥ క్వచిత్పురాణేషు విరోధో యదిలక్ష్యతే కల్పభేదాదిభిస్తత్రవ్యవస్థా

స్వద్భిరిష్యత ఇతి॥ యోజనానాం శతాన్యష్టౌ భూకర్ణో ద్విగుణానితు। తద్వర్గతో
దశగుణాత్పదంభూపరిధిర్భవేదితి సూర్యసిద్ధాంతే॥ భూకర్ణో భూమధ్యసూ
త్రం॥ పరిధిర్వలయాకారరేఖా॥ అథ శాస్త్రీయయోజన క్రోశ హస్త వితస్తి
సంఖ్యానిర్ణయం బ్రూమః॥ తిర్యగ్యవోదరాణ్యష్టావూర్ధ్వావా వ్రీహయస్త్రి
యః। ప్రమాణమంగుళస్యోక్తం వితస్తిర్ద్వాదశాంగుళా॥ హస్తో వితస్తిద్విత
యం దండోహస్తచతుష్టయం। తత్సహస్రద్వయం క్రోశో యోజనం తచ్చతుష్ట
యం॥ హూణమైల్సు త్రితయషష్ట్యుత్తరవితస్త్యో హిందూక్రోశో భవతి॥ అ
శీత్యుత్తరద్విశతాధికపంచసహస్రవితస్త్యో మైలితి హూణాః॥ తన్మానేన
భూకర్ణో ద్వాదశోత్తర నవశతాధికసప్తసహస్రమైల్సవః॥ సూర్యసిద్ధాంతో
క్త్యా ద్విసప్తత్యుత్తర చతుశ్శతాధికైకాదశసహస్రమైల్సవశ్చ చత్వారింశదు
త్తర ద్విశతాధిక దశసహస్రవితస్త్యశ్చ తస్మిన్ హూణశాస్త్రీయ భూకర్ణ
ద్వాదశోత్తరనవశతాధికసప్తసహస్రమైల్సవో హరేచ్చేత్ షష్ట్యుత్తరపంచశ
తాధికత్రిసహస్రమైల్సవశ్చ చత్వారింశదుత్తరద్విశతాధిక దశసహస్రవితస్త
యశ్చ జ్యోతిశ్శాస్త్రీయ భూకర్ణాదధికమితి ప్రతిభాతి॥ లోకాలోకాద్రిం మే
రోరభితస్స్థితాచ। కర్మలోకాఖ్యా భూశ్చ తమోగర్తోదాచ। తామసభూతా
వాసభూతా।సగర్తోదస్తమసఃపరస్తాత్ పరితఃప్రతిదిశమండకటాహాదర్వాక్।
మహాపురుషనివాసభూతో శ్రీవైకుంఠలోకః। తతఃకటాహ ఇతిజ్ఞేయం॥ శ్రీభా
గవతే హరివంశేచ బ్రాహ్మణపుత్రానయనప్రస్తావె భగవత్థానస్య తతో వ
ర్ణితత్వాత్। ఏవమూర్ధ్వాధఃకటాహావధిశ్చాండఉచ్ఛ్రాయాది ఇద్ధం సంహృ
త్య పంచాశత్కోటిభూవిస్తార ఇత్యవగంతవ్యమ్॥

శంకరభగవత్పాదైస్సర్వజ్ఞైర్వ్యాసైః కిమన్యథా ప్రతిపాదిత మిత్యు

క్త్వా పంచాశత్కోటివిస్తారా సేయముర్వీతి నిఖిలపురాణేతిహాసస్మృత్యాది
వ్యాసైర్వ్యాసైర్యదుక్తం తన్మహాభూరాదికం సంహృత్యేతి బోధ్యం॥ తదు
క్తం॥ దివాకరరశ్మయోయత్ర ప్రభాం తన్వంతి నాతపం। శశినశ్చ నశీతాయ
నిశిద్యోతాయ కేవలం। యత్ర నజ్ఞాయతేలోకా గతోపి దనుజాదిభిరితి కాశీ
ఖండే॥ ఉత పురాణకారస్య వైరాగ్యోత్పాదన భగవన్మాహాత్మ్యజ్ఞాపనేచ
తాత్పర్యాన్నలోకసంఖ్యాగణితత్వాదర ఇతిజ్ఞేయం తథాచ సూర్యసిద్ధాంతే॥
పంచాశత్కోటివిస్తీర్ణం కేవలం కల్ప్యతే మహీ। అల్పరాజ్యమదాంధానాం
విషాదాయ విరక్తయేతి॥

ఈభూమి యేబదికోట్ల విస్తారము గలదనియును నూరుకోట్లవిశా

అమైనదనియును పురాణములయందున జెప్పియున్నది. సూర్యసిద్ధాంతముమొదలగు జ్యోతిశ్శాస్త్రములందున భూమియొక్క మధ్యకొలత పదారువందలామడయని జెప్పియున్నది. పురాణజ్యోతిశ్శాస్త్రములకిట్లుకలిగిన విరోధపరిహారమెట్లగుననియును నిజముగ భూమెంతవిస్తృతముగలదనియును తెర్కించి వ్యవస్థాపూర్వకముగ విరోధపరిహారమొనర్చుచున్నారము.

ఈపృథివి యేబదికోట్లనియు నాప్రకారముగా సముద్రములు పర్వతములు ద్వీపములతో నండకటాహముకలదని విష్ణుపురాణము. సూర్యునకునండగోళమునకును మధ్యమందిరువదియైదుకోట్లని శుకోక్తి. అండకటాహముతో భూమండలము నూరుకోట్లవిస్తారముకలదని వారాహపురాణము. రెండుకోట్ల యేబదిమూడులక్షల యేబదివేలయోజనముల సంఖ్యగలది సప్తసముద్రద్వీపములతోనుండిన భూమి యటుపైని స్వర్ణభూమి పదికోటులు. దేవతలకు విహారయోగ్యమైనది. ఆపైని లోకాలోకపర్వతమదికడియమువలె పదివేలామడ విస్తృతముకలదై యుండును. దానికి వెలుపల జీవరహితమునగమ్యమునగు ఘోరమగు తమస్సు ముప్పదైదుకోటుల బందొమ్మిదిలక్షల నలుబదినాలుగువేల యోజనములు ప్రమాణముకలిగియుండును. అటుతర్వాత గర్భోదము సప్తసాగరసంఖ్యగలదియై యుండును. అండకటాహము కోటియామడ కలదియై యున్నదని స్కాందమందును శివరహస్యమందును జెప్పియున్నది. కల్పభేదాదికమువలన సంఖ్యాభేదోక్తియని శ్రీధరాచార్యులవారును విష్ణుచిత్తీయమను విష్ణుపురాణటీకాకారులును జెప్పిరి.

ఇటుపైని శాస్త్రీయమగు యోజన క్రోశ హస్త వితస్తి పరిమాణములను జెప్పుచున్నారము.

అడ్డుగనుంచబడు యవోదరములెనిమిదియైనను నిడువుగనుంచబడు యవలు మూడైన యంగుళమునకు ప్రమాణము జెప్పబడెను. అట్టియంగుళములు పదిరెండు వితస్తియగు. వితస్తిద్వితయము హస్తమగు. నాలుగుహస్తములు దండమగు నట్టిదండములు రెండువేలు క్రోశమగు. క్రోశచతుష్టయము యోజనమనబడును. హూణమానముచే మూడుమైల్సులపైని నూటయిరువదియడుగుల కొలగలది హిందూక్రోశమగుచున్నది. అయిదువేలరెండువందలయెనబదేనడుగులు మైలుకు పరిమాణమని హూణనిర్ణయము. ఈపరిమాణముచే భూమధ్యసూత్ర మేడువేలతొమ్మన్నూటపదిరెండుమైల్సులగును. సూర్యసిద్ధాంతోక్తిచే పదకొండువేల నన్నూట డెబ్బదిరెండు మైల్సులపైని పదివే

లయిన్నూటనలుబదియడుగులు హూణశాస్త్రీయ భూమధ్యసూత్ర పరిమాణ మగు యేడువేల తొమ్మన్నూట పన్నెండు మైల్సులు తీసివెయ్యగా మిగిలిన మూడువేల తేనూట యిరువదిమైల్సులపైని పదివేల యిన్నూటనలుబది యడుగులు జ్యోతిశ్శాస్త్రీయభూమధ్యసూత్రపరిమాణముకంటె నధికమగపడుచున్నది. లోకాలోకాద్రియు మేరుగిరియొక్క యావత్ప్రదేశము కర్మలోకమను పేరుగల యీభూమియు తమఃప్రదేశము గర్భోదము తామసభూతములకు నివాసభూతమైన గర్భోదముతోనున్న తమస్సుకు వెలపలను ప్రతిదిక్కునందు నంతట నండకటాహమునకు లోపలను శ్రీమహాపురుషస్థానమైన శ్రీవైకుంఠలోకమూపైనియండకటాహమని దెలియదగును. భాగవతము హరివంశమునందును బ్రాహ్మణపుత్రులను దెచ్చిన కథను జెప్పుటలో వైకుంఠము నటుల వర్ణించుటచేత నీప్రకారముగా నండకటాహముయొక్క మీదుక్రిందు లవధియు నండోత్రయమును గలిపి యేబదికోటులు భూవిస్తారమని దెలియతగినది.

పూజ్యులగు శంకరాచార్యులవారిచేతను సర్వమును దెలసిన వ్యాసులవారిచేతను వాస్తవముగ జెప్పబడినదాయనిన నట్లులేదని బల్కి పంచాశత్కోటివిస్తారమీభూమియని సకలవేదపురాణేతిహాసస్మృతులను విస్తృతియొనర్చిన వ్యాసులవారిచేత నేదిచెప్పబడినదో యది సర్వభూమియు నండకటాహాదికమును గలసీనదని దెలియదగును. పగటియందు సూర్యకిరణము లెచటయండను గాంతిని జేయవో దనుజాదులచేతనైన నేప్రదేశమందున గతమగు కాలమును దెలియబడదో అట్టి తమస్సని కాశీఖండమందు జెప్పబడెను. ఇంతియకాదు- పురాణకారులు వైరాగ్యముదయించుటకు భగవన్మహిమను దెల్పుటకొరకును తాత్పర్యము గలవారలై జెప్పిన భూసంఖ్యగాని లోకసంఖ్యను గణించుటయందాదరముగలవారలై గాదని దెలియదగును. అల్పరాజ్యముచే నంధులగువారికత్యంతవిరాగము విషాదముదయించుటకై పంచాశత్కోటి విస్తీర్ణముగా భూమిని గల్పింతురని సూర్యసిద్ధాంతమునందున జెప్పబడెను.

ఇంగ్లాండుభూపభూగోళశాస్త్రేస్మిన్నుక్తవానిదం। మృత్పాషాణమయాస్సర్వే గ్రహాణాం మండలా ఇతి ॥ ఇమంభ్రమం ప్రమృజ్యామి పశ్యంతు శ్లక్ష్ణబుద్ధయః। అప్తేజోమండలేష్వేతచ్చంద్రభృగ్వాదికేషుచ। దూరదర్శనయంత్రేణ పశ్యంతి ప్రతిబింబితం। ప్రతిబింబితమూర్ధ్వస్థముకురే పర్వతాదికం। సత్యంచేన్మృత్తికాశైలాస్సత్యాస్స్యుర్గ్రహమండలే॥

ఇంగ్లాండురాజులభూగోళశాస్త్రమునందున గ్రహమండలములన్ని

యము మృత్పాషాణమయములని చెప్పబడెను. ఈభ్రమ నివారణను జేసెదను. సూక్ష్మబుద్ధిగలవారలు చూడవలెను.

అగ్న్యుదకమయములగు చంద్రశుక్రాదిమండలములందు ప్రతిబింబితమైన భూపర్వతాదికమును దూర్బినులవలనను జూచుచున్నారు. ఉపరిభాగమందుండిన యద్దమున ప్రతిబింబితమగు పర్వతభూములు సత్యముగ నందుండిన గ్రహమండలమున మృచ్ఛిలలుండుట నిజము.

ఘన వర్ష గర్జన విద్యుదింద్రధను రశనీ హిమ ప్రస్రవణాదీనా ముత్పత్తిం వ్యాఖ్యాస్యామః॥

చండ చండకిరణ కర తాపవశా జ్జలం పృథివ్యా ఉద్గతం సల్లఘుతయా వియన్మండలె తిష్ఠేత్ బాష్ప మతిసూక్ష్మమదృశ్యంచ అర్ధాజ్జలీయ పరమాణుర్యచ్చాకాశే సముత్తిష్ఠతి యదాచ సంభూయ సంకీర్ణస్సందృశ్యో భవతి తదా మేఘఇత్యభిధీయతె॥ తదుక్తం॥ యదా బాష్పైర్వాయురీదృక్పూర్ణో భవతి యదాన్యత్కిమపి ధారయితుం నశక్నోతి తదా సంభూయ కృత్స్నం బాష్పం స్వస్వగురుత్వేన కణికాకారైః పతేత్ తస్యాఖ్యా వృష్టిరితి కణికారూపేణ వృష్టేఃపతనే ఈశ్వరస్య కీదృశాభిజ్ఞతా ప్రకాశతే యది కరికరవత్ ధారయా వృష్టిః పతేత్ తదా పృథ్వీ ప్రణశ్యేత్ ఇత్యనేనరూపేణ జగతాం మహతీ హానిర్జాయేతఇతి తథాచ శ్రూయతే స్మర్యతేచ॥ ప్రయాభిరాదిత్యస్తపతి రశ్మిభిస్తాభిః పర్జన్యో వర్షతీతి॥ ఆదత్తే రశ్మిభిర్యత్తు క్షితిసంస్థం రసంరవిః। తముత్సృజతి భూతానాం పుష్ట్యర్థం సస్యవృద్ధయఇతి॥ ధూమజ్యోతిస్సలిలమరుతాం సన్నిపాతఏవ ఘనఇతి ఘనశాస్త్రజ్ఞా వదంతి॥

మేఘాభ్యంతరె యద్వహ్నిమయంవస్త్వస్తి తద్వహ్నిమయం వస్త్వేకస్మాన్మేఘాదపరమేఘం ప్రవిశతి తదా విద్యుదుపపద్యతే॥

ఏవంమేఘాంతరప్రవేశమాత్రేణ గంధకముఖ్యవస్తువత్ప్రజ్వలన్మహాంతంశబ్దంకరోతి తదేవ మేఘగర్జనమిత్యభిధీయతె సా విద్యుద్బాధాజనక బాష్పం నాశయతి సమీరణంచేతస్తతశ్చాలయతి యేన వాయుర్నిర్మలస్స్యాత్ ఏవం వృష్టిముత్పాదయతి గ్రీష్మస్య చాల్పత్వం విదధాతిచ లవణవిశేషగంధకమయవస్తునోర్బాష్పం ఖరకరతాపేన పృథివ్యా ఉద్ధాయ యదా మేఘేన యుక్తం భవతి తదా తస్మిన్మేఘే జ్వలిత్వా ఛిన్నభిన్నతాంగతే తద్గర్జనముపజాయతే కారణాంతరంచ యదా తటిద్భిర్వాయుమయం వస్తు ఛిన్నభిన్నతాం యాతి తదా తేనాపి మేఘగర్జనం భవతి ప్రతిధ్వనినా కఠోరత్వం తస్యజాయ

తే శబ్దగుణకాకాశె వాయోర్గత్యా ప్రతిధ్వనిరుత్పద్యతె యతోహి యది వ యురుచ్చైర్భిచభిత్తిపర్వతాదీనా ముపరి నిపతతి తదాసౌ ప్రతిధ్వనిజని ర్భ తీత్యవగంతవ్యమ్॥

వృష్టిర్యదానిపతతి తత్కాణాసుచ రశ్మయః। లగంతీనస్య తద్వ్ శ్చైర్ధన రాకృతివద్ధ్రువం॥ ఉత్పద్యంతె యాస్తుజలకణికాసు రవేఃప్రభాం।ప్రవిశ్యతా స్సరంత్యో దృశ్యంతే లోహితప్రభాః। కణేషుయేషు దృశ్యంతే రశ్మయో ప్రభానిధేః। నిర్గచ్ఛంతి ప్రవిశ్యాశు సాభా నీలా ప్రదృశ్యతె। అనేకవర్ణా బహుధా జాయంతే కణికాస్ఫుటం। సఏవేంద్రస్య ధనురిత్యుచ్యతె భువనేజనైః పర్జన్యనాధో దేవేశస్తస్మాదేతదితీర్యతె॥ సూర్యస్య వివిధావర్ణాః పవనేన ఘట్టితాః॥ కరాస్సాభ్రే వియతి ధనుస్సంస్థానా యేదృశ్యంతె తదింద్రధనుః॥

కేచిదనంతకులోరగనిశ్వాసోద్భూతమాహురాచార్యాః॥ ఇతిప్రవద తి సంహితాయాం వరాహమిహిరాచార్యేణ॥

దృశ్యంతె యాబహువిధా మేఘే శుక్లాదికాఃప్రభాః। కరాస్త్వినస్య తేపిప్రోక్తాస్సూరిభిస్తత్వవేదిభిః॥ దివాకరస్య నికటే స్వర్ఘనె బహుధావిభా వాయునా చలితో మేఘో దృశ్యతే వివిధాకృతిః॥

యచ్ఛీతేనాంబుకణికా స్సంకీర్ణ భూయతేంబరె। తత్పతేత్కరకాకా రా కఠినాద్భృతశీతలా॥

శీతంహిమశ్చ సమయేష్వఖిలేషు వాయో రాయాతి తత్రచ విశేషత ఔత్తరాత్తె। అధిక్యతస్తదుభయోరుపకారఏవ లోకస్యసంభవతి తచ్ఛృణుతే హ వక్ష్యే॥ విధాయదేహం షరసంతు నీరసం తతోబలం తేష్వధికం వితన్వతః। ధరాంసమస్తాం సఫలాంచకుర్వతో ఘ్నుతశ్చతౌ శీతహిమౌ కుకీటాన్॥ తధా చ సుశ్రుతె॥ దక్షిణాయనం వర్షాద్యేమంతేషూత్తరోత్తరం సర్వప్రాణినాం బలంవర్ధతఇతి॥

సూర్యాహృతం యదవనీరసబాష్పమభ్రె సంతిష్ఠతేత్రచ వసత్యనిలో యతోతః। భానోఃకరస్య గగనేఖిలవర్ణభాజ స్సందృశ్యతేచ శితిమాభ్రమతో వినీలం॥

రవ్యాహృతాఖిలపదార్థసుబాష్పయుక్తవహ్న్యంశలేశనిచయాః ఖగ తాస్తఏవ। వాయోర్వశేన విధుతాః క్వచిదాపతంతి నక్షత్రపాతనమితి ప్రవ దంత్యతజ్ఞాః॥

యదాయదాద్వౌ బలవత్సమీరణౌ పరస్పరం సమ్ముఖవర్తినౌస్తః। త

ఖాధవా సుస్థిర వాయువిస్త రేష్వధఃపతత్యాశ్వశనిస్తతస్తతః॥ మేఘేషుయల్ల వణగంధకవస్తునీ స్తః శుష్కేయదాచ లఘునీ గగనోర్ధ్వభాగే। తద్యోగతో జ్వలతి విద్యుది మేఘరుత్వాన్నిఘ్నాతమావహాతఆర్త్రిక్పదుర్వి గానాం॥

సంమూర్ఛితా రవీంద్వోః కిరణాః పవనేన మండలీభూతాః। నానావ ర్ణాకృతయస్త్వన్యభ్రే వ్యోమ్ని పరివేషాః॥

మేఘము, వర్షము, ఉరుము, మెరుపు, నింద్రధనస్సును, పిడుగు ను, మంచుబడుటయునివి మొదలగువాటియుత్పత్తిని జెప్పుదుము.

తీక్ష్ణమగు సూర్యకిరణ తాపమువలన జలము భూమివలనపైకి నా కర్షింపబడినదై చులకనిదవుటచేత నాకాశమందు నిలిచియుండునదియే యబ్బ గావున నతిసూక్ష్మమై యదృశ్యమైయుండి యాకాశమందలి జలసూక్ష్మాంశ ములొకప్పుడీ యబ్బలతోకలసినందున నది దిట్టమైకనపడును. దానిని మేఘమ నిబలుక్కదురు. ఎప్పుడీయబ్బలతో నిట్టివాయువులు పూర్ణములగునో యపుడు దీనిని వేరొకటి ధరించలేకుండునో యపుడాకలసిన యబ్బంతయు తమతమబ రువుచేత కణికాకారములై భూమియందుబడు నదియే వృష్టియనబడును. కణి కారూపముచే వర్షము గురియుటయందీశ్వరునకేమి తాత్పర్యమనిన నేనుగతుం డమువలె వర్షధారలు పడినభూమి నశించునందువలన జగంబులకధికమగు హా నియగునని బరమేశ్వరుడు కణికారూపముగా జలమునువర్షించుటకు సంకల్పిం చెనని. ఇందుకు ప్రమాణము. ఏ కిరణములచే సూర్యుడుతపించు నాకిరణముల చే పర్జన్యుడై వర్షించునని శ్రుతి- సూర్యుడు కిరణములచే భూమియందలి యే రసము నాకర్షించునో మరల నారసమును భూతములయొక్క పుష్టికొరకు స స్యాభి వృద్ధియగుటకు వర్షించునని విష్ణు పురాణవచనము. పొగయును, జ్యోతి స్సును, జలమును, గాలియును వీటిమేళనమే మేఘమని ఘనశాస్త్రజ్ఞులు బలు కుదురు,

మేఘమందలి వహ్న్యంశంఛేదిగలదది మేఘాంతరమున బ్రవేశించు నప్పటిప్రకాశమే మెరుపనదగును.

ఇటులొక మేఘము భేదించుకొని రెండవమేఘమును బ్రవేశించునత్తు డు గంధకాదివస్తువులవలె వెలింగి యొకమహాధ్వనిని బుట్టించు నదియే మేఘగ ర్జనమనబడును.

మెరుపుపీడనుజేసే యబ్బును బోగొట్టును- మెరుపువలన గాలినిర్మ

లమై యిటునటుకదల్చబడు నిందువలన వర్షమును కలిగించును. వేసవిని స్వల్ప ముగా జేయును.

మరియును భూగతమైన లవణవిశేష గంధకమయములైన వస్తువు లయొక్క ఉబ్బ సూర్యకిరణ తాపముచేత భూమినుండి పైకి నాకర్షించబడిన దై యెప్పుడు మేఘముతోగూడుకొనునో, యప్పుడా మేఘమందు ప్రజ్వలించితు నకతునకలైనపుడు పుట్టినధ్వని గర్జనమందురు- మరియు నెపుడు మెరువులచేత మేఘగతమగువాయువు భేదించబడునో యందుచేబుట్టినధ్వనియును గర్జనంబన బడు నది ప్రతిధ్వనిచే కఠోరత్వమునుబొందును. శబ్దగుణకమైనయాకాశమందు వాయువుయొక్క గమనముచేతను ప్రతిధ్వని బుట్టించబడును.ఉన్నతస్థలమునుం డి వాయువు కిందుగా నున్న పర్వతములు మొదలగువాటిపైని బడుచున్నపుడం దువలన బ్రతిధ్వని గలుగుచున్నదని యిందుచేదెలుసుకోతగినది.

వర్షము గురుయునపుడా జలకణములందు సూర్యకిరణములు ప్రస రించినందున నింద్రధనురాకృతిగ నగపడును. వర్ష జల కణములయందు సూర్య కాంతులు ప్రవేశించి బయలుదేరుటవలన నెంద్రనికాంతులును మరికొన్ని కణ ములందున గనుపడు సూర్యప్రభనల్లనైదోచును- వర్ష జల కణిక లనేకవర్ణము లుగలవై యుండడమువలన యాయాయి సంపర్కంబువలనసూర్యప్రభ నానా వర్ణములుకలదై యేదగుపడునో యదియింద్రధనువని చెప్పబడును-పర్జన్యుడన నింద్రుడన భేదములేనందున యాసంబంధముచే నింద్రధనువందురు. మరియును సూర్యుని నానావిధవర్ణములగు కిరణములు మేఘయుక్తమగు నాకాశమందుధ నురాకారముగా నేవి కనపడునో, యవి యింద్రధనువందురు. కొందరనంతు ని వంశ్యులగు నాగవరుల నిశ్వాసమువలన నింద్రధనురాకృతిగ వల్మీకమార్గ మువలన బయలుదేరునని పలుకుదు రాచార్యులని వరాహమిహిరాచార్యుల వారిచేతను సంహితయందున జెప్పబడెను.

మేఘమందునదెలుపు మొదలగునేక విధములగు కాంతులేవిచూడ బడునో యవిమేఘలగ్నసూర్యకరప్రభలని తత్వవేదులగు విద్వజ్జనులచేజెప్పబ డెను. మరియుసూర్యసన్నిధిని మేఘమందనేక కాంతులుచూడబడును. వాయు వుచేగదల్చబడు మేఘములు నానాకృతులై చూడబడును.

ఆకాశమందు మేఘములనుండు జలముతో సంపర్కముగల మంచు గట్టిపడి ఘుటికాకారములై చల్లని ప్రస్రావము కలవైపడునవి వడగళ్లందురు.

చల్లనిమంచు నానాసమయములందనగా ప్రచురముగా నుత్తరవా యువులచేత నాకర్షించబడి భూమియందు ప్రసరించు నది లోకమున నుపకార

మగు నిందునుగూర్చి చెప్పెదము వినుండు. మంచును, చలియును నీరసమగుశరీర మును రసయుక్తముగ జేయును. బలమునువర్ధిల జేయును. సమస్తభూమినిఫలిం పజేసును. కీటకములనునశింపజేయును. సుశ్రుతమునదక్షిణాయనమందలి వర్ష రుతువుకంటె శరదృతువు దానికంటె హేమంత దినములందంతకంతకు సకల ప్రాణులకును బలవృద్ధియగునని.

సూర్యునిచేభూమివలన నాకర్షించబడు నీరసమాకాశమందుండు నో యందు గాలియును వసించు నిందువలన నానావర్ణముగల సూర్యకిరణము నకు నాకాశమందు నీలిమ సంభవించినందువలన నాకాశమును నీలిమని యం దురు.

సూర్యునిచే నాకర్షించబడు సకల పదార్థములయందుగల యుబ్బ తోగూడిన వహ్న్యంశ లేశములాకాశమందుండును. వాయువుచే నొకప్పుడవి చిమ్మపడి తేజోరూపనులై పడును. ఇది తెలియనివారు నక్షత్రములు బడునం దురు.

ఎప్పుడెపుడు ప్రతికూలములగు వాయువులు పరస్పరాభిముఖములై వర్తించునో, లేక స్థిరవాయువును గొట్టినందుననో, ఆవాయుగతమగువహ్న్యం శమతివేగముగ బడు నది పిడుగనబడును.

సూర్యచంద్ర కిరణములొకప్పుడు వాయువశముచే మండలాకార ములై నానావర్ణములై కనబడు నవి గగనమందు పరివేషము లనబడును.

గ్రహణోత్పత్తికారణాని.

నను భగవంతౌ పుష్పవంతౌ పర్వణి రాహుకేతుభ్యాం గ్రస్తౌ భవత ఇతి శ్రుతిపురాణేతిహాసాగమేషు శ్రూయతే । సూర్యాది సిద్ధాంతగ్రంథేషు గభస్తిమాలినం శశీ శశినం భూఛాయాచాచ్ఛాదయతీత్యుక్తం॥

శ్రుతిస్మృతిపురాణానాం విరోధో యత్ర జాయతే। తత్ర శ్రౌతం ప్ర మాణంతు తయోర్ద్వైధే శ్రుతిర్వరేతి స్మరణాచ్ఛ్రుతిం ప్రతిశ్రుతిరేవ ప్రమా హేతుస్తదన్యచ్ఛ్రమమాత్రమితి మన్యామహా ఇత్యాశంకాయాం నిశ్శంకముప పాదయిష్యామః॥

బద్దెను ఛేదించకుండ ధరించుమనుట ఛిన్నముగాని వస్త్రమును ధరించవలయునని దెల్పుటకు ఇంతియే కాదు పిండసమర్పణమున బద్దెనుదీసిన వస్త్రము నితరశుభకర్మలను బద్దెతోనున్నవస్త్రధారణము ననుజ్ఞాతమయ్యున్నది. ఉతకబడినవస్త్రమనుట మలినముగాకుండవలెనని- ఎండినదైయుండవలెనను టార్ద్రవస్త్రధారణముచే రోగియగునని- కాషాయవస్త్రధారణము యతులకుగాని గృహస్థులకుగాదది హేతువుచేతను అవిధినాకృత మకృతప్రాయమగునని నగ్నుడగుటను కాషాయవస్త్రధారికి జెప్పబడెను.

కేవలకౌపీనధారి కటిప్రదేశము మొదలగునవి గప్పకుండునని యొప్పకుండుట- వస్త్రాదికముచే గప్పబడుప్రదేశమునకు కటియనిపేరు. అట్టిస్థలమాచ్ఛాదితముగాకుండు కౌపీనధారి నగ్నుడౌను. కూర్చబడినవస్త్రమనగా పాజామా మొదలగునది యెవరులోపలవస్త్రమునుంచక ప్రత్యేకము పాజామా మొదలగుకూర్చబడినవస్త్రమునుధరింతురో వారలుచూపరానియవయవమును జూపుదురుగాననగ్నులని జెప్పుట. కాలిచినదియుచిరిగినదియు మూషకోపహతముగోమహిష్యాదిఖాదితమునగునదిధరించడముచేజూపరులకరమ్యమునవయవదర్శనము దారిద్ర్యాదిసూచనమునన్యోను. ఉత్తరీయములేకనుభుజించుట పితృకర్మనొనర్చుట దానహోమాచరణయును గూడదని ధర్మఖండము. కచ్చను గట్టక నుత్తరీయములేక శ్రౌతస్మార్తకర్మలను జేయదగదని భృగువు. అత్యంతరక్తవస్త్రము నీలీవసనము మలినమైనది బద్దిలేనిదియు ధరించకూడదని నరసింహపురాణము. నీలరక్తాంబరము దూరముగ త్యంజించవలెను. స్త్రీక్రీడనిమిత్తము శయ్యను దూషింపబడదని ముద్గలులు. కౌసుంభాదిరక్తవస్త్రధారణము దాహమును కఫమును వేడినిజేసును. వాతరోగనివారకము కాంతి సుఖము నిచ్చును. శ్లేష్మమునుబోగొట్టును. తెల్లనిపట్టవస్త్రము తృష్ణను శోషను శ్లేష్మమునుశమించును. థైర్యమునుకాంతియు నిచ్చును. శుక్లవస్త్రము మనోహరము దోషరహితము. పిత్తరోగములను బోగొట్టును. బ్రాహ్మణునకు శ్వేతవస్త్ర

ము క్షత్రియునకత్యంతరక్తవస్త్రము ధారణయోగ్యమగు భృగూక్తి కేనింగశియ నిరేసి యుద్ధసన్నద్ధులగు యోధులకు వస్త్రధారణపరమని జెప్పుచున్నారము. సకలయోధులును రక్తవస్త్రధారులు రక్తమాల్యానులేపనులని శ్రీమహాభారతమునం జెప్పుటనుంచి క్షతరక్తస్రావమగునప్పుడు రక్తవస్త్రము తడచుటచే నొకవర్ణమైనందునదృష్టికిభయంకరముకాదని. శ్వేతవస్త్రమైనయతిబీభత్సమగును.

నీలవస్త్రధారణమున విరహశాంతి యగునని మేఘసందేశకావ్యటీక యందున జూడబడెనందువలన విరహులకౌషధమువలె ననుజ్ఞ జేయబడెను. ఇతరులకదిధరించనర్హముకాదు. వశిష్ఠశాపమువలన త్రిశంకుడు నీలవస్త్రధరుడును నల్లనివాడును కఠినమైనవాడును శిరోజములు ముడచనివాడునునై చండాలత్వమునొందెనని శ్రీమద్రామాయణమున చండాలధారణయోగ్యము నీలవస్త్రమని జెప్పుటచేత నాలుగువర్ణములవారికిని తగదు.

ధూపవర్గః

పాపదౌర్గంధ్యనాశాయ ధూపవర్గో నిరూప్యతే॥ దశాంగధూపేన శిరోరుహాణాం గాత్రస్యవా ధూమనిషేవణేన। భంగంజయేన్మూర్ధ్ని ముఖాక్షిరోగాన్సపీనసాన్వర్ధితకర్ణరోగాన్॥ అగరుంచ జటామాంసి కృష్ణంచ నఖకుందరుం। పంచాంగంధూపయేత్సార్ధం సితయా దివ్యగంధియత్॥ మాసీగుగ్గులుదేవధూపవిజయాతుల్యాచతుర్భిర్ఘనం భాగైర్ద్వాదశభిర్గుడం సముదితం కుష్ఠంతదర్ధంభవేత్। శైలేయంత్రిగుణం ద్విభాగముదితా లాక్షానఖంపంచభిస్సర్వంసమ్మిళితం వదంతివిబుధా ధూపందశాంగాహ్వయం॥

ధూపవర్గము.

దశాంగధూపముచేతను శిరోరుహములు భిన్నముగాకుండును. శరీరారోగ్యముజేసును. శిరోరోగ ముఖరోగాక్షిరోగ కర్ణరోగ పీనసములు నశించును. శ్వేతాగరు కృష్ణాగరు జటామాంసి నఖచిప్ప సాంబ్రాణి యివియైదును పంచదారతోగలిపి ధూపమునువేసిన దివ్యగంధముగలదైయుండును.

జటామాంసిగుగ్గులము సాంబ్రాణి విజయ యివితుల్యభాగములు నాలుగుపాళ్లు కర్పూరము పదియునురెండుపాళ్లు బెల్లము చెంగల్వకోష్ఠ మారుపాళ్లు శిలాజితు మూడుపాళ్లు రెండుపాళ్లు లక్క నఖచిప్పైదుపాళ్లివియన్నియును గలిపివేసిన ధూపము దశాంగమనిపెద్దలందురు.

తిలకవిధిః

అథాతోతిలకవిధింవ్యాఖ్యాస్యామః అథ వస్త్రధారణానంతరమాచ

మ్యా తిలకం తిలతి స్నిహ్యతీతి తిలకం తిలస్నేహనే తస్యవిధిం వ్యాఖ్యాస్యామః విశేషేణవదామః॥

లలాటేతిలకంకుర్యాన్మృదాశాపిచ భస్మనా। తదభావేతు తోయేన చందనేనాపివాద్విజః॥ ఊర్ధ్వపుండ్రం మృదాశుభ్రం లలాటే యస్య దృశ్యతే। సచండాలోపిశుద్ధాత్మా పూతఏవనసంశయఇతి సత్యవ్రతః॥ విష్ణుపాదాకృతింవాపి వేణుపత్రాకృతింతథా। పద్మస్యముకుళాకారం తథైవ కుముదస్యచ॥ పర్వతాగ్రేనదీతీరే ధర్మక్షేత్రే విశేషతః। సింధుతీరేచవల్మీకే తులసీమూలకేపిచ। మృదఏతాస్తు సంగ్రాహ్య వర్జయేదన్యమృత్తికాః॥ శ్యామం శాంతికరం ప్రోక్తం రక్తం వశ్యకరం భవేత్। శ్రీకరం పీతమిత్యాహుర్వైష్ణవం శ్వేతముచ్యతఇతి॥ జాహ్నవీతీరసంభూతాం మృదంమూర్ధ్నా బిభర్తియః। బిభర్తిరూపంసూర్యస్య తమోనాశాయకేవలమితి బ్రహ్మాండపురాణే॥ దర్భపాణిఃప్రకుర్వీత భ్రూమధ్యాదివదీపవత్। శ్రీకామఃపుష్టికామోవా యథేష్టంతిలకంచరేత్। స్నాత్వాపుండ్రంమృదాకుర్యాద్ధోమంకృత్వాతు భస్మనా॥ అభ్యంగోత్సవకాలేతు కస్తూరీచందనాదినా। జపోహోమస్తథాదానం స్వాధ్యాయః పితృతర్పణం। వ్యర్థంభవతితత్సర్వమూర్ధ్వపుండ్రం వినాకృతం। లలాటే తిలకం కృత్వా కుర్యాత్స్నానశ్చవైష్ణవాః। తర్పణంచాపివైశ్రాద్ధమన్యథానిష్ఫలంభవేదితి స్మృతిసారసముచ్చయే॥ ఏతద్భాగవతానాం॥ ఉత। ఓం ఆప్యాయంత్వితి శాంతిః॥ ఓం నమస్కృత్య భగవాన్నారదస్సర్వేశ్వరం వాసుదేవం పప్రచ్ఛ। అధీహిభగవన్నూర్ధ్వపుండ్రవిధిం ద్రవ్యమంత్రస్థానాదిసహితం మేబ్రూహీతి। తగ్ హోవాచభగవాన్వాసుదేవః। వైకుంఠస్థానాదుత్పన్నం మమప్రీతికరం మద్భక్తైర్బ్రహ్మాదిభిర్ధారితం విష్ణుచందనం మమాంగేప్రతిదినమాలిప్తం గోపీభిః ప్రక్షాళనాద్గోపీచందనమాఖ్యాతం। మదంగలేపనం పుణ్యం చక్రతీర్థాంతస్థితం చక్రసమాయుక్తం పీతవర్ణం ముక్తిసాధనం భవతి। అథగోపీచందనం నమస్కృత్యోద్ధృత్య॥ గోపీచందనపాపఘ్న విష్ణుదేహసముద్భవ। చక్రాంకితనమస్తుభ్యం ధారణాన్ముక్తిదోభవ॥ ఇమంమేగంగేతిజలమాదాయ విష్ణోర్నుకమితి మర్దయేత్। అతోదేవాఅవంతు ఇత్యేతైర్మంత్రైర్విష్ణుగాయత్ర్యా కేశవాదినామభిర్వాధారయేత్। బ్రహ్మచారీ వానప్రస్థోవా లలాటహృదయకంఠబాహుమూలేషు వైష్ణవగాయత్ర్యా కృష్ణాదినామభిర్వా ధారయేత్ ఇతిత్రివారమభిమంత్ర్య॥ శంఖచక్రగదాపాణే ద్వారకానిలయాచ్యుత। గోవింద పుండరీకాక్ష రక్షమాంశరణాగతమితి ధ్యాత్వా గృహస్థో లలాటాది ద్వాదశస్థానేషు

అనామికాంగుల్యా వైష్ణవగాయత్ర్యా కేశవాదినామభిర్వా ధారయేత్। బ్ర
హ్మచారీ గృహస్థో లలాటహృదయకంఠబాహుమూలేషు వైష్ణవగాయత్ర్యా
కృష్ణాదినామభిర్వా ధారయేత్। యతిస్తర్జన్యా శిరోలలాటహృదయేషు ప్రణ
వేనైవ ధారయేత్। బ్రహ్మాదయస్త్రయోమూర్తయస్తిస్రోవ్యాహృతయస్త్రీణి
ఛందాంసి త్రయోఽగ్నయ ఇతి జ్యోతిష్మంతస్త్రయఃకాలాస్తిస్రోవస్థాస్త్రయ ఆ
త్మానః పుండ్రాస్త్రయ ఊర్ధ్వా అకార ఉకార మకార ఏతే ప్రణవమయోర్ధ్వ
పుండ్రాస్తదాత్మానదేతదోమితి- తానేకధాసమభవతి। ఊర్ధ్వమున్నమయత
ఇత్యోంకారాధికారీ। తస్మాదూర్ధ్వపుండ్రంధారయేత్।పరమహంసో లలాటే
ప్రణవేనైకమూర్ధ్వపుండ్రంవాధారయేత్। తత్ప్రదీపప్రకాశం స్వాత్మానం
పశ్యన్యోగీమత్సాయుజ్యమవాప్నోతి। అథవా న్యస్తహృదయపుండ్రమధ్యే వా
హృదయకమలమధ్యే వా తస్యమధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వావ్యవస్థితః। నీల
తో యదమధ్యస్థా విద్యుల్లేఖేవభాస్వరా। నీవారశూకవత్తన్వీ పరమాత్మా వ్యవ
స్థిత ఇతి। అతఃపుండ్రస్థం హృదయపుండరీకేషు తమభ్యసేత్।క్రమాదేవంస్వమా
త్మానంభావయేన్మాంపరంహరిం। ఏకాగ్రమనసాయోమాం ధ్యాయతే హరిమ
వ్యయం। హృత్పంకజేచస్వాత్మానం సముక్తో నాత్రసంశయః। మద్రూపమద్వ
యం బ్రహ్మ ఆదిమధ్యాంతవర్జితం। స్వప్రభం సచ్చిదానందం భక్త్యాజానాతి
చావ్యయం। ఏకోవిష్ణురనేకేషు జంగమస్థావరేషుచ। అనుస్యూతో వసత్యాత్మా
భూతేష్వహమవస్థితః। తైలం తిలేషు కాష్ఠేషు వహ్నిః క్షీరే ఘృతం యథా।
గంధఃపుష్పేషుభూతేషు తథాత్మావస్థితోహ్యహం। బ్రహ్మరంధ్రే భ్రువోర్మ
ధ్యే హృదయేచిద్రవింహరిం। గోపీచందనమాలిప్య తత్ర ధ్యాత్వాప్నుయాత్ప
రం। ఊర్ధ్వదండోర్ధ్వరేతాశ్చ ఊర్ధ్వపుండ్రోర్ధ్వయోగవాన్। ఊర్ధ్వంపదమ
వాప్నోతి యతిరూర్ధ్వం చతుష్కవాన్। ఇత్యేతన్నిశ్చితంజ్ఞానం మద్భక్త్యాసిధ్య
తిస్వయం। నిత్యమేకాగ్రభక్తిస్స్యాద్గోపీచందనధారణాత్। బ్రాహ్మణానాం
తుసర్వేషాం వైదికానామనుత్తమం। గోపీచందనవారిభ్యామూర్ధ్వపుండ్రం వి
ధీయతే। యే గోపీచందనాభావే తులసీమూలమృత్తికాం। ముముక్షుర్ధారయే
న్నిత్యమపరోక్షాత్మసిద్ధయే॥ అతిరాత్రాగ్నిహోత్ర భస్మాగ్నేర్భసితమిదం వి
ష్ణుస్త్రీణిపదేతి మంత్రైర్వైష్ణవగాయత్ర్యా ప్రణవేనోద్ధూళనంకుర్యాత్। ఏ
వంవిధినాగోపీచందనంధారయేత్। యస్త్వధీతేవా సర్వపాతకేభ్యఃపూతోభ
వతి పాపబుద్ధిస్తస్యనజాయతె ససర్వేషుతీర్థేషుస్నాతోభవతి ససర్వయజ్ఞైర్యా
జితోభవతి ససర్వైర్దేవైఃపూజ్యోభవతి శ్రీమన్నారాయణే మయ్యచంచలాభ

క్తిశ్చభవతి ససమ్యగ్జ్ఞానంచలబ్ధ్వా విష్ణుసాయుజ్యమవాప్నోతి నచపునరావర్తతే నచపునరావర్తత ఇత్యాహ భగవాన్వాసుదేవః యస్త్వేతద్వాధీతే సోప్యేవమేవ భవతీత్యోంసత్యమిత్యుపనిషత్ ఓంఆప్యాయంత్వితి శాంతిరితివాసుదేవోపనిషత్॥ అధవరాహోపనిషత్॥ శ్రీవరాహఉవాచ॥ శ్వేతమృత్తికాం దేవీం। మృత్తికేహనమే పాపమితినమస్కృత్య। ఓంబలమితి హస్తేనోద్ధృత్య గంధద్వారేతి జలమాదాయ। అశ్వక్రాంతేత్యాదిభిః ప్రార్థయేత్। ఇమంమేగంగేతి జలం నిక్షిప్య విష్ణోర్నుకమితిమర్దయేత్। మధ్యేమూలమంత్రం లిఖిత్వా। అతోదేవా అవంతునః। ఇత్యాదిభిర్విష్ణుగాయత్ర్యాచ త్రివారమభిమంత్ర్య॥ శ్వేతమృద్దేవి పాపఘ్ని విష్ణుదేహసముద్భవే। చక్రాంకితేనమస్తేస్తు ధారణాన్ముక్తిదాభవ॥ శ్రీచూర్ణం శ్రీకరందివ్యం శ్రియశ్చాంగసముద్భవం। పుండ్రద్వయస్య మధ్యేతు ధార్యం మోక్షార్థిభిర్నరైః॥ అధకాత్యాయనోపనిషత్॥ తదుత్పన్నేద్వేశాఖే తత్రైవమధ్యవకాశోంగుళాదన్యూనః। సశ్రీః ప్రతిష్ఠాయై। శ్రీహారిద్రాయతశ్శ్రీమాన్భవతి। భరద్వాజః॥ ఆచమ్యధారయేత్పుండ్రాన్మృదా శుభ్రేణపూర్వవత్। నాసికామూలమారభ్య కేశాంతంపరికల్పయేత్। తతోదివ్యంచ హారిద్రం సామోదంతులసీదళం। మంత్రేణధారయేచ్చూర్ణం లలాటే మస్తకేతధా॥ అత్రిః॥ ఊర్ధ్వపుండ్రస్యమధ్యేతు రజనీచూర్ణముత్తమం। లక్ష్మీరూపంధరేన్నిత్యమన్యద్రవ్యం నధారయేత్॥ సనత్కుమారః॥ విలోక్యదర్పణం విద్వానూర్ధ్వపుండ్రం మనోహరం। కుర్యాన్మంగళకాంక్షీ హారిద్రాచూర్ణసంయుతం॥

అధస్మార్తానాంతు విశేషం వదామః। ఊర్ధ్వపుండ్రం త్రిపుండ్రంవా బ్రాహ్మణైః కర్మకర్తృభిః। వర్జయేత్తిలకం ఫాలే శ్రాద్ధేచైవతు తర్పణే॥ అభ్యంగే సూతకేచైవ వివాహేపుత్రజన్మని। మాంగళ్యేషుచ సర్వేషు నధార్యం గోపిచందనమితి శాకలః॥ ఓం అధకాలాగ్నిరుద్రం భగవంతం సనత్కుమారః పప్రచ్ఛ అధీహిభగవంస్త్రిపుండ్రవిధిం ససత్వం కింద్రవ్యం కియత్స్థానం కతిప్రమాణం కా రేఖాః కేమంత్రాః కాశక్తిః కిందైవతం కఃకర్తా కింఫలమితిచ తగ్హోవాచ భగవాన్కాలాగ్నిరుద్రః యద్ద్రవ్యం తదాగ్నేయం భస్మ సద్యోజాతాదిపంచబ్రహ్మమంత్రైః పరిగృహ్యాగ్నిరితిభస్మ వాయురితిభస్మ ఖమితి భస్మ జలమితిభస్మ స్థలమితిభస్మేత్యనేనాభిమంత్ర్య మానస్తోక ఇతి సముద్ధృత్య మానోమహాంతమితిజలేనసంసృజ్య త్రియాయుషమితి శిరోలలాటవక్షస్కంధేషు త్రియాయుషైస్త్ర్యంబకైస్త్రిశక్తిభిస్తిర్యక్తిస్రో రేఖాః త్రియాయుషం జమదగ్నేః కశ్యపస్యత్రియాయుషం యద్దేవానాంత్రియాయుషంతన్మే అస్తుత్రియాయుషం త్ర్యంబకంయజామహే సుగంధింపుష్టివర్ధనం ఉర్వారుకమివ బంధనా

వృతోర్ధ్వపుండ్రయమూర్ధ్యతాత్। ప్రకుర్వీత। వ్రీతమేతచ్ఛాంభవం సర్వేషు వేదేషు వేదవాదిభిరుక్తం భవతి తస్మాత్సమాచరేన్ముముక్షుర్నపునర్భవాయేతి కాలాగ్నిరుద్రోపనిషత్॥ శ్రుతిస్మృతిభ్యామూర్ధ్వపుండ్రత్రిపుండ్రధారణేనాతివాదృష్టఫలందర్శయా మోధతమాలపత్రతిలకచిత్రకాణివిశేషకమిత్యమరకోశే తిలకపర్యాయేష్వశేషేషు చలలాటశోభాతిశయద్యోతనార్థోలక్ష్యతే॥ అపిచ చరకాదయోగోపీచందనభస్మధారణేనాతివదృష్టఫలమనువదంతీదం॥

గోపీచందనమగ్నిదీప్తిజననం హైత్యస్యశాంతిప్రదం నానాక్లేశనివారణాయ జనితం లక్ష్మీనివాసాస్పదం। పాపానాంవినిహంతి వాంతిశమనం శోకస్యవిచ్ఛేదనం పుణ్యైఃపూర్వకృతైర్విశిష్టమనుజైర్యత్నాత్సదాలభ్యతే॥ పుణ్యాం గోమయభస్మభాగ్యజనితం శ్లేష్మాణమున్మీలయద్వాతఘ్నం కిల జూర్తి వేగశమనం రక్తస్యశాంతిప్రదం। ప్రీతింలోకగురుస్తనోతి నితరాం పాషండసంజీవనం భీతింహంతి పిపీలికాదివిహితాం తచ్ఛీతపైత్యాపహం॥ జూర్తివేగశమనం జ్వరవేగశమనమిత్యర్థః॥ అథజ్వరేజూర్తిరిత్యమరః॥

నను త్రిపుండ్రోర్ధ్వపుండ్రయోర్గ్రాహ్యమేకమేవ స్యాన్నద్వయమపీత్యాశంక్యోచ్యతే। శ్రుతిద్వైధంతు యత్ర స్యాత్తత్రధర్మావుభౌస్మృతావితి స్మరణాత్స్మృత్యనుగ్రాహకోర్ధ్వపుండ్రత్రిపుండ్రధారణరూపధర్మం తుల్యబలమేవ స్యాత్తత్రాపి వృద్ధాచారో బలీయాన్॥ తదుక్తం॥ సర్వజనపదేష్వేకాంత సమాహితమార్యాణాంవృత్తంసమ్యగ్వినీతానాం వృద్ధానామాత్మవతామలోలుపానామదాంభికానాం వృత్తసాదృశ్యం భజేతైవముభౌ లోకావభిజయతీత్యాపస్తంబః॥ సమయశ్చైవసాధూనాం ప్రమాణంవేదవచ్ఛవేదితిచ॥

తిలకవిధి.

వస్త్రధారియై ధూపమును వేసికొనినపిమ్మట తిలకమునుంచుకొనువిధిని జెప్పుచున్నారము.

మెరుగైయుండునదిగనుక తిలకమనబడును. మృత్తిచేతను భస్మముతో జలముతోడ చందనముచేనైన ద్విజుడు తిలకము లలాటమందుంచవలెను. శుభ్రమగునూర్ధ్వపుండ్రమెవనిలలాటమందగపడునో వాడు చండాలుడైనను శుద్ధాంతఃకరణగలవాడై సంశయములేకను పవిత్రుడగునని సత్యవ్రతుడు.

విష్ణుపదాకృతియైన వేణుపత్రాకృతిగాని పద్మముకుళాకారము లేక కలువముకుళమువలె పర్వతాగ్ర నదీతీర ధర్మక్షేత్ర సింధుతీర వల్మీక తులసీ

మూలమృత్తికలచే తిలకముంచవలె నితరమృత్తికలు గ్రహించదగినవి కావు. శ్యామమృత్తిక శాంతికరము. రక్తమృత్స్న వశ్యకరము. పచ్చనగునది శ్రీకరము. శ్వేతము వైష్ణవమని జెప్పబడుచున్నది. ఎవడుగంగానదీతీరమృత్తికను ఫాలమందుధరించునో వాడు సూర్యరూపమును ధరించునని బ్రహ్మాండపురాణము. దర్భపాణియై భ్రూమధ్యము మొదలగునటుల ప్రకృష్టదీపమువలె శ్రీకాముడును పుష్టికాముడును యథేచ్ఛగా తిలకముంచవలెను. స్నానమొనర్చి మృత్తికచే హోమమొనర్చి భస్మతో నభ్యంగోత్సవకాలముల కస్తూరితోడ పుండ్రముంచవలెను. జపము హోమము దానము స్వాధ్యాయము పితృతర్పణమును పుండ్రములేక జేసిన వ్యర్థమగును. లలాటమునతిలకముంచి వైష్ణవులును శైవులును తర్పణమును జేయవలెను. లేకుండిన శ్రాద్ధము నిష్ఫలమగునని స్మృతిసారసముచ్చయము. భాగవతులవశ్యమిడియాచరణకుదెత్తురు.

ఇంతియెకాదు వాసుదేవోపనిషత్తుయందు శ్రీవాసుదేవులు నారదులకొరకుపదేశించుటలో వైకుంఠమందుత్పన్నమై భగవంతులకు ప్రీతికరమై బ్రహ్మాదిభక్తులచే ధారితమై శ్రీవిష్ణుదివ్యశరీరమున ప్రత్యహము ధరించబడినదియై గోపికలచే జేయబడు నభిషేకమువలన గోపీచందనాఖ్యనొంది పవిత్రమై చక్రతీర్థాంతమందుండి చక్రముతోగలసినదియై పచ్చనిరంగుగలిగి ముక్తిహేతువగుచున్నది. గోపీచందనమును నమస్కరించి యెత్తి ఓగోపీచందనమా విష్ణుదేహమునంబుట్టినదానా పాపములనుబోగొట్టుదానా చక్రముచేనంకితమైనదానా ధారణచేముక్తినిచ్చుదానవుగావలెను. ఇమంమేగంగయనుమంత్రముచేతను జలమునుస్వీకరించి విష్ణోర్నుకమను మనువునుజపించుచు గోపీచందనముగలిపి అతోదేవాఅవంతనెదు మంత్రములతో విష్ణుగాయత్రిచేతను లేక కేశవాదినామములతోడనైన ధరించవలెను. శంఖచక్రగదల హస్తముచేధరించిన నాశరహితుడైన ఓద్వారకావాసీ తెల్లతామరపూలదళములవంటినేత్రములుగలవాడా గోవిందుడా నినుశరణునొందిననురక్షించుమని ధ్యానమునుజేసి గృహస్థు లలాటము మొదలు పన్నెండుస్థలముల ననామికాంగుళిచేతను వైష్ణవగాయత్రిచేతనైన కేశవాదినామముల చేతనైన ధరించవలెను. బ్రహ్మచారి వానప్రస్థును లలాటకంఠబాహుమూలములయందు వైష్ణవగాయత్రిచేతనైన కృష్ణాదినామములచేతనైన ధరించవలెను. యతి తర్జనితో లలాటహృదయములయందు ప్రణవముచేతను ధరించవలెను. గోపీచందనాభావమందు తులసీమూలమృత్తికను ధరించవలెనపరోక్షాత్మసిద్ధికి ముముక్షువని యుపనిషదనుగ్రాహకమైయున్నది. మంత్రములుపనిషదర్థరహస్యములును దేశభాషాగ్రంథములచేవ్రా

సుటాచారముతేనందున యీయంత్రరహస్యార్థములదెనుగించక దిఙ్మాత్రప్రదర్శన మొనర్చితిమి. ... ...

వరాహోపనిషత్తుయందు శ్వేతమృత్తికారూపమగు దేవినిమృత్తికే హనమేపాపమనుమంత్రముచేతను నమస్కరించి ప్రణవయుక్తమగు బలమను మంత్రముచేతను హస్తముతోదీసి గంధద్వారమనెడిమంత్రముచేతను జలమున గ్రహించి యశ్వక్రాంతమనుమంత్రములచేతను బ్రార్థించవలెను. ఇమంమేగంగయనుమంత్రముచేతను జలమునుబోసి విష్ణోర్నుకమను మంత్రమును బఠించుచు మర్దించవలెను. మృత్తికమధ్యను మూలమంత్రమును వ్రాసి అతోదేవాఅవంతునః అనుమంత్రమును విష్ణుగాయత్రిని ముమ్మారుపచించి దేవతాస్వరూపిణియైనట్టి ఓ శ్వేతమృత్తికా పాపములనుబోగొట్టేదానా విష్ణుదేహమునుంచి పుట్టినదానా చక్రముచేతను చిహ్నితమైనదానా నీకొరకు నమస్కారమాగాక ధారణవలనముక్తినిచ్చుదానవాగాక యనిబఠించి మోక్షార్థులచేత పుండ్రద్వయమధ్యమందు లక్ష్మీకరము దివ్యమునగు శ్రీలక్ష్మీశరీరమువలనబుట్టిన శ్రీచూర్ణమును ధరించదగునని జెప్పియుండెను.

కాత్యాయనోపనిషత్తుయందు శ్వేతమృత్తికవలనరచించిన రెండు రేఖలమధ్యమందగుళముకంటెలెక్కువగానియవకాశముంచవలెనది శ్రీహరిద్రాస్వరూపముగాన లక్ష్మీసంపన్నుడౌను. హరిద్ర లక్ష్మీరూపమని జెప్పి యది శ్వేతమృద్రచితోర్ధ్వపుండ్రద్వయమధ్యమున నూర్ధ్వరేఖాకారముగా నుంచవలెనని జెప్పబడెను. ... ...

ఆచమనమొనర్చి శుభ్రమగు మృత్తుచే పుండ్రద్వయమును నాసికామూలమునుంచి కేశములపర్యంతమునుంచి వాటిమధ్యను తులసీదళయుక్తమగు దివ్యమైన హరిద్రాచూర్ణమును మంత్రయుక్తముగ లలాటమున శిరమున ధరించుమని భరద్వాజులు. ... ...

ఊర్ధ్వపుండ్రముయొక్క మధ్యమమున శ్రేష్ఠమును లక్ష్మీరూపమునగుహరిద్రాచూర్ణమునుధరించవలెను.మరియొకద్రవ్యముధార్యముకాదనియత్రి.

వేత్తయగువాడద్దమునుజూచి మంగళమునుగోరుచున్నవాడై మనోహరమగు నూర్ధ్వపుండ్రమును హరిద్రాచూర్ణముతో నుంచుకొనుమని సనత్కుమారులు. ... ...

స్మార్తులకు విశేషమును జెప్పెము.

కర్మను జేయు బ్రాహ్మణుల చేతను శ్రాద్ధమందున తర్పణమందైన నూర్ధ్వపుండ్రము లేక త్రిపుండ్రమును ఫాలమందుంచరాదు. అభ్యంగన మొనర్చికొని సూతకమున బుత్రజన్మమందున మంగళావహమగు సకలకర్మలను గోపీచందనమును ధరించరాదని శాకలుడు.

సనత్కుమారులకు కాలాగ్నిరుద్రులు త్రిపుండ్రవిధిని కాలాగ్నిరుద్రోపనిషద్రూపమున నుపదేశించిరి. ఆగ్నేయమగు భస్మను సద్యోజాతాది పంచబ్రహ్మమంత్రముల చేతను గ్రహించి అగ్నిరితిభస్మ వాయురితిభస్మ ఖమితిభస్మ జలమితిభస్మ స్థలమితిభస్మ యనుమంత్రములచే నభిమంత్రించి మానస్తోకేయనుమంత్రముచే నుద్ధృతమొనర్చి మానోమహాంతమనుమంత్రముతో జలమువేసి కలపి త్రియాయుషమనెడి మనువుచే శిరోలలాటవక్షస్స్కంధములందు త్రియాయుషైస్త్ర్యంబకైస్త్రిశక్తిభిరనుమంత్రములతో నడ్డుగా మూడురేఖలనుంచవలెను. ఈశానసంబంధమగు నీవ్రతమును సకలవేదములందును వేదవాదులచే జెప్పబడెను. గాన మోక్షకాంక్షగలవాడాచరించవలె దిరుగజన్మనొందకుండుటకని శ్రుతిస్మృతులవలన నూర్ధ్వపుండ్రత్రిపుండ్రధారణముచే నత్యంతాదృష్టఫలమునుజూపి యటుపిమ్మట తమాలపత్రతిలకము విచిత్రక విశేషకమీశబ్దములు సమార్థకములని యమరుడు. తమాలపత్రమువలెనుండునది, మెఱుగైయుండునది, చిత్రమైయుండునది, ఒప్పిదముతోగూడియుండునది యని తిలకనామములకర్థముగాన లలాటశోభార్థము తిలకధారణమని గానబడుచున్నది. ఇంతియేకాదు. గోపీచందనధారణము లక్ష్మీనివాసాస్పదము పైత్యశాంతినిజేసు నగ్నిదీప్తిని బుట్టించు వాంతిని పాపములను కష్టములను దుఃఖములను బోగొట్టును. పూర్వకృతపుణ్యముగల శిష్టజనముచే యత్నమున సర్వదా లభించును. గోమయభస్మము రక్తశాంతిని శ్లేష్మమును బుట్టించును. వాతమును జ్వరవేగమును చీమలుమొదలగు కీటబాధను శీతపైత్యములను బోగొట్టును. ప్రీతిని సకలలోకేశ్వరుడు జేయును- పాషండులకు జీవనమయ్యెందునని యుగు చరకులు దృష్టఫలమగపరచిరి.

ఓయీ త్రిపుండ్రోర్ధ్వపుండ్రములలో గ్రహించదగునది యొకటయ్యేను రెండునుగావని శంకించి బలుకబడును.

శ్రుతులు ద్వివిధముగ జెప్పినవుడవి రెండును ధర్మములని జెప్పబడినవనుమనుస్మరణమువలన శ్రుతులచేననుగ్రహించబడిన త్రిపుండ్రోర్ధ్వపుండ్ర

ధారణము స్వరూపముగాగల పరమధర్మము సమూపబలమెయగును. అందు లోను వృద్ధాచారము బలమైనది యటుల జెప్పబడెను.

సకలదేశములందు నత్యంతనియమముగల పెద్దలవ్యాపారముగలిగి జక్కగశిక్షితులైనట్టియు వృద్ధులాత్మవేత్తలచంచలులు దంభశూన్యులునగు వారలయొక్క వృత్తసామ్యమును బొందినవారలిహపరములను జయింతురని యాపస్తంబులు. ... ...

సాధువులసంకేతము వేదోదితమువలె ప్రమాణమగుననియును.

అంజనవిధిః

అథాంజనవిధింవ్యాఖ్యాస్యామః॥ అథవస్త్రతిలకధారణానంతరం అం జనస్య సౌవీరాంజనస్య విధిం ధారణప్రకారం వదామః॥ యథాచమనుః॥మై త్రప్రసాధనంస్నానం దంతధావనమంజనం। పూర్వాహ్ణఏవ కుర్వీత దేవతా నాంచపూజనమితి॥ మన్వనుజ్ఞాతాంజనం దృష్టఫలజనకమేవ॥ తథాచసుశ్రుతే॥ సుఖంలఘునిరీక్షేత దృఢంపశ్యతి చక్షుషా। మతంశ్రోతాంజనంశ్రేష్ఠం విశుద్ధం సింధుసంభవం। దాహకండూమలఘ్నంచ దృష్టిక్లేదరుజాపహం। అక్ష్ణోరూపా వహంచైవ సహతే మారుతాతపౌ। ననేత్రరోగాజాయంతే తస్మాదంజనమా చరేదితి॥ ఆశ్వలాయనగృహ్యసూత్రే అశ్మనస్తేజోసి చక్షుర్మేపాహీతి చక్షు షీ ఆంజయీతేతి మంత్రముక్తం। సవ్యంనేత్రం పూర్వమాంజయిత్వా తతో ద క్షిణమాంజయీత॥ సవ్యంమనుష్యాఆంజతే ప్రథమమితిశ్రుతేః॥

అంజనవిధి.

వస్త్రతిలకధారణమును జెప్పి సౌవీరాంజనముయొక్క ధారణప్ర కారమును జెప్పుచున్నారము. ... ...

మిత్రదేవతాకమగు మలోత్సర్జనకర్మయు నలంకారము స్నానము దంతధావనమంజనము దేవపూజయునుపూర్వాహ్ణమందాచరించుమనిమనువు.

ఈఅంజనధారణము దృష్టఫలమునే బుట్టించునటుల సుశ్రుతమున జెప్పబడెను. ... ...

సింధుసంభవము శుద్ధమునగు సౌవీరాంజనమువలన సుఖము సూ క్ష్మమునగునట్లు దృఢముగ జూచును. దాహము దురద పుసి దుర్గోత్రమలు క్లేదమును బోగొట్టును. నేత్రమునకు కాంతిని దెచ్చును. వాతాతపములను స హించును గాన యంజనధారణమావశ్యకమని.

అశ్మన స్తేజోసి చక్షుర్మే పాహి యని మంత్రోచ్చారణతో నంజన ధారణమును జేయుమని యాశ్వలాయనులు. సవ్య నేత్రమందున కాటుకనుంచి యటుపైని కుడి నేత్రమందుంచుమని శ్రుతి.

సంధ్యా విధిః

అథాతోసంధ్యావిధింవ్యాఖ్యాస్యామః॥ అథ స్నానాద్యనంతరం సంధ్యావిధిం సమ్యక్ ధ్యాయంత్యస్యామితి సంధ్యా। ధ్యైచింతాయాం తస్య విధానం బ్రూమః॥ యద్వా సంధాభవా సంధ్యా। ఉపాస్తే సంధివేళాయాం నిశాయాం దివసస్యచ। తామేవ సంధ్యాం తస్మాత్తు ప్రవదంతి మనీషిణ ఇతివ్యాసః॥ సంధ్యానామార్కబింబాభివ్యక్తాదిత్యశబ్దవాచకా పరబ్రహ్మరూపా చిచ్ఛక్తిరేవ సంధ్యా దేవ తేత్యుక్తం॥ ఉద్యంతమస్తంయంతమాదిత్యమభిధ్యాయన్కుర్వన్బ్రాహ్మణో విద్వాంత్సకలం భద్రమశ్నుతేసావాదిత్యోబ్రహ్మేతి బ్రహ్మైవసన్బ్రహ్మాప్యేతియఏవంవేదేతిశ్రుతిః॥ అస్యార్థః॥ వక్ష్యమాణ ప్రాణాయామాదికర్మకుర్వన్సంధ్యావాచ్యమాదిత్యం బ్రహ్మేతి ధ్యాయన్ ఐహికాముష్మికం సకలంభద్రమశ్నుతే। యఏవముక్తధ్యానేన శుద్ధాంతఃకరణో బ్రహ్మసాక్షాత్కరుతే। సపూర్వమపిబ్రహ్మైవసన్। అజ్ఞానాజ్జీవత్వంప్రాప్తః తత్సాక్షాత్కారేణ జ్ఞానావగమె బ్రహ్మైవప్రాప్నోతీతి॥ యా సంధ్యాసాజగత్సూతిర్మాయాతీతాహినిష్కళా। ఈశ్వరీకేవలాశక్తిస్తత్వత్రయసముద్భవా। ధ్యాత్వార్కమండలగతాం సావిత్రీంవై జపేద్బుధ ఇతివసిష్ఠః॥ తత్ర తావత్సంధ్యావందనం నిత్యం అహరహస్సంధ్యాముపాసీతేతి శ్రుతౌ వీప్సావశాత్। అర్ధమాసేఅర్ధమాసేప్రవృజ్యతే। వసంతేవసంతే జ్యోతిషాయజేతేత్యాదౌ తథా దర్శనాత్॥

అథసంధ్యాకాలోవిచార్యతే॥ తత్రముఖ్యకాలఉక్తః॥ ఛాందోగ్యే। సంధౌసంధ్యాముపాసీత। జ్యోతిషాజ్యోతిషాదర్శనాత్సంధిరితి అస్యార్థః। అత్ర జ్యోతిఃపదం సూర్యనక్షత్రవాచికం। తథాచ।జ్యోతిషాదర్శనాదర్ధాస్తమితసూర్యదర్శనకాలమారభ్య నక్షత్రోదయపర్యంతం యఃకాలస్ససంధిః। తత్ర సాయంసంధ్యాముపాసీతా। విదధీత। తదుక్తం॥ అర్ధాస్తమితకాలాద్యస్సంధిరాతారకోదయాత్। తత్రసంధ్యాముపాసీత సాయంకాలె సమాహితఇతి॥జ్యోతిషోదర్శనాన్నక్షత్రకాలమారభ్య సూర్యదర్శనకాలాద్యస్సంధిః తత్ర ప్రాతస్సంధ్యాముపాసీత॥ అహోరాత్రస్య యస్సంధిస్సూర్యనక్షత్రవర్జితః। తత్ర

సంధ్యాముపాసీత సాయంప్రాతస్సమాహితఇతి॥ ఉదయాత్ప్రాక్తనీసంధ్యా ఘటికాత్రియముచ్యతే। సాయంసంధ్యాత్రిఘటికా అస్తాదుపరి భాస్వతః॥ ఏతాదృశముఖ్యకాలాసంభవే అనుకల్పస్యాపి విహితఇతి న్యాయేన మధ్యమాధమకాలేప్యావశ్యకమాచరితవ్యమేతత్కర్మేత్యాచుర్మునయః। తద్యథా॥ ఉత్తమాసూర్యసహితా మధ్యమానుదితతారకా। అధమాతారకోపేతా సాయంసంధ్యాత్రిధామతా॥ ఉత్తమాతారకోపేతా మధ్యమా లుప్తతారకా। అధమాసూర్యసహితా ప్రాతస్సంధ్యాసమాహితా॥ ఏవంభూతోపి ముఖ్యకాల ఏవ। తస్మింస్త్రివిధేకాలే యస్తు సంధ్యాం నానుతిష్ఠతి బ్రాహ్మణో నభవతి॥ ద్వాదశాహమనగ్నేస్తు సంధ్యాకాలోవిపర్యయః। పఠితాఖిలవేదోపి శూద్ర ఏవ నసంశయఇతి శాతాతపః॥ కాలేతువందితా సంధ్యా స్వర్గమోక్షప్రదాయినీ। అకాలేవందితాసంధ్యా సాచవంధ్యావధూరివేతి గౌతమః॥

సంధ్యావిధి.

స్నానవస్త్రధారణాంజనానంతరమునసంధ్యావిధినిజెప్పుచున్నారము. ఈకర్మయందునజక్కగధ్యానముజేయబడును. గానసంధ్యయనబడును. లేకదిన పూర్వాపరమధ్యాహ్న సంధుల నుపాసనజేయునదిగాన సంధ్యయనబడునని యును వ్యాసులు. ... ...

సంధ్యయనగా సూర్యబింబమందభివ్యక్తమగు నాదిత్యశబ్దమునకర్థమగు పరబ్రహ్మవాచకమైన చిచ్ఛక్తికి పేరు. సర్వముసేదికారణమువలన స్వీకరించునో యదికారణముచే నాదిత్యుడనబడునని యుపనిషదవ్యుత్పత్తిచేత నశేషవిషయభోక్తాదిత్యుడని యర్థము.

సధ్యావాచ్యుడగునాదిత్యుని బ్రహ్మమనిధ్యానమొనర్చి నైమిహికాముష్మికరూపమగు సకలమంగళములనొందుననగ నీధ్యానమున శుద్ధాంతఃకరణుడై బ్రహ్మమును సాక్షాత్కారమొనర్చికొనునని శ్రుతి.

సంధ్యయనగా జగత్కారణమును సర్వనియామక మాయాతీత నిష్కళవస్తువదియర్కమండలమునధ్యానమొనర్చి గాయత్రీమంత్రమును జపించుమని వశిష్ఠులు. ... ...

సంధ్యావందనమునకుత్తమమధ్యమాధమకాలములనుజెప్పుచున్నారము

సూర్యాస్తమయ సమయముమొదలు నక్షత్రదర్శనావధి యుత్తమకాలము సాయంసంధ్యకు. నక్షత్రాస్తమయాదసూర్యోదయపర్యంతము ప్రా

తస్సంధ్యాకాలము. సూర్యనక్షత్రవర్జితమైన దినరాత్రుల మధ్యమమగు కాలము సంధ్యోపాసన ముఖ్యకాలమనియును. సూర్యోదయమునకు ముందును సూర్యాస్తమయమునకువిమ్మటను మూడేసిగడియలు ప్రాతస్సాయంసంధ్యోపాసనకు ముఖ్యకాలములు. నక్షత్రోదయమగుచునుండుకాలము మధ్యమము. నక్షత్రోదయమైనపైని యధమకాలము. ముఖ్యకాలమందాచరించుటకనుకూలించకుండిన మధ్యమాధమకాలములయందాచరించవలెననియును. పన్నెండుదినములగ్న్యుపాసనజేయక కాలమున సంధ్యనొనర్చకుండిన యఖిలవేదపఠనమొనర్చిన బ్రాహ్మణుడైనను నిస్సంశయముగ శూద్రుడగునని శాతాతపులు. కాలమందాచరితమగుసంధ్య స్వర్గమోక్షములనిచ్చును. అకాలసంధ్య వంధ్యాస్త్రీవలెవ్యర్థమనిగౌతములు. ... ...

ఆచమనవిధిః

ఆచమనంత్రివిధం। శ్రౌతం స్మార్తం పురాణంచేతి॥ తత్ర ప్రత్యక్షశ్రుతిచోదితం శ్రౌతం। సూత్రోక్తంస్మార్తం। కేశవాద్యైస్త్రిభిఃపీత్వేతి వచనోక్తంపురాణం। తత్రాద్యంబ్రహ్మయజ్ఞాంగతశ్చాశ్వలాయనానామపికర్తవ్యం ద్వితీయంపునస్సంధ్యాదికర్మాంగం। తృతీయం శౌచాద్యంగం పూర్వోక్తమితి వివేకః॥ సంధ్యాంతేచ తథాపానె స్పృష్టాస్పృష్టిపరిసర్పణె। పౌరాణాచమనంకుర్యాన్నామభిః కేశవాదిభిరితి స్మృతిషుదర్శనాత్। విశేషేణ శ్రౌతాచమనం షట్కర్మచంద్రి యాముక్తం॥ దేవ్యాః పాదైస్త్రిభిఃపీత్వా అబ్లింగైర్మార్జనంభిస్పృశేత్। సప్తవ్యాహృతిసంయుక్తా గాయత్రీత్రిపదాశిరః॥ ఏతేనాస్యాచమనస్య చతుర్వింశతిః మంత్రాభవంతీతి శేషాణాంవినియోగః। కేశవాదీనామివ దృష్టవ్యః। శ్రౌతాచమనం దర్శపూర్ణమాసాంగం। తథాఆశ్వలాయనః। ప్రాగుదగాహవనీయమవస్థాయ ప్రాఙ్ముఖఉపవిశ్యాచమ్యేతి।అత్రవృత్తికారః। ఆచమ్యేత్యత్ర ఆచమనవిధానం శ్రౌతాచమనప్రాప్త్యర్థమితి। గాయత్రీజపకాలె శ్రౌతాచమనంకృత్వా ప్రాణానాయమ్య గాయత్రీంజపేత్। శ్రౌతాచమనం స్మృత్యంతరే కథితం॥ తదోంకారేణాచమనం యద్వావ్యాహృతిభిర్భవేత్। సావిత్ర్యావాపికర్తవ్యస్సర్వపాపాపనుత్తయఇతి॥

ఆచమనవిధి.

ఆచమనము శ్రౌతమని స్మార్తమని పురాణమని త్రివిధము. ప్రణవపూర్వకమగు వ్యాహృతులతో త్రిపదయగు గాయత్రి నిరువదినాలుగుమంత్రములనుగాజేసి యాచమించుట శ్రౌతాచమనమని షట్కర్మచంద్రిక. ఈయాచమ

నము దర్శపూర్ణిమ బ్రహ్మయజ్ఞ గాయత్రీజపాంగమని తెలియవలెనది యాపస్తంబులు నాశ్వలాయనులునుగూడ జేయదగును.

స్మార్తాచమనము శౌచప్రకరణమందుదాహరించుటచే నిచట వ్రాయలేదది సంధ్యాదికర్మాంగము. కేశవాది పౌరాణిక నామలచే సంధ్యాంతమున ఉదకపానానంతరమున అస్పృశ్యస్పర్శనమున యాచమించవలెను.

ప్రాణాయామవిధిః

అథ ప్రాణాయామంవ్యాఖ్యాస్యామః॥ భూర్భువస్స్వర్మహర్జనస్తపస్సత్యం తథైవచ। సప్తచోంకారసంయుక్తాస్తథాతత్సవితుఃపదం॥ ఓమాపోజ్యోతి శిరేతచ్ఛిరఃపశ్చాత్ప్రయోజయేత్ । త్రిరావర్తనయోగాత్ప్రాణాయామస్సశబ్దితఇతి యోగయాజ్ఞవల్క్యః॥ అర్థంవాసిసాధయిషురితి ప్రాణాయామకర్తవ్యతాప్రతిపాదకమాపస్తంబసూత్రం। తత్రవృత్తికారః। ప్రయోజనంతచ్చదృష్టమదృష్టంవా సిసాధయిషుస్సాధయితుమిచ్ఛన్ । అతమిత ఆశరీరగ్లానేః ప్రాణాయామశ్చేత్ త్రివారం ప్రాణాయామం కుర్యాదితి॥ ప్రాణాయామత్రయంకృత్వా సంధ్యోపాసనమాచరేత్। స్నానేదానేజపేహోమేఽశక్తావేకమేవ వేతిస్మృతిరత్నాకరే॥ పూరకఃకుంభకో రేచ్యః ప్రాణాయామస్త్రిలక్షణః। నాసికాకృష్టఆశ్వాసోధ్మాతఃపూరకఉచ్యతే। కుంభకోనిశ్చలశ్వాసో రేచ్యమానస్తురేచకః॥ ప్రాణాయామాభ్యాసశ్శాస్త్రోక్తమార్గేణ విశేషేణకృతే సిద్ధోభవన్నతీవదృష్టఫలముపపద్యతఇతి శ్రీమద్భాగవతే దర్శితం। తద్యథా। అనూర్మిమత్వం దేహేఽస్మిన్దూరశ్రవణదర్శనం। మనోజవః కామరూపం పరకాయప్రవేశనం। స్వచ్ఛందమృత్యుర్దేవానాం సహక్రీడానుదర్శనం। యథాసంకల్పసంసిద్ధిరాజ్ఞాప్రతిహతాగతిః। త్రికాలజ్ఞత్వమద్వంద్వంపరచిత్తాద్యభిజ్ఞతా। అగ్న్యర్కాంబువిషాదీనాం ప్రతిష్టంభోపరాజయః। ఏతాశ్చోద్దేశతః ప్రోక్తాయోగధారణసిద్ధయ ఇతి॥

అత్ర ప్రాణాయామోద్వివిధస్సగర్భోఽగర్భశ్చేతి తత్రాగర్భం ప్రథమం ప్రవదామః॥ హకారేణబహిర్యాతి సకారేణ విశేత్పునః। హంసహంసేత్యముంమంత్రం జీవోజపతిసర్వదా। శతానిషడ్దివారాత్రం సహస్రాణ్యేకవింశతిః। ఏతత్సంఖ్యాన్వితంమంత్రం జీవోజపతి సర్వదా। అజపానామ గాయత్రీ యోగినాం మోక్షదాసదా। అస్యాస్సంకల్పమాత్రేణ సర్వపాపైఃప్రముచ్యత ఇతి ధ్యానబిందూపనిషత్॥ నిరోధస్సర్వవృత్తీనాం ప్రాణాయామస్సఉచ్యతే। నిషేధనం ప్రపంచస్య రేచకాఖ్యస్సమీరితః। బ్రహ్మైవాస్మీతియావృత్తిః పూర

కోవాయురుచ్యతే। తతస్తద్వృత్తినైశ్చల్యం కుంభకం ప్రాణసంయమః॥ అయంచాపి ప్రబుద్ధానామజ్ఞానాం ఘ్రాణపీడనమితి తేజోబిందూపనిషత్॥ పూరకరేచకయోరావర్త్యమానయోర్హంసస్సోహమిత్యనులోమతశ్చ అభివ్యజ్యమానేన అజపామంత్రేణ తత్వం పదార్థైక్యం వ్యతిహారేణ భావయంతీత్యర్థః॥

అథసగర్భసంధ్యాంగప్రాణాయామం యోగయాజ్ఞవల్క్యోక్తమాత్ర తావద్వ్యాఖ్యాస్యామః॥ అత్ర ఓంభూరిత్యాది సువరోమిత్యంతో మంత్రోఽంగం తథాచామృతనాదోపనిషది శ్రూయతే॥ సవ్యాహృతిం సప్రణవాం గాయత్రీం శిరసాసహ। త్రిః పఠేదాయతః ప్రాణః ప్రాణాయామస్స ఉచ్యత ఇతి- అవతి సంసారసాగరాదితి- ఓం యే పురుషాః నిత్యనైమిత్తికకర్మభిః ఫలానభిసంధీకృతాః పరమేశ్వరం నిత్యమారాధయంతి తేభ్యస్స్వాత్మత్వం ప్రతిపాద్య తాన్స్వయం సంసారసాగరాత్తారయతీతి తాత్పర్యార్థః॥

తారయతీతి తస్మాదుచ్యతే తారమితి శ్రుతేః। నమస్తారాయేత్యత్ర భాష్యకృద్భిస్తథా వ్యాఖ్యాతత్వాత్।అతఏవ ప్రణవపర్యాయేషు తారపదప్రయోగం పశ్యామః। యమేవైష వృణుతే తేన లభ్య ఇతి తస్యానుగ్రహస్యైవ సాక్షాత్కారహేతుత్వమితి తదనుకంపితఏవ శోకం తరతీతి తాత్పర్యం॥ రూపనిష్పత్తిస్తు అవరక్షణ ఇతి ధాతోరవతేష్టిలోపశ్చేత్యౌణాదికసూత్రేణ మన్ప్రత్యయో విహితః। తస్య జరత్వరేత్యాదినా ఊఠ్ తతో గుణః తతశ్శిష్టోచ్చారణమితి ప్రక్రియయా ఓమితి నిష్పన్నం। అకార ఉకార మకార ఇతి। తానేకధానుభవస్తదోమితి నిష్పన్నం శ్రుతేః॥ ఓంకారస్సర్వదేవానాం సారభూతః ప్రకీర్తిత ఇతి వచనాత్। ప్రణవస్సర్వవేదేష్వితి గీతావచనాచ్చ। ఓమితి వై దైవం సర్వమితి శ్రుత్యాచ। సర్వవేదసారభూతత్వాత్సర్వమయత్వశ్రవణాచ్చ। వేదాభ్యాసః ప్రణవాభ్యాస ఇతి విజ్ఞానేశ్వరేణోక్తం॥ న్యాయార్జితధనస్తత్వజ్ఞాననిష్ఠోఽతిథిప్రియః। శ్రాద్ధకృత్సత్యవాదీచ గృహస్థోఽపి విముచ్యత ఇతి యోగీశ్వరేణాత్మలాభః పరమశ్రేయ ఇతి శ్రూయతే। తత్రప్రణవం జపతః తదర్థం భావయతశ్చిత్తైకాగ్ర్యద్వారా తల్లాభస్సిధ్యతీతి లోకానుజిఘృక్షయా ప్రథమతస్తన్నిర్దేశః కృతః॥ భూర్భూలోకః ఓం ప్రణవాత్మకః ప్రణవాభిధేయబ్రహ్మాభిన్న ఇత్యర్థః। శబ్దయోస్సామానాధికరణ్యమేకార్థమితి వాచ్యం తథాచ ప్రణవాభిధేయబ్రహ్మైవ భూలోకాదీనామర్థః పర్యవసన్నః। బ్రహ్మసత్తావ్యతిరేకేణ భూలోకాదిప్రపంచస్య పృథక్సత్తానంగీకారాదితి భావః। వస్తుతస్తు భూరితి భూలోకాభిమానినీ దేవతా ఓమిత్యంగీకృతావిత్యత్ర ఓంప్రశ్నేంగీకృతావితి కోశదర్శనాత్। భూలోకా

ఽభిమానిదేవతా సుకృతమాహ్నికమంగీకరోత్వితి తత్తల్లోకాభిమానిదేవతాభ్యో స్వకృతమాహ్నికం సమర్పయన్ ప్రార్థయత ఇత్యర్థః। ప్రతిపదం ప్రణవకీర్తనమతిదార్ఢ్యమితిబోధ్యం॥ తదుక్తం॥ సప్తవ్యాహృతయస్సప్త లోకా భూరాదయఃక్రమాత్। ప్రత్యేకం ప్రణవాదిత్వాత్తన్మయా ఇతిసూచ్యతే॥ బ్రహ్మాదిత్ప తురీయంచ ప్రణవస్యార్థ ఈరితః॥ ఓమాపోజ్యోతిరితి గాయత్ర్యాశ్శిరః తస్యాయమర్థః। ఆపఃజలం ఓం బ్రహ్మైవేత్యర్థః। ఆపస్త్రిభూమ్నితికోశాత్।జ్యోతిః సౌరాదికతేజః ఓం బ్రహ్మ। తేజస్తేజస్వినామహమితిగీతావచనాత్। రసః ఆనందస్వరూపః అమృతం అమరణధర్మకం బ్రహ్మ దేశతః కాలతోవస్తుతశ్చ అనవచ్ఛిన్నం। భూర్భువస్స్వరోమితి ప్రాణానాం భూలోకాదీనాముపలక్షణం సర్వం పూర్వవత్ ఓంబ్రహ్మ। యద్వాబ్రహ్మశబ్దస్య పరబ్రహ్మేత్యర్థః। తథా। ఓంకారవాచ్యం బ్రహ్మ పరబ్రహ్మేత్యర్థః। శేషం సుగమం॥

ప్రాణాయామవిధి.

ఆచమనానంతరమున ప్రాణాయామమును జెప్పుచున్నారము.

సప్తవ్యాహృతులను ప్రణవపూర్వకములనుగాను గాయత్రితో నాపోజ్యోతిరను శిరమును త్రిరావృత్తమాచరించిన నది ప్రాణాయామమని యోగయాజ్ఞవల్క్యులు.

స్నానదానజపహోమములయందశక్తుడౌక ప్రాణాయామమె జేయవచ్చునని స్మృతిరత్నాకరము. పూరకమనియు కుంభకమనియు రేచకమనియు ప్రాణాయామము మూడులక్షణములుగలది. నాసారంధ్రముచే నాకర్షించబడిన వాయువ పూరకమనిపించుకొనును. శ్వాసను నిశ్చలమొనర్చుట కుంభకమనబడును. మరలనావాయువును విడుచుట రేచకమనబడును. శాస్త్రోక్తమార్గమున ప్రాణాయామాభ్యాసమధికముగ జేసిన సిద్ధుడగుచు నధికదృష్టఫలమనుభవించునదియెట్టులనిన- శోకమోహాత్క్షుత్పిపాసాజరామృత్యులతని దేహమునకు గలుగవు. దూరశ్రవణదర్శనములు మనోజవ కామరూప పరకాయప్రవేశనములును స్వచ్ఛందమృత్యువును దేవతలతో క్రీడనగపరచుట సంకల్పసిద్ధి అప్రతిహతగమనము భూతభవిష్యద్వర్తమానములను పరచిత్తములను దెలసియుండుట సూర్యాగ్న్యుదకవిషాద్యుపద్రవములనొందకుండుట మొదలగునవి యోగధారణసిద్ధునకు గలుగునని శ్రీమద్భాగవతము.

ప్రాణాయామము సగర్భకమని యగర్భకమని రెండువిధములందు నగర్భమును మొదట జెప్పుచున్నారము. ఉఛ్వాసనిశ్వాసపాతము హకారసకా

రోచ్చారణము జేయుటవలన హంసయనుమంత్రమును సర్వ॰ దినరాత్రులు జీవుడు జపించు నిరువదియొకసహస్ర మారునూరు వీని యజపాగాయత్రి. యోగులు ప్రతిశ్వాసోచ్ఛ్వాసమున బ్రహ్మైక్యబోధకముగ నీమంత్రార్థ భావనాపరులై సకలపాపములను బోగొట్టుకొనుదురని ధ్యానబిందూపనిషత్।

సకలవృత్తినిరోధము పూరకప్రాణాయామమనియును ప్రపంచనిషేధను రేచకమనుపేరుగలదనియును పూర్వము బ్రహ్మమైయుండిన తానజ్ఞానముచే జీవత్వమొందినవాడై బ్రహ్మసాక్షాత్కారముచే జ్ఞానమునొందగానే దిరుగ జీవాధ్యారోపము నివర్తించి బ్రహ్మాకారవృత్తినొందుట పూరకవాయువనియును బిమ్మట నట్టివృత్తితో నిశ్చలముగనుండుట కుంభకమను ప్రాణనిరోధమనియు నిటులప్రబుద్ధులగువారిప్రాణాయామమాత్మలాభమును జేయునని యును, అజ్ఞులప్రాణాయామము నాసికాపీడనుతప్ప వేరొకకార్యకారి కాదని యును తేజోబిందూపనిషత్॥

యోగయాజ్ఞవల్క్యోక్తమగు సగర్భమగుసంధ్యాంగప్రాణాయామమంత్రమిటుపైని జెప్పబడును.

ఏపురుషులు ఫలమును గోరని నిత్యనైమిత్తికకర్మలచేతను బరమేశుని నిత్యమారాధింతురో వారలను స్వాత్మీయులనుగా ప్రతిపాదించి దుస్తర సంసారసాగరమువలన తరింపజేసునదిగాన తారమని ప్రణవమునకు పేరని శ్రుతి. అకారఉకారమకారములనొకటిజేయప్రణవమగు నదిసర్వదేవవేదమయమని శ్రుతులు గాన నది యభ్యసించుటచే వేదము లభ్యసించినవాడగునని విజ్ఞానయోగి. ... ...

న్యాయముగనార్జించబడిన ధనముగలవాడును తత్వజ్ఞాననిష్ఠుడతిథిప్రియుడు శ్రాద్ధమొనర్చెడివాడు సత్యవాదియునగు గృహస్థుడును సంసారబంధముచేత విముక్తుడగుననియు నాత్మలాభము పరమశ్రేయమని యోగీశ్వరుచే జెప్పబడెను. ... ...

ప్రణవమునుజపించుచు దానియర్థభావనను జేసి చిత్తైకాగ్రతమూలముగ నాత్మలాభసిద్ధినొందునని లోకానుగ్రహముకొరకు మొదటప్రణవనిర్దేశము జేయబడెను. ... ...

భూలోకము ప్రణవవాచ్యమగు బ్రహ్మముకంటె వేరగునదికాదని ప్రణవపూర్వకమగు ప్రథమవ్యాహృతికర్థము. మరియును ప్రశ్నయందున సం

గీకృతమందును ప్రణవమునకర్థమని యమరకోశమునఁజెప్పుటవలన భూలోకా భిమానినియగు దేవత నాచేజేయఁబడు నాహ్నికము నంగీకరించుఁగాక యని యర్థమునకనబడుచున్నది. ఈలాగుననే భువస్సువర్మహర్జనస్తపస్సత్యలోకముల న్నియును బ్రహ్మముకంటె వేరగునవిగావని యు నాయాయాలోకాభిమానినిల గు దేవతలందరును నాచే జేయు నాహ్నికమంగీకరించురు గాకయని యర్థము.

గాయత్రి శిరమునకర్థమును జెప్పుచున్నారము. ఆపః అనేపదమునకు విస్తారమనిదర్థమనియు రసమానందస్వరూపము- అమృతము మరణధర్మరహిత ము తపస్సును బ్రహ్మము- తేజమనగా సూర్యాది తేజస్సు. తేజస్వులగువారి తేజము తానను భగవద్వచనమువలన బ్రహ్మము. అనగా అప్తేజోమృతములు బ్రహ్మవ్యతిరిక్తములుగావనియర్థము.

భూర్భువస్సువరోమనునది పూర్వమె వ్యాఖ్య యొనర్చబడెను.

ప్రశస్తముదకంబ్రహ్మముఖాఖ్యేనాభిమంత్ర్యచ । ఆపోహిష్ఠాదిభిర్మం త్రైర్దర్భైశ్శిరసిమార్జయేదితి। బ్రహ్మముఖోయం మనునా నిరుక్తః॥ ఓంకార పూర్వికాస్తిస్రోమహావ్యాహృతయోవ్యయాః। త్రిపదాచైవగాయత్రీవిజ్ఞేయం బ్రహ్మణోముఖమితి। ఆపోహిష్ఠేతితిసృభిర్దర్భైర్మార్జనమాచరేత్ । పదేపదే ష్వేపేన్మూర్ధ్నిప్రతిప్రణవసంయుతం। తిసృభిః ఋుచైర్నవభిఃపదైరిత్యర్థః। పదే పదఇతిలింగాత్। ప్రతిపదం ప్రణవసంయుతమిత్యర్థః । మార్జనస్య ఫలమాహ వ్యాసః। రజస్తమోమోహజాతాన్ జాగ్రత్స్వప్నసుషుప్తిజాన్। వాఙ్మనఃకా యజాన్దోషాన్నవైతాన్నవభిర్దహేత్॥

ప్రణవపూర్వకమగు మహావ్యాహృతులు మూడును త్రిపదయగు గాయత్రియును వేదమునకు ముఖమని యాపోహిష్ఠామయను ఋుక్కులుమూ డును తొమ్మిదిపదములవిప్రణవపూర్వకముగ దర్భలతో శిరమందున ప్రశస్తమ గుజలమును మాటిమాటికిని సూటిగ మార్జనమొనర్చదగును. రజస్తమో మో హములు జాగ్రత్స్వప్నసుషుప్తులు వాఙ్మనఃకాయములును నీతొమ్మిదివలన బు ట్టిన దోషములీతొమ్మిదిమంత్రములచే నగు మార్జనమునబోవునని వ్యాసులు.

శ్లోకరూపసంధ్యామంత్రభాష్యం.

అథసంధ్యామంత్రభాష్యం లిఖ్యతె శ్లోకరూపతః। దృష్టాదృష్టఫలోత్ప త్తిస్సస్మిన్నేవ ప్రదృశ్యతె॥

సత్యస్యసృష్టిస్థితినాశహేతోరీశస్యచోపాసనమాత్రమేవ। నమూత్రమాంగాదిషుమార్జనాదినాక్రియావిశేషేణ ఫలంకిముస్యాత్। ఇత్యాశంక్య వదామీదం పశ్యంతుశ్లక్ష్ణబుద్ధయః॥ అరబస్థానే జలాల్పత్వమింగ్లాండే శీతజంభయం। తస్మాచ్ఛౌచంనకుర్వంతి స్నానాదికకథాకుతః। కుర్వంతి ధ్యానమేవాత్ర కిర్స్త్రిష్టతధరోద్భవాః। తాన్దృష్ట్వాచోదితం వేదైర్దృష్టాదృష్టఫలప్రదం। న త్యాజ్యంకర్మదేశేస్మిన్‌స్నానాచమనమార్జనం। శ్రుతిర్వదత్యపాంమేధ్యం ప్రత్యక్షంచాపిదృశ్యతే। తద్విస్తృతంస్నానవిధౌ తస్మాదత్రనవిస్తృతం॥

ప్రాణాయామమునుంజెప్పి సంధ్యాభాష్యము శ్లోకరూపముగమా చేవ్రాయబడుచున్నది. అందువలన నగు దృష్టాదృష్టఫలమాశ్లోకములందు జె గానబడును. ... ...

ఓయీ సత్యుడును సృష్టిస్థితినాశములకు కారణుడునగు సర్వలోక నియామకుని యుపాసనము స్వీకరించదగినదేను. శిరము మొదలగువాటియందు మార్జనాదిక్రియలొనర్చుటచే నేమిఫలమయ్యెనని శంకించుకొని జెప్పుచున్నారము సూక్ష్మబుద్ధిగలవారలు జూతురుగాక.

అరబస్థానమున జలమల్పము ఇంగ్లాండున శీతమువలన బుట్టుభయమునగునందువలన నచటివారు మలమూత్రశౌచమునైన జేసికొనరు. స్నానాదికమెటులొనర్చుకొనుదురు. వేదచోదితకర్మలేని యాభూమిని బుట్టినవారలు సర్వేశుని ధ్యానమునుమాత్రమె జేయుదురు. వారలను జూచి దృష్టాదృష్టఫలమునిచ్చునదియు వేదములచే జెప్పబడినదియునగు స్నానాచమనమార్జనాదికము నీకర్మదేశమునందు విడువదగదు. శ్రుతి యుదకములు పవిత్రములని జెప్పుచున్నది. ప్రత్యక్షమువలనగూడ గనబడుచున్నదదిస్నానవిధియందున విస్తరించబడెను గానయిచట విస్తరించబడదు.

అథమార్జనమంత్రార్థఃకథ్యతే॥ ఆపస్సుఖకరానిత్యంయూయంతాధత్తనోశనం। రమ్యభూరిదృశేస్మాకం అక్షంతేనహివర్ధతే॥ యోరసోవశ్శుభతమః తంప్రార్థయతచేహనః। స్తన్యంవత్సాన్పాయయంతి మాతరోవత్సలాయథా। తస్మైతత్సిద్ధయేయుష్మానలంగచ్ఛేమసాదరం॥ యూయంయద్వాసతఃప్రీతా ఆపోజనయతస్ఫుటం॥ అభోజనాపేయాది దుష్టవస్తుసంసర్గకరణనిబంధన ముదరే కృతం పాతకమస్తి తస్యకేననివృత్తిస్స్యాత్తస్మాదనేకేషాం పాపానాం సత్వే కథముత్తరేకర్మణి నిశ్శంకమధికారస్స్యాదిత్యాశంక్య సర్వకల్మషనివర్తకం జలపానమాచరణీయమితి తేనాంతర్బహిశ్చ నిష్కంటకా శుద్ధిర్భవతీతి తద్వినియు

క్తం మంత్రంచాహ॥ అగ్నిశ్చేతి॥ అనేనమంత్రేణ సాయంకాలపానం కర్తవ్యం। సూర్యశ్చేతిమంత్రేణ ప్రాతః। ఆపఃపునంత్వితిమధ్యాహ్నే। తదుక్తం॥ సాయమగ్నిశ్చమేత్యుక్త్వా ప్రాతస్సూర్యేత్యపఃపిబేత్। ఆపఃపునంతుమధ్యాహ్నేతతఆచమనంచరేదితి॥

యోయమగ్నిశ్చకోపశ్చ రాగద్వేషాదయస్తథా। మన్యుకారితపాపేభ్యో రక్షంతాం సర్వదేవతాః। కృతవానస్మియత్పాపం ప్రాతరారభ్యలుంపతు। దేవతాహ్నాస్తుతత్పాపం మానసంమష్టచింతనం। అప్రియానృతవాగ్దోషం హస్తంస్తేయవధాదికం। శిష్టగోస్పర్శనంమష్టస్థానగంపాదజంతథా।అభోజ్యాపేయపానార్థ్యమగమ్యాగమమేఢ్రజం। అబుద్ధికృతజంచాపి కర్మకృత్వాశ్రయలింగినం। మాంసత్యేకారణేవహ్నౌ జుహోమిహుతమస్త్వితి॥

సూర్యోమన్యుశ్చమామన్యుపతయోమన్యుజాదఘాత్। ముంచంతుహస్తపద్భిశ్శమనోవాగుదరైరపి। రాత్ర్యాయకార్షంపాపంయదాత్రిరేనావలుంపతు। అబుద్ధికృతమప్యేనోయత్కించిద్దురితంమమ। తచ్ఛాంత్యై మామహం సూర్యే జుహోమిజ్యోతిషిస్వయం। ప్రక్షిప్యామృతయోనౌ మా ముంచేయం మృత్యుబంధనాత్॥ ఆపఃపునంతుపృథివీం సాంతత్పూతాపునాతుమాం। తాఃపునంతుబ్రహ్మణస్పతిం వేదఃపూతాఃపునాతుమాం। యదుచ్ఛిష్టమభోజ్యంచ యద్వాదుశ్చరితంమమ। సర్వస్మాదంహసోస్మాన్మామసతాంచప్రతిగ్రహాత్। పునంత్వాపఇతిధ్యాత్వా స్వాహేత్యుక్త్వాజలంపిబేత్॥

దధిక్రావారవిర్వహ్నిర్దధిక్రామతియజ్జగత్। జయత్యాప్తిజవైర్యోగాత్తిష్ఠోదశ్వస్యవాజినః। అకారిషంస్తుతింకుర్యాం తస్యసంబంధినీంతథా। సురభీణి సుశుద్ధాని ముఖానిసకరోతునః। ప్రతారిషత్ప్రదద్యాచ్చ పూర్ణాన్యాయూంషి సంప్రభు

హిరణ్యవర్ణాస్స్వచ్ఛాశ్చ శుచయఃపూతలక్షణాః। ఏతాదృశాయాస్సిద్ధంతి పావకాః పావనార్థకాః। యాస్వప్సుకశ్యపర్షిర్వా కశ్యపః పశ్యతీతిచ। భవేత్సాక్షిజగచ్చక్షుర్వర్ణాద్యంతవిపర్యయాత్। శ్రుతిస్తథైవవదతి ఇంద్రస్సాక్షాత్సురేశ్వరః। సచాప్సుజాతోయాఆపః విరూపావివిధాకృతిః। అగ్నిర్బాడబమిత్యాహుర్దధిరే గర్భజంతువత్। యాసాంశ్రీవరుణోరాజా జానంత్సత్యానృతేనృణాం। యాతిగచ్ఛతినోస్మాకం శంచస్యాత్సుఖహేతవః। స్యోనాశ్శివాసుతృప్తిసుఖజనికాశ్చభవంత్వితి। యామధుమ్యశ్చఇత్యుక్తా అమృతస్రావిణో ఇతి। యాసాందివియోదేవాఅపాంకుర్వంతిభక్షణం। భవంతి యస్యాంతరిక్షే

లోకానుగ్రహలిప్సయా। యా ఆపో బహుధా పృథ్వీం ఉందంతి క్లేదయంతి చ। శుక్రాశ్చ భ్రాజమానా ఇతి చ ఋగర్థః ప్రతిపద్యతే। తామాం పశ్యత హే ఆపశ్చ వేన సుఖరూపిణా। చక్షుషా కరుణార్ద్రేణ ఉపస్పృశత మే త్వచం। శివయా తనువా భద్రమూర్త్యా పోయామహిత్యపి। యుష్మాకం చాప్యృత్సపదో సర్వానగ్నీన్ జలస్థితాన్। ఆహ్వయామి హి హవే బ్రూమః కిమర్థమితి చేద్వయం। దీప్తిర్వర్చో మయి బలం శక్తిరోజస్తథైవ చ। నిధత్త మయి తత్సర్వం స్థాపయంత్వితి మార్జయన్। గృహీత్వా పాణినా వారి స్వశాఖోక్తాం జపేదృచం। ఉద్ధృత్య దక్షిణే హస్తే జలం గోకర్ణవత్కృతే। నిధాయ నాసికాగ్రే తు సంస్మరన్ పాపపూరుషం। బిభ్రియా న్నాసికాయాం తు నిరుద్ధప్రాణమారుతః। వామే నక్షిప్య మేదిన్యాం తజ్జలం నావలోకయేత్। కర్మసాక్షీ జగచ్చక్షుః రేనసోమాం చ ముంచతు। పాదకీలితకాష్ఠాద్వా చోరం ముంచత్యధీశ్వరః। స్నాతః స్నాత్వా స్వేదమలాత్పూతం సంస్కృతమాజ్యవత్। ఆపశ్శుంధంతు మాం పాపాదితి భాష్యేషు దర్శితం॥

ఇష్టం హి విదుషాం లోకే సమానవ్యాసధారణమిత్యుక్తత్వాత్ హగ్ంసేతిమంత్రస్సంక్షేపవిస్తరాభ్యాం వ్యాఖ్యాయతే॥

భాసతే బ్రహ్మరూపేణ జగదేతచ్చరాచరం। జ్ఞానినం ప్రతిబోద్ధవ్యమితి హంసేతి మంత్రతః॥ హగ్ంసః పరమాత్మా స శుచౌ శుద్ధే చ మండలే। శుచిషత్స్యాదతీత్యస్మిన్ జగన్నివసనాద్వసుః। వాయుస్తద్రూపవానోంతరిక్షే తిష్ఠన్నితి శ్రుతేః॥ సీదతీత్యంతరిక్షే సదంతరిక్షసదుచ్యతే। హోమనిష్పాదకో హోతా వేద్యాం సీదతి వేదిషత్। అథవా దేవదూతత్వాదగ్నిర్హోతేతి చోచ్యతే। అతిథిస్సద్దురోణేషు బ్రహ్మాండాఖ్యగృహేషు చ। తిష్ఠతీతి చ యో దేవస్స దురోణసదుచ్యతే। వైశ్వానరస్యరూపేణ నృషు యో వసతి ప్రభుః। నృషదిత్యుచ్యతే సద్భిస్తద్భాగితేషు పఠ్యతే। వరే శ్రేష్ఠే ద్వారవత్యాదౌ క్షేత్రే ఉర్వ్యారూపతో వసన్। వరసద్వాచకో దేవో దర్శనాత్సర్వపాపనుత్। యజ్ఞనిష్పాదకత్వేన ఋతసత్యకర్మణి। వ్యోమ్ని సూర్యాదిరూపేణ తిష్ఠన్వ్యోమసదుచ్యతే। అప్సు తిష్ఠన్నితి శ్రుతేరబ్జా జలజవాచకాః। గోష్వంతర్యామిరూపేణ యో దేవో వసతే సదా। అథవా క్షీరరూపేణ గోజా ఇతి చ ఈరితః। ఋతం తు సత్యవచనం ధర్మరూపం విదుర్బుధాః। తస్మాజ్జాయంత ఇతి చ ఋతజాః పరికీర్తితాః। యస్సర్వేషు చ భూతేషు తిష్ఠన్నితి శ్రుతేర్విభుః। అద్రిభ్యో జాతవృక్షాద్యాస్సర్వే అద్రిజా ఇతి। ఋతం తు ఈదృశం సత్యం బృహద్వృద్ధా ప్రకీర్తితం। శేషో హ్యశేషయజ్ఞాని ఈశో నిష్పాదయంత్వితి॥

అథార్ఘ్యప్రక్షేపవిధిం బ్రవీమి స్మృత్యుక్తమార్గేణ ద్విజైర్విధాతుం। కాలాతిపత్తౌతు తత్రైకమర్ఘ్యం త్రయంతు కాలే ఉదయేస్తగే చ। అత్రైత స్మృతివాక్యాని దర్శయిష్యామి పశ్యతాం। ప్రాఙ్ముఖస్సలిలం విప్రస్సంధ్యావందనమాచరేత్। అర్ఘ్యప్రక్షేపణం కుర్యాదాదిత్యాభిముఖో ద్విజః। ప్రాతః ప్రహ్వః స్థితః పిదధ్యాన్మధ్యాహ్నే ఋజుసంస్థితః। అర్ఘ్యప్రక్షేపణం కుర్యాత్సాయం తూపవిశన్భువి॥ ప్రాతర్మధ్యాహ్నసాయంసమయేష్వర్ఘ్యదానే ప్రహ్వత్వ ఋజూపవేశనసంస్థితిస్సవితృమండలసమతయా స్థితోదయాదిత్యేవమర్థం॥ పాణిభ్యాం జలమాదాయ గాయత్ర్యా చాభిమంత్రితం। గోశృంగమాత్రముద్ధృత్య జలమధ్యే జలం క్షిపేత్॥ జలేత్వర్ఘ్యం ప్రదాతవ్యం జలమధ్యే తు సంస్థితే। సంప్రోక్ష్య వాతిగా సమ్యక్కుర్యాదర్ఘ్యం యథావిధి॥ గోశృంగమితియత్ప్రోక్తం తదూర్ధ్వమధ్యం ప్రచక్షత ఇతి॥

మధ్యాహ్నే చాంజలిక్షేపం సకృదేవ సమాచరేత్॥ యత్ప్రదక్షిణం ప్రక్రమంతి తేన పాప్మానమవధూన్వంతీతిశ్రుతేస్సంధ్యాత్రయేపి కార్య ముద్యంతమితిమంత్రస్తు పూర్వమేవ వ్యాఖ్యాతః। క్రమాత్సంధ్యాంచ గాయత్రీంబ్రాహ్మీంచ నిమృజేంతథా॥ తర్పయామీతివక్తవ్యం చతస్రో దేవతాః ప్రతి॥ ఓమిత్యేకాక్షరంబ్రహ్మేత్యేతద్ధృదయముచ్యతే। గాయత్ర్యాస్తత్ప్రతిత్వాదౌ జపకర్మ సమాచరేదితి శౌనకః॥ తదిదానీం వ్యాఖ్యాయతే। ఓమిత్యేకాక్షరం బ్రహ్మ పరమాత్మేతిగీయతే। వేదాంతప్రతిపాద్యత్వాదగ్నిరంగతిగచ్ఛతి। ఇతివ్యుత్పత్తితో బ్రహ్మ దేవతాగ్నిరుదాహృతా। బ్రహ్మణస్యాస్యతారస్య అగ్నిరాత్మాధిదేవతా। ఋషిరార్షం పరబ్రహ్మ బ్రహ్మేతిప్రతిపాద్యతే। గాయత్రీప్రోచ్యతేతస్మాద్గాయంతంత్రాయతేయతః। తద్గాయత్రీఛంద ఇతి తదభివ్యక్తినిస్తృతః। పరమాత్మాదేవతాయం మోక్షాదావినియుజ్యతే। అస్మత్సకాశమాయాతు వరదాభీష్టదాయినీ। దేవీప్రకాశనీనిత్యా సమ్యగ్వేదాంతనిశ్చితం। అక్షరంనాశరహితం త్వమేవబ్రహ్మఉచ్యతే। అశేషవేదజననీ గృహాణేదంతపోమమ॥ వేదస్తత్త్వం తపోబ్రహ్మేత్యూచుస్సర్వేమహర్షయః। అథవా వరదాదేవీ ప్రమాణేన సునిశ్చితం। ఉపదేష్టుంపరంతత్త్వమాగచ్ఛత్వితిప్రార్థయేత్। కురుతేహ్నాతు యత్పాపం తదహ్నాత్ప్రతిముచ్యతే। యదాత్రియాదితివ్యాఖ్యాత మథప్రార్థయతే శ్రుతిః। మహాదేవీపరంజ్యోతిర్గాయత్ర్యఖిలరూపిణీ। సర్వతన్త్రేతి సంబుద్ధిస్త్వమోజోసి సహోసిచ। ఇంద్రియాణాం శక్తిరసి తథాదేహమనస్సుచ। శరీరబలరూపాసి దీప్తిరూపాసి దీప్తిషు। అగ్నీంద్రాదికదేవానాం ధామతేజో యదస్తితత్॥ నామాసిచాథవాధామ దేవానాంవాసభూరసి। విశ్వం సర్వజగద్రూపం

త్వమేవాసీతి ప్రార్థయేత్ । విశ్వాయుస్థావరాదీనాం సత్త్వాభవసి సర్వదా।
యద్వ్యాప్తమసిపూర్ణాయుర్నిఖిలం జంగమాదికం। త్వంసర్వమసి సర్వాయురసి
త్వం ప్రాణధారణం। ఆవాహయామిమనసి గాయత్రీం తాదృశీంమయి। సర
స్వతీంచ సావిత్రీం తథైవావాహయామ్యహం । సవితృద్యోతనాత్త్రైవ సావి
త్రీపరికీర్తితా। జగతశ్చ పవిత్రీవా వాగ్రూపత్వాత్సరస్వతీ। ఛందాంసి గాయ
త్ర్యాదీని విశ్వామిత్రాదికానృషీన్। త్రయంత్వేతాంచేతిలక్ష్మీశ్రీశబ్దేనాభిధీయ
తే। ఆవాహయామిచ తథా ఛందర్షీనథదేవతా। స్వరూపందర్శయతిచ శిష్టం
తత్ప్రవ్యక్తమీరితం। నాగఃకృకరకూర్మశ్చ దేవదత్తోధనంజయః । ఏతైస్సహోప
ప్రాణైశ్చ ప్రాణాద్యైఃపంచకైస్తథా। యుక్తాం శ్వేతాదివర్ణైరిత్యుపలక్షణ
లక్షితా। గాయత్రీతు భవేద్రక్తా సావిత్రీ శుక్లవర్ణికా। సరస్వతీ తథా కృష్ణా
ఉపాస్యేతిచదర్శనాత్। సాంఖ్యాయనోనామఋషిః తస్యగోత్రేణసాసమా।
సాంఖ్యాయనసగోత్రేతి వ్యాఖ్యాతంవేదవేదిభిః। వర్ణానిసంఖ్యయా యస్యాశ్చ
తుర్ద్విదశసాభవేత్। చతుర్వింశత్యక్షరేతి ఋగ్యజుస్సామరూపిణీ। త్రిపదాత్ర
యఃపాదాయస్యాస్సాపరికీర్తితా। షట్కుక్షిరూర్ధ్వాధరేద్వే ప్రాచ్యాదిదిక్చ
తుష్టయం। శిక్షావ్యాకరణంకల్పో నిరుక్తం జ్యోతిషంతథా। పంచశీర్షాణి య
స్యాస్సా పంచశీర్షేతి కథ్యతే। వేదాభ్యాసార్థమాచార్యసమీపనయనాయవై।
మౌంజీబంధాదికంయత్తదేవోపనాయనం॥ వటుర్గర్భాష్టమేవర్షే వసంతే విన
యాన్వితః। ఉపానయస్వమాత్మానమితిబ్రాహ్మణసన్నిధౌ।బ్రూయాద్బోధా
యనమతాద్యత్తదేవోపనాయనం। వినియోగోభవేదస్మిన్కర్మణీతిచ శాసనం॥

అథ గాయత్రీజపవిధిం వ్యాఖ్యాస్యామః .

కుశబృశ్యాంసమాసీనః కుశోత్తరాయాంవా కుశపవిత్రపాణిః పశ్చిమ
ముఖస్సూర్యాభిముఖోవా అక్షమాలామాదాయ దేవతాంధ్యాయన్గాయత్రీజ
పంకుర్యాదితిశంఖః॥ ఆచమ్యప్రయతోనిత్యముభేసంధ్యేసమాహితః। శుచౌ దే
శేజపన్జప్యముపాసీతయథావిధి। పూర్వాంసంధ్యాంజపేత్తిష్ఠన్సావిత్రీమార్క
దర్శనాత్। పశ్చిమాంతుసమాసీనస్సమ్యగార్క్షవిభావనాదితిమనుః॥

తథామధ్యాహ్నసంధ్యాయామాసీనఃప్రాఙ్ముఖోజపేత్। తిష్ఠన్నపి జ
పేద్దేవీమాదిత్యాభిముఖోద్విజఇతి। మునీనామాసనంబృసీత్యుక్తత్వాజ్జపే మౌ
నాంగీకారత్వాత్పవిత్రత్వాచ్చాదృష్టఫలజనకం బృస్యాసనం ధృతవస్త్రస్వచ్ఛ
తార్థం దృష్టఫలజనకమపి కుశాసనం భవతి। సూర్యాభిముఖత్వ సమాసీనోపతి
ష్ఠత్వహేతుః పూర్వముదాహృతఏవ। అసంఖ్యాతంతుయజ్జప్తం తత్సర్వంస్యా

న్నిరర్థకం। కృతకృత్యో బ్రహ్మచారీ శతమష్టోత్తరం జపేత్। సహస్రపరమాం దేవీం శతమధ్యాం దశావరాం। గాయత్రీం ప్రజపేన్నిత్యం సర్వకల్మషనాశినీ మితి చ। యాజ్ఞవల్క్యోక్తేః ప్రత్యేకం ... మాలాధారణం। తదభావే పర్వభిః కర్తవ్యమితి వ్యాసః। పర్వభిస్తు జపేద్దేవీమన్యత్ర నియమస్స్మృతః। గాయత్రీ వేదబీజత్వాద్వేదః పర్యుపగీయతే। అనామికామధ్యమాస్తు మధ్యమే పర్వణి క్రమాత్। తర్జనీమూలపర్యంతం జపేద్దశసు పర్వసు। మధ్యమాంగుళిమూలే తు యత్పర్వ ద్వితయం భవేత్। తద్వై మేరుం విజానీయాజ్జపే తన్నాతిలంఘయేత్॥

శ్లోకత్రయేణ గాయత్రీమంత్రార్థస్సముదాహృతః। విద్యారణ్యేన మునినా సంక్షేపవ్యాఖ్యానరూపతః। ఉదాహ్రియంతే తే శ్లోకాః ప్రత్యగాత్మైక్యబోధకాః॥

యో దేవస్సవితాస్మాకం ధియో ధర్మాదిగోచరాః। ప్రేరయేత్తస్య యద్భర్గస్తద్వరేణ్యముపాస్మహే॥

సవితుర్వాక్యసంగమ్యం ధ్యేయం యత్పూర్ణమండలే। సవితుస్సకలోత్పత్తిస్థితిసంహారకారిణః। వరేణ్యం ప్రార్థనీయం యదాధారమిదం జగత్॥ భర్గస్స్వప్రకాశాత్మా ... చిదానందరూపకం। దేవస్య ద్యోతమానస్య ... ధీమహి ధ్యాయామః సమవేతి ... ధియోऽంతఃకరణవృత్తీః ప్రత్యక్ప్రవణచారిణీః। యః ... నః అస్మాకం ... ప్రచోదయాత్ప్రేరయేత్ ...॥

ధియో యోనః ప్రచోదయాత్ తద్బ్రహ్మాహమితి స్ఫుటం। నోऽస్మాకం బుద్ధివృత్తీః ప్రచోదయాత్ప్రేరయేదితి। విశిష్టాద్వైతద్వైతానామేషపంథా ... రః। అస్మాకమస్మిన్నాద్వైతవిద్యారణ్యాధికం కృతం॥

అథ సాయముపస్థానమంత్రో ... తేమయా। ధాతుర్వ్యవహరణే ... బ్రహ్మ ఏవ ... వరుణ ఇతి కీర్తితః। ... ఇమం మే వరుణ ... సంసారబంధ ... తత్త్వా యామి ... బ్రహ్మణా ... మానోస్తు వన్న ... తత్త్వాయామి ప్రపద్యే త్వాం యతస్త్వం భక్తపాలకః।

త్వామాశాస్తే పాత్రీభూయతే యష్టాజ్యాదిసమిద్భిస్తైః । అహేదమాశో దశక సమంతాద్గోలిఖ్యతేధునా। ఉదారికీర్తే సత్పత్రాక్షిసంబుద్ధిక్రీరితః। అనాదరముఖ [illegible] కాంస్తుతిం। బోధి [illegible] నోస్మాకం. జీవితం [illegible] శయ। యదిచిద్ధిత్యవ్యయమూర్ధ్వితః [illegible] స్వప్రకా శద్యోతనాగ్నో [illegible] ప్రత్యహం ౧ మసి ప్రకర్షేణ తర్క [illegible] యథా । [illegible] తర్క యంతి [illegible] భూతే జనే [illegible] యస్మిన్ [illegible] దరా [illegible] చరామసి। అచిత్యాచిత్తి [illegible] పరూపాప [illegible] తస్మా దస్మాన్ [illegible] సిద్ధనో [illegible] సిష్టభిః। [illegible] తర్కాంగం బుద్ధిజో స్మాకం। [illegible] సత్యముపశ్లోక్య తమవజ్ఞతయా॥ [illegible] ప్రియా ర్వాణ్యోనాంసి [illegible] ప్రియా సహసహితః। ప్రియాంభ [illegible] ప్రియాస్య [illegible]॥

అథ పాత్రరూపస్థానముంతో [illegible] చేదయా। [illegible] జేశో [illegible] ఇతి। చ [illegible] తే ఉ [illegible] సాన [illegible] ఓ [illegible] రం సత్యం [illegible] తెం [illegible] క్రవ [illegible] రం। [illegible] ఇతి తత్ [illegible] తయతికర్మణి [illegible] ద్రాధాంధృత [illegible] కర్త వతో మార్త్యానధిచ [illegible] ద త్యేతి సంబుద్ధిః [illegible] తు। మిత్రేతి సంబోధనార్థః [illegible] ఫలయుక్తో భ వేదితి। [illegible] సానపి ద్యోత [illegible] శిభిః। [illegible]

గ్రతః। నాశ్నోతినైవప్రాప్నోతి దూతాన్నవ్యాప్నుయాదితి॥

మధ్యాహ్నేచోర్ధ్వబాహుస్సన్దేవంపశ్యన్జపేన్మనుం। తదుపస్థానమంత్రాణామర్థోప్యత్రవిలిఖ్యతే॥

ఆసత్యేనేతిమంత్రస్య హిరణ్యఋషిరీరితః। త్రిష్టుప్ఛందశ్చ సవితా దేవతాపరిపఠ్యతే। సత్యేనదేవలోకేన రజసామానవేనచ। సవితా సూయతేతేన జగదిత్యవగమ్యతే। సవర్తమానోదేవానామమృతంచనివేశయన్। మర్త్యం మనుష్యలోకస్థజనానాంచనివేశయన్। హిరణ్యయేనస్వర్ణేన రథేనాయాతివై విభుః॥ ఆసమంతాద్యాత్యటతి భువనా భువనానివై। విపశ్యన్నభితోపశ్యన్నీదృశం తముపాస్మహే॥

మంత్రస్యోద్వయమిత్యస్య విశ్వామిత్రఋషిస్స్మృతః। ఛందోనుష్టుప్పదం జ్యోతిర్దేవతాపరికీర్తితా। తమసస్పరివర్తంతం ప్రపంచాదుపరిస్థితం। ఉత్తరం చోత్కృష్టతరంజ్యోతీరూపం తముత్తమం। దేవత్రసర్వదేవేషు దేవం సూర్యం స్థితంవయం। పశ్యంతోపాసనబలాజ్జ్యోతిస్సూర్యంపరాత్పరం॥ ఉచ్చైరతిశయేనచ ఆగన్మప్రాప్నువామవై। కేతవోస్యాస్తం ప్రసిద్ధం జాతీర్జగదితీరితం। వేత్తీతివేత్తా సర్వజ్ఞో జాతవేదాఇతిస్స్మృతం। తందేవంద్యోతమానంచ కేతవో రశ్మయోపిచ। ఉదుత్యమిత్యూర్ధ్వముచ్చైర్వహంతి ప్రాపయంతిచ। దృశేవిశ్వాయవిశ్వస్మైప్రాణినాందర్శనాయచ। కృతార్థతాం లభంతేతేసర్వేలబ్ధ్వాతుదర్శనం॥ మంత్రస్యచిత్రందేవానామిత్యస్యాంగిరసాత్మజః। కృత్సనామా ఋషిస్త్రిష్టుప్ఛందస్సూర్యస్తుదేవతా। దేవానాం దేవతానాంతు చిత్రమగ్రిమముచ్యతే। అనీకంబలమిత్యాహుః ఉదగాదిత్యుదేతివై। కీదృశం తదనీకంచేన్మిత్రోహరభిమానికః। నిశాభిమానీవరుణోద్వ్యభిమాన్యగ్నిరుచ్యతే। తేషాం చక్షుఃప్రకాశంతదనీకముదితోరవిః। జగతో జంగమస్యాపి తస్థుషస్స్థావరస్యచ। ఆత్మానియామకస్సూర్యః ద్యావాద్యాం పృథివీమిలాం। అంతరిక్షం నభశ్చాప్రాచ్ఛానుభిఃపూరయత్యసౌ॥ తచ్చక్షురాదిమంత్రస్య వశిష్ఠఋషిరుచ్యతే।ఛందోనుష్టుప్దేవతాస్యభాస్కరఃపరికీర్తితః। మంత్రేణానేనతచ్ఛూర్యసంజ్ఞబ్రహ్మ ఉపాసతే। తత్తస్యసర్వజగతశ్చక్షుర్భూతం సనాతనం। దేవానాంచహితందేవహితమాహుర్మనీషిణః। పురస్తాత్పూర్వహారితి శుక్రంశుద్ధస్వరూపకం॥ తదుచ్చరచ్చోదితసూర్యరూపం బ్రహ్మప్రపశ్యేమవయంశతంసమాన్। నందామ తద్వత్పుత్రపౌత్రవృద్ధిభిర్మోదామహృష్టాశ్చ భవామతద్వత్॥ భవామ తద్వత్పరివృద్ధిమంతస్స్యామేతి తద్వచ్ఛృణవామలోకే। ప్రియాశ్చవాచశ్శృణవామతద్వ

త్రాత్రీ బిభ్రీవామప్రియవాగ్మినశ్చ । వయం భవామేతి తథాప్యజీతాస్స్యామాఖి
లంచాయురిహాప్నవామ॥ జ్యోక్చ సూర్యం దృశే కాలం చిరం సూర్యస్వరూపి
తత్। బ్రహ్మద్రష్టుమిహాశాస్మహే వయంచేతి ఘణ్యతే। మహాతశ్చాధికాదర్ణ
వాదర్ధేరుపరిప్రభుః। యస్సూర్య ఉదగాదద్యన్ద్రృశ్యతేచ చరాచరైః। సరిర
స్యాంభసో మధ్యాన్మధ్య ఇత్యుచ్యతే బుధైః। బిభ్రాజమానస్సందీప్యమాన ఇత్య
భిధీయతే। విద్వాన్విపశ్చిదిత్యస్య వృషభో ధనవర్షకః। లోహితాక్షో లోహి
తాంశుస్సూర్యో మనసాదరాత్। మామాపునాత్వవతువాప్యనుగృహ్ణాతువా
తథా॥ సంధ్యాత్రయే విప్రాచ్యాదిదిగీశాద్యభివందనం। పృథక్కర్తవ్యమిత్యన్యే
వదంత్యత్ర మనీషిణః। కశ్యపేన దిశాదిక్స్థదేవతాద్యభివందనం। సంధ్యయోరు
భయోరేవేత్యుక్తం తద్వత్ప్రవర్తతే॥

తత్ర మంత్రా నమః ప్రాచ్యై దిశ ఇత్యన్వయో భవేత్। ఏతస్యాం దేవతా
యాస్తు ఏతాభ్యస్తు నమస్స్వితి। ఇతి సర్వత్ర యోజ్యం స్యాత్స్పష్టోర్థ ఇతి నోచ్య
తే। కామః కామాభిమానీ యో దేవోకార్షీత్కరోతి సః। నాహం కర్తేతి యస్తిష్ఠే
త్కుర్వన్నపి న లిప్యతే। ఇతి ధ్యాత్వా నమస్కుర్యాత్కామాయ చ సమన్యవే।
పృథివ్యాదీని భూతాని యాని తేభ్యో నమోస్త్వితి॥ మంత్రేషు పంచమాయాత్ర
సా ఛాందస ఇతి స్మృతః॥ ఓంకారవాచ్యో యో దేవస్సమగ్రైశ్వర్యవాన్విభుః। వా
సుకిత్యఖిలం హ్యస్మిన్వసంత్యస్మిన్వసత్యయం। ఇతి వాసుపదార్థస్స్యాత్స చాసౌ దే
వ ఇత్యతః। వాసుదేవః పరంబ్రహ్మ తస్మై నమ ఇతి బ్రువన్॥

చరస్థిరాణి భూతాని యాం నమస్యంతి దేవతాం। సాయంప్రాతశ్చ సా
సంధ్యాత్వభిరక్షతు మామితి। అత ఊర్ధ్వం శివాయేతి శ్లోకమారభ్యోత్తమే శి
ఖరే ఇతి పర్యంతం పురాణం స్పష్టమర్థతః॥ భూమ్యాం స్థితః పర్వతో యో మేరు
నామాస్య మూర్ధని। ఊర్ధ్వభాగే తథా జాతే విద్యమానే త్రచోత్తమే। ఉత్కృ
ష్టశిఖరే శృంగే శిఖరాకారమందిరే। స్థాతుమాకాంక్షితపదం బ్రాహ్మణేభ్యో
నిరంతరం। ఉపాసకేభ్యో విప్రేభ్యో హ్యనుజ్ఞాతా యథాసుఖం॥ హే దేవి హే భ
గవతి త్వమస్మాంస్త్వదుపాసకాన్। అనుగృహ్య యథాకామం గచ్ఛేతి విస్ర
జేచ్ఛివాం॥ శిష్టం స్పష్టమిదం ద్యావేత్యనేన మనునా ద్విజః। స్వరక్షణార్థం ప్ర
స్తౌతి ద్యావాభూమ్యౌ సమాహితః। మంత్రార్థస్తు పితర్మాతర్హే ద్యులోకమ
హీతలం। ద్యావాపృథివ్యా పితరావితీయం వై శ్రుతీర్జగౌ। వాం యువాం ప్రతియ
ద్వాక్యమిహ కర్మణ్యుపబ్రువే॥ హే ద్యావాపృథివీ ద్యావాపృథివ్యావితి చోచ్య
తే। అత్ర ద్వివచనాభావశ్ఛాందసః పరికీర్తితః। ఇదం మదీయం వచనం సత్యమ

స్తు ఋతంభవేత్। తత్కింవచనమిత్యుక్తే భూతమిత్యాదినోచ్యతే। అహోభిరస్మదీయరక్షణైరితిచోచ్యతే। ఇదంతుసర్వభూతానాముపలక్షణమూహ్యతే।అవమే రక్షకేపోత్రే యువామితితు శేషవాక్। భూతంభవతమిత్యుక్తం తదర్థస్త్వయముచ్యతే। అస్మదాదికదేవానాం రక్షకేభవతంత్వితి॥ వచనం యదిదం సత్యమస్త్విత్యన్వయఊహ్యతే। భవత్ప్రసాదాద్వయమశ్యేషమన్నమిదంహ్యాపి। వృజనంవాపరహితం జీరదానుమితీరితం। జీవనస్యచదాతారం విద్యామేతి లభేమహీ॥

శ్రీదంతులూరినారాయణగజపతిరాజవర్యరచితమిదం। సంధ్యావందనభాష్యం వితనోతు ముదం సదా విదుషాం॥

ఔపాసనహోమవిధిః

అథౌపాసనహోమవిధింవ్యాఖ్యాస్యామః॥ ఓం అథ సంధ్యానంతరమౌపాసనహోమప్రకారంవదామః॥ సంధ్యాకర్మావసానేతు స్వయంహోమో విధీయతే। స్వయంహోమే ఫలం యత్స్యాత్తదన్యేన నలభ్యతే। హోమేయత్ఫలముద్దిష్టం జుహ్వతస్స్వయమేవ తం॥ హూయమానం తదన్యేన ఫలమర్ధం ప్రపద్యతే॥ ఋత్విక్పుత్రోగురుర్భ్రాతా భాగినేయోథవిట్పతిః। ఏతైరపి హుతంయస్మాత్తద్ధుతం స్వయమేవత్వితి దక్షః॥ విట్పతిర్జామాతా ఋత్విగాది హోమేపి యజమానసన్నిధానేన భవితవ్యమితి కాత్యాయనః॥ అసమక్షంతు దంపత్యోర్హోమస్స్యాన్నర్త్విగాదినా। ద్వయోరప్యసమక్షంతుభవేద్ధుతమనర్థకమితి॥ అతఏవ క్వచిత్ప్రవాసానుగమస్త్రైనైవదర్శితః। నిక్షిప్యాగ్నిం స్వదారేషు పరికల్ప్యర్త్విజంతథా। ప్రవసేత్కార్యవాన్విప్రఇతిచ ॥ రాత్రేష్షోడశభాగే తు గ్రహనక్షత్రభూషితే। కాలేత్వనుదితేప్రాతర్హోమంకుర్యాద్విచక్షణః। యథాప్రభాతసమయే నష్టనక్షత్రమండలే। రవిర్యావన్నదృశ్యేత సమయాధ్యుషితస్స్మృతః। రేఖామాత్రస్తు దృశ్యేత రశ్మిభిస్తు సమన్వితః। ఉదితంతంవిజానీయాత్తత్రహోమం ప్రకల్పయేదితి వ్యాసః॥ ఆశ్వలాయనస్త్వనుకల్పాంతరమాహ॥ ఆసంగవాంతం ప్రాతరితి। ముహూర్తానాం త్రయః ప్రాతస్తావానేవచ సంగవఇతిస్మృతేః॥ ద్వాదశఘటికాపర్యంతం హోమకాలఇత్యనువర్తతే॥అథ గృహ్యాగ్నౌ సాయంప్రాతర్హోమయోర్దర్శపూర్ణమాసయోర్హావ్యం హోతారం గచ్ఛేత్కథంకుర్యాదిత్యాహగోభిలః॥ సాయమాహుతిః ప్రాతరాహుతేర్నాత్యేతి ప్రాతరాహుతేస్సాయమాహుతిరమావాస్యాయాః పౌర్ణమాసో నాత్యేతి అపౌర్ణమాస్యా అమావాస్యేతి బోధాయనోపి॥ ఆసాయంకర్మణః ప్రాతరాప్రాతస్సాయంకర్మణః ఆహుతిర్నాపద్యేత పార్వణంపార్వణాంతే

గాదితి ఆపస్తంబస్తు పక్షహోమంకుర్యాత్ తథామరీచిరపి శరీరాపద్భవేద్యత్ర భయాద్వార్తిం ప్రపద్యతే। తథాన్యాస్వపిచాపత్సు పక్షహోమోవిధీయతఇతి పక్షహోమమధ్యే ఆపన్నివృత్తౌ తథాప్రభృతి పునర్హోమఃకర్తవ్యః॥ పక్షహోమానథోకృత్వాగత్వాత్తస్మాన్నివృత్తితః। హోమఃపునస్తథాకృత్వా సచాసౌదోషభాగ్భవేదితి దర్శపూర్ణమాసహోమేన పిత్ర్యాన్దేవాంశ్చాప్యాయయంతీత్యేవ తస్మాదహరహర్హోమాకరణప్రత్యవాయోనభవతీతి గోభిలాదివాక్యాన్యతీవ సహేతుకాన్యేవ తథాచశ్రుతిః॥ తస్మాదహరహర్మనుష్యా అశనమిచ్ఛంతేర్ధమాసా దేవా ఇజ్యంతే మాసి పితృభ్యః క్రియతఇతి॥

హోమద్రవ్యమాహ శౌనకః॥ హవిష్యేచ యవాముఖ్యాస్తదనువ్రీహయస్స్మృతాః। అభావే వ్రీహియవయోర్దధ్నాపయసాపివా।తదభావే యవాగ్వావా జుహుయాదుదకేనవా। యథోక్తవస్త్వసంపత్తౌ గ్రాహ్యం తదనుసారిచ। యవానామివగోధూమావ్రీహీణామివశాలయః। ఆజ్యం హవ్యమనాదేశే జుహోతీతి విధీయతే। మంత్రస్యదేవతాపతిరితి స్థితిరితి॥ ఆహుతిపరిమాణమాహబృహస్పతిః। ప్రస్థధాన్యం చతుష్షష్టిరాహుతిఃపరికీర్తితం। తిలానాంతుతదర్ధంస్యాద్యవస్యస్వితి। స్వగృహ్యోక్తేనవిధినా హోమంకుర్యాద్యథావిధీతి గృహ్యపరిశిష్టే॥ బహుశుష్కేంధనేచాగ్నౌ సుసమిద్ధే హుతాశనే। విధూమే లేలిహానేచ హోతవ్యం కర్మసిద్ధయే। యోనర్చిషి జుహోత్యగ్నౌ అంగారేచైవమానవః। మందాగ్నిరామయావీచ దరిద్రశ్చ ప్రజాయతఇతి॥ జపహోమరతానాం మంగళాచారాభ్యాం యుక్తానాం నిత్యం శుచీనాం జలాగ్నిపవనరూపదైవోపద్రవో మానుషోపద్రవశ్చ నజాయతేతి మనురాహ తద్యథా॥ మంగళాచారయుక్తానాం నిత్యంచ ప్రయతాత్మనాం। జపతాం జుహ్వతాంచైవ వినిపాతో నవిద్యతే॥

ఔపాసనహోమవిధి.

సంధ్యానంతరమందౌపాసనహోమవిధిని జెప్పుచున్నారము. సంధ్యాకర్మనాచరించి యటుపైని స్వయము హోమమాచరించవలె నన్యుడొనర్చిన పూర్ణఫలదము కాదు. స్వయమొనర్చిన హోమములోని సగముఫలమునుమాత్రమిచ్చును. ఋత్విక్పుత్ర గురుర్భ్రాతృభాగనేయజామాతులచే జేయించిన స్వయమాచరించిన ఫలమునే జెందునని దక్షుడు.

ఋత్విగాదులచే జేయించిన హోమము భార్యాభర్తలలో నొకరిసమక్షమైనను గాకుండిన ఫలదముగాదు, గాన కర్మఠుడు విప్రుడు తనభార్యలు

కధీనమగ్నినిజేసి ఋత్విక్కుని హోమాచరణకు నియమించి గార్హ్యాక్షియై ప్ర వాసమును జేయుమని కాత్యాయనులు.

రాత్రిలో పదియారవభాగమున గ్రహనక్షత్రములచే నాకాశమలంకృ తమైయుండగ సూర్యుడుదయగిరి నలంకరించకముందును హోమమును వేత్త గునతడాచరించుమనియును సూర్యుడు రశ్ములతోగూడి రేఖామాత్రమగపడిన యది ఉదితమనియును హోమకాలమనియును వ్యాసులు.

ఆశ్వలాయనులవారనుకల్పవిధిని జెప్పుటలో నారుగడియలు ప్రాతః కాలము నంతవేళయే సంగవమనియును పన్నెండుగడియలమట్టుకును హో మకాలమనిరి.

సాయంసమయాహుతి ప్రాతస్సమయాహుతిని ప్రాతరాహుతిగా సాయము దర్శయందగు హవ్యము పౌర్ణమాసిపర్యంత మతిక్రమించదనియును గోభిలుడు.

పత్నిహోమమును జేయుమని బోధాయనులాపస్తంబులును జెప్పిరి.

రోగము భయమార్తియును మొదలగు సకలాపదలందును పత్నిహో మమును జేయవలె నాపత్నిమధ్యమునందాపదమల్లిన దిరుగ ప్రత్యహహోమా మాచరించదగునందువలన బ్రత్యవాయము లేదని మరీచి.

దర్శపూర్ణమాసహోమమున దేవపితృతృప్తియగును గాన ప్రత్యహ హోమాకరణప్రత్యవాయములేదను మునివచనములు సహేతుకములని శ్రుతి వలన గనపడుచున్నది. మనుజులు ప్రతిదినమశనమపేక్షింతురర్ధమాసమున దేవ తలును మాసమున పితృదేవతలును యజనము జేయబడుదురని. హవిస్సుకు య వలు ముఖ్యములు వ్రీహులనుకల్పములు. యవవ్రీహులు దొరకని యెడల పెరు గు, పాలు, గంజియు నుదకమును యథాసంభవముగా హోమమాచరించ దగును. యవలకు గోధూమలు వ్రీహులకు శాలులు హవిస్సుకాజ్యమును వి ధ్యుక్తాసంభవమున హోమమొనర్చదగును.

మంత్రమునకును దేవతకును బ్రహ్మయనుట మర్యాద. కుంచముధాన్య మున కరువదినాల్గాహుతులు దానిలోసగము తిలలు స్వగృహ్యోక్తవిధిచేత ను యథావిధిగా హోమమొనర్చవలెనని గృహ్యాపరిశిష్టము.

ఎండినబహిర్వింధనములందగ్నిమండుచు మెండుగ జ్వాలలుండ నిర్ధూమ

మున గర్భసిద్ధికై హోమము చేయదగును. జ్వాలలులేని యగ్న్యంగారమున
గజలక్షణ లక్షితా నంతరమునం దశ్వలక్షణారోహణాదికమును జెప్పుచున్నారము. ... ...

అశ్వారోహణముచేతను దేహము వయస్సునకు స్థిరమగును. జఠరాగ్ని ప్రదీపించును. దుర్మాంసమును బుట్టనివ్వదు. కఫశోఫరోగములను శోషింపజేయును. చమటను బుట్టించును. సంతోషము గలుగజేయును. హృదయమునందుండునట్టి శుక్రరక్తమునకు ఓజస్సనిపేరగు దియును గాంతియు నధికమగును. మనుజులకు కీర్తియును లక్ష్మీకరమగును.

భగంధర మూలశంక పైత్య మూత్రకృచ్ఛ్రరోగులకశ్వారోహణము ప్రయోగము కాదని చరకులు. ... ...

ఏబదైదంగుళములు మొదలుకొని గుఱ్ఱముల ప్రమాణమును వేరువేరుగ వివరించబడును. ... ...

నలుబదియంగుళముల ముఖపునిడువుగల గుఱ్ఱముత్తమోత్తము. ముప్పదియారంగుళముల ముఖముగల గుఱ్ఱముత్తమము. ముప్పది రెండంగుళముల ముఖముగలది మధ్యమము. ఇరువదెనిమిదంగుళముల ముఖముగలది నీచమని చెప్పబడుచున్నది. ... ...

గుఱ్ఱముల ముఖప్రమాణముచేతను సకలావయవముల ప్రమాణమును గల్పించబడును. ముఖముకొలతను త్రిరావృత్తమొనర్చిన యౌన్నత్యము గపడును. శిరోమణిమొదలు పుచ్ఛమూలమువరకు కొలచిన ముఖమానముకంటె నాలుగురెట్లెచ్చియుండును. ఉదరముయొక్క చుట్టుకొలత ముఖమానముకంటె మూడురెట్లును మూడంగుళములధికముగనుండును. మీసములేనిముఖముగలదై మనోహర గంభీరోత్తుంగమగు నాసికయు పొడవున్నతమును మెడయు ముఖమును- పొట్టిదియగు కుక్షియును వంగకనిలచియుండు చెవులును- శీఘ్రము తీక్ష్ణమునగు వేగమును- హంసవలె మేఘమువలె మనోహరరవము గలిగియతిమాత్రమునతిమృదువునుగాక విశేషబలమును మనోహరము చక్కనికాంతియు గంధమువర్ణమును గలిగి శుభఫలమునిచ్చు సుళ్లుగలదియై యుండవలెను.

ఎడమకుడి భేదముచేతను సుడులు రెండువిధములు- తిరుగనవి పూర్ణాపూర్ణ భేదముచే రెండువిధములు- ఆప్రకారముగానే దీర్ఘమని హ్రస్వమనియువి మె రెండువిధములు. ఆడగుఱ్ఱముయొక్క మొగగుఱ్ఱముయొక్క దేహ

మున యెడమకుడి భేదమువలన చెప్పబడిన ఫలమును క్రమముగనిచ్చును. అవి కుడిని యాశగుఱ్ఱమునకు మొగగుఱ్ఱమునకు యెడమను శుభాశుభఫలము నివ్వవు. ఆసుడులయొక్క ముఖములు కిందున మీఁదున అడ్డముగానుండిన ఫలభేదము గలిగియుండును. శంఖచక్రగదాపద్మవేదిస్వస్తికప్రాసాదతోరణధనస్సులవలెను సర్వతోభద్రచక్రమువలె పుష్పమాల మత్స్యఖడ్గశ్రీవత్సములవలెనున్న సుడులు సుఖమును సుగమముగనిచ్చును. నాసికాగ్రమున లలాటమందగు యెముకను కంఠమందు శిరమున సుడులు పుట్టిన గుర్రముత్తమము. హృదయమున భుజశిరముల గళమున పిరుదులను నాభిని కుక్షిని పార్శ్వాగ్రము లందున సుడులుండిన మధ్యమాశ్వమనబడును. ఫాలమున రెండుసుడులును శిరమున మూడుసుడులును బుట్టినగుర్రము పూర్ణమగు హర్షమును జేసును. వెన్నుపూసయందు వకసుడి పుట్టినట్లాయెనా ఆగుర్రమునకు సూర్యుడని పేరు. ప్రభువునకు అనేకగుర్రములను సంపాదింపజేసును. ఫాలమునందెగుర్రమునకు మూడుసుడులు అడ్డగాను ఉత్తరముగానుండునో యది త్రికూటసంజ్ఞకలదియై గుర్రముల వృద్ధిబొందించును. ఈప్రకారముగానే మూడుసుడులు కంఠమందు సమముగనుండిన యాగుర్రము రాజగృహమందున శ్రేష్ఠమైనదైయుండును. యేగుర్రముయొక్క గండస్థలములయందు రెండేసిచొప్పున సుడులుండునో దానిప్రభువుకు రాజ్యవృద్ధియును గీర్తియును గలుగును. కపోలమందొకసుడిమాత్రముండిన యశ్వము సర్వనామము కలదియై స్వామిని నశింపజేసును. కుడిచెక్కిలియందు సుడియుండిన క్షేమనేసంజ్ఞకలదియై ప్రభువుకు సౌఖ్యమొనర్చును. హృదయవామభాగమందాశ్రయించిన సుడి క్రూరమైనదై ధనక్షయమొనర్చును. వక్షస్థలముయొక్క రెండుభాగములనూ సమముగనుండు సుడులు యింద్రాక్షములని పేరుగలిగి ప్రభువుకు రాజ్యవృద్ధిని జేసును. కర్ణమూలమున స్తనమధ్యమున సమముగ రెండావర్తములుండిన యవి విజయాఖ్యకలవియై యుద్ధకాలమున ప్రభువునకు ప్రకృష్టయశమునిచ్చును. భుజపార్శ్వములందావర్తములుండిన యది పుణ్యలక్షణసంజ్ఞకలదియై నానావిధ పుణ్యములను సుఖమును సతతము స్వామికి గలిగించును.

ముక్కుమధ్యను మూడైన నొకటియైన సుడులుండిన చక్రవర్తియనే పేరుగలదియై గుర్రము భూపాలమను పేరునబిలువబడును. కంఠమునందొకసుడి శ్రేష్ఠముగబుట్టిన యిష్టసుఖములనిచ్చునది యె చింతామణి దీనికి దేవమణియనియును పేరొందును.

కంఠమునను ఫాలమున సవ్యముగనుండిన సుడులు శుక్లమనుపేరుగ

లవై వృద్ధిని గీర్తిని గలిగించును. అచటనే వక్రగతికలవియై గనబడిన నిశ్చయముగ స్వామిని నశింపజేసును. లేక దానైనజచ్చును.

జానువందుండిన సుడి ప్రవాసాయాసమును ప్రభువుకునిచ్చును. గుద్రముయొక్క మెహానమందు సుడియుండిన ప్రభువుయొక్క సంపదకును జయమునకును నాశముదెచ్చును. పాయుస్థలమునకు పైని వెన్నుయెముకకు చివర పృష్ఠభాగముయొక్క యెముకలు రెండును కలసియుండిన స్థలమునకు త్రికమని పేరు. యచటసుడియుండిన ధర్మార్థకామములను నశింపజేసును. పుచ్ఛమూలమందుండు సుడికి ధూమకేతువయని పేరు. ప్రభువునకనర్థమును జేసును.

పూర్వోదాహృతమైన త్రికమందును, గుహ్యమందును, పుచ్ఛమందును, ఆవర్తములుండిన యెముని భయమును గలిగించును. పార్శ్వమందుండు సుడి మధ్యదండమనబడును. అదియె కేశపాశమందుండిన శతపదియనబడును. అంగుళప్రమాణమైన యతిదుష్టము అంగుళాధికమైనకొలది దుష్టతయు నధికమగును. కన్నెల్లపడుస్థలమున దవడలందు, చెక్కిళ్లందు, హృదయమందు, మున్నైను, పొత్తికడుపున, పిరుదులను, ఫాలాస్థినండములను, మూపురమున, నాభిని, పాయుస్థలమున, దక్షిణకుక్షిని, కుడికాలున, సుడులుండిన యశుభము. గళమధ్యమున, పృష్ఠమధ్యమున, ఓష్ఠమునందు, కర్ణాంతమున, నేత్రాంతమున వామకుక్షియందూరుపుల, ముందటికాళ్లయందును నుండు సుడులు శుభములు. ఫాలమందు వేరువేరుగా రెండు సుడులుండిన యవి చంద్రసూర్యసంజ్ఞ కలవియై శుభమిచ్చును. యవి పికాస లేకుండిన మధ్యఫలములు. రెండుసుడులును గలసియుండిన దుష్టఫలమిచ్చును. ఫాలమందావర్తత్రితయము కలసియుండక నూర్ధ్వాభిముఖమైయుండిన శుభమిచ్చును. గలసి రెండుసుడులుండినను దుష్టఫలమిచ్చును. ముక్కోణముగ ఫాలమందు సుడియుండిన దుఃఖమిచ్చును. శుభావర్తము గళమధ్యమునందొకటియుండిన సకలాశుభముల నివారించును. ఫాలమందధోముఖముగనూర్ధ్వముఖముగనుండు సుడులు శుభములు. స్తనమునకభిముఖముగనున్న సుడి శతపది యనగా జెరి యది యత్యంతాశుభము. మెహానముయొక్క పశ్చాద్భాగమునందు సుడియుండినను స్తనములుండినను యశుభమగును. చెవివద్దనుండిన యొకసుడికి శృంగియనిపేరది నిందితము. కంఠమధ్యముయొక్క పార్శ్వమునందొకసుడియుండిన గుర్రమేకరశ్మియనబడును. పాదమందూర్ధ్వముఖముగనుండిన సుడిగల గుర్రము కీలోత్పాటియనబడునదియు నిందితము. శుభాశుభములగు సుడులొక గుర్రమునకే గలిగిన యది మధ్యమనునబడును. ముఖము పాదములును తెల్లగనుండిన పంచకళ్యాణియందు రదియె

హృదయము భుజపార్శ్వములు పుచ్ఛము తెలుపైన యష్టమంగలందురు. శ్వే తవర్ణము పచ్చని నల్లని వర్ణము నల్లని కర్ణములు కలదియైనను అంతటా వ క్కవర్ణమేకలదియైనను యాగుర్రము శ్రేష్ఠము. అందులోనంతట తెల్లనివర్ణ ముగలది పవిత్రమైనదియు పూజ్యమైనదియునగును. వైడూర్యములవంటి నేత్ర ములుకలదియై యున్నగుర్రము జపమంగళియనబడును. మిశ్రవర్ణమైన నొకవ ర్ణమైన గలిగినను యతివికృతిలేక సుందరమై యగపడిన పూజ్యమగును. నల్లని పాదములుగల గుర్రమును ఒకపాదముమాత్రము తెలుపుగలిగియుండినను నిం ద్యము. పరుషమై కొంచపు తెలుపగునదియును గాడిదెరంగు కలదియును నిం ద్యము. తాలువులు జిహ్వయు ఓష్ఠము నల్లనైయుండినను శరీరమంతయు నల్ల నిదై తోకమాత్రము తెల్లగనుండినను నిందితము. పాదమున్నతముగ నెత్తి యుంచబడిన గమనముగలదియై మదగజవ్యాఘ్రమయూరహంసతిత్తిరపారా వతమృగోష్ట్రవానరవృషభములవంటి గమనము గలిగిన యశ్వము శ్రేష్ఠము. బాగుగమేసి శ్రమనొందిన హయము పిపాసాదికముచే పీడితము గాకుండిన శ్రే ష్ఠగమనము గలిగినతురగోత్తమమని తెలియదగును. దీనికి తెల్లనితిలకము ఫాల మందుండి మరియొకరంగుగల దేహముగలదగునో ఆగుర్రము దళభంజియను పేరుగలదియై యది విశేషనిందితము. రంగువలనబుట్టిన దోషములతో గూడి యుండినను నునుపైనవర్ణము బలాధికమును శ్రేష్ఠగమనమును సుందరావయ వములును గలిగి యతికౄరము గాకుండి సుళులుమొదలగువాటిచే దూషిత మైనను సర్వము పూజింపబడును.

గుర్రము విశేషసవారిచేతను క్షీణించును- రోగములొందును- స వారిలేకుండిన మందమై యందము చెడి సకలకర్మములందుండును- పోషణలో తక్కువైనయుక్కుచెడును. అతిపోషణచే రోగియగును. గానమితముగపోషింప వలెను. శిక్షకుని నేర్పుకొలది సుగమన దుర్గమనములు గుర్రమునకుగలుగును.

జానువులక్రిందగు పాదాగ్రముమాత్రము చలింపుచు మరియేఅవ యవములను జలింపకుండ స్థిరముగ దిన్నని శరీరముగలవాడై గూచుని త్రి సువలె సమముగ బాగులను బట్టి తగినకాలములయందాయాయి ప్రదేశముల నతితీక్ష్ణముగాకుండ కొల్లా దెబ్బలచే శిక్షించదగును. అరచిన కక్షములందున త్రొట్రుపడిన పార్శ్వములందున భయపడిన కర్ణాంతములందు మార్గము త ప్పించినడచునపుడు మెడయందు క్రోధయుక్తమైన బాహుమధ్యమున భ్రాం తచిత్తముగలదైన యుదరమున యశ్వమును బ్రాజ్ఞులచే గొట్టబడు నితరస్థాన

ములందున గొట్టగూడదు. మరియును మతాంతరమును జెప్పుచున్నారము.

అరచిన భుజశరీరముల, తొట్రుపడిన పిరుందుల, భయపడునపు
డును మార్గముతప్పినడచునపుడును వక్షస్థలమున, క్రోధమగపడునపుడు పుచ్ఛ
సమీపమున, భ్రాంతియందు జానుద్వయమునను గొట్టవలెను. గుర్రమును మా
టిమాటికిని గొట్టుటచేత నకాలమున స్థలమును దప్పించియును గొట్టినందున
విశేషముగ దోషములను జేయుచున్నది. ఆదోషములు గుర్రము జీవించువరకు
ను విడువకుండును. దుష్టదండనమువలన దిరస్కృతుడగును. దండించకుండిన
యవరోహణమే లేకపోవునని భార్గవులు. దండించుకాలమున మృదువగు నొక
దెబ్బను గొట్టవలెను. మధ్యమాశ్వమును తీక్ష్ణముగ రెండుదెబ్బలు గొట్టవలె
ను. అధమాశ్వమును తీక్ష్ణమగు మూడుదెబ్బలు గొట్టవలెను. కూర్చుండబో
యిన నిద్రయందున స్ఖలనమున దుష్టచేష్టయందు ఆడగుర్రమును జూచు నిచ్ఛగ
లిగినపుడు మాటిమాటికరచుటందు భయములేక మొద్దైనపుడు శిక్షితమగు న
డకను విడచిన చిత్తభ్రమబుట్టినపుడు గుర్రములకు నీపన్నెండుకాలములను
గొట్టవలెను. భీతిగనుండిన మెడను భయపడునపుడు జఘనమున విభ్రాంతచి
త్తముగలదగునపుడధరమున అరచునపుడును ఆడగుర్రమును జూచి వికృతి గన
పరచినను భుజశిరముల భుజములందును నిద్రయందును గూర్చుండబోవునపుడు
ను తుంట్లపైని దుశ్చేష్టలందును మార్గముదప్పినను ముఖమందున స్ఖలితమందు
న పిరుందులకు ముందు దుష్టముగ లేచినపుడు నేత్రసమీపమున మస్తాగుర్రము
నన్నిస్థలములందును గొట్టవలెను.

పదార్థపర్యాయములు గుర్రమును బలుకించుచు నన్నూరు మూర
లుమట్టుకు బాజీజేసినది యుత్తమాశ్వము. ఇంతకంటె తక్కువగమనముగల
గుర్రము హీనమైనది. గతిని శిక్షించుటలో నాలుగువేలమూరల పరిమితిమట్టు
కు కావాత్రిప్పుట యుత్తమము. అందున సగము మధ్యమము. అందునసగము
నీచము. నాలుగువందలమూరలు అల్పము. రెండువందలమూరలమట్టుకు కా
వా అత్యల్పము. కావా బాజీ మొదలైన గతులను నిత్యమును క్రమముగ వృ
ద్ధినొందించిన యొకదినమునకు నూరామడనడచునటుల నుత్తమాశ్వమును తరి
బీయతును జేయదగును. హేమంతర్తువున సాయంప్రాతఃకాలములందును వ
సంతశిశిరర్తువులను సాయంసమయమున గ్రీష్మశరదృతువుల ప్రాతఃకాలము
లందును సర్వదా గుర్రపుసవారీని జేయవలయును. వార్షికకాలమందును ని
మ్నోన్నతభూములందును కొంచమైనను గుర్రపుసవారీని జేయగూడదు. గు

ర్రిముయోగ్యగమనము గలదియైన జఠరాగ్నియు బలము దార్ఢ్యము ఆరోగ్యము వృద్ధినొందును.

భారమువహించినట్టియు మార్గపరిశ్రమనొందినట్టియు గుర్రమును నింపాదిగా నడపించి సత్తుపిండియును పంచదారయును నేతిలో గలిపి తాగించవలయును. పచ్చపెసలైనను మినుములైనను దంచనివి నానబెట్టినవైన యండినవైన దినుపింపవలయును. శరీరమెచట స్ఖలితము నొందినదో అచటను కొట్టవలెను. మార్గాయాసమునొందివచ్చినగుర్రముయొక్క సామానును విప్పి బలమును వృద్ధిబొందించుటకు ఉప్పునువేసిన గంజిని తాగించి చమటఆరేలాగున తలాయించి తరువాతను టంగును సామానును విప్పి కళ్లెమును తీసి బాగా మాలీషును జేసి పరాగముచేతను మెత్తనైయున్న స్థలమందున కట్టివెయ్యవలెను. తరువాత స్నానపానావగాహనములచేత జక్కగపోషించవలెను. అశ్వమునకు కల్లును అడవిగోవులపాలును తాగించిన సర్వదోషముల హరించును. శక్తికొలది పాలునైనను ఉదకముచేతను కడగివేసిన నేతినైనను తాగించవలెను. నీళ్లుతాగించి దానాపెట్టి తత్కాలమందే సవారీచేసిన గుఱ్ఱమునకు శ్వాసకాసాదిరోగములు బుట్టును. గుర్రపుదానాకు యవలును శనగలును శ్రేష్ఠములు. ఉలవలు మధ్యమము. శిరిసెనగలు పెసలును నీచము.

ధారయని స్కందితమని రేచితమని ప్లుతమని ధారీతకమని వల్గితమనియు గుర్రపుగమనములారువిధములవి వేరువేరుగ వివరించబడును తెంపులేక తేజముతో నడచు తేజగమనము ధారాగతియనియు మడమలచే యిపారాచే యబడి జల్దిగలదై దేనియందు గుర్రము భ్రాంతమై యగ్రపాదములచేతను మాటిమాటికి సూటిగ దాటిదాటి నడచుగమన మాస్కందితమనియు నించుకంతెగురుచు నడచునది యఖండరేచితమనియు నాలుగుపాదములచేత నెగురుచు నడచునది ప్లుతగతియనియు కాళ్లు మీదికి కదలించక వ్యక్తమౌనట్టుగాను శీఘ్రముగ నడచునది ధారీతకమనబడు నది రథ్యవహనమందు శ్రేష్ఠము. విశేషముగ చలింపజేయబడిన పాదములచేతను నెమలివలె యెత్తబడిన కంఠముకలదియై ఉయ్యాలవలె నొప్పుచుండిన శరీరార్ధముగల గమనము వల్గితమనబడును వలితమనియు వల్గితమనియును పాఠభేదము కలదు. గుర్రముయొక్క స్వభావముచేసనగు బలము తేజమనబడును. అదిరిపడుచుండుట సరజమనిపేరు. క్రోధమునకు తమస్సనిపేరు. ఇవిమూడును సహజగుణములు. ప్రేరణవినాగా శిక్షితమగు న్యాగమనములందును తెంపులేక పెంపుగనడచిన యది సతతోద్ధితతేజమందురు.

... ...

కళ్లాయగు కోళ్లాదెబ్బలు మడమపోటులు మొదలగు ప్రేరణచే బుట్టిన భయము స్ఫురితమనబడును. శతధనురర్ధశతధనుఃపరిమాణముచే నంతకంతకు తక్కువస్థలములో మెడయెత్తి కావాను తిరుగు నశ్వశ్రేష్ఠముయొక్క గతికి నర్ధపులాయితమని పేరు. నాలుగుకాళ్లతో యెగసి నడచిన యాగతికి ప్లవంగికయని జెప్పుదురు. తిరుగ దానినే ఉయ్యాలవలె నూగి నడచిన పులయందురు. సమముగ నాలుగుకాళ్లను యెత్తి ముందరకశ్వముగెంతినట్లైన యది యర్ధధారయనియును పులయనియును జెప్పుదురు. పాదములను యెత్తి వంచి ముందరకు దాటక నొకస్థలమందుండినగతిని పులయని గొందరందురు. పులయందు మడమలచేతను గాఢప్రహారమొనర్చి బాగులు వదులుచేసి గుర్రమును సవారీకావలెను. ... ...

రెండునిడుపులోహశలాకలును పార్శ్వమున పన్నెండంగుళముల ప్రమాణముగల శలాకలు రెండును వాటిని గలిసియుండిన లోహకడియముల లోనుంచి దృఢములగు బాగులు ప్రేరణకు నాకర్షించుటకునుంచిన యది కళ్లెమనబడును. దానిచేత గుర్రమును వశమొనర్చికొనవలెను.

ముప్పదినాలుగువత్సరములశ్వములకు పరమాయువు. వృషభోష్ట్రములకు నిరువదైదువత్సరములు పరమాయువు. అశ్వోష్ట్రవృషభములకు బాల్యదశైదువత్సరములు- షోడశాబ్దపర్యంతము మధ్యవయస్సు- ఆపైని వృద్ధదశ- దంతోత్పత్తివలన వాటిరంగులనుబట్టియును వయస్సును దెలియదగును. గుర్రమునకు మొదటివత్సరమునందారుదంతములు తెల్లగనుండును. ఎరుపునలుపును గలిగి దిగువదంతములు బొడమును.

మూడవవత్సరమున సదంశసంజ్ఞగల దంతములు రెండు బొడమి క్రమంబున నారవవత్సరమునకు నల్లబడును. తొమ్మిదివత్సరములకు పచ్చనగును. పన్నెండేళ్లకు తిరుగ తెల్లబడును. పదియైదువత్సరములకు క్రమంబున గాజువలె గారబట్టును. పదునెనిమిదివత్సరములకు తేనెవలె పింగళవర్ణమగును. నిరువదొకవత్సరము మొదలిరువదినాలుగువత్సరములవరకు శంఖమువలె నుండును. అదిమొదలిరువదే[illegible]వత్సరములవరకు ఛిద్రిత బొడము నదియాదిగ ముప్పదేళ్లవరకు కదులుటొదవును. ముప్పదిమూడువరకు దంతపాతమగును. ముకురంధ్రమంధ్యమునందేగుర్రమునకు మూడుసుడులుండునో యదిపూర్ణాయువుగలదగును. అవితక్కువైన పూర్ణాయువు సంఖ్య తగ్గును.

వెనుకకాళ్లను విసరుట పెదివెలను వాయించడము పృష్ఠమును క

దల్చుట నీళ్లలోపడియుండుట నడచుచు పరుండుట వెనకకు నడచుట ముందర పాదములెత్తినిలచుట పామునాలుకవలె నాలుకనూ పైకిదీసుట వెలుగుబంటి వంటి రంగుగలుగుట నుదుటిబొట్టు ఛిద్రముగనుండుటయును గల్గు గుర్రము ను సంపాదించిన నింద్యులనుగా జేసును. గుర్రములవయవములందుదకమంద గు సుడులవలె రోమములుండిన వాటికి శుభాశుభఫలములను జెప్పుచున్నార మని శాలిహోత్రులు. గుర్రములకు రోమములవలన నదియందగు సుడులవలె జటామాంసివలె నల్లగన్నేరుపువ్వువలె ముత్తియపు చిప్పవలె బుట్టుచున్నవి. మరియు నితరాకృతులై గూడ బుట్టగలవు. వక్షస్థలమున రెండు శిరమున రెండు ముఖమున రెండు నాసారంధ్రముల రెండు నుదుటనొకటి పాయుస్థలమందొక టియును దశధృవావర్తములని శాలిహోత్రులు. మరియును హాలాస్యఖండ మున నీదశావర్తములను జెప్పి యివి సకలాశ్వములకును ప్రశస్తము లివిలేకుం డిన దుర్లక్షణములుకలవని జెప్పబడెను.

ఏగుర్రముయొక్క కంఠమందావర్తముండునో యది దేవమణియని జెప్పబడును. యజమానికి సంపదలనిచ్చును. వక్షస్థలమునందు నలుదిక్కులనా లుగు సుడులును మధ్యమందొకటియును సప్రదక్షిణముగనున్నసుడులు శ్రీవత్స మనబడు నట్టిగుర్రము రాజుకు సర్వార్థముల సాధించును. ఏగుర్రముయొక్క ఫాలమున రెండుసుడులుండునో ఆగుర్రమును సవారగు రాజు ధనధాన్యపు త్రవంతుడై శత్రువులను జయించుచుండును. నిచ్చెనమెట్లవలె నేగుర్రపుఫాలప ట్టికను మూడుసుడులుండునో ఆగుర్రముగల రాజు ధనధాన్యములుగలవాడై శత్రువులను జయించును. సవ్యమగు నాలుగావర్తములు లలాటమందుండిన గు ర్రము రాజును శీఘ్రముగ బుత్రవంతుని జేసును. రెండుకర్ణములందును సుడు లుండిన యవి వృషభములనుబేరుగలవగు నాగుర్రపు యజమానికి యలంకార ములనిచ్చును. ఇటువంటిశుభావర్తములచే చిహ్నితములగునవి యశ్వశ్రేష్ఠము లనబడును. ... ...

హయలీలావతియందున జెప్పినలక్షణము లీక్రిందను జెప్పుదుము.

వక్షస్థలమునందున బుట్టిన యావర్తచతుష్టయము కంఠస్థమగు రోచ మానమునుగల గుర్రమునకు శ్రీవృక్షకియనిబేరు. అది యజమానునకు పుత్రపౌ త్రాభివృద్ధిని జేసును. ఊర్ధ్వరోమములుగల ముత్తియపు చిప్పలవంటి మూడు సుడులును రోచమానమను సుడియు నధిపతికి జయము గలిగించును. దేవమణి యను కంఠస్థమగు రోమావర్తమును పార్శ్వభాగములందుండు సుడులును యజమానికి సౌభాగ్యవృద్ధిని జేసును.

గారుడపురాణమున గుఱ్ఱపుకంఠదేశమున ముత్తియపుచిప్పవలె విస్తారమైయున్న సుడికి రోచమానమని పేరు. ఆగుఱ్ఱపుయజమాని దనశత్రువులను జయించునని జెప్పబడెను. ఏగుఱ్ఱముల ముఖమున త్రైతాగ్న్యాకృతివలె మూడుసుడులుండునో ఆగుఱ్ఱపుసవారు యుద్ధమందు పరాజయమొందదనియును, అశ్వగళప్రదేశమున విడువబడిన ముత్తియపుచిప్పవలె సుడియుండిన సకలసంపదలనిచ్చుననియును, నాసారంధ్రమధ్యమున వికసించినపద్మమువలె సుడియుండిన గుఱ్ఱపుయజమాని సకలాభీష్టములననుభవించుననియును, కంఠపార్శ్వమున చంద్రకళవలె వక్రమై సుడియుండిన చంద్రికమని దానికి పేరు. అదిసకలాభీష్టములనిచ్చుననియును, గుఱ్ఱపునేత్రాంతములందు దానిచెవులవలెనుండు సుడులు ధనధాన్య చిరాయుష్య కీర్తి పుత్రపౌత్రాభివృద్ధిని నొసంగుయును, ఏగుఱ్ఱముయొక్క ముఖమందగు సుడి పద్మమువలె విశాలముగనుండునో దానిసవారు నిశ్చయముగ సకలభూమండలమునకధికారియగుననియు. గుఱ్ఱపుగర్భమున గంగావర్తమువలె బుట్టిన రోమజాలమునకు గంగావర్తమని పేరు. అది యజమానికి దుఃఖమును బోగొట్టుననియు నాభిసమీపమున దానికి సూరముగాకుండ సుడులుండిన త్రివేణీసంగమమని పేరు. ఆగుఱ్ఱపుసవారు సతతము సుఖియైయుండుననియును గుఱ్ఱమునకు దశధృవులను తక్కువుండిన యల్పాయువు పూర్ణముగనుండిన పూర్ణాయువగుననియును, గుఱ్ఱపు కంఠమూలమున జాజిమొగ్గవలె సుడియుండిన యజమానికి సకలసౌభాగ్యలబ్ధియగుననియును జెప్పబడెను. ... ...

గారుడపురాణలక్షణములను జెప్పి దిరుగ శాలిహోత్రోక్తమును దెల్పుచున్నారము. ... ...

గుఱ్ఱపుబాహువులసుడులు మొలనూలువలె యుండిన యజమానికనేకాలంకారములును విజయమునిచ్చును. ... ...

హేలాస్యఖండమునందు దిరుగజెప్పబడినదేమనగా గళమధ్యమందుండి రెండుసుడులుగల గుఱ్ఱము దానియజమానికి క్షుద్దుఃఖములనిచ్చును. జంఘలయందు బుట్టిన నాలుగు సుడులు భయము బంధము మొదలగు విశేషదుఃఖములనిచ్చును. అధరోష్ఠమందుండావర్తము యజమానితల్లిని నశింపజేసును. గుఱ్ఱపుచంకలందుండు సుడులు యజమానిని యుద్ధమందున జంపును, ముక్కునందుండావర్తముక్కుజెరచి మృత్యువునొందించును.

గండస్థలమందావర్తము భయమును రోగమును బుట్టించును. జాను

వులందుండావర్తము యజమాని సకలధనమును బోగొట్టును. ఇట్టియశుభావర్తములతోనుండినయశ్వములధమములని జెప్పబడును.

గారుడపు రాణమందనువదించునవి విరుగవచించెదము. హృదయావర్తమైన సికయందావర్తమైననుండిన గుర్రమెవరిగృహమందుండునో వారికి మృత్యుదేవతచే బనిలేకుండనదియె మరణమును జేసును. గుర్రపుబీజములందు జొమ్మిటీగతో సుడియుండిన యజమానికి సంకెళ్లను వేయించును. గుర్రపుగళమునందడ్డుగా ఛూరీవలె సుడియుండిన యజమానికత్తికను కోయించును. మూత్రరమున పృష్ఠమునందావర్తముండిన కుబేరునివంటి ధనికైన నధనునిజేసును. ఏగుర్రముయొక్క వెన్నుముల్లును పృష్ఠమందెముకలును గలసినది త్రికమనబడును. దానియందుండు సుడికి ధూమకేతువువలె లేకకొరడువలె సుడియుండిన యజమానియొక్క బలమును బుత్రులను వాహనములను నశింపజేసును. జంఘలయందు పాశమువలె సుడియుండిన యాగుర్రపుయజమానికి కీర్తినాశము బంధనమును గలుగును. జఠరముపైని శత్రువును సుడియును జటామాంసివలె తిన్నగా జఠరమునకభిముఖముగ నుండిన యాగుర్రము యజమానికి దుఃఖాభివృద్ధిని జేసును. పద్మచామరచక్రతోమరదర్పణముకుళమణిచంద్రసదృశములును, శంఖవజ్రకలశాంకుశఖడ్గోల్లాభమత్స్యకలమ మంజరులవలె ముత్తియపుచిప్పరీతి ధ్వజము నదీభ్రమణముభంగి నుండిన గుర్రమున కాయుర్వృద్ధియును యజమానికిష్టార్థమునుగూడ నిచ్చును. వామభాగమునందు వామావర్తము దక్షిణభాగమున దక్షిణావర్తమునుండిన గుర్రపు యజమానికి శుభమగును. విపరీతముగనుండిన విపరీతఫలమిచ్చును.

గుర్రములయొక్క కేశాంతమందు పాకుచుండిన సర్పమువలె సుడియుండిన భర్తను రోగినిజేసును. ఆలాగుననే లాంగూలశూలమును రోగిని జేసును. పృష్ఠమున జానువుల పొత్తికడుపున భుజశిరముల కనుబొమలపై చెక్కిళ్లనుండు గుర్రపుసుడులు దానియజమానికి దారిద్ర్యమిచ్చును.

హృదయమున గళమధ్యప్రదేశమున నాభిని బీజముల కన్నీళ్లుపడుస్థలముల గుర్రమునకు సుడులుండిన దానిభర్తకు మృత్యువునిచ్చును. జంఘలను కటిని పాయువునందు కర్ణమునందధరోష్ఠమున చంకలను సుడులుండిన గుర్రపుభర్తకు సతతము దుఃఖమునిచ్చును. మస్తకములు లేక నితరావర్తములుండినను ఆగుర్రమును యెల్లప్పుడును విడువదగును. దక్షిణకుక్షిని కంఠమున ముట్టెని లలాటాస్థిని మెడముడినిగల సుడులు పుడమిరేళ్లకు జయసంపత్కీర్తులభివృద్ధిని జేసును. ... ...

హేలాస్యఖండమునందుజెప్పిన వర్ణవిశేషముల జెప్పుచున్నారము.

శ్వేత రక్త పీత కృష్ణ మిశ్రవర్ణములైదుభేదములచే పృధివినశ్వము లుండును. ... ...

ముక్తాహారక్షీరశంఖచంద్రరజతతుషారములవలె శ్వేతాశ్వములుండును. లత్తుక దాడిమపుష్పసదృశములై రక్తవర్ణాశ్వములుండును. ఆడతుమ్మెద కోకిల నీలమేఘాంజనసదృశమై కృష్ణవర్ణాశ్వములుండును. దీప్తాగ్నివలె గోరోచనరీతి సువర్ణవర్ణాశ్వములుండును. ఈచెప్పబడు వర్ణములు గలసియుండినయశ్వములు మిశ్రవర్ణములనబడును.

అన్యవర్ణముగలగుర్రమునకు శ్వేతవర్ణము గలిగిన ప్రశస్తము. గుర్రము తెలుపైనను నలుపైనను కడుపుయందైన వక్షస్థలమునందైన యెర్రనిరంగుగలిగిన ప్రభువునకు సౌభాగ్యమును యుద్ధమున జయమునిచ్చును. నల్లనిగుర్రమైనను యెర్రనిగుర్రమైనను కడుపుయందు వక్షమున శిరమున సితవర్ణముగలిగిన యదివైజయికమనిపేరుగలదైప్రభువునకుసకలకార్యసిద్ధియొనర్చును.

ఏరంగుగలగుర్రమైనను కడుపుయందు తెల్లనిరంగుగలిగిన బుత్రలాభమొనర్చును. వక్షస్థలమున దెల్లనిరంగుండిన గుర్రము దానిప్రభువుకు సంతోషము గలిగించును. కంఠమున దెల్లనిరంగుగలగుర్రము ధనమునిచ్చును. ముఖమున శ్వేతవర్ణముగలగుర్రము విజయములనిచ్చును.

పృష్ఠమందు ధవళిమగలగుర్రము సౌఖ్యమిచ్చును. వామపార్శ్వమందున నేత్రములందు నితరస్థలమున దెల్లనిరంగుగలగుర్రము కళత్రప్రాప్తిని జేసు నేగుర్రముయొక్క ముఖము పృష్ఠము వాలమును దెల్లనిదై యెల్లరకు దెల్లమిగనుండిన జయమిచ్చు నాగుర్రమును జయముకొరకు సేనాగ్రమందు నడపించదగును. ... ...

ఏతెల్లనిగుర్రముయొక్క శిరమత్యంతధవళమై గనపడునో యాగుర్రము సూర్యకాంతమనుపేరొంది ప్రభువునకు సర్వార్థములను సమకూర్చును. గుర్రముయొక్క నాభిమొదలుకొని యధోభాగను బాలసూర్యునివలెనుండి తదితరభాగము ధవళిమైనదియునైన వైజయికమనుపేరుగలదగును.

హయలీలావతియందు రంగుయొక్క భేదమువలన జాతిభేదమును జెప్పుచున్నారదియెటులనిరేని- శ్వేత రక్త పీత కృష్ణమిశ్రములగు రంగులుగల గుర్రములు క్రమముగ బ్రహ్మ క్షత్ర వైశ్య శూద్ర సంకరజాతులని.

సకలావయవధవళమగు గుర్రము కర్కమనబడును. సకలావయవములు రక్తిమకలిగియుండిన గుర్రము శోణమటుల నల్లనిది హేమమనబడును. పీతవర్ణమంతటనుగలిగిన పింగళయనబడును. సర్వావయవములును దెల్లనైయున్న గుర్రము జయప్రదము. సర్వావయవములును నల్లనైయుండిన భయమిచ్చును. పాదమొకటి దెల్లనైయుండి తదితరగాత్రము వేరొకరంగుగనుండిన విషపాదియందురవి భర్తకు నిత్యము భయమిచ్చును. పిల్లివలె కాకిభంగి పాషాణరీతి గుడ్లగూబతో సరియగురంగుగల గుర్రము పాలకునకు భయమిచ్చును. నెవలి తీతిక చిలుకలవంటి మిశ్రరంగులుగల గుర్రములు శుభమును బొందించును. శ్యామలవర్ణముగల గుర్రముయొక్క ముఖమున దెల్లనిపుండ్రముగలదైన శ్రేష్ఠము. తెల్లనిగుర్రమునకొక చెవి నల్లగనుండిన యధిక శ్రేష్ఠము. సకలావయవములును దెల్లనై చెవులెర్రనైన గుర్రము లోహితకర్ణమను పేరొంది సర్వాశ్వములలో నధికపూజ్యమగును. అశ్వనిదానమను గ్రంథమందున జెప్పిన లక్షణములను జెప్పుదుము. ఏరంగగు గుర్రమైనను ముఖమున శ్వేతపుండ్రముండిన సర్వార్థసౌఖ్యసంపన్నుని జేసును. పద్మ చామర కలశ ఛత్ర చంద్రోల్లాభముకుళాకృతిగల పుండ్రముండిన యశ్వమునకు చిరాయువై భర్తకు సకలాభీష్టముల నిచ్చును. ... ...

ఒక పాదముమాత్రము తెలుపైన విషపాది మూడుపాదములు తెల్లనముసలి తోకమాత్రము శ్వేతమైన విషపుచ్ఛము. కర్ణ పుచ్ఛ పద కేసరములు నల్లనై మిగిలిన గాత్రమంతయును స్వర్ణచ్ఛాయగలగుర్రమింద్రనీలమని పేరై రాజులకు సంపత్తిని విస్తరింపజేసునని ప్రసంగరత్నావళియను గ్రంధము. కంఠము నేత్రస్థానమును పొడవు పృష్ఠమునుండు మెముకలు వెన్నుముల్లును వక్షస్థలమును విశాలము తాలువులు పెదివెలు నాలుకయు యర్రనై చర్మము కేసరములు వాలము మృదువై యోగ్యమైన డెక్కల గతియును ముఖమును గలిగి చెవులు పెదివెలు తోకయును కురచై పిక్కలు తొడలును వర్తులాకృతియై ధవళమై సమమైన పజ్క్తిగలిగిన దంతములుండి సుందరావయవసంధులుగలరూపముతోనుండిన గుర్రము శత్రుజయమును రాజుకిచ్చునని వరాహసంహిత.

వక్షస్థలము లలాటము పిరుదులును విస్తారముగను పృష్ఠ కర్ణ కుక్షి నాసికలు హ్రస్వముగ వాలములోమములు కేసరములు నధికముగ గళ నేత్ర శిరములు గొప్పవిగాను, పెదివెలు జిహ్వాయు శెలివెలును సూక్ష్మముగనుండిన గుర్రము ప్రశస్తమైనదని హాలాస్యఖండము. మూడవయవములు దీర్ఘములై

మూడుచోటులు పొట్టివై మూడుస్థములు వర్తులమై మూడుచాయ లెర్రనివై మూడుముక్కులు నల్లనివై మూడు తెల్లనివై యుండిన గుర్రమంతట యనుబూజ్యమని శ్రీమహాభారతమున.

ఏగుఱ్ఱమునకు మూడైన యొకటియైన యండకోశములుండిన స్తనములుండినను దంతము లెక్కువతక్కువ కలిగినను భయావహముఖమైనను దూరముగ త్యజించదగును. చంకల నూరువుల పాయుమూలమున మేహనమున స్థూలములగు మడతలతో నొప్పునశ్వము ప్రశస్తము. ఆలాగుననే చంద్రాకృతిగలదియై నల్ల నెర్రనిబిందువులతో ముఖపట్టాయుండకుండిన గుర్రము శ్రేష్ఠము. అరుణమైన చంద్రాకృతి మేహనమందున స్తనాంకురమువలె నశ్వముకుండిన దానియధికారి వంశాంకురమును తుంచివేసును. చెవులు ముందరికి వక్రములై వ్రేలాడుట పెదివ పెద్ద శిరమధికమై వక్రములై తక్కువెక్కువై నల్లనివై మలినమగుదంతములును, కోతి పులి పిల్లి యలుక ముఖములవంటి ముఖమును యస్థిసంధులు మాంసములేనివై వెన్నుముల్లు దట్టమై పచ్చని రంగు విశేషముగలేని నేత్రములును దోషములివిగల గుఱ్ఱము యజమానికిని దనకును గష్టము గలిగించును. ... ...

గుర్రముయొక్క జ్వలనలక్షణమనగా మొకమల్ యొక్క వుస్నీచము కువలె చకచకలాడునది అట్టి జ్వలనము పాయుస్థానమునందు బైరకుస్థలమున కలిగినయడల శుభముకాదు. వామదక్షిణ పార్శ్వములయందట్టిజ్వలనముండిన ప్రశస్తము. అది సర్వావయవములందుండగూడదు గాని యీజ్వలనబిందువులను నల్లని చెమకను సర్వావయవములయందుండిన హర్షమొనర్చును. మేహనబీజములందుండు జ్వలనము క్షయమొనర్చును. ఉదరపాయువాలములందుండిన పరాజయమొదవును. ముఖమున శిరమున భుజశిరముల నాసికను జ్వలనముండిన జయమగును. పాదజ్వలనము ప్రభువుకు బంధనమొనర్చును. లలాటవక్ష నేత్రభుజములందు ధూమమువలెనుండు చమకు పరాజయమగును. ఈస్థలములందు నేజ్వలనముండిన జయమగును. నాసాపుటమున యానాసికక్రిందున శిరమున నేత్రముల వాటికొలకులను రాత్రిజ్వలనమగపడిన జయమిచ్చును. పచ్చనెర్రనల్లని ధూమ్రవర్ణములలో చిలుకవంటి పచ్చనిరంగుగల జ్వలనముమాత్రము శ్రేష్ఠము. ... ...

హేషారవమనగా గుర్రపరుపు దానిలక్షణమును జెప్పుచున్నారము.

కొంగవలెనరచిన గుఱ్ఱపరుపు శత్రువువలె బాధించును. యజమానిక

ధిముఖముగ నొడగదల్చిక సాంద్రముగ సంతోషయుక్తమగునటుల మేసి గ్రాసకబళముతోనుండి యరచిన పూర్ణపాత్రయు పెరుగును. బ్రాహ్మణదేవతా చందనహేమఫలపుష్పముల శకునమువలె నిష్టద్రవ్యఫలాప్తి మొదలగునవి గలుగుటయె గాక జయము శీఘ్రముగ నగును.

ఎడమపాదములచే భూమిని దున్నుచు నరచినగుర్రము దానియజమానిని మట్టిని గలపును. సంధ్యారాగములనుజూచుచు నరచు గుర్రము బంధమును పరాజయమును పతికి గలిగించును. విశేషముగ నరచుచుండినను తోకను దర్పు గదల్చినన నిద్రయుండత్యంతమాసక్తమైనను బతికిప్రవాసమును బ్రకటించును.

రోమములు నూడ్చుచుండినను దీనస్వరమైనను తీక్ష్ణస్వరమైనను ధూళిని గ్రసించినను యజమానికి భయమును జూపించును. మాటిమాటికి మూత్రమలద్దాయు వేయుచుండినను కొట్టిన వెనుకకు నడచినను కారణములేకనె భయమొందిన యశ్వపాతము గలిగిన యశ్వము దానియజమానికి మంగళమును జేయదు. కుడిపక్కను బరుండి యడముకాళ్లు ముడిచి దక్షిణపాదమునెత్తినటులైన యజమానికి జయమగును. మిగిలినవాహనములకు నీరీతినె దెలియదగును.

ఎజమాని సవారికావడమునకు వచ్చినపుడు నమ్రత కలిగి ముందునడువనభిలాషకలదైయె నురివక గుర్రమును జూచి యరచినను ముఖముచేత తనకుడిపార్శ్వమును స్పృశించినను యట్టియశ్వము దానిభర్తకు శీఘ్రముగ సంపత్తిని గలిగించును. గడ్డి మేయ నీళ్లుద్రావ ద్వేషించిన బడుచుండిన గారణములేకనె చమటగలిగిన వణకిన ముఖమునుండి రక్తము స్రవించిన ధూమము పుట్టినను నిశీథమందైనగూడ నిద్రలేకుండిన లగటిని బరుండిన యాలసతగలిగి ధ్యానించుచుండినటుల నటించినను యట్టిగుర్రపుయజమానికనిష్టమగును. ఒకగుర్రపు సరంజామొక దానికిని కల్లెమునటులదగిలించిన యాపదను గలిగించును.

హాలాస్యఖండమున దిరుగజెప్పిన హయలక్షణములనగపరచెదము.

ఎగురుటలో బంతివలె, నిలుచుటలో స్థైర్యముచే పర్వతమువలె నరచుటందు గంభీరధ్వనిగల మేఘగర్జనమువలె, నేత్రములు పద్మదళములవలె, వేగమున వాయుగమనమువలె, కశాఘాతాది ప్రేరణముచే సింహమువలె, వాజీయందు నటునివలె, ముఖశోభయందు పద్మమువంటి కులస్త్రీముఖమువలెనుండిన యశ్వములీలోకమున రాజవాహనార్హములగుచు నెల్లప్పుడును రాజిల్లును. వృద్ధిబొందించబడిన బలమును శోభయును తేజముయొక్క సారమును గలవై పరిమళముగల పుష్పమువంటి కాంతిగలిగి శంఖమేఘధ్వనివంటినాదము

నానావిధశుభవర్ణములను యథావస్థితావయవరూపశోభయును శుభగమనము జవమును జక్కని నేత్రములుండిన యవి శ్రేష్ఠాశ్వములు. మేఘవర్ణమును సాంద్రఘనగర్జనమును శ్రేష్ఠగంధమును గజమువలె సింహమువలె నడకయు నితరగంధాది లేపనమొనర్చినను మాత్స్యగంధముగల గుర్రము నృపయోగ్యమగును. ... ...

ఎవనిగృహాంగణమున నిత్యము మధురముగ గుర్రమరచిన యాతనికి సంపదయు కీర్తియును తుష్టియు పుష్టియును నష్టిలేక నిత్యముండును. క్రౌంచవలె గజముభంగి మేఘసింహములకీతిని గుర్రమరచిన శత్రుజయమగును. శంఖధ్వనివలె యరచిన సౌభాగ్యము. సముద్రఘోషవలె యరచిన కీర్తియును గలుగును. గాడిదె కాకి పిల్లి లొట్టిపిట్ట గుడ్లగూబలవలె యరచిన గుర్రపు యజమానికి భయమును రోగమునగును. మధురమగునటుల క్రమముగ నధికధ్వనిని స్పష్టముగ దంతములగపడకుండ ముఖమెత్తియరచిన గుర్రము దాని యజమానికవిచ్ఛిన్నసంతతినిచ్చును. తీక్ష్ణముగ హీనముగునటుల తెంపుగ నధోముఖముగలిగి నోరుదెరచి కన్నీళ్లతో కంపముకలిగి యరచిన గుర్రము దాని యజమానికనిష్టముజేసునని యశ్వనిదానము.

శాలిహోత్రమందగు సవారుయొక్క లక్షణములను జెప్పుచున్నారము.

దృఢముగగూర్చుండువాడు, నడపించు నేర్పరి, బాగులుబట్టుటెరుగువాడు, అలసతలేనివాడు, విరాగములేనివాడు, స్థిరుడు వీరలు గుర్రమును సవారగుటకర్హులు. గుర్రముయొక్క హృదయమును దెలియనిసవారు శిక్షించినగుర్రమతనికి సవారీనివ్వదు. మొదట శిశువునువలె ముందుగ మెల్లమెల్లన నడపించదగును. వంకగానైన చాతాను వెనుకకువిరచియైన వంగియైన నధోముఖుడైగాని డీలాగానైన గూర్చుండనివాడశ్వములను సవారగుటకు సమర్థుడు. కదలకుండ వంచనిపాదములుకలవాడై స్థిరముగ ఛాతా యెత్తి దృఢముగ నుత్తమగుర్రముపైని గూర్చుండువాడు వాహకుడు మిగిలినవాళ్లు గుర్రమునకు భారమాత్రులుకాని సవారులుగారు.

బాగులు మీదికి చిమ్మియును వదులుగాను మీదికి సమముగ బట్టియును సామాన్యముగబట్టుటయును బాజీనిమిత్తము పైకిబట్టుటయును వకచేతనె చిమ్ముట మెడయొక్క సగమునకు సమముగబట్టుట వేరువేరుగా నొక్కొక్కచెబట్టుట మిక్కిలియును జిమ్ముటరచేతను యెత్తిబట్టుట ముఖమువంచుటకు దిగువ్వనకుబట్టుట గోణాకృతిగ బట్టుటయునను పదునాలుగువిధములనుగా బాగు

లపట్టులు దెలియదగును. అశ్వశిక్షకవిగీలట్టుట కోళ్లానుగొట్టుట హుంకరించుట మడమజేసుట గిలకను ధ్వనిజేసియును కళ్లెముచే ప్రేరణ జేసుటయు నను నారువిధములచే ప్రేరణజేయదగును.

చెలివెల నధరమున శ్వేతఫేనబిందువుల విడచుటచే సుందరము పూత్కారవాయువు కలదియును మెడమీదికెత్తి శిరము ఝుకాయించుచుండెడి ముఖమును కొత్తసవారు సవారీకి బతుప్పధమున సాధ్యమగు నశ్వమునకు ముఖసిద్ధాశ్వమని పేరు.

తొమ్మిదివిధములశ్వగమనవీధులని గొందరిమతము. దుష్టాశ్వశిక్షకావశ్యకమితరాశ్వములకునుగమనదార్ఢ్యార్థమని జెప్పుచున్నారు. అవి యెట్టివనినసమమై యున్నతప్రదేశము నిమ్నోన్నతప్రదేశము నుదకపూర్ణము పాషాణాదిరహితమును నిమ్నమైన యగ్రప్రదేశము కలదియును పార్శ్వములందున్నతమగునదియు నెత్తుగాగలదియును సకలవీధులందేగుర్రము దృఢశిక్షితమందు నిశ్శంకగనుండునో ఆగుర్రము రాజులకు వేటయందును రణమందును సంతుష్టిని జేసును. ... ...

శోభనమగునవయవములచేతను వక్షస్థలము నేలకు తగులునటుల నడచునది శిరమును నేలకుతగులునటులనడచునది యున్నతముగ శరీరమును బెంచినడచునది వంగినడచునదియు నాలీఢమనియు సామాన్యగమనము ప్రత్యాలీఢమనియును జెప్పబడును.

పల్లవమువంటి పాదమును చెలింపజేయుచు నశ్వముయొక్క కర్ణమధ్యమందున బ్రసరింపజేయు దృష్టికలవాడును నడుముమీదకదలకుండ దృఢముగ గూర్చుండువాడును గుర్రపు హృదయము దానికిగల ముందుతలంపును స్థానమెరిగి కోళ్లాను జేసువాడును గుర్రపు సవారీకి తగినవాడు వానిని రాజన్యులు పూజింతురు. ... ...

గుర్రములకు ముప్పదిరెండువత్సరము లాయుర్దాయము పదియవస్థలు అవస్థ౧కి వత్సరములు ౩ మాసములు ౨ దినములు ౧౨ వీటిలో మధ్య నారు దశలు ప్రశస్తమైనవి. క్షేత్రానుసారముగ వీటికి శుభాశుభఫలమగును.

పూర్వము సముద్రమథనకాలమందరవిందభవుని శ్వేదబిందుసందోహము వాయువుచే దెలించుచున్న వహ్నిమధ్యమందు పొందించబడి యశ్వములై జన్మించెను. ఇందువలన హయములు వహ్నిసంభవములని చెప్పబడును.

కురుదేశమందుబుట్టిన గుర్రములు మదించినక్రౌంచములవంటి ధ్వని గలిగి యతిదూరగమనమందు సామర్థ్యము శరీరమందు కార్శ్యము సమదంతత్వము తాబేళ్లవంటి కన్నులు కలవై యొప్పును.

కాశ్మీరదేశోద్భవములగు హయములు మిక్కిలి వేగము మంచిరూపము వర్ణము గలిగి సాంద్రమగు వాలము కేసరములును మిక్కిలి చంచలమగు పాదములును గలవయ్యొప్పును.

బాహ్లీకదేశోత్పన్న హయములకు విస్తారము పృష్ఠభాగము కలుగును. అధికమగునాహారము గంభీరమగు హేషాధ్వనులును సింహసమానమగు గమనమును మిక్కిలి సహనమును గలిగియుండును.

ఘూర్జరదేశమందు జన్మించిన ఘోటకములతిదీర్ఘమయూరసమకంఠములును, మేఘగంభీరధ్వనులును, కృశించి కుక్కుటసమానపదములును, అధికమగు భారమును సహించునవియును, ప్లుతగతియందు ప్రియము గలిగి వేగవంతములై యుండును. ... ...

కాంభోజదేశసంభవములగు వాహములు ఘనమగు శౌర్యము సుందరమగు వక్షము నధికమగు పొడవును గొప్పశిరస్సును చాంచల్యమును చతుర్విధగమనములును గలిగి విలసిల్లును. ... ...

పాంచాలదేశజాతములగు హయములు నయవంతములై బలవంతములగుచు పతిభావానుగతములై జవయుక్తములై యుద్ధమందు కంపములేక సొంపుమీరియుండును. ... ...

యవనదేశభవములగు గాంధర్వము లతులితగతిరచనాశీలములును స్వల్పవాలములును సమగాత్రములు నతిచంచలనేత్రములును సమరమునందు భర్తృరక్షణతత్పరములునై తేజరిల్లును.

వనాయువనుదేశోత్పన్నమగు వాజులు తమంతట తాము శిక్షితములు విస్తారమగు శరీరము ఘనసింహనాదమువంటి హేషయు దీర్ఘములగు నేత్రములు స్వల్పమగు కేసరములు హాసభాసలగు వాస్యము గలిగి యుల్లసిల్లును.

హూణదేశభవములగు నశ్వములు శోభయుక్తములును స్వభావముచే తీవ్రగమనముగలవియును మనోహరమగు హేషలును దార్ఢ్యము సౌన్నత్యము నుపకారజ్ఞానమును సురూపమును గలిగి చెలంగును.

సింధుదేశసంభవములగు సైంధవములు సకలావయవసౌందర్యయుక్తములును యించుకవంచిన ముఖము గలిగి మృదునాదయుక్తమై యతివేగవంతములగును. ... ...

సౌవీరదేశభవములగు తురగములు జవము బలము గొప్పకదుపును విస్తారమగు ముఖమును గజరాజగమనమును నలువుగలిగి తిన్ననగుకన్నులును గలిగి యలరారును. ... ...

సౌరాష్ట్రదేశోత్పన్నములగు సప్తులు మధురస్వరనాదములు బహుజవసత్వవంతములతిసూక్ష్మమస్తకములాయతశరీరము నతిప్రశస్తరూపములై చూపరులకాహ్లాదముగనుండును. ... ...

కళింగదేశభవములగు రథ్యములతిభీతియుక్తమును స్థూలశరీరము నతికాముకములు బహుసంచారసహములును మహాబలయుక్తములై యొప్పును.

నేపాలదేశీయములగునశ్వములు వక్రములగు దంతములును దృష్టి వాలము పృష్ఠమును గలిగి నిమ్నోన్నతస్థలమందు పరుగిడుటకు సమర్థములై తమ ప్రభువుకు సౌఖ్యముజేయుచు మేఘగంభీరధ్వనులై తనరును.

మాలవదేశోద్భవములగు గుఱ్ఱము లతివేగవంతము లత్యున్నతము లతిదృఢదేహము లకంపితము లతిదూరగమనసమర్థము లతిప్రసిద్ధములై కుతుకము జేయును. ... ...

ఉత్తమాశ్వములకు నూరంగుళములపొడవునందు పదియారవపాలు తక్కువగలవి మధ్యమాశ్వములందులో నెనిమిదిపాలు తక్కువగలవి కనిష్ఠమని చెప్పబడెను. ... ...

సకలసులక్షణయుక్తములగు తురగము లేరాజుచెంగటమెలగు నారాజుకు కీర్తి లక్ష్మి విజయ విభవాతిశయములు ధ్రువములైయుండు రణమందు ఖడ్గఖనత్కారభీషణములగు వాద్యఘోషములతో వీర్యవిజయలక్ష్ములచే నతుతుండగు నాక్షితిపతిని శుభ్రమగు కీర్తిమాలికచే నలంకరించి స్వయమువరించును.

వృషభలక్షణాదయః

పరిణాహేహావృషముఖాదుదరేతు చతుర్గుణః। సకకుస్త్రిగుణోచ్ఛ్రంతు సార్ధత్రిగుణదీర్ఘతా। సప్తతాలోవృషఃపూజ్యోగుణైరేభిర్యుతోయది। తస్యాపి నచలైర్మందస్నుహో ఘాహ్యాంగసుందరః। జాతికూరస్సుళిప్త్యశ్చ వృషభశ్శ్రేష్ఠ

ఉచ్యతే। త్రింశద్యోజనగంతా వా ప్రత్యహంభారవాహకః। నవతాలశ్చ సుదృ
ఢస్సుముఖోష్టఃప్రశస్యతే। వృషస్యాష్టౌసితా దంతా చతుర్ధేద్వేఖిలాస్స్మృతా।
ద్వావంత్యౌ పతితోత్పన్నౌ పంచమేద్వేహితస్యవై। షష్ఠేతు యాంత్యౌ భవత
స్సప్తమే తత్సమీపగౌ। అష్టమే పతితోత్పన్నౌ మధ్యమౌ దశనాఖిలౌ। కృష్ణపీత
సితారక్తశంఖాభ్యాభౌ ద్వికేద్వికే। క్రమాదబ్దేచ భవతశ్చలనం పతనంతతః।
ఉష్ట్రిస్యోక్తప్రకారేణ వయోజ్ఞానంతునాభవేత్। నాసికాకర్షరజ్వాతు వృషో
ష్ట్రీం వినయేద్భృశం॥ తీక్ష్ణాగ్రియస్సప్తఫాలస్స్యాదేషాం మలశోధనే। సు
తాడనైర్వినేయాహి మనుష్యాఃపశవస్సదా। సైనికాస్తువిశేషేణ సతేవైర్ధత
దండతః। గజోష్ట్రివృషభాశ్వాఃప్రాక్ శ్రేష్ఠాస్సంభారవాహనే। సర్వేభ్యశ్శ
కటాశ్శ్రేష్ఠా వర్షాకాలం వినాస్మృతాః॥ పరాశరః ప్రాహ బృహద్రిధాయ
గోలక్షణం యత్క్రియతే తతోయం। మయాసమాసశ్శుభలక్షణాస్తా స్సర్వా
స్త్రధాప్యాగమతోభిధాస్యే॥ సాసాశ్రివిలరూక్షాక్ష్యో మూషకనయనాశ్చ నశు
భదాగావః। ప్రచలచ్చిపిటవిషాణాః కరటాః ఖరసదృశవర్ణాః। దశ సప్త చతు
ర్దంత్యః ప్రలంబముండాననావినతపృష్ఠాః। హ్రస్వస్థూలగ్రీవాయవమధ్యాదా
రితఖురాశ్చ। శ్యావాతిదీర్ఘజిహ్వా గుల్ఫైరతితనుభిరతిబృహద్భిర్వా। అతికకు
దాఃకృశదేహానేష్టాహీనాధికాంగ్యశ్చ। ఋషభోప్యేవం స్థూలాతిలంబవృషణ
శ్శిరా తతక్రోడః। స్థూలాశిరాచితగండస్త్రిస్థానం మేహతేయశ్చ। మార్జా
రాక్షఃకపిలః కరటోవా నశుభదోద్విజస్యేష్టః। కృష్ణోష్ఠతాలుజిహ్వాః శ్వసనో
యూథస్య ఘాతకరః। స్థూలశకృన్మణిశృంగస్సితోదరకృష్ణసారవర్ణశ్చ। గృహ
జాతోపి త్యాజ్యో యూథవినాశావహోవృషభః। శ్యామకపుష్పచితాంగోభ
స్మారుణసన్నిభో బిడాలాక్షః। విప్రాణామపి నశుభం కరోతివృషభః పరిగృ
హీతః॥ యేచోద్ధరంతి పాదాన్పంకాదివయోజితాఃకృశగ్రీవాః। కాతరనయ
నాహీనాశ్చ పృష్ఠతస్తేనభారసహాః। మృదుసంహతతామ్రోష్ఠాస్తనుస్ఫిజస్తా
మ్రతాలుజిహ్వాశ్చ। తనుహ్రస్వోశ్చ శ్రవణాస్సుకుక్షయ స్స్పష్టజంఘాశ్చ। ఆ
తామ్రసంహతఖురా వ్యూఢోరస్కా బృహత్కకుదయుక్తాః। స్నిగ్ధశ్లక్ష్ణతను
త్వగ్రోమాణస్తామ్రతనుశృంగాః। తనుభూస్పృగ్వాలధయో రక్తాంతవిలోచ
నా మహోచ్ఛ్వాసాః। సింహస్కంధాస్తన్వల్పకంబలాఃపూజితాస్సుగతాః।
వామావర్తైర్వామే దక్షిణపార్శ్వేచ దక్షిణావర్తైః। శుభదా భవన్త్యనడు

జంఘాభిశ్చైణకనిభాభిః। వైడూర్యమల్లికాబుద్బుదేక్షణాస్థూలనేత్రవ
ర్త్మాణః। పార్ష్ణిభిరస్ఫుటితాభిశ్శస్తాస్సర్వేపి భారవహాః। ఘ్రాణోద్దేశే సవలి

ర్మాద్వారముఖస్సితశ్చ దక్షిణతః। కమలోత్పలలాక్షాభస్సువాలధిర్వాజితుల్యజ
వః। లంబైర్వృషణైర్మేషోదరశ్చ సంక్షిప్తవంక్షణాక్రోడః। వేయోభారాధ్వస
హో జవేశ్వతుల్యశ్చ శస్తఫలః। సితవర్ణః పింగాక్షస్తామ్రవిషాణేక్షణో మ
హావక్త్రః। హంసో నామశుభఫలో యూథస్య వివర్ధనః ప్రోక్తః॥ భూస్పృగ్వా
లధిరాతామ్రవంక్షణో రక్తదృక్కకుద్మీచ। కల్మాషశ్చస్వామినమచిరాత్కురు
తే పతింలక్ష్మ్యాః। యోవాసితైకచరణో యథేష్టవర్ణశ్చ సోపి శస్తఫలః। మిశ్ర
ఫలోపిగాత్రిపెబ్యా యదినైకాంతప్రశస్తోస్తి॥ గావోదీనాః పార్థివస్యాశివాయ
పాదైర్భూమింకుట్టయంతశ్చరోగాన్। మృత్యుంకుర్వన్త్యశ్రుపూర్ణాయతాక్ష్యః
పత్యుర్భీతాస్తస్కరా నారువంత్యః॥ అకారణే క్రోశతిచేదనడ్వో భయాయ
రాత్రౌ వృషభశ్శివాయ। భృశంనిరుద్ధాయదిమక్షికాభిస్తదాశువృష్టింసరమా
త్మజైర్వా॥ ఆగచ్ఛంత్యో వేశ్మబంభారవేణ సంసేవంత్యో గోష్ఠవృద్ధ్యై గవాం
గాః। ఆర్ద్రాంగ్యోవా హృష్టరోమ్ణః ప్రహృష్టా ధన్యాగావస్స్యుర్మహిష్యో
పి చైవం॥

వృషభలక్షణాదులు.

అశ్వలక్షణలక్షితానంతరమున వృషభలక్షణములను జెప్పుచున్నారము.

వృషభముఖమానముకంటె చతుర్గుణముదరముయొక్క చుట్టుకొలత ముఖమానముయొక్క త్రిగుణము ముందరిడెక్కమొదలు మూపురమువరకు నెత్తుసాపు ముఖముయొక్క మూడున్నర గలిగియుండును. ఆరునొక్కడుగున్నతమైనను పైనిచెప్పినలక్షణములు కలిగియుండినను బొడ్డుయొక్క చలనముచేతను మందగమనముగలదియూ బరువు బాగుగ మోయునదియు సుందరావయవములు గలదియును యితరవృషభముల ధిక్కరించునదియు బలసినదియునగు వృషభశ్రేష్ఠము పూజ్యమునగు. ముప్పదియోజనములు ప్రతిదినమును బరువుతోనడచునదియును తొమ్మిదడుగులుపొడవుగలదియు మిక్కిలి దృఢమైనదై యోగ్యమగు ముఖమును పెదెవలును గల వృషభము ప్రశస్తము. వృషభముయొక్క దంతములెనిమిది- సంవత్సరములు నాలుగయ్యేవరకు పూర్తియగును. ఐదవసంవత్సరమునకడలూడివచ్చును. ఆరవవర్షమున వాటిదగ్గిరదంతములూడివచ్చును. ఆరునొకవత్సరమునవాటిదగ్గిరవి రాలివచ్చును. ఎనిమిదవవత్సరమున వాటిమధ్యదంతములూడి దిరుగ వచ్చును.

నల్లని పచ్చని తెల్లని యెఱ్ఱని రంగులు క్రమమున నాల్గవసాలుమొదలుగలిగి రెండేసిపళ్లూడివచ్చును. లొటిపిటకును పైనిజెప్పిన వృషభమువలె

నే వయస్సును తెలియదగును. వృషభోష్ట్రములను ముకుదాడు బొడచి శిక్షించదగును. తీక్ష్ణమైన యినుముచే రచించిన యారునొక్కముళ్లుగల దంతినచేతను వీటిమలమును ప్రతిదినము దీసి యవికట్టెడి స్థలమును శోధించదగును. మనుష్యులను పశువులను దెబ్బలచేతను శిక్షించవలెను. సైన్యమందుండు గజాశ్వవృషభోష్ట్రములు నిత్యమును శిక్షించకుండిన పూర్వాభ్యాసమును మరచిపోవును. గజోష్ట్ర వృషభాశ్వములు భావహనమందు మొదటినుంచి శ్రేష్ఠములని గ్రహించవలెను. శకటము విశేష బరువు వేయుట కనుకూలము వర్షేతర కాలములందు. ... ...

పరాశరులవారు బృహద్రథునకొరకు గోలక్షణములను జెప్పియుండిరి. వాటిని సంక్షేపముగ జెప్పుచున్నారము. పిల్లివలెను రక్తముగలిగిన నేత్రములుగలవియును ములుకకళ్లవంటి కళ్లు గలిగిన యాగావులు శుభము నివ్వవు. కదులుచుండిన కొమ్ములును నాసాగ్రము గలదియు కాకిగాడిదవంటి రంగు గలదియు నాలుగో కటిని నాలుగుదంతములు గలవియును వంగిన ముఖమును కొమ్ములేనివియును నిమ్నమైన పృష్ఠభాగముకలవియును పొట్టిగవలముగలిగిన కంఠమును సూక్ష్మమగు నడుమును బద్ధలైన డెక్కలును కపిలవర్ణమతిదీర్ఘముంగల జిహ్వయు కాలుగిట్టలు మిక్కిలి సన్నమును విశేషవలుపు మధిక మూత్రపురమును దేహము చిక్కియుండిన యప్రమాణముకంటె హీనాధిక శరీరములుగలగోవులు శ్రేష్ఠములుకావు. వృషభములకును పైలక్షణములు కూడవు.

స్థూలములును వ్రేలాడు వృషణములును వృషభములకు గూడవు. ముందరజబ్బలు మధ్యను నరములగపడుట యును గండస్థలములందు నరములుబయలుపడియుండుటయును మేహనము మూడుగుంపులుగలిగియుండినను పిల్లికళ్లు కపిలవర్ణములగు కళ్లు నల్లనిరంగులుగల వృషభము ద్విజులకు కూడదు. నల్లపెదవియును తాలువుయును నాలుకయును గలవియు విశేషనిట్టూర్పు నిచ్చు వృషభము ముందుమందను నశింపజేసును. విశేషముగ పేడకడిని వేయునదియును కొమ్ములచివరనుండలవలెనుండునది తెల్లనిరంగుగల కడుపును మిగిలినశరీరము నల్లనైననిరంగుగలిగియుండునదియునగు వృషభము స్వగృహోత్పన్నమైనను మందను నశింపజేయును గాన త్యజించదగును.

నల్లని లేక భస్మమువలెను లేకనరుణిమయును గల పూతపూసినదియును పిల్లికండ్లుకలదియునగు వృషభము ప్రతిగ్రహలబ్ధమై బ్రాహ్మణునివద్దనుండినను శుభమివ్వదు. కాడినైన బండినైన బూన్చినవృషభములు బురదనుంచి

కాళ్లుత్రోసినటులనడచినను పొట్టిమెడయును భయభ్రాంతనేత్రములు గలవైనను వెన్నుమల్లు మీదికగపడిన నట్టివి భారవహనయోగ్యములుకావు. మృదువై కలసియుండిన యెర్రనగు పెదవులును సూక్ష్మమగు పొత్తికడుపును యెర్రని దవడలును జిహ్వయును గలవి సన్నమై మృదువై వాలకుండ మీదనుండిన చెవులును మంచికడుపును స్పష్టమగుపిక్కలును కలిసియుండి యెర్రనైన డెక్కలు గలవియును విశాలవక్షమును గొప్పమూపురమును నునుపై మృదువై సూక్ష్మమైయుండిన చర్మమును రోమములును యెర్రనై సూక్ష్మమైన కొమ్ములును సన్నమై భూమినితగులుచున్న తోకయును రక్తముగల నేత్రాంతముగలిగి గొప్ప నిట్టూర్పునిచ్చినవియు సింహమువంటిభుజశిరములును సూక్ష్మమును దళసరలేనిదియునగు గంగడోలును మంచినడకగలిగినదియునగు వృషభము పూజింపబడును. వృషభమున కెడమవైపున దిరిగియుండి సుడు లెడమపార్శ్వమునందుండిన శుభమిచ్చును. లేడిపిక్కలవంటి పిక్కలుకలవియును శుభమిచ్చును.

వైడూర్యమల్లికాపుష్పబుద్బుదసమనేత్రములును స్థూలమగు రెప్పలును బద్దలుగాని మడమలును ఈచెప్పబడినలక్షణములన్నియునుగల వృషభము భారవహనయోగ్యము. నాసికమీద మడతలుండినను పిల్లిముఖమువంటిముఖము గలిగినను ఆముఖముయొక్కకుడివైపు తెల్లగనుండినను కలువలు కమలములు లక్కతోతుల్యమగురంగును మంచితోకయును గుఱ్ఱమువలె పరుగిడునదియునగు వృషభము శ్రేష్ఠము. మేకవంటికడుపు వ్రేలాడుబీజములు సంక్షిప్తమైన వక్షస్థలముకలదియును బరువుమోయుచు మార్గమును గుఱ్ఱమువలె జవముగలిగి నడచును. తెల్లనిరంగును పచ్చనికన్నులును యెర్రనికొమ్ములు రక్తమగునేత్రాంతములు పెద్దముఖమునుగల వృషభమునకు హంసయనిపేరు. దానియజమానికి శుభమిచ్చును. మందను వృద్ధినొందించును. భూమినిస్పృశించువాలము వక్షమునకు దిగువముందర కాళ్లమధ్యనుండుస్థలమును కళ్లును మూపురమును యెఱ్ఱనిదగనున్నదగు వృషభము దానియజమానికి లక్ష్మీప్రాప్తిని జేసును.

ఏవృషభమొకకాలు తెల్లనై దేహమంతయు మరియొకవర్ణము కలదైయుండునో యావృషభము మంచిఫలమిచ్చును. బాగుగ తెల్లనిరంగుండగ మిశ్రవర్ణమైనను ప్రశస్తమగును. గోవులు దీనములైన రాజునకమంగళమును జేసును. పాదములచేతను భూమిని త్రవ్వుచుండిన దానియజమానికి రోగమును మృత్యువును జేసును. భయముగలవై కన్నీరులుగల కన్నులతోనుండిన తస్కరబాధను గలిగించును. కారణములేక రాత్రియందరచిన భయమగును. అటుల వృషభమరచిన శుభమగును. ఈగలచే శునకములచే నత్యంతమరికట్టబడినను

వృష్టిని జేసును. గృహమునుగూర్చి గోవులు బంభారవములచే వచ్చిన గోవృ ద్ధియగును. తడచినశరీరములందు పులకరించిన రోమములు గలిగి సంతోషయుక్తములైన గోవులు ధన్యములు. గేదెలును యిదేప్రకారము.

ఉష్ట్రారోహణ దుర్గుణాః

ఉష్ట్రారోహణమంగజోదయహరం సౌభాగ్యనిర్నాశనం సర్వాంగీణరుజోపధాన నిలయం కష్టం కలిప్రేరణం। శ్లేష్మాటోపనివారణం గుదగదాప్రోద్వర్తనాయోగదం కుర్యాత్పైత్యవిజృంభణం జ్వలనకృత్స్వప్నేపి నో శస్యతే॥

లొట్టిపిటను సవారగుటచే రేతఃపతనమగును. సౌభాగ్యమును నశింపజేసును. సకలావయవములకు పీడ జేసును. కలిని ప్రేరణజేసును. శ్లేష్మమును బోగొట్టును. మూలశంకరోగమును గలిగించును. పాయుస్థానమందు మృదాదిలేపనమునకనర్హము జేసును. పైత్యరోగవృద్ధిని తాపమును జేసును. గాన స్వప్నమందైన సవారీ కాకూడదు.

శిబికారోహణగుణాః

సౌభాగ్యవర్ధనీ హృద్యా శిబికా రాజపూజితా। వాతపైత్యహరాచైవ నష్టవహ్నివివర్ధనీ। రాజరాజపదప్రాప్తేర్హేతుస్సర్వగుణాన్వితా॥ ఆందోళికారోహణమగ్నిదీప్తేర్వివర్ధనం కాంతికరం శ్రమఘ్నం। సముద్రపుత్రీనిలయం వదంతి కీర్తిప్రదం పుష్టివివర్ధనంచ॥

సౌభాగ్యవృద్ధిని జేసును. హృద్యము, రాజపూజితము, వాతపైత్యహరము, కృశించినజఠరాగ్నిని వృద్ధిని జేసును. రాజరాజపదప్రాప్తికి హేతువగును. సకలగుణములతోగూడియుండును. కాంతిని జేసును. శ్రమను బోగొట్టును. లక్ష్మీనివాసము, కీర్తికరము, దేహపుష్టిని జేసును. గావున శిబికారోహణము ప్రశస్తము.

రధారోహణ గుణాః.

మాంగళ్యం హృదయాహ్లాది శ్వేదనందీపనం సుఖం। వాతపైత్యహరం రూక్షం స్యందనారోహణం స్మృతం॥

రధారోహణము మాంగళ్యప్రదము- హృదయమును వికసింపజేసును. చమటను బుట్టించును. జఠరోద్దీపనము సుఖమును జేసును. వాతపైత్యములను బోగొట్టును. దేహమునకు నునుపు జేసును.

బలీవర్దవహన శకటయాన దర్గుణాః

అథ బలీవర్దవాహ్య శకటగుణాన్బ్రువః॥ విశేషాచ్ఛకటాద్యాన మంగభంగకరం స్మృతమితి॥

గుఱ్ఱములను బూన్చిన యరదము గుణములను జెప్పితిమి- ఎడ్లనుబూన్చిన శకటారోహణగుణములను జెప్పుచున్నారము.

శకటారోహణముచేతను విశేషముగ నవయవములకు నొప్పిగలుగును.

శిరోవేష్టనగుణాః

పవిత్రం కేశ్యమష్ణీషం వాతాతపరజోపహం। వర్షానిలరజోఘ్నస్మ హిమాదీనాం నివారణమితి సుశ్రుతే॥

శిరసుందుంచు పాగా మొదలైనవి వాతము నెండను పరాగమును బోగొట్టును. వర్షమును మంచు మొదలగువాటిబాధను వారించుననని సుశ్రుతము.

ఛత్రి దండ పాదత్ర ధారణ గుణాః.

పుణ్యం నేత్రహితం ఛత్రిం వాతవర్షాతపాపహం। సౌభాగ్యకరణంలక్ష్మీపరిధానసిలయంభవేత్॥ స్యాత్పట్టవస్త్రావృతరవ్యఛత్రం మనోహరంకాంతికరం బలప్రదం। లక్ష్మీప్రియం నాతపధూళివాతవినాశనం పట్టమహీశయోగ్యమితి చరకః॥ వర్షాతపాదిషు ఛత్రీ దండీ రాత్ర్యాటవీషుచ శరీరత్రాణకామోవై సోపానత్కస్సదాచరేదితి విష్ణుపురాణే॥ శునస్సరీసృపవ్యాలవిషాణిభ్యోభయాపహం। శ్వాపస్ఖలనదోషఘ్నం స్థవిరేవ ప్రశస్యతే॥ చక్షుష్యంచ తథాపథ్యం శ్రీకరం శోభనం మహత్। ఆయుష్యంచ యశస్యంచ పాదుకం సర్వదా శుచి॥ మాంగళ్యం సర్వదోషఘ్నం తుష్టిపుష్టియశస్కరం। చక్షుష్యమాతపంహంతి పాదత్రాణంచ జాయతే॥ చర్మావృతాంఘ్రిరక్షశ్చ కంటకాదిభయాపహః। తిమిరాతపపాషాణపీడాపరిహరిస్త్వథేంచరకః॥ పాదరోగహరంవృష్యం రక్షోఘ్నం ప్రీతివర్ధనం। సుఖప్రచార మోజస్యం సదా పాదత్రధారణం। అనారోగ్యమనాయుష్యం చక్షుషోరుపఘాతకృత్। పాదాభ్యామనుపానద్భ్యాం సదా చంక్రమణం నృణామితిసుశ్రుతే॥

ఛత్రిదండపాదత్రిధారణగుణములు.

ఛత్రధారణము పవిత్రము నేత్రములకు హితము వాతవర్షాతపముల వారించును. సౌభాగ్యమునుజేసును. లక్ష్మికి పరిధానస్థానము. పట్టవస్త్రావృతరమ్యఛత్రము మనోహరము, కాంతిదము, బలమిచ్చునది, లక్ష్మికి ప్రియము,

ఎండతోగూడిన ధూళివాయువును బోగొట్టును. పట్టువురాజుకు తగినదైయుం డునని చరకులు.

వర్షాతపములందు ఛత్రమును రాత్రియందటనము జేయుటలో దండ మును శరీరరక్షణేచ్ఛగలవాడు సర్వదా పాదుకలను ధరించి నడచునని విష్ణు పురాణము. తమకిచ్చగుతరహా పాదుకలు విశేషశోభనము, నాయుష్కరము, కీర్తికరము, శుచియొనర్చును. మాంగళ్యము సకలదోషములన బోగొట్టును. తు ష్టిని బుష్టిని జేనును. దృష్టికనుకూలము యెండబాధనుబోగొట్టును. చర్మావృ తపాదుకలు ముళ్లుమొదలగుబాధలను చీకటి యెండ రాళ్లవల్ల వచ్చు బాధల ను బోగొట్టుననిచరకులు. పాదత్రము పాదరోగములను బోగొట్టును. సర్పా దిదుష్టకీటమృగములకు భయమొనర్చును. పిశాచాదిపరిహారము సంతోషకరము సుఖముగ నడువనర్హము తేజమిచ్చును గాన సర్వదాధరించుమనియును జోడు లేకనడచుటచేనాయురారోగ్యదృష్టులకులోపమును జేసుననియునుసుశ్రుతులు.

రత్నాద్యలంకారధారణగుణాస్తద్రత్నలక్షణ తత్ఫలానిచ.

రత్నాలంకృతిధారణం రతికరం లక్ష్మీవిలాసాస్పదం మాన్యం కామఫ లప్రదాయి సుభగం మాంగళ్యమాయుష్కరం। ఓజఃకాంతియశఃప్రభావజన నం దోషఘ్నమత్యుజ్వలం భూతోన్మాదభయభ్రమక్లమవిషఘ్నేంద్రియత్వావ హం॥ క్రమేణ నవగ్రహప్రీతికరాణి రత్నాన్యుచ్యంతె॥ ఆదిత్యస్యతుపద్మరాగ మమలం ముక్తాఫలం శీతగోర్మాహేయస్యతు విద్రుమం మరకతం సౌమ్యస్య గారుత్మతం। దేవేజ్యస్యతు పుష్యరాగ మసురామాత్యస్య వజ్రం శనే ర్నీలం నిర్మలమన్యయోస్తు కధితే గోమేధవైడూర్యకే॥ మహాంబురాశౌ సరితి పర్వతే కాననేపివా। రత్నానామాకరంప్రాహు స్థానమాధేయగౌరవాత్॥ సింహళే తు భవేద్రక్తం పద్మరాగమనుత్తమం। అరుణపద్మవద్రాగో యస్య పద్మరా గః॥ పీతకాలపురోద్భూతం కురువిందమితిస్మృతం। అశోకపల్లవచ్ఛాయం మ ద్రేసౌగంధికంభవేత్। తుంబురుచ్ఛాయయానీలం నీలగ్రంధిచకీర్తితం॥ ఉత్తమం సింహళోద్భూతమధమం తుంబురూద్భవం। మధ్యయోర్మధ్యమం జ్ఞేయం మా ణిక్యం క్షేత్రభేదతః॥ ద్విచ్ఛాయం ద్విపదం భిన్నం కర్కశం లశునప్రభం। స మలంచ జడం ధూమ్ర మిత్యష్టౌ పరికీర్తితాః। ఛాయాద్వితయసంబంధం ద్వి చ్ఛాయం బంధునాశనం। ద్విరూపం ద్విపదం తేన మాణిక్యస్య పరాభవః। సం భేదం భిన్నమిత్యుక్తం శత్రుఘాతవిధాయకం। కర్కశం శర్కరాయుక్తం ప శుబంధువినాశనం। దుగ్ధేనేవ సమాయుక్తమశనం లశునప్రభం। మలబంధ నాయుక్తం సమలం సర్వదోషకృత్। రాగహీనం జడంప్రోక్తం ధాన్

పరాధకృత్। ధూమ్రం ధూమ్రసమాకారం వైద్యుతం భయమావహేత్। ఏవం దోషయుతా నింద్యా మణయో మూల్యవర్జితాః। ఛాయాతుపద్మరాగస్య రక్తకోకనదప్రభాః। ఖద్యోతాగ్నిచకోరాక్షి కోకిలాక్షిసుసన్నిభా। స్నిగ్ధంగురుర్మాత్రయుక్తం రక్తం స్వచ్ఛం సమాంశుపింగంచ। ఇతి కురుతే కల్యాణం మాణిక్యం ధారయేద్యస్తు। మాణిక్యం మధురం స్నిగ్ధం వాతపైత్యప్రణాశనం। రత్నప్రయోగేషు వరం రసాయనకరం పరం॥

పద్మరాగమణిగుణాః.

పద్మరాగగుణగణానాథకరోమి శ్రీగారుడోక్తం॥ సౌగంధికోత్థాఃకురువిందజాశ్చ మహాగుణాస్స్ఫాటికసంప్రసూతాః। బంధూకగుంజాస్సకలేంద్రగోపజపాశశాసృక్సమవర్ణశోభాః। భ్రాజిష్ణవో దాడిమబీజవర్ణా స్తథాపరే కింశుకపుష్పభాసః। సిందూరపద్మోత్పలకుంకుమానాం లాక్షారసస్యాపి సమానవర్ణాః। సాంద్రేతురాగప్రభయాయుతావై భవంతి లక్ష్యాస్స్ఫుటమధ్యశోభాః। భాసైశ్చ భాసా మనువేధయోగ మాసాద్య రశ్మిప్రకరేణ దూరం। పార్శ్వాణి సర్వాణ్యనురంజయంతి గుణోపపన్నాస్స్ఫటికప్రసూతాః। చకోరపుంస్కోకిలసారసానాం నేత్రావభాసాశ్చ భవంతి కేచిత్॥ అన్యే పునర్భాతి విపుష్పితానాం తుల్యత్విషః కోకనదోత్తరాణాం। ప్రభావకాఠిన్య గురుత్వయోగైః ప్రాయస్సమానాస్స్ఫటికోద్భవానాం। ఆనీలరక్తోత్పలచారుభాసః సౌగంధికోత్థా మణయో భవంతి। కామంతు రాగం కురువిందజేషు సైవేహ యాదృక్స్ఫటికోద్భవేషు। నిరర్చిషోంతర్బహులాభవంతి ప్రభావయంతోపి న తైస్సమాస్తైః।యేవా రావణగంగాయాం జాయంతేకురువిందకాః।పద్మరాగసమం రాగం బిభ్రాణాస్స్ఫుటార్చిషః। వర్ణానుయాయిన స్తేషామను దేశేతథాపరే। నజాయంతేపి యేకేచిన్మందవేగమవాప్నుయుః। తత్రైవ స్ఫటికోద్భానాం దేశే తుంబురసంజ్ఞికే। కాధర్మాణః ప్రజాయంతే స్వల్పమూల్యాహి తేస్మృతాః॥ వర్ణాధికం గురుత్వంచ స్నిగ్ధతా సమతాశ్రితా। అర్చిష్మత్తా మహత్తాచ మణీనాం గృహసంగ్రహాః॥ యేకర్కరాస్సిద్ధఘనోపయుక్తా దేశేషు జాతాః పరుషావివర్ణాః। నతేప్రశస్తా మణయో భవంతి సనాతనో యాతి గుణైస్సమస్తైః। దోషోపసృష్టంతు మణిం ప్రమాదాద్బిభర్తి యఃకశ్చన కించిదేవ। తంశోకచింతామయమృత్యువిత్తనాశాదయో దోషగుణా భజంతే॥ కామం చారుతర్ణాః పంచజాతీనాం ప్రతిరూపకాః। విజాతయః ప్రయత్నేన విద్వాంస్తానుపలక్షయేత్॥ కలశపురోద్భవసింహళతుంబురుదేశోద్భముక్తపాణీయాః। శ్రీవర్ణ

కాశ్చ సదృశాః ద్విజాతయః పద్మరాగాణాం॥ తుషోపసర్గాత్కలశాభిధాన మాతాప్రభావాదపి తుంబురుశ్చ। కార్ష్ణం తథా సింహళదేశజాతం ముక్తాభిధానం నభసస్స్వభావాత్॥ శ్రీపర్ణకం దీప్తివినాకృతత్వా ద్ద్విజాతి లింగాశ్రయ ఏవ భేదః। యస్త్వాషికాం పుష్యతి పద్మరాగో యోగాత్తుషాణామివపూర్ణమధ్యః। స్నేహప్రదిగ్ధః ప్రతిభాతియశ్చ యోవామలో నప్రజహాతి దీప్తిం। ఆక్రాంతమూర్ధాచ తథాంగుళీభ్యాం యఃకాళికాం పార్శ్వగతాం బిభర్తి॥ సంప్రాప్యచోత్క్షేపపదానువృత్తిం బిభర్తి యస్సర్వగతాం తథైవ। తుల్యప్రమాణస్యచ తుల్యజాతో యోవాగురుత్వేన భవేత్తు తుల్యః। ప్రాప్యాపి వజ్రాకరజాం స్వజాతిం లక్షేద్గుణత్వేన గుణేన విద్వాన్॥ అప్రణస్యతి సందేహే శిలాయాం పరిలేఖయేత్। స్వజాతకసముద్ధేన లిఖేద్వాపి పరస్పరం। వజ్రంవా కురువిందంవా సూచ్యతే నేనకేనచిత్॥

రత్నధారణగుణములు, నవరత్నముల లక్షణములు, ఆభరణ
ములు ధరించుటచేనగు ఫలములు మొదలగునవి.

రత్నాద్యలంకారములు ధరించుటచే దృష్టాదృష్టఫలములగునని చరకాదిమునులు చెప్పుచున్నారు. ... ...

రత్నాలంకారధారణము ప్రీతికరము లక్ష్మీప్రాప్తి హేతువు. పూజ్యము. సూర్యాద్యధిదేవతలవలన నిష్టప్రాప్తియు ననిష్టవారకమునగును. సౌభాగ్యము మంగళముల నాయుర్వృద్ధిని తేజమును కీర్తిని నోజస్సు సామర్థ్యమును బుట్టించును. దోషములనణచును. విశేషప్రకాశమును జేసును. భూతములవలన బుట్టెడి యుద్మాదభ్రమను నలవిక విషభయక్షీణేంద్రియత్వమును బోగొట్టును.

సూర్యునకు పద్మరాగము, స్వచ్ఛమగు మౌక్తికము చంద్రునకు, కుజునకు పవడము, బుధునకు పచ్చ, గారుత్మతము గురునకు, శుక్రునకు వజ్రము, శనికి నీలము, గోమేధిక వైడూర్యములు రాహుకేతువులకు ప్రీతికరములు.

సముద్రమందు నదులందు గిరుల నరణ్యముల రత్నముల ఖనులుండును.

పద్మమువలె రక్తిమగలది పద్మరాగము సింహళద్వీపమున, పీతకాలమనుపట్టణమందున కురువిందను, అశోకముయొక్క చిగురువంటిది సౌగంధికము మద్రమున, నల్లనితళుకుగలిగి తుంబురుచ్ఛాయయనుస్థలమున నీలగ్రంధి యనునదియును నాలుగుజాతులుకలవై బుట్టును. అందుత్తమము పద్మరాగము. అధమము తుంబురుయందుత్పన్నము. సౌగంధికకురువిందములు మధ్యమములు. స్థానభేదముచే నుత్తమాధమ మధ్యభేదములు వీటికి గలిగినవి. రెండురంగులును

రెండుస్థానములును గలవి భిన్నమైనవి గరుకుగలవి తెల్లయుల్లికాంతివలె నుం డునవి మలినయుక్తములు తళుకులేనిది ధూమ్రవర్ణముకలదయుననునీ యెనిమి దియును దోషములు.

రెండురంగులుగలది బంధునాశనము జేసును. రెండుస్థానములుకలది పరాభవమొనర్చును. బద్దలగునది శత్రువలన బాధనొందించును. గరుకు గలది పశువులను బంధువులను నశింపజేసును. తెల్లవుల్లికాంతివంటిది యశుభ మిచ్చును. మలినము సకలదోషములను జేసును. తళుకులేనిది ధాన్యహానిని యప రాధమునుగూడ జేసును. ధూమ్రవర్ణము భయమునొందించును. ఈదోషముల తోనున్నమణులు మూల్యహీనములును నింద్యములును. పద్మరాగమణియొక్క ఛాయ రక్తపద్మమువలె మెరుగుడువురుగుభంగియు నగ్నిరీతి చకోర, కోయి ల, నేత్రములవలెనుండును.

సాంద్రమై బరువై వర్తులమై దోషరహితమై నిర్మలకాంతియుంతటను జేయునదియైయుండిన మాణిక్యము మనోహరమును ధరించువారలకు మంగళ మగును. మాణిక్యము మనోహరము నునుపుగలది వాతపైత్యములను బోగొ ట్టును. రత్నప్రయోగములందు శ్రేష్ఠమత్యంతరసమృద్ధిని జేసును.

గారుడపురాణోక్తమగు పద్మరాగగుణములు.

సౌగంధికము కురువిందమును విశేషగుణములు కలవి. స్ఫాటికమందు బుట్టినవి మంకెనపువ్వువలె నెట్టుగులివిందగింజతీతి నార్ద్రవురుగుభంగి చెవులవి ల్లిరక్తముతో సరియై దాడిమబీజవర్ణమై మోదుగపువ్వువలె సిందూరము ప ద్మముత్పలము కుంకుమలత్తుకలతో తుల్యమై సాంద్రమగు రక్తిమతోగూడి స్ఫు టమైన మధ్యశోభ కలవి లక్ష్మీనివాసయోగ్యములు.

రత్నమధ్యమందగు రంధ్రమందునగూర్చిన సూత్రమంతటనురత్నకాంతి ని గలిగించి పార్శ్వమందుండు వస్తువులకు ప్రకాశను జేసెడి స్ఫటికోద్భవము లును చకోర పుంస్కోకిల సారసపక్షుల నేత్రతుల్యవర్ణములు గలవే కొన్ని యుండును. కొన్ని విశేషవికాసలేనివి రక్తోత్పలకాంతి కలిగియుండును. స్ఫటి కోద్భవములు బరువు కఠినముచేతను స్ఫటికసమములై యుండును. ఇంచుకన లుపుగలిగి మెట్టుకలువలవలె నలరునవి సౌగంధికోద్భవములగుచున్నవి. స్ఫటి కోద్భవములయంతెట్టిరాగములరునో కురువిందజములం దట్టిరాగముల్లసిల్లును. పైకికాంతి తక్కువగలిగి లోపలనధికమగు కాంతులతోనొప్పును. రావణగం

గయను చోటపుట్టిన కురువిందకములు పద్మరాగసమరాగమును వహించి స్ఫు
టకాంతులై యుండును. ఆయాదేశప్రాంతములందగునవి తద్దేశీయ రత్నకాం
తులకు నించుకతక్కువగు రూపముగలవగుటవలన నించుకమూల్యమును తక్కు
వగును. వర్ణాధిక్యము గురుత్వము నునుపు ఛాయలుగలుగుట రత్నములకు జన్మ
స్థానములనుబట్టి సమతగలిగియుండును.

ఏరత్నములొకచోటగరుకుగలిగియుండి నునుపువిస్తారముండెనేని యా
దేశీయములు శ్రేష్ఠములు. పరుషములై వర్ణహీనములై యుండునవి ప్రశస్త
ములుగావు. సజాతసమైన గుణముతో నాయాదేశరత్న మెడబాయకుండును.
దోషయుక్తమగురత్నమును ప్రమాదముతోనెవడైన ధరించిన వానికి శోకచిం
తామయమృత్యుశోకములు సంభవించును.

ఐదుజాతులగు పద్మరాగములలో కృత్రిమములు సుందరములై యుం
డును. గానలక్షణజ్ఞుడు ప్రయత్నముచే విజాతీయములనుపలక్షించి పరిత్యజిం
పదగును. కలశపుర సింహళ తుంబురు ముక్తాపాణి శ్రీవర్ణకమను నీదైదుదే
శములందుత్పన్నములగునవి పద్మరాగములకు సమములై విజాతీయములైయుం
డును. కలశపురసంభవరత్నమధ్యమందుముకవంటిచిహ్నగలిగియుండును. తుం
బురుదేశీయమందగునవి బరువుగలిగియుండును. సింహళదేశమందగునవి సలు
పుగలిగియుండును. ముక్తాపాణికాకాశవర్ణముగలిగియుండును. శ్రీవర్ణకము
దీప్తిలేకుండును. గాన నీచిహ్నములచే నివి విజాతీయములని తెలియవలెను.

ఏపద్మరాగమధ్యమందునుక కలిగినటుల చిహ్నమును ధరించినను నును
పుగలిగి నిర్మలమైన దీప్తిని విడిచిపెట్టనిదయ్యెను రెండువ్రేళ్లచే రత్నోపభా
గమాక్రాంతమయ్యుండిన దనకాళిమను పార్శ్వములయందేదిధరించునో నే
ది స్థలాంతరమునకు చిమ్మబడి మొదటనుండిన స్థలము మొదలనుసరించి సర్వగ
తమగు కాంతిని ధరించునో యేది జాతిరత్నముతో సమమగు దళము వెడల్పు
ను బరువును గలిగియుండునో యదిజాతిరత్నమని తెలియదగును.

వజ్రఖనియందుంబుట్టినదానిగా సజాతీయగుణములు కలగినందున బో
ల్చదగును. అప్పటికిని సందియము దీరకుండిన శిలయందైనను సజాతీయముతో
నైన నరుగదీయవలయును. వజ్రమైనను కురువిందమైనను పైనిచెప్పిన లక్ష్యము
లలో దేనిచేతనైన నిష్కర్ష జేయబడును.

ముక్తాఫలధారణవిధిః

అథముక్తాఫలధారణమనువదంతి చరకాదయో మునయః॥ మౌక్తికం

తు మధురంసుశీతలం దృష్టిరోగశమనం విషాపహం। రాజయక్ష్మ పరికోపనాశనం ఖేదకంభవతి వీర్యవృష్టిదం॥ శుక్త్యాముక్తైవమౌక్తికం ముచ్లుమోకకే।

చక్షుష్యం పవనాస్రపైత్యవిషజిత్సర్వేంద్రియాహ్లాదనం తృడ్దాహజ్వరమేహశోకశమనం శీతంశ్రమఘ్నంహితం। ధన్యంమంగళముత్తమం రతికరం సౌభాగ్యకాంతిప్రదం ముక్తాహారవిభూషణం తదఖిలం మూలంశశిప్రీతయే॥ నక్షత్రాభంశుద్ధమత్యంతముక్తం స్నిగ్ధంస్థూలం నిర్మలం నిర్వ్రణంచ। యస్త్రిధత్తే గౌరవం యత్తులాయాం తజ్జాతీయం మౌక్తికం సౌఖ్యదాయి॥ వ్రణరేఖాసమాయుక్తం విచ్ఛాయం స్ఫటికం యథా। తద్ధారణేన దారిద్ర్యం లక్ష్మీకీర్తిప్రణాశనం॥ వజ్రాణామివ మంజులసంజ్ఞాం విజ్ఞాయమౌక్తికానామస్యాః। సంఖ్యాయాస్సంవర్గం త్రిపదఘ్నం మణివిభాజితంచేచ్ఛవయః॥ అస్యార్థః॥ ఆదౌ గుంజాత్రయం మంజుళమితి వజ్రాణామివ విజ్ఞాయ తద్వర్గం కృత్వా త్రీణిపదాని త్రిపదం తేనఘ్నం వర్ధయిత్వా మణివిభాజితం మౌక్తికసంఖ్యయా భాగహరణలబ్ధం యత్తచ్ఛవిరితి బోధ్యం॥

సింహమునకు రవి, కర్కాటమునకు చంద్రుడు, మేషవృశ్చికముల కంగారకుడు, కన్యామిధునములకు బుధుడు, ధనుర్మీనములకు గురుడు, తులావృషభములకు శుక్రుడు, మకరకుంభములకు శనియు నధిపతులగుచున్నారు- రాహువుకు కన్య, కేతువునకు మిధునమును గృహములని తెలియదగును.

లేడి, పాము, కోతి, పిల్లి, శ్వానము, సూకరము, పక్షులు, ముంగి, యలుక ఇవి కుడివైపుకు నడచిన యాత్రయందు శుభమగును.

తూర్పుదిక్కున బల్లియరచిన మహాఫలము, ఆగ్నేయమున మోహసంతాపములు, యామ్యమున రోగము, నైఋతియందు కలహము, పశ్చిమమున మృష్టాన్నప్రాప్తి, వాయవ్యమున భోజనసుఖము, ఉత్తరమున కలహనాశనము ఈశాన్యమున మరణము.

నక్క, లొటిపిట, గాడిద యాత్రయందివి యెడమకేగిన శుభమగును.

బ్రాహ్మణకన్యక, శవము, శంఖభేరీధ్వనులు, మృత్తిక, వారాంగన, పూర్ణకుంభములు ఇవి యాత్రయందగపడిన శుభమగును.

ప్రత్తి యౌషధమును, నూనె, చొట్టవాడు, బొగ్గులు, పాము, తలవిరియబోసికొనినవాడు, ఎఱ్ఱని పువ్వులను ధరించినవాడు, దిగంబరుడు, ప్రయాణమందగపడిన యశుభమగుచు.

కృత్తికాదిగ నేడునక్షత్రములు ప్రాగ్దిశకును, మఘాదిసప్తర్క్షములు ద

క్షిణదిశకు, అనూరాధాదిసప్తతారకములు పశ్చిమమునకును, ధనిష్ఠాదిసప్తకముత్తరమునకు ప్రయాణమొనర్చిన శుభమొసంగును.

అశ్వనీ రేవతీ చిత్తా ధనిష్ఠ లలంకారధారణమునకు ప్రశస్తము. మృగశీర్షా చిత్ర పుష్య మూల హస్తా నక్షత్రములు కన్యాప్రదాన యాత్రాప్రతిష్ఠాకర్మలయందు శ్రేష్ఠములు.

జన్మమున ద్వితీయమునను శుక్రచంద్రులు, చంద్రశుక్రగురులు తృతీయరాశిని, కుజ శని చంద్రార్కబుధులు చతుర్థమందు, శుక్రగురులు చంద్రకేతువులును పంచమమందు, శని రవి చంద్ర కుజులు షష్ఠమమందు, గురుచంద్రులు సప్తమమందు, బుధశుక్రులష్టమమందు, గురుడు నవమమందు, రవి శని చంద్రులు దశమమందు, ఏకాదశమందన్నిగ్రహములును, బుధశుక్రులు ద్వాదశమందిట్లుండిన శుభమిత్తురు.

సింహముతో మకరము, కన్యతో మేషము, తులతో మీనము, కుంభముతో కర్కటకము, ధనస్సుతో వృషభము- మేషముతో వృశ్చికము యీషష్ఠాష్టకములు ప్రీతినిచ్చును- సందియములేదు.

అభిషేకమగ్నికార్యమును భానువారమందుత్తమము. సోమవారమందశ్వారోహణము- గృహప్రవేశము, సేనాపత్యము- యుద్ధము- చౌర్యము- శస్త్రాభ్యాసము- కుజవారమందు, సిద్ధికార్యము- మంత్రము- యాత్ర- బుధవారమందు, పఠనము- దేవపూజారంభము- వస్త్రాద్యాభరణము- గురువారమందు, కన్యాదానము- గజారోహణము- స్త్రీసమయము- శుక్రవారమందు, స్థాప్యము- గృహప్రవేశము- గజబంధము- శనివారమందును జేసినశుభమగును.

శ్రుత్యుక్తముహూర్తాన్యథబ్రూమః॥ సమానస్యాహ్నః పంచ పుణ్యాని నక్షత్రాణి చత్వార్యశ్లీలాని తాని నవ। అస్యార్థః॥ ఉదగయనాదయః ప్రసిద్ధాః। పుణ్యాహస్త్వహ్నోనవధావిభక్తస్యాయుజో భాగాః। ప్రాతస్సంగవమధ్యందినాపరాహ్ణసాయంశబ్దవాచ్యాః॥ పుణ్యనక్షత్రపరపర్యాయాః పంచ। సమానస్యాహ్నః పంచపుణ్యాని నక్షత్రాణి॥ మిత్రస్య సంగవః తత్పుణ్యం తేజస్స్పృహరితి శ్రుతేః॥ యుగ్మాస్త్వశ్లీలాని। చత్వార్యశ్లీలానీతి శ్రుతేః॥ కేచిత్కృత్తికాదివిశాఖాంతాని దేవనక్షత్రాణి పుణ్యాహాః। యాన్యేవ దేవ నక్షత్రాణి తేషు కుర్వీత। పుణ్యాహఏవకురుతఇతి శ్రుతేః॥

అస్మిగ్ంస్యాముష్మిగ్ంశ్చ యాం కామయేత దుహితరం ప్రియాస్యాదితి। తాం నిష్ట్యాయాం దద్యాత్। ప్రియైవభవతి। నేవతు పునరాగచ్ఛతి॥ అస్యా

ర్థః॥ నిష్ట్యాశబ్దః స్వాతీనక్షత్రం తస్మిన్నక్షత్రే దత్తా దుహితా పత్యుఃపితృగృహమే వ భవతీత్యస్తి కశ్చి దర్థోవిశేషః పత్యుర్గృహే పునరాగచ్ఛతి నేయంనక్షత్ర నిందా। కింతు ప్రీత్యతిశయప్రదర్శనేన నక్షత్రస్తుతి రేవ॥

అభిజిన్నామనక్షత్రం ఉపరిష్టాదషాఢానాం। అవస్తాచ్ఛ్రోణాయై దేవాసురాస్సంయత్తా ఆసన్ తే దేవా తస్మిన్నక్షత్రే న్యజయన్ యదభిజితో భిజిత్వం యంకామయేతానపజయ్యంజయేదితి। తమేతస్మిన్నక్షత్రే యాతయేత్। అనపజయ్యమేవ జయతి పాపపరాజితమివతు॥ ప్రజాపతిః పశూనసృజత। తేనక్షత్రం నక్షత్రముపాతిష్ఠంత। తే సమావంతఏవాభవన్ తే రేవతీ ముపాతిష్ఠంత తే రేవత్యాం ప్రాభవన్। తస్మాద్రేవత్యాం పశూనాం కుర్వీత॥

ఇటుమీద వేదోక్తముహూర్తములను జెప్పుచున్నారము.

ఉత్తరాయణమందు శుక్లపక్షములో పగటిప్రమాణము తొమ్మిదిభాగములొనర్చి ౧- ౩- ౫- ౭- ౯ యీబేసిభాగములు పుణ్యనక్షత్రసంజ్ఞికములు- సకలశుభకార్యములకును యోగ్యములు. ౨- ౪- ౬- ౮ యీసరిభాగములన్నియు పాపనక్షత్ర సంజ్ఞికములిపిశుభకార్యములకర్హములు కావు.

కొందరు కృత్తికాది విశాఖాంతమువరకు దేవనక్షత్రములనియు పుణ్యాహములని యును బల్కుదురు.

వివాహకామన్మిక...లను గోరువారు స్వాతీనక్షత్రమందు కన్యాదానమును జేసిన యాకన్నియ భర్తగృహ ... రాక ... పుట్టినింటికి రాదలంచదు. ఉత్తరాషాఢాచరమభాగమును శ్రవణ పూర్వభాగమును గలసి యభిజిన్నక్షత్రమగును. దీనియందు దేవతలసురులతో దలపడి జయించిరి- గావునయభిజిన్నక్షత్రమున యుద్ధయాత్రజేసిన యజేయులగువారైన జయింతురు.

బ్రహ్మ పశువులను రేవతీనక్షత్రమందున సృజించెను. గాన పశుసంగ్రహము రేవతీనక్షత్రమున జేసిన యభివృద్ధినొందును.

జాతక ప్రకరణమ్.

అథాతోసంక్షేపేన జాతకనిరూపణస్థాన ఫలాదీని వ్యాఖ్యాస్యామః॥

తిర్యక్సంచతశోర్ధ్వగాశ్చ లిఖితా రేఖాశ్చ రాశ్యాత్మకం చక్రం స్యాత్పురుహూతదిగ్గృహముఖాల గ్నాది రాశిగ్రహాన్। సంలిఖ్యోదయచంద్రతారక పదాయాథాత్మ్య హోరా ఘటీ జ్రేక్కాణా నవ పోక్తలగ్నకవశా త్తత్తత్ఫలం పశ్యతి॥

అష్టగీల్ల్ర్వైదును నిదుపుగీల్ల్త్రైదును లిఖించిన ద్వాదశరాస్యాత్మకంబగు చక్రంబగును నందు పూర్వోక్తగ్రహంబాదిగ మేషాదిరాసుల గ్రహంబుల లిఖింపవలయును. లగ్నకుండలి, వంశకుండలి, ఆరూఢకుండలి హోరాకుండలి, చంద్రకుండలి, ద్రేక్కాణకుండలులును వీటిచే నాయాయి ఫలములను జెప్పవలెను.

తన్వారోగ్యధనస్వసోదరజనన్యాందోళికాఘోటకక్షేత్రారామతటాకమందిరసుఖగాత్రమాప్తబుధ్యాత్మజాః। ప్రజ్ఞాజ్ఞానసరస్వతీమతియశోరోగక్షయారిక్షతం జాత్యుద్వాహకళత్రరోగనిధనన్యాధ్యాయురిష్టార్థయః॥

ద్రవ్యజ్ఞానపితృక్రియౌషధమనస్సౌభాగ్య దేవార్చనాజ్ఞారాజన్యక్రతు పుణ్యతీర్థసకలాదోగ్యప్రతాపస్మృతిః। క్షాంతిస్నానఫలాపవర్గవిభవానేకప్రతిష్ఠాశ్రమ ద్రవ్యస్వర్గఫలప్రభావ శయనీ పాపింబ్ధపుణ్యానిచ॥

జననలగ్నము తనుభావము నారోగ్యభావమనబడును. ద్వితీయము ధనభావము- తృతీయము సోదరభావము- చతుర్థము జననీ, వాహన, క్షేత్ర, మందిర, సుఖభావము- పంచమము బుద్ధి, పుత్ర, జ్ఞాన, కీర్తి భావము- షష్ఠము రోగము, క్షయము, క్షతము, శత్రుభావమును- సప్తమము వివాహ, కళత్ర, భోగభావము- అష్టమము ఆయుర్మరణవ్యాధ్యరిష్టభావము- నవమము పితృసౌభాగ్యౌషధభావము- దశమము రాజ్య దేవార్చన క్రతు పుణ్యతీర్థాజ్ఞోద్యోగ ప్రతాపభావము- ఏకాదశము లాభభావము- ద్వాదశము వ్యయభావము.

రుద్రోత్మా సవితా పితాచ జననీశక్యాత్మకోచంద్రమా భౌమేందూగ్భవజీవశుక్రరవిజాస్తత్పంచభూతోద్భవాః।సత్వోజ్జీవకవీ దుజాశ్చ రజసోభౌమస్తమోజశ్చని స్సూర్యేందూ నతుమారకౌ నహితపా రంధ్రాధిపత్యాత్తదా॥

సూర్యుడు పితృకారకుడు, చంద్రుడు మాతృకారకుడు, భౌమ బుధ గురు శుక్ర శనులు పంచభూతకారకులు, గురుశుక్రబుధులు సత్వగుణకారకులు, అంగారకుడు రజోగుణకారకుడు, శని తమోగుణకారకుడు- బ్రహ్మయొక్క నేత్రమువలన సూర్యుడు, మనంబువలన చంద్రుడు, పంచభూతాంశలచే కుజ బుధ గురు శుక్ర శనులు బుట్టిరని సూర్యసిద్ధాంత గోళాధ్యాయము. సూర్యచంద్రులష్టమాధిపతులైనను మారకులును బాధకులును గారు.

సర్వే ద్వాదశ రాశయ స్సముదితా లగ్నాదిషట్కం తను ర్వామ్యాం పంచ తను స్త్రియా స్తదితరే షట్కోత్తరాంగం భవేత్। లగ్నం పాణిమయ

శ్చశిస్థభవనం దేహాంతయో స్తత్ఫలం భావాద్భావపతేశ్చ కారకవశా త్తత్త త్ఫలం నిశ్చితం॥

లగ్నము మొదలారు రాశులపర్యంతము పూర్వాంగమనియును మిగిలిన యారు రాశులునుత్తరాంగమనియును సంకేతము- లగ్నము ప్రాణము- చంద్రు డున్నగృహము దేహము- లీప్రాణదేహములయొక్క శుభాశుభములు భావభావాధిప భావకారకులవలనను చంద్రలగ్నాధిపతులవలనను గూడ జూడవలెను.

పూర్ణం పశ్యతి భానుజ స్త్రిదశమే భే పాదదృష్ట్యేతరే జీవోధీ నవమే ర్ధయా తదితరే భౌమశ్చతుర్ధేష్టమే। సర్వే పాదవిహీనయాఖిలదృశా పశ్యంతి సర్వేస్తభం విత్తాయవ్యయవైరిణో నదదృశః ఖేటస్థితస్థానతః॥

శని తనకు తృతీయ దశమస్థానములను పూర్ణదృష్టిని జూచును. మిగిలిన గ్రహములు పాదదృష్టిని జూతురు. గురుడు పంచమ నవమములను పూర్ణదృష్టిని జూచును ఇతరగ్రహములర్ధదృష్టిని జూతురు. కుజుడు చతుర్థాష్టమస్థానములను పూర్ణదృష్టిని జూచును. ఇతరగ్రహములు త్రిపాదదృష్టిని జూతురు. సకలగ్రహములు సప్తమస్థానమును సంపూర్ణదృష్టిని జూతురు. ద్వితీయ వ్యయ లాభషష్ఠస్థానముల నేగ్రహములును జూడరు.

కేంద్రేత్రికోణగృహస్థితాః కవిగురుజ్ఞాః పూర్ణమాయుర్బలం మధ్యాయుష్యమథో ధనేచ సహజే లాభే దిశంతి స్థితాః। షష్ఠాష్టవ్యయభేషు సంస్థితఖగాస్స్వల్పాయు రన్యే తతః పాపాః కేంద్రసుతాష్టగా నశుభదా జాతస్య పుంసస్సదా॥

లగ్నచతుర్థసప్తమదశమములు కేంద్రసంజ్ఞితములు- పంచమనవమములు కోణసంజ్ఞితములు వీటియందు బుధ గురు శుక్రులుండగ జన్మించిన దీర్ఘాయువగును. ద్వితీయతృతీయలాభస్థానములందు వీరలుండగ జన్మించిన మధ్యాయువగును. వీరు షష్ఠాష్టమవ్యయములందుండిన యల్పాయువగును. రవి కుజ శని రాహుకేతువులు క్రూరులు వీరు కేంద్ర పంచమాష్టమములయందుండిన శుభము నివ్వరు.

స్వోచ్చస్వర్క్షసుహృత్త్రికోణగృహగాః కేంద్రోత్తమాంశాన్వితాస్స్వామ్యైర్వీక్షితయుక్తమధ్యమగతా మూలత్రికోణాశ్రితాః। భావారోహణ ఖేచరాశ్శుభకరాః కేంద్రత్రికోణాధిపా స్సంబంధేన పరస్పరం సుయశసం కుర్వంతి రాజోత్తమం॥

స్వోచ్చస్వక్షేత్ర మిత్రక్షేత్రకోణములయందును కేంద్రోత్తమాద్యంశలయందునుండి సౌమ్యగ్రహములచే జూడబడినను గూడినను సౌమ్యగ్రహమధ్యగతములైనను మూలత్రికోణములయందుండిన నుచ్చభావము నారోహించుచుండినను గ్రహమునకు బలమని చెప్పవలెను. కేంద్రకోణాధిపతులు పరస్పరసంబంధము గలిగియుండగ జన్మించిన రాజయోగమగును. మూలత్రికోణములనగా సూర్యునకు సింహము, చంద్రునకు వృషభము, అంగారకునకు మేషము, బుధునకు కన్య, గురునకు ధనస్సు, శుక్రునకు తుల, శనికి కుంభము.

నీచస్థాశ్చ పరాజితాస్త్వరిగతాః పాపేక్షితాక్రాంత యుక్మధ్యస్థాస్తగతాశ్చ వక్రవికలస్వర్భానుసంసర్గగాః। భావాంతస్థిత ఖేచరాశ్చ విబలాషష్ఠాష్టరిష్ఫాధిపాః కేంద్రాధీశ్వరకోణపేశ్వరయుతాస్తద్యోగభంగప్రదాః॥

నీచస్థానములయందున్న నస్తంగతులైనను శత్రుస్థానగతులైనను పాపేక్షితపాపయుక్తమధ్యగతులైనను వక్రపరాజితరాహుయుక్త లగ్నాంతస్థితులైనను షష్ఠాష్టవ్యయాధిపతులైనను గ్రహములు బలహీనులగుదురు. కేంద్రకోణాధిపతులతో విరుగలసిన యోగభంగమును జేతురు.

స్వోచ్చేదీప్తగృహేంస్థితస్స్వభవనే వర్గోత్తమాంశే శుభో మిత్రస్థో ముదితస్సమేత్వతిసమం మూలత్రి[illegible]ణే సుఖీ। హీనో యుద్ధపరాభవశ్చ కుటిలో క్రూరశ్చ వక్రం గతో భీతః స్వాస్తగతో [illegible] రిపుగృహే ఖేటో [illegible]స్తగః॥

దీనో నీచగతో భయ[illegible] ఇతిచావస్థాః క్రమాద్ద్వాదశ సూర్యేణాస్త[illegible] నుచు స్వమాగమఖగ స్వంతేస్తు యుద్ధోన్ముఖః। [illegible] తథా [illegible] సమన్విత ముఖో ఖేటస్తు మృత్యుప్రదః పాపో[illegible] బలయుక్తశ్చేత్ శుభం దుష్టం శుభో దుర్బలః॥

ఉచ్చయందు దీప్తావస్థ, స్వక్షేత్రవర్గోత్తమాంశ శుభ మిత్రక్షేత్రములందుండిన ముదితావస్థ, సమాతిసమక్షేత్రమూలత్రికోణములయందుండిన సుఖావస్థ, యుద్ధపరాభవవక్రక్రూరక్షేత్రములందైన హీనావస్థ, అతిచారశత్రుక్షేత్రములందుండిన భీతావస్థ, అస్తంగతుడనగా సూర్యయుక్తుడైన మృతావస్థ, నీచగతుడైన దీనావస్థ, ఇటుల పన్నెండవస్థలు చెప్పబడెను. సూర్యయుక్తుడును చంద్రకుజులతో యుద్ధోన్ముఖగ్రహమును రాహుకేతుయుక్తగ్రహమును మృత్యుప్రదులు. పాపగ్రహమైనను బలయుక్తుడైన శుభంబొనర్చు

సు. శుభగ్రహ మైనను దుర్బలుఁడై లే దుష్టఫలమిచ్చును.

దుస్థానాని గతోఽరినీచగృహగశ్చాస్తంగతో వాపి యద్భావేశో శుభయో గదృష్టిరహితే క్రూరరాదియుక్తేక్షితః । నీచార్యంశగతః పరాజయహ్యత శ్చేత్పాతయానిద్యూతిస్తద్భావస్య వినాశనం నిగదితం లగ్నాదిభావానాంక్రమాత్॥

ఏభావాధిపతిగాని దుస్థానగతుఁడైన శత్రునీచగతుఁడైన నస్తంగతుఁడైన శుభగ్రహయోగదృష్టిరహితుఁడై క్రూరగ్రహయోగదృష్టియుక్తుఁడగుచు నీచార్యంశగతుఁడై పరాజితుఁడైయుండిన నాభావమునకు నాశము చెప్పవలెను. తనుభావాదిభావములకు క్రమము.

యద్భావపతిస్త్రికోణగృహగః కేంద్రత్రిలాభాశ్రితో మిత్రోచ్చస్వగృహాంశయోర్బలవతోత్వత్యో స్థిత స్సౌమ్యయోః। మధ్యస్థోపతిస్సోచ్చ గేన నశుభైర్యుక్తస్థితోవా గ్రహ స్తత్తద్భావఫలస్య వృద్ధి మతులాం శీఘ్రం కరోతి క్రమః॥

ఏభావాధిపతి కేంద్రకోణధనలాభ తృతీయస్థానములందుండి మిత్రక్షేత్రోచ్చస్వక్షేత్రస్వాంశలయందుండి బలవచ్ఛుభగ్రహమధ్యగతుఁడై యుచ్చాదిబలయుక్తమగు శుభగ్రహములతో గూడుకొనియుండిన నాభావమునకు వృద్ధిగలుగు నిటులనన్నిభావములకును జూడదగును.

భావోభావపతిశ్చ కారకఖగస్సే పాపమధ్యస్థితాః పాపైశ్శంకిభి రన్వితాశ్చ విబలా స్సౌమ్యైరయుగ్వీక్షితాః। తేషాం భాగ్యసుతాష్టధీవ్యయగతాః పాపాస్తదంశర్క్ష పాస్తద్భావే రిపునీచమూఢవిజితాశ్చేద్భావహానింవదేత్॥

ఏభావముగాని భావాధిపతిగాని కారకుఁడుగాని పాపమధ్య పాపయుక్తిగలిగి బలహీనులై సౌమ్యగ్రహదృష్టివీక్షణములులేక నీభావభావాధిపతులకు పంచమనవమవ్యయములందు పాపగ్రహములుండిన తత్తద్భావాధిపతులు శత్రునీచపరాజితులై తద్భావములందుండిన నాభావమునకు హాని గలుగును.

స్వక్షోచ్చాదిసుహృత్త్రికోణనిజతరాశ్యంశేషువర్గోత్తమే సౌమ్యైస్సాక్యకరోథపాపఖచరోప్యేవం విధత్తే శుభం। యద్భేశస్థిత భాంశపాబలయుతాశ్చేద్భావపో లాభకృద్యత్రస్వర్క్షగతో బలీ హితఖగస్సౌమ్యోపి తస్యార్థదః॥

ఏభావాధిపతిని సర్గపాపుఁడైనను స్వోచ్చక్షేత్రమిత్రకోణవర్గోత్తమములయందుండి సౌమ్యయుక్తుఁడైనశుభమును జేయును. ఏభావాధిపతియుండిన రాశ్యధిపతిగాని యంశాధిపతిగాని బలవంతులైన నాభావమునకు లాభము

గలుగును- లేక భావాధిపతి స్వక్షేత్రమందుండి బలవంతుడైయుండునైన వాడు నైసర్గికశుభుడుగాని పాపుడుగాని శుభమునే జేయును.

భాగ్యేకర్మణి తత్పతీ నివసతౌ వైకత్రవా వ్యత్యయే నాన్యోన్యస్వర్క్షగతౌ నిరీక్షితయుతౌ తౌ రాజయోగప్రదౌ। ధీజాయాధనబంధుభిశ్చ సహితే తత్తద్గృహే సంస్థితౌ సంపత్సౌఖ్యకరౌ తయోర్నిధనలాభర్క్షాధిపత్యంవినా॥

భాగ్యరాజ్యాధిపతులు భాగ్యస్థానమందైన రాజ్యమందైన నొకచోట గూడినను వీరలు వ్యత్యయముగనైనను క్రమముగనైన నీస్థానములందుండినను నితరేతరాన్యగృహములందుండినను అన్యోన్యవీక్షితులైయుండినను రాజయోగమును జేతురు. మరియును వీరలు పంచమ సప్తమ ధన వాహన స్థానములందుండిన నీస్థానాధిపతులతో గూడుకొనినను సంపత్సౌఖ్యమును జేతురు. ఈ భాగ్యరాజ్యాధిపతులష్టమలాభాధిపతులైన యోగభంగమగును.

బాలోవృద్ధఖగోస్తగశ్చ విజితా పశ్య న్నపశ్యత్యసౌ శుక్లాశుక్లదినై శ్శుభాశుభదినైః పూర్వోన్ముఖాద్యక్రమాత్। ప్రత్యగ్దృష్టియుతో దృశా సురగురుర్మందాయుతౌ శక్తిమాన్ మూఢస్థోపి భృగుశ్శనిశ్చ బలవాన్ స్స్యాన్మారిభేవా బలీ॥

గ్రహము బాలుడు వృద్ధు పరాజితుడు నస్తంగతుడునై చూచినను జూడనటుల నిష్ఫలము. గురుడు శుక్లపక్షమందు వృద్ధత్వమునొందినను కృష్ణపక్షమునందు బాలత్వమునొందినను శుభప్రదుడగును. బలవంతులగు శుక్రశనులు మూఢస్థులైనను బలహీనులు కారు. అంగారకుడు శత్రుస్థానమందుండినను బలహీనుడుకాడు.

భావానాం ఫలకారకశ్చ విముఖా నైసర్గికాచ్ఛాదయ ద్భావై రన్వితభాంశపాపవితథా తద్భావతత్కారకౌ। యద్యత్కారకరాశిపోశుభఖగస్తత్తత్ఫలధ్వంసకస్తద్వత్కారకయుక్తభావనివహం స్వల్పంఫలం కారయేత్॥

భావాధిపతి శుభుడగునపుడు బాధకసంబంధమువలన దోషుడైనప్పటికిని భావఫలమునిచ్చును. ఆభావమున కారకులును ఫలవిముఖులగుదురు- ఆభావకారకులలో నేయేకారకరాశ్యధిపతి పాపగ్రహమైన యాయాయికారకఫలధ్వంసను జేసును- అలాగుననే కారకుడున్న భావములన్నియు స్వల్పఫలమును జేసును.

పూర్ణేంద్వీజ్యశనిర్ధ్వజాస్స్వయుతభాద్విద్ర్యాదశచ్ఛాదకాదుష్టశ్చేద్ధిప

ణోపి రిప్ఫభవనే శేషాః పురచ్ఛాదకాః। దృష్ట్వా క్షేత్రిగతేనవాశనిరుజా వ న్యోర్క్షయుక్తేనవాసర్వేభావపభావకారకఖగా శక్తాః క్రమా ద్వ్యక్తదాః॥

పూర్ణచంద్రుడును, గురుడును, శని, కేతువులును, దమరున్నరాశికిద్వితీయద్వాదశరాసుల నాచ్ఛాదింతురు. గురుడు పాపుడై వ్యయమందుండినను మిగిలిన మూడుగ్రహములు ముందురాశినిమాత్రమాచ్ఛాదించెదరు. శనికుజులు క్షేత్రస్థునిచేగాని యన్యక్షేత్రస్థునిచేగాని జూడబడిరేనిబలవంతులగుదురు. సర్వభావాధిపతులుకారకులును బలవంతులైరేని జెప్పబడిన ఫలమిచ్చెదరు.

యద్యద్భావధనర్క్షసంస్థితఖగస్తచ్ఛాదకాఖ్యాస్మృతాస్తద్భ్రాతృస్థలగోపి వేధకఖగస్తద్బంధుకో బంధకః। తద్రంధ్రే ప్రతిబంధకోత్ర సహితశ్చేద్రంధ్రవృద్ధిక్షగమే యద్యద్భావధనాస్తభద్వ్యయపతిస్తన్మారకాఖ్యాక్రమాత్॥

ఏభావమునకుగాని ద్వితీయమందున్నగ్రహము ఛాదకుడని చెప్పబడును. భావమునకు తృతీయమందున్న గ్రహము వేధకుడనబడును. భావమునకు చతుర్థమందున్న గ్రహము బంధకుడనబడును. భావమున కష్టమమందున్న గ్రహము ప్రతిబంధకుడనబడును. అష్టమస్థానముయొక్క వృద్ధిక్షయములం దేభావముయొక్క ద్వితీయ సప్తమాధిపతు లష్టమమందుండిరేని మారకులని జెప్పబడుదురు.

లగ్నాద్భాగ్యపకర్మపౌ యదితథా తద్భాగ్యకర్మాధిపౌ మానాద్భాగ్యపకర్మపౌ వరసమస్వల్పాధికారాః క్రమాత్। సంబంధత్రయసంస్థితౌ యదిబలావన్యోన్యకేంద్రాశ్రితౌ లగ్నాధీశ్వర రాశినాయకయుతౌ జాతో ధనీ భూపతిః॥

లగ్నముమొదలు భాగ్యరాజ్యాధిపతులును, భాగ్యముమొదలు భాగ్యరాజ్యాధిపతులును, రాజ్యముమొదలు భాగ్యరాజ్యాధిపతులును క్రమముగా నుత్తమ మధ్యమస్వల్పాధికారములుగలవారు, వీరలు సహావస్థాన దృష్టిస్థాన సంబంధములు గలవారై పరస్పరమును కేంద్రములయందున్నవారై లగ్నరాశ్యధిపతులతో గలుసుకొనిరేని జాతకుడు ధనియును భూపతియగును.

జన్మర్క్షాగమనాడికా విఘటికా తత్తద్దశాత్తాడితా నాడ్యా షష్టిహతా యుతా విఘటికా తచ్ఛేద్యరాశిర్భవేత్। చాద్యంతాస్థితనాడికా విఘటికా విభాజితో వత్సరాశ్శేషం ద్వాదశభిర్హినైః ఖరుతుభిర్నిఘ్నంతుమాసాదికం॥

జన్మనక్షత్రముయొక్క శేషఘడియల నరువదింట గుణించి విఘటికలం

దుగలవి కృత్తికాది యిరువదియేడునక్షత్రములు తొమ్మిదింట పాల్గొనగా వచ్చిన శేషమున కొకటిమొదలు తొమ్మిదివరకు ౬ సూర్య- ౧౦ చంద్ర- ౭ కుజ- ౧౮ రాహు- ౧౬ జీవ- ౧౯ శని- ౧౭ బుధ- ౭ కేతు- ౨౦ శుక్రదశలగును. ఈరీతి వానక్షత్రదశావర్షములచేత నామొత్తమును గుణించి దాని నక్షత్రాద్యంతఘటికావిఘటికలయొక్క మొత్తముచేతను బాల్గొనగ వచ్చిన లబ్ధము వత్సరములగును- ఆశేషము పన్నెండింటగుణించి తిరుగ నక్షత్రాద్యంతముచేతనే బాల్గొనగా వచ్చినది మాసములగును- ఆశేషము దినములచేగుణించి బాల్గొనగా దినములు నీరీతినే ఘటికలచే విఘటికలచేతను గుణించి బాల్గొనగా ఘటికావిఘటికలు వచ్చును.

తత్రత్యైటదశాదశావినిహతా మాసాః పురోంశాభవే దత్యాంకం త్రిగుణం దినానిచ తధా వక్ష్యంతి చాంతర్దశాః। తద్భుక్తిస్తు దశాహతాచగస్పభిర్భక్తా దినాని క్రమాత్ ॥

ఏగ్రహముయొక్క మహాదశకంతర్దశకట్టవలెనోయామహాదశావర్షములంతర్దశావర్షములచేత గుణించ మొదటివి మాసములగును. కొసయంకెమూడింటగుణించగా దినములగును- ఆయంతర్దశామాసమును దశావర్షములచే గుణించ నాల్గింట పాలుగొనగా వచ్చిన లబ్ధము విదశాదినములగును- శేషమురువదిచే గుణించి నాల్గింటపాలుగొనగావచ్చిన లబ్ధము ఘడియలగును.

తద్వర్గైర్నిహతా దినాని ఘటికా ద్వాభ్యాం విభక్తం ఫలం నాడ్యశ్శేషమతోధషష్టినిహతం చార్ధోయుతం తద్వతు। ద్వాభ్యాం భక్తఫలం వినాడ్యరభవం సూక్ష్మదశాభుక్తయస్త్వేవం ప్రాణదశా క్రమేణ విదితా స్సిద్ధాంతవిజ్ఞానిభిః॥

విదశాఘడియలను దశావర్షములచే గుణించి రెండింట పాల్గొనగా వచ్చిన లబ్ధము సూక్ష్మదశాఘడియలగును- శేషఘడియలరువదిచే గుణించి రెంటపాల్గొనగా విఘడియలు వచ్చును- ఈరీతినే సిద్ధాంతవేత్తలచేతను ప్రాణదశను దెలసికొనదగును.

కేంద్రాధీశ్వరకోణనాయకదశా శ్చాంతర్దశాశ్శోభనా స్సామాన్యాశ్చ ధనత్రిలాభభవనాధీశగ్రహాణాం దశాః। షష్ఠాష్టవ్యయ భావనాయక దశా కష్టా భవేయుస్సదా నేతుర్లగ్నమవేక్ష్య తత్తదధిపో తత్తద్దశాభుక్తిషు॥

కేంద్రకోణాధిపతులయొక్క దశలును వారియంతర్దశలును శుభప్రద

ములు- ధనతృతీయ లాభాధిపతులయొక్క దశాంతర్దశలు మధ్యఫలములు షష్ఠాష్టమవ్యయాధిపతులయొక్క దశలు కష్టఫలములు నగునని యడిగినవారి లగ్నమునబట్టి యాయాయి దశాభుక్తులందు జెప్పవలెను.

రాజాశ్రయణ ధర్మాః.

వినాజ్ఞయా విశంతంతు ద్వార్థస్సమ్యఙ్నిరోధయేత్ । నిర్దేశకాయవిజ్ఞాప్య తేనాజ్ఞప్తః ప్రమోచయేదితి భార్గవః॥ ప్రయాణకాలేచ గృహప్రవేశే వివాహకాలేపిచ దక్షిణాంఘ్రిం। కృత్వాగ్రతశ్శత్రుపురప్రవేశే వామం నిదధ్యాచ్చరణం నృపాలఇతి బృహస్పతిః॥ ప్రవిశ్య నగరీం లంకాం కపిరాజహితంకరః। చక్రేథ పాదం సవ్యంచ శత్రూణాం సతుమూర్ధనీతి శ్రీమద్రామాయణే॥ తస్మాద్రాజద్వారప్రవేశే దక్షిణపాదమాదౌ నిధాయ గచ్ఛేత్॥

రాజాజ్ఞలేకను బ్రవేశించువాని నెవనినైన ద్వారపాలకుడు రాజద్వారప్రవేశమును జేయనివ్వరాదు- తనపైయధికారికి దెలియజేసి వాని యాజ్ఞవలన విడువదగునని భృగువచనము.

ప్రయాణకాలమందు గృహప్రవేశమందు వివాహమందును దక్షిణాంఘ్రిని ముందుంచవలెను. శత్రుపురప్రవేశమున వామపాదము నుంచవలెనని బృహస్పతి,

శ్రీఆంజనేయులవారు లంకాపురప్రవేశమందు ముందుగ వామపాదన్యాసమును జేసిరది శత్రువులశిరమందుంచుటయని శ్రీమద్రామాయణమది గావున రాజద్వారప్రవేశమందు దక్షిణపాదమునుంచి నడువవలయును.

రిక్తహస్తేన నోపేయాద్రాజానం దైవతం గురు మిత్యాది వచనప్రమాణాద్రాజదర్శనార్థం ఫలాన్యాదాయైవ గంతవ్యం॥ తత్ర గ్రాహ్యాగ్రాహ్యఫలాని వక్ష్యామః॥ తదుక్తం స్కాందే ధర్మఖండే॥ ఉపాయనాని సంగృహ్య జంబీరాదిపురస్సరం। జంబీరాత్కార్యసిద్ధిస్స్యాన్నారికేళాత్ఫలాధికం। నిషిద్ధం కార్యనాశాయ పుష్పక్రముకజాలకాః। ఊర్వారుకంచ ఖర్జూరం తిందుకం కదళీం త్యజేదితి॥

రాజును, దైవతమును, గురువును రిక్తహస్తముతో జూడబోగూడదు- గావున రాజదర్శనార్థము ఫలములను బట్టుకొని వెళ్లవలయునీవిషయమై గ్రాహ్యాగ్రాహ్యఫలములను జెప్పుచున్నారము.

కానుకగా నిమ్మపండ్లుమొదలగునవి స్వీకరించవలయు నందు నిమ్మపం

ధు కార్యసిద్ధికరము. కొబ్బరిపండధికఫలప్రదము. వెలగపండు కార్యనాశము. పుష్పములు, పోకపండు, మొగ్గలు, దోసపండు, ఖర్జూరపుకాయలు, తుమ్మికపండు, అనటిపండు వీటినిత్యజించవలయునని స్కాందమందగు ధర్మఖండము.

తత్ర క్రుద్ధం రాజానంవా రాజతోషణార్థం తదాజ్ఞయా వివాదేకృతే ప్రత్యర్థినంవా శాంతియుక్తం కర్తు మాపస్తంబోక్త జపవిధిం వక్ష్యామః॥

సంవాదదేశంగత్వా ప్రత్యర్థినం పశ్యన్నుత్తరాంజపేత్॥ మంత్రః॥ తే వాచమాస్యాద్దద ఆమనస్యాగ్ హృదయాదధి యత్రయత్ర తే వాఙ్నిహితా తాం తతఆదధే॥ అస్యార్థః॥ తేవాచం ఆస్యాత్। అసావిత్యనేన ఛాందసో లింగవ్యత్యయః। యద్వా తే వాచ ఆస్యం బధ్నాదితి। ఆమనస్యాం మనసిభవాం మనస్యాం మనసి వివక్షితాం ఆదధే। హృదయాదధి హృదయోపరియావాక్ సా దధే। అన్యత్రాపి యత్రయత్ర తే వాఙ్నిహితస్తతస్తస్మాత్త్వదీయాంవాచం ఆదధే అపిదధామీత్యర్థః। ఇహచ సంబుద్ధ్యా నామనిర్దేశః ప్రత్యర్థినఏవ॥ క్రుద్ధముత్తరాభ్యామభిమంత్రయేత విక్రోధో భవతి యది క్రుద్ధప్రత్యర్థీవా వ్యవహారద్రష్టాతునతోక్రోధశాంతించాసావిచ్ఛతి తదాఉత్తరాభ్యామభిమంత్రయేత్॥ మంత్రః॥ యాతఏషారరాట్యాతనూర్మన్యోర్మృధ్రస్యనాశనీ। తాందేవాబ్రహ్మచారిణో వినయంతు సుమేధసః॥ ౧ ॥ యత్తఏతన్ముఖేమతంరరాటముదివవిధ్యతి వితేక్రోధన్నయామసి గర్భమశ్వతర్యాఇవ॥ ౨ ॥ ఏతయోరర్థః॥ యాతఇతి॥ తేయాఏషారరాట్యా లలాటే భ్రూమన్యోస్తనోః క్రోధవేషః। భ్రుకుటిః వక్రత్వాదిః ఆతామ్రనేత్రత్వాదిః కపటగర్వత్వాది ర్మృధ్రస్య మృదునామైతతు తవ ప్రధానభూతం యన్మృదుత్వం తస్యనాశనీ। క్రుద్ధోహి మృదుత్వం జహాతి తాం మన్యోస్తనూందేవా బ్రహ్మచారిణః బ్రహ్మణి నేత్రేచ ప్రతిపాద్యంతే। దేవాః అపనయంతు। సుమేధసః సుప్రజ్ఞాః తథాచ కథంకారమేతేషాం యదత్ర తే వపుషి ముఖం అంతరే లలాటమధ్యే ఉద్విధ్యతివా క్రుద్ధం యద్భ్రూం లలాటే నాడీనాంచ స్ఫురణం తదభిప్రాయమేతత్ యచ్ఛబ్దశ్రుతేస్తచ్ఛబ్దాధ్యాహారః। తం తేక్రోధం వినయామసి వినాశయామః। గర్భమశ్వతర్యాఇవ అశ్వతరీణాం గర్భగ్రహణం మరణహేతుః తతో వినేతవ్యఇత్యుపమానాదరః। ఏవంకృతే విక్రోధో భవతి। ఇత్యేతాభ్యాం క్రుద్ధమితరంవాభిమంత్రయేత అనేనచాభిమంత్రణేనక్రుద్ధో విక్రోధో భవతి। ఫలవిధిశ్చాయం నార్థవాదమాత్రం సూత్రకారేణ బద్ధత్వాత్॥

కోపయుక్తుడగు రాజునైన, రాజసంతోషార్థమై వారియాజ్ఞచే వివా

దయగుచుండ ప్రత్యర్థియైన శాంతియుక్తునిగా జేయుకొఱకు ఆపస్తంబోక్తము గు జపవిధిని వ్రాయుచున్నాము.

సంవాదస్థలమునకు వెళ్లి ప్రతిపక్షిని జూచుచు తేవాచ మసుమంత్రము ను జపించవలయును. ప్రతిపక్షి కోపయుక్తుడైన యాతఏష యనునదియు, యత్ర ఏతస్మ్ఖేయనునదియు నభిమంత్రించిన క్రుద్ధులు విరోధులగుదురు.

ఈమంత్రములు ఫలవిధాయకములు గాని యర్థవాదమాత్రములు గావు. అటులగుటనే సూత్రకారునిచే నిర్ణయించబడెను.

యత్నేనోపచరేన్నిత్యం నాహమస్మీతి చింతయేత్। సమర్థయంశ్చ తత్పక్షం సాధుభాషేత భాషితమితి భార్గవః॥ ప్రవిశ్య సానురాగస్య చిత్తంచిత్తజ్ఞసమ్మతః। సమర్థయంశ్చ తత్పక్షం సాధుభాషేత భాషితం । తన్నియోగేనవా బ్రూయాదర్థం సుపరినిశ్చితం। సుఖప్రబంధగోష్ఠీషు వాదేవావాదినాం మతం॥ విజానన్నపి మేధావీ భర్తుః క్షిప్తోత్తరం వచః । ప్రవీణోపిహి మేధావీ వర్జయేదభిమానితామితి కామందకే ॥ అపమన్మార్గగమనే కార్యకాలాత్యయేషుచ। అపృష్టోపిహి తాన్వేషీ బ్రూయాత్కల్యాణభాషితం । ప్రియం తథ్యంచ పథ్యంచ వదేద్ధర్మార్థకం వచః। సమానవార్త్తయాచాపి తద్ధితం ప్రార్థయేత్సదేతి భార్గవః॥ దాక్షిణ్యయుక్తమశఠం సత్యం జనమనోహరం । అల్పాక్షరమనేకార్థం వాక్యం బ్రూహి మహామతఇతి బ్రహ్మోత్తరఖండే॥ సత్యం బ్రూయాత్ప్రియంబ్రూయాన్నబ్రూయాత్సత్యమప్రియం । ప్రియంచ నానృతంబ్రూయాదేషధర్మస్సనాతనః॥ వాచ్యర్థానియతాస్సర్వే వాఙ్మూలావాగ్వినిసృతాః॥ తాంతుయస్తేనయేద్వాచం ససర్వస్తేయకృన్నరఇతి మనుః॥ నముఖ నేత్రయోర్వాపి లలాటేచ భ్రువోస్తథా। అన్యేష్వపిచగాత్రేషు దోషస్సంవిదితః క్వచిత్॥ అవిస్తరమసందిగ్ధ మవిలంబిత మద్రుతం । ఉరస్థం కంఠగం వాక్యం వర్తతే మధ్యమే స్వరే॥ సంస్కారక్రమసంపన్నా మద్రుతా మవిలంబితాం। ఉచ్చారయతి కళ్యాణీం వాచం హృదయహారిణీం। అనయాచిత్రయా వాచా త్రిస్థానవ్యంజనస్థయా। కస్యనారాధ్యతే చిత్తముద్యతాసేరరేరపీతి శ్రీమద్రామాయణే శ్రీరామచంద్రేణాజ్ఞాపితం॥ నశిరః కంపయేద్గాత్రం భ్రువౌచాప్యక్షిణీతథా। తైలపూర్ణమివాత్మానం తత్ర ద్వర్ణే ప్రయోజయేత్॥ శంకితం భీతముద్ఘుష్ట మవ్యక్త మనునాసికం। కాకుస్వరం శీర్షగతం తథాస్థానవివర్జితం। విస్వరం విరసంచైవ విశ్లిష్టం విషమాన్వితం। వ్యాకులం తాలుభిన్నంచ పాఠదోషాశ్చతుర్దశ॥ మాధుర్యమక్షరవ్యక్తిః పదచ్ఛేదస్తథాత్వరా। ధైర్యం

లయసమత్వంచ షడేతే పాఠకాగుణాఇతి శిక్షాయాం॥ ప్రవృత్తవాక్చిత్రకథః ఊహావాన్ప్రతిభానవాన్। ఆశుగ్రంథస్య వక్తాచ సవై పండితఉచ్యతే॥ అస్యార్థః॥ ప్రవృత్తవాక్। అకుంఠితవచనః। చిత్రకథో లోకకథాభిజ్ఞః। ఊహా తర్కః। ప్రతిభానం తత్కాలస్ఫూర్తిః॥ వాక్సంయమోహి నృపతే సుదుష్కరతమోమతః। అర్థవచ్చ విచిత్రంచ నశక్యం బహుభాషితుం॥ అభ్యావహతి కల్యాణం వివిధం వాక్సుభాషితా। సైవదుర్భాషితా రాజన్ననర్థాయోపపద్యతే। రోహతే సాయకైర్విద్ధం వనం పరశునాహతం। వాచాదురుక్తం బీభత్సం నసంరోహతి వాక్క్షతం॥ కర్ణినాళీకనారాచాన్నిర్హరంతి శరీరతః। వాక్శల్యస్తు ననిర్హర్తుం శక్యో హృదిశయోహిసః॥ వాక్సాయకా వదనాన్నిష్పతంతి యైరాహతశ్శోచతి రాత్ర్యహాని। పరస్యనామర్మసు తేపతంతి తాన్పండితో నావసృజేత్పరేభ్యః॥ నసాసభాయత్రనసంతివృద్ధా నతేవృద్ధా యేనవదంతిధర్మం। నాసౌధర్మో యత్ర నసత్యమస్తి నతత్సత్యం యచ్ఛలేనాభ్యుపేతం॥ సువర్ణపుష్పాం పృథివీం చిన్వంతి పురుషాస్త్రయః। శూరశ్చ కృతవిద్యశ్చ యశ్చజానాతి సేవితుం॥ అవ్యాహృతం వ్యాహృతాచ్ఛ్రేయ ఆహు స్సత్యంవదేద్వ్యాహృతం తద్ద్వితీయం। ప్రియంవదేద్వ్యాహృతం తత్తృతీయం ధర్మ్యంవదేద్వ్యాహృతం తచ్చతుర్థమితి శ్రీమహాభారతే॥ అస్యార్థః॥ అవ్యాహృతం మౌనం తతోపి శ్రేయః। సత్య వచనం సత్యమపి ప్రియంచేత్ తతోపి శ్రేయః తతోపి ధర్మావిరోధించేత్ శ్రేష్ఠమిత్యర్థః॥ హిరణ్యభూమిలాభేభ్యో మిత్రలబ్ధిర్వరాయతః। అతోయతేత తత్ప్రాప్త్యై రక్షేత్సత్యం సమాహితఇతి యాజ్ఞవల్క్యః॥ సత్యవచనాన్మిత్రలబ్ధిరితి వశిష్ఠః॥ అసత్యాస్సత్యసంకాశాస్సత్యాశ్చాసత్యసంనిభాః। దృశ్యంతే భ్రాంతిజనకాస్తస్మాద్యుక్తం పరీక్షణమితి నారదః॥ సత్యంచ అప్రాణిహింసాకరమేవ ప్రాణిహింసాకరం సత్యమప్యసత్యప్రాయమేవ ధారణాద్ధర్మమిత్యాహుస్సత్యం ధారయతే ప్రజాఇతి విశేషస్మరణాత్ అపిచ॥ ఓమితి॥ సత్యంనేత్యనృతం తదేతత్పుష్పం ఫలంవాచో యత్సత్యం సహీశ్వరో కళ్యాణకీర్తిర్భవితా ఇతిశ్రుతిః॥ తిష్ఠేతిరాజా చుక్రోశ యాహియాహీతి రాఘవః। సుమంత్రస్య బభూవాత్మా చక్రయోరివచాంతరా॥ నాశ్రౌషమితి రాజానముపాలబ్ధోపి వక్ష్యసి। చిరందుఃఖస్య పాపిష్ఠ మితిరామస్తమబ్రవీదితి శ్రీమద్రామాయణే॥ అస్యార్థః॥ పునరాగమనానంతరం రాజా కిమర్థం మద్వాక్యేన స్థితోసీతి నిందితోపి నాశ్రౌషం తద్వచనమితి వక్ష్యసి కిమర్థమేవ మసత్యవచనం। తత్రాహ। చిరమితి దుఃఖస్య ఇదానీమనుభూయమానదుఃఖస్య చిరం విళంబః పాపిష్ఠం అతిదుస్సహమితి। ప్రాణినాముపకారాయ యథైవేహ

పరత్రచ। కర్మణామనసావాచా తదేవ మతిమాన్వదేదితి విష్ణుధర్మే॥ ననర్మ యుక్తమనృతంవదంతి నస్త్రీషురాజన్నవివాహకాలె। నగుర్వర్థే నాత్మనో జీవితార్థే పంచాన్ఋతాన్యాహురపాతకానీత్యుక్తం తస్మాదేవ శ్రీమహాభారతే॥ అలమతిప్రసంగేన వాగనుశాసనార్థేన॥

యత్నముచే నిత్యమును రాజును సేవించవలయును. తనకది నిత్యము గాదని తలంచవలెను. రాజవలంబించు పక్షమునే తానును స్థాపనము జేయదగును. రాజు పలికిన పలుకును బాగున్నదనవలెనని భార్గవులు.

రాజసన్నిధిని బ్రవేశించి యనురాగయుక్తులగు వారిచిత్తమును దెలసి వారికి సమ్మతుడై వారివాక్యమును స్తుతిజేయుచు వారి యాజ్ఞచేతనైన లేక వారిపలుకునకు సమత్తరముగానైన నిశ్చితార్థమగు వాక్యమును బలుకదగును.

సుఖార్థమగు ప్రబంధగోష్ఠులయందైనను వాదమందైనను వాదిమతమును దెలసి తెలసినవాడైనను ప్రభువుచే నాక్షేపించబడి బుద్ధిమంతుడగు వాడుత్తరమిచ్చుటకు బ్రవీణుడైన నభిమానమును విడచి యాప్రభువునకు బ్రతికూలముగ బలుకదగదని కామందకము.

ఆపదవచ్చునపుడును రాజు చోరుచేమార్గమును దప్పునపుడును జేయదగినపనికి సమయమతిక్రమించునపుడు రాజుహితమును గోరినవాడు తన్నడుగకుండినను శుభకరమగు వాక్యమును బలుకదగును.

వినవిష్టమగునట్టియు, సత్యమగునట్టియు, ముందుపయోగమగునట్టియు ధర్మార్థములను సమకూర్చు వాక్యమునే పలుకవలెను. సామాన్యమగు వార్తచేతనైనను రాజహితమును గోరవలసినదని భార్గవులు.

దయాయుక్తము, నబాధకము, సత్యము, జనమనోహర మల్పాక్షరములు గలిగి యనేకార్థములు గలదియునగు వాక్యమును బుద్ధిమంతులు వలుకవలెనని బ్రహ్మోత్తరఖండము.

సత్యమునుబలుకవలె నది ప్రాణిహితమై యుండవలెను. సత్యమైనను ప్రాణిహితముగానిది వలుకరాదు. ప్రియమైన నసత్యమును బలుకరాదనియు నిది ప్రాచీనధర్మమనియు మనువు.

ముఖమందు, నేత్రములందు, ఫాలమందు, కనుబొమలందితరావయవములయందును మాటలాడునపుడును వికృతిని గనుబరచకూడదు.

సందిగ్ధముగాకుండ సంక్షేపముగ నాలస్యములేకను త్వరలేకను హ్ర

దయమును కంఠమును బొందిన వాక్యమును మధ్యమస్వరమున బలుకవలెను.

వ్యాకరణయుక్తముగ త్వరయు నాలస్యము లేక మంగళప్రదమై మనోరంజనము నేర్పడి హృదయకంఠవాక్కులయందు బలుకదగిన చిత్రమగు వాక్యముచేతను తల్వార్చే నరకవచ్చినవాని చిత్తమైన హస్తను గాకుండ గాపాడని శ్రీరామచంద్రవాక్యము.

శిరమును శరీరము కనుబొమలను నేత్రములు కదలింపజేయకుండగా, జ లపూర్ణమగు ఘటమువలె తొణుకులేక నణకువచే శరీరమునుంచి యాయాయర్థములు బ్రయోగించి మాటలాడదగును.

శంకను బొందుచు భీతినొందుచు కేకలు పెట్టుచు స్ఫుటముగాకుండ ముక్కుతో మాట్లాడుట కాకోక్తి శీర్షగతముగ స్థానమును దప్పించి యుచ్చారణము చేయడము స్వరహీనముగ రసములేక ద్విత్వములు విడదీసియు విడదీయదగినవి సంయుక్తము జేసియును విషమముగను బలుకుట తాలువులను గదల్పుట యివి పదునాలుగు వచనదోషములు.

మధురముగ నక్షరముల స్పష్టముగను పదవిభాగమొనర్చి త్వర లేక ధనతాల లయననుసరించి బలుకదగునవి యారుగుణములు.

మొరవబోవని వాక్యముగలవాడు లోకకథలను తెలిసినవాడు ఊహయు తత్కాలస్ఫూర్తియును గలవాడును గ్రంథముయొక్క శీఘ్రప్రవృత్తియును బండితుడనబడును.

వాఙ్నియమమతిదుష్కరము. విచిత్రమును బ్రయోజనకారియునగు వాక్యమును విశేషముగ బలుకుట కష్టము. అలంకృతమైన బహువిధమగు వాక్యము మంగళమొనర్చును. దుష్టమగు వాక్యమనర్థము నొందించును. బాణక్షతము కూడిపోవును, గొడ్డలిచే గొట్టబడిన వనము దిరుగ నభివృద్ధమగును- భయంకరమగు దుష్టోక్తులచేనగు క్షతము మానక మానవంతుని మనంబున కతిదుఃఖమునర్చును.

దేహముపైని నాటిన చిల్లకోలలను దీయవచ్చును- దుర్వాక్యరూపమగు ములుకులు గుండెను నాటుటచే దీసివేయవల్ల లేదు.

ముఖమునుంచిబయలువెడలి పరులమర్మములందునాటి వేటిచేత కొట్టబడి రాత్రిబగలును దుఃఖింపుదురో అట్టివాగ్బాణములను లౌకికవైదికజ్ఞానము గలవాడు పరులకొరకు బలుకరాదు.

వృద్ధులు లేకయుండిన నది సభగాదు. ధర్మమును బలుకనివారు వృద్ధులుగారు. సత్యము లేనిది ధర్మము గాదు. ప్రమాదయుక్తము కపటసహితము.

శూరుడు విద్యగలవాడు సేవాధర్మము దెలిసినవాడు నీమువ్వురును సువర్ణపుష్పములుగలదానినిగాను పృథివిని వెతుకుదురు.

మొదటిది- పలుకుటకంటె మౌనము శ్రేయము. రెండవది- సత్యము బలుకుట శ్రేష్ఠము. మూడవది- సత్యమును ప్రాణిహితముగ బలుకుట శ్రేయము. నాల్గవది- ప్రాణిహితమైన ధర్మమునే బాధకముగ యుండబలుకుట పరమశ్రేయమని శ్రీమహాభారతము.

హిరణ్యలాభ ధనలాభములకంటె మిత్రలాభమధికమనియు నది సత్యవచనముచే లభించుననియును యాజ్ఞవల్క్యులు. సత్యవచనముచే మిత్రలాభమగునని వశిష్ఠ.

కొన్నియసత్యములు సత్యప్రాయములై సత్యములసత్యములై భ్రాంతిజేయుచు గనపడును గాన బరీక్షించుట యుక్తమని నారదులు.

ప్రాణిహింసాకరమగునది సత్యము. ప్రాణిహింసకము సత్యమసత్యప్రాయమగును. ప్రజలను ధరించునదియైనందున ధర్మమనియు సత్యము ప్రజలను ధరించుననియు విశేషస్మృతులు గలవు.

సత్యమాడుచో నసత్యము బోవునపుడు నూరాడిన దోషము లేదేమియనిన- ఆత్మవృక్షమువంటిది దానిమూలమును జెప్పిన సత్యమూలములగు పుష్పఫలములు జెడును. అసత్యమాడినయెడ మూలము చెడిపోవును. రక్షించినఫలపుష్పములు గలిగి వృక్షము వర్ధిల్లును- దానువృద్ధి బొందినకీర్తియుగలదు. సత్యరక్షణమునగునని బహ్వృచశ్రుతి తాత్పర్యము- ఇంతియే కాదు- రథమును నిలుపుమని దశరథులు. వెళ్లు వెళ్లుమని రామచంద్రులాజ్ఞనిచ్చుటచే సుమంత్రుని యొక్క మనంబు చక్రమధ్యమునలె చంక్రమణమొనర్చదాయెను. అట్టిసమయమున శ్రీరామచంద్రులనిరి- నీవు తిరుగవచ్చిన తరువాత దశరథులు మావాక్యప్రకారము నడువలేదని రేని దమవాక్యము వినబడలేదని జెప్పవచ్చును గాన రథము బోనిమ్ము- ఎందుకిటులబద్ధమాడుమని బోధించుటయనిన యిపుడనుభవించు దుఃఖమునకు తడవుగ రథము నిలుపుట యతిదుస్సహమనిరి. శ్రీమదయోధ్యకాండమును జూడుడు.

ప్రాణులకుపకారముకొరకు మనోవాక్కాయకర్మలచే నిసాపంముల

కనుకూలించు వాక్యమును మతిగలవాడు బలుకుమని శ్రీవిష్ణుపురాణము.

హాస్యముకొరకు, స్త్రీరత్నమునకు, వివాహమొనర్చుటకు, గురుహితార్థము, తనజీవికకు హానికలుగునపుడు నీమైదుకాలముల నసృతమాడినను దోషముకలుగదని శ్రీమహాభారతమునందనుటకిది యొకకారణము.

వాఙ్మయమబోధకార్థమైవిశేషమునీపై జెప్పుటకుబనిలేదనిచాలించితిమి.

ననర్మసచివైస్సార్థం కించిదప్యప్రియంవదేత్। తేహిమర్మాణ్యభిఘ్నంతి ప్రహాసేనేవ సంసది॥ నైషాంచారేషు కుర్వీత మైత్రీం ప్రాజ్ఞఃకదాచన। అంతఃపురచరాయేచ ద్వేష్టియానహితాశ్చయే। విదితేచాస్యకుర్వీత కార్యాణి సులఘూన్యపి। ఏవంవిచరతా రాజ్ఞి నక్షతిర్జాయతే క్వచిత్॥ గచ్ఛన్నపి పరాంభూమి మపృష్టో హ్యనియోజితః। జాత్యంధఇవ మన్యేత మర్యాదా మనుచింతయన్। నహిపుత్రం ననప్తారం నభ్రాతరమరిందమాః। సమతిక్రాంతమర్యాదం పూజయంతినరాధిపాః। యత్నాచ్చోపచరేదేనమగ్నివద్దేవవత్విహ। అనృతేచోపచీర్ణోహి హన్యాదేవ నసంశయః। యద్యద్భర్తానుయుంజీత తత్తదేవానువర్తయేత్। ప్రమాదమవలేపంచ కోపంచపరివర్జయేత్। సమర్థనాసు సర్వాసు హితంచ ప్రియమేవచ। సంవర్ణయేత్తదేవాస్య ప్రియాదపి హితం వదేత్॥ అనుకూలోభవేచ్చాస్య సర్వార్థేషు కథాసుచ। అప్రియంచాహితం యత్స్యాత్తదస్మైనానువర్ణయేత్। నాహమస్యప్రియోస్మీతి మత్వాసేవేతపండితః। అప్రమత్తశ్చ సతతం హితంకుర్యాత్ప్రియంచయత్। నాస్యానిష్టాని సేవేత నాహితైస్సహసంవిశేత్। స్వస్థానాన్నవికంపేత సరాజవసతిం వసేత్। అసూయంతిహి రాజానో నరాననృతవాదినః। తథైవ చావమన్యంతే నరాన్పండితమానినః। శూరోస్మీతి నదృప్తస్స్యాద్బుద్ధిమానితివాపునః। ప్రియమేవాచరన్ప్రాజ్ఞః ప్రియోభవతి భోగవాన్। ఐశ్వర్యంప్రాప్య దుష్ప్రాప్యం ప్రియం ప్రాప్యచ రాజతః। అప్రమత్తోభవేత్ప్రాజ్ఞః ప్రియేషుచ హితేషుచ। నచోష్ఠౌ నభుజౌ జానూ నచవాక్యం సమాక్షిపేత్। సదావాతంచ వాతంచ ష్ఠీవనంవాచరేచ్ఛనైః। హాస్యవస్తుషు చాప్యస్య వర్తమానేషు కేషుచిత్। నాతిగాఢం ప్రహృష్యేత నచాప్యున్మత్తవద్ధసేత్। నచాతిధైర్యేణచరేద్గురుతాంహి వ్రజేత్తతః। స్మితంతు మృదుపూర్వేణ దర్శయేదప్రమాదజం। లాభేన దర్శనేష్టస్య నవ్యథేద్వ్యవమానితః। అసమ్మూఢస్య యోనిత్యం స రాజవసతిం వసేత్। రాజానం రాజపుత్రంవా సంవర్ణయతి యస్సదా। అమాత్యః పండితో భూత్వా సచిరం తిష్ఠతే ప్రియః। ప్రగృహీతశ్చ యోమాత్యో నిగృహీతశ్చ

కారణైః। సనిర్వదతి రాజానం లభతే సంపదం పునః। ప్రత్యక్షంచ పరోక్షం
చ గుణవాదీ విచక్షణః। ఉపజీవీ భవేద్రాజ్ఞో విషయేయోపివాభవేత్ । యో
త్రైగృహేభ్యః ప్రవసన్ ప్రియాణాం నానుసంస్మరేత్। దుఃఖేన సుఖమన్విచ్ఛే
త్సరాజవసతిం వసేదితి ధౌమ్యః॥ రాజ్యసంబంధినః పూజ్యా స్సహ్యాదశ్చ
యథార్హతః। నృపాహూతస్తురంగచ్ఛేత్త్యక్త్వా కార్యశతంమహత్॥ వితా
యాపి నవక్తవ్యం రాజకృత్యం సుమంత్రితమితి భార్గవః॥ యద్యల్ప్యచైర్విజా
నీయాస్సిచైస్తదపి కీర్తయేత్। కర్మణా తస్య వైశిష్ట్యం కథయే ద్వినయాన్వి
తః। పరార్థం దేశకాలజ్ఞో దేశేకాలేచ సాధయేత్ । స్వార్థంచ స్వార్థకుశలః
కుశలేనార్థకారిణా। వేషభాషానుకరణం నకుర్యాత్పృథివీపతేః। సంపన్నోపి
నమేధావీ స్పర్థేత్తదనుతద్గుణైః । రాగోపరాగౌ జానీయాద్భర్తుః కుశలకర్మ
కృత్। ఇంగితాకారలింగాభ్యాం ఇంగితాకారతత్వవిత్। దృష్ట్వాప్రసన్నో భ
వతి వాక్యం గృహ్ణాతిచాదరాత్। దిశత్యాసనమభ్యాసే కుశలం పరిపృచ్ఛతి।వి
విక్తదర్శనస్థానే రహస్యేచ నశంకతే। తదర్థాం తత్కృతాంచోచ్చైరాకర్ణ
యతి సత్కథాం। శ్లాఘ్యతే శ్లాఘనీయేషు శ్లాఘ్యమానంచ నందతి। కథాం
తరేషు స్మరతి పృష్టోపృష్టః కీర్త్యతే గుణాన్। సహతే పథ్యముక్తస్స న్ననిందా
మనుమన్యతే। కరోతివాక్యం తద్రక్తః తద్వచో బహుమన్యతే। వృద్ధౌప్రసన్నో
భవతి వ్యసనే పరితప్యతే। రక్తస్యవా గుణాః ప్రోక్తా భృత్యేషు పృథివీపతేః।
ఉపకారేషుమాధ్యస్థ్యం దర్శయత్యద్భుతేష్వపి। తత్కృతంకర్మచాన్యేన కృత
మిత్యభిభాషతే। విపక్షముత్థాపయతి వినాశంచాప్యుపేక్షతే। కార్యేసంవర్ధయ
త్యాశాం ఫలేచ కురుతేన్యథా। యద్వాక్యంమధురంకించిత్తదప్యర్థేన నిష్ఠురం।
ఆచరత్యాత్మశంసాసు పరివాదంచ కేవలం। కోపోపి నసకోపాభః ప్రసాదో
పిహినిష్ఫలః । హసత్యకస్మాత్త్యజతి రూక్షంచ సముదీక్షతే। విజ్ఞాప్యమానో
వృత్త్యర్థం సహసోత్థాయగచ్ఛతి। ఆఘట్టయతి కర్మాణి శుచి ర్నబహుమన్య
తే।ఆపాదయతిమర్మాణిగుణాన్నబహుమన్యతే। సంభావయతి దోషేణ వృత్తి
చ్ఛేదం కరోతిచ। సాధూక్తమపి యద్వాక్యం సమర్థయతిచాన్యథా। అపర్వణి
కథాభంగం కరోతి విరసీభవన్। ఉపాస్యమానశ్శయనే సుప్తలక్షేణ తిష్ఠతి।
యత్నేనారాధ్యమానోపి సుప్తవచ్చ విచేష్టతే। ఇత్యాదిచానురక్తస్య విరక్త
స్యచ లక్షణాః॥

రాజుయొక్క రహస్యమంత్రులతో నేమియు నప్రియములు పలుకతగ
దటుల బల్కిన వారలునవ్వుడు నై సభలయందు మర్మములనుగొట్టుచున్నారు.

ప్రాజ్ఞుడగువాడెన్నఁడును రాజభార్యలతో మైత్రిని జేయరాదు. మరియు నంతఃపురచరులతో మైత్రియును ద్వేషమునుగూడ జేయరాదు. రాజు ద్వేషించినవానితో రాజుపైని ద్వేషముగ నున్నవానితో మైత్రి జేయతగదు. మిక్కిలి స్వల్పమగు గార్యమైనను రాజనుజ్ఞ నొందకనే జేయరాదిట్లు చరించినవాని కెన్నఁడును హాని గలుగదు.

ఉత్కృష్టస్థానమునకు వెళ్లినవాడైనను రాజు ప్రశ్న జేయక నియమించకయుండినపుడు మర్యాద నాలోచించి పుట్టుగ్రుడ్డివానివలె తన్ను దలంచుకొనవలెను.

శత్రునాశకుడగు రాజు మర్యాదనతిక్రమించి తన పుత్రపౌత్రభ్రాతలైనను గౌరవమొనర్చరు గాన యత్నముచే నగ్నివలె దేవునివలె నుపాసన జేయదగును. అనృతముచేతను వృద్ధినొందినవానిని నిస్సంశయముగ గొట్టదగును.

ప్రభువేకార్యమందు దన్ను నియోగించునో ఆకార్యమందనువర్తించవలెను. ప్రమాదము గర్వము కోపమును విడువదగును.

రాజు సమర్థించు సకలకార్యములందును ప్రియమును హితమును వర్ణించదగును. అదియే రాజునకత్యంతప్రియమగుచున్నది. సకలప్రయోజనములందును రాజునకనుకూలుడగును. రాజుకొరకహితము నప్రియమునగునది వర్ణించకూడదు.

రాజునకు నేను ప్రియుడనుగానని సర్వదా తలంచుచు సేవించవలెను గాని వారియనుగ్రహమున్నదని ప్రమత్తుడైయుండరాదు. రాజునకేదిప్రియము హితమునగునది యాచరించదగును. రాజునకనిష్టమును సేవించరాదతనిశత్రువులతో గలసికొనకూడదు. తనస్థానమునుంచి చెలించగూడదిటులాచరించు నేర్పరి రాజునాశ్రయించవలెను.

అనృతవాదులనుగూర్చి రాజులసూయతపడుదురు. పండితాభిమానముగల మనుజులనుగూడ నవమానింతురు. శూరుడననిగాని బుద్ధిమంతుడననిగాని గర్వించగూడదు. రాజునకు ప్రియమాచరించుచు యతనికి ప్రియుడై భోగముల ననుభవించును.

పొందశక్యముగాని యైశ్వర్యమునొంది రాజునకు ప్రియుడై యతని ప్రియమందును హితమందును నప్రమత్తుడై యుండవలెను.

పెదవెలను, భుజములను, పిక్కలను, వాక్యమును చెలింపజేయరాదు.

ఉమియు నధోవాతమును వృథావాక్యమును సభయందాచరించరాదు. దేహ ప్రతిబంధముచే నాచరించవలసివచ్చినపైకివచ్చి మెల్ల మెల్లనయాచరించవలెను.

హాస్యవస్తుదర్శనాదికమందునుగూడ వెఱ్ఱివానివలె నధికధ్వనితో నవ్వరాదు. విశేషధైర్యముతో సంచరించరాదటులుండిన గౌరవమొందును. ప్రమాదమును బుట్టించని మృదువగు మందహాసమును హాస్యవస్త్వాదిదర్శనమున గనపరచవలెను.

లాభమందున సంతుష్టియు నవమానమున వ్యథయును గనపరచక మూఢుడుగాక యెవడుండునో వాడు రాజాశ్రయుడు గావలె. రాజునుగాని రాజపుత్రునిగాని సర్వదా వర్ణనజేయువాడు మంత్రియు పండితుడునై చిరకాలము ప్రియుడై యుండును.

మంత్రి తనను పరిగ్రహించినను నిగ్రహించినను నిందింపక రాజహితమును గోరుచుండిన దిరుగ సంపద నొందును. ప్రత్యక్షపరోక్షములందు రాజగుణములను నేర్పరయై స్తుతియొనర్చిన నేర్పుండతనిచే బోషింపబడును.

ఎవడు దనగృహమును విడచి దననారిని దలచక కష్టపడుచు సుఖేచ్ఛగలవాడగునో వాడు రాజాశ్రయుడు గావలెనసభామ్యుడు. రాజుయొక్క స్నేహితులు నౌకరులు మొదలగువారిని వారివారిదర్జానుసరించి గౌరవమును జేయదగును. రాజాజ్ఞ కాబడునపుడు నూరుగొప్పప్రయోజనములుండినను విడచి శీఘ్రముగ వెళ్లదగును.

చక్కగ నాలోచించి నిశ్చయించిన రాజకృత్యమును దనమిత్రులతోనైనను బల్కరాదని భార్గవులు. తానధికజ్ఞానముగలవాడైనను వినయముచే స్వల్పజ్ఞుడనని మనవినిజేసి తనదెలివిని దానొనర్చు ప్రయోజనమందే కనపరచవలెను.

దేశకాలములనుదెలసి పరులకార్యములను సాధించునట్టుడు కుశలుడై మంచిసమయమందు మనవినిజేయవలెను. తనకార్యమును మిక్కిలి కుశలుడగు రాజవల్లభునిచే నెరవేర్చుకొనవలయును.

తానెంతసంపన్నుడైనను రాజునను సరించిన వేషమును భాష నవలంబింపకూడదు. బుద్ధిమంతుడైనవాడు రాజగుణములతో స్పర్ధను దానుజేయదగదు.

కుశలములగు బనులుసేయుచు రాజుయొక్క రాగమును విరాగము

నింగితాకారచిహ్నాలచే దెలియుచుండవలెను. భృత్యులయందనురక్తులగు ప్రభువులాభృత్యులను జూచి ప్రసన్నులగుదు రతనిపలుకు నాదరముచే గ్రహింతురు. సమీపమందునగూర్చుండ నాజ్ఞాపింతురు. కుశలమునడుగుదురు. వివిక్తస్థలమందును రహస్యములందున నాభృత్యుదుండుటకు శంకించరు. వాడు జేయుపనులను వాని గార్యములను నందరువినుచుండ స్వయముగ కొనియాడుదురు. అన్యులు గొనియాడిన యామోదింతురు. కథాంతరములందతని స్మరించుదురు. తత్కాలమందప్రియమైనను పథ్యమగువాక్యమును సహింపుదురు. వానిని నిందించిన యంగీకరించరు. వానియందనురక్తులుగావున వాడుజెప్పిన మాటను జేసి బహూకరింతురు. వానికి వృద్ధిగలిగిన సంతుష్టులగుదురు. కష్టముగలిగిన బరితపించుదురు. ఇట్లింగితాకారములచే రాజదయను దెలియవలెను.

విరక్తులగుప్రభువులగుణములు. భృత్యులద్భుతములగు నుపకారములు జేసినపుడును మాధ్యస్థ్యము గనబరచెదరు. వానిచే జేయబడు కార్యమన్యుడు జేసినట్లు బలుకుదురు. శతృత్వమును బ్రకటింతురు. వానికి వినాశమైన నుపేక్షింతురు.

కార్యమందాశను వృద్ధిబొందింతురు. ఫలకాలమందన్యథాజేతురో కప్పుడు మాటమధురమైన నర్థముచే నిష్ఠురమగునట్లు బల్కుదురు. తమ్ము స్తుతిజేసికొనునపుడు వాని నింద నగపరచెదరు. కోపమైన కోపమువలె నగపరచరనుగ్రహమైన నిష్ఫలముగ జేతురు. నిష్ప్రయోజనముగ నవ్వుదురు. ఎట్లుబారిజూతురు. జీవనముకొరకు విజ్ఞాపనముజేయుచుండ శీఘ్రముగ లేచిపోదురు.

భృత్యుడొనర్చిన లోపభుబనుల నుద్ఘాటనముజేతురు. మంచిపనులను బహూకరించరు. మర్మములను బ్రకటింతురు. గుణములనెన్నరు. దోషము నాపాదించెదరు. వృత్తిచ్ఛేదమునుజేతురు. మంచిమాటలబలికిన నన్యథా సమర్థింతురు. ఆశ్రితుడుపన్యసించు కథలో నసమయమందు విరసులై రసభంగమును జేతురు. వానిచే నుపాసించబడుచు శయనమందు నిద్రించినట్లుందుదురు.

యత్నముచే నారాధించబడుచుండియు నిద్రితునివలె చేష్టింతు రివిమొదలగువాటిచే విరక్తప్రభులక్షణములను దెలియవలెను.

కుసూలాది బ్రాహ్మణజీవికావిధిః.

కుసూలకుంభధాన్యోవా త్ర్యాహికాశ్వస్తనావపి। జీవేద్వాపి శిలోంఛేన శ్రేయానేషాంపరఃపర ఇతి॥ కుసూలాదయో యద్యప్యనవస్థితప్రమాణాః త ,

ధాపి స్వకుటుంబపోషణే ద్వాదశాహపర్యాప్తధాన్యః। కుసూలధాన్యః। ష డహఃపర్యాప్త ధాన్యః కుంభధాన్యః। వల్లరీగ్రహణం శిలం। కణోపాదాన ముంఛకమితి పారిజాతాదౌ స్థితం। యాత్రామాత్రప్రసిద్ధ్యర్థం స్వైః కర్మభి రగర్హితైః। అక్లేశేన శరీరస్య కుర్వీతధనసంచయం। ఋతామృతాభ్యాం జీవే త్తు మృతేనప్రమృతేనవా। సత్యానృతాభ్యామపివానశ్వవృత్త్యాకదాచన॥ ఋ తముంఛశిలం జ్ఞేయమమృతంస్యాదయాచితం। మృతంతుయాచితంభైక్షంప్రమృ తం కర్షణంస్మృతం। సత్యానృతంతువాణిజ్యం తేనచైవాపిజీవ్యతే। సేవాశ్వ వృత్తిరాఖ్యాతా తస్మాత్తాంపరివర్జయేత్॥ కుసూలధాన్యకోవాస్యాత్కుంభీ ధాన్యకఏవవా। త్ర్యైహికోవా పిభవేదశ్వస్తనికఏవవా॥ చతుర్ణామపి చైతే షాం ద్విజానాం గృహమేధినాం। జ్యాయాన్పరః పరోజ్ఞేయో ధర్మతో లోక జిత్తమ ఇతిమనుః॥

సత్యానృతంతువాణిజ్యం శ్వవృత్తిర్నీచసేవనం। వర్జయేత్తాంసదా వి ప్రో రాజన్యశ్చ జుగుప్సితాం॥ సర్వవేదమయోవిప్రస్సర్వదేవమయోనృప ఇతి శ్రీమద్భాగవతేసప్తమస్కంధే॥ యాత్రేతి॥ యాత్రాప్రాణస్థితిః। శాస్త్రీయ కుటుంబసంవర్ధన నిత్యకర్మానుష్ఠానపూర్వక ప్రాణస్థితిమాత్రార్థం నభోగా ర్థం। స్వసంబంధితయా శాస్త్రవిహితార్జనరూపైః కర్మభిః ఋతాదివక్ష్యమా ణైః కాయక్లేశంవినా అర్థసంగ్రహంకుర్యాత్। స్వైఃకర్మభిరిత్యత్రోక్తా। ఋ తామృతాభ్యామితి। అనాపదీత్యనువర్తతే। ఋతాదిభిరనాపది జీవేత్। సేవ యాత్వనాపదికదాచిన్నవర్తేత॥ అప్రసిద్ధత్వాదృతాదీనివ్యాచష్టే॥ ఋతమితి। అబాధితస్థానేషు పథివా క్షేత్రేషువా ప్రతిహతావకాశేషు యత్రయత్రోష ధయోవిద్యంతే తత్రతత్రాంగుళీభ్యామేకైకంకణం సముంఛయిత్వేతి బోధా యనదర్శనాత్। ఏకైకధాన్యాదిగుడకోచ్చయస్సముంఛః। మంజర్యాత్మకానే కధాన్యోచ్చయనం శిలః ఉంఛశ్చ శిలశ్చేత్యేకవద్భావః। తత్సత్యసమాన ఫల త్వాదృతమిత్యుచ్యతే।అయాచితోపస్థితమమృతమివ సుఖహేతుత్వాదమృతం। ప్రార్థితంపునర్నిత్యశం భిక్షాసమూహరూపం మరణపీడాజనకం స్మృతం। త థాచోక్తం॥ గతిర్భ్రంశోమహాస్వేదో మహాద్భయం। మరణేయా నిచిహ్నాని తాని చిహ్నాని యాచక ఇతి॥ ఏతచ్చ సాగ్నేర్గృహస్థస్య భైక్షమప క్వతండులాదిరూపం నతు సిద్ధాన్నం పరాగ్నిపక్వేన స్వాగ్నౌ హోమాన ర్హత్వాత్। కర్షణంచభూమిగతప్రచురప్రాణిమరణనిమిత్తత్వాత్ బహుదుః ఖఫలకం ప్రకర్షేణమృతమివ ప్రమృతం। సత్యానృతంత్వితి॥ ప్రాయేణ సత్యా

నృతవ్యవహారసాధ్యత్వాత్సత్యానృతం వాణిజ్యం కుసీదే అనాపదీత్యనువృత్తే రప్యయం కృతాన్యేతాని బోద్ధవ్యాని। యథాహ గౌతమః॥ కృషివాణిజ్యే స్వయంచాకృతే కుసీదంచేతి- నతువాణిజ్యే శాస్త్రేణ సత్యానృతాద్యనుజ్ఞాతం। తేనచైవాపి జీవ్యేతేతిచశబ్దేన వాణిజ్యకృషి సముచ్చితత్వాత్కుసీదమపిగృహ్యతే। పూర్వశ్లోకోక్తా కృషి రేతచ్ఛ్లోకోక్తంచ వాణిజ్యం। సేవాతు దీనదృష్టిసందర్శన స్వామితర్జన నీచక్రియాది ధర్మయోగాత్ శునఇవ వృత్తి రత శ్శ్వవృత్తిరుక్తా తస్మాత్తాం ప్రయత్నతో బ్రాహ్మణస్త్యజేత్ శ్రుతిరయోపి కుసూలధాన్యక ఇతి। కుసూలో వ్రీహ్యగారం స్యాదిత్యభిధానికాః। ఇష్టకాదినిర్మితాగార ధాన్యసంచయోభవేత్ తేన నిత్యనైమిత్తికధర్మకృత్యపోష్యవర్గసహితస్య గృహిణో యావతా ధాన్యాదిధనేన వర్షత్రయం సమధికంవా నిర్వాహో భవతి తావద్ధనః కుసూలధాన్యక ఉచ్యతే। వర్ష నిర్వాహోచిత ధాన్యాదిధనః కుంభీధాన్యః। ఈహా చేష్టా తస్యాంభవమైహికం త్ర్యహపర్యాప్తమైహికం ధనం యస్యస త్ర్యైహైహికః। తథావా స్యాత్। శ్వోభవం శ్వస్తనం భక్తం తదస్యాస్తీతి మత్వర్థీయమికం కృత్వా నఞ్ సమాసః। తథావా భవేత్॥ యస్య త్రైవార్షికం భక్తం పర్యాప్తం భృత్యవృత్తయే। అధికంవాపి విద్యేత ససోమం పాతుమర్హతీతి మనుః॥ పాత్రైస్నికః క్రియాకర్తృత్వస్యాన్నం వార్షికంభవేదితి యాజ్ఞవల్క్యః। ఏతత్కర్మానికార్థం కుసూలధాన్యకుంభీధాన్యసంగ్రహ మనుజ్ఞాతం చతుర్ణామపీతి। ఏషాంచతుర్ణామపి కుసూలధాన్యకాదీనాం బ్రాహ్మణానాం గృహస్థానాం మధ్యేయ ఉత్తరోత్తరః సశ్రేష్ఠో జ్ఞాతవ్యః యతోసౌవృత్తిసంకోచధర్మేణ స్వర్గాదిలోకజిత్తమో భవతి॥

కుసూలాద్యబ్రాహ్మణజీవికావిధి.

కుసూలధాన్యుడు కుంభీధాన్యుడు త్ర్యాహికుడు అశ్వస్తనికుడు శిలోంఛవృత్తివంతుడునై జీవింపవలెను. పూర్వపూర్వముకంటె నుత్తరోత్తరము శ్రేష్ఠము. కుసూలాదులకు పరిమాణము లేకపోయినను పన్నెండుదినములకు తనకుటుంబపోషణ పర్యాప్తధాన్యముగలవాడు కుసూలధాన్యుడు. ఆరుదినములకుతగిన ధాన్యముగలవాడు కుంభధాన్యుడు. త్ర్యాహికుడనగా త్రిదినపర్యాప్తధాన్యుడు. అశ్వస్తనికుడనిన నేకదినపర్యాప్తధాన్యుడు. శిలోంఛవృత్తివంతులనగా శిలము వెన్నులేరుట. ఉంఛమనగా గింజలేరుట. ఇటులబ్రతుకువారికి శ్రేష్ఠతయని పారిజాతాదిగ్రంథములందుండెను.

శరీరయాత్రామాత్రసిద్ధికి స్వకీయములగు ననింద్యకర్మలచేతన నాయాసముగ ధనసంచయమును జేయఁదగు నిందుకు మనువుగారును శిలోంఛవృత్తుల చేనైన, నయాచితముగనైన, యాచనచేనైన, కృషిచేనైన, వాణిజ్యముచేనైన పూర్వపూర్వాభావమందుత్తరోత్తరముచే బ్రతుకదగును గాని సేవాజీవనము తగదు.

ఇటులధనమార్జించుట శాస్త్రీయ కుటుంబ సంవర్ధన స్వకర్మానుష్ఠాన ప్రాణస్థితిమాత్రమునకు గాని భోగార్థముగాదు. పైనిచెప్పిన వృత్తుల నాపద యందని సర్వత్ర జూచికొనవలెను.

కాయక్లేశమువినాగా సస్యసంగ్రహమును జేయవలయును. ఒకరియావరణలేనిచోట రాలినగింజలు వెన్నులేరికొనుట సస్యసముచ్చయకటచే ఋతమని సంజ్ఞ- యాచించకనే సంభవించునది యమృతమువలె సుఖకరముగావున యది యమృతము.

యాచకునకు గతిమాంద్యము స్వరము హీనము శరీరమందు చెమట భయాధిక్యము గలుగును. గానమరణమందును నీచిహ్నము లుండుటచే యాచనకు మరణసంజ్ఞ తగును.

ఈవృత్తులు సాగ్నికుడగు గృహస్థునకు గావున భైక్షమనగా తండులాదికముగాని సిద్ధాన్నముకాదు, పరాగ్నిపక్వాన్నము స్వాగ్నియందు హోమానర్హము.

కృషిచే భూమియందనేకజంతుమృతియగు గావున ప్రమృతమని పేరు. వాణిజ్యమందు సత్యానృతములుండును గాన సత్యానృతసంజ్ఞ కలదు.

అనాపదయందనుటచేత కృషివాణిజ్యములన్యులవలన జేయించదగునని గౌతములు. కృషివాణిజ్యములకంటె నితరము కుసీదము గావున కుసీదశబ్దమును వచనమందున వేరె జెప్పిరి. వాణిజ్యమనగా ధాన్యవస్త్రాదివిక్రయము. కుసీదమనగా హిరణ్యము వడ్డికిచ్చుట గాన భేదము.

నీచసేవ, దీనదృష్టిచేజూచుట, నీచక్రియాది నియోగమువలనను శునకమువలెను ఛీఛీ యని తనకనిష్టకృత్యమందున భర్జనను భర్త చేయుటనుండియును శ్వవృత్తియని దీనికిపేరది వేదమయుడగు బ్రాహ్మణుడు దేవమయుడగు క్షత్రియుడీవృత్తిని బరిహరించదగునని మనువు- శ్రీమద్భాగవతమును.

కుసూలధాన్యుడనగా నిష్టకానిర్మితమగు కొట్టు దానియందు నిల్వనై మిత్తిక భృత్యపోషణ పర్యాప్తధాన్యము మూడుసంవత్సరములకు గాని యధి

నృతవ్యవహారసాధ్యత్వాత్సత్యానృతం వాణిజ్యం కుసీదే అనాపదీత్యనువృత్తేరస్వయం కృతాన్యేతాని బోద్ధవ్యాని। యదాహ గౌతమః॥ కృషివాణిజ్యే స్వయంచాకృతే కుసీదం చేతి. నతు వాణిజ్యే శాస్త్రేణ సత్యానృతాద్యనుజ్ఞాతం। తేనైవాపి జీవ్యతే ఇతిచశబ్దేన వాణిజ్యకృషిసమవశిష్టత్వాత్కుసీదమపిగృహ్యతే। పూర్వశ్లోకోక్తా కృషి రేతచ్ఛ్లోకేచ వాణిజ్యం। సేవాతు దీనదృష్టిసందర్శన స్వామితర్జన నీచక్రియాది ధర్మయోగాత్ శ్వ ఇవ వృత్తి రత శ్శ్వవృత్తిరుక్తా తస్మాత్తాం ప్రకృతో బ్రాహ్మణస్త్యజేత్ ॥ కుసూలధాన్యకఇతి। కుసూలో వ్రీహ్యగారం స్యాదిత్యభిధానికా। ఇష్టకాదినిర్మితాగార ధాన్యసంచయో భవేత్ తేన నిత్యనైమిత్తికధర్మకృత్యపోష్యవర్గసహితస్య గృహిణో యావతా ధాన్యాదిధనేన వర్షత్రయం సమధికంవా నిర్వాహో భవతి తావద్ధనః కుసూలధాన్యక ఉచ్యతే। వర్షనిర్వాహోచిత ధాన్యాదిధనః కుంభీధాన్యః। ఈహాచేష్టా తస్యాం భవమైహికం త్ర్యహాః పర్యాప్తమైహికం ధనం యస్యస త్ర్యైహైహికః। తథావా స్యాత్। శ్వోభవం శ్వస్తనం భక్తం తదస్యాస్తీతి మత్వర్థీయమికం కృత్వా నఞ్ సమాసః। తథావాభవేత్॥ యస్యత్రైవార్షికం భక్తం పర్యాప్తం భృత్యవృత్తయే। అధికంవాపి విద్యేత ససోమం పాతుమర్హతీతి మనుః॥ పారిస్థానికః క్రియాకర్తృక్యస్యాన్నం వార్షికం భవేదితియాజ్ఞవల్క్యః। ఏతత్కర్మాధికారార్థం కుసూలధాన్యకుంభీధాన్యసంగ్రహ మనుజ్ఞాతం చతుర్ణామపి। ఏషాంచతుర్ణామపి కుసూలధాన్యకాదీనాం బ్రాహ్మణానాం గృహస్థానాం మధ్యేయో యశ్శేషేపఠితః సశ్శ్రేష్ఠో జ్ఞాతవ్యః యతోసౌవృత్తిసంకోచధర్మేణ స్వర్గాదిలోకజిత్తమో భవతి॥

కుసూలాది బ్రాహ్మణజీవికావిధి.

కుసూలధాన్యుడు కుంభీధాన్యుడు త్ర్యాహికుడు అశ్వస్తనికుడు శిలోంఛవృత్తివంతుడునై జీవించవలెను. పూర్వపూర్వముకంటె నుత్తరోత్తరము శ్రేష్ఠము. కుసూలాదులకు పరిమాణము లేకపోయినను పన్నెండుదినములకున్నుకు తనకుటుంబపోషణపర్యాప్తధాన్యముగలవాడు కుసూలధాన్యుడు. ఆరుదినములకుతగిన ధాన్యముగలవాడు కుంభధాన్యుడు. త్ర్యాహికుడనగా త్రిదినపర్యాప్తధాన్యుడు. అశ్వస్తనికుడనిన నేకదినపర్యాప్తధాన్యుడు. శిలోంఛవృత్తివంతులనగా శిలము వెన్నులేరుట. ఉంఛమనగా గింజలేరుట. ఇటులబ్రతుకువారికి శ్రేయస్సని పారిజాతాదిగ్రంథములందుండెను.

శరీరయాత్రామాత్రసిద్ధికి స్వకీయములగు ననింద్యకర్మలచేసిన నాయాసముగ ధనసంచయమును జేయదగు నిందుకు మనువుగారును శిలోంఛవృత్తులచేనైన, నయాచితముగనైన, యాచనచేనైన, కృషిచేనైన, వాణిజ్యముచేనైన పూర్వపూర్వాభావమందుత్తరోత్తరముచే బ్రతుకదగును గాని సేవాజీవనము తగదు.

ఇటులధనమార్జించుట శాస్త్రీయ కుటుంబ సంవర్ధన స్వకర్మానుష్ఠాన ప్రాణస్థితిమాత్రమునకు గాని భోగార్థముగాదు. పైనిచెప్పిన వృత్తుల నాపద యందని సర్వత్ర జూచికొనవలెను.

కాయక్లేశము లేనాగా సద్ధసంగ్రహమును జేయవలయును. ఒకరియావరణలేనిచోట రాలినగింజలు వెన్నులేరికొనుట సస్యసమయమునటచే ఋతమని సంజ్ఞ- యాచింపకనే సంభవించునది యమృతమువలె సుఖకరముగావున యది యమృతము.

యాచకునకు గతిమాంద్యము స్వరము హీనము శరీరమందు చెమటభయాధిక్యము గలుగును. గానమరణమందును నీచిహ్నము లుండుటచే యాచనకు మరణసంజ్ఞ తగును.

ఈవృత్తులు సాగ్నికుడగు గృహస్థునకు గావున భైక్షమనగా తండులాదికముగాని సిద్ధాన్నముకాదు, పరాగ్నిపక్వాన్నము స్వాగ్నియందు హోమానర్హము.

కృషిచే భూమియందనేకజంతుమృతియగు గావున ప్రమృతమని పేరు. వాణిజ్యమందు సత్యానృతములుండును గాన సత్యానృతసంజ్ఞ కలదు.

ఆపాపదయందనుటచేత కృషివాణిజ్యములన్యులవలన జేయించదగునని గౌతములు. కృషివాణిజ్యములకంటె నితరము కుసీదము గావున కుసీదశబ్దమును వచనమందున వేరె జెప్పిరి. వాణిజ్యమనగా ధాన్యవస్త్రాదివిక్రయము. కుసీదమనగా హిరణ్యము వడ్డీకిచ్చుట గాన భేదము.

నీచసేవ, దీనదృష్టి జేజూచుట, నీచక్రియాది నియోగములవలనను శునకముపలెను ఛీఛీయని తనకనిష్టకృత్యమందున భర్జనను భర్త చేయుటనుంచియును శ్వవృత్తియని దీనికిపేరది వేదమయుడగు బ్రాహ్మణుడు దేవమయుడగు క్షత్రియుడీవృత్తిని బరిహరించదగునని మనువు- శ్రీమద్భాగవతమును.

కుసూలధాన్యుడనగా నిష్టకానిర్మితమగు కొట్టు దానియందు నిక్షేపమైనత్రిక భృత్యపోషణ పర్యాప్తధాన్యము మూడుసంవత్సరములకు గాని యధి

కముగ గాని గలవాడు. కుంభీధాన్యుడనగ నొకసంవత్సరమునకు తగినధాన్యము గలవాడు.

ఎవనికిమూడుసంవత్సరములపర్యంతమైన నధికమైన భృత్యజీవనపర్యాప్తధాన్యముండునో వాడె సోమపానమునకర్హుడని మనువు.

ఒకసంవత్సరమునకైన దగిన యన్నముగలవాడగ్నిష్టోమము జేయవలయునని యాజ్ఞవల్క్యులు. ఇట్లు [illegible] జ్ఞకర్మాధికారముకొరకు కుసూలధాన్యకుంభిధాన్య సంగ్రహ మనుజ్ఞ జేయబడెను.

కుసూలధాన్యుడుమొదలైన నలుగురిలో పైపైవాడు శ్రేష్ఠుడు వృత్తిసంకోచముచే ధర్మాభివృద్ధియగుటవలన స్వర్గాదిలోకములను జయించును.

చాతుర్వర్ణ్యానామాపద్వృత్తికథనం. కృషిశ్చ.

అధాపద్వృత్తింవదామః॥ సీదంశ్చేత్ప్రతిగృహ్ణీయా ద్బ్రాహ్మణేభ్యస్థధాన్యపాత్। తతోపి వైశ్యశూద్రేభ్యశ్శంఖస్యవచనంతథా॥ అత్రబ్రాహ్మణేభ్యో న్యూనాచారేభ్యోపి ఆపది ప్రతిగృహ్ణీయాదితి తాత్పర్యం॥ అయాచితాహృతం గ్రాహ్యమపి దుష్కృతకర్మణః। అన్యత్ర కులపాషండపతితేభ్యస్తథాద్విషఇతి॥ క్షాత్త్రాదేస్తు యుద్ధాదయః ఆర్జనోపాయాః తథాచ గౌతమః॥ స్వామీరిక్థక్రయసంవిభాగపరిగ్రహాధిగమేషు బ్రాహ్మణస్యాధికంలబ్ధం విజితం క్షత్రియస్య నిర్విష్టం వైశ్యశూద్రయోః॥ మనురపి॥ సప్తవిత్తాగమా ధర్మ్యా దాయోలాభః క్రయోజయః। ప్రయోగః కర్మయోగశ్చ సత్ప్రతిగ్రహఏవచేతి॥ దాయోన్వయాగతం ధనం లాభో నిధ్యాదేః మైత్ర్యాదిలబ్ధస్యచ క్రయః ప్రసిద్ధః। ఏతేత్రయః చతుర్ణామపివర్ణానాం ధర్మ్యాః। జయధనం విజయత్వేన క్షత్రియస్య ధర్మ్యః॥ ప్రయోగోవృద్ధ్యర్థం ధనప్రదానం। కర్మయోగః కృషిర్వాణిజ్యంచ। ప్రయోగో వైశ్యస్యైవ। సత్ప్రతిగ్రహో విప్రస్యైవ॥ షట్కర్మసహితోవిప్రః కృషికర్మచకారయేదితి పరాశరః॥ షట్కర్మాణియాజనాదీని తైస్సహితోవిప్రః శూద్రైః కృషించకారయేత్। విప్రగ్రహణేనక్షత్రియస్యాప్యభ్యనుజ్ఞాతం॥ క్షత్రియోపి కృషింకృత్వా దేవాన్విప్రాంశ్చపూజయేదితి పరాశరేణోక్తత్వాత్। నచ యజనాదీనాం జీవనహేతుత్వాత్కథమనయాకృష్యేతివాచ్యం। కలౌజీవనపర్యాప్తయాజనాదీనాం దుర్లభత్వాత్॥ యత్తుమనునోక్తం॥ వైశ్యవృత్త్యాపి జీవంస్తు బ్రాహ్మణః క్షత్రియోపివా। హింసాప్రాయాం పరాధీనాం కృషింయత్నేన వర్జయేత్॥ కృషింసాధ్వితిమన్యంతే సా

వృత్తిస్సద్భిర్గర్హితా। భూమిం భూమిశయాంశ్చైవ హంతి కాష్ఠమయోముఖ మితి॥ తత్స్వయంకృతాభిప్రాయం । అన్యథామనోస్స్వవచనవిరోధాత్ స్వేనైవహి కృషిరభ్యుపగతా॥ ఉభాభ్యామప్యజీవంస్తు కథం స్యాదితి తద్భవేత్। కృషిగోరక్షమాస్థాయ సజీవేద్వైశ్యజీవికామితి॥ నను కూర్మపురాణే స్వయం కృషిరభ్యుపగతా॥ స్వయంవాకర్షణంకుర్యాద్వాణిజ్యంవా కుసీదకం। తేనపాపీయసీంవృత్తిం కుసీదంచవివర్జయేదితి తదసత్। అస్యవచనస్య కుసీదనిందాపరత్వాత్। అతఏవ నారదః॥ ఆపత్స్వపిచకష్టాసు బ్రాహ్మణస్య నవార్ధుషికమితి॥ నను బృహస్పతిస్స్వయంకృషిమంగీచకార॥ కుసీదకృషివాణిజ్యం ప్రకుర్వీత స్వయంకృతం। ఆపత్కాలే స్వయంకుర్వాణైనసాయుజ్యతేద్విజఇతిబాధం॥ కారయితురశక్తస్య తత్కర్తృకమాపత్కాలఇతివిశేషితత్వాత్ । నను కారయితృత్వమప్యాపద్విషయమేవ అధర్మత్వాత్। విప్రస్య యాజనాదినా క్షత్రియస్య విజయదండాదినాచైవ ముఖ్యజీవనహేతుత్వాత్॥ హారీతస్తు ॥ అశక్తస్తు భవేద్రాజా పృథివ్యాఃపరిపాలనే। జీవేద్వాపి విశాం వృత్త్యా శూద్రాణాంవా యథాసుఖం॥ కృషిర్భ్రాతిః పాశుపాల్యంసర్వేషాం ననిషిధ్యతఇతి॥ ఏవం తర్హ్యాపత్తారతమ్యేన వ్యవస్థా। విప్రక్షత్రియాణా మల్పాపది కారయితృత్వం అధికాపది కర్తృత్వమితి॥ ద్విజాతేః పరమోద్ధర్తృ వచనాని నిబోధత। గృహస్థోద్వివిధో జ్ఞేయస్సాధకశ్చాప్యసాధకః। అధ్యాపనం యాజనంచ పూర్వస్యాహుః ప్రతిగ్రహం। కుసీదకృషివాణిజ్యాః ప్రకుర్వీతస్వయంకృతం। కృషేరభావే వాణిజ్యం తదభావే కుసీదకం। ఆపత్కాల స్స్వయం జ్ఞేయః పూర్వోక్తోముఖ్యఇష్యతే। స్వయంవా కర్షణంకుర్యాద్వాణిజ్యంవాకుసీదకమితికూర్మపురాణే॥ అథవా యుగభేదేన వ్యవస్థాస్తాం। యుగాంతరేషు కారయితృత్వమాపద్ధర్మః। కలౌ ముఖ్యధర్మఃప్రాధాన్యేనోపక్రమ్య పరాశరేణోక్తత్వాత్॥

కృషావగ్రాన్బలీవర్దాన్యాహ॥ క్షుధితం తృషితం శ్రాంతం బలీవర్దం న యోజయేత్। హీనాంగం వ్యాధితం క్లీబం వృషం విప్రోనవాహయేత్॥ క్షుధాదయస్త్రిలింగాశ్రవగంతవ్యాః॥ హీనాంగం పాదవికలం। క్లీబం పుంస్త్వరహితం। కీదృశస్తర్హి బలీవర్దః కృషౌ యోజ్యతఇత్యతఆహ॥ స్థిరాంగంవిరుజం తృప్తం సునర్దం షండవర్జితం। వాహయేద్దివసస్యార్ధం పశ్చాత్స్నానం సమాచరేదితి॥ స్థిరాంగం పాదాదివైకల్యరహితం। నిరుజో వ్యాధిరహితః క్షుత్తృష్ణాభ్యామపీడితః। సునర్దః అహింసకః తృప్తః దర్పశ్రమరహిత ఇతి యావత్। షండఇతిభావప్రధానోయం నిర్దేశః। షండత్వవర్జితః। పుంస్త్వోపేతః శక్త ఇతి

యావత్। దివసస్యార్ధం యామద్వయం పశ్చాత్స్నానం సమాచరేత్। బలీవ
ర్దాన్ స్నాపయేదిత్యర్థః॥ తథాచహారీతః॥ స్నాపయిత్వానడుహో౽లంకృత్య
బ్రాహ్మణాన్భోజయేత్ వాహనే విశేష అశ్వమేధికే దర్శితః॥ వాహయేద్ధుం
కృతేనైవ శాఖయావాసపత్రయా। నదండేన నయష్ట్యావా నపాశేనచవా పు
నః। క్షుత్తృష్ణాశ్రమిణం శ్రాంతం నావాహయే ద్వికలేంద్రియం। సుతృప్తిషితు
భుంజీయాత్పిబేత్పీతేషుచోదకం। అహ్నాపూర్వం ద్వియామంవా ధుర్యాణాం
వాహనంస్మృతం। విశ్రామ్యేన్మధ్యభాగేవా భాగేవాంతేయథాసుఖం।యాత్ర
యాత్వరయానిత్యం సంశ్రమో యత్రవాధ్వని। వాహయేత్తత్ర ధుర్యాంస్తు
నసపాపేనలిప్యతే। అన్యథావాహయన్మోహాన్నిష్కృతిం యాతిరౌరవం॥ రుధిరం
వాహయంస్తేషాం యస్తుమోహాన్నరాధమః। భ్రూణహత్యాసమంపాపం త
స్యస్యాత్సంమునందనఇతి॥ కార్యగౌరవాద్భాగవహనేన శ్రాంతాన్ క్షుధితా
న్బలీవర్దాన్ కఠినతాడనేన కర్మణి పునఃపునఃప్రేరణేనాతీవపీడాంకరిష్యం
తీతి తన్నివారణాయ రౌరవాదినరకప్రాప్తిర్భవేదితి భూతదయయాదర్శితం॥

బలీవర్దస్నానానంతరకర్తవ్యమాహ। వ్యాసః॥ జప్యం దేవార్చనం హో
మంస్వాధ్యాయంచైవమభ్యసేత్। ఏకద్విత్రిచతుర్విప్రాన్భోజయేత్స్నాతకా
న్ద్విజః॥ యథాబలీవర్దశ్రాంతికృత దోషాపనయనాయ స్నాపనం ప్రాణ్యుప
ఘాతదోషాపనోదాయ యథాశక్తి జపహోమస్నాతకాది విప్రభోజనమా
జ్ఞాపితం॥

కృషౌ ఫలితధాన్యస్య వినియోగమాహ॥ స్వయంకృష్టే తదాక్షేత్రే
ధాన్యైశ్చ స్వయమార్జితైః। నిర్వపేత్పంచయజ్ఞాంశ్చ క్రతుదీక్షాంచ కారయే
దితి॥ లబ్ధలాభః పితౄన్దేవాన్బ్రాహ్మణాంశ్చాపి పూజయేత్। తేతృప్తాస్త
స్య తద్దోషం శమయంతి నసంశయఇతి కూర్మపురాణే॥ వృక్షాంశ్ఛిత్వా మ
హీంభిత్వా హత్వాతు క్రిమికీటకాన్। కర్షకః ఖలయజ్ఞేన సర్వపాపైః ప్రము
చ్యతఇతినారదః॥ భూమింభిత్వౌషధీశ్ఛిత్వా హత్వా కీటపిపీలికాః। పునంతిఖ
లయజ్ఞేన కర్షకానాత్రసంశయః॥ యూపోయం విహితోమధ్యే మేదిర్నామహి
కర్షకైః। తస్మాదతంద్రితో దద్యాదత్ర ధాన్యాదిదక్షిణాం। యోనదద్యాద్ద్వి
జాతిభ్యో రాశిమూలముపాగతః। సచోరస్సచపాపిష్ఠో బ్రహ్మఘ్నంతం విని
ర్దిశేదితి॥ కర్షకస్య యజ్ఞః ఖలయజ్ఞో నిత్యం కామ్యమితి వచనద్వయబలాదవ
గమ్యతె। అకరణే ప్రత్యవాయాన్నిత్యత్వం। భేదనాదిజన్యపాప నివర్తకత్వా
త్కామ్యత్వం॥ ఖలయజ్ఞస్య నిత్యత్వం శివపురాణె దర్శితం॥ అదత్వా కర్షకో
దేవి యస్తుధాన్యం ప్రవేశయేత్। తస్యతృష్ణాభిభూతస్య దేవి పాపం బ్రవీమ్య

హం। దివ్యవర్షసహస్రంతు దురాత్మా కృషికారకః। మరుదేశేభవేద్వృక్షస్స పుష్పఫలవర్జితః। తస్యాం తేమానుషోభూత్వా కదాచిత్కాలపర్యయాత్। ద రిద్రో వ్యాధితోమూర్ఖః కులహీనశ్చ జాయతఇతి॥ దీనాంధకృపణపంగ్వాది పోషణార్థమాన్ఋశంస్యోక్తిరితిజ్ఞేయం॥

దాతవ్యస్య ధాన్యస్యపరిమాణమాహ॥ రాజ్ఞేదత్వాతు షడ్భాగం దే వానాంచైకవింశతిః। త్రింశద్భాగంతు విప్రాణాం కృషింకుర్వాన్నదోషభాగితి- శ్రీమహాభారతే శాంతిపర్వణిచ॥ షణ్ణామేకాం పిబేద్ధేనుం శతాచ్చమిథునం హరేత్। లబ్ధాచ్చసప్తమం భాగం తథాశృంగే కలాఖురే। సస్యాని సర్వబీజా నామేషసాంవత్సరీభృతిరితి॥ అస్యార్థః॥ షణ్ణాం ధేనూనాం రక్షకో ఏకస్యాః క్షీరం స్వవేతనం హరేత్॥ శతస్యరక్షకోవత్సే ఏకం గోవృషమిథునం వేతనం హరేత్॥ వాణిజ్యేతు లబ్ధాత్ సప్తమం ధనికాద్ధరేత్॥ సస్యానామపి సప్తమ మేవాంశం హరేత్॥ విద్యాశిల్పం భృతిస్సేవా గోరక్షా విపణిః కృషిః। ధృతి ర్భైక్షం కుసీదంచ దశజీవనహేతవఇతిమనుః॥ అస్యార్థః॥ ఆపత్ప్రకరణా జ్జీవన హేతవఇతినిర్దేశాత్ ఏషామధ్యే యయావృత్యా యస్యానాపదిన జీవనం త స్యాపద్యభ్యనుజ్ఞాయతె యథాబ్రాహ్మణస్య భవతి సేవాది ఏవంశిల్పాదావ పి జ్ఞేయం। విద్యా వేదవిద్యావ్యతిరిక్తా వైద్యతర్కవిషాపనయనాది విద్యా స ర్వేషామాపది జీవనార్థం నదుష్యతి। శిల్పం గ్రంథయుక్త్యాదికరణం। భృతిః ప్రేష్యభావేన వేతనగ్రహణం। సేవా- పరాజ్ఞాసంపాదనం। గోరక్షా- పా శుపాల్యం। విపణిః- వణిజ్యా। కృషిః- స్వయంకృతా। ధృతిః- సంతోషః తస్మి న్సది అల్పకేనాపి జీవ్యతే। భైక్షం- భిక్షాసమూహః। కుసీదం- వృధ్యా ధనప్ర యోగః స్వయంకృతోపి ఇత్యేభిః దశభిరాపది జీవనీయం॥ ఆపత్ప్రతికారార్థం. కృషి కుసీద భృత్యాదయోపి ధర్మత్వేనోక్తత్వాత్సర్వమనవద్య మితి వేద్యం॥

చాతుర్వర్ణ్యమునకుపద్వృత్తికథనము- కృషియును.

ఇటుపైనియాపద్వృత్తిని జెప్పుచున్నారము. దరిద్రుడైన బ్రాహ్మణాది నాల్గువర్ణములవలనను బ్రతిగ్రహించవలయునని శంఖుడిశ్లోకమందు బ్రాహ్మ ణశబ్దగ్రహణమాపదయందాచారహీనులగుబ్రాహ్మణులవలనను బ్రతిగ్రహిం చవచ్చునని తాత్పర్యము.

అయాచితమైనను పాషండపతితశత్రువులవలన గ్రహించరాదు. వీర లకంటె నితరులెట్టివారైన నయాచితముగ నిచ్చిన గ్రహించవచ్చును. క్షత్రి యాదులకు యుద్ధాద్యార్జనోపాయములు గౌతములచే జెప్పబడెను. సప్రవృత్త

బంధదాయము- క్రయము- అప్రతిబంధ దాయము- పరిగ్రహము- నిధ్యాది ప్రాప్తి వీటియందున బురుషుడధికారి యగును.

ఇందున బ్రాహ్మణునకు ప్రతిగ్రహలబ్ధమధికము- క్షత్రియునకు విజయలబ్ధమధికము- వైశ్యశూద్రులకు గోపాలన భృతి సేవా భృతులవలన లబ్ధమధికము- మనువు నిటులజెప్పెను.

సత్కర్మసహితుడగు బ్రాహ్మణుడాపదయందు కృషిని జేయించవలయునని బరాశరులు. షట్కర్మములనగా యజనాదులివిగలుగు బ్రాహ్మణుడు శూద్రులచే కృషిని జేయించవలయును. విప్రగ్రహణముచే క్షత్రియులకు ననుజ్ఞ జేయబడెను. క్షత్రియులును కృషిచే ధనమార్జించి బ్రాహ్మణులను బూజించవలెనని బరాశరులు.

యాజనాదిజీవనోపాయముగల బ్రాహ్మణునకు కృష్యనుజ్ఞ యెటులజేయబడెననిన కలియందు జీవనపర్యాప్తయాజనాదికము దుర్లభమగుటవలన కృషికనుజ్ఞ జేయబడెను.

బ్రాహ్మణుడైనను, క్షత్రియుడైనను వైశ్యవృత్తిచేతను జీవించినను హింసాప్రాయమును పరాధీనమునగు కృషిని యత్నముతో విడువదగుననియును, నాగలిముఖమందుండు నక్కు- భూమిని పెల్లగించి దానియందుండు కీటపిపీలికాదులను జంపును గాన కృషియోగ్యముగాదీవృత్తి సత్పురుషులచే నిందించబడినదనియును మనువుగారిచే నిషేధించబడె నిది స్వయంకృత కృషివిషయముగాని శూద్రులచే జేయించగూడదనిగాదటులైతే ఋతామృతములచే జీవించలేనివాడెట్లు జీవించవలెననిన కృషి గోరక్షణలను జేసి వైశ్యవృత్తిచేతను జీవించుమని మనువుగారు తిరుగ నాజ్ఞాపించిరి. ఓయీ కూర్మపురాణమున కృషి స్వయముజేయుటకంగీకరించబడినదిగదా- స్వయమె హలకర్మమునైనను వాణిజ్యమైనను జేయదగునుగాని విశేషపాపజనకమైన వృద్ధిజీవనము విడువవలెనని అదిమంచిదికాదు- ఈవచనము వృద్ధిజీవననిందాపరమైనదౌటవలన- నదిగాననే నారదులు కష్టమగు నాపదయందును బ్రాహ్మణునకు వృద్ధ్యుపజీవనము గూడదనిరి.

ఓయీ బృహస్పతి స్వయంకృషి నంగీకరించెను. వృద్ధియును, కృషియును, వాణిజ్యము నాపత్కాలమందు స్వయముగ జేసినను పాపయుక్తుడు గాడని యంగీరించబడెను.

కృషినొనర్చుటకసక్తుడగువానికి నాపత్కాలమందు స్వయముగజేయుటకు విశేషానుజ్ఞజేయబడెను. ఓయీ కృషినిజేయించుటయు నధర్మమగుటవ

లన నాపద్విషయమె బ్రాహ్మణునకు యాజనాదికమును, క్షత్రియునకు విజయదండాదికమునుజీవనహేతువులగుటవలన- హారీతుడైతే భూపరిపాలనమందశక్తుడగురాజు వైశ్యశూద్రవృత్తులచే యథాసుఖముగ జీవించవలయునని యును కృషియును, భృతియును పశుపాలనము నందరికి నాపత్కాలమందు నిషేధించబడదనియును జెప్పెను.

ఇటులైతే ఆపదతారతమ్యముచేత బ్రాహ్మణక్షత్రియులకు వ్యవస్థ జేయబడె నెటులనిన యల్పాపదయందు కృష్యాదికమును జేయించుటయును, అధికాపదయందున జేయుటయునని తెలియదగును.

బ్రాహ్మణజాతికి పరమధర్మమును తెలియజేయు వచనములనువినుడు.

గృహస్థు రెండుప్రకారములు సాధకుడనియు నసాధకుడనియు- అధ్యాపనము, యాజనము, ప్రతిగ్రహమును, సాధకునకును- స్వయముజేయువృద్ధియును, కృషివాణిజ్యములు, కృష్యభావమందు వాణిజ్యమును తదభావమందు వృద్ధ్యుపజీవనమాపత్కాలమందిటులపూర్వపూర్వము ముఖ్యమని యసాధకునకు జెప్పబడెను.

స్వయముగ కృషియైనను వాణిజ్యమైనను వృద్ధియైనను జేయవచ్చునని కూర్మపురాణము. ఇటులగాకయున్న యుగభేదముచేతనైన వ్యవస్థజేయవచ్చును.

యుగాంతరములయందాపదలో కృష్యాదికము నితరులచే జేయించుటయును కలియుగమున స్వయముజేయుటయునని బరాశరులవారిచే కృషిప్రధానముగ జెప్పబడెను.

కృషియందు విడువదగు వృషభములను జెప్పుచున్నారము. క్షుత్పిపాసలయలయికనును, హీనమగుపాదములుగలదియు, రోగముతోనున్నయదియు, పుంస్త్వములేనిదియును దున్నరాను. ఎట్టివృషభములను కృషియందుంచవలెనని రేని జెప్పుదుము. దృఢావయవములుగలిగి రోగములేక నీరుద్రావి మేతమేసినవియు, రంకెలువేయుచు పుంస్త్వముగలిగినవియును రెండుయామములమట్టుకు దున్నవలెను. తరువాత వాటిని గడిగి యలంకరించి నిత్యశ్రాద్ధనిమంత్రితాధిబ్రాహ్మణభోజనమును జేయించవలయునని హారీతులు.

హుంకారముజేయుచుగాని ఆకులతోనున్న జువ్వతోనైనశాసించిదున్నవలెగాని కర్రతో కొట్టి మునకాలుతో పొడచి త్రాడుతో త్రాసమొనర్చియును దున్నరాదు.

క్షుత్పిపాసలచేతను శ్రమనొందినది యలసినదియు నింద్రియహీనమైనదియును దున్నరాదు. ఎద్దులకు మేతవేసి నీరులు ద్రావించిన దరువాతను దాను భుజించి పిపాసయును దీర్చికొనవలెను. పగటి రెండుయామములమట్టుకే దున్నవలెను. మధ్యాహ్నమందైనను సాయాహ్నమందైనను మరల బనిజేయించకవిడువదగును.

త్వరితముగజేయుయాత్రకొరకు బండిని బూన్చిన బలీవర్దముల రెండుపూటలనడపించినను పాపమొందదు. అటులగాక రెండుపూటలను వహింపజేసిన రౌరవనరకమునకు వెళ్లును. వృషభములకు రక్తస్రావమగునట్లు కొట్టి వహింపజేసిన భ్రూణహత్యతో సమమగు పాపము నొందునని యాశ్వమేధికపర్వము.

క్షుత్పిపాసలుగలిగి శ్రమనొందినవృషభములను గార్యగౌరవముచే కఠినముగు దెబ్బలవలన తిరిగితిరిగి విశేషముగ పీడించుదురని దానినివారించుటకు రౌరవాదినరకప్రాప్తివారలకగునని భూతదయచే భయము గనబరచబడెను.

వ్యాసులవారు వృషభములను గడిగినతరువాతకృత్యమును జెప్పిరి. జపము, దేవార్చనము, హోమము, స్వాధ్యాయపఠనము, ఒక రిద్దరిని ముగ్గురిని గాని స్నాతకులగు బ్రాహ్మణులను భుజింపజేయుదగు. బ్రాహ్మణుడు వృషభములవలయికనొందించిన దోషనివారణకొరకు వాటినికడిగి సుఖింపజేయుమనుట. భూమిని దున్నుటచే జచ్చు కీటపిపీలికాదులవలనవచ్చుపాపనివారణకు దనశక్తికొలది జపహోమవిప్రభోజనాదికమాజ్ఞాపించబడెను.

ఇటులజేయు కృషిచే ఫలించిన ధాన్యమునకు వినియోగమును జెప్పుచున్నారము. తాము స్వయమును గృషియొనర్చి పండించినధాన్యమువలన పంచయజ్ఞములను క్రతుదీక్షను జేయదగును. పొందబడినయధికలాభముగలవాడు పితృదేవతలను బ్రాహ్మణులను బూజింపవలెను. వీరలు తృప్తులై కృషికృతజంతుహింసాదోషమును వారింతురని కూర్మపురాణము.

వృక్షములనుగొట్టి భూమిని భేదించి క్రిమికీటాదులను జంపిన కర్షకుడు కళ్లమందగు యజ్ఞమున సకలపాపములచే విడువబడునని కూర్మపురాణము. నారదస్మృతియు నిటులుండెను.

దున్నువారికి నాగలిమధ్యనుండు మేడి యూపమని జెప్పబడుచున్నది. అదికారణముచే ధాన్యాదిదక్షిణను జాగరూకుడగుచు నివ్వవలెను. పండించిరా

శిబోసినవానివద్దికి వచ్చిన బ్రాహ్మణులకెవడివ్వడో వాడు చోరతుల్యుడును పాపిష్ఠుడు బ్రహ్మఘ్నుడునని దెలియదగును.

కర్షకుని యజ్ఞము ఖలయజ్ఞమనబడు నెడిగునవ్రాసిన వచనద్వయమువలన నీయజ్ఞము నిత్యకామ్యకర్మగా దెలియబడుచున్నది. ఖలయజ్ఞము నిత్యమని శివపురాణమున జూపించబడెను. పండించిన ధాన్యమువరికిన్నివ్వక నత్యాశచే దనగృహమున నెవ్వడుబోసునో వాని పాపమును జెప్పెదమని యీశానుడు పార్వతికి నెసెను.

దురాత్ముడగు నాకృషికారకుడు నిర్జలస్థలమున పుష్పఫలశూన్యవృక్షమై దివ్యవర్షసహస్రముండి యటుపై కాలక్రమమువలన దరిద్రుడును మూర్ఖుడు వ్యాధియుక్తుడు కులహీనుడునగు మనుజుడై బుట్టును.

ఇటులనుట దీనులు, కుష్ఠివాళ్లు, చొట్టవాళ్లు, దరిద్రులు మొదలగువారిపోషణకొరకు దయచేసనని దెలియదగును.

ఇవ్వదగిన ధాన్యపరిమాణమును జెప్పుచున్నారము. రాజునారవపాలు, దేవతలకిరువదియొక పాలు, ముప్పదింటనొక పాలు బ్రాహ్మణులకును వినియోగ మొనర్చి మిగిలినది దనకుటుంబాది నిమిత్త ముపయోగింపజేయువాడు కృషిజేసి పాపమొందడని కూర్మపురాణము.

ఆరావుల సంరక్షించువానికొక ధేనువుపాలును, నూరావులనుంగాచిన గాపుకొకవత్సరమునకొక గోవృషమిథునమును జీతముకొరకివ్వదగుననియును- వాణిజ్యమొకనిచే జేయించునపుడు వచ్చినలాభములో నారునొకపాలు ధనివానికివ్వవలెననియును- అటులనే కృషినిజేయు పాలికాపులకును బండించిన పంటలో నారునొకభాగమె సంవత్సరజీతమనియును శ్రీమహాభారతమందలి శాంతిపర్వమున.

వేదవిద్యకంటె నితరమగు వైద్యతర్కవిషనివారకవిద్యలు సకలవర్ణములకు నాపదయందు జీవికకుపయోగింపజేసుటచే పాపమొందరు. గ్రంథములచ్చుగూర్చుట, కవిత్వమొనర్చుట మొదలగు శిల్పమువలన- రాజుమొదలైనవారినాశ్రయించి వేతనమును బుచ్చికొనుటచే-నితరులాజ్ఞను చలాయించి జీవించుట- పశుసంరక్షణజేసి- వర్తకమొనర్చి- స్వయముజేసినకృషివలన- యథాలాభసంతుష్టినొంది- భిక్షువలన- వృద్ధ్యుపజీవనమువలన నీదశవిధవృత్తులచే నాపదయందు జీవించవలెను.

ఇందునొకదానిచే జీవనముగాకుండిన రెండవవృత్తి నవలంబించదగున

ని మనువు. ఆపన్నివారణకొరకు కృషికుసీద భృత్యాదుల నవలంభించుట ధర్మ మని చెప్పుటవలన నైగ్రంథమంతయు దోషరహితమని తెలియవలయును.

పంచయజ్ఞ విధిః.

అథ మధ్యందినకృత్యం॥ తన్మధ్యాహ్నసంధ్యావిధిశ్చ ప్రాగేవోక్తః॥

అథాహరహఃకర్తవ్య పంచమహాయజ్ఞవిధి రుచ్యతే॥ తేషాం స్వరూపమాహ గృహ్యకారః॥ అథాతః పంచయజ్ఞాః। బ్రహ్మయజ్ఞో దేవయజ్ఞో భూతయజ్ఞో పితృయజ్ఞో మనుష్యయజ్ఞశ్చేతి॥ యత్స్వాధ్యాయమధీతే స బ్రహ్మయజ్ఞః। యదగ్నౌ జుహోతి స దేవయజ్ఞః। యద్బలింకరోతి సభూతయజ్ఞః। యత్పితృభ్యోదదాతి స పితృయజ్ఞః। యన్మనుష్యేభ్యో దదాతి స మనుష్యయజ్ఞః। తానేతాన్యజ్ఞానహరహః కుర్వీతేతి॥

యజదేవపూజాసంగతికరణదానేషు-మహాఫలయజ్ఞత్వాన్మహాయజ్ఞాః పంచచ తే మహాయజ్ఞాః పంచమహాయజ్ఞాః॥ అధ్యాపనం బ్రహ్మయజ్ఞఇతి కాత్యాయనేనోక్తత్వాద్వ్యాజనం। ప్రతిగ్రహాధ్యాపనోపయోగి స్వాధ్యాయావిస్మరణం దృష్టఫలం॥ స్వాధ్యాయేనార్చ యేదృషీనితి మనూక్తమదృష్టఫలం॥

ప్రత్యహం వైశ్వదేవేన స్థావరజంగమరూపవిషాన్నప్రమాద్యైరన్నితి దృష్టఫలం॥ భోజ్యమన్నం పరీక్షార్థం ప్రదద్యాత్పూర్వ మగ్నయె। వయోభ్యశ్చ తతోదద్యాత్తతోలింగాని లక్షయేత్॥ ధూమార్చిర్నీలతావహ్నే శ్శబ్దస్ఫోటశ్చ జాయతే। అన్నేనవిషదిగ్ధేన వయసాం మరణంధ్రువమితి కామందకోక్తం ద్రష్టవ్యం॥

వైశ్వదేవస్తుకర్తవ్యః పంచసూనాపనుత్తయఇతి శాతాతపః॥ పంచసూనాస్తు॥ ఖండనీపేషణీ చుల్లీ ఉదకుంభీచ మార్జనీ। పంచసూనా గృహస్థస్య తాభిస్స్వర్గంనవిందతి॥ హోమైర్దేవాన్యథావిధీతిమనుః॥ పంచసూనాపనోదన దేవతాప్రీతిరదృష్టఫలం॥

పంచయజ్ఞవిధానము.

రాజదర్శనానంతరమున మధ్యాహ్నకాలకృత్యమును జెప్పుచున్నారము. మాధ్యాహ్నికసంధ్యావిధి పూర్వమె జెప్పబడెను. ఇటుపైని ప్రతిదినముజేయదగు పంచమహాయజ్ఞవిధి జెప్పబడును. స్వాధ్యాయాధ్యయనము బ్రహ్మయజ్ఞమనియు, అగ్నియందున హోమమొనర్చునది దేవయజ్ఞము, బలిని జేజేయునది భూతయజ్ఞమనియు, పితృదేవతలకిచ్చునది పితృయజ్ఞమనియు, మ

నుష్యులకతిథిపూజజేయునది మనుష్యయజ్ఞమనియు నీయైదుయజ్ఞములును ప్రతిదినమొనర్చుమని గృహ్యకారకులు.

అధికఫలమిచ్చు యజ్ఞములౌటవలనమహాయజ్ఞములనబడును. యజధాతువు సంగతియందున సాధనమందున దానమందున వర్తించును. ఐదగుమహాయజ్ఞములౌటచేత పంచమహాయజ్ఞములనబడును. అధ్యాపనము బ్రహ్మయజ్ఞమని కాత్యాయనులు జెప్పుటవలన యాజనాధ్యాపనప్రతిగ్రహములకుపయోగమగు స్వాధ్యాయమును మరచిపోకుండుట దృష్టఫలము. స్వాధ్యాయముచే ఋషులనర్చించవలెనని మనువుజెప్పినది యదృష్టఫలము.

స్థావరజంగమరూపవిషమువలన ప్రమాదమును బొందకపోయెదరని వైశ్వదేవము దృష్టఫలముకొరకును జెప్పబడినది. ముందగ్నిలో భోజనమున కైడి పదార్థమును హోమముజేయవలెను. ధూమమునగ జ్వాలలగబడి యగ్నినల్లనిరంగుగలదై పెళపెళశబ్దములు బుట్టిన విషాన్నమనిగ్రహించదగుననియును, బలిహారణముకొరకు పక్షులకువేసినయన్నమును దిని యవిజచ్చిన విషాన్నమని గ్రహించదగునని కామందకమందున జెప్పబడినది దానిజూడదగును.

కూరనుగోయుటచే నిళ్లుమొదలగునవి యలకుటచే పొయిలో కర్రలనుగాల్చుటచే ఉదకములో తుడుచుటచే కీటపిపీలికాదులు జచ్చును గాన యది పంచసూనమను దోషము గృహస్థునొందు నందుచే స్వర్గమొందడనియు నీపంచసూనదోషనివారణకు వైశ్వదేవమును జేయవలయుననియును శాతాతపులు. విధినతిక్రమించక హోమముచేత దేవతులనారాధించుమని మనువు. పంచసూనదోషనివారణయును, దేవతాప్రీతియు నదృష్టఫలము.

బలిహరణప్రకారః

బలిహరణప్రకారమాహ శౌనకః॥ అథబలిహరణమేతాభ్యశ్చైవ కేవలాభ్యోద్భ్య ఓషధివనస్పతిభ్యో గృహాయ గృహదేవతాభ్యో వాస్తుదేవతాభ్యః ఇంద్రాయ ఇంద్రపురుషేభ్యో యమాయ యమపురుషేభ్యో వరుణాయ వరుణపురుషేభ్య స్సోమాయ సోమపురుషేభ్యఇతి బ్రహ్మణే బ్రహ్మపురుషేభ్యఇతి ప్రతిదిశం వాస్తుదేవతాభ్యఇతి దివానక్తంచారిభ్యనక్తంరక్షోభ్య ఇత్యుత్తరతః। స్వధాపితృభ్యఇతి ప్రాచీనావీతి శేషందక్షిణాయాందిశి నినయేదితి॥ దేవామనుష్యాః పశవోవయాంసి సిద్ధాస్సయక్షోరగదైత్యసంఘాః। ప్రేతాఃపిశాచాస్తరవ స్సమస్తా యేచాన్నమిచ్ఛంతి మయాప్రదత్తం॥ పిపీలికాః కటపతంగకాద్యా బుభుక్షితాః కర్మనిబంధబద్ధాః। ప్రయాంతుతే తృప్తిమిదం

మయాన్నం తేభ్యోనివిష్టం సుఖినోభవంతు॥ యేషాం నమాతా నపితా నబం ధుర్నైవాన్యసిద్ధిర్నతదాన్నమస్తి। తత్తృప్తయేన్నం భువిదత్తమేతత్తేయాం తు తృప్తిం ముదితాభవంతు॥ భూతానిసర్వాణి తథాన్నమేతద్దేహంచ విష్ణు ర్నతతోన్యదస్తి। తస్మాదిదం భూతహితాయ భూమావన్నం ప్రయచ్ఛామి భ వాయతేషాం॥ చతుర్దశాలోకగణా యఏష తత్రస్థితా యేఖిలభూతసంఘాః। తృప్త్యర్థమన్నంహి మయావిసృష్టం తేషామిదంతే ముదితా భవంతు॥ ఇత్యు చ్చార్య నరోదద్యాదన్నంశ్రద్ధాసమన్వితః। భువిభూతోపకారాయ గృహీ స ర్వాశ్రయోయతః ఇతివిష్ణుపురాణే॥ వైశ్వదేవ ప్రకరణోదాహృతార్థ శాస్త్రీ య విషాన్నజ్ఞానార్థమాదౌ కాకాదిబలినా దృష్టఫలజనకమపి దృశ్యతే॥ వా స్తుదిక్పత్యాదయో దేవాశ్చ సర్వే భూతగణాస్తృప్తింగతాస్సంతోగృహిణం శ్రేయోభిముఖం కుర్వంతీత్యదృష్టఫలజనకంచ బ్రూమః॥

బలిహరణ ప్రకారము.

శౌనకులవారు బలిహరణప్రకారమును జెప్పుచున్నారు. కేవలోదకము లకొరకు, సముద్రముకొరకు, ఓషధులకొరకు, వనస్పతులకొరకు, గృహ ములకొరకు, గృహదేవతలకొరకు, వాస్తుదేవతలకొరకు, ఇంద్రునికొరకు, నింద్రపురుషులకొరకు, యమునికొరకు, యమపురుషులకొరకు, వరుణునికొర కు, వరుణపురుషులకొరకు, సోమునికొరకు, సోమపురుషులకొరకు, బ్రహ్మకొ రకు, బ్రహ్మపురుషులకొరకు, ప్రతిదిక్కునను న్న వాస్తుదేవతలకొరకు, పగటి యందున రాతిరిచరించుదేవతలకొరకు, నటుపైని రాత్రిచరులగు రాక్షసులకొ రకని ప్రాచీనావీతిగా స్వధాకారముతో పితృదేవతలకొరకు బలులనిచ్చి శేష మును దక్షిణదిశయందున వేయవలయును.

దేవతలు, సిద్ధులు, మనుష్యులు, పశువులు, పక్షులు, యక్షులు, సర్ప ములు, దైత్యులు, ప్రేతలు, పిశాచములు, కీటములు, ఎగురుచుండుపురుగులు, వృక్షములు, మొదలగు సర్వజంతువులు కర్మబంధబద్ధులై యాకలితోనుండి యన్నమునుగోరువారలు నాచేనుంచబడిన యన్నమును ననుభవించి తృప్తి నొంద వలెనని వచించవలె.

ఇంతియెకాదెవరికితల్లియు, తండ్రియు, బంధువులు నన్నసిద్ధియు లేదు న్నదో వారలకు నాచేనీయన్నము భూమియందుంచబడెనని కొంతయన్నముం చి దీనిచేవారలు తృప్తినొందుదురుగాక యనవలె- సర్వభూతములీయన్నము దేహము విష్ణువ్యతిరిక్తములుగావు. గాన భూతహితముకొరకన్నమును భూ

మియందు వాటిసంభవార్థముంచబడెను. పదునాలుగుభువనములందుండుభూతములతృప్తికొ నాచేతనన్నముంచబడినవి. సంతుష్టిని భూతములొందుగాకయని యుచ్చరించి మనుష్యుడతిశ్రద్ధతో భూమియందన్నమివ్వవలెను. సర్వభూతములకాశ్రయుడు గృహస్థుడగుటవలనయని విష్ణుపురాణము.

వైశ్వదేవప్రకరణమునందుదాహరించిన యర్థశాస్త్రీయవిషాన్నమును దెలసికొనుటకు మొదట కాకబలిచేతను దృష్టఫలోత్పత్తికనబడుచున్నది. వాస్తుపురుషుడు దిక్పతులుమొదలగు దేవతలును సర్వభూతగణములును తృప్తినొందినవారలై గృహస్థుని శ్రేయమునకభిముఖునిజేతురని యదృష్టఫలోత్పత్తియును జెప్పుదుము.

నిత్యశ్రాద్ధవిధిః

ఏకంతుభోజయేద్విప్రం పిత్రూనుద్దిశ్యచోత్తమః। నిత్యశ్రాద్ధం తదుద్దిష్టం పితృయజ్ఞోగతిప్రదఇతి కూర్మపురాణె॥ నిత్యంతావత్ప్రవక్ష్యామి అర్ఘ్యావాహనవర్జితం। అదైవంతద్విజానీయాత్పార్వణెతద్ధికీర్తితమితిమత్స్యపురాణె॥ నిత్యశ్రాద్ధేషు గంధాద్యైర్ద్విజానభ్యర్చ్య శక్తితః। సర్వాన్పితృగణాన్సమ్యక్సహైవోద్దిశ్య భోజయేత్। ఆవాహనస్వధాకారపిండాగ్నౌకరణాదికం। బ్రహ్మచర్యాదినియమో విశ్వేదేవాస్తథైవచ। నిత్యశ్రాద్ధే త్యజేదేతాన్భోజ్యమన్నం ప్రకల్పయేత్। దత్వాతు దక్షిణాం శక్త్యా నమస్కారైర్విసర్జయేదితి ప్రచేతాః॥ శ్రద్ధయాదీయతే అనేనేతి శ్రాద్ధం। నిత్యమహరహఃకర్తవ్యశ్రాద్ధంనిత్యశ్రాద్ధమిత్యుచ్యతె॥ నను నిత్యనైమిత్తికకామ్యభేదేన శ్రాద్ధం పిత్రుద్దేశేనావశ్యం పుత్రాద్యైః కర్తవ్యతా మకర్తౄణామధికప్రత్యవాయశ్చ। తత్కర్మణా పిత్రూణాం స్వర్గాదిప్రాప్తి స్తృప్తిశ్చ। కర్తౄణా మైశ్వర్యారోగ్యపుత్రపౌత్రస్వర్గాదిగతిశ్చాజ్ఞాపయంతి శ్రుతిస్మృతిపురాణేతిహాసాః॥ పితృపితామహప్రపితామహాదయః ప్రాతిస్వికశుభాశుభకర్మవశేనస్వర్గనరకాప్రాప్నువంతి వసురుద్రాదిత్యరూపాన్ తానుద్దిశ్య పుత్రాదిభిర్బ్రాహ్మణానామంత్ర్య దత్తైరన్నపానవస్త్రహిరణ్యాద్యైర్బ్రాహ్మణాఏవ తృప్యంతి నపితౄదయో నవసురుద్రాదిత్యాః॥ అస్తు సంభవేపి స్వయమనీశానాః కథంస్వర్గాదిఫలం తదాచరితానాం ప్రయచ్ఛంతీత్యాశంక్య తన్నిరాకరణపటూని వచనాని వదామః॥ ఏవంవిద్వాన్పితౄన్యజతె వసవో రుద్రా ఆదిత్యాశ్చాస్యప్రీతాభవంతీతి మైత్రీనసిః॥ నహ్యత్ర దేవదత్తాదయఏవ శ్రాద్ధకర్మణి సంప్రదానభూ

తాః పిత్రాదిశబ్దైరుచ్యంతే। కింత్వధిష్ఠాతృవస్వాదిదేవతాసహితాఏవ యథాదేవదత్తాదిశబ్దైర్నశరీరమాత్రం। నాప్యాత్మమాత్రం। కింతు శరీరవిశిష్టాఆత్మాన ఉచ్యంతే। ఏవమధిష్ఠానసహితాఏవ దేవదత్తాదయః పిత్రాదిశబ్దైరుచ్యంతే. అతశ్చాధిష్ఠాతృదేవతావస్వాదయః పుత్రాదిభిర్దత్తేనాన్నపానాదినా తృప్తాస్సంతాస్తానపి దేవదత్తాదీంస్తర్పయంతి కర్త్రాంశ్చ పుత్రాదీన్ఫలేనసంయోజయంతి యదామాతా గర్భపోషణాయాన్యదత్తేన దౌహృదాన్నపానాదినా స్వయముపభుక్తేనతృప్తాసతీ స్వజఠరపిఠరగతమపత్యం తర్పయతి దౌహృదాన్నాదిప్రదాయినశ్చ ప్రత్యుపకారఫలేన సంయోజయతి తద్వద్వసవో రుద్రా అదితిసుతా ఆదిత్యా ఏతేపితరః పితృపితామహశబ్దవాచ్యా నకేవలం దేవదత్తాదయఏవ శ్రాద్ధదేవతాః శ్రాద్ధకర్మణిసంప్రదానభూతాః కింతు మనుష్యాణాం పితౄన్దేవదత్తాదీన్స్వయం శ్రాద్ధేన తర్పితాస్తర్పయంతి జ్ఞానతృప్త్యాతిశయయోగేన కించ నకేవలం పితౄంస్తర్పయంతి అపితు శ్రాద్ధకారిభ్య ఆయుఃప్రజాంధనంవిద్యాం స్వర్గంమోక్షంరాజ్యం సుఖాని స్వయం ప్రీతాః పితామహాః వస్వాదయః ప్రయచ్ఛంతి। తథాచ యాజ్ఞవల్క్యః॥ వసురుద్రాదితిసుతాః పితరశ్శ్రాద్ధదేవతాః। ప్రీణయంతి మనుష్యాణాం పితౄన్శ్రాద్ధేన తర్పితాః॥ ఆయుఃప్రజాంధనంవిద్యాం స్వర్గం మోక్షం సుఖానిచ। ప్రయచ్ఛంతి తథారాజ్యం నృణాంప్రీతాపితామహాః॥ దేవోయదిపితాజాతశ్శుభకర్మానుయోగతః। తస్యాన్నమమృతంభూత్వా దేవత్వేప్యనుగచ్ఛతి। మర్త్యత్వేభోజ్యరూపేణ పశుత్వేచ తృణంభవేత్। శ్రాద్ధాన్నం వాయురూపేణ నాగత్వేతూపతిష్ఠతి। పానంభవతి యక్షత్వే గృధ్రత్వేచ తథామిషం। దనుజత్వే తథామాంసం ప్రేతత్వే రుధిరోదకం। మానుషత్వేన్నపానాది నానాభోగకరం తథేత్యాదిత్యపురాణే॥

నిమంత్రితబ్రాహ్మణేషు నిజపిత్రాదయోవసురుద్రాదిత్యరూపేణానాస్యా ధ్యేయాః తేన సర్వాంతర్యామీ పితృరూపీ శ్రీజనార్దనః ప్రీతస్సన్ప్రియచ్ఛతి ఫలం పూర్వోక్తమదృష్టమితి నిర్దిష్టం శ్రుతిస్మృతిమతేన నిర్దుష్టం కృతం నాస్తికమతావలంబినాం దురుక్తిజసంశయం సదుక్తిప్రత్యక్షప్రమాణానుమానైః॥

నిత్యశ్రాద్ధవిధానము.

పితృదేవతలనుద్దేశించి యొకబ్రాహ్మణునకు నిత్యమును భోజనమును

౬౧

జేయించుట నిత్యశ్రాద్ధమని జెప్పబడును. పితృయజ్ఞము గతినిగలిగిందునని కూ
ర్మపురాణము.
నిత్యశ్రాద్ధమునకు అర్ఘ్యావాహనములు వసురుద్రాదిత్య దేవతలను జె
ప్పుటయునుబనిలేదు. పార్వణమందన్నియును గలుగవలెననిమత్స్యపురాణము.
నిత్యశ్రాద్ధమందున గంధపుష్పాదులచేతను దనశక్తికొలది సకలపితృగ
ణములనుద్దేశించి బ్రాహ్మణభోజనమొనర్పదగును. ఆవాహనము, స్వధాకా
రము, అగ్నౌకరణము, పిండదానము, బ్రహ్మచర్యము మొదలగు నియమము వి
శ్వేదేవారాధనయును, నిత్యశ్రాద్ధమున విసర్జించి భోజనార్హవస్తువులచే భు
జింపజేయవలెను. యథాశక్తి దక్షిణనిచ్చి నమస్కరించి బ్రాహ్మణుని బం
పించవలెనని ప్రచేతసులు.
శ్రద్ధచేనిచ్చునది గాన శ్రాద్ధమనబడును. నిత్యము ప్రతిదినమొనర్పదగు
శ్రాద్ధము నిత్యశ్రాద్ధమని జెప్పబడును.
ఓయీ నిత్యనైమిత్తికకామ్యభేదముచేతను శ్రాద్ధమును పితృదేవతలను
ద్దేశించి పుత్రాదులచేతను జేయవలెనని జేయనివారికధికప్రత్యవాయ మనియు
నాకర్మచే పితృదేవతలకు స్వర్గాదిలోకప్రాప్తియు తృప్తియు శ్రాద్ధకర్తలకు
నైశ్వర్యారోగ్యపుత్రపౌత్రస్వర్గాదికప్రాప్తియును శ్రుతిస్మృతిపురాణేతిహా
సములాజ్ఞాపించుచున్నవి.
తండ్రి, తాత, తాతతండ్రియు మొదలగువారు ప్రత్యేకము వారుజే
యు శుభాశుభకర్మలననుసరించి స్వర్గనరకములొందుదురు. వసురుద్రాదిత్య
రూపులగు పితృపితామహప్రపితామహులనుద్దేశించి బ్రాహ్మణులను బిలచి
పుత్రాదులచే వారికిచ్చు నన్నపానవస్త్రధనములచే బ్రాహ్మణులుమాత్రమే
తృప్తినొందుదురు గాని పితృపితామహప్రపితామహాదులు గాని వసురుద్రాది
త్యదేవతలు గాని తృప్తినొందరు. ఒకవేళ వారలకు తృప్తి సంభవించినను తా
ము స్వయమె స్వర్గాదిలోకములొందుటకు తృప్తులగుటకు నశక్తులగుటచేత త
మ్మునుద్దేశించి కర్మమును జేయువారలకు స్వయమెటుల పుత్రపౌత్రారోగ్యై
శ్వర్యస్వర్గాదికమివ్వగలరని శంకించి యాశంకను నివారించుటకు తగినవచన
ములను జెప్పుచున్నారము.
పూర్వోక్తమగు పితృదేవతలను బూజించినవారలకు వసురుద్రాదిత్యు
లు ప్రసన్నులగుదురని పైఠీనసులు.
ఈశ్రాద్ధకర్మమునందు పితృపితామహప్రపితామహాదులుమాత్రమే మా

ఖ్యులుగారు. ఇక నేమనిన వారలకధిష్ఠాతలగు వసురుద్రాదిత్యదేవతలతో గూడి యున్నవారలు ముఖ్యులు. ఎటులనిన పితృపితామహప్రపితామహ శబ్దములచే తను శరీరమాత్రము, ఆత్మమాత్రమును గాదు. మరియేమనిన శరీరములతో గూడిన యాత్మలకు జెప్పబడును. ఈప్రకారముగానే అధిష్ఠానదేవతలగు వసురుద్రాదిత్యులతోగూడిన పితృపితామహ ప్రపితామహాదులు పితృశబ్దముచేతను జెప్పబడుదురు. అది హేతువుచేతను పితృపితామహప్రపితామహాదుల కధిష్ఠాతృదేవతలగు వసురుద్రాదిత్యులు పుత్రాదులచే నివ్వబడిన యన్నపానాదికముచేతను తృప్తులైనవారై పితృపితామహప్రపితామహాదులను తృప్తి నొందింతురు. కర్తలగు పుత్రాదులకుగూడ నిహాముత్రఫలము నిచ్చెదరు. ఎటులనిన తల్లిగర్భిణియగునపుడు బంధుసుహృజ్జనులచే నివ్వబడిన యన్నపానాదిక మనుభవించి తాను తృప్తినొంది దనగర్భస్థజంతువునకును గూడ తృప్తినిజేయును. గర్భిణియగు తనకు నన్నాదులనిచ్చినవారలకు ప్రత్యుపకారమును జేయును. అలాగుననే వసురుద్రాదిత్యపితృదేవతలు తృప్తినొంది శ్రాద్ధకర్తల పితృపితామహాదులను జ్ఞానతృప్త్యతిశయయోగముచేతను తృప్తినొందించుటయేగాక శ్రాద్ధమునుంబెట్టినవానికి నాయువును, సంతానమును, ధనమును, విద్యయును, రాజ్యసుఖమును, స్వర్గమును, మోక్షమునుగూడ నిచ్చెదరని యాజ్ఞవల్క్యులు.

శుభకర్మమును జేసి మృతుడైనతండ్రి దేవత్వమునొందినయడల శ్రాద్ధాన్నమమృతమగును. మనుజుడై బుట్టిన శ్రాద్ధాన్నము భోజ్యపదార్థరూపమై మరియు ననేకభోగకరమై, పశుత్వమున తృణమై, సర్పశరీరమొందిన వాయువై, యక్షుడైన పానమై, గద్దైన రాక్షసుడైన మాంసమై, ప్రేతత్వమున రుధిరోదకమై తృప్తులను గావించునని యాదిత్యపురాణము.

నిమంత్రితబ్రాహ్మణులందు శ్రాద్ధకర్త తన పితృపితామహాదులను వసురుద్రాదిత్యరూపముచేతను ఆవాహనమును జేసి ధ్యానమును జేసినటులైన సర్వాంతర్యామియు పితృరూపియునగు శ్రీజనార్దనులు ప్రసన్నులై పూర్వోక్తవ్యాప్తమగు నదృష్టఫలమిచ్చునని శ్రుతిస్మృతిమతముచే నిర్దేశించబడెను.

నాస్తికమతావలంబులయొక్క దుష్టోక్తులచే బుట్టిన సంశయమును సదుక్తులుగల ప్రత్యక్షప్రమాణానుమానములచే దోషరహితమై జేయబడెను.

దేవపూజావిధిః.

అథాతో పరమపురుషస్యాహరహఃపరిచర్యావిధిం వ్యాఖ్యాస్యామః॥ అథమాధ్యాహ్నికస్నానసంధ్యాబ్రహ్మయజ్ఞతర్పణానంతరమహరహః ప్రతి

దినం పరమపురుషస్య విష్ణోః పరిచర్యావిధి మారాధనప్రకారం క్రియాయోగం వ్యాఖ్యాస్యామః విశేషేణాభిధాస్యామః॥ తదుక్తమాగ్నేయపురాణే॥ అర్చనం సంప్రవక్ష్యామి విష్ణోరమితతేజసః। యత్కృత్వా మునయస్సర్వే పరం నిర్వాణమాప్నుయుః॥ అప్స్వగ్నౌ హృదయే సూర్యే స్థండిలే ప్రతిమాసు చ। ఈ ష్వేతేషు హరేస్సమ్యగర్చనం మునిభిస్స్మృతం॥ అగ్నౌ క్రియావతాం దేవో రవౌ దేవో మనీషిణాం। ప్రతిమాస్వల్పబుద్ధీనాం యోగినాం హృదయే హరిః॥ తస్య సర్వగతత్వాచ్చ స్థండిలే భావితాత్మనామితి॥

తథాచకూర్మపురాణే॥ నవిష్ణ్వారాధనాత్పుణ్యంవిద్యతే కర్మవైదికం। తస్మాద్దినాదిమధ్యాహ్నే నిత్యమారాధయేద్ధరిం। తద్విష్ణోరితిమంత్రేణ సూక్తేన పురుషేణతు। నైతాభ్యాం సదృశోమంత్రో వేదేషూక్తశ్చతుర్ష్వపి। నివేదయిత్వా చాత్మానం విష్ణావమితతేజసి। తదాత్మాతన్మనాశ్శాంతస్తద్విష్ణోరితిమంత్రతః॥ అథవా దేవమీశానం భగవంతం సనాతనం। ఆరాధయేన్మహాదేవం భావయిత్వా మహేశ్వరం। మంత్రేణరుద్రగాయత్ర్యా ప్రణవేనాథవా పునః। ఈశానేనాథవారుద్రైస్త్ర్యంబకేనసమాహితః। పత్రైః పుష్పైరథాద్భిర్వా చందనాద్యైర్మహేశ్వరం। అథోన్నమశ్శివాయేతి మంత్రేణానేనపూజయేదితి॥

శ్రీరామచంద్రః॥ మమపూజావిధానస్య నాంతోస్తి రఘునందన। తథాపి వక్ష్యేసంక్షేపాద్యథావదనుపూర్వశః। స్వగృహ్యోక్తప్రకారేణద్విజత్వంప్రాప్య మానవః। సకాశాత్సద్గురోర్మంత్రం లబ్ధ్వా మద్భక్తిసంయుతః। తేనసందర్శితవిధిర్మామేవారాధయేత్సుధీః। హృదయేవానలేవాపి ప్రతిమాదౌ విభావసౌ। శాలగ్రామశిలాయాం వా పూజయేన్మామతంద్రితః। ప్రాతస్స్నానంప్రకుర్వీత ప్రథమందేహశుద్ధయే। వేదతంత్రోదితైర్మంత్రైర్మృల్లేపనవిధానతః। సంధ్యాదికర్మయన్నిత్యం తత్కుర్యాద్విధినాబుధః। సంకల్పమాదౌ కుర్వీత సిద్ధ్యర్థం కర్మణాంసుధీః। స్వగురుం పూజయేద్భక్త్యా మద్బుద్ధ్యా పూజకోమమ। శిలాయాం స్నాపనంకుర్యాత్ప్రతిమాయాంప్రమార్జనం। ప్రసిద్ధైర్గంధపుష్పాద్యైర్మత్పూజా సిద్ధిదాయకా। అమాయికోనువృత్త్యామాం పూజయేన్నియతవ్రతః। ప్రతిమాదిష్వలంకారః ప్రియోమే రఘునందన। అగ్నౌ యజేత హవిషా భాస్కరం స్థండిలే యజేత్। భక్తేనోపహృతంప్రీత్యా శ్రద్ధయా మమవార్యపి। కింపునర్భక్ష్యభోజ్యాదిగంధపుష్పాక్షతాదిభిః। పూజాద్రవ్యాణిసర్వాణి సంపాద్యైవసమారభేత్। చేలాజినకుశైస్సమ్యగాసనంపరికల్పయేత్।తతఃప్ర

విశ్య దేవస్య సంముఖే శుద్ధమానసః। తతో న్యాసం ప్రకుర్వీత మాతృకాం బహి
రంతరాం। కేశవాదీంస్తతః కుర్యాత్ తత్త్వన్యాసం తతః పరం। మన్మూర్తి పంజర
న్యాసం మంత్రన్యాసం తతో న్యసేత్। ప్రతిమాదావపి తథా కుర్యాన్నిత్యమ
తంద్రితః। కలశం స్వపురో వామే క్షిపేత్పుష్పాణి దక్షిణే। అర్ఘ్యపాద్యప్రదా
నార్థం మధుపర్కార్థమేవ చ। తథైవాచమనార్థం తు న్యసేత్పాత్రచతుష్టయం।
హృత్పద్మే భానువిమలాం మత్కలాం జీవసంజ్ఞితాం। ధ్యాయేత్స్వదేహమఖి
లం తయా వ్యాప్తమరిందమ। తామేవావాహయేన్నిత్యం ప్రతిమాదిషు మత్క
లాం। పాద్యార్ఘ్యాచమనీయాద్యైః స్నానవస్త్రవిభూషణైః। యావచ్ఛక్త్యోప
చారైర్వా హ్యర్చయేన్మామమాయయా। విభవే సతి కర్పూరకుంకుమాగరుచం
దనైః। అర్చయేన్మంత్రవిన్నిత్యం సుగంధకుసుమైః శుభైః। దశావరణపూజాం
వై హ్యాగమోక్తాం ప్రకారయేత్। నీరాజనైర్ధూపదీపైర్నైవేద్యైర్బహువిస్త
రైః। శ్రద్ధయోపాహరేన్నిత్యం శ్రద్ధాభుగహమీశ్వరః। హోమం కుర్యాత్ప్ర
యత్నేన విధినా మంత్రకోవిదః। అగస్త్యేనోక్తమార్గేణ కుండే నాగమవిత్తమః।
జుహుయాన్మూలమంత్రేణ పుంసూక్తేన చ వా బుధః। అథవౌపాసనాగ్నౌ వా
చరుణా హవిషాథ వా। తప్తజాంబూనదప్రఖ్యం దివ్యాభరణభూషితం। ధ్యా
యేదనలమధ్యస్థం హోమకాలే సదా బుధః। పార్షదేభ్యో బలిం దత్వా హో
మశేషం సమాపయేత్। తతో జపం ప్రకుర్వీత ధ్యాయేన్మాం యతవాక్స్మరన్।
ముఖవాసం చ తాంబూలం దత్వా ప్రీతిసమన్వితః। మదర్థే నృత్తగీతాదిస్తుతిపా
ఠాదికారయేత్। ప్రణమేద్దండవద్భూమౌ హృదయే మాం నిధాయ చ। శిరస్యా
ధాయ మద్దత్తం ప్రసాదం భావనామయం। పాణిభ్యాం మత్పదే మూర్ధ్ని గృ
హీత్వా భక్తిసంయుతః। రక్ష మాం ఘోరసంసారాదిత్యుక్త్వా ప్రణమేత్సుధీః।
ఉద్వాసయేద్యథాపూర్వం ప్రత్యగ్జ్యోతిషి సంస్మరన్। ఏవముక్తప్రకారేణ పూ
జయేద్విధివద్యది। ఇహాముత్ర చ సంసిద్ధిం ప్రాప్నోతి మదనుగ్రహాత్। మద్భక్తి
యుక్తో యది మామేవం పూజాం దినే దినే। కరోతి మమ సారూప్యం ప్రాప్నో
త్యేవ న సంశయః ఇత్యాధ్యాత్మికరామాయణే॥

నను సర్వగతస్యాశరీరస్య ప్రతికృతిం లోహమృచ్ఛిలాకాష్ఠాదిభిః కృ
త్వార్చయిత్వా ధ్యాత్వా ఇహాముత్ర సంసిద్ధిం సారూప్యం చ లభేతేత్యుక్తం।
తద్విరుద్ధం ప్రతిభాతీత్యాశంక్య నిరాలంబం నిష్కలమతీంద్రియం నిశ్చలమానసే
న ధ్యాతుం న సమర్థా భవంత్యహం మమేతి భ్రాంతా జనాః। సాలంబమనంతక
ల్యాణగుణగణవిశిష్టం భక్తానుగ్రహార్థమంగీకృతలీలాగృహీత కోటికందర్పలా

వణ్యాం స్థిత్యుద్భవ ప్రళయహేతుమశేషజగదాశ్రయం ధ్యాత్వాభ్యర్చ్యభూహు త్వానన్యగేనమనసా తదాకారపరిణమితేన యుగపజ్జనిత విరక్తివివేకాభ్యాం తరంతి భవాంబుధిమిత్యాదౌ సాధనం శ్రుతిస్మృతిభ్యాముక్తం॥

యంసర్వేదేవానమంతి ముముక్షవో బ్రహ్మవాదినశ్చేతి మోక్షార్థినో బ్రహ్మవాదినశ్చ మర్త్యాస్సర్వే దేవాశ్చ లీలయా విగ్రహంకృత్వా భజంతి జగత్కారణమితి సర్వజ్ఞైశ్శంకరభగవత్పాదై ర్వ్యాఖ్యాతా శ్రుతిః॥

అణోరణీయాన్మహతోమహీయా నాత్మాగుహాయాం నిహితోస్య జంతోః। తమక్రతుంపశ్యతి వీతశోకో ధాతుఃప్రసాదా న్మహిమానమీశమితిశ్రుతిః॥ ప్రళయేఖిలవిశ్వతరో ర్బీజభూత మణీయా న్బ్రహ్మాండ లక్షకోటయోధిష్ఠానమభిప్రేత్య సృష్టేరనంతరం మహీయానాత్మా॥ తదుక్తం శ్రీవిష్ణుపురాణే॥ న్యగ్రోధస్సుమహానల్పే యథాబీజే వ్యవస్థితః। సంయమేవిశ్వమఖిలం బీజభూతే తథా త్వయి। బీజాదంకురసంభూతో న్యగ్రోధస్సుసముత్థితః। విస్తారంచ యథాయాతి త్వయాసృష్టం తథాజగదితి॥ అస్య సురనరాదిరూపస్య జంతోర్హృదయపుండరీకమధ్యే విద్యయోపలభ్యమానం నియామకం తం సంకల్పరహితం శమాదిగుణయుక్తోపురుషః తస్య జగద్విధాతృప్రసాదా త్సాక్షాత్కృత్య జన్మమరణాదిశోకరహితో భవతీతి విద్యారణ్యై ర్వ్యాఖ్యాతా॥ చిన్మయస్యాద్వితీయస్య నిష్కళస్యాశరీరిణః। ఉపాసకానాంకార్యార్థం బ్రహ్మణో రూపకల్పనేతి రామతాపనీయోపనిషత్॥

భక్తిఃపరేశానుభవో విరక్తిరన్యత్రచైషత్రికఏకకాలః । ప్రపద్యమానస్య యథాశ్నతస్స్యుస్తుష్టిఃపుష్టిః క్షుదపాయోనుఘాసం॥ దురధిగమాత్మతత్వనిగమాయతవాత్తతనోశ్చరితమహామృతాబ్ధిపరివర్తపరిశ్రమణాః। నపరిలషంతి కేచిదపవర్గమపీశ్వర తే చరణసరోజహంసకులసంగవిసృష్టగృహాఇతి శ్రీమద్భాగవతే॥

దేవపూజావిధానము.

మాధ్యాహ్నిక స్నానసంధ్యా బ్రహ్మయజ్ఞతర్పణానంతరమున ప్రతిదినమాచరించదగు విష్ణ్వారాధనక్రియాయోగమును జెప్పుచున్నారము.

ఏవిష్ణ్వర్చనమొనర్చి సకలమనులును మోక్షమొందుచున్నారో దానిక్రమమును జెప్పుచున్నారమనియు నుదకమున యగ్నిని హృదయమున సూర్యునియందు స్థండిలమున ప్రతిమను వీటిలో దనకిష్టమగు దేనియందైన హరిభావ

నను జేసి యర్చింపుడని మునులచే జెప్పబడెననియు, అగ్నియందు హోమక్రియావంతులకును, విద్వాంసులకు రవియందును, ప్రతిమయందల్పబుద్ధులకును, యోగులకు హృదయమున, భావనేచ్ఛగలవారికిస్థండిలమున బంధహారియగు పరమేశుడుసర్వగతుడౌటవలనభావించియర్చించవలెననియాగ్నేయపురాణము.

విష్ణ్వారాధనముకంటెనధికమగు వైదికము లేనందున దినాదిని మధ్యాహ్నముననిత్యమారాధించవలెహరిననియును, లేక సర్వలోకనియామకుడును, సనాతనుడును, షడ్గుణైశ్వర్యసంపన్నుడునగు మహాదేవుని భావనజేసి పూజింపవలెననియును, తద్విష్ణోరనుమంత్రముచేతనైన, పురుషసూక్తముచేతనైన విష్ణ్వారాధనజేయవలె నీమంత్రములతో సమమగునవి నాలుగు వేదములందు లేవు, తద్విష్ణోరనుమంత్రమువలన తదాత్మయు తత్ప్రశాంతుడునగుచు నమిత తేజస్సుగలవిష్ణువునకు తనయాత్మను సమర్పించుమనియు, లేకుండిన ప్రకాశకుడు నియామకుడు షడ్గుణైశ్వర్యసంపన్నుడు సనాతనుడు మహాదేవుడునగు మహేశ్వరుని భావనజేసి రుద్రగాయత్రీమంత్రము, ప్రణవము, రుద్రస్త్ర్యంబకమును పంచాక్షరీమంత్రములచేతనైన నిశ్చలచిత్తుడైబిల్వాదిపత్రములచేత పుష్పములచేత నుదకముచేతనైన చందనముమొదలగువానిచే బూజించవలెనని కూర్మపురాణము.

శ్రీరామచంద్రులవారు లక్ష్మణులకుపదేశించిన పూజావిధి యధ్యాత్మరామాయణమున జెప్పబడినది జెప్పితిమి.

విష్ణ్వారాధనవిధి యమితమైయున్నది యైనన దిసంక్షేపించి విధినతిక్రమించకుండ జెప్పుదుము.

స్వశాఖోక్త ప్రకారముగ నుపనయనాదిసంస్కారములనొందిన ద్విజుడు సద్గురునివలన విష్ణుమంత్రోపదేశమునొంది భక్తిగలవాడై గురూపదిష్టమార్గముచేతను భగవంతుని సుబుద్ధిగలవాడారాధించవలెను.

హృదయమున నగ్నిని ప్రతిమను సూర్యుని సాలగ్రామశిలయందైనను తంద్రలేనివాడై హరిభావనజేసి పూజించవలెను. ముందుగ దేహశుద్ధికి వేదమంత్రములచే మృల్లేపనవిధానమువలన ప్రాతస్స్నానముజేసి నిత్యమగు సంధ్యాదికర్మను యథావిధిగ విద్వాంసుడు జేయదగును. అటుపైని కర్మసిద్ధికి సంకల్పమును మొదటజేసి గురుపూజను బరమేశభావనచే జేయవలెను.

సాలగ్రామాదిశిలలందు స్నపనము, ప్రతిమలందు మార్జనము, ప్రసిద్ధములగు గంధపుష్పాదులచే జేయు బూజ సిద్ధియొనర్చును.

కుంభము లేక నియమముచే భక్తిశ్రద్ధలుగలిగి భగవంతుని బూజించవలెను. ప్రతిమలందలంకారము ప్రియము- హవిస్సుచేనగ్నిని, సూర్యుని స్థండిలమున బూజించవలె- భక్తిచేనుదకమర్పించిన బ్రసన్నుడగును. భక్ష్యభోజ్యగంధధూపపుష్పాక్షతలచే నర్చించిన సుప్రసన్నుడగునని జెప్పనేల.

పూజాద్రవ్యములన్నిటిని సంపాదించి ప్రారంభించవలె. దర్భాసనము మొదట, నైపైని వ్యాఘ్రకృష్ణాజినములలోనొకటి, దానిపైని వస్త్రమును వేసి దేవునికభిముఖముగ గూర్చుని నిర్మలాంతఃకరణుడై బహిరంతర్మాతృకలు నటుపై కేశవాదిన్యాసము, తత్వన్యాసమూర్తిపంజరమంత్రన్యాసములు దనయందును ప్రతిమాదికమందును నిత్యమును సావధానుడై జేయదగును.

తనకుముందు కలశమును వామభాగమున, పుష్పములను దక్షిణభాగమందుంచదగును. అర్ఘ్యపాద్యమధుపర్కాచమనములనిమిత్తము నాలుగుపాత్రలుంచవలెను.

జీవసంజ్ఞకలిగి సూర్యునివలె తేజోవంతమైన భగవత్కళను హృత్పద్మమున దనదేహమంతటను వ్యాపించునదిగాను ధ్యానించవలెను- అట్టి పరమేశుని కళనె నిత్యమును ప్రతిమాదులందావాహనజేయనగును. పాద్యార్ఘ్యాచమనస్నానవస్త్రవిభూషణాదులచేతను దనశక్తికొలది నమాయకుడై యుపచారములచేనర్చించవలెను. విభవముగలిగిన కర్పూరకుంకుమాగరు చందన బుష్పాదికము మంత్రములచే నిత్యమర్పించదగును.

ఆగమోక్తమగు దశావరణపూజను జేయవలెను. నీరాజన దీప ధూపములు నానావిధ భక్ష్యభోజ్యలేహ్యచోష్యములచే శ్రద్ధగలిగి యర్పింపదగు. శ్రద్ధచేనర్పించిన బరమేశుడనుభవించును.

అగస్త్యోక్తప్రకారముగ నాగమజ్ఞుడగ్నిని కుండమందున మూలమంత్రముచే లేక పురుషసూక్తముతో హోమమాచరించవలె. లేక నౌపాసాగ్నియందు చరువు లేక హవిస్సుతోడను హోమము జేయదగును.

హోమకాలమున విద్వాంసుడగ్నిమధ్యమందు పన్నెండవవన్నెగలబంగరురంగుగల రంగని దివ్యాభరణభూషితుని ధ్యానించవలె. భగత్పార్షదుల కొరకు బలినిచ్చి హోమశేషమును సమాప్తిజేయదగు నటుపైని మౌనియై మంత్రమును జపించుచు దేవుని ధ్యానమొనర్చవలెను. తాంబూలాదికమిచ్చి సంతుష్టుడై నృత్తగీతస్తుతిపాఠాదికమును దేవసన్నిధిని జేయించదగును.

దండమువలె భూమినిబడి దండమర్పించి హృదయమున దేవుని ధ్యానిం

చి భావనామయుడగు దేవదత్తప్రసాదమును శిరమున ధరించి హస్తములచే భగవత్పదముల శిరమున గ్రహించి భక్తియుక్తుడై ఘోరమగు సంసారమువలన రక్షించుమని బలికి నమస్కరించవలెను.

పూర్వమువలె భగవత్కళను దనహృదయారోపణ జేయుటచేత నుద్వాసన జేయవలెను.

ఈప్రకారము శాస్త్రానుసారముగ బూజించిన నైహికాముష్మిక సిద్ధిని దైవానుగ్రహమున బొందును. భక్తియుక్తుడై శ్రీరామచంద్రుల నిత్యము బూజించిన నిస్సంశయముగ సారూప్యముక్తి నొందును.

ఓయీ సర్వాంతర్యామియు నశరీరుడునగు బరమేశుని బ్రతికృతిని లోహము, మృత్తిక, దారువులచే నొనర్చి ధ్యానించి నైహికాముష్మికసిద్ధియును సారూప్యమును బొందునని జెప్పబడెను. ఇది విరుద్ధముగ నగపడుచున్నదియని శంకించుకొని ఇంద్రియగోచరుడు గాక కళారహితుడై యాలంబనముడు రాని దేవుని నిశ్చలమనంబుచే ధ్యానము జేయుట కహంకారమమకారములచే భ్రాంతులగు జనులు సమర్థులు గారు.

హద్దులేని మంగళగుణసముదాయముగలిగి భక్తులననుగ్రహించుట కంగీకరించిన లీలచే గ్రహించబడిన కోటిమన్మథుల సౌందర్యము గలవాడును ప్రపంచపాలనసృష్టినష్టులకు కారణుడును సకలజగదాశ్రయుడునగు సాలంబనమూర్తి ధ్యానార్చనలను జేసి హోమమొనర్చి యతని యాకారముగ బరిణమించి యితరము నొందని మనంబుచే నొకమారెబుట్టిన విరక్తిజ్ఞానమువలన దరించును సంసారార్ణవమునని శ్రుతిస్మృతులచే మొదటిసాధనము జెప్పబడెను.

మోక్షేచ్ఛగలబ్రహ్మాదులును, సకలదేవతలును లీలచేతను విగ్రహమును జేసి భజించుచున్నారని శ్రుతికర్థమును సర్వజ్ఞులగు భాష్యకారులయిన శంకరాచార్యులవారానతిచ్చిరి.

ప్రళయమందఖిలప్రపంచవృక్షమునకు బీజభూతుడై యణుమాత్రముగుచు సృష్ట్యనంతరమున బ్రహ్మాండలక్షకోటులు విరాడ్రూపమున దాల్చి మహాత్ములకు మహత్తరుడగునాత్మ- ఎటులనగా విష్ణుపురాణమందున జెప్పిన సాదృశ్యము జెప్పుదుము. సూక్ష్మమగు మఱ్ఱిగింజయందఖిలమగు వృక్షమణగియుండినట్లును, ఆబీజమంకురించి యధికమగు వృక్షమైనట్లును అట్టి సర్వజగన్నియామకుని సంకల్పరహితుని దేవమనుష్యరూపమగు జంతువుల హృదయపద్మమందు జ్ఞానముచేతబొందబడినవాడై యాజగన్నిర్మాణకుని యనుగ్రహముచేత

సాక్షాత్కారమునచ్చిరేని జన్మమరణాదిదుఃఖరహితుడగుచున్నాడని యాజ్ఞిక్యోపనిషద్వాక్యమునకర్థమును జెప్పిరి.

చిన్మయుఁడద్వితీయుఁడు నిష్కళుఁడశరీరియగు బ్రహ్మకు రూపమును గల్పించుట యుపాసకులయొక్క కార్యముకొరకని రామతాపనీయోపనిషత్.

ఈశ్వరునకు దేహబుద్ధిచే దాసుడను, జీవబుద్ధిచే నతనియంశము నేను ఆత్మబుద్ధిచే నతడే నేనని నాయొక్క నిశ్చలమతియని యుపనిషత్.

భక్తియు నీజ్ఞానుభవమును విరక్తియు శ్రీమదంఘ్రిభక్తిగలిగినవానికి మాకొందగలరెటువలెననిన, భోజనమునర్చువానికి ప్రతిముద్దయందు నాకలి, దప్పిక, యవయవపుష్టియు, నొకమారగునటులయనియు, కష్టముచేనైన బొందశక్యముగాని దేహాత్మతత్వముగలదో అనగా నీయొక్క యాథార్థ్యజ్ఞానముగలదో దానిని పరికాశింపజేసి ప్రాణులను తరింపజేయుటకు రామకృష్ణాద్యవతారములనంగీకరించిన నీయొక్క చరిత్రలనెడు విశేషామృతసముద్రపగాహనముచేత పోగొట్టుకోబడిన యాధ్యాత్మికాది తాపత్రయశ్రమలు గలవారలు ఓయీశ్వరుడా నీయొక్క పాదపద్మసరస్సంబంధులగు హంసలనగా పరమహంసలు వారిసంగమువలన విడువబడిన దేహగేహాద్యనురాగముగలవారలై మోక్షమునైన గోరరని శ్రుతులు భగవంతుని స్తుతి జేయుచున్నవని శ్రీమద్భాగవతము.

అతిథిపూజావిధిః.

అథాతిథిపూజాపరనామకో మనుష్యయజ్ఞో నిరూప్యతే॥ ఆతిథ్యస్య మనుష్యయజ్ఞత్వమాజ్ఞాపయతి శ్రుతిః॥ యద్బ్రాహ్మణేభ్యోన్నందదాతి తన్మనుష్యయజ్ఞస్సంతిష్ఠత ఇతి॥ అతిథిలక్షణమాహ మనుః॥ ఏకరాత్రంతు నివసన్నతిథిర్బ్రాహ్మణస్స్మృతః। అనిత్యంహి స్థితోయస్మాత్తస్మాదతిథి రుచ్యత ఇతి॥ అస్యార్థః॥ ఏకరాత్రిమేవ పరగృహే నివసన్ బ్రాహ్మణోతిథిర్భవతి॥ అనిత్యావస్థానాన్నవిద్యతే ద్వితీయాతిథిరస్యేతి అతిథిరుచ్యతే॥ నైకగ్రామీణమతిథిం విప్రంసాంగతికం తథా। ఉపస్థితం గృహేవిద్యాద్భార్యా యత్రాగ్నయోపి వా॥ ఏకగ్రామనివాసినం లోకేషు విచిత్రపరిహాసకథాదిభిః సంగత్యా వృత్త్యర్థినం భార్యాగ్నియుక్తో గృహే వైశ్వదేవకాలోపస్థితమపి నాతిథిం విద్యాత్। ఏతేన భార్యాగ్నిరహితస్య ప్రవాసినోతిథిత్వమితిబోధితం॥ అప్రణోద్యోతిథిస్సాయం సూర్యోఢో గృహమేధినా। కాలే ప్రాప్తస్త్వకాలేవా నాస్యానశ్నన్గృహేవసేత్॥ సూర్యేస్తమితే గృహస్థేనాతిథిర్నప్రత్యాఖ్యేయః। సూ

ర్యేణోఢః ప్రాపితః। రాత్రౌ స్వగృహగమనాశక్తేః ద్వితీయ వైశ్వదేవకాలే ప్రాప్తః। అకాలే వా సాయంభోజనే నివృత్తేపి నాస్య గృహే అతిథిరనశ్నన్ వసేత్- అవశ్యమస్మై భోజనం దేయం ప్రత్యాఖ్యానే ప్రాయశ్చిత్తగౌరవాద్ధోయమారంభః। అతిథిర్దివాన్యగ్రామమన్యగృహం వా గంతుం సమర్థోభవేత్తథా రాత్రిర్గమనాసంభవాదావశ్యం దేయం॥

అతఏవ విష్ణుపురాణే॥ దివాతిథౌతు విముఖే గతే యత్పాతకంనృప। తదేవాష్టగుణంప్రోక్తం సూర్యోఢే విముఖేగత ఇతి॥ ఆసనావసథౌ శయ్యా మనువ్రజ్యాముపాసనం। ఉత్తమేషూత్తమంకుర్యాద్ధీనేహీనం సమేసమం॥ యదిత్వతిథిధర్మేణ క్షత్రియో గృహమావ్రజేత్। భుక్తవత్స్వక్తవిప్రేషు కామంతదపి భోజయేత్॥ వైశ్యశూద్రావపి ప్రాప్తౌ కుటుంబే తిథిధర్మిణౌ। భోజయేత్సహభృత్యైస్తౌ వానృశంస్యం ప్రయోజయన్॥ అదత్వాతు య ఏతేభ్యః పూర్వం భుంక్తే విచక్షణః। సభుంజానో నజానాతి శ్వగృధ్రైర్జగ్ధిమాత్మనః॥ దేవాన్ఋషీన్మనుష్యాంశ్చ పిత్రౄన్గృహ్యాశ్చ దేవతాః। పూజయిత్వా తతః పశ్చాద్గృహస్థశ్శేషభుగ్భవేత్॥ మనుష్యయజ్ఞమహరహః కర్తవ్యతావశ్యక మకరణే ప్రత్యవాయంచ కథయిత్వా దృష్టఫలమదృష్టఫలం కథయంతి మన్వాదయః॥ విద్యాతపస్సమృద్ధేషు హుతం విప్రముఖాగ్నిషు। నిస్తారయతి దుర్గాచ్చ మహతశ్చైవ కిల్బిషాత్॥ ధన్యం యశస్యమాయుష్యం స్వర్గ్యం చాతిథిపూజనమితి మనుః॥ అస్యార్థః॥ విద్యాతపస్తేజస్సంపన్నవిప్రాణాం ముఖాని హోమాధికరణత్వేనాగ్నితయా నిరూపితాని హవ్యకవ్యాదిప్రక్షిప్తమిహలోకే దుస్తరాద్వ్యాధిశత్రురాజపీడాదిభయాన్మహతశ్చ పాపాదముత్ర నరకాత్త్రాయతే। ధనాయ హితం ధనస్యనిమిత్తంవా ధన్యం ఏవం సుకీర్తిశ్చిరజీవనాదయోప్యతిథిపూజనేన లభేదితి॥

అస్కన్నమవ్యథంచైవ ప్రాయశ్చిత్తైరదూషితం। అగ్నేస్సకాశాద్విప్రాగ్నౌ హుతం శ్రేష్ఠమిహోచ్యత ఇతి యాజ్ఞవల్క్యః॥ అస్యార్థః। అగ్నేస్సకాశాదగ్నిసాధ్యాద్భూరిదక్షిణాద్రాజసూయాదేరపి విప్రాగ్నౌహుతం శ్రేష్ఠముచ్యతే। ఏతదస్కన్నం క్షరణహితం అవ్యథం పశుహింసారహితం ప్రాయశ్చిత్తైరదూషితం ప్రాయశ్చిత్తాయాసరహితం యథాన్నపానదానేన ప్రాణినామతీవ పుష్టిస్తుష్టిస్తృష్ణానష్టిశ్చ భవతి। తథైవ భూహిరణ్యాంబరభూషణగజాశ్వరథకన్యాదానైర్నభవతీతి ప్రత్యక్షం॥ అన్నగంహి భూతానాం జ్యే

ష్టం తస్మాత్సర్వౌషధముచ్యతే అన్నాద్భూతాని జాయంతే జాతాన్యన్నేన వర్ధంతఇతిశ్రుతేరన్నదః ప్రాణదఇతి దృఢంవదామః॥ యత్పృథివ్యాంవ్రీహియవంహిరణ్యంపశవస్త్రియః। ఏకస్యాపినపర్యాప్తమిత్యాదిప్రమాణాన్యపిసంతి॥

వైశ్వదేవానంతరం ముహూర్తస్యాష్టమభాగ ప్రతీక్షణ మతిథ్యాగమనార్థమకృత్వా నభోక్తవ్యమిత్యుక్తమతిథియజ్ఞకరణావశ్యకద్యోతనార్థం మార్కండేయపురాణే॥ వైశ్వదేవంహి నామైతత్సాయంప్రాతరుదాహృతం। ఆచమ్యచ తతఃకుర్యాత్ప్రాజ్ఞో ద్వారావలోకనం॥ ముహూర్తస్యాష్టమంభాగ ముదీక్ష్యోహ్యతిథిర్భవేత్॥ అతిథిం తత్రసంప్రాప్త మన్నాద్యేనోదకేనచ। సంపూజయేద్యథాశక్తి గంధపుష్పాదిభిస్తథేతి॥

అతిథిపూజావిధానము.

దేవపూజానంతరమునందతిథిపూజయను రెండవపేరుగల మనుష్యయజ్ఞము నిరూపించబడుచున్నది.

బ్రాహ్మణులకొరకన్నమునిచ్చుట మనుష్యయజ్ఞమాచరించుటయని శ్రుతి యాజ్ఞనిచ్చుచున్నది.

ఒకతిథిమాత్రమితరునిగృహమందుండు బ్రాహ్మణు డతిథియనబడునని యు నేకగ్రామవాసియగువాడు లోకమందగు విచిత్రపరిహాస కథాప్రసంగ సంగతిచేతను వృత్తినిగోరి భార్యయు, నగ్నియును గలవాడై వైశ్వదేవకాలమందితరుని యింటికి వచ్చినను యతిథియనబడడని మనువు.

భార్యయు, నగ్నియును సమీపమునలేక మరియొకగ్రామమునుంచివచ్చినవాడుమాత్రమె యతిథియని తాత్పర్యము. సూర్యాస్తమయమైనపిమ్మట వచ్చు నతిథికవశ్యమును భోజనము జేయించవలెను. పగలన్యగ్రామమైన మరియొకగృహమునకైన బోగలడు. రాత్రి వెళ్లజాలడు. పగటియందతిథి విముఖుడై గృహస్థునిచే నిరాకరించబడిబోవుటచేత వచ్చుపాపముకంటె నెనిమిదిరెట్లు రాత్రి నిరాకరించు గృహస్థునకు వచ్చునని శ్రీవిష్ణుపురాణము.

శయ్యాసనస్థలాదికమొసగుటలో నుత్తమ సమాధమ తారతమ్యములననుసరించి జరుపదగు- బ్రాహ్మణగృహమునకతిథిధర్మముతో క్షత్రియుడు వచ్చినటులైన యాగృహదంపతులు వెనుకకునుండి దనయింటికివచ్చిన బ్రాహ్మణులకు ముందు భుజింపచేసి యటుపైని క్షత్రియుని భుజింపచేయదగును. వైశ్యశూద్రులు బ్రాహ్మణకుటుంబమునకతిథిధర్మముగలవారై వచ్చిన బ్రాహ్మణక్షత్రియభోజనానంతరము దంపతులభోజనమునకుం బూర్వము భృత్యులతో

గూడ భుజింపజేయదగు- గృహస్థుడు దయాళుడై పైనజెప్పిన యతిథి మొదలు భృత్యులవరకు భుజింపజేయక వారలనతిక్రమించిన దోషమును దెలియనివాడగుచు ముందుగ గృహస్థుడే భుజించినటులైన వాని నరకమున గెద్దలును కుక్కలును తినును.

పితృదేవర్షి మనుష్యగృహదేవతారాధనజేసి గృహస్థుడు శేషమును భుజింపవలెనని పంచయజ్ఞావశ్యకత్వమును మనువు జెప్పిరి. మనుష్యయజ్ఞమనుదినముజేయుట యావశ్యకమనియు నదిజేయకుండిన ప్రత్యవాయి యగుననియును దృష్టఫలమదృష్టఫలమును మన్వాదులు జెప్పుచున్నారు.

విద్యాతపస్సులుగలిగిన బ్రాహ్మణులకు హవ్యకవ్యము లిచ్చినవాడు దనకష్టముల వ్యాధిశత్రుపీడరాజదండనలవలనగొప్పదోషములనుంచి తరించుచున్నారనియు- కీర్తికరము, ఆయుర్వృద్ధిప్రదము, స్వర్గదాయి, ధనప్రీతము,నతిథిపూజనమని మనువు.

విశేషదక్షిణగలిగిన రాజసూయాదియాగములకంటెను విద్యాతపస్సులుగల బ్రాహ్మణులకు హవ్యకవ్యములిచ్చుట శ్రేష్ఠము. ఎందుచేననిన- అతిథిపూజనమునందు పశుహింసాధికము లేదు. ఉరణరహితము విధినతిక్రమించినదను ప్రాయశ్చిత్తములు లేవనియును యాజ్ఞవల్క్యర్షి.

ప్రాణులకన్నపానదానములిచ్చుటచేనగు పుష్టియు, తుష్టియు, తృష్ణానష్టియును, భూమియు, స్వర్ణాంబర భూషణగజరథాశ్వ కన్యాదానములగాదు- వాటిచే దృప్తినొందక యధికమునకాసింతురు.

భూతములకన్నమన్నిపదార్థములకంటె నతిశయమది హేతువుచే నన్నము సర్వౌషధమనబడును. అన్నభక్షణచేతనే శుక్లశోణితములై భూతోత్పత్తియగు నందువలనే దిరుగ శరీరాభివృద్ధియగునని యుపనిషత్తు. అటులగుటచే నన్నమిచ్చువాడు ప్రాణమిచ్చువాడని దృఢముగ మేము బల్కుదుము.

భూమియందుండన్నిపశువులు ధాన్యాదికము ద్రవ్యము స్త్రీలు నొకనికిచ్చినను దృప్తిలేదు. భోజనవస్తువులు దనపొట్టబట్టుటకంటె నధికమిచ్చినను బుచ్చుకొనజాలడు.

వైశ్వదేవానంతరమున ముహూర్తములో నెనిమిదవభాగముమట్టుకతిథివచ్చిన బిలచి యర్చించుటకు దనద్వారమున నిరీక్షించుమనియు నతనియన్నోదకగంధపుష్పాదులచే దనశక్తికొలది బూజించక గృహస్థు భుజించగూడదనియును మార్కండేయపురాణము.

భోజనవిధిః.

అథాతోభోజనవిధిం వ్యాఖ్యాస్యామః॥ భోజనం భుక్తిః- భుజపాలనాభ్యవహారయోః- తస్యవిధిం వ్యాఖ్యాస్యామః॥ దక్షః॥ పంచమేచతథాభాగే సవిభాగో యథార్హతః। దేవపిత్రమనుష్యాణాం కీటానాంచోపదిశ్యతే। సంవిభాగం తథాకృత్వా గృహస్థశ్శేషభుగ్భవేదితి॥ సంవిభాగోవిభజ్యప్రదానం॥

సాయంప్రాతర్ద్విజాతీనా మశనం దేవనిర్మితం। నాంతరాభోజనం కుర్యాదగ్నిహోత్రసమోవిధిరితి మనుః॥ తస్మాద్విరహ్నోమనుష్యేభ్యఉపహ్రియతే ప్రాతశ్చసాయంచ తస్మాత్త్రిరహ్నః పశవః ప్రేరతే ప్రాతస్సంగవే సాయమితి యాజుషశ్రుతిః॥ అనడ్వాన్బ్రహ్మచారీచ ఆహితాగ్నిశ్చతేత్రయః। అశ్నంతఏవ సిద్ధ్యంతి నైషాంసిద్ధిరనశ్నతాం॥ దివాచనభుంజీతాన్యత్ర ఫలమూలేభ్యఇత్యాపస్తంబః॥ భారవహనవేదాధ్యయన గురుశుశ్రూషాగ్నిపరిచర్యాక్షమార్థం క్రమాదేతే తుష్ట్యాశ్నంతః పుష్టాభవేయు రిత్యనుజ్ఞాతం॥ ఋషిభిర్ద్విరశనముక్తం విప్రాణామప్రవాసినాం। సతతం నిత్య మహానిచ తథా తమస్విన్యాసార్ధప్రహరయామాంతం॥ అహనీతి॥ సతిసంభవే పంచమభాగపరం దక్షదర్శనాత్॥ తమస్విన్యాం రాత్రౌ సార్ధప్రహరయామాంతః। అర్ధప్రహరసహితప్రథమప్రహరే। ఏవంచ మన్వాదావపి సాయంప్రాతశ్శ్రుతదనుసారావ్యాఖ్యేయం॥ చరకస్తు॥ యామాదర్వాఙ్నభుంజీత యామయుగ్మం నలంఘయేత్। రాత్రియామాంతరే భుక్త్వా స్వపేద్యామద్వయం సుఖీతి॥ దినప్రహరమధ్యే పూర్వోక్తప్రకృష్టకర్మాచరణప్రవచనేనప్రబోధితత్వాదుత అహన్యేవ పునర్బుభుక్షా జాయతేతిచ। యామద్వయాత్పూర్వంభోజనే సతి త్రియామాయాః పూర్వయామే భోక్తుం క్షుధా నోత్పద్యతఇతిచ। రజన్యాః ద్వితీయప్రహరకృతభోజనేన నిద్రాసమయస్యాజీర్ణంచ యామద్వయస్వపనాసంభవశ్చ। ఏతైరకాలకృతకృత్యైరుత్పద్యంతే వివిధారుజఇత్యాహారనిద్రావేళానియమం దర్శితవాన్॥ తదుక్తం సుశ్రుతే॥ సుఖముచ్చైస్సమాసీనస్సమదేహోన్నతత్పరః। కాలేసాత్మ్యం లఘుస్నిగ్ధంక్షిప్రముష్ణం ద్రవోత్తరం॥ బుభుక్షితోన్నమశ్నీయాన్మాత్రావద్విగతాగమః। కాలే భుక్తం ప్రీణయతి సాత్మ్యమన్నం నబాధతే। లఘుశీఘ్రం వ్రజేత్పాకం స్నిగ్ధోష్ణం బలవహ్నిదం। క్షిప్రం భుక్తం సమంపాకం యాత్యదోషం ద్రవోత్తరం। సుఖం జీవతి మాత్రావద్ధాతుసామ్యం కరోతిచ। అతీవాయతయామస్తు క్షపాయేష్వృతుషు స్మృతాః। తేషుతత్ప్రత్యనీకాఢ్యం భుంజీతప్రాతరేవతు। యేషుచాపి భవేయుశ్చ ది

వసా భృశ ... షుతత్కాలవిహితమపరాహ్ణే ప్రశస్యతే । రజ
న్యాం దివ ... చాపి సమాస్మృతాః। కృత్వా సమమహోరాత్రం
తేషు భుంజీ ... ప్రాప్తాతీతకాలంవా హీనాధికమథాపివా । అ
ప్రాప్తకాలే ... రేష్వాలఘూవరః। తాంస్తాన్వ్యాధీనవాప్నోతి మర
ణంవా నియచ్ఛతి। ... కాలే భుంజానో వాయునోపహతేఽనలే। కృచ్ఛ్రాద్వి
పచ్యతే భుక్తం ... ంచ నకాంక్షతి। హీనమాత్రమసంతోషం కరోతిచ బ
లక్షయమితి॥

భోజనవిధానము.

దేవపూజానంతరమునందు భోజనవిధానమును జెప్పుచున్నారము. భుజధాతువునకు పాలనమును తినడమును అర్థము. దానివిధానమును విశేషముగా తెలియజేయుచున్నాము. భోజనమునకై సిద్ధపరచిన యన్నమందైదవ భాగము దేవపితృమనుష్యకీటకాదులకు తదనుగుణముగా పంచిపెట్టుట సంవిభాగమనిపించుకొనును. గావున దేవాదులకు విభజించి గృహస్థు శేషించినపదార్థము ననుభవించవలయునని దక్షుడు.

సాయంప్రాతఃకాలములయందు ద్విజులకు రెండుమార్లు దేవతలచే నిర్మించబడినది. మరల మరల భుజించగూడదు. ఇటుల జరిగించిన భోజనమగ్నిహోత్రము జేయుటతో సమమైనవిధియని మనువు.

సాయంప్రాతఃకాలములయందు మనుష్యులకును ప్రాతస్సంగవసాయంకాలములయందు పశువులకును భోజనమని యాజ్ఞవల్క్యశ్రుతి. వృషభమును బ్రహ్మచారియు నాహితాగ్నియు నీముగ్గురును దృఢముగ భుజించుచుండినయుపయోగములేకుండిన గార్యమునకుపయోగించరు. పగలుభోజనమొకపర్యాయమెతప్ప నితరకాలములయందు కందమూలఫలములకంటె నన్నము భక్షించగూడదని యాపస్తంబులు.

వృషభము బరువు మోయుటకును బ్రహ్మచారి గురుశుశ్రూష జేయుటకాహితాగ్ని వహ్నిపరిచర్యనొనర్చుటకును తుష్టిగా భుజించినపుష్టికలిగి యుపయోగించెదరని యనుజ్ఞ జేయబడెను.

ప్రవాసములేని బ్రాహ్మణులకు రెండుమారులు భోజనములు ఋషులచే జెప్పబడెను. ఎల్లప్పుడును పగటియందును రాత్రియందును జామున్నరపర్యంతము భోజనమునకు సమయమని నిర్ణయించబడెను. మన్వాదిస్మృతులయందు సాయంప్రాతశ్శబ్దములకు దీనిననుసరించి వ్యాఖ్యానము సేయదగును.

పగలు జామునకు లోనుగ భోజనముసేయుతగదు. రెండుజాముల న తిక్రమించదగదు. రాత్రియందు యామములోగా భుజించి పైని రెండుయామములు నిద్రించిన సుఖియగునని చరకుడనుఋషి. పగలుజామునకు లోనుగ భోజనముసేయుతగదనుట పూర్వోక్తమగు సత్కర్మాచరణమునకు వ్యవధి కలుగదనియును పగటియందె తినుగ నాకలి కలుగుననియును రెండుజాములకుపైని భుజించతగదనుట రాత్రి జామునకులోనుగ భుజించుటకు యాకలి కలుగదనియును రాత్రి రెండవజామున భుజించిన నిద్రజాలక యజీర్ణ ముత్పన్నమగుననియు నిట్లు సుప్తకాలభోజనాదులవలన నానారోగము లుత్పన్నమగునని యాహారనిద్రలకు కాలము నియమించబడెను.

ఇందుకు సుశ్రుతమందును జెప్పబడెను. సుఖముగ నున్నతాసనమందు సమదేహుడై కూర్చుండి యుక్తకాలమందు క్షుధానుసారముగ చులకదనము గలిగి చమురుగలిగి వేగముగజీర్ణించునట్టి వేడిగలుగు నన్నాదికమును ద్రవద్రవ్యముత్తరమందు గలుగునట్లుగ నాకలిగలవాడై మోతాదుగా పైనిజెప్పినశాస్త్రనియమితకాలము నపేక్షించక తత్కాలానుగుణముగ భుజించవలయునని జెప్పబడెను.

కాలమునందు భుజించునది ప్రీతినిబుట్టించును. సాత్మ్యమగునన్నము బాధించదు. లఘుపదార్థము శీఘ్రముగ జీర్ణమగును. చమురుగలిగినది బలమును, వేడిగలుగునది జఠరమును వృద్ధిబొందించును. వేగముగ భుజించిన సమముగ పచనమగును. ద్రవోత్తరమైన దోషముగలుగకుండును. మోతాదువలన సుగమముగ జీర్ణించి సమధాతువును జేయును. రాత్రి యధికమగు కాలమందున ప్రాతఃకాలమందు భుజించవలయును. పగలధికమగు కాలమందరాహ్ణమందు భుజించవలయునని జెప్పుట వ్యతిరిక్తఫలాదికమును భుజించిన యాచారకాండకు బాధించదు. అహోరాత్రములు సమమగుకాలమందు కాలమును విభజించి భుజించవలయును. ఆకలిలేకుండిన మిగుల నాకలిసహించినవిమ్మట భుజించుట అప్రాప్తకాలభోజనమనుపించుకొనునందువలన శరీరమందు లాఘవములేక ననేకవ్యాధులను బొందించును. లేక మృతినిబొందించును. ఉక్తాతీతకాలమందు భుజించిన వాయువుచే జఠరము గొట్టబడి కష్టమువలన నన్నమును జీర్ణింపజేయును. మరలభోజనము నపేక్షించకుండును. తుష్టిపుష్టులులేక బలమును క్షయింపజేయును.

పుణ్యగంధశ్శస్తమాల్యధారీచైవ నరేశ్వర। నైకవస్త్రధరో ధౌతపా

ణిపాదో మహీపతే। విశుద్ధవదనః ప్రీతో భుంజీత నవిదిఙ్ముఖ ఇతి శ్రీవిష్ణుపురాణేభిహితత్వాదనులేపనపుష్పధారణగుణానితల్లక్షణానిచవిశేషేణాభిధాస్యామః॥

చందనభేద తల్లేపనగుణాశ్చ.

చందనం ఘుసృణోపేత మీషత్కస్తూరికాయుతం। అదాచోద్వర్తమేదంగం పశ్చాత్తుంచ ప్రలేపయేత్॥

చందయతీతి చందనః చదిఆహ్లాదనే। కేస్తూయతఇతి కస్తూరీ ష్టుఞ్ స్తుతౌ॥ శ్రీఖండేన విలేపనం తనుభృతా మంగేష్వనంగోద్భవం క్రీడాలంపటచేతసా మతితరా మానందకందాంకురం। కక్షోరస్థల కంఠనాళ విగళద్దుర్గంధ నిర్నాశనం వర్ణ్యం వాతకఫాస్రపైత్త్యశమనం సౌభాగ్యదం మోహనం॥

లేపం చందనకర్దమేనరచితం సౌభాగ్యసంపత్కరం పుష్టిం సంతనుతే విసర్పకహరం పైత్త్యాస్రశోపంహరేత్। దాహోదేహగతిం నభిత్తి తరసా తత్త్ద్ధురితౌ తద్గుణం పుష్ట్యైః పూర్వకృతైర్విశిష్టమనుజైర్యుక్తం వినాలభ్యతే॥

అథాతస్సంప్రవక్ష్యామి ఋతుకాలానులేపనం। భోగినాం సౌఖ్యజననం దుఃఖదారిద్ర్యనాశనం॥ హిమాంబుషిక్తేన సుపేషితేన జాతీప్రసూనాద్యధివాసితేన। పాటీరపంకేన కృతప్రలేపో ప్రశస్యతే శారదదోషశాంత్యై॥ వసంతకాలే ఘుసృణేనయుక్తం కస్తూరికాచందనచారులేపః। ఆవాసితంచేన్నవమల్లికాభిస్త్రిదోషజిన్మన్మథజన్మభూమిః॥ హిమసలిలవిసృష్టం చందనంచంద్రయుక్తం సురభితమతిహృద్యైర్మల్లికాద్యైః ప్రసూనైః। అపహరతిజనానాం తాపమాలేపమాత్రాన్నిఖిలమపి నిదాఘే కామసౌఖ్యం తనోతి॥ కృష్ణాగరుస్నేహవిమిశ్రితేన కస్తూరికాకర్దమమర్దితేన। కాశ్మీరపంకేన కృతప్రలేపో హైమంతికానాశు నిహంతిదోషాన్॥ విక్రృష్ణకృష్ణాగరుకుంకుమాద్యం కస్తూరికాచందనచారులేపః। పుష్పైస్సుధూపైఃపరివాసితంస్యాద్వర్షాసు వాతాదినివారణాయ॥ చందనేన సహసూక్ష్మపేషితం కుంకుమం సమృగనాభిసాంకవం। లేపమేదగరుతైలవిమిశ్రం శీతకాలభవదోషశాంతయే॥

చందనం దేశభేదేన చతుర్విధముదాహృతం। శ్రేష్ఠంమలయజంతత్రమధ్యమం యవనోద్భవం। అధమం బర్బరోద్భూతం దుష్టం పాంచాలసంభవం॥ చతుర్విధలక్షణాన్యుచ్యంతే॥ మధువర్ణం కటుశీతలం మలయజం శ్రేష్ఠంచ తద్గంధికం॥ ఆపీతచ్ఛవితిక్తశీతలగుణం తద్యావనం మధ్యమం॥ శ్వేతంచాంద్రకవర్తితాంకలయతే తచ్చాధమం బర్బరం॥ దుష్టం క్లిష్టమగంధముష్ణమధురం పాంచాలదేశోద్భవం॥ యస్యచ్ఛేదేరుణస్నిగ్ధం ఖాదే తిక్తం సుగంధిచ। పీతంఘర్షేసి

తంశోషేతచ్ఛ్రేష్ఠం చందనం స్మృతం॥ ఖాదేతిక్తం కసేపీతం ఛిందేరక్తం తు లాఘుకః। గ్రంథికోటరసంయుక్తం షట్వధం గంధముత్తమం॥ దుష్టలక్షణాని వదామః॥ నిస్సారం బర్బరం రూక్షం శ్వేతంలఘుశిలాతలే। నిర్గంధ మగ్నితోయాభ్యాం క్లిష్టం తద్దుష్టచందనం॥ పునశ్చందనగుణాన్బ్రూమః॥ శ్రీగంధం మేహకుష్ఠం క్రిమివిషనిచయం శ్లేష్మకండూనిహన్యాచ్ఛ్రేష్యం దాహపైత్యప్రదర మరుచికం హంతి వాంతివ్రణఘ్నం। శీతంసుస్వాదుతిక్తం శ్రమరుధిరహరం తీవ్రతాపజ్వరఘ్నం లక్ష్మీవాసం విసర్పిభ్రమమదశమనం శీతలం దేవపూజ్యం॥ దుష్టచందనమతీవపైత్యళం ప్లీహపాండుమదదాహకారిణం। తిక్తమల్పకటుచామ్లపైత్యకృద్వాతనాశనకరం బలహీనం॥

రక్తచందనమప్యాహుస్స్వాదుతిక్తం సుశీతలం। రక్తోద్రేకహరంహంతి పైత్యకోపం సుదారుణం॥

చందనభేదములు వాటిలేపనగుణములు.

పవిత్రమగు గంధపుష్పమాలికలను ధరించి హస్తములను పాదములను గడిగి పరిశుద్ధముఖుడగుచు భుజింపవలయుననియు ఏకవస్త్రధరుండును అగ్నియాదివిదిఙ్ముఖుండునై భుజించదగదనియు విష్ణుపురాణమందు జెప్పబడుటవలనచందనపుష్పధారణగుణములను లక్షణములనువిశేషముగ జెప్పుచున్నారము.

కుంకుమతోగలసిన చందనములో నించుకకస్తూరిగలిపి ముందుగ శరీరమున నలుగుబెట్టి యనంతరమందా చందనమును బూయవలెను. ఆహ్లాదమును గలిగించునదియని చందనశబ్దమునకర్థము- స్తుతిజేయబడునదియని కస్తూరీశబ్దమునకర్థము.

శరీరధారులకవయవములయందు చందనలేపనము మన్మథోద్దీపకమును రతిలంపటులకు మిగులనానందకరమును- బాహుమూలో రుమూలకంఠనాళములవలన గలుగు దుర్గంధముల నశింపజేయును. వాతమును, కఫమును, రక్తపైత్యమును శమింపజేయును. సౌభాగ్యప్రదమును, మోహకరమును, పుష్టికరమును, విసర్పాదిరోగకరమును, దేహతాపాపనోదమును. ఋతుభేదమువలన గుణవిశేషము గలిగించు నిట్టిచందనము పూర్వపుణ్యము గలుగు నుత్కృష్టులచే ననుభవింపబడును.

ఇంక ఋతువులననుసరించి గంధలేపనవిశేషములను వ్రాయుచున్నారము. ఇది భోగవంతులకు సౌఖ్యజనకమును దుఃఖదారిద్ర్యనాశనమును.

శరదృతువునందు పన్నీటితో గంధముదీసి జాజిపువ్వులు మొదలగువా

టిచే వాసితమగు మంచిగంధము పూయుట ప్రశస్తము.

వసంతర్తువున కుంకుమ కస్తూరియును గలిపి మల్లెపువ్వులచే వాసితమగు చందనపంకము బూసిన త్రిదోషశాంతినిజేసి మన్మథోత్పత్తిని జేయును.

గ్రీష్మర్తువునందు పన్నీటితో గంధముదీసి కర్పూరముగలిపి రక్తోత్పలాది కుసుమములచేత వాసితమైన చందనము ఆలేపనమాత్రముచేత జనులయొక్క నిఖిలమగు తాపమున్ను హరించి మన్మథసౌఖ్యమును జేసును.

హేమంతఋతువునందు కృష్ణాగరుసంబంధమగు నత్తరవుతో మిశ్రితమై కస్తూరీ కుంకుమపువ్వు పీటిచే మర్దితమగు చందనము బూసిన సకలదోషములను శోషింపజేయును.

వర్షర్తువునందు కృష్ణాగరుగంధమును కస్తూరీకుంకుమాదులతో గలిపి పువ్వులచేతను మంచిధూపములచేతను వాసితమగునది పూసిన వాతాదినివారణమగును.

శైశిరర్తువునందు హేమంతర్తూక్తచందనమందించుకంత జవ్వాది గలిపి బూసిన తత్కాలదోషశాంతికరమగును.

దేశభేదముచే జందనము నాల్గువిధములందు మలయజము శ్రేష్ఠము. యవనదేశోద్భవము మధ్యమము. బర్బరదేశసంభవమధమము. పాంచాలదేశజాతము దుష్టము. ఈనాల్గింటికి లక్షణములను జెప్పుచున్నారము.

తేనెరంగు చేదు చల్లదనమును గలుగునది మలయజమిది శ్రేష్ఠము. గుంపులును గలిగియుండవలయును.

పచ్చదనముచేదుగలిగిచల్లదనముగలయదియవనదేశభవముమధ్యమము.

తెల్లనిదియు నలుపురంగుగలదియు బర్బరదేశసంభవ మధమము.

వాసనలేక పరుషమై యుష్ణమై మధురమైయుండు చందనము పాంచాలదేశీయమిది దుష్టము.

ఏచందనకాష్ఠము ఛేదించిన నెరువు చమురును గలిగియుండునో తినిన చేదుగలిగి సుగంధయుక్తమై యరగదీసిన పచ్చనై యుండిన తెల్లనై యొప్పు చందనము శ్రేష్ఠము.

మరియును తూచిన బరువుగలిగి గ్రంధికోటరయుక్తమగు చందనము త్తమమింక దుష్టలక్షణములను జెప్పుచున్నారము.

చేవలేక గరుగుగలిగి పరుషమై తెల్లనై చులకనై యగ్నియందు వేసిన యుదకముతో రాసిన నిర్గంధమై క్లిష్టమై యుండునది దుష్టచందనము.

మరియు చందనగుణములను జెప్పుచున్నారము. శ్రీగంధము పేహంకు ష్ఠమను క్రిమివిషాదులను శ్లేష్మమును దురదలను పోగొట్టును. నేత్రములకు చల్ల చేయును. దాహము పైత్యము రక్తస్రావము అరోచకము వాంతి వ్రణము వీటిని శాంతింపజేయును. శ్రమను దుష్టరక్తమును తాపజ్వరమును బోగొట్టును. లక్ష్మీకరము శీతలము రాజపూజ్యము. దుష్టచందనముబూసిన పైత్యము శ్లీహపాండు మదదాహములను గలిగించును. తీక్ష్ణమై యించుక చేదు కలిగినది యామ్లపైత్యములను బుట్టించును. వాతమును బలమును బోగొట్టును.

రక్తచందనము స్వాదు, చేదు, చల్లదనమును గలిగి రక్తదోషమును, పైత్యప్రకోపమును బోగొట్టునని చెప్పబడును.

జవాదీగుణాస్తల్లేపనవిధిశ్చ.

అథ జవాదిగుణాంస్తల్లేపనవిధించ వివిచ్యామః॥ శుద్ధా రాజకుమార భోగసుఖదా సౌభాగ్యపుష్టిప్రదా హృద్యా స్వేదమలాదిమోచనకరీ లావణ్యసంధాయినీ। దోషఘ్నీ శ్రమకుష్ఠదుర్మతిహరా కాంతామనోరంజనీ భూతప్రేతపిశాచదర్పశమనీ శ్రేష్ఠా జవాదీస్మృతా॥ స్నిగ్ధోష్ణోమధురస్సతిక్తలవణస్స్యందో గురుః పిచ్ఛల స్స్వచ్ఛశ్శుక్లవివర్ధనో విషహరః కేశ్య స్సుగంధీశుభః। కండూకుష్ఠకఫానిలః క్రిమిహరః కాంత్యావహః పుష్టికృద్వశ్యో వర్ణబలప్రదో మృగమదస్సౌభాగ్యలక్ష్మీకరః॥ జవాదిలేపనంకుర్యాద్ధేమంతే ప్రబలేపిచ। బాహుమూలే శ్రవణయోర్నాభికంఠస్థలేషుచ। ఉత్తమాంగోత్తరోష్ఠేచ పాదాంగుష్ఠే ప్రలేపమేత్॥

జవాదిలేపనవిధియు గుణములును.

జవాదిగుణములను దానిబూయురీతిని వివేచనము జేసెదము. జవాది పరిశుద్ధమైనది రాజులకు భోగసౌఖ్యమును జేయును. సౌభాగ్యపుష్టిప్రదమగునది- మనోహరమగునది చెమటమొదలగు మాలిన్యములను బోగొట్టును. లావణ్యమును జేయును. శ్రమ కుష్ఠు బుద్ధిజాడ్యము మొదలగు దోషములను నశింపజేయును. స్త్రీమనోరంజకమై యుండి భూతప్రేతపిశాచాది దర్పములను శాంతింపజేయును. శ్రేష్ఠము. మరియును చమురుగలిగి వేడిమి మాధుర్యతిక్తరసములును గలిగి చిక్కనై బరువుగలిగి కరడుగట్టి పరిశుద్ధమై శుక్లవృద్ధిని జేయును. విషహరము కేశసంస్కారయోగ్యము మంచిగంధముగలదైనై దురదలను శ్లేష్మమును వాతమును క్రిములను హరించును- కాంతినిజేయును.

పటిబలమగు హేమంతర్తువునందు బాహుమూలముల కర్ణముల నాభిని కంఠము శిరమునందు త్రిరోష్ఠమున పాదాంగుష్ఠమున జవాది పూయవలయును.

కస్తూరీలక్షణ తద్గుణాశ్చ.

అథ కస్తూరీగుణాదీన్వ్యాఖ్యాస్యామః॥ కేలికా తిలకా తద్వత్కులత్థా పిండికాపిచ। నాయికాచేతి నిర్దిష్టా కస్తూరీ పంచధాబుధైః॥ క్రమేణ లక్షణం తాసాం॥ కేలికా చూర్ణరూపస్యాత్తిలకాతిలసన్నిభా। కులత్థాచ కులత్థాభా పిండకాతు తతోధికా। తతోపి నాయికా స్థూలా శ్రేష్ఠా తాసు యథోత్తరం॥ కామరూపోద్భవా శ్రేష్ఠా నేపాళోద్భవాచ మధ్యమా। కాశ్మీరదేశసంభూతా కస్తూరీ త్రివిధాస్మృతా॥

కామరూపే కృష్ణవర్ణా నేపాళే లోహితప్రభా। కాశ్మీరే కపిలాచ్ఛాయా కస్తూరీ పరికీర్తితా॥ యా గంధం కేతకీనాం వహతి పరిమళాద్వర్ణతః పింజరాభా ఖాదే తిక్తా కటూష్ణా లఘుపరిమళతా వర్ధితా చిక్కణం స్యాత్। దగ్ధా సా యాతిచాస్మిన్చిమిచిమి కురుతే చర్మగంధం హుతాశే సాశుద్ధా శోధనీయా పరిస్యగతనుజా దేవభూపాలయోగ్యా॥ యా స్నిగ్ధా ఘ్రాణసంగంధంవహతి విశిష్టా పాకే పచ్యమానా నిశ్శేషాయాతిపిష్టా భవతి హుతవహే భస్మతామేతి సద్యః। యాచన్యస్తా తులాయాం కలయతి లఘుతాం మర్దనేరూక్షతాంచ జ్ఞేయా కస్తూరికేయం ఖలుకృత్రిమతిభిః కృత్రిమా నైవ సేవ్యా॥ గుర్వీమాంసలరక్తాభా రూక్షవర్ణాచ నిష్ఠురా। పాకే నష్టరజోగంధా కస్తూరీనప్రశస్యతే॥ యాస్థాపితా భస్మతలేసతోయా ముహూర్తమాత్రం పరిచింతనీయా। పీతోదకా రక్తసమానవర్ణా కస్తూరికా కృత్రిమజాతిరేషా॥ కరతలజలమధ్యే స్థాపయిత్వా మృగోద్ధం పునరపి తదవశ్యం చింతనీయం ముహూర్తం। యదిభవతి జలస్థం తజ్జలం పీతవర్ణం నభవతి మృగనాభిః కృత్రిమేతిప్రసిద్ధా॥ క్రమేణ పంచవిధకస్తూరీగుణా వివిచ్యంతే॥ కస్తూరీ సకషాయతిక్తకటుకా క్షారః కటుష్ణో లఘుస్స్నిగ్ధా బద్ధమలాదిదోషశమనీ బల్యా మృదుః కేలికా। వాతాసృక్క్రిమిదోషశోభవమథుస్త్వగ్దోషవిస్సర్పజిత్కండూ కర్కశకార్ష్ణ్యఘోరపిటకా క్షీణేంద్రియత్వాపహా॥ కస్తూరీకఫవాతరక్తశమనీ హృద్యా సుగంధప్రదా సౌభాగ్యప్రభవా యశస్కరవతీ వశ్యాత్పరం బృంహణీ। శ్యామా కాంతికరీ త్రిదోషశమనీ సౌభాగ్యసంపత్కరీ జంతుఘ్నీ తిలకా సతిక్తకటుకా ప్రాయస్సదా శోభనీ॥ సౌఖ్యం సంతనుతే యశోదయకరీ నేత్రోత్స

వోత్పాదినీ॥ కస్తూరీకఫవాతరక్తశమనీ హృద్యాసుగంధప్రదా సౌభాగ్యప్రభవా యశస్కరవతీ వశ్యా పరం బృంహణీవృష్యాకాంతికరీ శుభాశుభకరీలావణ్యలక్ష్మీకరీ యత్స్నాశోభవిషాపహా శ్రమహరా తిక్తా కుళుద్ధా సదా॥ కస్తూరీమనసోవయే మదకరీ వశ్యాపరం పిండికా వాతోసృక్కఫపైత్య పిత్త పిటకా కండూస్సదాహారిణీ। చేతఃకాంతిహరీ విషజ్వరహరీ కాంతామనోహారిణీ శ్రీసౌభాగ్య యశస్కరీ మలహరీ లక్ష్మీకరీభూభుజాం॥ కస్తూరీ సురభిః కఫార్తి పిటకా కండూతివిధ్వంసినీ సౌభాగ్యామలదోష మోచనకరీ వృష్యాగురుః బృంహ్యణీ। తేజఃకాంతివివర్ధనీ విషహరీ చేతోవికారాపహా వాల్యంపుష్టియశస్కరీ జ్వరహరీ సౌలభ్యసంధాయికా॥ కస్తూరీ స్మరమందిరేచవసతిం ఫాలే గళే వక్షసి స్యాద్బాహ్వోః కుచమండలేచ కురుతే శోభాం కురంగీదృశాం। తత్త్వత్కుక్షికుచాక్షిసంధిషు పునస్సౌఖ్యార్థమేవంభజేత్తాంస్యాత్సర్వరుజాపహా స్వపజనై ర్నిత్యం ముహుస్సేవ్యతే॥ కస్తూర్యండోతిసురభిః ప్రీతిపుష్టిబలావహాః। వృష్యశ్శ్రిమక్లమహరః కఫానిలహరంపరం। మృగనాభిభవస్స్నిహాశ్శశికస్తూరికాస్వితః। మూర్ఛామదభ్రిమాలక్ష్మీ వాతపైత్యకఫార్తిజిత్॥ సుశీతంవాతఘ్నం క్రిమివ్రణహరం కుష్ఠశమనం సుగంధం ప్రాత్యండం సుబలమశనోత్కాంతిమధికం। మనోజ్ఞోయంకండూశ్శమయతి పరం శుక్లమధికం శ్రియంకీర్తిం తేజః ప్రియమపి తనోత్యాశు విషనుత్॥

పంచవిధకస్తూరీలక్షణములు వాటిగుణములును.

ఇటుపైని కస్తూరియొక్క గుణములు మొదలగువాటిని జెప్పుచున్నారము.

కేళికా- తిలకా- కుళుద్ధా- పిండకా- నాయికా యని యైదువిధములు కస్తూరి. క్రమముగా వీటిలక్షణములను జెప్పుచున్నారము.

కేళికయను కస్తూరి పూర్ణరూపమైయుండును. తిలకయనునది తిలలవలె నుండును. కుళుద్ధయనునది ఉలవలవలెనుండును. పిండకయనునది యులవలకంటె పెద్దపెద్దయుండలుగలిగియుండును. నాయికయనునది నింతకంటెపెద్దయుండలుగలదైయుండును. వీటిలో పూర్వపూర్వముకంటె నుత్తరోత్తరము శ్రేష్ఠము.

కామరూపదేశమందుబుట్టిన కస్తూరి నలుపుగలిగియుండును- ఇది యుత్తమము. నేపాళదేశమందు బుట్టనయది మెరుపుగలిగి యుండు నది మధ్యమము. కాశ్మీరదేశీయము కపిలవర్ణ మదియధమము.

ఏకస్తూరి మొగలిపువ్వులవాసన పింజరవర్ణమును గలిగి చేదు, వగ్ర, వేడి, చులకదనము, మర్దించినపైని నునుపుగలిగి నిప్పుమీద వేసిన చిమిచిమిధ్వనితో కమురువాసనగలిగియుండునో యది మంచిమృగములవలన బుట్టినట్టిది శ్రేష్ఠమనియు దేవతలకు రాజులకును యోగ్యమనియు జెప్పబడెను.

ఏకస్తూరి కమురులేక పొగవాసనగలిగియుండునో యది యగ్నియందు వేసిన పిండివలెనుడికి యప్పుడే భస్మమగునో త్రాసుయందు వేసిన చులకదనము ను మర్దించిన గరుగుగలిగియుండునో యది కృత్రిమమని జెప్పబడును. బుద్ధిమంతులచే నది విడువదగినది.

బరువు, చిక్కన, రక్తవర్ణము, కరుకు, నిష్ఠురవర్ణముగలిగి వహ్నియందుంచిన భస్మమైనను లేక కాలిపోయినను కస్తూరి ప్రశస్తము గాదు. ఏకస్తూరి యుదకముతో గలిపి భస్మస్థలమందుంచి ముహూర్తమాత్రము చూచిన యుదకమును హరించి మెరుపుగలదైయుండిన నాకస్తూరి కృత్రిమజాతియని తెలియదగును. హస్తతలమందు జలముంచి యందు కస్తూరివేసి ముహూర్తమాత్రమైనపిమ్మట నాజలము పచ్చనది గాకపోయిన యది కృత్రిమమని ప్రసిద్ధము.

అయినవిధములగు కస్తూరిగుణములను జెప్పుచున్నారము. కస్తూరి వగరు, చేదు, యుష్ణను గలిగి యించుకంత వేడి, చులకదనము, నునుపు గలిగి మలబంధాదిదోషహారియై బలకరమై మృదువై యుండునది కేళియను కస్తూరి. ఇది వాతము, రక్తదోషము, క్రిమిదోషము, శోభరోగము, వమనము, విసర్పి మొదలగు చర్మదోషము, దురదమొదలగు దద్రుదోషములను, కృశత్వమును, క్షీణేంద్రియత్వమును బోగొట్టును.

కఫవాతరక్తములను శమింపజేయును- హృద్యము, మిక్కిలిగురుత్వమును జేయునది- శ్యామలకాంతిని జేయును- త్రిదోషహరము- సంపత్కరము- క్రిమినాశనము- చేదు, వగ్ర గలుగును. ఇది తిలకయనుకస్తూరి- సౌఖ్యమును, కీర్తిని, దయను, నేత్రోత్సవమును జేయును.

కఫవాతరక్తములను బోగొట్టి మనోహరమై, సుగంధమై, సౌభాగ్యప్రదమై, కీర్తికరమై, వశీకరమై, గురుత్వముసేయునదియై, బలకరమై, కాంతిప్రదమై, శుభాశుభముల జేయునదియై శరీరశోభను గలిగించి కుష్ఠుశోభవిషాదులను హరించి శ్రమహారమై, చేదుగల కస్తూరి కుళుద్ధయనబడును.

పిండకయను కస్తూరి మదనోదయమందు మదకరము- వశంకరము- వాతరక్తకఫపైత్యపిటకకండూదోషములను హరించును. మనస్సునకు ప్రసన్నతనిచ్చును. పపజ్వరములను పోగొట్టును. స్త్రీలకు మనోహరము, సౌభాగ్యకీర్తి

కరము- మలనాశకము- రాజులకు లక్ష్మీకరమై యుండును. తేజఃకాంతులను జేయును- విషమునణచును- మనోవికారములనూరపరచును- యశఃపుష్టులను జేయును- జ్వరమును హరించును- సౌభాగ్యమునుగూర్చును- పిండయను కస్తూరి పరిమళముగలిగి కఫమును, దురదను, మాలిన్యదోషములను పోగొట్టును. సౌభాగ్యప్రదము- తుష్టికరము- విషహరము- తేజఃకాంతులను వృద్ధిబొందించును.

నాయికయను కస్తూరి పుష్టిని కీర్తిని ఆరోగ్యమును జేయును. లలాటమందును, గళమందును, వక్షస్థలమందును, బాహువులందును, కుచములయందును, ఊరుమూలమందును ధరించిన స్త్రీలకు శోభను జేయును. మరియును కుక్షి భ్రూమధ్యము మొదలగు స్థలములయందు ధరించు రాజులకు సుఖమును జేయును.

కస్తూరిపిల్లి పరిమళముగలిగి సంతోషమును పుష్టిని బలమును జేయును. క్రిమమును, శోషమును, కఫమును, వాయువును బోగొట్టును.

కస్తూరిచమురులో కర్పూరమును, కస్తూరియునుగలిపి సేవించిన మూర్ఛ, మదము, భ్రమము, అలక్ష్మి, త్రిదోషము మొదలగు పీడలను బోగొట్టును.

బూతిపిల్లిగడ్డ మేహవాతములను, క్రిములను, కురుపులను, కుష్ఠును శాంతింపజేయును. పరిమళముగలిగి బలమును కాంతిని బుట్టించును. శుక్లాభివృద్ధిని జేయును. తేజఃకీర్తి లక్ష్మీకరము- విషహరము.

అగరు తత్తైలగుణాస్తద్ధారణవిధిశ్చ.

కృష్ణాప్రధానమగరు మజ్జత్యంభసి లోహవత్। ఉత్తరేస్యత్రసంకాశం మధ్యమంతు విముచ్ఛ్రధాః॥ సుగంధం మధురం స్వేదమేదోదౌర్గంధ్యనాశనం। కటుతిక్తం గురుస్నిగ్ధం వాతఘ్నంచ కఫాపహం। శీతం నేత్రరుజం హంతి మాంగళ్యం కుష్ఠనుత్పరం॥ అగరువాతబలస్యవినాశనం కటుకతీక్ష్ణమయూక్షమతీతలం। ఘుస్పణసానుబలంచ సమీరజిత్సరుచిరం వ్రణశోధనరోపణం॥ కృష్ణాగరుశ్లేష్మహరం విషమేహహరం పరం। స్నిగ్ధం తిక్తం కటూష్ణంచ పవనామయనాశనం॥ దుర్గంధం హంతి తిక్తం సకటుకమగరు స్వేదమేదఃకఫఘ్నం శ్రోత్రే నేత్రేచ కుష్ఠే హితమనిలహరం స్నిగ్ధముష్ణం క్రిమిఘ్నం। తత్తైలం తీక్ష్ణముష్ణం సకటుకముదితం శ్లేష్మమేదోనిలఘ్నం హృద్యంకాసం నిహన్యాత్క్రిమికులశమనం వైత్యరక్తాపహంచ॥ శశికస్తూరిసంయుక్తం శతపత్రాంబువర్ధితం। సుగంధమగరుస్నేహాః కించిదుష్ణాః స్రిపైత్యజిత్॥ కక్షభాగే కంఠసంధౌ నాభౌ

కంక్షణయోరపి। స్వేదదౌర్గంధ్యనాశార్థమాలిపేదగరుద్రవం॥ హృష్య మాహ్లాదనం హృద్యం నిర్మలం శీతలం లఘు। గ్లానౌ పైత్యే కఫే దాహే హితం పుష్పోద్భవం జలం॥

అగరును దానితైలగుణములును ధారణవిధియును.

కృష్ణాగరు యుదకమునందు యినుమువలె మునుగు నిది శ్రేష్ఠము. ఆకువలె తేలినయగరు మధ్యమమని పెద్దలు సెప్పెదరు. పరిమళముగల్గి మనోహరమై స్వేదాదిదుర్గంధము నణచును. చేదు, వగ్ర, బలువు, నునుపును గల్గి వాతకఫములను హరించును. నేత్రరోగమును కుష్ఠును హరించును. కృష్ణాగరు శ్లేష్మమును, విషమును, మేహమును వారించును. క్రిములను బోగొట్టును.

ఈకృష్ణాగరుతైలము వెట్టజేయును. శ్లేష్మమును, మేదస్సును, వాయువును, శ్వాసకాసలను, రక్తపైత్యమును, క్రిములను నశింపజేయును.

కర్పూరము కస్తూరియును గలపి తామరపువ్వుల మకరందముతో గూర్చిన యగరుతైలము రక్తపైత్యమును హరించును. కక్షములందు, కంఠసంధులను, నాభియందు, నూరుసంధులందును చెమటవలనబుట్టిన దుర్గంధము నణచుటకు కృష్ణాగరుద్రవమును బూయవలెను.

పన్నీరు, కేవడా మొదలగు పుష్పరసములు సంతోషమును, శరీరోల్లాసమును, నిర్మలత్వమును, చల్లదనమును గలుగజేయును. శరీరము వాడిన పైత్యకఫదాహాదులయందును మిక్కిలి హితమై యుండును.

కుంకుమభేదా స్తద్గుణాశ్చ.

అథకుంకుమభేదాంస్తత్తద్గుణాంశ్చవ్యాఖ్యాస్యామః॥ కుష్కాదశాయాం కుమితి కూయతే కుంకుమం॥ కుశబ్దే॥ కాశ్మీరజం బాహ్లీకసంభవంచ। నేపాళజం పారసిదేశజంచ క్రమేణ తల్లక్షణముచ్యతేధ॥

అతిరక్తం చిక్కణంచ కించిద్ధూస్రలాగ్రకేసరం। కల్హారగంధిసుస్నిగ్ధం శ్రేష్ఠంకాశ్మీరకుంకుమం॥ బాహ్లీకదేశసంజాతం కుంకుమంపాండువర్ణకం। మధుగంధయుతం తిక్తం మధ్యమం సూక్ష్మకేసరీ॥ నేపాళదేశసంభూతం హరిద్రాగంధికుంకుమం। అతిచిక్కణమాతామ్రి మధురం సూక్ష్మకేసరం॥ ఆపాండురం ఖరంస్థూలం కేసరం మధుగంధిచ। పూర్వోక్తగుణతోహీనం పారసీకంచ కుంకుమం॥

పాకేస్వాదు రసే చ తిక్తకటుకం స్నిగ్ధోష్ణతీక్ష్ణం రసం వృష్యం హృద్యతమం విషవ్రణహరం మేధ్యం త్రిదోషాపహం। ఆయుష్యం మదశోషకృచ్ఛ్రస్వనత్వగ్దృక్శిరోరోగజిత్ కామ్యం శ్రీమతి వర్ణకాంతిబలకృత్ సౌభాగ్యదం కుంకుమం॥ కుంకుమం సురభి తిక్తకటూష్ణం కాసవాతకఫకంఠరుజాఘ్నం। మూర్ధశూలవిషదోషమోచనం శోభనం చ తనుకాంతికరం చ॥ కుంకుమం జయతి పాండుమంధనం కండుకుష్ఠపిటకాదినాశనం। లింగపామరసదోషనాశనం దద్రుశోభపిటకాక్షిరుగ్గ్రహం॥

కుంకుమపువ్వుయొక్క భేదములును వాటిగుణములును.

కుంకుమపువ్వుగుణమును జెప్పుచున్నారము. ఎండినప్పుడు కుంకుమయని పలుకునదిగాన కుంకుమయనబడును. కాశ్మీర, బాహ్లీక, నేపాళ, పారసీక దేశములయందు పుట్టిన కుంకుమపువ్వు నాలుగువిధములు కలది.

ఏటిలక్షణములను జెప్పుచున్నారము. కాశ్మీరదేశమునందగు కుంకుమపువ్వు మిక్కిలియెఱుపు చిక్కని యించుకముతక పొడవుగల కేసరములు గలిగి యెల్లగలువవాసనతో చమురుగలిగియుండునది శ్రేష్ఠము.

బాహ్లీకదేశమునందగు కుంకుమపువ్వు పాండువర్ణముగలిగి మధుగంధము, చేదు, సన్నమగు కేసరములతోనుండును. ఇదిమధ్యమము,

నేపాళదేశమునందగు కుంకుమపువ్వు పసపుగంధము గలిగి మిక్కిలి చిక్కనై యెఱుపు మధురము సూక్ష్మకేసరములు గలిగి పైనిజెప్పినదానికంటె తక్కువదయ్యుండును.

పారసీకదేశమునందు పుట్టినకుంకుమపువ్వు- పాండువర్ణము, పారుష్యము, స్థౌల్యము, మధుగంధముగల కేసరములతో నొప్పునది పూర్వోక్తమైన దానికంటె హీనము.

కుంకుమపువ్వు పరిపాకమునందు పరిమళము రుచియందు వెగటును, చేదును రసమునందు నునుపును, వెట్టయును మనోహరము- బలకరము- పవిత్రము- త్రిదోషహరము- ఆయుర్వర్ధనము- మద శోష మూత్రకృచ్ఛ్రస్వనరోగములను చర్మదృష్టిశిరోరోగములను బోగొట్టును. కోరతగినది- శోభను, మతిని, దేహకాంతిని, బలమును జేయునది.

పాండు కండూ కుష్ఠ కంతులను, లింగరోగములను, గజ్జిని, రసముల వలనబుట్టినదోషములను, దద్రు పొంగు నేత్రరోగములను బోగొట్టును.

కర్పూరభేదాస్తద్గుణాశ్చ.

అనేకశాస్త్రాంతరతస్సారం సంగృహ్య యత్నతః। కర్పూరాది సుగంధానాం వర్గోఽత్ర సముదీర్యతే॥ కల్పతే సుఖాయ కర్పూరం। కృపూసామర్థ్యే॥

శశిప్రభం శంఖనిభం శ్యామం కృష్ణంచ పీతకం। కర్పూరం పంచధా వింద్యాత్కృతాకృతవిభేదతః॥ శాండిల్యమతే॥ పోతాశ్రయం భీమసేనం చంద్రభాసాహ్వయంతథా। ఈశావాసం రజఃపుంజం ఘనసారంచ బూటికం। హిమవాలం తుషారంచ హిమశీతలపిచ్ఛకే। ఇత్యాదీన్ప్రాహ శాండిల్యో భేదాన్కర్పూరజాన్బహూన్॥

పోతాశ్రయంతు కర్పూరం స్ఫటికాభం సుదుర్లభం। తథైవభీమసేనంచ విశుద్ధం పాండురప్రభం। చంద్రవద్భాసతే యస్తు చంద్రభాసం తదుచ్యతే। ఈశావాసంతుకర్పూరమీషత్పీతం సితంరజః। రజఃపుంజసమాభాసం రజఃపుంజం తదుచ్యతే। మనశ్శిలానిభాభాసం సుశ్వేతం ఘనసారకం। జూటికాఖ్యం భవేత్తద్వజ్జూటికాసదృశప్రభం। హిమవాలుకసంకాశం కర్పూరం హిమవాలుకం। తుషారాఖ్యంతు కర్పూరం తుషారకణికాకృతి। హిమవచ్ఛీతలాభాసం ప్రశస్తం హిమశీతలం। శుద్ధస్ఫటికవచ్ఛుభ్రం కర్పూరం పిచ్ఛికాహ్వయం। ఏతత్సమస్తం జానీయాత్పూర్వంపూర్వంగుణాధికం। తత్రాప్యన్యం భవేత్తుద్రం స్ఫటికాభం సుదుర్లభం॥

స్వచ్ఛం భృంగాభపత్రంలఘుతరవిశదం తోలనే తిక్తకస్స్యాత్స్వాదే శైత్యంసుహృద్యంబహుళపరిమళామోదసంబంధదాయి।నిస్నేహందార్ఢ్యపత్రం శుభతరమితిచేద్రాజయోగ్యంప్రశస్తం కర్పూరంచాన్యథాచేద్బహుతరవమనస్ఫోటదాయి వ్రణస్స్యాత్॥ కర్పూరం కటుతిక్తకం సుమధురం శీతం జ్వరచ్ఛేదనం చక్షుష్యం విశదం కఫాస్రవిషజిత్తృడ్దాహకృచ్ఛ్రప్రణుత్। కండూతిక్రిమిహృత్క్షతక్షయహరం కాంతిప్రదం శ్రీకరం జిహ్వాస్తంభగళగ్రహాస్యజడతాపైచ్ఛిల్యదౌర్గంధ్యజిత్॥ పీతం పోతాశ్రయం వశ్యం భీమ ఈశానవాశ్యకం। ఘనసారంచచీనీకమిక్కూరాచాష్టధా స్మృతం॥ ఘనసారం శ్వేతవర్ణమీశావాసంచ రక్తకం। పీతంచ పీతవర్ణంచ కృష్ణం పోతాశ్రయం తథా। వశ్యం గోధూమవర్ణంచ చీనీకం తోయవర్ణకం। ఇక్కూరాక్షీరవర్ణంచ భీమసేనం తథైవచ॥

హిమస్తిక్తః ప్రాయః కటుమధురకృత్పీనసకరస్తృషాదాహంవాన్యాన్నయనజనితవ్యాధిశమనః। హితోసౌ శైత్యాత్త్రైశ్వరదిచ నిదాఘే నతు హిమే వ్రణచ్ఛేదీవీర్యం వితరతి రుచిం శ్యామలశశీ॥ అభ్రికాహ్వయశశీ వృషప్రద

శ్లేష్మకోపశమనస్సుశీతలః। అంగదాహశమనస్తృషాపహః స్స్వాదుతిక్తకటు
కోస్రపైత్యహా॥ వర్ణ్యాఖ్యకర్పూరమతిప్రసన్నం శ్లేష్మాపహం కాంతికరం ల
ఘు స్యాత్। క్షారాన్వితం రేచనమగ్నికారి ఛర్దిఘ్నహన్యాత్తు సుభగాతిగంధి॥ భీ
మసేనతుహినాంశురుజ్జ్వలశ్శీతలశ్చరమధాతువర్ధనః। దాహమోహవమనస్తృ
షాపహః ఖాదనే కటురసస్సమంజసః॥ ఈశావాసశశీమదభ్రమహరస్తృష్ణాం
గదాహాపహః శ్వేదోన్మాదవికారహా బలకరః కాసంజయేత్స్రంసనః। శోషవ్యా
ధిహరః క్రిమిక్షయకరః సౌభాగ్యసంవర్ధనో వృష్యః ప్రీతికరో మనోమలహరః
పైత్యశ్రమోయచ్ఛతి॥ మేఘసారతుహినాంశురుజ్జ్వలః ప్రాయశః కటుకతిక్త
కషాయః। ఛర్దిపైత్యశమనోఽగ్నిదీపనశ్లేష్మదోషహరతి సంతతం క్షయం॥ పుష్టిః
కుష్ఠమతో మదభ్రమహరస్స్వేదాస్రపైత్యాపహం జంతూనా ముపశీర్ణవాం
తిశమనశ్చీతివాచ్యశ్చశీ। తిక్తస్తీవ్రసమగ్రగంధజటిలశ్చుక్కుటీయేయోజితస్త్ర
త్రద్యోతగదే దదాతి చలనం శూలాతికాసాన్హరేత్॥ అత్యుత్తమం చిక్కుర
నామధేయం కర్పూరమాష్టంభజితానరాణాం। త్రిదోషవైవర్ణ్యహరం క్రిమి
ఘ్నం నేత్రామయఘ్నం లఘుదీపనీయం॥ దగ్ధాఖ్యకర్పూరకముష్ణవీర్యం వాతా
పహం శ్లేష్మహరం లఘూష్ణం। హేమంతకాలే హితమగ్నికారీ కర్పూరమిష్టం
నవపీనసేషు॥ కర్పూరస్తరుదాహజిత్కాసనజిత్కంఠ్యం కఫచ్ఛేదకృత్తిక్తః పై
త్యకరః ప్రసేకశమనం పైచ్ఛిల్యదౌర్గంధ్యజిత్। అటోపారుచివహ్నిసాదశమ
నో దంతస్థిగత్వాపహస్తృష్ణారోచకనాశనోఽనిలహరః ప్రాయః ప్రమేహాప
రః॥ కర్పూరం కటుతిక్తంచ మధురం శంఖామయఘ్నం పరం కృచ్ఛ్రఘ్నం విష
దోషనాశనకరం కృష్ణాస్రపైత్యాపహం। చక్షుష్యం జ్వరదాహవేగశమనంఛ
ర్ద్యర్తినాముత్తమం రక్తష్ఠీవనసన్నిపాతశమనం లక్ష్మీకరం దేహినాం॥ కర్పూ
రం కఫవర్గశోషణకరం మేదఃకరం శ్రీకరం కండుఘ్నంచ సమస్తజంతునివహ
ప్రధ్వంసనం సంసనం। నానారోగహరం గళగ్రహగదాప్రధ్వంసనం పైస్యా
హం జిహ్వాస్తంభహరం సతిక్తవిశదం దౌర్గంధ్యవైకల్యజిత్॥

త్రైలం కర్పూజాతం ప్రబలపవనజిత్రైత్యకృచ్ఛ్లేష్మహారీ మేదోఘ్నం
భేదిహృద్యం క్రిమిహరమరుచిం కుష్ఠమష్టాదశంచ। కుర్యాద్దానద్యమానోద్భవ
సకలగదాన్హంతి రోగాన్సృక్ప్రభాన్ దంతానాం చంచలానాం దృఢకరమన
లోద్దీపనం కాంతిదంచ॥ రత్యుత్సాహకరం విశేషకలితావాచావిశాలోద్భవం
శైత్యం ప్రీతికరం మహాబలకరంషణ్మాత్రిదోషాపహం। వాతశ్లేష్మనికృంతనం
లపనదుర్గంధం హరత్యాఖిలం కర్పూరం శకలంతు సేవితముదం భూపైస్సదా
సేవ్యతాం॥

కర్పూరం పలమాత్రంచ మృణాలరసమర్దితం। అథవోత్పలజే యానం మర్దయేచ్ఛుద్ధిర్భవిష్యతి॥

కర్పూరభేదములు వాటిగుణములును.

సకలశాస్త్రసారమును బ్రయత్నమున సంగ్రహించి కర్పూరము మొదలగు సుగంధవర్గము నిచట జెప్పుచున్నారము. సుఖముకొరకు కల్పించబడునది గాన కర్పూరమనబడును.

చంద్రునివలె, శంఖమువలె, శ్యామలమై, కృష్ణవర్ణమై, పచ్చనై పంచ విధములుగలిగి యకృతకృతకభేదముచే నుండును.

పోతాశ్రియమనియు, భీమసేనమనియు, చంద్రభాసమనియు, నీశావాసమనియు, రజఃపుంజమనియు, ఘనసారమనియు, జూటికమనియు, హిమవాలమనియు, తుషారమనియు, హిమశీతలమనియు, పిచ్ఛకమనియు శాండిల్యమతమున కర్పూరము పదివిధములు.

స్ఫటికనిభమై పోతాశ్రియముండు నది దుర్లభము. భీమసేనము నిర్మలమై తెల్లగనుండును, చందురినిచందమున యందమైయుండు నది చంద్రభాసము. కొంచము పచ్చనై తెల్లనిరంగుగల రజము ఈశావాసము. రజముయొక్క పుంజమువలెనుండునది రజఃపుంజము. మనశ్శిలవలెనుండి తెల్లనైనది ఘనసారము. జెటలవలె నెరసినగునది జూటికమనబడును. ఇసుకవలెనుండునది హిమవాలుకము. మంచుకణికలవలెనుండునది తుషారము. హిమమువలె చల్లనైనది హిమశీతలము. శుద్ధస్ఫటికమువలె నచ్ఛమైనది పిచ్ఛలము. మొదటినుంచి శ్రేష్ఠమును గ్రహించదగును.

నల్లనిపత్రమందుంచిన దెల్లనై, తినినతిక్తమై, తూచిన చులకనై, శీతలమై, హృద్యమై, పరిమళమిచ్చును. చమురులేక గొప్పపలుకులు గలిగినటులైన శుభదాయకము- రాజయోగ్యమును. లేకుండిన వమనమును, శౌక్కులను, వ్రణములను బొడమించును.

కర్పూరము చేదై, వెగటై, మనోహరమై, శైత్యమై, తాపమును బోగొట్టును, దృష్టిప్రసాదమును జేయును. నిర్మలముగనుండును. కఫమును, కన్నీళ్లగారుటను, విషబాధను, దాహమును, మంటలను, మూత్రకృఛ్రమును, దురదలను, పురుగులను నరుకును. క్షయను బోగొట్టును. కాంతిని శోభను జేయును. జిహ్వారోగ గళరోగ ముఖవివర్ణతలను చిక్కనగు కఫదౌర్గంధ్యములను గొట్టును.

పీతము, పోతాశ్రియము, వశ్యము, భీమము, ఈశానవాశ్యకము, ఘన

సారము, చీనీకము, ఇక్కిరయు నిది యెనిమిది విధములు. ఇందులో ఘనసారము తెల్లనిది. ఎఱ్ఱనిది ఈశావాశ్యకము. పచ్చనిది పీతము. నల్లనిది పోతాశ్రియము. వశ్యము గోధూమవర్ణకము. చీనీకము జలముతో సరియగు రంగుగలది. క్షీరవర్ణకమిక్కిరయనునది. భీమసేనము పాలరంగుగలదై యుండును. దీనిగుణము చల్లదనములేదు. వఱ్ఱయు నించుక మధురిమయును గలిగి పీనసను జేయును. అతిదాహము- పిపాసను నణచును. నేత్రరోగశాంతికరము. పైత్యరోగికి హితము. శరదృతువునందును, వేసవియందును హితము. హేమంతర్తువునందహితము. వ్రణశాంతికరము. వీర్యవృద్ధిని, కాంతిని జేయును. శ్యామలవర్ణమగుకర్పూరమిట్టిగుణములనే జేయును. అభ్రికమను కర్పూరము పచ్చనై యుండును. వీర్యకరము- శ్లేష్మప్రకోపశమనము- శీతలము- శరీరతాప పిపాసారక్తపైత్యహరము. చేదు వఱ్ఱ గలిగి స్వాదై యుండును. వశ్యమను కర్పూరము మిక్కిలి ప్రసన్నము. కఫహరము- కాంతికరము. లఘువు ఉష్ణమై రేచకము. వమనహరము- మనోహరమగు వాసనగలిగియుండును. భీమసేనకర్పూరము ఉజ్వలము- శీతలము- వీర్యకరము- దాహమును, మోహమును, వమనమును శమింపజేయును. కటురసముగలిగియుండును. ఇది బహుప్రశస్తము. ఈశావాస్యమను కర్పూరము మదమును, భ్రమమును, పిపాసను, తనుతాపమును, చెమటను, ఉన్మాదమును, కాసను శమింపజేయును. బలమును జేయును. శోషరోగమును, క్రిములను, క్షయను బోగొట్టును. వీర్యమును, సౌభాగ్యమును, ప్రీతిని జేసి పైత్యమును భ్రమను హరించి మలహరమగును. ఘనసారమనునది ఉజ్వలము- తెలుపుగా వఱ్ఱ, వగరు, చేదును గలిగి తృష్ణ, పైత్యము, సంతతక్షయమును హరించి శ్లేష్మమును జేయును. చీనియను కర్పూరము తృష్ణను, మదమును, భ్రమను, చెమటను, రక్తమును, పైత్యమును, అజీర్ణమును, వాంతిని, మూత్రకృచ్ఛ్రమును, శూలను, కాసను హరించి వృష్టిని వాతచలనమును జేసి చేదుగలిగి సమగ్రతీవ్రగంధముగలిగియుండును. ఇక్కిరయనునది అత్యుత్తమము- స్తంభనకారి- త్రిదోషహారి- లఘువు- దీపనము- నేత్రరోగహరము. వైవర్ణ్యమును శమింపజేయును. దగ్ధనామక కర్పూరము వీర్యమును, వాతమును, శ్లేష్మమును జేసి లఘువై, ఉష్ణమై హేమంతఋతువునందు హితము- దీపనము- నూతనపీనసలయందుపయోగము. తరువులను కాల్చుటవలనబుట్టు కర్పూరము దగ్గును, కఫమును, మేదస్సును, దుర్గంధమును, అతిసారమును శమింపజేయును. కంఠమునందు హితమై చేదై పైత్యకరమై అరుచిని, అగ్నిమాంద్యమును, దంతములపటిమను, పిపాసావాతమును హరించు

సు. మేహాదులందు శ్రేష్ఠము.

సామాన్యముగా కర్పూరము చేదు, వగరు, ఇంచుక మధురము. గళరో గహరము- మూత్రకృఛ్రమును, విషదోషమును, పిపాసారక్తపైత్యములను, జ్వరమును, తాపమును, వమనమును, రక్తష్ఠీవననామకసన్నిపాతమును శమింపజేయును. లక్ష్మీకరము- నేత్రహితము- ఉత్తమమై యుండును.

మరియును కర్పూరము కఫవర్గమును, దురదలను, క్రిములను, నానా రోగములను, పైత్యమును, గళగ్రహమును, జిహ్వాస్తంభనమును, దుర్గంధమును, వైకల్యము శమింపజేసి మేదఃకరము- లక్ష్మీకరము- రేచకము- నిర్మలము- చేదు గలిగి యొప్పును.

కర్పూరతైలాదికథనము.

కర్పూరతైలము ప్రబలగు వాతములను, శ్లేష్మమును, మేదోదోషమును, క్రిములను, అరుచిని, అష్టాదశకుష్ఠులను, మనుష్యులకు బాధకమగు కృఛ్రాది సకలరోగములను బోగొట్టును. పైత్యమును జేయును. విరేచనమొనర్చును. మనోహరమగును. కదలు దంతములను గట్టిగజేయును. జఠరదీపనమును, కాంతిని జేయును.

కర్పూరఖండము రత్యుత్సాహమును, వాగ్వైచిత్రిని బుట్టించును. శీతలము- ప్రీతికరము- బలకరము- మూత్రదోషములనారింటినణచును. వాతశ్లేష్మములను, ముఖదుర్గంధాదికమును బోగొట్టును. కావున కర్పూరశకలమును రాజులు నిత్యమును సేవింపవలయును.

పలమెత్తుకర్పూరము తామరతూళ్లరసముచేనైనను నల్లకలువదుంపరసముచేనైన నొకజాము మర్దించిన శుద్ధియగును.

యక్షకర్దమాదిగుణాదికథనమ్.

శ్రీఖండమష్టాదశభాగతస్స్యాత్కర్పూరపట్టీహరనేత్రభాగాన్। ఉశీరమంభోనిధిభాగతస్స్యాత్కుష్ఠంచ ముస్తాద్వితయైకభాగం। కస్తూరికాకుంకుమచంపకానాం భాగార్ధతో భోగవతాం ప్రసిద్ధం । కందర్పదర్పాంకురమంగరాగం కందర్పకోపాదినివారణాయ॥

యుంజాత్పంచమభాగికం మృగమదం చాష్టాదశం కుంకుమం త్రింశద్భాగయుతం తథాగరు హిమస్యాష్టాంశమేకంశశీ । కర్పూరాగరుధూపతైలమథవా భాగార్ధమేకంపృథఙ్మాంసీకుష్ఠమురాశిలోద్భవనఖస్యైకంజవాద్యం

తథా॥ పిష్టాభాతి విలేపనంచ కథితం విశ్వాదికాతంబుకం నామ్నావిశ్వవిమోహనాయ వనితాభోగాయ వాతాదిజిత్॥

కూశ్మాండకస్య కర్షార్ధం పలం హ్రీబేరజంరజః। కర్పూరమృగనాభ్యోశ్చ నిష్కార్ధంచ పృథక్పృథక్॥ జవాదినిష్కమానంచ కేతకీరజసాసహ। మేళయేత్సర్వగాత్రేషు లేపయేచ్చందనేన వా। సంమోహనాస్త్రం కథితం నారీణాం మదనాయతే। వీర్యవాన్భవతిక్షిప్రం సర్వదోషవివర్జితం। మదమూర్ఛాభ్రమహరం స్మృత్యోజోబలవర్ధనం। శ్వేదదౌర్గంధ్యవైవర్ణ్యశ్రమఘ్నమనులేపనం। తతోవిలేపనంకుర్యాద్దేవతాభ్యో నివేదితం। చందనాగరుకర్పూరకస్తూరీకుంకుమాదిభిః। శతపత్రాంబుసంమిశ్రం లేపనంశ్లక్ష్ణపేషితం। నరశ్చందనదానేన సర్వపాపైఃప్రముచ్యతే। తథాకర్పూరదానేన సర్వాన్కామానవాప్నుయాత్। కస్తూరికాప్రదానేన యశస్వీ భువిజాయతే। చందనాగరుకర్పూరకస్తూరీకుంకుమాదికం। యక్షకర్దమఇత్యేతద్దానాత్సామ్రాజ్యమశ్నుతే॥

యక్షకర్దమే చందనాదీనాం భాగనిర్ణయస్తు॥ కస్తూరికాయా ద్వాభాగా ద్వాభాగా కుంకుమస్యచ। చందనస్య త్రయోభాగాశ్శశినస్త్వేకఏవహి॥

యక్షకర్దమాదుల గుణాదికథనము.

మంచిగంధము పదునెనిమిది భాగములు. కర్పూరము మూడుభాగములు. వట్టివేళ్లు నాలుగుభాగములు. చంగల్వకోష్ఠును తుంగముస్తలు రెండును నొకభాగము. కస్తూరి కుంకుమపువ్వు సంపెంగపువ్వాడి యరపాలు. ఈయంగరాగము కందర్పదర్పాంకురమని ప్రసిద్ధము. కందర్పప్రకోపాదినివారణమును జేయును.

ఐదవవంతుకస్తూరి, పదునెనిమిదవపాలు కుంకుమపువ్వు, ముప్పదవవంతు అగరు, ఎనిమిదవపాలు పన్నీరు, కర్పూరమొకపాలు, కర్పూర కృష్ణాగరులచేదీసినతైలమొకపాలైన యరపాలైన, జటామాంసి, చంగల్వకోష్ఠు, కచూరములు, శిలాజిత్తు, నఖచిప్పలు, జవాదియు ప్రత్యేక మొకొక్కపాలు. ఇవియన్నియును గల్పిన విశ్వవిమోహనమను నంగరాగమై భోగులకు రాగాస్పదము- వాతాదిరోగములనణచును.

కర్షార్ధము భూతిపిల్లిగడ్డ, పలమెత్తు వట్టివేళ్లపొడుము, కస్తూరీకర్పూరములు వేరువేరుగ నిష్కార్ధములు. జవాది నిష్కమును కేతకీరజముతో మేళనమొనర్చినదైన చందనముతో గలిపినదైన సర్వాంగవిలేపనము జేసిన సుందరీజనులకందమై కందర్పునివలెనుండును. దీనికి సంమోహనాస్త్రమని పేరు. మద

మూర్ఛాభ్రమలనణచును. స్మృతితేజోబలములను వృద్ధినొందించును. స్వేద దౌర్గంధ్యవివర్ణతలను విశేషముగ బోగొట్టును. సర్వదోషములను హరించును. వీర్యవృద్ధికరమునగుగావున చందనాగరుకస్తూరీకుంకుమాదులతో పద్మరసమిశ్రితముగు ననులేపనము దేవతానివేదితమొనర్చి యటుమీద శరీరమునందలదుకొనిన నైహికాముష్మికములు గలుగును.

చందనదానముచే సకలపాపనివర్తకుడగును. కర్పూరదానముచే కోర్కెలనొందును. కస్తూరిదానముచే కీర్తివంతుడగును. చందనాగరు కస్తూరికుంకుమాదియుక్తమగు నీయక్షకర్దమదానమువలన సామ్రాజ్యపదస్థుడగును.

యక్షకర్దమమునకు చందనాదులభాగములెట్లంటిరేని కస్తూరి రెండుపాళ్లు, కుంకుమపువ్వు రెండుపాళ్లు, చందనము మూడుపాళ్లు, కర్పూరము కపాలు.

దేవయోగ్యపుష్పాణి తద్గుణాదయశ్చ.

అథసుమనోయోగ్యానిసుమాని తేషాం లక్షణధారణగుణాన్వదామః॥

కేశక్లేదశిరోరుజాం మలినసంతాపం విషాదం హరేద్దుర్గంధస్య వినాశనం భృశతరం స్వేదోదసంహారకం। చక్షుష్యం రతివర్ధనం సుఖకరం సంపద్యశోవర్ధనం పుష్పాణాం పరిధారణంచ కథితం కాంతామనోరంజనం॥

దేవయోగ్యపుష్పములు, వాటిగుణములు మొదలగునవి.

ఇటుమీద దేవతాయోగ్యములగు పుష్పవిశేషములను, వాటిలక్షణములను, ధారణగుణములను గణించుచున్నారము.

కేశక్లేదశిరోరోగమాలిన్యసంతాపదుఃఖములను హరించును. దౌర్గంధ్యమును బోగొట్టును. స్వేదదోషమణచును. నేత్రములకు హితము- రతివర్ధనము- సుఖకరము- సంపత్కీర్తులస్ఫూర్తిని జేయును. కాంతామనోరంజనముగావున పుష్పధారణమావశ్యకము.

యామార్ధం జాజిపుష్పం వహతి పరిమళం కౌటజం యామమాత్రం చాంపేయంచోత్పలంచ త్రిదినమపితథా కేతకీపంచరాత్రం। మల్లీపుష్పం ద్వియామం శతదళకుసుమం తత్త్రిరాత్రం ప్రసిద్ధం వాసంత్యా యూధికాయాసుమమపిఘటికాపుష్పభోగప్రమాణమ్॥

జాజిపువ్వు వాసన యరజాము. గిరిమల్లియలవాసన నొకజాము. సంపెగలు నల్లకలువలు వీటివాసన త్రిదినపర్యంతము. మొగలిపువ్వులవాసనైదుదినములు. మల్లెపువ్వులవాసన రెండుజాములు. పద్మములవాసన మూడు

దినములు. బండిగురివింద పువ్వు మొకగడియ నిటులన్నిటికి ననుభవముచే దెలియవలెను.

జాతిస్త్రిదోషాన్సకలాంగదాహాన్హరేత్సుగంధాతిశయా మనోజ్ఞా। సౌభాగ్యకాంతాజనమోహనీయా నివారయంతి నయనోద్ధరోగాన్॥

జాజిపువ్వు త్రిదోషహరము- సకలశరీరతాపమణచును. గంధాతిశయముచే మనోహరమయ్యుండును. సౌభాగ్యకరము. కాంతాజనమోహనీయము. నేత్రరోగముల నివారించును.

నవమాలికాప్రసూనం వాతామయహారి హృద్యమత్యుష్ణం। పైత్యప్రకోపతీక్ష్ణం యామార్ద్ధస్థాయి సౌరభస్ఫురణం॥

విరజాజియను పుష్పము వాతహరము. మనోహరి. పైత్యప్రకోపముచే మిక్కిలి తీక్ష్ణము జేయును. దీనివాసన యరజాముండును.

కేతక్యాః కుసుమం నిహంతి పవనం శ్లేష్మాణమున్మీలితం గంధంతద్వితనోతి కోపమధికం పైత్యస్యసంసేవనాత్। కాంతానాం హృదయారవిందసుఖదా సూర్యాంశుతుల్యప్రభా కందర్పోత్సవకేళికంద మతులం భూపైస్సదా సేవ్యతే॥ కఫవాతామయశమనం స్నిగ్ధం శిరోరోగకండుఘ్నం। దీపితగంధస్ఫురణం యామం శుభకారి కేతకీకుసుమం॥

మొగలిపువ్వు వాతశ్లేష్మములనణచును. దీనిపరిమళముగొనుటచే పైత్యమధికమగును. కాంతాజనమనోరంజనము. తరణికిరణతుల్యప్రభ కలుగునది. మదనకదనకేళీకందము- గావున రాజులచే నందముగ సేవించబడును. మరియును కఫరోగ శిరోరోగ కండూరోగనివారణము.

నాత్యుష్ణగంధం సుఖమాతనోతి దృష్టిప్రసాదం వితనోతి శీఘ్రం। శిరోభ్రమం హంతి శరీరజాడ్యం ధృతిం విధత్తే శతపత్రపుష్పం॥

పద్మము మిక్కిలి యుష్ణగంధము గలిగియును సుఖమొనర్చి దృష్టిప్రసాదకారియగును. శిరోభ్రమయు శరీరజాడ్యముల నణచి ధైర్యమును స్థైర్యపరచును.

వీర్యంచోష్ణం మల్లికాయాః ప్రసూనం బల్యం హృద్యం దృష్టిపుష్టిం కరోతి। భూయోభూయో సేవ్యమానం ప్రశస్తం నేత్రారోగ్యం రంజయేత్కేశజాలం॥

మల్లికాపుష్పము వీర్యవృద్ధికరముష్ణము- బలకరము- హృద్యము- దృష్టికి పుష్టినిజేయును. మాటిమాటికి నీపుష్పము ధరించబడిన కేశములకు ప్రసాదకరమగును.

పాటల్యాః కుసుమం మనోమలహరం పానీయదోషాపహం తృష్ణాదాహవినాశనం సుఖకరం శ్రేయస్కరం కాంతిదం। శ్లేష్మాణం తనుతే విశిష్టమతిభిస్సంసేవ్యతే సర్వదా పైత్యస్యోన్నతినాశనం సురభిళం స్త్రీసేవ్యమేతత్సదా॥ ఘనరసఘనదోషహరం తృష్ణాదాహాస్రపిత్తరోగహరం। స్నిగ్ధం శీతంచ హృద్యం సతతోద్గంధి పాటలీపుష్పం॥

పాటలీపుష్పము చిత్తమాలిన్యమును, పానీయదోషమును, పిపాసాదాహమును నశింపజేయును. సుఖమును, తేజమును, కాంతిని జేయును. శ్లేష్మము నణచును. పైత్యోద్రేకమును జేయును. బుద్ధిమంతులగువారిచే నీపుష్పము ధరించదగును. సౌరభముగలది- గావున స్త్రీలవశ్యము ధరించవలెను.

చంపకప్రసవమిష్టసుగంధిం భూసురామరమహీపతియోగ్యం। వాతపైత్యశమనం ఖలు వృష్యం స్వర్ణవర్ణమపి వల్భసఘూత॥ చంపకపుష్పం చోష్ణం వాతశ్లేష్మాపహం హృద్యం। పైత్యప్రకోపకృన్ముం యామాష్టకవర్తి మంజులామోదం॥

సంపెగపువ్విష్టమగు గంధము గలిగి దేవతలకును, బ్రాహ్మణులకును, రాజులకును యోగ్యము. వాతపైత్యశమనము- బలకరము- స్వర్ణవర్ణము- తుమ్మెదలను జంపును. ఎనిమిదిజాములు యోగ్యమైన పరిమళముగలిగియుండును.

సౌగంధికం హిమంస్వాదు తిక్తం నేత్రప్రసాదనం। సుగంధం శ్రీకరం హృద్యం వాతఘ్నం దాహనాశనం॥

ఇంచుక యెరుపును తెలుపునుగలిగియుండు కలువకు సౌగంధికమని పేరరది చలవనుజేయును. స్వాదుతిక్తమయ్యుండును. నేత్రములకుమనోహరమొనర్చును. సుగంధము లక్ష్మీకరమునై యుండును. వాతమును దాహమునణచును.

కరవీరోద్భవం పుష్పం శిరఃకండూనివారణం। నేత్రరోగహరం సేవ్యమానందకరణం స్మృతం॥ సేవ్యం త్రిదోషశమనం హృద్యం నేత్రప్రసాదకృత్పైత్యం। కరవీరజప్రసూనం యామాదధికగంధసంతానం॥

గన్నేరుపువ్వు శిరమందగు దురదను నేత్రరోగములను బోగొట్టును. సుఖమొనర్చును. త్రిదోషహరము- కొంచెము పైత్యమును జేయు నొకజాముకంటె నధికముగ పరిమళముండును.

పున్నాగకుసుమంహృద్యం చిత్తవిభ్రమనాశనం। శిరోభ్రమనజాడ్యాదిమపహంతి ప్రమేహనుత్॥ మస్తకనయనవికారాన్హన్యాత్పున్నాగపుష్పమనిలఘ్నం। పైత్యామహారి హృద్యం నాత్యుష్ణం యామవిస్ఫురద్గంధి॥

పొన్నపువ్వు మనోహరము- చిత్తభ్రమలనణచును. శిరోభ్రమణజాడ్యా

దులను, నేత్రరోగములను, ప్రమేహములను బోగొట్టును. వాయువును, పైత్యమును, ఆమమును హరించును. అత్యుష్ణముగాదొకజాముపరిమళముండును.

సురపున్నాగకుసుమం వాతపైత్యహరం లఘు। కేశ్యంచ సౌఖ్యజననం నేత్రాణాం విషనాశనం॥

సురపున్నాగకుసుమము వాతపైత్యములను, నేత్రవిషమును బోగొట్టును. లఘువు- సౌఖ్యమొనర్చును. కేశములకనుకూలము.

వకుళద్రుమపుష్పంచ శిరోరోగవినాశనం। వాతరోగప్రశమనం కాంతిసౌభాగ్యవర్ధనం॥ వృష్యం త్రిదోషశమనం శోణిత పైత్యామయాపహం శీతం। హృద్యం వకుళజపుష్పం షోడశఘటికాస్థిరామోదం॥

పొగడపువ్వు శిరోరోగములను వాతరోగములనణచును. కాంతిని సౌభాగ్యమును వృద్ధినొందించును. బలవర్ధనము- శోణితపైత్యముల నణచును. మనోహరము. పదియారుగడియలు స్థిరముగ పరిమళనుండును.

మాధవీసూనమత్యంతకఫమారుతనాశనం। భ్రమగోత్సవమత్యుష్ణంనారీణాం నేత్రసౌఖ్యదం॥ యూధికాకుసుమం సేవ్యం పవిత్రం ప్రాణినాం హితం। శ్రమక్లమహరం తాపవాతరోగవినాశనం॥ పవమానపైత్యకఫజాన్రోగానపహంతి మాధవీపుష్పం। స్నిగ్ధంహృద్యం శీతంకేశ్యం యామత్రయామోదం॥ శోణితపైత్యప్రవర ప్రముఖామయహారి యూధికాపుష్పం। స్నిగ్ధంహృష్యమనుష్ణం యామార్ధం ప్రిణుమేదురామోదమితి మతాంతరం॥

బండిగురివిందపుష్పము శోణితపైత్యములు మొదలగురోగముల నణచును. నున్ననై బలకరమై యుష్ణములేక ప్రాణులకు హితమై పవిత్రమగుచు శ్రమమును వాడుదలను హరించును. యామత్రయము పరిమళముండుననియు నాలుగుగడియలు పరిమళముండుననియును మతాంతరములు.

ఉత్పలస్య కుసుమం మనోహరం మేహపైత్యవమనం శమనంచ। మూర్ఛనక్లమవిదాహనాశనం శ్రీకరం వితనుతే ముఖకాంతిం॥ శీతంస్నిగ్ధగుణాఢ్యం చక్షుష్యం దాహపైత్యజూర్తిహరం। శ్రమరుధిరపైత్యశమనం కల్హారం త్రిదినసౌరభోన్మేషం॥

నల్లకలువపుష్పము మేహపైత్యవమనశమనము. మూర్ఛబాధను విదాహమునణచును. శీతము నున్ననై విశేషగుణములుగలదియై శోభాయుక్తముగ ముఖకాంతిని జేయును. కల్హారము దృష్టిప్రసాదకము- వాతపైత్యజ్వరవేగములనణచును. మూడుదినములు పరిమళముండును.

కమలం శీతలం స్వాదు రక్తపైత్యహరం లఘు। ప్రమేహ గుల్మశూలఘ్నం దేహసంతాపనాశనం॥

శతపత్రమను పద్మజాతిని బూర్వము జెప్పితిమి. ఇప్పుడు సామాన్యముగ పద్మగుణగణనను జేయుదుము. కమలము శీతలము- స్వాదు- లఘుప్రమేహములను, గుల్మశూలలను, రక్తపైత్యములను, దేహతాపమును బోగొట్టును.

నారంగజప్రసూనం కఫమారుతహారి నాతిపైత్యకరం। సుస్నిగ్ధమీషదుష్ణం సంతతసంసక్తసౌరభస్ఫురణం॥

నారంజిపువ్వు కఫమారుతముల నణచును. విశేషపైత్యమును జేయదు, ఇంచుకయుష్ణమించుకస్నిగ్ధము- సంతతమునుసౌరభముగలిగియుండును.

ఉశీరంజ్వరదాహార్తి క్షయమేహగదాపహం। పైత్యప్రకోపశమనం సౌగంధ్యం తోయవాసనం॥ వారివాంతిశమనం తృషాపహం దాహమోహ విషమజ్వరాపహం। దీపనం లఘుకషాయశీతలం రక్తపైత్యమతిసారనాశనం॥

వట్టివేళ్లు జ్వరమును దేహపీడను క్షయమేహ పైత్యప్రకోపములనున్ను శమింపజేయును. ఉదకయుక్తమై వాసనను బుట్టించును. దీనిరసము వాంతి పిపాసా దాహ మేహవిషమజ్వర రక్తపైత్యాతిసారములను దూరము జేయును. దీపనమై లఘువై శీతలమై వగరుగలిగియుండును.

కాలేయకం సర్వవిషాపహంచ శిరోక్షిరోగాన్హరతిశ్రమఘ్నం। సౌఖ్యప్రదం పైత్యహరంచ వృష్యం మనోహరంచామరసుందరీణాం॥

కస్తూరిపసపఖిలవిషములను, శిరోక్షిరోగములను, శ్రమను, పైత్యములను హరించును. సౌఖ్యబలవృద్ధినిజేయును. బృందారకసుందరులకును నమందానందమొనర్చును.

మరువంకటుతిక్తోష్ణం క్రిమికుష్ఠవినాశనం। త్రిదోషశమనం హృద్యం బల్యంచ శ్రీకరం మహత్॥

మరువము కటువు, తిక్తము, ఉష్ణము, క్రిమికుష్ఠనాశనము- త్రిదోషాపహము- హృద్యము- బలలక్ష్మీకరము.

ధ్యామస్యపత్త్రం కఫవాతహారీ రక్తాపహం గ్రాహిబలప్రదంచ॥

పచ్చాకు కఫవాతరక్తములను హరించును. బలముజేయును.

హేమంతే శతపత్రధారణమథశ్చాంపేయకం శైశిరే కేతక్యాః కుసుమం వసంతసమయే గ్రీష్మోదయే మల్లికా। మాలాపాటలజాతిపుష్పధరణం వర్షాగమే కథ్యతే సంసేవ్యే శరదాగమేచ కథితం పున్నాగరక్తోత్పలే॥

హేమంతర్తువునందు పద్మము- శిశిరఋతువునందు సంపెంగ- వసంత

మందు కేతకీకుసుమము- గ్రీష్మమందు మల్లికాకుసుమము- పాటలీ జాతి పుష్ప మాలికాధారణము వర్షర్తువందు- పున్నాగరక్తోత్పలములు శరదృతువునందిటులధరించవలయును.

భోజనప్రకరణమ్.

సుప్రక్షాళితపాణిపాదోఽపఆచమ్య శుచౌ సంవృతేదేశే అన్నముపసంగృహ్య కామక్రోధలోభమోహానపహాయ సర్వాభిరంగుళీభిశ్శబ్దమకుర్వన్ప్రాశ్నీయాదిత్యాపస్తంబః॥ ప్రశస్తరత్నపాణిస్తు భుంజీత ప్రయతోగృహేతి శ్రీవిష్ణుపురాణే॥ పాణిపాదప్రక్షాళనాచమనాభ్యాం యద్దృష్టఫల ముత్పద్యతే తద్దర్శితం పూర్వమాచమనప్రకరణే॥ శుచౌ సంవృతదేశేన్నభక్షణంతు మనోహ్లాదహేతుస్తద్దృష్టిపాతనజనిత బాధానివారణకారణంచ భవేదితి- కామక్రోధలోభమోహయుక్తస్స న్భుజేద్యదన్నం పరిణామమేత్యత రుచిస్తుష్టిః పుష్టిర్నోత్పద్యతే। క్రోధాదిపరవశచిత్తస్య తద్రుచిగ్రహణాసంభవాత్। ఈర్ష్యాభయక్రోధపరిక్షతేన లుబ్ధేనరుగ్దైన్యప్రద్వేషయుక్తేనచ సేవ్యమానమన్నం నసమ్యక్పరిణామమేతీతిసుశ్రుతే॥ అశ్నీయాత్తన్మయోభూత్వా పూర్వంతు మధురంరసం। లవణామ్లౌ తథా మధ్యే కటుతిక్తాదికాంస్తతః॥ ప్రాగ్ద్రవం పురుషోశ్నన్వై మధ్యే కఠినభోజనః। అంతేపునర్ద్రవాశీతు బలారోగ్యేన ముంచతీతి శ్రీవిష్ణుపురాణే॥ యది సర్వాంగుళీభిరన్నకబళమాదాయాస్యే న్యసేన్నపతేత్తత్కణజాలమితస్తతః శబ్దంకుర్వన్భక్షణేనేతరజంతువదేవ హేయతయా కతకతాద్యనుకరణధ్వనిరుత్పద్యతఇతిచ॥ ప్రశస్తరత్నం గారుడాదిస్థావరజంగమవిషనివారణాయాంగుళ్యాం ధృత్వా ప్రాశ్నీయాత్। మరకతమణిగుణగణనేఽస్య వివరణంకృతం ప్రాగేవ॥

యాతుధానాః పిశాచాః క్రూరాశ్చైవరాక్షసాః అన్నస్యస్వరసగ్ హరంతి మండలేనవినా। విప్రాణాం చతురశ్రమం త్రికోణం క్షత్రియాణాం వైశ్యానాం వర్తులగ్ం శూద్రాణామర్ధచంద్రకం గోమయేన మండలంకృత్వా భోక్తవ్యం॥ పాలాశ పద్మ కుటజ మధూక కదళీదళైః। పుష్టికర మాయుష్యం రం యశస్కరం। కాసశ్వాసజ్వరహరం కదళీపత్రభోజనమితిగౌతమః॥ ఉన్మాదాదిరోగనివారణాయ గోమయవిక్షేపనం॥ తదుక్తంచరకే॥ అలక్ష్మీహరణం గోవిట్లేపకర్మణి శస్యతే। సర్వశుద్ధికరంపుణ్యం శస్తమున్మాదరోగిణామితి సకలదుర్గంధపరిహారపటుత్వేనాలక్ష్మీనిరసనేన లక్ష్మీకరంభవతీతి గోమయవిలేపనం శస్యతీతి శంసతి॥ పాలాశాదిపత్రభోజనగుణస్స్వయమేవ గౌతమేనో

క్తత్వాన్నమయా ప్రతిపాదితః॥ ఉక్తపాత్రనిహితమన్నం సర్వాంతర్యామీ వి ష్ణురితివిశేషశేముష్యా ప్రణమేదపోశానంచకారయేదిత్యాహ బ్రహ్మపురాణే॥ అన్నందృష్ట్వా ప్రణమ్యాదౌ ప్రాంజలిః కథయేత్తతః। అస్మాకం నిత్యమస్త్వే తదితిభక్త్యాథ వందయేత్॥ ఆపోశానంచ గృహ్ణీయాత్సర్వతీర్థమయంచయత్। అమృతోపస్తరణమసీతివిష్ణోరన్నమయస్యచఇతి॥ పూజయేదశనం నిత్యమద్యా చ్చైతదకుత్సయన్। దృష్ట్వాహృష్యేత్ప్రసీదేచ్చ ప్రతినందేచ్చ సర్వదా ఇతిమ నుః॥ భోజనాత్పూర్వమపోశానేన యద్దృష్టఫలముత్పద్యతే తద్దర్శితమాచమన ప్రకరణే తస్మాదస్మాభిః పునర్నోచ్యతే॥ పీయమాన హేజల త్వం అమృతం వినాశరహితం। ప్రాణదేవతాయా ఇదముపస్తరణమసి। యథా శయానస్య పుంసః మంచకస్యోపరితనం పటాది తద్వత్ప్రాణదేవతాయాః ఇదముపస్తర ణమితి వాజసనేయినః ప్రాణవిద్యాయాం ప్రాణదేవతాయాః బ్రహ్మణ స్త త్వమామనంతి॥

భోజన ప్రకరణము.

హస్తములను పాదములను గడిగి శుద్ధాచమనముజేసి శుచియగు సా వరణస్థలమందు కామక్రోధలోభమోహరహితుడై సర్వాంగుళులతో శబ్దము లేకుండునట్లన్నమును భుజియింపవలయునని యాపస్తంబులు.

ప్రశస్తహస్తాంగుళీయకహస్తుడై నియమముతో గృహస్థుడు భుజింప వలయునని విష్ణుపురాణము.

కరపాదప్రక్షాళనాచమనములవలన నగు దృష్టఫలము నాచమనప్రకర ణమందగపరచితిమి. శుచియగు సావరణస్థలమందనుట చిత్తప్రసాదహేతువు- దుష్టదృష్టినివారణముకొరకును. కామక్రోధాదియుక్తుడై భుజియించిన యన్న ము జీర్ణించకయుండును. క్రోధాదిపరవశచిత్తుడగుటవలన రుచిగ్రహణము లే కయుండును గాన తుష్టిగాకయుండును.

ఈర్ష్యాభయక్రోధలోభదైన్యద్వేషయుక్తుడు భుజించిన యన్నము జీ ర్ణించకయుండుననియు సుశ్రుతము.

తన్మయుడై భుజింపవలయుననియును, ముందుగ మధురరసము నటు పైని మధురామ్లరసములును, కొసను కటుతిక్తాదిరసములను, ముందుగ ద్రవ యుక్తముగను, మధ్యను కఠినపదార్థముల నంతమందు మరల ద్రవయుక్తము గను భుజించిన బలారోగ్యములను విడువక యుండునని విష్ణుపురాణము.

వేళ్లన్నియు జేర్చి కబలమును గ్రహించి గ్రసించుమనుట- వేళ్లన్నియు

గూర్చకయుండిన యన్నకణము లివతలవతల తూలిబడుననని. శబ్దములేకయుండ భుజించుమనుట యన్నముభక్షించునపుడు కటకటయనుశబ్దము నీచజంతువుదిను నపుడువలె బొడము నది పార్శ్వవర్తులకసహ్యమైయుండును.

ప్రశస్తరత్నాంగుళీయకధారణమనగా గరుడపచ్చలు మొదలగునవి స్థాపించిన యుంగరమది ధరించుటవలన స్థావరజంగమవిషములన్నమందు గల సియుండినను దోషించకయుండునని. మరికతగునగణనమంతీవివరణమును జే యడమైనది.

యాతుధాన పిశాచక్రూరరాక్షసులన్నరసమును హరించుదురు గావు న దానివారించుటకు భోజనపాత్రముకింద మండలమునుజేయవలె నదిబ్రాహ్మ ణులకు చతురశ్రము. క్షత్రియులకు ముక్కోణము. వైశ్యులకు వర్తులము. శూ ద్రులకర్ధచంద్రాకారమిట్లుగోమయముచే మండలము రచించి దానిపైని పా త్రముంచి భుజించవలయును. మోదుగ, తామర, అంకుడు, యిప్ప, అనటి వీ టియాకులలో భుజించిన యాయుఃపుష్టియశస్కరము. కాస శ్వాస జ్వరహర మని గౌతములు.

గోమయముచేత మండలముసేయుటున్నావాదిరోగోత్పత్తి గాకయుం డునని- గోమయము సకలదుర్గంధములనణచును. కావున అలక్ష్మీహరము- స ర్వశుద్ధికరము- ఉన్మాదరోగశాంతికరము- పుణ్యప్రదమని చరకులు. పాలాశా దిపత్రభోజనగుణము గౌతములవారిచేతను జెప్పబడెను. కావున మాచేతను జెప్పబడలేదు.

పైనజెప్పబడిన పాత్రలయందుంచబడిన యన్నము సర్వాంతర్యామి యగు విష్ణువుయని విశేషబుద్ధిచేతను నమస్కరించి యాపోశనమును జేయదగు నని బ్రహ్మపురాణము.

అన్నమును జూచి దోసిలిబట్టి నమస్కరించి యాపోశనమును జేయద గునని బ్రహ్మపురాణము. అన్నమునుబూచి దోసిలిబట్టి నమస్కరించి మాకు ని త్యము గలుగవలయునని భక్తిచేతను బలుకవలయును.

సర్వతీర్థమయమగు నాపోశనము నమృతోపస్తరణమసి యను మనువుచే తను విష్ణోరన్నమయస్యచ అనుమంత్రముచేతను గ్రహించవలెను.

అన్నము నిత్యమును గౌరవపరచవలెను- నిందించరాదు. చూచి సంత సించి స్తుతియొనర్చదగునని మనువు. భోజనమునకుపూర్వమందాపోశనముచేత నేమిదృష్టఫలముత్పన్నమగునో యది యాచమనప్రకరణమున బ్రకటించబడె నందువలన మాచేతను దిరుగ బ్రకటించబడదు.

అమృతోపస్తరణమసి యను మంత్రమున కర్థమేమనిన- పానమొనర్చిన యోజలమా నీవు నాశరహితమగు ప్రాణదేవతకు ఆస్తరణమైతివి. ఎటుల శయనించు పురుషునకు మంచముపై యాస్తరణను వేయుచున్నారో అటులనే ప్రాణదేవతకు నీయాస్తరణ- ఆప్రకారమే వాజసనేయులు ప్రాణవిద్యయందు ప్రాణదేవతకు బ్రహ్మయొక్క తత్వమునుగాను జెప్పుచున్నారు.

ప్రాణాహుతి విధిః.

అధ ప్రాణాహుతికల్పే వ్యాహృతిభి ర్గాయత్ర్యాభిమంత్ర్య ఋతం త్వాసత్యేన పరిషించామీతి సాయంపరిషించతి। సత్యంత్వర్తేన పరిషించామీతి ప్రాతరితి॥ అంతశ్చరతి భూతేషు గుహాయాం విశ్వతోముఖః। త్వంయజ్ఞస్త్వం వషట్కార ఆపోజ్యోతీరసోమృతం। త్వంబ్రహ్మ త్వం ప్రజాపతి రుద్రః భూర్భువస్సువరోం॥ అమృతోపస్తరణమసీత్యపఃపీత్వాథ దశహోతారం మనసానుద్రుత్యావదస్తృప్తాయా త్ప్రాణాయస్వాహేతి గార్హపత్యమేవ తేనజుహోతి। అపానాయస్వాహేత్యన్వాహార్యపచమేవ తేనజుహోతి। వ్యానాయస్వాహేత్యాహవనీయమేవ జుహోతి। ఉదానాయస్వాహేతి సభ్యమేవ తేన జుహోతి। సమానాయస్వాహేత్యావసథ్యమేవ తేన జుహోతీతి గోభిలః। ఏవం పంచమంత్రైః ప్రాణవాద్యాః కర్తవ్యాః॥ తథాచ శౌనకః॥ ప్రాణవాద్యాశ్చ స్వాహాంతైః నామ్నామంత్రైనుసాదయేత్। జిహ్వయైవగ్రసేదన్నం దశనైర్నచసంస్పృశేదితి॥ జిహ్వయైవగ్రసనే విశేష జశ్యమేధికే దర్శితః॥ యథారసం నజానాతి జిహ్వాప్రాణాహుతిర్నృప। తథా సమాహితః కుర్యాత్ప్రాణాయామమతంద్రితఇతి॥ మౌనవ్రతం మహాకష్టం హుంకారేణ వినశ్యతి। తథాసతి మహాదోషస్తస్మాత్తన్నియతశ్చరేదిత్యత్రిణోక్తమౌనవ్రతం ప్రాణాహుతిపర్యంతమేవేత్యుక్తం॥ అనిందన్భక్షయన్నిత్యం వాగ్యతోన్నమకుత్సయన్। పంచగ్రాసా న్మహామౌనం ప్రాణాద్యాప్యాయనం మహదతి శ్రీవిష్ణుపురాణేభిహితం॥

ప్రాణాహుతులను బుచ్చికొను విధి.

వ్యాహృతులతో గాయత్రిచేత నభిమంత్రించి ఋతంత్వాసత్యేన పరిషించామి యని సాయమున- సత్యంత్వర్తేన పరిషించామి యని ప్రాతఃకాలమున పరిషేచనమును జేయవలయును. అంతశ్చరతిభూతేషు గుహాయాం విశ్వతోముఖః। త్వంయజ్ఞస్త్వంవషట్కార ఆపోజ్యోతిరసోమృతం। త్వంబ్రహ్మ త్వం ప్రజాపతిరుద్రః భూర్భువస్సువరోం। అమృతోపస్తరణమసి। యనియుద

కమును బానము జేసి దశహోత్రమంత్రము నుచ్చరించకుండ మనంబున ధ్యానించుచు నన్నమునైదుమాఱులు బుచ్చికొనవలె నదియెటులనిన- ప్రాణాయస్వాహా యని గ్రహించుటచే గార్హపత్యమును హోమముచే గ్రసించినవాడగును. అపానాయస్వాహా యనిన నన్వాహార్యపచనమును- వ్యానాయస్వాహాయనిన నాహవనీయమును- ఉదానాయస్వాహా యనిన సభ్యమును- సమానాయస్వాహా యనిన నవసథ్యమును హోమమును జేసినవాడగునని గోబిలుడిట్లుపంచమంత్రములను ప్రణవాదికముగ నుచ్చరింపవలెననెను.

ఆదియందు ప్రణవము నంత్యమందు స్వాహాపదమును గలుగునట్లు తత్తన్మంత్రములచే గ్రసించినయన్నమును దంతములు దగలకనుండ జిహ్వచేతనే గ్రసించవలెనని శౌనకులు.

జిహ్వచే గ్రసించునపుడు జిహ్వకాయన్నరసము తెలియకుండునట్లు జాగరూకుడై ప్రాణవాయువులను నిలిపి పుచ్చికొనవలయునని యాశ్వమేధికపర్వము.

హుంకారమాత్రముచే వ్రతహానియగు గావున మౌనవ్రతమతికష్టము. వ్రతభంగమైన మహాదోషము గావున నియతుడై మౌనమాచరించవలయునని యతిమతము ప్రాణాహుతిపర్యంతమేయని జెప్పబడెను.

అన్నమును నిందించక వాగ్యతుడై పంచగ్రాసములచేతను ప్రాణాద్యాప్యాయనమును జేయదగునని విష్ణుపురాణము.

భోజనకాలకృత్యాని.

భార్యయాసహ నాశ్నీయాదవీర్యవదపత్యం భవతీతి వాజసనేయకే విజ్ఞాయతఇతివశిష్ఠః॥ బ్రాహ్మణ్యా భార్యయాసార్థం క్వచిద్భుంజీత చాధ్వని। అసవర్ణస్త్రియాసార్థం భుక్త్వాపతతి తత్క్షణాదితి బ్రహ్మపురాణే ॥ నాశ్నీయాద్భార్యయాసార్థమితి మనువచనస్య కుల్లూకభట్టేన ఏకపాత్రభోజననిషేధమితివ్యాఖ్యాతం। బ్రాహ్మణీపదం సవర్ణోపలక్షణం॥ నశినూన్నిర్భత్సయన్ నాప్రదాయ ప్రేక్షమాణేభ్యఇతి హారీతః॥

అశ్నాతి యో భృత్యజనస్య మధ్యే ఇష్టాన్న మేకో రసగృధ్నుబుద్ధిః। దీనైః కటాక్షై రభివీక్ష్యమాణో వ్యక్తం విషం హాలహలంచ భుంక్తే ఇతి యమః॥ శిశుక్షుదీనేష్వశనమ్మృష్టం కామయమానేష్వదత్వాజఠరపిఠరపూరణం నకర్తవ్యం పిచండిలేన। ప్రాణిష్వనుకంపావశ్యం కార్యేత్యర్థః। ఉత దుష్టదృష్టిదోషవశాద్భుక్తం నపరిణామతీతి హాలాహలవ దదత్వా భుక్తమశనం భవతీ

త్యుక్తం। నాసియుక్తో౽గ్రాసనంగచ్ఛేత్। నాగ్రాసనస్థః ప్రథమమశ్నీయాత్। నాధికం దద్యాత్। నప్రతిగృహ్ణీయాదితిశంఖః। అతిథిసుహృద్బంధుష్వాదరపి శేయప్రదర్శనార్థ మగ్రాసనపూర్వ్యాశనాధికదాననిషేధమాహృతం॥ అన్నస్య జన్యకాలుష్యం దుష్పఙ్క్తించ నకుత్సయేత్। గ్రాసశేషం నచాశ్నీయాత్పీతశేషం పిబేన్నతు॥ అన్నస్యభక్షణయోగ్యధాన్యశాకాదేః కాలుష్యం। గ్రామోదక కర్దమాదికలుషస్థానోత్పత్తిస్థానవిచారణం భోజనకాలే నకర్తవ్యం। హేయద్రవ్యభక్షణస్మరణేన తదన్నం నపరిణామమేతీత్యర్థః॥ దుష్పఙ్క్తినించాపి తథాథవత్యేవ। గ్రాసపీతశేషాదిస్వీకారేణోచ్ఛిష్టాశీ స్యాదితిచోక్తం॥ దుష్పఙ్క్తినిషేధం దర్శయతిగౌతమః॥ అప్యేకపఙ్క్త్యాం నాశ్నీయాత్సంబంధిస్వజనైరపి। కోహిజానాతికింతస్య ప్రచ్ఛన్నం పాతకంభవేత్। ఏకపఙ్క్త్యుపవిష్టానాం దుష్కృతించ దురాత్మనాం। సర్వేషాం తత్సమం తావద్యావత్పఙ్క్తిర్నభిద్యతఇతి॥ పఙ్క్తిభేదపరిహారమపి సఏవాహ॥ అగ్నినా భస్మనాచైవ స్తంభేన సలిలేనవా। ద్వారేణచైవమార్గేణ పఙ్క్తిభేదో బుధైస్స్మృతః॥ యమోపి॥ ఉదకంచ తృణం భస్మ ద్వారం పంథాస్తథైవచ। ఏభిరంతరితంకృత్వా పఙ్క్తిదోషోనవిద్యతఇతి॥ కోహిజానాతీత్యాదినా పాతకసందేహే ఏకపఙ్క్త్యాం నభోక్తవ్యమిత్యుక్తం। నిర్దోషత్వేతునిశ్చితేభోక్తవ్యమేవ। భస్మస్తంభాదినాచ పఙ్క్తిభేదాభిధానేపాతకినాపిసహ ఏకపఙ్క్త్యాంభోజనేదోషోనాస్తీత్యర్థః॥

భోజనకాలకృత్యములు.

భార్యతోగూడి భుజించరాదటులైన బలహీనమగు సంతానమగునని వాజసనేయకమందు దెలియబడుచున్నదని వశిష్ఠులు.

బ్రాహ్మణులు సవర్ణస్త్రీతోగూడ మార్గమందొకానొకప్పుడు భుజించవచ్చును. అసవర్ణస్త్రీతోభుజించినతత్క్షణమె పతితుడగునని బ్రహ్మపురాణము.

భార్యతోగూడి భుజించవలదను మనువచనమునకు కుల్లూకభట్టుచే నొకపాత్రయందు భోజననిషేధమని వ్యాఖ్యానము సేయపడెను. బ్రాహ్మణీపదమన్నివర్ణములవారికిని సవర్ణస్త్రీవిషయమై తగుననుట.

శిశువులను గసరుచు మెసవుచు వారుజూచుచుండ వారలకు బెట్టకయుండదగదని హారీతులు.

భృత్యజనమధ్యమందు మృష్టాన్నమును చాపలబుద్ధియై దీనుత్రై వారు జూచుచుండ నేదిభక్షించునో యది హాలాహలవిషమగునని వ్యక్తముగ యముడనెను.

దీనులై శిశువులు మృష్టాన్నమపేక్షించి జూచుచుండ నుదరంభరియై తానొకఁడే కుడువఁదగదనుట పాత్రులయందవశ్యము దయను జేయవలెనని యు నపేక్షితులగువారి దృష్టిదోషమువలన నాయన్నము జీర్ణించక విషసమ మాగునని.

ఇతరులచే కోరబడక నె తానగ్రాసనాసీనుఁడై యుండరాదు. ముందు భుజియించరాదు. వడ్డించువాడధికముగ బెట్టుటయును వాడుదినుటయును గూడదని శంఖస్మృతి.

అతిధులు, మిత్రులు, బంధువులు మొదలగువారికి యజమాని సేయు విశేషగౌరవముకొరకు మొదటనుగూర్చుండి ముందు భుజించుట యధికముగ గ్రసించుటయును దగదనుట.

ధాన్యాదిద్రవ్యము బుట్టిన స్థలదోషవిచారణ సంస్కారదోషములను పఙ్క్తియందుండు దుష్టవిమర్శయును భోజనార్థముగూర్చుండినతరువాత జేయరాదు. గ్రాసపీతశేషములు బుచ్చికొనదగదు. అన్నోత్పత్తి దుష్పఙ్క్తినిందలు తగదనుట-భోజనములోనచ్చు నటులోనర్చిన నాయన్నమసహ్యమై జీర్ణించకయుండునని- గ్రాసపీతశేషస్వీకారముచే నుచ్ఛిష్టము దినువాఁడగునని మాను మనుట.

స్వజనసంబంధిజనులతోనైననేక పఙ్క్తినిభుజించదగదెవనియందేమిప్ర చ్ఛన్నపాతకమున్నదోయని- ఏపఙ్క్తియందెట్టిపాతకియుండునోఆపఙ్క్తివా రందరునట్టివారగుదురు- కావున నగ్నిభస్మస్తంభజలద్వారమార్గముచే పఙ్క్తి వేరగు గావున నిటులదేనిచేనైన పఙ్క్తిభేదము జేసికొనవలెనని గౌతముఁడిప్ర కారమె తృణమైన నడ్డుబేసిన పఙ్క్తిదోషములేదని యముఁడును జెప్పెను.

ఘృతగుణాః.

నభుంజీతాఘృతంనిత్యం గృహస్థో భోజనద్వయం। పవిత్రమథహృద్యం చ సర్పిరాహురఘాపహమిత్యాదృష్టఫలముక్తం దేవలేన॥

చరకారదయస్తు దృష్టఫలమనువదంతీదం॥ ఆజ్యంపైత్యహరం మనోమలహరం సర్వాగ్నిమాంద్యాపహం దోషఘ్నం జ్వరశోషణం వితనుతే వాతాపహంపుష్టిదం। మేధాతిస్మృతివర్ధనం బలకరం చక్షుష్యమాయుఃప్రదం వృష్యం కాంతికరం వయస్త్రిషుహితం వృద్ధేషుబాల్యేషుచ॥ జ్వరశోషణమిత్యత్ర పురాణజ్వరేష్వేవ హితం నతుతరుణజ్వరేషు॥ గవ్యంఘృతం పవనపైత్యహరం నరాణాం బల్యం గుదాంకురహరం జఠరాగ్నికారి। ఉన్మాదపాండు గళశూలి

విసర్పిచింతా భ్రాంతిం నిహంతి వినిహంతిచ మేహరోగాన్॥ గవ్యమాజ్యమతి ధాతువర్ధనం చాయురక్షగదజిద్రసాయనం। క్షీణగర్భబలినాం క్షయేహితం వృష్యమత్యరుచిదోషవిషఘ్నం॥ సద్యస్తప్తం సర్వదోషాన్నిహంతి సర్పి శ్చస్త స్సర్వదేయంచ నృణాం। హృద్యం పథ్యం మేధ్యమాహు శ్లఘిష్ఠం వృద్ధే బాల్యేచాగ్నిదం కాంతికృత్స్యాత్॥

తేజోఽశితం త్రేధావిధీయతే। తస్య యస్థవిష్ఠోధాతు స్తదస్థి భవతి। యోమధ్యమస్సమజ్జా యోఽణిష్ఠస్సావాగితిఛాందోగ్యశ్రుతిః॥ తథా తేజోఽశితం। పురుషేణాశితం తేజః। తైలఘృతాది। త్రేధావిధీయతే।త్రిధాపరిణమతే। తస్యభక్షితతైలఘృతాదేః। యస్థవిష్ఠోధాతుః। స్థూలభాగః। తదస్థిభవతి। అస్థ్యుపచయంకరోతి। యోమధ్యమస్సమజ్జాభవతి। యోమధ్యమోభాగస్తదస్థ్యంతర్గతస్నేహయుక్తమాంసవిశేషోభవతి। యోణిష్ఠస్సావాక్। య స్సూక్ష్మాంశస్సా వాగాప్యాయకః॥

ఘృతముల గుణములు.

గృహస్థు ఘృతములేకను రాత్రిరి బగలును భుజింపరాదు. పవిత్రము పాపహరము మనోహరమని దేవలునిచేత నదృష్టఫలము జెప్పబడెను.

చరకాదులీయడుగునవివరించుప్రకారము దృష్టఫలమును జెప్పుచున్నారు.

ఆజ్యము పైత్యమును, మనోమలమును, అగ్నిమాంద్యములను, దోషములను, వాతమును బోగొట్టును. పురాణజ్వరములను శోషించును. తరుణజ్వరములకనుకూలముగాదు. పుష్టినిజేయును. జ్ఞాపకశక్తిని, మేధను వృద్ధినొందించును. బలకరము- దృష్టిప్రసాదకము- ఆయుర్వృద్ధికరము. కాంతిని జేయును. బాల్య యౌవ్వన వృద్ధావస్థలయందును హితమగును. మూలశంకను, ఉన్మాదమును, పాండురోగమును, గళశూలను, విసర్పిరోగమును, చింతను, భ్రాంతిని, మేహరోగములను బోగొట్టును. సద్యోఘృతము ధాతువులవృద్ధినొందించును. క్షీణమగు గర్భబలముగలవారికి హితము- అరుచి దోషవిషములను బోగొట్టును.

పురుషునిచే భక్షించబడిన నేయి, నూనె మొదలగునవి మూడువిధములుగా నగుచున్నవి. ఆభక్షణజేసిన నేయి, నూనె మొదలగువాటియొక్క ఏవిశేషభాగముగలదో అది ఎముకకు వృద్ధిని జేయుచున్నవి. ఏదిమధ్యభాగముగలదో యది ఎముకమధ్యమందుండు మూల్గనెడి చమురుతోనుండు మాంసవి

శేషమగును. ఏసూక్ష్మభాగము కలదో యది స్ఫుటవక్తృత్వాదికమును గలుగ జేయుచున్నది.

మాహిషం ఘృతమతీవశీతలం పైత్యహారి పవనప్రణాశనం। పాండుహృత్సురుచికామిలాపహం బృహణం తదతివహ్నినాశనం॥

గేదెనెయ్యి విశేషశీతలము- పైత్యమును, వాతమును, కామిలను, పాండువులను హరించును. రుచిగలిగియుండును. పుష్టిని జేయును. జఠరాగ్ని నణచును.

ఆజం సర్పిః పథ్యముష్ణం కఫఘ్నం కాసశ్వాసానోగరాజం నిహంతి। పైత్యోన్మాదం వాతగుల్మోదరాణి మందాగ్నిత్వం చాతిసారజ్వరఘ్నం॥ సర్పిర్హ్యజానాం మధురంచశీతం వాతేచ పిత్తేచ హితం లఘుస్యాత్। చక్షుష్యమిష్టం కఫకారినైవ వస్త్రోవిశుద్ధించ కరోతి బల్యమితి మతాంతరం॥

మేకనెయ్యి మధురము- శీతలము- వాతపైత్యములందుసహితము లఘువయ్యుండును. దృష్టిప్రసాదకము- కఫమును హరించును. పొత్తికడుపునకు శోధకము- బలకరమనియును మతాంతరము.

ఆవికం ఘృత మతీవ దుర్జరం శ్లేష్మకృత్పవనకారి పిత్తళం॥ అర్శోమూత్రవిబద్ధకృద్గదహరం వాతాపహం బృంహణం బల్యం గుల్మగుదాంకురపరిశమనం నేత్రామయే పూజితం। పైత్యోన్మాదవినాశనం శుచికరం ధాతుప్రదం కాంతిదం వృష్యం పూజ్యరసాయనం స్మృతికరం సౌఖ్యం ఘృతాపోశనం॥

గొఱ్ఱెనెయ్యి శ్లేష్మమును, వాతమును, పైత్యమును జేయును- విశేషముగ జీర్ణించకయుండును.

మూలశంక మూత్రబంధ వాత గుల్మ గుదాంకుర పైత్యోన్మాదముల బోగొట్టును. బల పుష్టి నేత్రారోగ్య రుచి శుచిత్వ ధాతువృద్ధి కాంతి స్మృతి సౌఖ్యములను గలుగజేయు నిట్టిఘృతాపోశనము రసాయనమయ్యుండును.

నవనీతగుణాః.

నవనీతం నవంఘాతం సమ్యక్స్రుద్వగ్నినాపచేత్। గోధూమచూర్ణతాంబూలదళంతకరించ నిక్షిపేత్॥ పక్వం సుగంధివిశదం తద్ఘృతం చామృతోపమం॥ మదాపస్మారమూర్ఛామజ్వరకర్ణాక్షిరోగజిత్। పురాణం జయతి వ్యాధీన్ వ్రణశోధనరోపణం। పూర్వోక్తావధికంకుర్యాద్గుణాం స్తదమృతోపమం॥ ఏవంసంవత్సరాదూర్ధ్వం శతసంవత్సరావధి। యథోత్తరగుణాధిక్యం ఘృత

స్యపరికల్పయేత్॥ నవజ్వరే కఫోద్రేకే ప్రమేహే సకలోదరే। ఆమాతిసారే ఛర్ద్యాంచ ఘృతపానం వివర్జయేదితి॥

వెన్నయొక్క గుణములు.

నవనీతమును గడగి గోధూమపిండి తమలపాకు మజ్జిగ యందు వేసి మందాగ్నిని యందముగ గాచిన నేయి సుగంధముగలిగి నిర్మలమై యమృతమువలెనుండును. మదాపస్మార మూర్ఛామజ్వర కర్ణ నేత్రరోగములను పాతనేయి పరిహరించును. వ్రణమును గోయుటకు మాన్పుటకు నుపయోగించును. ఈప్రకారము సంవత్సరమునకంటెపైని నూరేళ్లమట్టుకంతకంతకు నేయి గుణాధిక్యముగలిగియుండును. జ్వరమంకురించినది మొదలుతొమ్మిదిదినములమధ్యయందును, కఫోద్రేకమందును, ప్రమేహమందును, సకలోదరములందును, ఆమాతిసారమందును, ఛర్దియందును ఘృతపానము విడువవలయును.

భోజనపరిమితిః.

అజీర్ణే భుక్తమశనం పరిణామం గతే మితం। కుర్యాత్ క్షీరాంత మాహారం నచపశ్చాత్పిబేద్దధి॥ జఠరంపూరయేదర్ధమన్నైర్భాగం జలేనచ। వాయోస్సంచరణార్థాయ చతుర్థమవశేషయేదితి బ్రహ్మపురాణే॥ జీర్ణేహితంమితంచాద్యాదిత్యాయుర్వేదే॥ భోక్తవ్యం సఘృతం సోష్ణం హితం పథ్యం మితం తథేతి వ్యాసస్మృతౌ॥ నాజీర్ణే భోజనంకుర్యాదితియమస్మృతౌ॥ అన్నం ప్రశస్తం పథ్యంచ ప్రోక్షితం ప్రోక్షణోదకైరితి శ్రీవిష్ణుపురాణేఖిహితత్వాత్ప్రోక్తమన్నగుణాంశ్చ తదన్యోన్యమేళనేనోత్పన్నవికృతీశ్చ। తచ్ఛమనాన్నానిచ వ్యాఖ్యాస్యామః॥

భుజించుపరిమితిమొదలగునవి.

అజీర్ణమందు భక్షించినయన్నము జీర్ణమగుచునుండ మరల క్షీరాంతముగ మితాహారము జేయవలయును గాని పెరుగు కొసను బుచ్చికొనరాదు. జీర్ణమందు హితమగుదాని మితముగ భుజించవలయునని యాయుర్వేదము. తనకడుపును సగమన్నముచేత నుదకముచే పాతికయు నింపించి నాలవభాగము వాయుప్రచారముకొరకు విడువవలయునని బ్రహ్మపురాణము.

హితము మితము పథ్యము ఘృతయుక్తముగసంచుకవేడి గలిగిన పదార్థమును భుజించవలయుననివ్యాసులు. అజీర్ణమందు భుజించదగదనియముడు. ప్రశస్తమై పథ్యమగునన్నము మంత్రితోదకములచే ప్రోక్షించి భక్షించవలయు

నని విష్ణుపురాణము. కావున ప్రతిపదార్థగుణములను తదన్యోన్యమేళనోత్పన్న వికృతులను దచ్ఛాంతికరమగు పదార్థములను వివరించుచున్నారము.

అన్నశబ్దనిర్వచనమ్.

అద్యతఇత్యన్నం। అత్తీత్యన్నమితివా॥ అద్యతేత్తి చ భూతాని తస్మాద న్నం తదుచ్యతఇతిశ్రుతేః॥ అస్యార్థః॥ అద్యతే సర్వైః ప్రాణిభిర్జీవనార్థం భక్షణయోగ్యవస్తూన్యన్నమితివదామః। సర్వాన్ప్రాణినోత్తి భక్షయతి సంహరతీత్యన్నం। సర్వేపిదేహా అన్నరసవైషమ్యాత్ప్రాదితరోగాదినా మ్రియంతఇతి లోకప్రసిద్ధం॥

అన్నశబ్ద నిర్వచనము.

తినబడుచున్నది గావునను తినుచున్నది గావున నన్నమనుపించుకొనును. అదధాతువునకు భక్షణమర్థము. ప్రాణులుజీవించుటన్నము భక్షించుటవలననే గావున నన్నపరిణామమీశరీరము గావున నన్నముదినబడును. ఒకప్పుడన్నము విషమించి రోగాదిరూపమై ప్రాణులను సంహరించును గావున నన్నము ప్రాణులను దినుచున్నదనియును శ్రుత్యర్థము.

శాలిభేదా స్తద్గుణాశ్చ.

తత్ర శాలిగుణాన్ప్రాహ॥ శ్లాఘ్యంతే జనైరితి శాలయః। శాలశ్లాఘాయాం॥ కేదారావాతపిత్తఘ్నా గురవః కఫశుక్రలాః। కషాయాఅల్పవర్చస్కా- మధురాశ్చ బలావహాః॥ కృష్టక్షేత్రే కేదారే ఉత్పన్నధాన్యానామేతే గుణాః। దధాతి దేహమితిధాన్యం। డుధాఞ్ ధారణపోషణయోః॥ స్థలజాస్స్వాదవఃపిత్తకఫఘ్నావాతవహ్నిదాః। కించిత్తిక్తాః కషాయాశ్చ విపాకే కటుకా అపి॥ స్థలజాః భూమావకృష్టక్షేత్రే స్వయముత్పన్నానామేతేగుణాః॥ నావితా మధురావృష్యా బల్యాః పిత్తప్రణాశినః। శ్లేష్మలాశ్చాల్పవర్చస్కా- కషాయాగురవోహిమాః॥

రాజాన్నంతు త్రిదోషఘ్నం సుస్నిగ్ధం మధురం లఘు। దీపనం బలకృత్పథ్యం కాంతిదం వీర్యవర్ధనం ॥ మహారాష్ట్రేషు రాయభోగఇతి రాజాన్నమిత్యేవాంధ్రేషు ప్రసిద్ధం॥

కృష్ణశాలిస్త్రిదోషఘ్నో మధురః పుష్టివర్ధనః। వర్ణకాంతికరో బల్యో దాహజిద్వీర్యవర్ధనః॥ కృష్ణశాలిర్గోదావరీతీరే ప్రసిద్ధః॥

రక్తశాలిస్తుమధురో లఘు స్నిగ్ధో బలావహః। రుచికృద్దీపనః పథ్యః పి

త్తృదాహానిలాస్రజిత్॥ రక్తశాలిర్వరస్తేషు బల్యోవర్ణస్త్రిదోషజిత్। చక్షుష్యో మూత్రకృత్స్వర్యశ్శుక్రలస్తృడ్జ్వరాపహః॥

ముండశాలి స్త్రిదోషఘ్నో మధురామ్లో బలప్రదః। రుచికృద్దీపనః పథ్యోముఖజాడ్యరుజాపహః॥ నిశ్శూకోముండశాలిః॥

మహాశాలిస్స్వాదుర్మధురశిశిరః పిత్తశమనో జ్వరం జీర్ణం దాహం జఠరరుజమప్యాపశమయేత్। శిశూనాం యూనాంవా యదతిరజసాంవాహితకరస్సదా సేవ్యస్స్వైర్వ్యరనలబలవీర్యాణి కురుతే॥

సూక్ష్మశాలిస్తు మధురో లఘుపిత్తాస్రదాహనుత్। దీపనః పచనశ్చైవ కించిద్వాతవికారజిత్॥

సుగంధిశాలిర్మధురోతివృష్యపిత్తభ్రమాస్రరుచిదాహశాంతిదః।స్తన్యశ్చగర్భస్థిరతాల్పవాతదఃపుష్టిప్రదశ్చాల్పకఫశ్చబల్యః॥ గంధిశాలిరితిప్రసిద్ధః॥

తిరపోమధురస్స్నిగ్ధశ్శీతలో దాహపిత్తజిత్।త్రిదోషశమనోరుచ్యఃపథ్యస్సర్వామయాపహః॥మాసైర్జన్యస్త్రిభిస్స్వాత్స్వభవతితిరపఇతితల్లక్షణంజ్ఞేయం

షష్టికా సరజస్సోయం జ్ఞేయో మాసద్వయోద్భవః॥ గౌరోనీలషష్టికోయం ద్విధాస్వాదాద్యోరుచ్యశ్శీతలో దోషహారి। బల్యః పథ్యో దీపనో వీర్యవృద్ధింధత్తేచాస్మాత్కించిదూనోద్వితీయః॥షష్టికామాళవేచాంధ్రేచప్రసిద్ధాః॥

వ్రీహిర్గౌరోమధురరసకః పిత్తహారీ కషాయస్స్నిగ్ధో వృష్యః కృమికఫహరస్తాపరక్తాపహశ్చ। పుష్టింధత్తే శ్రమశమనకృద్వీర్యవృద్ధింవిధత్తే రుచ్యోత్యంతం జనయతిచ ముదం వాతకృన్మేచకోన్యః॥ వ్రీహిః వృఞ్వరణే। వృణాతిదేహమితి వ్రీహిః। గౌరశాలిహారిద్రఇతి ప్రసిద్ధః॥

వాగ్భటస్తు॥ రక్తోమహాన్సకలమస్తూర్ణకశ్శకునాహృతః। సరాముఖో దీర్ఘశూకో రోధ్రశూకస్సుగంధకః। పౌండ్రకః పుండరీకశ్చ ప్రమోదో గౌరశాలికః। లాంగలో లోహవాలాఖ్యః కర్దమశ్శీతభీరుకః। పతంగాస్తపనీయాశ్చ యేచాన్యే శాలయశ్శుభాః। స్వాదుపాకకరా స్స్నిగ్ధా వృష్యా బద్ధాల్పవర్చసః। కషాయానురసాః పథ్యా లఘవో మూత్రలా హిమాః॥

శూకజేషు వరస్తత్ర రక్తస్తృష్ణాత్రిదోషహా। మహాం స్తస్యానుకలమస్తంబోప్యనుతతఃపరే॥

యవకాహాయనాః పాంశు బాష్పనైషధకాదయః। స్వాదూష్ణా గురవస్స్నిగ్ధాః పాకేమ్లాశ్శ్లేష్మపిత్తలాః। సృష్టమూత్రపురీషాశ్చ పూర్వం పూర్వంచ నిందితాః॥ స్నిగ్ధోగ్రాహీ లఘుస్స్వాదుస్త్రిదోషఘ్నస్థిరోహిమః। షా

ష్టికో వ్రీహిషు శ్రేష్ఠో గౌరశ్చాసితగౌరతః॥ తతఃక్రమాన్మహావ్రీహిః కృష్ణవ్రీహిముఖాస్తతః। కుక్కుటాండకలావాఖ్య పారావాతకశూకరాః। వరకో వావకో వాలచీనశారదదర్దురాః। గంధనాః కురువిందాశ్చ గుణో రల్పాంతరాస్స్మృతాః॥

స్వాదురామ్లవిపాకోన్యో వ్రీహిః పిత్తకరో గురుః। బహుమూత్రపురీషోష్మా త్రిదోషశ్చైవ పాటలఇతి॥

రక్తో లోహితః। మహాన్మహాతండులః। కలమః అంతర్వేద్యాం కలంవేతి ప్రసిద్ధః। తూర్ణక శ్శీఘ్రపాకీ- ఆశ్వయుజఇతి కాశ్మీరే ప్రసిద్ధః। శకునాహృతః- గరుడాపరనామా॥ ఉక్తంచ॥ ద్వీపాంతరాత్సమానీతో గరుడేన మహాత్మనా। శకునాహృతశాలిస్స్యాద్గరుడాపరనామకఇతి॥ సారాముఖః కృష్ణశుక్లాకారం తండులం। దీర్ఘశూకః- అత్యాయతశూకః। రోధ్రశూకో రక్తశూకః। సుగంధకో గంధశాలిః। పాండ్రకః పాండురశ్శాలిః। పుండరీక శ్శ్వేతోత్పలః। ప్రమోదకః ప్రస్థోదకః- కమోదకఇతి ప్రసిద్ధః। గౌరశాలికః హారిద్రః। లాంగూల శ్శిరకృష్టభూమిజః। లోహవాలః అతికఠినతండులః। కర్దమః పంకజః। శీతభీరుకః శీతమాత్రనిష్పన్నః। పతంగః ఉష్ణనిష్పన్నః। తపనీయోల్పశీతజన్యః। త్రిదోషహేంతి రక్తవిశేషణం। తద్గుణో మహాన్, తదను కలమః। నైషధకాదయఇత్యాదిశబ్దేన చంపకపత్రికాసంగ్రహః। యవకాఇత్యారభ్య నిందితా ఇత్యంత ఏకోగ్రంధః॥ శేషం స్పష్టం॥

రుచ్యాః పాచనదీపనా బలకరా వృష్యాస్త్రిదోషాపహా శ్శుక్రశ్లేష్మవివర్ధనా రుచికరా స్సందీపనాస్తర్పణాః। పథ్యాస్సర్వగదేహితా శ్శ్రమహరా క్షుత్తృట్శ్రమధ్వంసిన శ్శ్రేష్ఠా వ్రీహిషు షష్టికాః కలమకా రక్తా మహాశాలయఇతి సుషేణః॥

నీవారాణాం వ్రీహివర్గే పాఠమాహ ప్రయోగపారిజాతః॥ వాగ్భట్టస్తు తృణధాన్యవర్గే॥ తత్ర పూర్వస్యావయవసామ్య ముత్తరస్య గుణసామ్యం పాఠహేతుః గుణశ్చ॥ కాషాయమధురో రూక్షో నీవారః కఫపిత్తహృత్। గ్రాహీ లఘుర్బలహరో మునీనాం దేహధారకః॥ తృణధాన్యాని నీవారఇత్యమరః॥ నితరాం ప్రియంతే నీవారాః। వృఞ్వరణే॥

శాలిభేదములు వాటిగుణములును.

శ్లాఘించబడునుగావున శాలులనిపించుకొనును. శాలిధాతువునకు శ్లాఘనమర్థము. మడియందు పండినధాన్యము పైత్యమును బోఁగొట్టి గురుత్వము

ను, కఫమును, శుక్లమును బుట్టించును. సువాసన కొంచెపు తేజము మధురర సముగలిగి బలవృద్ధిని జేసును. దేహమును బోషించును కావున ధాన్యమనబడును. డుధాఞ్ అనేధాతువునకు ధారణపోషణలర్థము.

అకృష్టభూమినిబుట్టినధాన్యము రుచిగలిగి పైత్యకఫహరములై జఠరమును వృద్ధినొందించి యించుకచేదు సువాసనయు మిగులబండిన కటువులై యుండును. విత్తనముజల్లి బండించిన వెదధాన్యము మధురము- బలపుష్టికరము- పైత్యహరము- శ్లేష్మకరము- తేజస్సు- గంధగురుత్వ శైత్యయుక్తములు.

రాజభోగాన్నము త్రిదోషహరము- నునువు- మధురము- లఘువు- దీపనము- బలకాంతివీర్యవర్ధనమై యుండును. మహారాష్ట్రదేశమందు రాయభోగమనియును- ఆంధ్రదేశమందు రాజభోగమనియును బ్రసిద్ధము.

నల్లబుడమధాన్యము త్రిదోషముల నణచును. మధురము- పుష్టికాంతిబలవీర్యకరము- దాహహరము. ఇదిగోదావరీతీరమున బ్రసిద్ధము.

రక్తధాన్యము మధురము లఘువు చమురుగలిగియుండును. బలమును గలిగించును. రుచినిజేయును. జఠరదీపనము- పథ్యము. పైత్యమును దాహవాతరక్తమును బోగొట్టును. దృష్టిప్రసాదకరము. మూత్రకారి- శుక్రవృద్ధిని జేయును. పిపాసను, జ్వరమును, త్రిదోషమును హరించును.

ముండశాలియనగా ముల్లులేనిధాన్యము- అది త్రిదోషములను బోగొట్టును. మధురామ్లము- బలమొనర్చును. రుచికరము- దీపనము- పథ్యము- ముఖరోగనివారకము.

మహాశాలియనునది పరిమళముగలిగి మధురమై చలువనై పైత్యమును, జీర్ణజ్వరమును, దాహమును, జఠరరోగములను ఒకదినముననె పోగొట్టును. శిశువులకు పిన్నవయసుగలవారికి అధికరక్తముండువారికిని హితవొనర్చును. అందరిచేసర్వకాలముసేవించదగును. జఠరాగ్నిని, బలవీర్యములనుజేయును.

సూక్ష్మధాన్యము మధురము- లఘువు- పైత్యరక్తదాహములను బోగొట్టును. దీపనపాచనములనుజేసి కొంచెము వాతవికారములనుబోగొట్టును.

సుగంధిధాన్యము మధురము- విశేషబలకరము- పైత్యభ్రమమును రక్తమును అరుచిని దాహమును బోగొట్టును. స్తన్యగర్భస్థైర్యప్రదము- ఇంచుక వాతమును, కఫమును, పుష్టిని జేయును.

తిరపధాన్యము మధురము- స్నిగ్ధము- శీతలము- దాహపైత్యములను బోగొట్టును. త్రిదోషశమనము- రుచ్యము- పథ్యము- సర్వరోగహరము- మూడుమాసములకు పండునది తిరపధాన్యమనుపించుకొను.

అరువదిరోజులకు ఫలించునది షష్టికము- అది గౌరము, నీలము అని రెండువిధములు- అందు గౌరము రుచ్యము- శీతలము- దోషహరము- బలకరము- పథ్యము- దీపనము- వీర్యవృద్ధికరము. నీలషష్టికమింతకంటె తక్కువది. షష్టికములు మాళవాంధ్రదేశములందు ప్రసిద్ధములు.

ఎఱ్ఱధాన్యము- మధురము- పైత్యహరము- కషాయము- స్నిగ్ధము- ధాతువృద్ధికరము- క్రిమి కఫ తాప రక్తహరము- తృప్తికరము- శ్రమాపహము- వీర్యవర్ధనము- రుచ్యము- మోదావహము- వాతకారి. నల్లధాన్యమింతకంటె తక్కువ. వృశ్ ధాతువుకు వరణమర్థము గావున స్నేహము నావరించునది వ్రీహియనబడును. ఈగౌరవ్రీహికి హరిద్రాధాన్యమని ప్రసిద్ధి.

వాగ్భటుఁడైతే. రక్తము, మహత్తు, కలమము, తూర్ణకము, శకునాహృతము, సారాముఖము, దీర్ఘశూకము, రోధ్రశూకము, సగంధకము, పౌండ్రకము, పుండరీకము, ప్రమోదము, గౌరశాలి, లాంగలము, లోహవాలము, కర్దమము, శాంతిభీరుకము, పతంగము, తపనీయము మొదలగు శుభమగు శాలిధాన్యములు స్వాదుగలిగి వేగము పచనమై చమురుగలిగి బలకరమై అమ్లరసము కలిగి తేజస్కరములై వాసన ననుసరించిన రుచికలిగి పథ్యములై చులకనై మూత్రకరములై చలువకలిగియుండును.

ముల్లుకలిగినవాటియందు రక్తధాన్యము శ్రేష్ఠము. దాహమును, త్రిదోషమునణచును. దీనికంటెననుకలమము శ్రేష్ఠము. దీనికంటె స్తంబముత్తమము.

యవకములు, హాయనములు, పాంశువులు, బాష్పములు, నైషధములు మొదలగునవి స్వాదును, వేడిమియును, బరువును, చమురునుగలిగి జీర్ణకాలమందామ్లరసము గలిగి శ్లేష్మపైత్యకరములై మూత్రపురీషోత్సర్గకారులైయుండును. వీటియందు పూర్వపూర్వము నిందితము. సకలధాన్యములందును షాష్టికములెఱ్ఱనివి. త్రిదోషహరములు గావున శ్రేష్ఠములు. అంతకంటె మహావ్రీహి కృష్ణవ్రీహి మొదలగునవి శ్రేష్ఠము. కుక్కుటాండకలావ పారావతక శూకర వరక ఉద్దాలక దాల చీన శారద దర్దుర గంధన కురువిందములు మొదలుగాగలవి క్రమముగ నొకటికంటెనొకటి శ్రేష్ఠము. అనగా బరువైనదానికంటె చులకనగునది శ్రేష్ఠము.

స్వాదుగలిగి పాకమందున బులుసైన వ్రీహి బరువు గావున పైత్యకరము- మూత్రపురీషములధికముగ విడిపించును. త్రిదోషమును జేయును.

రక్తమన నెఱ్ఱనిది- మహత్తన పెద్దగింజగలది- కలమమన నంతర్వేదియందు కలువయని ప్రసిద్ధము- తూర్ణకము వేగముగఫలించునది- యాశ్వయు

జమని కాశ్మీరమందు బ్రసిద్ధము. శాకునాహృతము గరుడునిచే ద్వీపాంతర మువలన దేబడునదిగాన గరుడమని రెండవపేరు గలిగియుండును. సారాము ఖము తెలుపును నలుపునుగలిగిన గింజగలధాన్యము. దీర్ఘశూకము పొడవగు ముల్లు కలది. రోధ్రశూకము ఎఱ్ఱనిముల్లు కలది. సుగంధము వాసనగలది. పౌండ్రకము పాండువర్ణముగునది. పుండరీకము తెల్లనిది. ప్రమోదము సంతో షమును జేయునది. గౌరశాలికము పచ్చనగునది. లాంగలము దున్నినభూమి యందున బండినది. లోహవాలము మిక్కిలి కఠినముగు గింజగలది. కర్దమము బురదవలనబుట్టునది. శీతభీరుకము మంచుమాత్రముచే పండునది. పతంగము వెట్టచేపండునది. తపనీయము ఇంచుకశీతముచే పండునది.

రుచ్యము- పాచనము- దీపనము- బలకరము- వృష్యము- త్రిదోషహర ము- శుక్లకఫకరము- రుచికరము- తృప్తికరము- పథ్యము- సర్వరోగములయం దును హితము- శ్రమహరము- వ్రీహిజాతియందు సత్తికధాన్యము, కలమము, రక్తనామకము, మహాశాలి ఇవి ఆరోగ్యకరములని సుషేణునిచే జెప్పబడెను.

నివరధాన్యము వ్రీహివర్గులో పారిజాతగ్రంధమందు అవయవసా మ్యముచే పఠించబడెను. వాగ్భట్టుడైతే తృణధాన్యవర్గుయందు గుణసామ్య ముచే జెప్పెను. నివరధాన్యగుణము కషాయము- మధురము- వెట్ట- కఫపై త్యహరము- చులకన- బలహరము- మునీశ్వరుల దేహధారణమాత్రోపయో గము. నీవారములు తృణధాన్యమని యమరము. మిక్కిలి యావరించును గా వున నీవారమనబడెను. వృఞ్ధాతువుకు వరణమర్థము.

గోధూమ గుణాః.

అథ గోధూమాః॥ గుధ్యతే పరివేష్ట్యత ఇతి గోధూమః॥ గుధపరివేష్టనే॥ వాగ్భట్టే॥ వృష్యశ్శీతో గురుస్స్నిగ్ధో జీవనో వాతపిత్తహా॥

గోధూమస్స్నిగ్ధమధురో వాతఘ్నః పిత్తదాహకృత్ । గురుశ్శ్లేష్మా మదో బల్యో రుచిరో వీర్యవర్ధనః। సంధానకారి మధురో గోధూమ స్థైర్య కృత్సరః॥ రాజనిఘంటౌ॥

స్నిగ్ధోన్యో లఘుగోధూమో గురుర్వృష్యః కఫాపహః। ఆమదోషక రోబల్యో మధురో వీర్యపుష్టిదః॥ వాగ్భట్టః॥

పథ్యా నాందీముఖీ శీతా కషాయా మధురా లఘుః ॥ దీర్ఘసూక్ష్మో గోధూమో నాందీముఖీ॥ భావప్రకాశే॥

గోధూమస్సుమనోపిస్యాత్త్రివిధస్సచకీర్తితః।మహాగోధూమఇత్యాఖ్యః

పశ్చాద్దేశాత్సమాగతః। మధూలీతు తతఃకించిదల్పా సా మధ్యదేశజా। నిశ్శూకో దీర్ఘగోధూమః క్వచిన్నాందీముఖాభిధః॥ శోభనం మన్యతే సుమనః । మన జ్ఞానే॥ యత్తు కఫశుక్రప్రదో బల్యఇతి గ్రంథాంతరే కఫకారిత్వముక్తం తన్నవీనవిషయం జ్ఞేయం॥

గోధూమ గుణములు.

గుధ ధాతువునకు వేష్టనమర్థము గావునజిగటచేజుట్టుకొనునది గోధూమమనబడును. వృష్యము- శీతము- గురుత్వకరము- స్నిగ్ధము- జీవనము- వాతపిత్తహరమని వాగ్భటుడు.

మధురము- వాతహరము- పైత్యదాహకరము- గురుత్వ శ్లేష్మ బలమదరుచి వీర్యవర్ధనము- సంధానకారి- స్థిరకారి- రేచకమని రాజనిఘంటు.

చిన్నగోధుములు స్నిగ్ధము- గురుత్వకారి- వృష్యము- కఫహరము- ఆమదోషకరము- బలకరము- మధురము- వీర్యపుష్టిప్రదమునని వాగ్భటుడు.

నాందీముఖియను గోధుములు పథ్యము- శీతము- మధురము- లఘువు. సన్నమై కోలగింజగలగోధుమము నాందీముఖియనుపించుకొనును.

గోధుమము మనోహ్లాదకరము- అది త్రివిధము- పశ్చిమదేశమందుత్పన్నము మహాగోధూమ మనబడును. అంతకల్పమగు గింజలుగలది మధూలియనబడును అది మధ్యదేశీయము. ముల్లులేనిది దీర్ఘగోధూమనుందురు- కొందరు నాందీముఖియందురు. గ్రంథాంతరమందు కఫశుక్రములను జేసును- బలకరమని చెప్పియున్నది. అది నూతనగోధూమవిషయమని దెలియదగును.

యవగుణాః.

అథ యవాః॥ రూక్షశ్శీతో గురు స్స్వాదు స్సరో విడ్వాతకృద్యవః । వృష్యస్థైర్యకరో మూత్రభేదః పిత్తకఫాన్జయేత్ । పీనసశ్వాసకాసోరుస్తంభకంఠత్వగామయాన్॥ నిఘంటు॥

యవః కషాయో మధురస్సుశీతలః ప్రమేహజిత్పిత్తకఫాపహారకః । అశూకముండస్తు యవో బలప్రదో వృష్యశ్చ నౄణాం బహువీర్యపుష్టిదః॥ న్యూనోయవా దనుయవ ఇతి వాగ్భటః॥

శీతః కషాయో మధురశ్చరూక్షో మేహక్రిమిశ్లేష్మవిషాపహశ్చ। పుష్టించవీర్యంచ బలంచధత్తేపిత్తాపహో వేణుయవః ప్రశస్తః॥ వేణుయవః వంశబీజం॥

యవలయొక్క గుణములు.

ఇటుపైని యవలనుగూర్చి జెప్పుచున్నారము- యవలు కఠినము- శీతల

ము- స్వాదును- గురుత్వకారియు- జారుకలవియు- మలకారులు- వాతలము, వీర్యవృద్ధియు, స్థైర్యము నొనర్చును. మూత్రభేదియు- పిత్తకఫములను బోగొట్టును. పీనస కాస శ్వాసోరువాత కంఠదద్రురాది చర్మరోగములనణచును.

యవప్రమాణాల్పమగు యవలు కషాయములై మధురముగనుండును. మిక్కిలి శీతలము- ప్రమేహపరిహారియనియు- ముల్లులేని యవ బలకారియు- పుష్టిదము- వీర్యవృద్ధికరమనియును వాగ్భటుడు.

వెదురుబియ్యము శీతలము- నానారుచికరము- మధురము- కఠినము- మేహములను, క్రిములను, శ్లేష్మములను, విషమును గొట్టును. శైత్యహరము- పుష్టిని, తుష్టిని, వీర్యవృద్ధినిగూడ జేసును.

యావనాల గుణాః.

ధవళో యావనాళస్తు గౌల్యో బల్యస్త్రిదోషజిత్। వృష్యో రుచిప్రదశ్చక్షుష్యః పథ్యో గుల్మవ్రణాపహః॥ తువరో యావనాళస్తు కాషాయోష్ణో విశేషకృత్। సంగ్రాహీ వాతశమనో విదాహీ శోషకారకః॥ రక్తశ్చ శారదో యావనాళస్తు శ్లేష్మలో గురుః। శిశిరో మధురో వృష్యో దోషఘ్నో బలపుష్టిదః॥

జొన్నల గుణములు.

వర్తులములగు తెల్లజొన్నలు త్రిదోషములనణచి బలమొనర్చి వీర్యవృద్ధిని రుచిని కలిగించును. గుల్మములను వ్రణముల నణచును. వేగమైనది పథ్యమైనది. పచ్చజొన్నలు కషాయముగనుండి వెట్టజేసును. మలబద్ధకారి- వాతమును బోగొట్టును. విదాహమును శోషమును జేసును. శరత్కాలమందున బుట్టెడి ఎఱ్ఱజొన్నలు శ్లేష్మమును గురుత్వమును చలవను వీర్యవృద్ధిని జేసును. మధురము- బలపుష్టికరము- దోషములనణచును.

శింబిధాన్యగుణాః.

ఉద్దాలా మధురా వృష్యా వాజినాం పుష్టికారకాః। వాతప్రకోపనా బల్యాః పిత్తఘ్నా నాగ్నిదీపనాః॥ అయం శింబిధాన్యం॥ ఉద్దాలకే మసూరాది శింబిధాన్యం విదుర్బుధా ఇతి వాగ్భటేనోక్తత్వాత్॥

శింబిధాన్యగుణములు.

ఉద్దాలకమనగా శింబిధాన్యము అది మధురము- వీర్యకరము- గుఱ్ఱములకు పుష్టినిజేసును. వాతమును బలమును వృద్ధినొందించును. పైత్యమణచును, జఠదీపనమును జేయదు.

ముద్గగుణా

కృష్ణముద్గస్త్రిదోషఘ్నో మధురో వాతనాశనః। లఘుశ్చదీపనః పథ్యో బలవీర్యాంగపుష్టిదః॥ ఆంధ్రే వాతలాశ్చాపథ్యాఏవ దేశవిశేషోత్పన్నాః వాతఘ్నాః పథ్యాఇతి జ్ఞేయాః॥ హరిన్ముద్గః కషాయశ్చ మధురః కఫపిత్తనుత్। రక్తమూత్రామయఘ్నశ్చ శీతలో లఘుదీపనః॥ తద్వచ్చ ధూసరో ముద్గో రసవీర్యాదిషు స్మృతః। కషాయమధురో రుచ్యః పిత్తవాతవిబంధకృత్॥

పెసలయొక్క గుణములు.

నల్లపెసలు త్రిదోషములను విశేషముగ వాతమును శమించును. లఘువు- దీపనము- పథ్యము- బలమును, వీర్యమును, అవయవపుష్టిని జేసును. ఆంధ్రదేశమందపథ్యములును- వాతములును- దేశవిశేషోత్పన్నములు పథ్యములును వాతనివారకములని దెలియవలెను.

పచ్చపెసలు కషాయములు- మధురములును- రక్తకఫపైత్యరోగముల నణచును. శీతలములు కొంచెము జఠరదీప్తిని జేసును.

తెలుపును నలుపును గలసిన రంగుపెసలు పచ్చపెసలువలెనే గుణమును జేసును. విశేషించి రసవీర్యపైత్యవాతవృద్ధిని జేసును.

ఆఢకసూపగుణాః.

ఆఢకీతు కషాయాస్యాన్మధురా కఫపిత్తజిత్। ఈషద్వాతకరారుచ్యా విదలా గురుగ్రాహిణీ॥ ఆఢకీ కఫపిత్తఘ్నీ గ్రాహిణీ రక్తశీతలా। కషాయమధురా గుర్వీ జ్వరాతీసారనాశనీ। ప్రమేహఘ్నీ ఘృతే సిద్ధా త్రిదోషశమనీ లఘుః॥ సాచ శ్వేతా దోషలా లోహితాచ రుచ్యాబల్యా పిత్తతాపోపహంత్రీ॥ మధురశ్చాఢకీసూపో విష్టంభశ్శీతలో గురుః। సూపైర్వినా వృథా భోజ్యం న హృద్యం పుష్టికృన్నచ। శతశాకయుతంవాపి సహస్రరసయోగ్యపి॥

కందిపప్పు గుణములు.

కందిపప్పు మధురము- మలబద్ధకారి- శీతలము- గురుత్వకారి. పప్పులేక ననేకరసయుక్తములగు నూరుకూరలచే నోటికింపొనర్చినను సూటిగ పుష్టియును తుష్టియును జేయదు. కషాయమై కఫపైత్యములను జ్వరాతిసారములను ప్రమేహములను త్రిదోషములను నేయితో మెదపి మెసవిన లఘువై బోగొట్టును. తెల్లకందిపప్పు త్రిదోషకారి. ఎఱ్ఱనిది రుచి- బలకరము- పైత్యతాపమణచును.

మాషగుణాః.

మాషస్స్నిగ్ధో బహుమలకరశ్శ్లేష్మకారీ వీర్యోష్ణోష్ణో ఝడితి గురుతే రక్తపిత్తప్రకోపం। హన్యాద్వాతం గురుబలకరో రోచనో భక్ష్యమాణస్స్యాద్దుర్గ్రాహ్యం శ్రమసుఖవతాం సేవనీయో నరాణాం॥ సుఖవతామరోగిణాం॥ రాజమాషో నీలమాషో నృపమాషో నృపోచితః। కఫపిత్తహరో రుచ్యో వాతకృద్బలదాయకః॥

మినుముల గుణములు.

మినుములు చమురుగలిగి రేచకములై శోషశ్లేష్మవీర్య బలోష్ణత్వముల ను రక్తపైత్యములను శీఘ్రముగ జేయును. వాతహరము- గురుత్వము- రుచినొ సర్చును. శ్రాంతులకు అశ్రాంతమరోగులకుపయోగ్యము.

రాజమాషములనగా నలుపులేనివి- బొబ్బర్లు లేక పచ్చమినుములందురు. ఇవికఫపైత్యముల నణచును. రుచిని వాతమును బలమును జేయును. అడవిమినుములు వెట్టజేసి కషాయములై విదాహము నుపుట్టించక కఫ పైత్యములను హరించి రుచిని వాతమును బలమును జేయును.

చణకగుణాః.

చణ్యతేదీయతఇతి చణకః। చణశ్రీణనే॥ చణకో మధురోరూక్షో మేహఘ్నోవాతపిత్తకృత్। దీప్తివర్ణకరో రుచ్యో బల్యశ్చాధ్మానకారకః। చణకాశ్శీతలో రూక్షో పిత్తరక్తకఫాపహః। లఘుః కషాయో విష్టంభీ వాతలో జ్వరనాశనః॥ ఆమశ్చణశ్శీతలరుచ్యకారీ సంతర్పణో దాహతృషాపహారీ। స్థౌల్యాశ్మరీదోషవినాశకారీ కషాయఈషత్కఫవీర్యకారీ॥ సచాంగారేణ సంభృష్టస్తైలభృష్టస్తు తద్గుణాః। ఆర్ద్రభృష్టో బలకరో రోచనశ్చ ప్రకీర్తితః। శుష్కభృష్టోతిరూక్షస్స్యాద్వాతకుష్ఠప్రకోపనః॥ స్విన్నః పిత్తకఫంహన్యాత్సూప్తిః క్షోభకరోమతః॥ కృష్ణస్తు చణకశ్శీతో మధురః కాసపిత్తజిత్। పిత్తాతిసారశమనో బల్యశ్చైవ రసాయనః॥ చణోగౌరస్తు మధురో బలకృద్రోచనఃపరః। శ్వేతో వాతకరో రుచ్యః పిత్తఘ్నశ్శిశిరో గురుః॥

సెనగల గుణములు.

చణధాతువున కివ్వబడినదనియర్థము. చణకమనగా శనగదిమధురము. గట్టివాతపైత్యములను జేసును. దీప్తిని, వర్ణమును, రుచిని, బలమును, కడుపు పొంగును జేసును. మేహమును పిత్తరక్తకఫములను, జ్వరమును బోగొట్టును.

లఘువు- కషాయము- వాతలము- పచ్చిసెనగ శీతలము- రుచికారి- సంతాప తృషలను బోగొట్టును. మిక్కిలి తృప్తిని జేసును. స్థూలమగు రాళ్లుబుట్టెడిమూత్రరోగములను బోగొట్టును. రుచికలదియు నించుకంత కఫమును వీర్యవృద్ధిని జేసును.

ఆసెనగ నిప్పులవేచినను తైలముచే వేచినను పచ్చివి వేచినను బలమును రుచిని బుట్టించును. ఎండిన సెనగలు వేచిన గట్టివై వాతకుష్ఠులను, ప్రకోపనమును జేసును. తడపబడినవి పైత్యకఫములను హరించును. నిద్రను నశింపజేసును. బోడశనగలు శీతలములు- మధురములు- కాసను, పైత్యమును, పిత్తాతిసారమును జయించును. బలకరము- రసవృద్ధిదము- పచ్చని సెనగలు మధురము- బలమును విశేషరుచిని బుట్టించును. తెల్ల సెనగలు వాతకరములు- రుచి- చలవయై గురుత్వముకలిగియుండును- పైత్యమణచును.

కుళుద్ధగుణాః.

అథ కుళుద్ధాః॥ కషాయస్స్వాదురూక్షోష్ణాః కుళుద్ధా రక్తపిత్తలాః। గ్రాహిణో లఘవస్తీక్ష్ణో విపాకామ్లా విదాహినః। పీనస శ్వాస కాసార్శో హిక్కాధ్మానకఫానిలాన్। హంతిశుక్లాశ్మరీశకృద్వృష్టిదోషం తథోదరం। ఏతే కృష్ణాశ్చ శుక్లాశ్చ లోహితాశ్చ త్రిరూపిణః। ఏతేసమగుణాస్సర్వే వేదితా గుణవేదిభిః॥ అనాహమేదో గుదకీలహిక్కా శ్వాసాపహా శోణితపిత్తకృచ్చ। కఫస్యహంతా నయనామయఘ్నో విశేషతో వన్యకుళుద్ధఉక్తః॥

అతుషాతువిషాముద్గా సతుషాతు విషాధకా। అభర్జితావిషామాషా చణకాస్సర్వతో విషః॥ ఏవం చణకానాం సర్వతో విషత్వేతి విశేషవిధినా తత్తద్రోగోపశమనార్థం యత్రయత్రోక్తం తత్రతత్రోపయుజ్యతే॥

ఉలవలగుణములు.

ఇటుమీద ఉలవలగుణములను జెప్పుదుము. కషాయము- మధురము. గట్టివెట్ట- రక్తపైత్యమును, మలబద్ధమును జేసును. లఘువు- విశేషపాకముచేత పులుసు గలుగును. విదాహమునుబుట్టించును. నాసికారోగ కాస శ్వాస మూలవ్యాధులను, హిక్కారోగమును, కడుపుపొంగును, కఫమును, వాతమును వారించును. శుక్లముతో రాళ్లు మూత్రమునబడు రోగమును, మలదోషమును, నేత్రరోగ ఉదరములనుగూడ బోగొట్టును. తెల్లని, ఎఱ్ఱని, నల్లని ఉలవలు సమానగుణముగలవందురు. అడవి వులవలు కడుపుపొంగును నెదదునబు

ట్టినరోగములను, మూలశంకను, ఎక్కిళ్లను, శ్వాసలను, విశేషముగ నేత్రరోగములను బోగొట్టును. పైత్యశోణితమును జేసును. కఫనివారకము.

పొట్టులేని పెసరపప్పు, పొట్టుతోనుండిన కందిపప్పు, వేచనిమినపప్పు, శనగలెట్లుండినను విషమమగును. ఇటుల శనగలు విషప్రాయమని జెప్పినను విశేషవిధులచేత నాయాయిరోగనివారణ కాగలదని యెచటనెచట జెప్పబడినదో నాయాయిస్థలములందుపయోగమగును.

అతసీ బీజగుణాః.

అథాతసీ॥ అతసీ మదగంధా స్యా న్మధురా బలకారికా। కఫవాతకరీ చేషత్పిత్తహృ త్పృష్ఠశూలనుత్॥ తథా। స్నిగ్ధా మాస్వాదు తిక్తోష్ణా కఫపిత్తకరీ గురుః। దృక్ఛుక్రహృ త్కటుః పాకే తద్వద్బీజం కుసుంభజం॥ పిత్తహృత్పిత్తకృదితి మతభేదం దర్శితం॥

అవిశగింజలగుణములు.

ఇటుపైని యావిశగుణములను జెప్పుదుము. అవిశగింజలు మదగంధము- మధురము- బలకరము- కఫవాతములను జేసును. కొంచముపైత్యమును పార్శ్వనొప్పిని బోగొట్టును. చమురుగలిగి యామమును బుట్టించును. స్వాదుగలిగి యుండును. చేదును- వేడిమియును, కఫపైత్యములను, గురుత్వమును జేసును. నేత్రమందుండు తెల్పురోగములను బోగొట్టును. పాకమున వెగటగును. ఇటువలెనే కుసుంభబీజగుణములను దెలియదగును. కొంచము పైత్యమణచునని యును పైత్యమొనర్చుననియును మతభేదము.

మసూరగుణాః

మసూరో మధురశ్శీతస్సంగ్రాహీ కఫపిత్తజిత్। వాతామయకరశ్చైవ మూత్రకృఛ్రహరో లఘుః॥

మొసరపప్పు మధురము- శీతలము- మలబద్ధకారి- కఫపైత్యములను జయించును. వాతరోగమును బుట్టించును. మూత్రకృఛ్రరోగములను గొట్టును. లఘువు.

తిలగుణాః.

అథ తిలాః॥ తిల స్నేహనే. తిలతి స్నిహ్యతీతి తిలః॥ ఉష్ణస్త్వచ్యో హిమస్పర్శః కేశ్యో బల్యస్తిలో గురుః। అల్పమూత్రః కటుఃపాకే మేధాగ్నికఫపిత్తకృత్। స్వాదుః కషాయస్తిక్తశ్చ హృద్యశ్శోథవ్రణాపహః। శుక్లస్తిలశ్శ్లేష్మపి

త్తబలవర్ణకరోగురుః । కృష్ణస్తిలః ప్రమేహార్శ ఆమఘ్నో దంతదార్ఢ్యకృత్॥ స్నిగ్ధోవర్ణబలాభివృద్ధిజననస్తన్యోనిలఘ్నోగురు స్సోష్ణఃపిత్తకరోల్పమూత్రకరణః కేశ్యోతిపథ్యోవ్రణే। గ్రాహీస్యాన్మధురః కషాయసహితస్తిక్తో విపాకో కటుః కృష్ణఃపథ్యతమస్సితోల్పగుణదః క్షీణా స్తతోన్యే తిలాః॥ అన్యే జర్తిలాద్యాః॥ జర్తిలాతు వనోద్భవః । పిణ్యాకః కటుకో గార్వ్యః కఫవాతప్రకోపకృత్। గుడపాకే తిలస్స్నిగ్ధో మోదకశ్శోషణోగురుః । హృద్యం రుచికరం బల్యం వాతహం కఫపిత్తకృత్॥ తైలేనపక్వం తిలజంచ పిష్టం విష్టంభకృ ద్దుర్జరమగ్నిసాధనం। బల్యం కదోష్ణం కటుకం విపాకే తద్దూషణం తద్వినిహంతి నేత్రం॥ తస్మాత్తిలపిష్టం నసేవతేతి స్మృతిః॥

నువ్వుల గుణములు.

ఇటుమీద తిలగుణములను జెప్పుదుము. తిలస్నేహనే యను ధాతువువలన చమురుచేత తడిపేవైనందున తిలలనబడును. నూనె శరీరమందున మర్దనాజేసిన వేడిగలుగును. శిరోజములకుబట్టించిన చలువయగును. బలకారి- గురుత్వమొనర్చును. మూత్రిలము- విశేషపాకమున వెగటగును. మేహమును, పైత్యమును జేసును. స్వాదును, కషాయమును, చేదును, మనోహరమునై యుండును. తెలుపులను, వ్రణములను బోగొట్టును. తెల్లనువ్వులు శ్లేష్మ పైత్య బల కాంతులను జేసును. నల్లనువ్వులు ప్రమేహమును, మూలశంకను, ఆమమును గొట్టును. దంతములకు దృఢము జేసును. వలిశలుమొదలగు వన్యము లిట్టిగుణములొనర్పలేవు. తిలపిష్టము గురుత్వమును, కఫవాతములను, ప్రకోపమొనర్చును. శిమ్మిలి చమురుగలిగ శోషింపజేసుటయును గురుత్వమును జేయును. మనోహరము- రుచికరము- బలదము- వాతహారి- కఫ పైత్యకరము. తైలపక్వమొనర్చిన తిలపిష్టము మలబద్ధము- జఠరదోషకారి- వేడిని జేసును. బలకరము- తమోవృద్ధిని జేసును. విశేషపాకమున వెగటగునదిదోషకారి- నేత్రదోషమునుబుట్టించును. అందువలన నేతిలపిష్టముభక్షణార్హముకాదనిస్మృతులు జెప్పుచున్నవి.

సర్షపగుణాః.

అథ సర్షపాః॥ సరతిదేహంవ్యాప్నోతీతి సర్షపాః॥ ఆసురీకటుతిక్తోష్ణా వాతప్లీహార్తిశూలనుత్। దాహపిత్తప్రదోహంతి కఫపిత్తక్రిమివ్రణాన్॥ కటురసేనాసురస్త్రీవదనిష్టా ఆసురీ॥ రాజసర్షపకస్తిక్తః కటూష్ణోవాతశూలనుత్। పిత్తదాహప్రదో గుల్మకండూకుష్ఠక్రిమాపహః। సిద్ధార్థః కటుతిక్తోష్ణా వాత

రక్తగ్రహాపహః। త్వగ్దోషశమనో రుచ్యో విషభూతగ్రహాపహః॥ సిద్ధః అర్థః ప్రయోజనం యస్య సిద్ధార్థః॥

ఆవాల గుణములు.

ఇటుపైని యావాలగుణమును జెప్పుచున్నారము. నల్లావాలు వెగటు, చేదు, వేడియును గలిగియుండును. వాతమును, బల్లలను, శూలను బోగొట్టును. దాహపైత్యమును బుట్టించును. కఫపైత్యమును కృములను వ్రణముల నణచును. వర్ణావాలు వాతశూలలను, గుల్మలను, కండువును, కుష్ఠవ్రణములను బోగొట్టును. తెల్లావాలు వెగటు, చేదును, వేడియును గలిగి వాతరక్తములను, గ్రహములను, త్వగ్దోషములను, విషమును, భూతగ్రహములను గొట్టును. రుచింపజేసును. సిద్ధమగుప్రయోజనముగలదిగానసిద్ధార్థమని తెల్లావాలకు పేరు.

తృణధాన్యగుణాః.

అథ తృణధాన్యం॥ వాగ్భట్టః॥ కంగుకోద్రవనీవార శ్యామాకాది హిమంలఘు। తృణధాన్యం పవనకృల్లేఖనం కఫపిత్తహృత్॥ స్త్రియాకంగుప్రియంగూద్వేకృష్ణారక్తా సితాతథా। పీతా చతుర్విధా కంగు స్తాసాంపీతా వరాస్మృతా॥ కేన జలేన గచ్ఛత్యుద్గచ్ఛతీతి కంగుః॥ ప్రియాణ్యంగాన్యస్యసంతీతి ప్రియంగుః॥ కంగుస్తుభానసంధాన వాతకృద్బృంహణీగురుః। రూక్షా శ్లేష్మహరాతీవ వాజినాం గుణకృద్భృశం॥ చీనాకః కంగుభేదోస్తి సజ్ఞేయః కంగువద్గుణైః॥

శ్యామాకో మధురస్స్నిగ్ధః కషాయో మధుశీతలః। వాతకృత్కఫపిత్తఘ్న స్సంగ్రాహీ విషదోషనుత్॥

కోద్రవో మధురస్తిక్తః వ్రణినాం పథ్యకారకః । కఫపిత్తహరో రూక్షః మోహకృచ్ఛీతలోగురుః॥ కోరదూషస్తు కోద్రవ ఇత్యమరకోశాభిధానాత్కోరం రుధిరం దూషయతీతి కోరదూషః। దుష వైకృత్యే॥ వ్రణినాం రక్తాధిక్యే పూయశోణితాదికంభవతీతి తన్నివారణపటుఃకోద్రవః। తస్మాద్వ్రణినాం తద్భక్షణావశ్యకతాదర్శనాయ వ్రణినాం పథ్యకారకఇత్యుక్తం॥

వరకోమధురోరూక్షఃకషాయోవాతపిత్తకృత్।భగ్నసంధానకృత్కఫం దూబృంహణో గురుదీపనం॥ తుంగప్రియంగుర్మధురోబృంహణో వాతపిత్తకృత్॥ ప్రీణాతీతి రోగహరణేన ప్రియంగుః ప్రీషతర్పణే॥

తృణధాన్యగుణములు.

ఇటుపైని తృణధాన్యగుణములను జెప్పుచున్నారము. కొఱ్ఱలు నివ్వరధాన్యము ఆళ్లు సామలును చలవగలవియును లఘువైనవి. తృణధాన్యము వాతమును జేయును. లేహనము- కఫపైత్యములనణచును.

కొఱ్ఱలు నలుపు, తెలుపు, పచ్చన, ఎఱ్ఱన నాలుగువిధము లిందులో పచ్చనివి శ్రేష్ఠములు. తేజమును, సంధానమును, వాతమును, వృద్ధిని, గురుత్వమును, వేడిని జేయును. కఫమును గొట్టును. గుఱ్ఱములకు విశేషముగ గుణమును జేసును. కొఱ్ఱిలలో చీనాకమనే జాతి కలదు అది కొఱ్ఱిలవలె గుణమునర్చును.

సామ మాధుర్యము చమురు కషాయము చలవయునుగలిగి వాతమును జేయును. కఫపైత్యవిషదోషముల నణచును. మలబద్ధమును జేసును.

ఆళ్లు మాధుర్యమును చేమనుగలికి వ్రణరోగికి పథ్యమై కఫపైత్యముల నణచి కట్టిగలిగి మోహమును గురుత్వమును చలవను జేయును. వీటికి కోద్రవములనియు కోరదూషకములనియు పేరు. కోరమనగా రక్తము దానిని హరించునది కోరదూషకము గావుననే వ్రణరోగికి రక్తవృద్ధిలేకుండిన చీముపట్టకుండును. కావున వానికివి పథ్యమని జెప్పుదురు.

వరగలు మాధుర్యము- కాఠిన్యము- కషాయము- వాతకారిత్వమును గలిగియుండును. పెద్దకొఱ్ఱలు విరిగినవానినతుకుట- వృద్ధి- గురుత్వము- దీపనము- దురద- మాధుర్యము- వాతపైత్యకారిత్వమును గలిగియుండును.

వాపితాదిధాన్యవిశేషగుణాః.

ధాన్యం వాపితముత్తమం తదఖిలం భిన్నోద్భవం మధ్యమం జ్ఞేయం యద్యదవాపితం తదధమం నిస్సారదోషప్రదం। దగ్ధాయాంభువిచోప్యతేపి విపినే యేవాపితాస్థాలయో యేచఛిన్నభవాభవంతి ఖలుతో విణ్మూత్రబంధప్రదాః॥ క్షారోదకసముత్పన్నధాన్యం సర్వరుజాపహం। స్వాదుశుభ్రోదకేజాతం ధాన్యం సర్వరుజాపహం॥ సుస్నిగ్ధమృత్తికోద్భూతం ధాన్యమోజోబలప్రదం। బలపుష్టిప్రభావఘ్నం వాలుకామృత్తికోద్భవం॥ నవధాన్యమభిష్యంది లఘుసంవత్సరోచితం। హృద్యోషితం లఘుతరం త్రివర్షమబలంభవేత్॥

చణకాయవగోధూమాస్తిలా మాషా నవాహితాః। పురాణావిరసారూక్షా అహితాదుర్జరాబలాః॥ వాగ్భటః॥ నవంధాన్యమభిష్యంది సేవ్యం కే

ధారజంచయత్॥ అభిష్యందీత్యన్వయః॥ లఘువర్గోషితం దగ్ధభూమిజం స్థలసంభవం। శీఘ్రజన్మతథాసూప్యసిస్తుషం యుక్తిభర్జితమితి॥

వెద ఊడుపు మొదలగుధాన్యవిశేషములయొక్క గుణములు.

వెదధాన్యములన్నియు నుత్తమములు. ఊడుపుధాన్యములన్నియు మధ్యమములు. విత్తనములు చల్లక పండిన ధాన్యములు నిస్సారములు గావున నవి యధమములు. అడవికాల్చినభూమియందును, కొర్నభూమియందును, కోసివేసినతరువాత తిరిగిచిగిర్చిపండిన ధాన్యము మలమూత్రబంధదోషమును జేయును. ఉప్పునీటివలనబుట్టినధాన్యము సర్వరోగకరము. తియ్యనీటివలనబుట్టినధాన్యము సర్వరోగహరము. చిక్కనిభూమియందుత్పన్నధాన్యము తేజోబలప్రదము. ఇసుకభూమినిబుట్టినధాన్యము బలపుష్టిప్రభావములను బోగొట్టును. సంవత్సరములో బుట్టినధాన్యము లఘువై చిమిడిపోవును. వత్సరమునిలవగనుండినధాన్యము లఘుతరమై పథ్యమగును. మూడుసంవత్సరములుండిన ధాన్యములు బలహీనములగును.

సెనగలు యవలు గోధూమములు తిలలు మినుములు కొత్తవి పథ్యకరములు. పాతవి రసహీనములు. గట్టిపడియుండినజీర్ణము బలహీనమునొనర్చును. కావున హితములుకావు. వాగ్భట్టుడు కొత్తధాన్యము మడిలోబండినప సేవించిన చిమిడిపోవుటచేత నపథ్యమనెను. సంవత్సరము పాతగిలినధాన్యమును, గాలినభూమియందునబండినవియును, మెట్టునపండినవియును, వేగముబండినవియును, విత్తనముచల్లకపుట్టినవియును, మిక్కిలి యుమక లేనివియును, వేచబడినవియును లఘువులై యుండును.

భృష్టధాన్యగుణాః.

యేకేచిద్వ్రీహయోభృష్టాస్తేలాజాఇతిసంజ్ఞితాః॥ ఉపలక్షణమేతత్॥ యేషాంస్యుస్తండులాస్తాని ధాన్యాని సతుషానిచ। భృష్టానిస్ఫుటితానాన్యాహుర్లాజాఇతిమనీషిణఇత్యభిధానాత్॥ లాజాస్స్యుశ్ఛర్ద్యతీసారమేహమేదఃకఫచ్ఛిదః। కాసపిత్తోపశమనా దీపనా లఘవోహితాః॥ లాజాశ్చ యవధాన్యాశ్చ తర్పణీపిత్తనాశనీ। గోధూమయావనాలోత్థాః కించిదూష్మాశ్చ దీపనాః॥ జవాస్తు నిస్తుషాభృష్టాస్తృప్తాధానా ఇతిస్త్రియా। ధానాస్తు దుర్జరారూక్షాస్తృట్ప్రదా గురవశ్చతాః। తథామేదకఫచ్ఛర్దినాశిన్యస్సంప్రకీర్తితాః। ధానాని భ్రాష్ట్రభృష్టాని యంత్రపిష్టాని సక్తవః॥ తత్ర॥ యవజాస్సక్తవశ్శీతా దీపనాల

ఘవస్సరాః। కఫపిత్తహరారూక్షా లేఖనాశ్చప్రకీర్తితాః। తేపిత్తా బలవావృష్యా బృంహ్యాశా భేదనాస్తథా। సర్పిశా మధురా రుచ్యాః పరిణామే బలావహాః। కఫపిత్తశ్రమక్షుత్తృడ్వ్రణనేత్రామయాపహాః। ప్రశస్తా ఘర్మదాహాఢ్యవ్యాయామార్తశరీరిణాం॥

నిస్తుషైశ్చణకైర్భ్రష్టైస్తుర్యాంశైశ్చ యవైఃకృతాః। సక్తవశ్శర్కరాసర్పిర్యుక్తా గ్రీష్మేతి పూజితాః॥ సక్తవశ్శాలిసంభూతా వహ్నిదా లఘవో హిమాః। మధురా గ్రాహిణో రుచ్యాః పథ్యాశ్చబలశుక్రదాః॥ అన్యాస్తత్తద్ద్రవ్యగుణాన్ఘూన్కించిద్విశేషతః। యావనాళాదిసంభూతాస్వజానీయా ద్విచక్షణః॥ శాలయస్సతుషా ఆర్ద్రా భృష్టా అస్ఫుటితాశ్చ తాః। కుట్టితాశ్చిపిటాస్సమ్యక్తేస్మృతాః పృథుకాఖ్యయా। పృథుకాగురవో వాతనాశనా శ్లేష్మలా అపి। సక్షీరా బృంహణా వృష్యా బల్యాభిన్నమలాహితే। అర్ధపక్వైశ్శమీధాన్యైస్తృణభ్రష్టైశ్చ హోలకః। హోలకోల్పానిలో మేదః కఫదోషశ్రమాపహః। మంబాస్త్వర్ధపక్వా యా యవగోధూమయోర్భవేత్। తృణానిలేనసంభృష్టా బుధైరుంబలి సాస్మృతా॥

వేపుడు ధాన్యగుణములు.

వ్రీహులు వేచబడిన పేలాలగును. అవి వాంతికి నతిసారమునకు మేహమునకు క్రొవ్వుకు కఫమునకు దప్పికుపైత్యమునకును శాంతికరములు. ఆకలిని లఘుత్వమును గలుగజేయును. యవలాజలు తృప్తికరములు- పైత్యహరములు. వేచిన గోధుమలు జొన్న పేలాలు నించుకంత వేడిజేసి యాకలిని బుట్టించును. వేపుడుధాన్యము అజీర్తికరములు- కఠినములు- దాహమును బుట్టించి గురుత్వమును జేయును. క్రొవ్వు కఫము వమనమును శాంతింపజేసును. బియ్యము మంగలమున వేచి తిరగటిని విసరిన సక్తుపిండియగు నందు యవలచేనగు పిండి శీతలము. దీపనము- లఘువు- రేచకము- కఫపైత్యహరము- వేడిజేసి యరక విరేచనములగును, ఆసక్తుపిండి పైత్యకరము- బలప్రదము- వీర్యవృద్ధికరము నురవగు రేచకము- తృప్తికరము- మధురము- రుచికరము- జీర్ణమైనపైని బలావహము. కఫపైత్యమును, శ్రమను, క్షుత్పిపాసలను, వ్రణములను, నేత్రరోగములను హరించును. వేసవిచేనగు దాహమును మార్గాయాసము మొదలగు నార్తిగలవారికి హితము.

పొట్టులేకుండు శనగలు మూడువంతులు- యవలు నాలవపాలును వేచి విసరినపిండిలో నేయి, పంచదారయును గలపి మెసవిన వేసవిని విశేషహితవును జేసును. తెల్లనిబియ్యమును వేచి విసరినపిండి జఠరవృద్ధికరము. రుచికర

ము- లఘువు- శీతలము- మధురము- మలబద్ధకారి- పథ్యము. బలమును, శుక్లమును జేయును. మిగిలినజొన్నలు మొదలగు ధాన్యముల సక్తుపిండి వాటివాటి గుణములను జేయును గానియించుకంత లఘుత్వముగలిగియుండును. శాలిధాన్యము వానబెట్టి వేచి దంపిన యవి యటుకులనబడును అవి గురుత్వమును శ్లేష్మమును జేయును. వాతమునుహరించును. వీటిని పాలతో బుచ్చికొనిన నురువుగలిగి వీర్యవృద్ధిని, మలబద్ధమును జేయును. సగముపండిన శింబిధాన్యము గడ్డికాల్చిన మంటలో వేచినవి హోలకమనబడు నిది మేహవాతము కొవ్వును, కఫమును, శ్రమను హరించును. సగముపండిన యవలయొక్క గోధూమములయొక్క వెన్నులు తృణాగ్నిచే వేచిన యవి రుంబిలనబడును.

సి ద్ధా న్న ప్ర క ర ణం.

భక్తం లఘు పురాణస్య శాలేస్త్వచ్ఛిపిటో గురుః। క్వచిద్యోగ ప్రభావేన గుణాంతరమపీష్యతే॥ సుధౌతాంస్తండులాన్స్ఫీతాన్ తోయం పంచగుణే పచేత్। తత్ప్రసం ప్రస్రుతంచోష్ణం విదాహం గుణవత్తరం। భక్తం వహ్నికరం పథ్యం తర్పణం రోచనం లఘు॥ అధౌతమప్రసం శీతం గుర్వరుచ్యం కఫప్రదం॥ ఉష్ణోదనస్త్రిమదాత్యయ రక్తపిత్తమేహప్రదః పవనకృల్లఘుదీపనశ్చ॥ జలే చతుర్దశగుణే తండులానాం చతుఃఫలం। విపచేత్స్రావయేన్మండం సభక్తో మధురో లఘుః। రసౌదనో జ్వరహరో బల్యో వాతనిబర్హణః॥ స్థూలభక్తం హిమం స్వాదు హృద్యం పాచనదీపనం। ఆమశూలగ్రహణ్యార్శో హరం పుష్టిరుచిప్రదం॥ తండులా దాలిసంయుక్తా లవణార్ద్రకహింగుభిః। యుక్తాశ్చ సలిలే సిద్ధా కృసరా కథితా బుధైః॥ కృసరా శుక్లలా బల్యా గురుపిత్తకఫప్రదా। దుర్జరా బహువిష్టంభ మలమూత్రకరీస్మృతా। మిశ్రైశ్చాకశ్శింబిధాన్యైరోదనో మిశ్రకో మతః॥ ఘృతే హరిద్రాసంయుక్తం మాషాణాం భర్జయేద్వటీః। తండులాశ్చాపి సిద్ధాతాన్సహైవ పరివర్తయేత్। సిద్ధియోగం జలంతత్ర నిక్షిప్యకుశలః పచేత్। లవణార్ద్రకహింగుమాత్రయాతత్ర వినిక్షిపేత్। ఏషా సిద్ధిం సమాయాతా ప్రోక్తా తాపహరా బుధైః। భవేత్తాపహారీబల్యా వృష్యా శ్లేష్మాణ మాచరేత్। బృంహణీ తర్పణీ రుచ్యా గుర్వీ తత్తద్గుణాస్మృతా॥ క్రియాసారే॥ నివేద్యకరణే ప్రోక్తా శ్రేష్ఠా ఆఢకతండులాః। తాంశ్చ నిర్ణిజ్య నిష్పీడ్య షోడశాంభః క్షాళయేద్బుధః। సార్ధాఢకప్రమాణంతు తండులానాం జలంస్మృతం। శుద్ధైశ్చాకైర్దారుభిశ్చ సుదీప్తైః పరిపాచితం। కేవలాన్నమితిప్రోక్తమిద్ధమన్నం మునీశ్వరైః॥

పరమాన్నం హరిద్రాన్నం దధ్యన్నం కృసరోదనం। గుడోదనంచ ముద్గాన్నమిత్యన్నం షడ్విధం స్మృతం॥ తండులం త్రిగుణం దుగ్ధం దుగ్ధార్ధం జీవనీయకం। తదర్ధం గుడచూర్ణంతు పరమాన్నమితిస్మృతం॥ సంపక్వతం మధితం గవ్యం తండులానాం చతుర్గుణం। ఈషద్ధరిద్రయాయుక్తం మరీచీజాతిసంయుతం। ఏతదుక్తం హరిద్రాన్నం సుపక్వం పాచితం తథా॥ మధురామ్లేనగోదధ్నా శుద్ధాన్నంతువిమిశ్రితం। తండులాద్విగుణేనైవ మరీచిక్షోదసంయుతం। లవణార్ద్రికసంయుక్తమేతద్దధ్యోదనం స్మృతం॥ తండులార్ధం ముద్గమిశ్రంవారిణాసహసంపచేత్। యుక్తం మరీచిచూర్ణేన తిలచూర్ణం వినిక్షిపేత్ । ఇదం కృసరనామాన్నమిత్యాఖ్యాతం మునీశ్వరైః॥ పూర్వోక్తపాయసైర్యుంజాద్దుగ్ధార్ధం గుడఖండకం। తదర్ధమాజ్యం మోచాయాః ఫలమేతద్గుడోదనం॥ పూర్వోక్తపాయసవత్ తండులం త్రిగుణం దుగ్ధదుగ్ధార్ధజలయోగే దుగ్ధార్ధగుడం యోజయిత్వా పచేత్ । ఇతరథా గుడోదనమితి సంజ్ఞానుపపత్తేః॥ తండులస్య త్రిభాగైకముద్గఖండేన మిశ్రితం। పక్వం యదేతన్ముద్గాన్నమాఖ్యాతంచ చతుర్ముఖః। వినాశుద్ధాన్నమన్యేషాం ప్రదద్యాద్ఘ్రాణంబుధః। గుణానేషాం యథాయోగం విజానీయాద్విచక్షణః॥ భూతౌదనో దధినిశా సక్తులాజతిలాన్వితః। భూతాపహరణేయోగ్య మేనంప్రాహవిచక్షణః॥

అథక్షీరీ॥ శుద్ధేర్ధపక్వే దుగ్ధేతు ఘృతాక్తాంస్తండులాన్ క్షిపేత్। తేసిద్ధాక్షీరికాఖ్యాతా సాసితాజ్యయుతోత్తమా॥ క్షీరికాదుర్జరా బల్యా ధాతుపుష్టిప్రదాగురుః। విష్టంభినీ హరేచ్ఛీతా రక్తపిత్తాగ్నిమారుతాన్॥ నారికేళం తనూన్కృత్వా ఛిన్నం పయసి గాఃక్షిపేత్। సితాగవాజ్యసంయుక్తా తత్పచేన్మృదువహ్నినా। నారికేళోద్భవా క్షీరీ స్నిగ్ధా శీతాతిపుష్టిదా। గుర్వీసుమధురా వృష్యా రక్తపిత్తానిలాపహా॥

చమసీభర్జికాకృత్వా సుసూత్మ్యాస్తంతుసన్నిభాః। శుష్కాః క్షీరేణసంసాధ్యా భోజ్యా ఘృతసమన్వితాః। సేవికా తర్పణీబల్యా గుర్వీ పిత్తానిలాపహా। గ్రాహిణీ సంధికృద్రుచ్యా తాంఖాదేర్నాతిమాత్రయా॥ చమసీ పిష్టవర్తికేతి వామనః॥

సిద్ధాన్న ప్రకరణము.

పాతబియ్యపుఅన్నము లఘువు. అటుకులు గురుత్వమును జేయును. ఇవి వస్త్వంతర మేళనముచే గుణభేదమును గలిగించును. తెల్లనిబియ్యము కడిగివేసి మైనుపాళ్లు నీళ్లుబోసి యుడికించి వార్చిన గంజి విదాహమణచి విశేషగు

ణమును జేయును. అన్నము జఠరవర్ధనము- పథ్యము. తృప్తిని రుచిని గలిగించును. కడగనిబియ్యముడికించి వార్చని యత్తెసరు చలవను, గురుత్వమును, రుచిని, కఫమును జేయును. వేడియన్నము శ్రమను, మదహానిని, రక్తపైత్య మేహములను, వాతమును జేయును. లఘువు- దీపనము. నాలుగుభాగముల బియ్యము, పదునాలుగువంతుల నీళ్లను వేసి వండి వార్చిన యన్నము మధురము- లఘువు. జావ జ్వరహరము- బలకరము- వాతనాశకము. పఘూళీయన్నము చలువను, రుచిని, జీర్ణమును, దీపనమును, తుష్టిని జేసి యామశూల గ్రహణీమూలశంకలను హరించును. బియ్యమును పప్పును గలిపి తగుమాత్ర ముప్పు నల్లము నింగువయును గూర్చి యుదకమందుడికించినది పులగమనబడును. ఇదిబలకరము- గురుత్వకరము- పైత్యకఫప్రదము- శీఘ్రముగ జీర్ణముగాక కడుపులో బరువుగనుండి విశేషమలమూత్రములను జేయును. వరిబియ్యము పెసర మొదలగు పప్పులును గలిపిజేసినయన్నము మిశ్రకయనబడును. పసపు మినపపప్పులోవేసి రుబ్బి వటుకములు జేసి కడిగినబియ్యముతో కలిపి నేయినివేచి యవి పచనమగుటకు తగిననీళ్లనుబోసి యుప్పు అల్లము యింగువయును వేసి వండిన యది తాపహరమనబడును. బలమును, వృద్ధిని, శ్లేష్మమును, వీర్యవృద్ధిని, తృప్తిని, రుచిని, గురుత్వమును జేయును. శ్రేష్ఠములగు బియ్యము కుంచెడు పదునారుమార్లు గడగి వడచి ఆరుమానికెలనీళ్లను యసరుబెట్టి పరిశుద్ధమగు తృణముచే కట్టెలచే నగ్నిని ప్రజ్వరిల్ల జేసి వండిన యది కేవలాన్నమనబడును, ఇది దేవతానివేదనమునకు శ్రేష్ఠమని చెప్పబడెను.

పరమాన్నము, హరిద్రాన్నము, దధ్యన్నము, కృసరాన్నము, గుడాన్నము, ముద్గాన్నమనియును అన్నము ఆరువిధములు. ఇందులో బియ్యమునకు మూడురెట్లు పాలువేసి పాలలోసగము నీళ్లువేసి యందులో సగము బెల్లము వేసి చేసినది పరమాన్నము. సంస్కరించబడిన యావుమజ్జిగ బియ్యమునకు నాలుగురెట్లు యించుకపసపుతో కలిపి మిర్యములు జాపత్రిపొడుముగలిపి వండిన హరిద్రాన్నమనబడును. మధురమగు నావుపెరుగించుక పులియబెట్టి పరిశుద్ధమగు నన్నముతో బియ్యమునకు రెండురెట్లుకలిపి యల్లమును మిరియములగుండయు నుప్పునుగూర్చిన దధ్యన్నమనబడును. బియ్యము రెండువంతులు పెసరపప్పువకవంతును గలిపి యుదకముతో పచనముజేసి యందు మిర్యములపొడి నువ్వులపొడియును గలపిన కృసరాన్నమనబడును. మొదటజెప్పిన పరమాన్నముతో పాలకుసగము బెల్లము దీనికిసగమునేయి యనటిపళ్లనుగలిపిన నద్ధి

గడోదనమనబడును. మొదటిదగుపరమాన్నము బియ్యమునకు మూడు రెట్లు పాలును పాలకుసగము నీళ్లును నీళ్లకుసగము బెల్లమును గాక పాలకుసగమధికము వేసి పచనముజేసిన గుడాన్నమనబడును. ఇటులగాకున్న గుడాన్నసంజ్ఞ గాకపోవునని దెలియదగును. బియ్యమునకు మూడు రెట్లు పెసరపప్పు వేసి చేసినది ముద్గాన్నము. విద్వాంసుడు శుద్ధాన్నముకంటె నితరాన్నములను దేవపిత్రతిథి నివేదనజేయకొకడును భుజింపరాదు. వీటిగుణములాయాయివస్తుమేళనమునుబట్టి గుణములనుదెలియదగును. పెరుగు, పసపు, సక్తుపిండి, పేలాలు, నువ్వులును గలిపినయన్నము భూతాపహరణయోగ్యమై భూతాన్నమనబడును.

పాలుసగము మరగనిచ్చి యందున నేయితో వేచిన బియ్యముబోసి పంచదార నేయి గలిపి పచనముజేసినది క్షీరికయనబడును. ఇది యజీర్తిని, బలమును, ధాతుపుష్టిని, గురుత్వమును, మలబద్ధమునుజేసి వాతమును, రక్తపైత్యమును, జఠరాగ్నిని హరించును. కొబ్బరికాయ సన్నముగకోరి యావుపాలలో వేసి పంచదార ఆవునేయియును గలిపి చిన్నమంటను వండినది నారికేళక్షీరియనబడును. ఇదివిశేషచలవను బుష్టిని గురుత్వమును వీర్యవృద్ధినిజేసి మధురమై రక్తపైత్యవాతములను హరించును.

పిండి నీళ్లనుగలిపి దారములవలె సన్నముగజేసి యండించి పాలలో వేసి నేయినిగలపి వండినది సేవికయనబడును. ఇది తృప్తిని, బలమును, గురుత్వమునుజేసి పైత్యమును హరించును. రుచికరము. సంధానకారియైనను (గహణిని బుట్టించును గాన యధికమును భుజించరాదు. దీనికి చమసీపిష్టవర్తికయనిగూడ నామాంతరము కలదు.

అథ సూపపచనప్రక్రియాం వ్యాఖ్యాస్యామః॥ దాలీతుసలిలేసిద్ధాలవణార్ద్రకహింగుభిః। సంయుక్తాసూపనామ్నిస్యాత్క్వథ్యంతే తద్గుణా సథ॥ సూపోవిష్టంభకోరూక్షశ్శీతస్తు సవిశేషతః । నిస్తుషో భృష్టసిద్ధస్తు లాఘుపంసుతరాంవ్రజేత్॥ వాగ్భట్టః॥ విశేషాదాఢకీసూపస్స్వాదుర్విష్టంభకృద్గురుః॥ ప్రక్షిప్తేద్గోఘృతంతస్మిన్నోచితం భక్షయేన్నరః॥ బల్యంస్యాదాఢకీసూపమితిచ॥ సారంభోజనసారం సారం సారంగలోచనాధరతః। పిబఖలువారంవారం నోచేన్మృథాభవతిసంసారః॥ పిత్తజ్వరార్తిశమనం లఘుముద్గయూషం సంతాపహారి తదరోచకనాశనంచ। రక్తప్రసాదనమిదం యదిసైంధవేన యుక్తంసదా పిబతు సర్వరుజాపహారి॥ వనముద్గోద్భవోయూషస్తు శిరోభ్రమణపిత్తకృత్। కుళు

ద్ధయూషశ్శ్లేష్మఘ్నం చామాదం శూలనాశనం॥ యూషః కృష్ణకుళుద్ధోద్ధం లఘుః పాషాణభేదకృత్। రోచనం కఫవాతఘ్నం పిత్తకృత్క్రిమిశూలహా॥ నిష్పావయూషో విషహృత్తస్య స్యాత్పిత్తకృద్గురుః॥ చణస్య యూషం మధురం కషాయం కఫాపహం వాతవికారహంతృ। శ్వాసోర్ధ్వకాసామయపీనసానాం కరోతినాశం బలదీపనంచ॥ అసితచణకయూషం దాహనాశం విధత్తే ప్రబలమహితలోద్ధం సర్వమేహప్రణాశం। దహనమరిచియోగా ద్వాతరోగాపహారీ విదళమతివిపక్వం సర్వదోషాపహారీ॥

ఇటుపయిని సూపపచనప్రక్రియను జెప్పుచున్నారము. పప్పు నీళ్లతో నుడికించి యందుప్పు నింగువ నల్లమును గలపిన నది సూపమనబడును. దీనిగుణము మలబద్ధము, కడుపులోగట్టి చలువయును జేసును. పొట్టుదీసినదియు వేచినదియు మిక్కిలి లాఘవమునుజేయును. కందిపప్పు రుచి- మలబద్ధమును గురుత్వమును జేయును. ఈపప్పుయందు నావునేయి గలపి పచనముజేసి యది పుచ్చికొనవలెను. ఇది నీరువలె పలచగాజేసిన కట్టనబడును. ఇది భోజనసారము- సారంగలోచనల యధరముకంటె సారమై రుచిగలిగించును. కావున ప్రతిదినమందును బుచ్చికొనుము- లేకుండిన నీసంసారము నిస్సారము. పెసరకట్టు లఘుతరమై పైత్యజ్వరము నార్తిని సంతాపము నరుచిని శమింపజేయును. రక్తమును బాగొనర్చును. దీని సైంధవలవణముతోగూర్చి బుచ్చికొనిన సకలరోగములను హరించును. అడవిపెసలకట్టు శిరోభ్రమణమును పైత్యమును జేయును. ఉలవకట్టు శ్లేష్మమును, ఆమమును, శూలలను కొట్టును. నల్లఉలవకట్టు లఘువు- పాషాణభేది- రుచికరము- కఫవాతనాశకము- పైత్యకారి- క్రిమిశూలహారి. అనపకట్టు విషమునుహరించును. పైత్యగురుత్వకారి. సెనగకట్టు మధురము- కషాయము- కఫవాతవికారహరము- శ్వాస, కాస, పీనసనాశనము- బలదీపనకరము. నల్లసెనగకట్టు దాహహరము- సకలమేహముల నణచును. చిత్రమూలము మిరియమును గలపిన సకలరోగములను హరించును. వీటిగుగ్గిళ్లు సకలదోషనివారకము.

గోధూమాధవళాఢ్యాతా కుట్టితాశ్శోషితాస్తతః। ప్రోక్షితాయంత్రనిష్పిష్టా శ్చాలితాస్సమితాస్మృతాః॥ వారిణా కోమలంకృత్వా సమితాం సాధుమర్దయేత్। హస్తలాలనపాతస్యాల్లోప్త్రీ సమ్యక్ప్రసారయేత్ ॥ లోప్త్రీ ఉండాఇతిభాషణా॥ అధోముఖఘటస్యైతాం విస్తృతాం ప్రక్షిపేద్బహిః। మృదునా వహ్నినా సాధ్యా సిద్ధోమండకఉచ్యతే। దుగ్ధేన సాజ్యఖండే

న మండకం భక్షయేన్నరః। అథవా సిద్ధమాంసేన సత్క్రవటకేనవా। మండకో బృంహణో వృష్యో బల్యో రుచికరో భృశం। పాకేపి మధురో గ్రాహీ లఘుర్దోషత్రయాపహః॥

సమితాం సర్పిషాభృష్టాం శర్కరా పయసి క్షిపేత్। తస్మిన్ఘనీకృతే న్యస్యేల్లవంగమరిచాదికం। సిద్ధైషా లప్సికాఖ్యాతా గుణానస్యా వదామ్యహం। లప్సికా బృంహణీవృష్యా బల్యాపిత్తానిలాపహా। సిద్ధా శ్లేష్మకరీ గుర్వీ రోచనీ తర్పణీపరా॥

శుష్కగోధూమచూర్ణేన కించిత్సృష్టాంచ పోలికాం। తత్పచేత్స్వేదయేత్కృత్వా భూమయోంగారేపి పాచయేత్। సిద్ధైషాపోలికాప్రోక్తా గుణానస్యాః ప్రచక్ష్మహే। రోటికాబలకృద్రుచ్యా బృంహణీధాతువర్ధనీ। వాతఘ్నీ కఫకృద్గుర్వీ దీప్తాగ్నీనాం ప్రశస్యతే॥

శుద్ధగోధూమచూర్ణంతు సాంబుగాఢం విమర్దయేత్। విధాయ వటుకాకారం నిర్ధూమాగ్నౌ శనైఃపచేత్। అంగారకర్కటీహ్యేషా బృంహణీ శుక్రలాలఘుః। దీపనీకఫకృద్బల్యా పీనసశ్వాసకాసజిత్। అంగారపోలికా శస్తా విధూమాంగారపాచితాః। లఘ్వ్యో బలకరా వృష్యా దోషఘ్నా వహ్నిదీపనాః। తావద్గర్జతివగ్నోత్ర భక్ష్యాణాం శ్లాఘ్యతేధికం। ఉష్ణోష్మసర్పిషాభుక్తా యావన్నాంగారపోలికా॥

యవజా రోటికారుచ్యా మధురావిశదాలఘుః। మలశుక్రానిలకరీ బల్యా హంతి కఫామయాన్। పీనసశ్వాసకాసాంశ్చ గుదోమేహగలామయాన్॥

చూర్ణం యచ్ఛుష్కమాషాణాం చమసీసాభిధీయతే। చమసీరచితారోటీ కధ్యంతేబలభద్రికా। రూక్షోష్మావాతలాబల్యాదీప్తాగ్నీనాం ప్రయోజితా॥

మాషాణాం దాలయస్తోయస్థాపితాస్త్యక్తకంచుకాః। ఆతపే శోషితా యంత్రపిష్టాస్తాధూమసీస్మృతాః। ధూమసీంచితాసైవ ప్రోక్తా ఝర్ఝరికాబుధైః। ఝర్ఝరీ కఫపిత్తఘ్నీ కించిద్వాతకరీ స్మృతా॥

చాణక్యా రోటికా రూక్షా శ్లేష్మాపిత్తాస్రసద్గురుః। విష్టంభిన్యాచ చక్షుష్యా తద్గుణా తిలశష్కులీ॥

దాలీ సంస్థాపితా తోయే తతోపహృతకంచుకా। శిలాయాం సాధు సంపిష్టా పిష్టికాకధితాబుధైః। మాషపిష్టికయాపూర్ణగర్భా గోధూమచూర్ణతః। రచితా రోటికాసైవ ప్రోక్తా వేఢణికాబుధైః॥ గోధూమచూర్ణఘనవేష్టి

శష్కాషముద్గపిష్టం సుపక్వ మతివేధణికం వదంతి। తంభక్షయే దతిబలం లభతే మనుష్య స్తైలేనవాధ సుఘృతేన సుగంధినావా॥ భవేద్వేధణికాబల్యా వృష్యా రుచ్యానిలాపహా। ఉష్ణా సంతర్పణీ గుర్వీ బృంహణీ శుక్రలాపరం। భిన్నమూత్రమలాస్తప్తమేదఃపిత్తకఫప్రదా।గుదకీలార్దితశ్వాసంపక్తిశూలానినాశయేత్। ఘృతేన చాలితా సైవ వటోరీతి ప్రకథ్యతే। వటోరీ తద్గుణా కించి ల్లక్ష్మీశ్చ రుచికృత్పరా॥

తెల్లని గోధూమములు కడగి దంచి యెండించి తిరిగికడగి యెండించి విసరి కోడిన యది సమితమనబడును. ఆసమితను నేయివేసి నీరుబోసి మర్దించి చేతులతో వుండజేసి యగిరించిన లోప్త్రియనబడు ననగా వుండ యది కుండబోర్లించి దానిపైనుండజేసి మృద్వగ్నిచేతను పాకమొనర్చిన పచనమై మండకమనబడును. దానిని నేయి పాలతో గలిపి భక్షించవలెను. లేక వండిన మాంసముతోనైన మజ్జిగతోనైన బుచ్చికొనదగును. మండకము తృప్తివీర్యవృద్ధికరము- బలకారి- విశేషరుచికరము- పాకమైనను మధురము- మలబద్ధకారి- లఘువు- దోషత్రయనివారకము.

సమితను నేయితోవేచి పంచదారకలపిన పాలలోవేసి యది గట్టిపడినపిమ్మట నందులో లవంగములు మిర్యమును వేసి పచనమొనర్చిన లప్శికయనబడును. ఇది వృద్ధిని వీర్యమును బలమును జేసును. పైత్యవాతహరము. శ్లేష్మమును, గురుత్వమును, రుచిని, తృప్తిని గలిగించును.

ఎండిన గోధూమపిండి తడిపి పలచగా రొట్టెజేసి పెనముమీద కొంచము వెచ్చజేసి నిప్పులమీద పచనముజేయవలెను. ఇది పోళికారోటికయనబడును. బలమును, రుచిని, వృద్ధిని, ధాతుపుష్టిని, కఫమును, గురుత్వమునుజేసి వాతమును హరించును. ఇదివిశేషజఠరముగలవారికి ప్రశస్తము.

పరిశుద్ధమగు గోధూమపిండి నీళ్లతోగలపి గట్టిగమర్దించి వడియములవలె జేసి పొగలేని నిప్పులపై నునచి పచనముజేసిన యంగారకర్కటియనబడునిది వృద్ధిని, శుక్లమును, లఘుత్వమును, దీపనమును, కఫమును, బలమును జేసి పీనస శ్వాస కాసరోగములను జయించును. పొగలేని నిప్పులపైని గాల్చినరొట్టె ప్రశస్తము- లఘుత్వమును, బలమును, వీర్యమును, జఠరమును జేసి దోషములను హరించును. ఈయంగారపోలిక వేడినేయిలో ముంచి యెంతపర్యంతము భక్షించదంతపర్యంతమే సకలభక్ష్యముల శ్లాఘనమొనర్చును.

యవపిండిరొట్టె రుచ్యము- మధురము- గళరోగ మేహ కఫ పీనస శ్వాస కాస మద విషహరము. లఘువు- మల శుక్ల వాత బలకరము.

మినుములు యండించి విసరిన పిండి ధమసియనబడును. దీనిచే జేసినరొట్టె బలభద్రికయనబడు నిది గట్టిని, వేడిని, వాతమును, బలమును, దీపనమును జేయును.

మినపపప్పు నీటిలో వేసి మాటిమాటికి నూటిగ పొట్టు బోగడగి యండించి తిరగటిని విసరిన యది ధూమసియందురు. దీనిచే నొనర్చిన రొట్టిక ఝర్ఝరికందురు. ఇది పైత్యహారి- కించిద్వాతకారి.

సెనగరొట్టియ గట్టి శ్లేష్మమును రక్తపైత్యమును బోగొట్టి గురుత్వమును, మలబద్ధమును, నేత్రహితమును జేయును. నువ్వులువేసి జేసిన చక్కిలము నీగుణముసే జేసును.

మినపపప్పు నానబెట్టి పొట్టుబోగడగి రాతిమీద నూరినది పిష్టికయనబడు నది పూర్ణమువలె లోపలనుంచి గోధూమపిండి పైనిపొదిగించి జేసిన రొట్టె వేఢణికయందురు- ఇటువలె నే పెసరపప్పు మినపపప్పును పూర్ణముంచిన రొట్టికతివేఢణికమనబడు నిది బలకరము. నేయితోనైన నూనెతోనైన బుచ్చికొనిన రుచి వీర్యోష్మ తృప్తి గురుత్వ వృద్ధులను జేసి వాతమును గొట్టి మలమూత్ర మోచనమొనర్చి కొవ్వునంచి పైత్యకరమై మూలశంక శ్వాస శూలముల నశింపజేయునిది నేయితో వేచిన వటోయనబడి లాఘవమును రుచిని జేయును.

ధూమసీరచితాహింగుహరిద్రాలవణైర్యుతా। జీరకాస్వర్జితాభ్యాంచ తమాకృత్యాచ వేల్లితాః। పర్పటాస్తే సదంగారభ్రిష్టాః పరమరోచకాః। దీపనాః పాచనారూక్షాగురవఃకించిదీరితాః। ముద్గాశ్చతద్గుణాఃప్రోక్తావిశేషాల్లఘవశ్చతే। చణకస్యగుణైర్యుక్తా పర్పటాశ్చణకోద్భవాః। స్నేహభ్రిష్టాశ్చతేసర్వే ధనేయుస్నేహస్యగుణైః। లఘువః పర్పటామచ్యాః కఫఘ్నా శాలిసంభవాః॥

మాషాణాం పిష్టికాం యుక్త్వా లవణార్ద్రికహింగుభిః। కృత్వా విదభ్యాద్వటికా స్తాస్తైలె విపచేచ్ఛనైః। విషమ్యావటికాబల్యా బృంహణాపిర్యవర్ధనాః। వాతామాపహారారుచ్యా విశేషాచ్ఛర్దితాపహాః। విబంధభేదినశ్లేష్మకారిణోత్వగ్నిపూజితాః। సంచూర్ణ్యనిషిష్యేత్రకేర్రి భృష్టహింగుచజీరకం। లవణం తత్రివటుకాన్సకలానపి మజ్జయేత్। శుక్రలస్తక్రవటుకో బలకృద్దో

చలో గురుః। విబంధహృద్విదాహీచ శ్లేష్మలః పవనాపహః॥ తక్రింపిష్టమరీచిహింగుమిళితం కుస్తుంబరీసంయుతం యుక్త్యావఘ్నితమర్ధశేషమపరే భాండే సుధూపాన్వితే। పక్త్వాతత్ర మనోహరాంశ్చ వటకా స్తేషాం రుచిర్మార్దవం స్వాదుత్వంచ సుసౌరభం గుణగణం వేత్తిసహ విశ్వేశ్వరః॥ కాంజికేషు వినిక్షిప్తవటకా మాషసంభవాః। వాతఘ్నా రోచనా హృద్యాః కఫపిత్తప్రకోపనాః। అమ్లికాం స్వేదయిత్వాతు జలేనసహమర్దయేత్। తన్నీరే కృతసంస్కారే వటకాన్మజ్జయేత్కృతీ। అమ్లికావటకాస్తేషు రుచ్యా వహ్నిప్రకోపనాః॥ చించాతోయే వినిక్షిప్తా గుడలవణయుతాః పిత్తమేతే నిహంతి తృష్ణా మూర్ఛాభిఘాతజ్వరజఠరహరాః క్షుద్రరోగాపహాశ్చ। రాజీచూర్ణేన మిశ్రాః కఫపవనహరా రోచకా దీపనాస్స్యు ర్మందాగ్నిధ్వంసకాశ్చానిలవిషశమనా భుక్తమన్నంపచంతి॥ మాషాణాంపిష్టికాహింగులవణార్ద్రకసంయుతాః। తథా విరచితా వస్త్రే వటకాస్సాసుశోషితాః। తలితాస్తప్తతైలేవా ఘృతేవాసుపరిలోహితాః। వటకస్యగుణైర్యుక్తా జ్ఞాతవ్యా రుచిదా భృశం॥ కూష్మాండార్ద్రకమరీచైర్జీరకసింధూద్ధమేథికాసహితైః। పిష్టైర్మాషదళోద్ధైర్విహితావటకాశ్చ యోగిభిస్సత్యాః॥ కూష్మాండకవటీ జ్ఞేయా పూర్వవద్వటకాగుణాః। విశేషా పిత్తరక్తఘ్నీ లఘ్వీచ కథితా బుధైః॥ నిస్తుషైర్ముద్గమాషైశ్చ కూష్మాండమజ్జసంయుతైః। శుష్కాశ్చవటకాః పక్వా రుచ్యారోచకనాశనాః॥

ఆర్ద్రక రామఠసైంధవజీరకయుక్కుమఠాకృతికాస్సతిలాః। అంబుజబంధుకరైః కఠినా తిలతైలభృతా రుచిదావటకాః॥ కూష్మాండమజ్జామిళితైస్సత్వగ్భిర్జైస్సజీరకైః॥ పటుభిశ్శుష్కకరలవటకాశ్శుద్ధాంగారవిపాచితాలఘవః। ఆర్ద్రకజీరకరామఠధనికాఘ్నాశ్శ్లేష్మనాశనా రుచ్యాః॥ కృతాశ్చ నింబకుసుమైస్సతిలైః పటుసంయుతైః। వటకాః కఫపిత్తఘ్నా కృమివ్రణవినాశినః॥ కృతాశ్చవజ్రవల్లీ తిలరామఠలవణజీరకైర్వటకాః। స్పష్టపురీషా సద్యోర్శోఘ్నా గుల్మవహ్నిమాంద్యహరాః॥ ఏవంసూరణవటకాం కుర్యాత్తద్గుణాంస్తద్వత్। పక్వామలకఫలానాం పిష్టాన్విష్టతండులైస్సతిలైః। చూర్ణకృతైశ్చ లవణైస్సహింగుభిశ్శాంకబింబసంస్కృతైః। లఘవశ్కృతాస్తువటకాః పిత్తహారంత్వపహరంతి మేహంచ। చక్షుష్యాతిరుచ్యా వృష్యా దోషఘ్నజరరాగ్నికరాః॥ కదళీకుసుమక్షోదే జీరకైస్తిలమిశ్రితైః। మరీచిక్షోదలవణై రేకధ్యాం వటకాః కృతాః। తైలభృష్టా రుచికరాః పిత్తలా వాతనాశనాః॥ శాలిపిష్ట దధిఖండసంయుతా దధ్నఏవ వటకాస్తథాకృతాః। ఘూరవాతశమనా రుచిప్రదాః

పిత్తరోగమపహంతి దారుణం॥ ముద్గానాం వటుకాస్తద్వదధ్రిచితాస్సాధితా స్తథా। పథ్యారుచ్యాస్తతో లఘ్వ్యో ముద్గసూపగుణాస్స్మృతాః। దుర్జరాలఘవో రుచ్యా చణకాదికృతా అపి। స్థాల్యాం ఘృతేవా తైలేవా హరిద్రాహిం గుభర్జయేత్। అవలేహనసంయుక్తం తక్రం తత్రైవ నిక్షిపేత్। యేషా సిద్ధా సమరిచా కథితా కధికాబుధైః। కధికాపాచనీరుచ్యా లఘ్వీ వహ్నిప్రదీపనీ।కఫానిలవిబంధఘ్నీ కించిత్పిత్తప్రకోపినీ॥ అతిపక్వాఘవ్యంతాకఫత్రైశ్చ తిలమిశ్రితైః। మరీచిక్షోదలవణైర్హింగుజీరకమిశ్రితైః। పైత్యాలావటుకారుచ్యా స్నేహభ్రష్టాశ్చదీపనాః॥ దాలయశ్చణకానాంతు నిస్తుషా యంత్రపేషితాః। తచ్చూర్ణంవేశనంప్రోక్తం పాకశాస్త్రవిశారదైః॥ వటుకావేశనస్యాపి కధికాయాం నిమజ్జితా। రుచ్యావిష్టంభజననీ బల్యా వృష్టికరీ స్మృతా॥ ఏవమన్యేపి యేకేచిద్భక్ష్యావేశనసంభవాః। తద్గుణాస్తేపి బోద్ధవ్యా యుక్త్యా పాకవిశారదైః॥

మినపచాయపప్పుపిండిలో నింగువ పసపు ఉప్పు జీలకఱ్ఱ సజ్జాకారమును నీళ్లతోగలపి పలచగా వత్తినవి పర్పటములందురు- ఇవి మంచినిప్పులపైని గాల్చిన మిక్కిలి రుచిని దీపనమును పాచనమును గురుత్వమును జేయును. పెసరపిండితోజేసిన పర్పటములు పైనిజెప్పిన గుణమునుజేసి లఘుత్వమును జేయును. సెనగపిండి పర్పటములు సెనగగుణమునే జేయు నివి యన్నియును చమురునవేచిన మధ్యమగుణములు. బియ్యపుపిండితో జేసిన పర్పటములు రుచిని లఘుత్వమునుజేసి కఫమునుహరించును. వీటికాంధ్రభాషలోనప్పడములందురు.

మినపపిండిలో నుప్పు నల్లము నింగువయును గలపి పెట్టిన వడియములు యండనెండించి చమురులో మెల్లనవేచి బుచ్చికొనిన బలవృద్ధివీర్యములను శ్లేష్మమును జేసును వాతామవమనతాపములను హరించును. విరేచనకారి- విశేషజఠరాగ్నిగలవారలకు హితము. వేచిన యింగువ జీలకఱ్ఱయు నుప్పును గలపిన మజ్జిగలో వేచినవడియములుంచి బుచ్చికొనిన శుక్లవృద్ధి బలమును రుచిని గురుత్వమును రేచనమును దాహశ్లేష్మములనుజేసి వాతమునుహరించును. సెనగపిండి మిర్యము యింగువ కొతిమిరియును గల్పిన మజ్జిగను విరిగిపోకుండ సగముగ మరిగించి రెండవకుండలో పొగిచి దీనిలో బ్రశస్తమగు వేచిన వడియములు వేసిన యావడియముల రుచిని మార్దవమును పరిమళగుణములను విశ్వేశ్వరుడే దెలసికొనవలెను. కాంజికమందునవేసిన మినపవడియములు వాతహరము- రుచికరము- హృద్యము- కఫపైత్యప్రకోపము. చింతపండు వెచ్చజేసి కలపి పెట్టిన పులుసులో వడియములు వేచి పొగచినవి యామ్లికావటుకములు రుచి జఠరవృద్ధికరములు. బెల్లము నుప్పును గలసినబులుసులోని వడియ

ములు పైత్యపిపాసమూర్ఛాజ్వరమును జఠరమును క్షుద్రరోగములను హరించును. పేలపిండితో గలపిన వడియములు వాతము నరుచి నగ్నిమాంద్యమును విషమును హరించి భుజించినయన్నమును జీర్ణింపజేయును. మినపపిండి యల్లము నింగువయు నుప్పును గలపి వస్త్రమందు వడియములుంచి యండించి మరగిన నేయినైన నూనెనైన నెల్లగవేచిన యవి పైనిజెప్పినగుణములనే జేయును. బూడిదగుమ్మడికోరు అల్లము మిర్యపకాయలు జీలకఱ్ఱయు నుప్పు మెంతులును నానబెట్టి పొట్టుదీసిన మినపపప్పుతో కలపి రుబ్బిజేసిన వడియములు యోగులచే భక్షించదగు నివియును పైనిజెప్పిన గుణమునే జేయును. శాంతికరము- పైత్యరక్తహరము- లఘుకరము- అటువలెనే చాయపెసరపప్పుతో కలపిపెట్టిన గుమ్మడివడియములు రుచికరములు- అరుచినిగొట్టును.

అల్లమింగువ సైంధవలవణము జీలకఱ్ఱయు గలపి పొట్టుతీసిననువ్వుల పిండి తాబేలువలెవడియములుబెట్టి యండించి వేచిబుచ్చికొనిన యవిరుచికరములు. బూడిదగుమ్మడుత్వక్కు, బీజములు, కోరును, జీలకర్ర, యింగువ, అల్లము, ఉప్పును గలపి వడియములుబెట్టి యండించి నిప్పులపై గాల్చిన యవి లఘుకరములు. అల్లము జీలకర్ర యింగువ వేపపువ్వు నువ్వులును గలపిపెట్టిన వడియములు కఫపైత్యక్రిమివ్రణశాంతికరములు. నువ్వులు యింగువ యుప్పును జీలకర్ర గలపి నల్లేరు రుబ్బి పెట్టినవడియములు రేచకములు మూలశంక గుల్మ మందాగ్ని యరుచులనె నశించును. ఈప్రకారముగానే కందతోకలపిపెట్టినవడియములు పైనిజెప్పినగుణములే జేయును. పండినయుసిరికాయలు వేచినబియ్యము నువ్వులు చూర్ణముజేసి యుప్పు నింగువయును గలపి చంద్రబింబాకృతిగబెట్టినవడియములు లఘుకరములు- పైత్యమును మేహమును హరించును. నేత్రహితము- రుచి- వీర్యజఠరాగ్నికరములు- దోషహరములు. అనటిపువ్వు రుబ్బి జీలకర్రయు నువ్వులు మిరియపకాయలును నూరినముద్దయు నుప్పును గలపిపెట్టినవడియములు నూనెలోవేచి బుచ్చుకొనిన రుచినిబుట్టించి పైత్యమును బెంచి వాతమణచును. వరిపిండి పెరుగువిల్లలతోకలపి పెట్టినవడియములు ఘోరవాతపైత్యములనుగొట్టి రుచినిబుట్టించును. అటువలెనే పెసరపిండితో బెట్టిన వడియములు పథ్యము- రుచ్యము- లఘువునై పెసరపప్పుగుణమునే జేయును. శెనగపిండిమొదలగువాటితో జేసినవడియములు లఘువై అజీర్ణమును జేయును. కిలముబట్టని తపేలాయందు నూనెతో లేకనేయితో పసపు నింగువయును గలపి వేచి చిక్కని మజ్జిగబోసి మిర్యమువేసి గాచినది కఢికయనబడు నిది పా

చకము- రోచకము- లఘువు- దీపనము- కఫవాత మలబంధహరము. ఇందుక
వైశ్యమును జేయుదు. మిక్కిలి పండిన వంగపండు తరిగి నువ్వులు మిర్యపముద్ద
యు నువ్వు నింగువ జీలకర్రయును గలపిచ్చిసెట్టినవడియములు వైశ్యాలము
లనబడు నివి చమురుతో వేచిన దీపనములు- రుచ్యములు- సెనగచాయపప్పు వి
సిరినపిండి వేశనమనబడును. దీనివడియములు కఢికలో వేసిన రుచ్యము- మల
బంధబలపుష్టికరము- ఈపిండితో జేసిన భక్ష్యములన్నియు నితరవస్తుమేళనము
చే గుణవిశేషమును దెలియదగును.

సమితాంమర్దయేదాజ్యే జలేనాపిచసన్నయేత్। తస్యాస్తు వటుకం కృ
త్వా పచేత్సర్పిషి నీరసం। ఏలాలవంగకర్పూరమరీచాద్యైరలంకృతాం। మజ్జ
యిత్వా సితాపాకే తతస్తంచ సముద్ధరేత్। అయంప్రకారస్సంసిద్ధో మంట
ఇత్యభిధీయతే। మంటస్తు బృంహణో వృష్యో బలస్సుమధురో గురుః। పిత్తానిల
హరో రుచ్యో దీప్తాగ్నీనాం సుపూజితః। సమితా శర్కరా సర్పిర్విమిశ్రా అప
రేపియే। ప్రకారా అమునాతుల్యాస్తేపిచైతద్గుణాస్మృతాః॥ అపరే శంఖపా
లాదయః॥ తల్లక్షణముచ్యతే॥ మథవస్సమితాంసిద్ధాం కృత్వా కుర్యాచ్చ పోలి
కాం। శృంగాటాకృతికాం కుర్యాత్ఖండశస్తాం పచేద్ఘృతే। మజ్జయేచ్చ సితా
పాకే తతస్తేతు సముద్ధృతాః। శంఖపాలఇతిప్రోక్తాః పాకశాస్త్రవిశారదైః॥
గోధూమపర్పటాస్స్వాజ్యసమితాఘృతభర్జితాః। కుట్టితాశ్చాలితా శుద్ధశర్క
రాభివిమిశ్రితాః। తస్మింశ్చాక్షేపేదేలాలవంగమరిచానిచ। నారికేళం సక
ర్పూరం చారబీజాన్యనేకశః। ఘృతాక్తసమితాపుష్టరోటికా రచితాతతః। త
స్యాంతత్పూరణం న్యస్య కుర్యాన్ముద్రాం దృఢాం సుధీః। సర్పిషిప్రచురేతాం
తు సుపచేన్నిపుణో జనః। ప్రగారజ్ఞైః ప్రకారోయం సంయావఇతి కీర్తితః।
మంటకేన సమోజ్ఞేయస్సంయావోపిగుణైర్జనః॥ ఘృతాఢ్యయా సమితయా కృ
త్వాలంబపుటం తతః। లంబగోషణకర్పూరయుతయా సితయాయుతం। ప
చేదాజ్యేన సిద్ధైషా జ్ఞేయా కర్పూరనాళికా। సంయావసదృశీచైవ గుణైః క
ర్పూరమాలికా। సంయావసదృశీరుచ్యా గుణైః కర్పూరనాళికా॥ లఘురపిచక
ర్త్రీ ఫేనికాతిప్రశస్తా బలవతిలఘుజీర్ణా ఛర్దినాశంకరోతి। విదలతిముఖధర్మం
చామ్లపిత్తం విదాహం జఠరభరణయోగ్యాగోధుమైస్సంప్రయుక్తా॥ గుర్వ్యో వ్య
తిబృంహణాస్స్నిగ్ధా బల్యా శుక్లకరాస్మృతాః। స్త్రీషు హర్షం ప్రయచ్ఛంతి
మాషపిష్టకసంభవాః॥ సమితా వేశనే జీరకహింగుమరీచియోజితే। ఘృతాక్తేజ
లసంయుక్తే పీఠపృష్ఠ్యోపరివేష్టితే। ఘృతేనవాథతైలేన భర్జితా పూరికా భవేత్।

పూరికాబృంహణాస్స్నిగ్ధావృష్యాపిత్తానిలాపహాః॥ ఘృతపాచితఇత్యర్థాత్। మధురాస్తైలపాకిన్యో గుర్వ్యశ్శ్లేష్మానిలాపహాః। ఇత్యుత్తరత్రవిధానాత్॥

మాషముద్గాదిచూర్ణైశ్చ మాషపిష్టైశ్చసంభృతా। జలౌఘాపరిసంపక్వా సురూపాస్యురవంతికాః॥ ఇయమేవ స్నేహపాకే చండారికేత్యుచ్యతే॥ తద్గుణాశ్చ॥ వృష్యారోచనదీపనీ బలకరా గుర్వ్యభిష్యందినీ సద్యస్తర్పణకారిణీ రసవతీ శ్లేష్మప్రవృద్ధిప్రదా। ఘూరాదాహవిబంధగుల్మశమనీ పిత్తాస్రవిచ్ఛేదినీ స్నేహేనాపి సుపూరితాచసతతం భక్ష్యాచచండారికా॥ ఘృతపూరంబలకరం వృష్యం మధురశీతలం। హంతివాతం రక్తపిత్తం శ్లేష్మలంచ విశేషతః॥ సమితాయా ఘృతాక్తాయాం లోప్త్రింకృత్వావవేల్లయేత్। ఆజ్యేతాంభర్జయేత్స్నిగ్ధాం శష్కులీఫేణివద్గుణాః। శష్కులీమధురా స్నిగ్ధా రుచ్యా శ్లేష్మవివర్ధనీ। వాతఘ్నీ బృంహణీగుర్వీ వీర్యేణోష్ణావిదాహినీ॥ అత్యుచ్ఛ్రితాస్తు గోధూమగోలకాః పరిపాచితాః। వాతఘ్నా మధురాస్నిగ్ధా వృష్యా బలవతాంహితాః। రుచ్యావాతహరాబల్యా మాషాపూపాస్తు బృంహణాః। శుక్లవృద్ధికరాస్నిగ్ధా శస్తావ్యాయామశాలినాం। స్థూలాస్స్యుర్వర్తులాఃకుబ్జాస్సచ్ఛిద్రాస్స్నేహపాచితాః। పిష్టాపూపారుచికరా గురవః కఫపుష్టిదాః। ముద్గానాంధూమసీసమ్యగ్గోలయేన్నిర్మలాంబునా । కటాహస్య ఘృతస్యోర్ధ్వం సచ్ఛిద్రం స్థాపయేత్తతః। ధూమసీంతుద్రవీభూతాం ప్రక్షిపేజ్జర్ఝరోపరి। పతంతీబిందవస్తస్మాత్తాంసుపక్వాం సముద్ధరేత్। సితాపాకేన సంయోజ్య కుర్యాదుక్తేన మోదకాన్। లఘుగ్రాహీ త్రిదోషఘ్నస్స్వాదుశీతరుచిప్రదా। చక్షుష్యో జ్వరహృద్బల్యస్తర్పణో ముద్గమోదకః। ఏవంప్రకారకాంకుర్యాద్భేసవేనాపిమోదకాః। తేబల్యా లఘువశ్చైతాః కించిద్వాతకరాస్తథా। విష్టంభినో జ్వరఘ్నాశ్చ పిత్తరక్తకఫాపహాః। ఏవమేవప్రకారేణ మాషజాఅపి మోదకాః। కించిత్సమగుణామాషైః రత్నమోదకసంజ్ఞికాః॥ ఘృతాక్తయాసమితయా కృత్వాసూత్రాణి తానితు। నిపుణోభర్జయేదాజ్యే ఖండపాకేనయోజయేత్। యుక్తేన మోదకాన్కుర్యాత్తేగుణైర్మంటకాయథా॥ నూతనంఘటమాదాయ తస్యాంతఃకుశలోజనాః। ప్రస్థార్ధపరిమాణేన దధ్నామ్లేన ప్రలేపయేత్। ద్విప్రస్థాం సమితాంతత్ర దధ్యమ్లం ప్రస్థసంమితం। ఘృతమర్ధశరావంచ ఘోలయిత్వా ఘటేక్షిపేత్। ఆతపే స్థాపయేత్తావద్యావద్యాతి తదమ్లతాం। తతస్తత్ప్రక్షిప్య త్వాతేస్సచ్ఛిద్రేభాజనేనతత్। పరిభ్రామ్యపరిభ్రామ్య తత్సంతప్తేఘృతేక్షిపేత్। పునఃపునస్తదావృత్య విదధ్యాన్మండలాకృతిం। తాంసుపక్వాం ఘృతా

స్నిగ్ధ్వా సితాపాకే తనుద్రవే। కర్పూరాదిసుగంధేన క్రమయిత్వోద్ధరేత్తతః। ఏషామండలినీ నామ్నా తుష్టికాంతిబలప్రదా। ధాతువృద్ధికరీవృష్యారుచ్యాచేంద్రియతర్పణీ। ఏషైవ గోలాకృతికా భవేత్పరిపటీస్మృతా॥ తైలేవిపక్వా వటుకాశ్చశాలిజాస్సుసర్జరా రోచనకసమాశ్చ। కఫప్రకోపం జనయంతిసద్యో విశేషతః క్షారవటాశ్చ జీర్ణాః॥ ఏవమ్ ఘృతైన శండాకీ ప్రోచ్యతే గుణవిత్తమైః। కించిల్లఘుగుణా అమూస్వల్పమండసముద్భవాః। సమితాయామ్నమితం ఘృతంక్షిప్త్వాతిభర్జయేత్। వర్ణస్యాగ్నేయతాయావదవతార్యాథశీతలే। సమితాయాస్త్రిగుణాంశం సితాం తత్ర నియోజయేత్। ఏలాలవంగమరిచం యథాయోగ్యం వినిక్షిపేత్। లడుకాతస్య పిత్తఘ్నా మాంసలాః కామవర్ధనాః। సమితామోదకానామ ఘృతాగ్నిస్సువిశేషితాః। సమితాయాం సమ్మితాయాం సమ్యక్పక్వం పయోఘృతం। యథాయోజ్యం తథాతత్ర సమ్యక్స్యాద్ద్రవకోద్గమః। భర్జయేదర్థపాకేస్యా ఘృతంయోజ్యం యథామతి। సమ్యక్పాకేధసంపన్నే శీతస్థానే నిధాపయేత్। సమభాగాం సితాం దద్యాన్మోదకాః పూర్వవద్గుణైః। కథ్యతే ద్రావకానామ ఘృతాగ్నిపాకకోవిదైః॥ ప్రక్షాళితావహాత తండులపిష్టమిష్టపాకేనిధాయ సుగుడస్య పచేచ్చయుక్త్యా। తుల్యస్యతస్య లలనాకరలాలితస్య లోప్త్రీం సుధాంశుసదృశీం విపచేద్ఘృతాదౌ। పిత్తాపహా నతిరసాన్ప్రవదంతి తజ్ఞాస్తానేవ కించిదధికద్రవతస్త్వపాలాన్॥ పూరీ చండారికా పూపవటికావటకాదయః। వృష్యాశ్చ రోచనాబల్యాగురవస్స్వాస్సదామతాః। గోధూమచణపిష్టాభ్యాం భావితాభ్యాం ఘృతాదినా। పిండితాభ్యాంఘృతేనాపి పాచితాభ్యాం ఘృతాదిషు। కనకాభాస్సుజాయంతే తత్తే శేకటకర్ణకాః। బృంహణామధురాస్స్నిగ్ధాస్సోష్ణాఃకటుకపాకినః। తప్తతైలఘృతేపాత్రే గోలకాన్విస్తృతాన్క్షిపేత్। ఉత్తానాః పాకసంసిద్ధాః భృష్ట్యాస్స్వర్ధాత్రికాస్మృతాః। ఏతాబల్యా విదాహిన్యః శ్లేష్మఘ్నాః పిత్తలాః పరం॥ తాఏవ॥ చంద్రమండలసంకాశా వర్తులాభ్రాష్ట్రపాచితాః। వాతపిత్తహరాబల్యా వృష్యాదృష్టిప్రసాదనాః॥

ఇదానీం సాధారణ్యేన గుణానాహ॥ గుడగోధూమసంమిశ్రతైలపక్వాన్నభక్షణాత్। కరోతిపిత్తం శ్లేష్మాణం చక్షుర్మారుతనాశకం। విదాహినస్తైలకృతా గురవఃకటుపాకినః। ఉష్ణా మారుతదృష్టిఘ్నాః పిత్తలాస్త్వగుచిదూషణాః॥ భక్ష్యాక్షీరకృతాబల్యా వృష్యా హృద్యాస్సుగంధినః। విదాహినఃపుష్టికరా దీపనాః పిత్తనాశనః। బృంహణా వాతపిత్తఘ్నా భక్ష్యా బల్యా

శ్చ సామిషాః। గురవః సైష్టికాభక్ష్యా విరోధ్యన్తాః కఫపిత్తలాః। కుకూలకర్ప రభ్రాష్ట్రకణ్ట్వంగారవిపాచితాన్। ఏకయోనీన్ లఘూన్విద్యాద్యథాపూర్వానుత్తరోత్తరం। యథాయథా భవేత్పాకే సంస్కారోగ్నేస్తథాతథా। భక్ష్యాణామేకజాతీనాం లాఘవం వైద్యఆదిశేత్॥ కుకూలం గోమయమితి కేచిత్॥ భ్రాష్ట్రకారముత్తానంకర్పరం। కుకూలమిత్యన్యే। తదేవకర్పరం। తదేవసచ్ఛిద్రంభ్రాష్ట్రం। లోహమయం కణ్టు అంగారపూర్ణా పాత్రీ [illegible] హసంత్యాది॥ కపాలాంగారపక్వాస్తు లఘవో వాతకోపనాః। సుపక్వాస్తు సమస్త్రైవ భూయిష్ఠా లఘవో మతాః॥ కపాలంకర్పరం తత్ర పక్వా మండకాః। అంగారపక్వాస్తు హసంత్యాదౌ పక్వా ఇతి వ్యాఖ్యాతారః॥ స్విన్నభక్ష్యాశ్చ కేచిద్ధూపగోధూమభావితాః। భిషక్తేషాం యథాద్రవ్యమాదిశేద్గురులాఘవం॥ సూక్ష్మ[illegible]స్థూలం వా గురువిద్యాద్యథోత్తరం॥ మోదకా[illegible]శ్చ వృష్యా[illegible] పాకకారకాః। మండమాశుజనయంతి భోక్తౄణాం మాషమోదకవరా బలప్రదాః॥ మోదకాగుడవోత్పృష్టాశ్శ్లేష్మలా స్నిగ్ధపాకినః॥ మందాగ్నించ ప్రయచ్ఛంతి గో[illegible]॥ శమయతి బహుపిత్తం శ్లేష్మకోపం కరోతి జనయతి జఠరాగ్నిం వాతరోగం నిహంతి। [illegible] న్యాదమృతఫల[illegible]॥

[illegible] ఏలాలవంగమరిచం యథాయోగ్యం వినిక్షిపేత్। పింఛ[illegible] నాశనాః। [illegible] తాప్పింఛేక్ష్య[illegible]॥ [illegible]సాధిత్వాని [illegible] జంతోశ్చ బలావహాః। [illegible] దృష్ట్యామరుకారి[illegible]॥ [illegible] మోదకం। సగుడం [illegible] గుడపిండము [illegible] గోధూమగోలకాః పరిపాచి[illegible]। [illegible] గురుతరాః। ఏవమేవవిజానియాత్తు [illegible]॥ [illegible] మ్లంచ [illegible] కఫప్రకోపణం [illegible]॥ దుర్జరంబలకృద్వృష్యం వహ్నా[illegible] ంద్యకరంగురు। [illegible] పిత్తప్రశమనం [illegible] సోమాదిపూరణం॥ ఆదిశబ్దోరాజమాషాదిసంగ్రహార్థః॥ [illegible]పూర్ణగర్భా

ష్టు గుర్వ్యస్స్యాద్గుడదాండితః। మృదుపాకాశ్చ యే భక్ష్యాః స్థూలాశ్చ కఠినాశ్చ యే। గురవస్తే త్వతిక్రాంతపాకాః తృప్తిబలప్రదాః। భక్ష్యాస్సుధాపరో నామ్నా వృష్యాః పిత్తానిలాపహాః। రోచనో బృంహణస్స్వాదుస్స్నిగ్ధో దృష్టిప్రసాదనః॥ ఏతత్ప్రకారస్తు సమితారవకాన్ఖర్జూరాకారకాన్ [illegible] సూక్ష్మాన్ సంగృహ్య తత్సమపరిమాణాన్సితాంచాతిఘనంష్ఘ్నం చసమకేసర మేలయిత్వా సంమా న్యామలకప్రమాణాన్గోలకాన్రజతపాత్రే [illegible] ద్వ్యంగులా శేష పాత్రం సంస్థాప్య తదుపర్యన్యదార్ద్రం [illegible] పిధాయ యావత్ప్రధానతాపం సంస్థాపయేత్తత్ర స్థాన్గోలకాన్ [illegible] మాల్యసన్నిధానే [illegible] సమేత్। తాన్సుధాపరానాహుః॥ ప్రియా [illegible] తే। సమయాసితయా యోజ్యం వర్ధయేత్ [illegible] పిండీభవేత్స్పష్టం తథా లోప్త్రీం విధాయచ। విశేష [illegible] విశేషవా। ప్రసారి [illegible] సుష్ఠు తే పాచయేత్సుపచక్షణః। భవంతి తేన [illegible] రసికానాం ము[illegible]వహాః। కుండలి [illegible] వృష్యాః పరం పి త్తహరాస్తర్పణా రుచికారకాః॥

మంచిగోధూమపిండిలో యాలకులు లవంగములు పచ్చకర్పూర ము మిర్యపుపొడి మొదలగునవి నేయి [illegible] ఉండలుజేసి నేయి నివేచి పంచదారపాకములో వేసి [illegible] సిమంటము బృం హణము- వీర్యవర్ధనము- మధురము- గురుస్వభావము. పైత్యవాతహరము- అధి కజఠరముగలవారికనుకూలము. గోధూమపిండి పంచదార నేయి కలపిజేసిన యితరము నేవప్రకారభక్ష్యమైనను పూర్వోక్తగుణము నిచ్చును. ఇతరము లనగా సిద్ధము గోధూమపిండి [illegible] వేరు గ ముక్కలు నేయిలో వేచి పంచదారపాకమందుంచిన [illegible] పాకముల నబడును. గోధూమపిండి నేయి [illegible] అప్పడములవలె జేసి నేయినివేచి గుండజేసి పంచదారకలపి యందులో యాలకులు లవంగములు మిర్యములపొ డి కొబ్బరికోరు కర్పూరము సాగిపప్పు మొదలగునవి కలపి నేయితో ముద్దజేసి గోధూమపిండి దళసరిరొట్టెజేసి యందులో [illegible] పూర్ణముగానుంచి [illegible] ట్టిగావాదిగి నేయినివేచిన నిది సంయావమనబడును- [illegible] ముతో సమానగు ణముగలదని తెలియవగును. గోధూమపిండి నేయినికలపి [illegible] దొన్నెవ లెజేసి మిశ్రము పచ్చకర్పూరము పంచదారయును మెదపి [illegible] నుంచి వే ణచి నేయితో పచనమొనర్చిన యది కర్పూరనాళికయనబడును- సంయావస దృశగుణము రుచియును గలిగి కర్పూరమాలికయను నామాంతరముతోనుండు

ను. ప్రశస్తమగు ఫేనిక చులకనదైనను విశేషరుచిని బలమును జీర్ణమును జేసి ఛర్దిని ముఖదోషమును అమ్లపిత్తవిదాహమును బోగొట్టి గోధూమపిండితో జేసిన యవి జఠరపిత్తరభరణకరణయోగ్యమైయుండును. మినపపిండితో జేసినవి గురుత్వము వృద్ధిని శరీరమునకు మెరుగును బలమును శుక్లమును జేసును. స్త్రీకి హర్షమును జేసును. మంచిగోధూమపిండిలో జీలకర్ర ఇంగువ మిర్యములపొడి నేయి జలమును బోసి కలపి పీటమీద పలచగనొత్తి నేయితోనైన నూనెతోనైన వేచినదానిపూరికయందురు ఇది వృద్ధిని మెరుగును శుక్లవృద్ధిని జేసి పైత్యములను హరించును- మినపపిండినైనను నీళ్లనుగలపి వాసినమీదనుంచి పచనముజేసిన యవంతికయనబడు నిదియె చమురునవేచిన చండారికయందురిది వీర్యవృద్ధిని రుచిని దీపనమును బలమును గురుత్వమును విరేచనమును తత్కాలతృప్తిని శ్లేష్మమునుజేసి విదాహమును మలబంధమును గుల్మమును రక్తపైత్యమును బోగొట్టును. నూనెతోపూరితమైనను నీచండారిక యిట్టిగుణమును చేయును. నేయితో జేసినది శుక్రవృద్ధికరము- మధురము- శీతలము- వాతపైత్యరక్తహరము- శ్లేష్మకరము. గోధూమపిండి నేయితోకలపి యుండజేసి యదిచక్కిలముగజుట్టి నేయిలోవేచినది శష్కులియందురు- ఫేణీవలెగుణము జేయు నీశష్కులి మధురము- స్నిగ్ధము- రుచ్యము- శ్లేష్మకరము- వాతకరము- వృద్ధికరము- గురుత్వమును వీర్యవృద్ధిని దాహమును జేయును. ఈగోధూమపిండియుండలు నేయితోవేచినవి వాతహరము- మధురము- వీర్యవృద్ధికరము- బలవంతులకుహితము. మినపపిండియప్పడములు రుచిని వాతనాశనమును బలమును జేయును- అలసినవారికి ప్రశస్తములు. మినపపిండి వర్తులముగ మధ్యను రంధ్రముంచి చేయునవి చమురులోవేచిన గారెలందురు- ఇవి పూర్వోక్తగుణమునే జేయును. మినపపిండియప్పములు రుచిని గురుత్వమును కఫమును పుష్టిని జేయును. పెసరపిండినీళ్లతోకలపి కళాయిలో నేయిబోసి దానిపైని లాగూలచట్రముంచి దానిపైని పిండిబోసి కళాయియందుంచునగొట్టిన పూసలవలె నేయిలోబడును- అవివేచి పంచదారపాకమందునబోసి యుండలు జేసిన మోదకములనబడు నివి లఘువు- త్రిదోషహరము- స్వాదు- శీతలము- రుచ్యము- నేత్రారోగ్యకరము- జ్వరహరము- బలతృప్తికరము- ఈరీతిని సెనగపిండితోజేసిన మోదకములు బల్యము- లఘువు- శీతలమించుక వాతమలబద్ధకరము- జ్వరపిత్తరక్తహరము. ఇదియేరీతిని మినపపిండితో జేసిన మోదకమనగా లడ్డుకములించుకసమగుణమును జేయును. వీటిని రత్నలడ్డుకములందురు. గోధూమపిండి నేయితోగలపి సూత్రములవలె జేసి నేర్పున నేయినివేచి పంచదార

వుండలద్యో పాకములో గలపి యుండలు జేసిన యవి మంటకమువలె గుణమును జేసును.

కొత్తకుండలో రెండుమానికెల వుల్లనిపెరుగును నేర్పునగాసి దానిలో రెండుకుంచములగోధూమపిండెయును కుంచెడువల్లనిపెరుగును రెండుమాని కెలఘృతమును గలపి యాకుండలోబోసి యందులో పులుసగుమట్టుగు నుండజేసి మధ్యనురంధ్రముగల కిలముబట్టని పాత్రలోనుంచి మెలకగు పాత్రతో ఘృతమును మగిగించి యందులో చుట్టుగ త్రిప్పి వేచి తిరగవేసి యదితెయగవేచి తీసి కర్పూరము యాలకులపొడునును పంచదారపొడుములోబోసి తేపాకముగా గాచి యందుముంచితీసిన నది కుండలీయనబడు ననగా జలాబి యిది పుష్టిని గాంతిని బలమును ధాతువృద్ధిని వీర్యవృద్ధిని రుచి నింద్రియతృప్తిని జేయును. ఇదియె వుండవలెనొనర్చిన దధివటీయనబడును. ఇట్లు వరిపిండితో జేసి నూనెతో వేచిన యుండలజీర్ణమును కఫమును జేయును. విశేషించి గట్టివైయుండును. గుణముదెలసినవారిచే శండాకియు నీగుణమునే జేయునని జెప్పబడెను. వెన్నతో గలపిజేసినయుండలు గురుత్వమును జేయకుండును. గోధూమపిండిలో సగము ఘృతమందులో వస్త్రాంతమువచ్చువరకును వేచి యది దీసి యేలకులు లవంగములు మిర్యముల పొడియును మోతాదుచొప్పున పిండిలోని మూడవవంతు పంచదారపాకమునందుగలపి లాడూలు జేసిన పైత్యమును గొట్టి గట్టిగనుండి కామవృద్ధిని జేసును. సమితామోదకములని ఘూర్జరులు విశేషముగ జేతురు. గోధుమపిండితో సమమగు పాలు ఘృతమును గలపి వండినద్రవము బుట్టునది ఘృతమునందు సగముమట్టుకు పాకమొనర్చి యటుపైని చల్లార్చిదానితో సమమగు పంచదారలోవేసి కలపి లాడూచేసిన యది పైనివ్రాసిన గుణములు కలిగియుండు నిది ద్రావకలాడూఅని పాకపునేర్పుగల ఘూర్జరులందురు. కడిగినబియ్యమునదంచినపిండి పంచదారపాకమందున వేసి యరసెలపాకమును దెచ్చి స్త్రీహస్తముచే సమముగనుండలు చంద్రమండలములవలె వర్తులముగ వత్తి ఘృతాదిపాకములో పచనమొనర్చిన యది యతిరసమనబడు పైత్యమును హరించును. అవియె కొంచము లేతపాకముచేతను పచనమొనర్చిన యప్పాలందురు. గారెలు చండారిక యపూపములు వడియము జవుట్లు మొదలగునవి వీర్యవృద్ధి బల రుచి గురుత్వకరములు. గోధూమపిండియును ఘృతము దకముబోసి మర్దించి ఘృతముచేత నుండలుజేసి ఘృతములో పచనము జేసిన యవి స్వర్ణవర్ణకములై కటకర్ణములనబడు నవి మధురములు-వృద్ధికరములు-వేడిమిని జేసును. శరీరమునకు నిగనిగ గలుగించును. విశేషపాకమున చేదగును.

గోధూమపిండియును సెనగపిండియును నేయి నీళ్లును గలిపిచేసినయుండలు నేయిలోనైన నూనెలోనైన వేచినవి దాత్రికలవబడు నివి బల్యము. విదాహమును శ్లేష్మమును పైత్యమును జేసును. ఈయుండలు చంద్రమండలమువలె పత్రులముగ వత్తి యొత్తి వేచిన నివి వాతపైత్యహరము. బలవీర్యవృద్ధిని దృష్టిప్రసాదకమును జేయును.

ఇటుపైనిసామాన్యముగ గుణములను జెప్పుచు న్నారము.

బెల్లము గోధూమపిండియును గలపిజేసిన తైలపక్వములు పైత్యశ్లేష్మవిదాహగురుత్వములను జేసి నేత్రములకు జబ్బును వాతనివారణమును జేసును. ఇంచుక కనవైె యుండును. వేఖిజేసి యరుచిని బోగొట్టును. పాలతోజేసినభక్ష్యము బలకరము- వీర్యవర్ధనము- మంచిపరిమళముచే హృద్యమై విదాహము ను తృప్తిని దీపనమును బుట్టించి పైత్యమణచును. మాంసముతోగూడినభక్ష్యము వృద్ధిని గురుత్వమును జేసి పైత్యమును గొట్టును. పిండితోజేసినభక్ష్యము గురుత్వమును వీర్యవృద్ధిని వేడిని కఫపైత్యములను జేసును. అప్లెపినము లోతుగల బూర్లెమూకుడు మంగళము లోహశలాకలతోజేసిన పంచిల కుంపటి నిప్పులు వీటిపైనిపచనముజేసినవి యొకరీతివి. ఒకదానికంటెనొకటిలఘుత్వమును జేయును. ఒకరీతిభక్ష్యములకు పచనకాలమందగ్నిసంబంధమెంతెంతగలిగిన నంతంత లఘుత్వముండునని దెలసికొనవలెను. రెండుభాగములందున పెంకులైనను తావాలైనను వుంచి వాటికి నిప్పులవేడి తగలించి పచనమొనర్చునవి కుంపటి మొదలయిననిప్పులమీదను గాల్చినవియును చులకనై వాతప్రకోపమును జేయును. పలచనై తెస్సగా పక్వమగునవి లఘుతరములు. ఆవిచేత పక్వమగు పప్పు గోధూమములు మొదలగువాటిభక్ష్యము లాయాయి ద్రవ్యానుగుణముగ లఘుత్వమును దెలసికొనవలెను. పప్పుసంబంధమైనదానికంటె వులిసినవి వీటికంటె వులియనవియు నుత్తరోత్తరమధికగురుత్వకారులు. లాడూలు గురుతరములు. వీర్యశ్లేష్మకరములు- వేగము జీర్ణముగాకుండును. మినపపిండి లాడూలు బలమును జేయును. కడుపులో నగ్నిమాంద్యము జేయును. గోధూమపిండిచే లేక వరిపిండిచేజేసిన లాడూలు గురుత్వము వీర్యవృద్ధిశ్లేష్మమును జేసి వేగముగ జీర్ణించకుండును- ఈలాడూలు పైత్యమును వాతరోగమును సురతశ్రమనుశమింపజేసును. శ్లేష్మమును జఠరాగ్నిని వృద్ధినొందించును గావున అమృతఫలమునుగా దీనిని స్తుతియొనర్తురు.

పాలు కళాయిలోబోసి కోవాచేసి పంచదారయు నేలకులు లవంగములు మిర్యము ననుగుణముగ వేసిన పేడాలగు నివి తృప్తిని బలమును వీర్య

మును పైత్యవాతశాంతిని శ్రమనివారణమును జేయును. పెసరపిండిలో సమముగ పంచదార నేయియును బోసి గలపి యాలకులు మొదలగునవిగూడ వేసి యుండలుజేసిన నివి వేసవియందు వాడవలెనుపయోగించును. పాకశాస్త్రజ్ఞులు దీనిముద్గదళమందురు. వేచిన నువ్వులు బెల్లపు పాకములోవేసి యుండలు జేసిన తిలమోదకములందురివి రుచికరములు బలమును వాతమునుగొట్టి త్వగ్దోషమును నేత్రరోగమును జేయును. నువ్వులపప్పు దంపి బెల్లముతో జేసినయుండలు పైత్యవాతములను హరించును. వీర్యమును బుష్టిని జేయును. నువ్వులు బెల్లము వేసి మెత్తగదంచి యుండజేసిన చిమ్మిలి గుడపిండమందురు. హృద్యమై మందాగ్నిని పుష్టిని కఫమును జేయును. పెసరపూర్ణముగల గోధుమపిండితో జేసిన బూరెలు గురుత్వమును జేయును. ఇటువలెనే సెనగపప్పు మొదలయినవి పూర్ణముగల బూరెలగుణములు దెలియదగును. సెనగపూర్ణముగలవి మిగుల మై పైత్యమును వాతమును కఫమును జేయును. మినపపూర్ణమజీర్ణమును బలమును వీర్యవృద్ధినగ్నిమాంద్యమును గురుత్వమును రుచిని పైత్యశాంతిని జేయును. రాజమాషములు మొదలగు పూర్ణములట్టిగుణమునే జేయును. బెల్లము గలసిన పూర్ణముగల మృదుపాకముతో జేసిన యప్పములు కఠినములు పాకము ముదిరిన పుష్టిని బలమును జేయును. సుధాపరనామకమగు భక్ష్యము వీర్యవృద్ధిని వాతపైత్యశాంతిని రుచిని వృద్ధిని పరిమళమును శరీరకాంతిని దృష్టిప్రసాదమును జేయును. దీనిజేయుప్రకారమెటులంటిరేని గోధుమరవ ఖర్జూరపు సూక్ష్మరవయును సమము వీటికిసరి పంచదార దీనికితుల్యము గట్టినేయి- ఇవియన్నియు నొకపాత్రయందున గలపి మర్దించి యుశిరికాయలవంటి యుండలు జేసి వెండితబుకులో నొకటినొకటియంటకుండగ నమర్చి మంచినిప్పులపైని పాత్రనుంచి వేరొకరజతపాత్రను దీనిపై మూసి పైపాత్రమందు వేడిగనుపదువరకు నుంచి తీసిన నాయుండలు వికసితమల్లికాకుసుమములవలె నుండు నవియె పైనివ్రాసిన సుధాపరనామములు.

కడగిఎండిన బియ్యము రోటను బిండిగొట్టి యాపిండికిసమము పంచదార గలపి యుండపదునుగా మర్దించి పలచగనొత్తి నువ్వులపప్పునైన గసగసములనైన నంటించి నేయిలో వేచిన రసనములనబడు నివి రసికరసనామోదకరములు కుండలినీభక్ష్యముతో సమగుణములైన నించుక గురుత్వమును వీర్యవృద్ధిని పైత్యశాంతిని తృప్తిని రుచిని జేయును.

శాకప్రకరణమ్.

అథ శాకప్రకరణం॥ తచ్చ॥ మూలపత్రకరీరాగ్ర ఫలకాండా విరూఢ

కాః। త్వక్పుష్పంకవకంచేతిశాకందశవిధంస్మృతం॥ తత్రమూలంద్వివిధం।మూ
లంకందశ్చ।పత్రంప్రసిద్ధం। కరీరంప్రథమాంకురః। విరూఢకాఇత్యపి।త్వక్పుష్పే
ప్రసిద్ధే।కవకంఛత్రాకం।సచాత్రపదార్థమాత్రస్యశాకమితినభ్రమితవ్యం।వ్యం
జనతయా ప్రసిద్ధేష్వేవ ప్రవర్తనాత్। పంచభూతానికాలదిగాత్మమనాంసిన
వద్రవ్యాణి। పృథివ్యాదినవద్రవ్యవాచితయా ప్రయుక్తస్యాపి ద్రవ్యశబ్దస్య ద్ర
వ్యవాచ్యైవ ఇత్యాదౌ స్వర్గాదివత్తఏవోపస్థితివత్॥ ఉక్తంచ॥ శక్తిగ్రహం
వ్యాకరణోపమాన కోశాప్తవాక్యాద్వ్యవహారతశ్చ। వాక్యస్యశేషాద్వివృతే
ర్వదంతి సాన్నిధ్యతస్సిద్ధపదస్యవృద్ధాఇతి॥ అతశ్చ నశాకప్రతౌడా ద్రవ్యమా
త్రత్యాగఇతిబోధ్యం॥ కేపదేవస్తు॥ శాకంచతుర్విధం పుష్పం పత్రకం చ ఫలా
ఖ్యకమితి చాతుర్విధ్యమాహ। భావప్రకాశే॥ పత్రం పుష్పం ఫలం నాళం కం
దం తస్యేదితం తథా। శాకంషడ్విధముద్దిష్టం గురువిద్యాద్యథోత్తరమితి॥

అథ శాకసామాన్యగుణాః॥ ప్రాయశ్శాకాని సర్వాణి విష్టంభీని గు
రూణిచ। రూక్షాణి బహువర్చాంసి సృష్టవిణ్మారుతానిచ॥ శాకం భినత్తి వపు
రస్థినిహంతినేత్రం వర్ణం వినాశయతి రక్తమథాపి శుక్రం। ప్రజ్ఞాక్షయంచ కు
రుతే పలితంచ నూనం హంతి స్మృతిం గతిమితి ప్రవదంతి సంతః॥ శాకేషు స
ర్వేషు వసంతిరోగాస్తేహేతవో దేహవినాశనాయ। తస్మాద్బుధశ్శాకవివర్జ
నస్తు కుర్యాత్తథామ్లేషు సఏవదోషః॥ శూలగుల్మోదరే ప్లీహాకుష్ఠమందాగ్నివా
తకే। ఉన్మాదే క్రిమిరోగేచ శాకజాతంవివర్జయేత్। సర్వం శాక మచక్షుష్యం
చక్షుష్యం శాకపంచకం। వాస్తుకం చక్రమత్స్యాక్షీ మేఘనాదఃపునర్నవా। సూ
రణః కటురుష్ణశ్చ పాచనః కృమివాతహా। శ్వాసకాసకఫాన్హంతి పరం దు
ర్నామనాశనః। గుల్మశూలవమిఘ్నశ్చ గురురస్రవికారనుత్॥ రక్తసూరణగు
ణాన్యేతాని॥ శ్వేతస్సూరణకారుచ్యః కటూష్ణః క్రిమినాశనః। గుల్మశూలాది
దోషఘ్నస్సర్వరోచకహారకః। బల్యః కదళ్యాః కందస్స్యాత్కఫపిత్తహరో
గురుః। వాతలో రక్తశమనః కషాయోరూక్షశీతలః। స్వాదుర్మధురసశ్చైవశి
శిరఃపిత్తనాశనః। రుచికృద్వాతకృచ్చైవ దాహశోషతృషాపహః। కదూష్ణో
వాతకఫహా పిండాలుః పిత్తవర్ధనఇతి వాగ్భటః॥ ఇహతుమధురశ్శీతఇతి। పిత్త
ఘ్నత్వం తేనైవోక్తంభవతి। చరకేతు త్రిదోషకరత్వం ఇతిమహాన్విరోధః। మై
వం। వాగ్భటోక్తిః పత్రవిషయా చరకోక్తి రపక్వకందవిషయా। మధురత్వా
ద్యుక్తిస్తు పక్వవిషయేతి నకోపి విరోధః॥ పిండాలుర్మధురశ్శీతో మూత్రకృచ్ఛ్రా
మయాపహః। దాహశోషప్రమేహఘ్నో వృష్యస్సంతర్పణో గురుః॥ రక్తపిం

డాలుకశ్శీతో మధురామ్లశ్శ్రమాపహః। పిత్తదాహాపహో వృష్యో బలపుష్టి
కరో గురుః। కాసాలురక్తకండూతివాతశ్లేష్మామయాపహః। అరోచకహర
స్స్వాదుపథ్యోదీపనకారకః। ఫోడాలుశ్శ్లేష్మవాతఘ్నః కటుస్తో దీపనీయకః।
పానియాలు స్త్రిదోషఘ్నస్సంతర్పణకరః పరః। నీలాలుర్మధుర శ్శీతః పిత్తదా
హాశ్రమాపహః। కమిాస్తోమహిషీకందః కఫవాతామయాపహః। ముఖజాడ్య
కరో రుచ్యో మహాసిద్ధిరశ్మిశః। హస్తికందః కటుష్ణస్స్యాత్కఫవాతామయా
పహః। త్వగ్దోషశ్రమకుష్ఠవిషవిసర్పనాశనః। కోలకందః కటుశ్చోష్ణో కృమి
దోషవినాశనః। వాంతివిచ్ఛర్దిశమనో విషదోషవినాశనః। వారాహీ తిక్తకటు
కో విషపిత్తకఫాపహః। కుష్ఠమేహాకృమిహరో వృష్యోబల్యో రసాయనః। విష్ణు
కందస్తుమధురో శిశిరఃపిత్తనాశనః। దాహశోషహరో రుచ్యస్సంతర్పణకరః ప
రః। మధురోధరణీకందః కఫపిత్తామయాపహః। రక్తదోషప్రశమనః కుష్ఠకం
డూవినాశనః। నాకులీయుగళం తిక్తం కంటూష్ణస్సం త్రిదోషజిత్। అనేకవిష
విధ్వంసీ కంచిచ్ఛ్రిష్టం రసాయకం। మాలాకందస్తు తీక్ష్ణస్స్యాద్గండమాలావినా
శనః। దీపనోగుల్మహారీచ వాతశ్లేష్మప్రకోపకృత్। విదారీమధురాశీతా గురు
స్నిగ్ధాచపిత్తనుత్। జ్ఞేయాచ కఫకృత్పుష్టిబలవీర్యవివర్ధని। మధురశ్చామ్లతికం
దో మలసంగ్రహారోధజిత్। శిశిరః పిత్తదాహాగ్నిశోకసంతాపనాశనః। చాం
డాలకందోమధురః కఫపిత్తవిదోషనుత్। విషభూతాదిదోషఘ్నో విజ్ఞేయశ్చ
రసాయనః। త్రిపర్ణీమధురాశీతాశ్వాసకాసవినాశనీ। పిత్తప్రకోపశమనీ విష
వ్రణహరాపరా। లక్ష్మణామధురాశీతా స్త్రీవంధ్యాత్వవినాశనీ। రసాయన
కరీబల్యా త్రిదోషశమనీపరా। కుముదోత్పలపద్మానాం కందా గుణకరా మ
తాః। మధురాశ్చ కషాయాశ్చ పిత్తాసృగ్దాహనాశనాః। చివికందః కటుః పా
కే గురుశ్లేష్మానిలాపహః। అతిసారక్రిమిహరో బహుమూత్రో రుచిప్రదః।
ఆర్ద్రకంతమణం రుచ్యం వాతలంకఫరక్తజిత్। సగుడార్ద్రం మతం బల్యం వాత
శ్లేష్మఘ్నమగ్నిదం। విడ్భేదిహృద్యమత్యుష్ణం శోషణం స్వరసాదనుత్। కదుష్ణ
మార్ద్రకంరుచ్యం వృష్యంపాకే హిమంలఘు। మూత్రలం బృంహణం కంఠ్యం
దీపనంపాచనంభవేత్। గుల్మానాం దాహకృత్తం దాహశూలార్శశ్శోషపీనసాన్।
కాసశ్వాసజ్వరహరఛర్దిహృచ్ఛ్వాసలానిలాన్। ఆర్ద్రకస్వరసస్సద్యః పూరణాత్క
ర్ణశూలనుత్॥ మహార్ద్రహరితంహితం భ్రమణశోభవిధ్వంసనం ప్రమేహశమ
నం ప్రహరతి ప్లీహశూలోదరం। అసాధ్యతరసంధికప్రశ్రమ మస్రిపైత్త్యాంత
కం నిహంతి కఫమారుతం జ్వరమరోచకధ్వంసనం॥ శ్లేష్మాపహం రుచికరంవి
నిహంతివాతం నాసాస్యకంఠగత రోగహరంచ హృద్యం। గుల్మోదరాన్సకల

పాండుగదాన్నిహంతి జంబీరనీరలవణాన్వితశృంగిబేరం॥ హరిద్రాకటుతిక్తోష్ణాం కఫవాతాస్రకుష్ఠనుత్। మేహకండూవ్రణాన్హంతి హేమవర్ణవిధాయినీ॥ నతుశాకస్య వర్ణవిధాయినీమాత్రమేవ త్రైలింగకర్నాట పాండ్యద్రవిడమాళవ చోళాదిదేశేష్వామ్లభక్షణప్రాచుర్యాత్తదుత్పన్న వికార నివారణాయ శాకేషు నిశాచూర్ణప్రయోగప్రయోజనమితి విశేషః॥ తదుక్తం విషప్రతీకారే॥ దుత్తూరస్యవికారస్య జంబూ జంబీరజీరకాః। తింత్రిణ్యాస్తు నిశాచూర్ణం తండులోదకమేవవేతి॥ కచూరఃకటుతిక్తోష్ణః కఫకాసవినాశనః। ముఖవైశద్యజననో గలగండాదిదోషనుత్॥ శృంగాటకశ్శీతలపిత్తహారీమధుస్సరోవృష్యతమో విశేషాత్। త్రిదోషహంత్రీభ్రమతాపహారీ రుచిప్రదో మేహనదార్ఢ్యహేతుః। హంత్యమ్లపిత్తమరుచిం వమిదాహమోహతృష్ణామదక్లమహరం చ సుశీతలంచ। కంఠస్యశోషశమనం గురువాతరక్తే క్షీణేచపథ్యమతిచారు కసేరుకంస్యాత్॥

శాకప్రకరణము.

ఇటుమీద శాకప్రకరణమును జెప్పుచున్నారము. ఆశాకము- మూలము, పత్రము, కరీరము, అగ్రము, ఫలము, కాండము, విరూఢకము, త్వక్కు, పుష్పము, కవకము నిట్లు పదివిధములందు మూలము వేళ్లు, దుంపలునన రెండువిధములు. పత్రమనగ నాకులు. కరీరమన వెదురుమొలక. అగ్రమన చిగురు. విరూఢకమనగా సంజాతాంకురితము. త్వక్కు పుష్పము ప్రసిద్ధము. కవకమనగా పుట్టకొక్కు. ఇచట పదార్థమాత్రమును శాకమని భ్రమనొందదగదు. అన్నభక్షణమునకు సాధనమై శాకమని దేనికి ప్రసిద్ధము గలదో యదియె శాకమెటులనిన- ద్రవ్యశబ్దము పృథివ్యాది భూతకాలదిగాత్మమనోవాచకమైనప్పటికిని ద్రవ్యవంతుడనుపదము ధనవంతునికె వ్యవహారముకలదు. శబ్దార్థమును దెలియుట, వ్యాకరణముపమానము, నిఘంటు నాప్తవాక్యము, వ్యవహారము, వాక్యశేషము, వ్యాఖ్యానము, సాన్నిధ్యము వీటివలన పదములకర్థనిర్ణయమును జేయవలయునని పెద్దలందురు. ఇవిగావున శాకవ్రతమునువపుష ద్రవ్యమాత్రమునకు త్యాగము సంభవించదు.

శాకము నాలుగువిధములు పుష్పము, కందము, పత్రము, ఫలము. భావప్రకాశమందు పత్ర పుష్ప ఫల నాళ కందాంకురము లారువిధములిందు పైపైది గురుత్వమును జేయునని యున్నది.

ఇటుమీద శాకసామాన్యగుణములను జెప్పుచున్నారము.

తరుచుగా శాకములు మలబద్ధమును గురుత్వమును గట్టిని తేజస్సును

మలవృద్ధిని వాతాధిక్యమును జేయును. శాకము శరీరమును యెముకలను నేత్రమును శరీరకాంతిని రక్తమును శుక్లమును బుద్ధిని స్మృతిని గతిని క్షయింపజేసి వేగముగ లోమములను నెరియజేయును. శాకములందు సకలరోగములుండును గాన వీనియందే వదుగ్రోయును. బుద్ధిమంతుడు శాకమును వర్జింపవలయును. పులుసులయందును నిట్టిదోషమే కలదు. శూలగుల్మోదరప్లీహక్షయమందాగ్ని వాతోన్మాదరోగములందు శాకములను విడువదగును. సకలశాకములును నేత్రారోగ్యకరములుగావు గాని యైదుశాకములుమాత్రము నేత్రరోగికుపయోగము. చక్రవర్తికూర, దొగ్గలికూర, పొన్నగంటికూర, చిట్టికూర, గలజరికూరయును. కంద వర్ణగలిగి వేడిజేసి పాచకమై క్రిమి వాత శ్వాస కాస కఫ దద్రు గుల్మశూలవమనరక్తవికారములనణచును. గురుత్వమును జేయును. ఇవియెఱ్ఱనికందగుణములు. తెల్లనికందైతే రుచిగలిగి యరోచకమును హరించి యెఱ్ఱకందగుణమునే జేయును.

అనటిదుంప బలమును కఫపిత్తనాశమును గురుత్వమును వాతమును రక్తశాంతిని జేసి వగరు శీతలము గట్టియును గలిగియుండును. పెండలము స్వాదు మధురము శీతలము పైత్యహరము రుచి వాతకారి దాహ శోష పిపాసాహరమించుక వేడి పైత్యము గలిగి వాతకఫములను హరించునని వాగ్భటుడు. ఇందులో మధురము శీతలము పైత్యహరమని జెప్పబడియున్నది- చరకమందు త్రిదోషకరత్వమని జెప్పుటవలన నధికవిరోధమగపడుచున్నదట్లుగాదు- వాగ్భటుడు జెప్పినది పక్వవిషయము- చరకోక్తి యపక్వవిషయము గావుననే మధురత్వాదికము పక్వవిషయముగావున నేమియు విరోధములేదు. తెల్లపెండలము మధురము- శీతలము- మూత్రకృఛ్రహరము- దాహ శోష ప్రమేహశాంతికరము- వీర్యవృద్ధిని, తృప్తిని, గురుత్వమును జేయును. కాసాలుదుంప రక్తదోషమును, దురదలను, వాతశ్లేష్మరోగములను, అరుచిని హరించి స్వాదుకలిగి పథ్యమై దీపనముజేయును. ఘోడాలుదుంప శ్లేష్మవాతహరమై యించుకవేడిజేసి దీపనము జేయును. పానీయాలుదుంప త్రిదోషహరము- తృప్తికరము- నీలాలుదుంప మధురము- శీతలము- పైత్యదాహశ్రమాపహము.

మహిషీకంద కించిదుష్ణమై కఫవాతశాంతిజేయును. ముఖరోగకరము- రుచ్యము- సిద్ధికరమై ధవళమైయుండును. హస్తికందము కించిదుష్ణము- కఫవాతత్వగ్దోషశ్రమకుష్ఠవిషవిసర్పినాశనము. కోలకందము కటువై కించిదు

మై క్రిమిదోషమును, వాంతిని, దోశలను, విషదోషమును హరించును. నేల తాడిదుంప చేదు- కటువు- విషపైత్యకఫహరము- కుష్ఠమేహక్రిమికరము- వీర్య బలకరమై రసాయనమగును.

విష్ణుకందము మధురము- శీతలము- పైత్య దాహ శోభాపహరము రుచి- తృప్తికరము. ధరణీకందము కఫపిత్తరక్తదోషకుష్ఠకంఠహరము. నాకులీయుగము తిక్తమై దురదను వేడిని త్రిదోషములను హరించు నిదిముదటిది- రెండవదనేకవిషవిధ్వంసియై యుంచుకంత శ్రేష్ఠమై యుండును. మాలాకందము తీక్ష్ణమై గండమాలాహరమై దీపనమై గుల్మహరమై వాతశ్లేష్మ ప్రకోపనమును జేయును. నేలగుమ్మడుదుంప మధురమై శీతలమై గురుత్వకారియై నున్నదై పైత్యమును హరించును. బూరుగతేగలు మలబద్ధహరము- శీతలము- పిత్త దాహ శోకసంతాపహరము. చాండాలకందము మధురము- కఫ పైత్య విషభూతాది దోషహరము- రసాయనము. త్రిపర్ణికందము మధురము- శీతలము- కాసశ్వాసపిత్తప్రకోపవిషవ్రణహరము. లక్ష్మీపంజికందము మధురము- శీతలము- గొడ్డుతనమును బోగొట్టును- రసాయనకరము- బల్యము- త్రిదోషహరము. తెల్లకలువ, నల్లకలువ, తామరదుంపలు, గుణకరములు- మధురములు- వగరుగలవి- పైత్యరక్తదాహనాశములు. చిపకందము వర్రిగలిగి పాకమందు గురువై శ్లేష్మాతిసారక్రిమిబహుమూత్రరోగముల హరించును- రుచికరము. అల్లము లేతది రుచ్యము- వాతకరము- కఫరక్తహరము- అది బెల్లముతోగలపిన బలకరము- వాతశ్లేష్మహరము- అగ్నిమాంద్యకరము- మలమోచకము- హృద్యము- అత్యుష్ణము- తృప్తిప్రదము- జ్వరభంగహరము. ఇంచుక కాల్చినయల్లము రుచిని, వీర్యవృద్ధిని, చల్లదనమును, లఘుత్వమును, మూత్రమోచనమును, వృద్ధిని, కంఠారోగ్యమును, దీపనమును, పాచనమును జేయును. గుల్మదాహతంద్రాశూలామూలశంకాశోషపీనసకాసశ్వాసజ్వరఛర్దిహృదయశ్వాసవాతముల నణచును.

అల్లపురసమును జెవిలో బోసిన గర్ణశూలనిర్మూలమగును. పెద్దల్లము పచ్చగనుండును- భ్రమను, శోభను, ప్రమేహమును, ప్లీహశూలోదరాసాధ్యసన్నిపాత రక్తపైత్యకఫవాతజ్వరారోచకములను మోచనముజేయును. నిమ్మకాయరసములో నుప్పుతోనానిన యల్లము శ్లేష్మారుచివాతనాసాముఖ కంఠరోగగుల్మోదరపాండువులను దండించును. పసపు కటువై చేదై వేడిజేసి కఫ

వాతపుష్టరక్తకుష్ఠులకు మేహాకంఠమూత్రణముల నణచి తనతోగలసినవాటిని బంగరువనె రంగును గలుగజేయు నీపసపు శాకాదులకు వర్ణమును దెచ్చునాత్రమెగా. త్రైలింగ్య కర్నాట పాండ్య మాళవ చోళాది దేశములందు వాస్తుభక్షణము ప్రచురమైయున్నదందువలనగలుగు వికారము నీపసపు కసిమెసంగును గావున దీనిబుట్టినూరలందవశ్యము వేసుటకు కారణమని జెప్పుదుము. విషప్రతీకారమును చింతపంటివికారమునను పసపుపొడిమైన పసకదుగైన మెసవవలెనని జెప్పబడినది. కమూనము కటువు తీక్ష్ణముష్ణము. కఫ కాస గళగండాది దోషహరము- ముఖవైశద్యకరము. శృంగాటకము రక్తపైత్యహరము- రేచకము- పైత్యకరము- త్రిదోషహరము- భ్రమతాపహరము- రుచిప్రదము- మేహనసార్థకారి- ఆమ్లపిత్తము నరుచిని వమనమును వాహమేహతృష్ణామదక్షమముల నణచును- చలువజేయును. కసేరుకము కంఠదోషహరము- గురుత్వకరము- వాతరక్తము క్షీణించినవానికి పథ్యము.

అథ పత్రశాకాః॥ చుక్రంస్యాదమ్లపత్రంతు లఘూష్ణంవాతగుల్మనుత్। రుచికృద్దీపనంపథ్యమీషత్పిత్తకఫంపరం॥ రాజశాకనికారుచ్యా పిత్తఘ్నీ శీతలాచసా। సైవాతుశిశిలారుచ్యా విష్టంభస్థలకాశినీ॥ మారిషో రేచకస్నిగ్ధో గురుశ్లేష్మదస్త్రిదోషదత్॥ అన్యత్రతు॥ మారిషోమధురశ్శీతోవిష్టంభీపిత్తకృద్గురుః। వాతశ్లేష్మకరోరక్తపిత్తనుద్విషమాగ్నిజిత్॥

అన్యోన్యసంగంధవిరోధస్తు దేశభేదేన గుణభేదో దర్శవ్యః। క్వచిద్దేశే యత్పథ్యం తత్క్వచిదపథ్యం భవతీత్యవిరోధః॥ రక్తమార్షోయము ర్మాతిసారఘ్నో మధురస్సరః। శ్లేష్మలఃకటుకఃపాకేచాల్పదోషఉదీరితః॥ వజ్రవల్లీ సరోష్ణా చ గుదజిన్నేత్రపుష్టైత్యజిత్। ఆమదోషవిబంధఘ్నీ సర్వరోగహరాగ్నికృత్। దోషకృద్వృద్ధపిణ్యాకం శ్లేష్మాఖ్యవికారజిత్। దీపనం చోష్ణసంవర్ధస్సర్షపం శాకముచ్యతే। బ్రాహ్మీహిమాకషాయాచ తిక్తావాతాస్రపిత్తజిత్। బుద్ధింప్రజ్ఞాంచమేధాంచ కుర్యాదాయుఃప్రవర్ధనీ। బ్రాహ్మీతు సూక్ష్మపత్రాస్యాస్స్నిగ్ధపత్రాజలోద్భవా। బ్రాహ్మీ తిక్తాచ సోష్ణాచ బలవాతామదోషజిత్। ద్రోణపుష్పీదళం స్వాదు రూక్షం గురుచ పిత్తజిత్। భేదనం కామిలాశోథమేహజ్వరహరం కటు। సుగంధివాతపిత్తఘ్నీ లఘ్వీరుచ్యాజ్వరేహితా। వ్యంజనాలంకృతిశ్చైతా సాచాద్రిష్టు బరీస్మృతా। శుష్కకుస్తుంబరీపత్రం వాతార్శో గుల్మపిత్తజిత్। మేథికా కటు ఉష్ణాచ రక్తపిత్తప్రకోపినీ। అరోచనహరాదీప్తికారీవాతనిబర్హిణీ। రుచ్యంసుగంధి కైడర్యపత్రం గదకఫానిలాన్। జయేదాక్

పరంతుష్కం పత్రం బల్యం త్రిదోషనుత్॥ ఇతిసంక్షేపతః పత్రశాకాని॥

ఇటుమీఁద పత్రశాకమును జెప్పుచున్నారము. చుక్కకూర స్వాద్వై త్రిల్లనిపత్రములుకలది. లఘువై వేడిజేసివాతగుల్మములనుగొట్టును. రుచిగలిగి దీపనమై యించుకపైత్యమును జేయును. రాజగిరితోటకూర రుచ్యము పైత్యహరము- శీతలము. అదియె మెరకనుపుట్టినది యతిశీతలమును అత్యంతరుచ్యమని తెలియదగును. బతువాశాకము రేచకము- శీతలము- గురుత్వకారి- క్రొవ్వును బుట్టనీయక దోషత్రయమును హరించును. గ్రంథాంతరమందిది మధురము- శీతలము- మలబద్ధకారి- గురుత్వ త్రిదోషకారి- రక్తపైత్యహారి- దీపనమునచ్చును.

ఈశాకమొకగ్రంథమందు త్రిదోషకరమనియు నొకగ్రంథమందు త్రిదోషహరమనియు జెప్పుటచేనగు విరోధము దేశభేదముచే గుణభేదమని తెలిసిన బరిహృతమగును. ఎఱ్ఱబతువా గురుత్వకారియై మిక్కిలి యుష్ణమై మధురమై రేచకమై శ్లేష్మకరమై కటువై పరిపాకమందల్పదోషమై చెప్పబడెను. నల్లేరెల్లప్పుడున్నమై వాయురోగశ్లేష్మపైత్యామదోష మలబంధాది సర్వరోగహరమై జఠరాగ్నిదీప్తకరమై యుండును. ఆవకూర దోషకారి- మలమూత్రబంధకారి- శ్లేష్మవికారహారి- వేడిని, దీపనమును జేయును. బ్రాహ్మీశాకము చలవై వగరై చేదై వాతరక్తములను గొట్టి బుద్ధి ప్రజ్ఞను మేధనాయుర్వృద్ధిని జేయునిది మెట్టునబుట్టిన దానిపత్రములు చిన్నవి- నీటిలోబుట్టిన దానిపత్రములు పెద్దవై నునుపుగలిగి యుండునివి చేదై వేడిగలిగి బలకరమై వాతామదోషములను హరించును. తుమ్మికూర స్వాదై గరుగై గురుత్వముగలిగి పైత్యహరమై భేదకమై కామిలాశోఫమేహజ్వరముల నణచి కటువై యుండును. కొత్తిమిరి సుగంధముగలిగి వాతపైత్యములను హరించి లఘువై రుచ్యమై జ్వరమందుహితమై కూరలకు పచ్చళ్లకు నలంకారమై శీతలమైయుండునిది పచ్చిదాని గుణము. ఎండుకొత్తిమిరి వాత మూలశంకా గుల్మపైత్యములను హరించును. మెంతికూర కటువై వేడిజేసి రక్తపైత్యప్రకోపహారియై యరుచిని వాతమును హరించి జఠరాగ్నిని జేయును. కైడర్యపత్రము పచ్చిది రుచికరము. సుగంధి కఫవాతరోగహరము- ఎండినది బలకరము- త్రిదోషహరము.

అథ కరీరాణి॥ కరీరమాధ్మానకరం కషాయం స్వాదుతిక్తకం॥ తథా॥ కరీరం కటుతిక్తామ్లం కషాయం కటుశీతలం। పిత్తాస్రదాహకృచ్ఛ్రఘ్నం రుచికృత్సర్వనిర్గుణం॥ దీపనాః కఫవాతఘ్నాశ్చిరబిల్వాంకురాస్సరాః। శతావర్యంకురాస్తిక్తావృష్యా దోషత్రయాపహా॥ అగ్రాణి ప్రసిద్ధాని॥

సంక్షేపముగ పత్రశాకగుణములను జెప్పితిమి. ఇట్టివైన అంకురములగుణమును జెప్పెదము. వెదురుకంజ కదు పుపొంగించును. వగరై రుచిగలిగి యుంచుకచేదై యుండును. గ్రంధాంతరమందిదికటువై తిక్తమై పులుసుగలిగి వగరై చల్లనై రక్తపైత్యదాహమూత్రకృచ్ఛ్రములను హరించి రుచినిబుట్టించును. చిరబిల్వాంకురము దీపనము- కఫవాతహరము- రేచకము. పిల్లితేగలు చేదై వీర్యవృద్ధిసజేసి దోషత్రయమును హరించును.

ఫలగుణాః.

అథఫలాని॥ మూత్రాఘాతహరం ప్రమేహశమనం కృచ్ఛ్రాశ్మరీభేదనం విణ్మూత్రగ్లపనం తృషార్తిశమనం జీర్ణాంగపుష్టిప్రదం । వృష్యం స్వాదుతరం త్వరోచకహరం బల్యంచపిత్తాపహం కూశ్మాండప్రవరం వదంతిభిషజా వల్లీఫలానాం పునః॥ పిత్తఘ్నంత్రతకూశ్మాండం బాలమధ్యం కఫాపహం । పక్వం లఘూష్ణంసక్షారం దీపనం వస్తిశోధనం। సర్వదోషహరం హృద్యం పథ్యం చేతోవికారిణాం॥ పనసస్యఫలం బాలం కషాయం మధురంగురు। మేదశ్శ్లేష్మకరంబల్యం తృడ్దాహానిలపిత్తజిత్। లవణాగ్నియుతంరుచ్యం మధ్యపక్వం తథా గురు॥ మదనపాలనిఘంటౌ॥ పనసంశీతలంపక్వం స్నిగ్ధం పిత్తానిలాపహం। బలం శుక్రప్రదంహంతి రక్తపిత్తక్షతక్షయాన్॥ ఆమంతదేవవిష్టంభి వాతలంతు పరంగురు। పనసోద్భూతబీజాని వృష్యాణి మధురాణిచ। గురూణి బద్ధవర్చాంసి సృష్టమూత్రాణి తానిచ। మజ్జాతస్యాపి పిత్తఘ్నా వృష్యశ్లేష్మానిలాపహాః॥ పక్వం పనసంమధురం సుపిచ్ఛిలం రక్తవీర్యకరం। శ్రమదాహవిశోషనాశనం రుచికృద్గ్రాహిచ దుర్జరంపరం॥ ఈషత్కషాయమధురం తద్బీజం వాతలంగురు। తత్ఫలస్యవికారఘ్నం రుచ్యం త్వగ్దోషనాశనం॥ తథా॥ మజ్జాపనసజోవృష్యో వాతపిత్తకఫాపహః। విశేషాత్పనసంవర్జ్యం గుల్మిభిర్మందవహ్నిభిః। పనసస్యాతిపక్వస్య మజ్జాకటువిభావితాః। ఘర్మశుష్కాదుమంప్రోహుః పనసావర్తమిత్యథః। తద్గుణాఃఫలవత్కించిల్లఘుతా ధర్మయోగతః॥ ఆగస్త్యం తరుణం రుచ్యం బాలంపిత్తకఫక్రిమిం। హంతిచతుర్వ్రిణే శస్తం మధ్యమం కుసుమంలఘు॥ వృంతాకం పిత్తలంకించిదంగారపరిపాచితం । కఫమేదానిలామఘ్నమత్యర్థం లఘుదీపనం। తదేవహి గురుస్నిగ్ధం సతైలం లవణాన్వితం । వార్తాకం కోమలంపథ్యం చక్షుష్యం సర్వదోషజిత్। మధ్యమం పిత్తజననం పక్వంవాతప్రకోపనం। శుష్కవార్తాకఫలజా తైలభృష్టారుచిప్రదా ॥ అపరం శ్వేతవృంతాకం కుక్కుటాండసమంభవేత్। తదర్శాసు విశేషేణ హితం హీనంచపూర్వతః॥

వృంతాకనిషేధస్తు శ్వేతవృంతాకవిషయ ఇత్యాహమాధవః॥ అథపుష్పశాకాః॥
కందూరం శ్వేతస్య శాకం కుంభాండంచ విపర్యయేదేతి॥ కూశ్మాండం రక్త
నాళంచ పరిత్యజేత్ శాకధర్మిణి। అగ్న్యారుః కృష్ణవృంతాకం పిప్పల్యోశ్చ దత్త
మక్షయమితి నైరుకాభరణే॥ కాలశాకం ద్రోణశాకం వార్తాకం గౌరజంత
థా। బృహతీ వజ్రవల్లీచ పిత్రూణాం దత్త మక్షయమితి శ్రాద్ధదీపికాయాం॥
గౌరజం వార్తాకం పర్యుషితత్వాద్వర్జ్యం శాకం॥ కృష్ణగౌరవర్ణం శాకే శ్రాద్ధ
యోగ్యత్వశ్నానేన దండాపూపికాన్యాయేన నిత్యభోజనయోగ్యత్వమితి కేచిద్వక్త
వ్యం॥ కుంభాండం మధురకూశ్మాండం క్వచిద్దేశేషు శ్రాద్ధేపర్జ్యత్వం తత్సిద్ధభోజ
నేష్వశేషదేశశిష్టగ్రహణమస్త్యేవ॥ ఉర్వారుకం స్యాల్లఘుపిచ్ఛపథ్యం శ్లేష్మప్ర
దం పైత్యహరం బలాద్యం। కృఛ్రాపహం వస్తివిదాహనాశం తృష్ణాపహం చైవ
గదాపహంచ॥ కర్కారుకం శ్లేష్మకరం కషాయం మధురం గురు। అగ్ని
మాంద్యప్రశమనం మూత్రలం వస్తిశోధనం॥ నిహంతి కర్కోటకఫలం త్రిదో
షాన్ రోచిష్ణుతిక్తం బహుదీపనీయం। దుర్నామహిక్కాజ్వరమేహకాసశ్వా
సాపహం కుష్ఠహరం క్రిమిఘ్నం॥ భవాభిఖ్యం కారవేల్లం ఫలమనిలహరం దుర్జ
రం పైత్యకోపం శ్లేష్మప్రాణప్రదాతా గుణతరమధికం బద్ధమూత్రాపహారీ॥
స్యాత్కారవల్లీఫలమీషదుష్ణం సర్వామయఘ్నం రుచికృత్క్రిమిఘ్నం। చక్షు
ష్యమేతల్లఘుదీపనీయం దోషాపహం సింహసమానబల్యం॥ కారవేల్లం సకటు
కం దీపనం కఫవాతజిత్॥ నిష్పావస్యఫలంవాతపిత్తకృత్స్తన్యమూత్రకృత్।వృ
ష్యం ఛర్దిపవిషశుక్రఘ్నం విదాహీగురు భేదిచ। పిత్తలశ్లేష్మపిషమయుచ్ఛ్వాసోద్గ
శ్వసః। విష్టంభిదీపనధ్వంసీ నయనామయనాశనః॥ శింబీకటుత్వం పాకే స్యా
న్మధురం వాతపైత్యకృత్। స్తన్యవృద్ధికరంవృష్యం విష్టంభం గురు బృంహణం॥
అలర్కంశ్వాసకాసఘ్నం కఫపైత్యవికారజిత్। హిక్కారుచి జ్వరఘ్నంచ స
తిక్తం రేచనం లఘు॥ క్షారంకషాయం కటుకం లఘూష్ణం శ్లేష్మానిలఘ్నం క్ష
యకాసహారీ। గుల్మాన్ప్రహంత్యోదరశూలనాశంనిగ్ధకాయాఫలముగ్రవహ్నిః॥
ధాత్రీఫలం భేదినిహంతి మేహం చక్షుష్యమాయుష్య మతీవరుచ్యం। అమ్లత్వే
మాధుర్యకషాయరుచ్యం దోషత్రయఘ్నం లఘుశీతవీర్యం॥ ఆమలకంకషాయా
మ్లం మధురం శీతలం లఘు। దాహపిత్తవమీమేహశోషఘ్నంచరసాయనం॥ కా
ష్ఠధాత్రీఫలంస్వాదు కషాయంకటుకం తథా। శీతపిత్తాస్రదోషఘ్నం పూర్వో
క్తైరధికం గుణై॥ ప్రాచీనామలకంరుచ్యముష్ణంగురుమలాపహం। వాతఘ్నంక
ఫకృత్పక్వం తువరం పిచ్ఛలంమహత్॥ రోచిష్ణుపిత్తానిలఘాతిరుచ్యం హృద్యం

పటోలం మధురం విపాకే। జ్వరఘ్నం క్రిమిఘ్నం లఘుదీపనీయం ఫలం త్రిదోషఘ్నము
శంతి కేచిత్॥ దోషత్రయారోచక కఫమేహ జ్వరార్తిరోగ వ్రణపాండుశో
ఫాన్। మందానిలార్శక్రిమికామిలాశ్చ తిక్తం పటోలం వినిహంతిసద్యః॥ కఫపి
త్తహరీహృద్యా లక్ష్మీకోశాతకీ హిమా। కఫమేహక్షయశ్వాసకాసారుచివి
నాశినీ॥ బాలకోశాతకీ తద్వన్మధురా రసపాకయోః॥ సుగంధి నారంగఫలం
సుహృద్యం పిత్తప్రశాంతిం వితనోతికించిత్। సమీరగుల్మం వినిహంతి సామ్లం
రుచిప్రదం స్వాదుసమీరణఘ్నం॥ తురంగనారంగఫలంసురుచ్యం వాతఘ్నము
రోక్షస్థిరుజాపహంచ। రసాయనంస్యాదపి కించిదామ్లం మూర్చాపహంఛర్దితృ
షాపహంచ॥ జంబీరం కఫవాతఘ్నం క్రిమిఘ్నం భక్తరోచనం। తృష్ణాశూల
హరంసామ్లం ఛర్దిశ్వాసనిబర్హణం॥ పక్వంచేన్మధురం కఫార్తిశమనం పిత్తా
స్రదోషాపనుద్వర్ణ్యం వీర్యవివర్ధనంచ రుచికృత్పుష్టిప్రదం తర్పణం॥ అంబష్ఠ
స్యఫలం స్నిగ్ధమగ్నిదీప్తికరం పరం। వాతపిత్తప్రశమనం శ్లేష్మలం రుచిశుక్ల
కృత్॥ ఆమ్లంకషాయం గురురూక్షయుక్తం స్యాదగ్నిసాదంచ కరోతిరుచ్యం।
ఆనాహశూలస్య కరోతి పథ్యం గరీఫలం శ్లేష్మకరం విశేషాత్॥ కరమర్దస్య
తుఫలం పిత్తశోణితకోపనం। రోచనం దీపనం తీక్ష్ణం సుగంధి ముఖశోధనం॥ ఆ
మ్లంతృష్ణాపహం హృద్యం పిత్తలం కరమర్దకం। నాతిపిత్తకరం పక్వం శుష్కం
గురుకఫప్రదం। వాతాపహం తింత్రిణీకమామ్లం పిత్తవిలాసకృత్। విష్టంభిదీ
పనం హృద్యం సుపక్వం కఫవాతజిత్। కోలామ్లస్యఫలం బాలముష్ణవీర్యం కఫాప
హం। వాతనుద్రక్తపైత్త్యంచ కరోత్యరుచినాశనం॥ బాలంఫలం మధురమల్పత
యాకషాయం పిత్తాపహం శిశిరముచ్యమథాపివాతం। వృష్యం తదప్యనుగుణం
కృమిహారికందం పత్రంచ శూలశమనం కదళీభవంస్యాత్॥ రంభాపక్వఫలం క
షాయమధురం బల్యంచ శీతంతథా పిత్తాస్రప్రవిమర్దనం గురుతరం పథ్యం న
మందానలే। సద్యశ్శుక్రవివృద్ధిదం కృమిహరం తృష్ణాపహం కాంతిదం దీప్తా
గ్నౌ సుఖదం కఫామయహరం సంతర్పణం దుర్జరం। మహారంభాఫలం శీతం
తుష్టిదపుష్టికరంగురు। రక్తపిత్తహరం వృష్యం తీవ్రాగ్నీనాం ప్రశస్యతే॥ స్యా
త్కాష్ఠకదళీరుచ్యా రక్తపిత్తహరా హిమా। గురుర్మందాగ్నిజననీ దుర్జరామ
ధురాపరా॥ సువర్ణమోచా మధురాహిమాచ బహ్వాశనే దీపనకారిణీచ। తృ
షాపహా దాహవిమోచనాచ కఫాపహా వృష్యకరోగురుశ్చ॥ క్షుద్రరంభాఫ
లం శీతం స్వాదుపాకరసంగురు। పిత్తప్రహరదాహఘ్నం వృష్యంనాత్యర్థదీప
నం॥ గిరికదళీహిమమధురా బలవీర్యవివృద్ధిదాయినీ రుచిరా। తృట్పిత్త దాహ
శోషప్రశమనకారి దుర్జరాచగురుః॥ కృష్ణరంభాఫలంరుచ్యం కషాయంమధురం

తథా। మేహపిత్తతృషాంహంతి బృంహణంవాతలంలఘు॥ సుగంధా కృష్ణరం
భాచ స్థిరరంభాయథోత్తరం। సిందితాఖ్యఫలమాంసంతు కషాయం మధురంగు
రు। రంభాఫలత్వక్కటుకా తిక్తాపిత్తహరాలఘుః॥ నారికేళోగురుస్స్నిగ్ధశ్శీతపి
త్తవినాశనః। అర్ధపక్వం తృషాశోషశమనో దుర్జరః పరం॥ మధురంమధునారికే
ళముక్తం శిశిరందాహతృషాపిపాసహారి। బలపుష్టికరంచకాంతిమగ్ర్యాం కురుతే
వీర్యవివర్ధనంచరుచ్యం॥ పూర్వకం నారికేళం ఫలమతిమధురం దుర్జరం జంతు
కారి స్నిగ్ధంవాతాతిసారశ్రమశమనమపథ్యం సనం వహ్నిదీప్తేః। అమ్లశ్లేష్మప్ర
కోపం జనయతి కురుతే చారుకాంతింబలంచ ధైర్యం దేహస్యధత్తే ఘనమద
సకలాపర్ధనం పిత్తనాశి॥ కర్పూరం నారికేళస్య స్నిగ్ధంగురుచ దుర్జరం। దా
హవిష్టంభదం రుచ్యం బలవీర్యవివర్ధనం॥ దాహఘ్నో మధురో స్రపిత్తశమన
స్తృష్ణాతిశోషాపహస్స్వవ్యశ్వాసకఫశ్రమోదయహరస్సంతర్పణః పుష్టిదః।
వహ్నేర్మాంద్యకరో గురుర్వృషహరో హృద్యశ్చ ధత్తేబలం స్నిగ్ధో వీర్యవివర్ధ
నశ్చ కథితః పిండాఖ్యఖర్జూరకః॥ దాడిమం ద్వివిధమితిత మాధుర్యా రామ్లమేక
మపరం మధురంచ। తత్రవాతకఫకారికేలామ్లం తాపహారి మధురంకిల పథ్యం॥
దాడిమాతిమధురామ్లావ శీతాపిత్తాదిదోషజిత్। మూత్రరోధహరాచాస్యా వ
స్యా సంతర్పణీ పరా॥ గోస్తనీమధురా శీతా వృష్యాచ మదహారిణీ। దా
హమూర్ఛాజ్వరశ్వాసతృష్ణాహృల్లాసనాశని॥ అంజాసామధురామ్లాచ ... లా రుచికారిణీ। శిశిరా శ్వాసహృల్లాసనాశనీ జనవల్లభా॥ ద్రాక్షాబాలఫలం క
దుష్టవిషదం పిత్తాస్రకోపప్రదం ముఖ్యంచాల్పరసం దశాంతరగతం రుచ్యంచ
వహ్నిప్రదం। పక్వంచేన్మధురంతథామ్లసహితం తృష్ణాస్రపిత్తాపహం పక్వం
శుష్కతమం శ్రమార్తిశమనం సంతర్పణం పుష్టిదం॥ అపివ॥ శీతాపిత్తాస్రదో
షం శమయతి మధురా స్నిగ్ధయా కాంతిరుచ్యా చక్షుష్యా శ్వాసకాస శ్రమవి
షశమనీ శోషతృష్ణాజ్వరఘ్నీ। దాహభ్రాంత్యభ్రమాదీ నపహరతిపరా తర్పణీ
పక్వశుష్కా దాడిమా సంక్షీణవీర్యానపి మదనకరా కేళియుక్తాన్విధత్తే॥ దాడి
మో భవ్యమితినామాంతరం॥ ఆమంతు కైతకంరుచ్యం కఫపిత్తకరంగురు। అన్న
ప్రరోచకంహృద్యం శ్రమఘ్నమనిబర్హణం॥ పక్వంతు పిత్తహృత్స్వాదు రస
మాతపదోషజిత్। కమీరకోమ్లఉష్ణశ్చ వాంతిహృత్పిత్తకారకః। పక్వస్తుమధు
రామ్లస్స్యాద్బలపుష్టిరుచిప్రదః॥ అమృతఫలం లఘువృష్యం సుస్వాదు త్రిహృద్దే
దోషాన్। దేశేషు ముద్గలానాం బహులం తల్లభ్యతే లోకైః॥ బదరంమధురం
కషాయమమ్లం పరిపక్వం మధురామ్లముష్ణమేవ। కఫకృత్పవనాతిసారరక్తశ్ర
మశోషార్తివినాశనంచ రుచ్యం॥ ఇతిసాధారణ్యేన॥ రాజబదరస్సుమధురశ్శీ

రో దాహార్తివాతపిత్తహరః। వృష్యశ్చ వీర్యవృద్ధిం కురుతే రోషశ్రమాపనవ
హారకః॥ భూబదరీ మధురామ్లా కఫవాతవికారహారిణీ పథ్యా। దీపనపాచన
కర్త్రీ కించిత్పిత్తాస్రకారిణీ రుచ్యా॥ భూబదరం లఘుబదరం మధురామ్లం పక్వం
కఫవాతనాశనం రుచ్యం। స్నిగ్ధం జంతుకారకమివపిత్తార్తిదోషఘ్నం॥ పత్రం
తుచాదరంలేపి జ్వరపాపవినాశనం। త్వచావిస్ఫోటశమనీ బీజంనేత్రామయా
పహం॥ బీజపూరఫలమామ్లకటూష్ణం శ్వాసకాసశమనం పవనఘ్నం। కంఠశో
ధనకరం లఘుహృద్యం దీపనంచ రుచికృత్పవనంచ॥ కపిత్థో మధురామ్లశ్చ క
షాయస్తిక్తశీతలః। వృష్యః పిత్తానిలంహంతి సంగ్రాహీ వ్రణనాశనః। కపిత్థ
మామమత్యుష్ణం కంఠఘ్నం గ్రాహివాతలం। దోషత్రయహరం పక్వం మధు
రామ్లరసంగురు॥ కాపిత్థం హరిగంసితా సుమిళితం దధ్నాచ సంమిశ్రితం రు
చ్యం దీపనకారకం క్రిమిహరం శ్వాసాపహం కాసజిత్। నానాతుష్టనిబర్హణం
బలకరం పాండ్వామయధ్వంసనం సర్వవ్యాధిసమస్తమేహశమనం పైత్యప్ర
శాంతౌ హితం॥ చించాత్యమ్లాభవేదామ్లా పక్వంతు మధురామ్లికా। వాత
ఘ్నీ పిత్తదాహాస్రకఫదోషప్రకోపినీ॥ తథా॥ పక్వంతు మధురామ్లస్యాద్భేదీ
విష్టంభవాతజిత్। పక్వం చించాఫలరసో మధురామ్లో రుచిప్రదః। శోషపాక
కరో శోషే వ్రణదోషవినాశనః। చించాపత్రంతు శోఫఘ్నం రక్తదోషవ్యథా
పహం। తస్యాశుష్కత్వచః క్షారః శూలమందాగ్నినాశనః॥ జంబూఃకషాయమ
ధురా శ్రమపిత్తదాహకంఠార్తిశోషశమనీ క్రిమిదోషహంత్రీ। శ్వాసాతిసారక
ఫకాసవినాశనీచ విష్టంభకారిణిచ రోచనపాచనీచ। అక్షోటకం పరం స్నిగ్ధం
మధురం రసపాకయోః। గురూష్ణం బృంహణం వృష్యం బలం విష్టంభిరోచనం॥
హృద్యంక్షయాస్రపరదాహఘ్నం ... పిత్తలం॥ ... సమీరపిత్తఘ్నం బృం
హణం కఫకృద్గురు। ... మధురం ... రుచిశుక్రకృత్॥ శీతాఫలం
సుమధురం శీతలంపిత్తనాశనం। సుపిత్తంరుచికృద్వాతహితం నకఫకృత్పరం॥
ఆమ్రః కషాయామ్లరసస్సుగంధః కంఠామయఘ్నోష్ణకరశ్చ బాలః। పిత్తప్ర
కోపానిలరక్తదోషప్రదః ... ప్రదశ్చ॥ అపిచ॥ బాలం పిత్తానిలకఫ
కరం తచ్చబద్ధాస్థి ... దోషత్రితయశమనం సుష్టుపుష్టిప్రదంచ। ధత్తే
ధాతుప్రచయమధికం తర్పణం కాంతికారి ఖ్యాతం తృష్ణాప్రశమనమథో సా
హకారం ఫలంస్యాత్॥ తచ్చ త్రివిధా॥ రాజామ్ర మహారాజామ్ర రసాలభే
దాః॥ రాజామ్రాఃకోమలాస్సర్వే కట్వమ్లాఃపిత్తదాహకాః। సుపక్వాస్స్వా
దుమాధుర్యపుష్టివీర్యబలప్రదాః॥ తత్రామేషు త్రిషుప్రోక్తంసామ్యతేవరసో
చ్చయాత్। గుణాధిక్యంచ విజ్ఞేయం పర్యాయామత్తరోత్తరం॥ కించ॥ బాలం

రాజఫలం కఫాస్రపవనశ్వాసాతిపిత్తప్రదం మధ్యం తాదృశమేవ దోషబహులం భూయః కషాయామ్లకం। పక్వంచేన్మధురం త్రిదోశమనం తృష్ణావిదాహశ్రమశ్వాసారోచకపాచకం గురుహిమం వృష్యంచ చూతాహ్వయం॥ ఆమ్రత్వచాకషాయాశ్చ మూలంసౌగంధిశీతలం। రుచ్యంసంగ్రాహిశిశిరం పుష్పంతు రుచిదీపనం। అతిసారహరంపిత్తం ప్రమేహాస్రనుత్పరం। అసృగ్దృష్టిహరం శీతం రుచికృద్గ్రాహిశీతలం। ఆమ్రమామం త్వచాహీన మాతపేతీవ శోషితం॥ అమ్లం స్వాదుకషాయంస్యాద్భేదనం కఫవాతజిత్। పక్వంతుమధురం వృష్యం స్నిగ్ధం గురుబలప్రదం। గురువాతహరం హృద్యం వర్ణ్యంభవతి శీతలం। కషాయానురసంవహ్నేశ్శ్లేష్మశుక్రవివర్ధనం। తదేవవృక్షసంపక్వం గురువాతహరంపరం। మధురామ్లరసంకించిద్భవేత్పిత్తప్రకోపనం।ఆమ్రంకృత్రిమపక్వం యద్భవేత్పిత్తవినాశనం। రసస్యామ్లశ్చ హానేశ్చ మాధుర్యాచ్చ విశేషతః। చోషితం తత్పరం రుచ్యం బలవీర్యకరంలఘు॥ శీతలంశీఘ్రపాకిస్యాద్వాతపిత్తహరంపరం। తద్రసోగాలితోబల్యో గురుర్వాతహరస్సరః। అహృద్యస్తర్పణోతీవ బృంహణః కఫవర్ధనః। తస్యఖండం గురుపరం రోచనం చిరపాకిచ।మధురంబృంహణంబల్యం శీతలంవాతనాశనం॥ తథా॥ వాతపిత్తహరంరుచ్యం బృంహణం బలవర్ధనం। వృష్యంవర్ణకరంస్వాదు దుగ్ధయుగ్గురుశీతలం॥ మందానిలత్వం విషమజ్వరంచ రక్తామయం బద్ధగుదోదరంచ। ఆమ్రాతియోగో నయనామయంచ కరోతితస్మాదతితాని నాద్యాత్॥ పక్వస్య సహకారస్య కటువిస్తారితోరసః। ఘర్మశుష్కో మృదుర్దత్త ఆమ్రాతక ఇతిస్మృతః॥ ఆమ్రావర్తనిషధర్తివాతపిత్తహరస్స్మృతః। రుచ్యస్సూర్యాంశుభిః పాకాల్లఘుశ్చసహకీర్తితః॥ ఆమ్రబీజంకషాయంస్యాల్లఘ్వతీసారనాశనం। ఈషదమ్లంచమధురం తథాహృదయదాహనుత్॥ ఆమ్రస్యపల్లవంరుచ్యం కఫపిత్తవినాశనం॥ అథ సాధారణ్యేన ఫలగుణాః॥ ఫలేషు పరిపక్వం యద్గుణవత్తదుదాహృతం। బిల్వాదన్యత్రవిజ్ఞేయమామం తద్ధిగుణాధికం॥ ఫల్యతుల్యగుణంసర్వం మజ్జాతమపి నిర్దిశేత్। ఫలంహిమాదిదుర్వాతవ్యాలకీటాదిదూషితం॥ అకాలజం కుభూజంచ పాకాతీతం నభక్షయేత్। ప్రోక్తం రంభాగర్భకాండశ్లేష్మలం వహ్నిసాధనం। తీక్ష్ణోష్ణం సార్షపం నాళం వాతశ్లేష్మవ్రణాపహం। కటుక్రిమిహరం కందు కష్ఘ్నం రుచికారకం॥

ఫలగుణములు.

ఇటుపైని ఫలగుణములను జెప్పుచున్నారము. బూడిదెగుమ్మడికాయ ప్రమేహమును మూత్రకృఛ్రమును మేహరాళ్లను హరించి మలమూత్రముల

ను శోషింపజేసి పిపాసనణచి చిక్కినశరీరములకు పుష్టితెచ్చి వీర్యవర్ధనమై అ రుచిని హరించి స్వాదై బల్యమై పైత్యహారమైయుండును. లతాఫలములలోని ది బహుయోగ్యమైనది.

లేతగుమ్మడికాయ పైత్యహరము- సగము ముదిరినది కఫహరము- పం డినది లఘువై వెట్టజేసి యుప్పు దీపనమై పొత్తికడుపులో దోషము నుంచక సకలదోషములను హరించి రోగవికారము గలవారికి పథ్యమై హృద్యమై యుండును.

లేతపనసకాయ వగరై మధురమై గురువై కొవ్వును శ్లేష్మమును బు ట్టించి బలకరమై పిపాసా దాహవాత పిత్తహరమై యుండును. ఉప్పు మొదల గువాటితో కూడినది మిక్కిలి రుచినిగలిగించును. సగము ముదిరినది గురుత్వము ను జేయును. మదనపాలక్షుంటు గాందు పనసపండు శీతలమై దట్టమై పైత్య వాతహరమై బలశుక్లకరమై రక్తపిత్తక్షయక్షతములను నశింపజేయును. పచ్చి ది మలబద్ధమును వాతమును గురుత్వమును జేయును. పనసగింజలు మధురము లై వీర్యవృద్ధిని గురుత్వమును తేజస్సును జేసి మలమూత్రమోచనమును జేయు ను. పనసపంటితొనలు పైత్యహరము వీర్యకరము శ్లేష్మవాతహరము. పరిప క్వముగు పనసపండు మధురమై చిక్కనై రక్తవీర్యకరమై శ్రమదాహహరమై రుచికరమై మలబద్ధకారియై వేగముగ జీర్ణించకుండును. గ్రంథాంతరమందు పనసగింజలించుకవగరు- మధురము- గురుత్వవాతకారి- రుచ్యము- త్వగ్దోషహ రమై పనసపంటివికారమణచును. పనసపండుపొట్టు వీర్యకరము- త్రిదోషహ రము. గుల్మరోగికిని మందాగ్నికిని విశేషించి పనసపండు వర్జింపవలయును. పరిపక్వముగు పనసపంటిపొట్టు యుండించినది పనసావర్తమందురు అది ఫలగు ణమునే జేసి యించుకలఘువై యుండును.

అగసికాయ లేతది రుచ్యము- పైత్యకఫక్రిమిహరము- నేత్రక్రిమిరోగి కి ప్రశస్తము- సగము ముదిరినకాయయు దీనిపువ్వును లఘువు.

వంకాయ నిప్పులమీదకాల్చినది యించుకపైత్యమునుజేసి కఫమేదోవా తములనుహరించి లఘువై దీపనమును జేయును. ఇదియె యుప్పుగలిపి నూనియ నువేచినది గురుత్వమును మెరుగును, జేయును. వంకాయ లేతది పథ్యము- చ క్షుష్యము- సర్వదోషహరము. ఇంచుకముదిరినది పైత్యకరము- మిగుల ముదిరి నది వాతకరము. వంగపంటివరుగు నూనియతో వేచినది రుచికరము. తెల్లవం కాయ కోడిగుడ్డువలెనుండును- ఇది మూలశంకరోగములందు విశేషించి హి

తము. మిగిలినవంకాయకంటె నిడితక్కువది. వంకాయను భక్షించరాదనుని షేధము తెల్లవంకాయవిషయమని మాధవాచార్యులవారనిరి. అడిగనకనే దేవలుడు తెల్లవంకాయనున్ను, తియ్యగుమ్మడికాయనున్ను వర్జింపవలయునవెను. గుమ్మడికాయయున్ను, నల్లవంకాయయున్ను పితృదేవతార్హమని వైదికాభరణమనుగ్రంథమందున్ను, కొండవంకాయ శ్రాద్ధయోగ్యమని శ్రాద్ధదీపికయందున్ను చెప్పుటచేత నప్పాలుండినదండమును మెలుకలుదినినవనునప్పుడప్పాలుదినినవని వేరె చెప్పనక్కరలేదనే న్యాయము చొప్పున నల్లవంకాయయు, కొండవంకాయయు నిత్యభోజనోపయోగములని చెప్పనక్కరలేదు. తియ్యగుమ్మడికాయను గొన్నిదేశములవారు శ్రాద్ధములందు వర్జింతురు. నిత్యభోజనమునందన్నిదేశములవారును గ్రసించుదురు.

దోసకాయ మధురము- పథ్యము- శ్లేష్మకరము- పైత్యహరము- మూత్రకృఛ్రహరమై పొత్తికడుపులో మంట, పిపాస మొదలగువాటిని హరించును. ముల్లుదోసకాయ శ్లేష్మకరము. ఇంచుకమధురము- గురుత్వకారి- అగ్నిమాంద్యము నణచును- మూత్రకారి- పొత్తికడుపును శుభ్రపరచును.

ఆగాకర చేదు- త్రిదోషహరము- రుచికరము- దీపనము- దద్రు హిక్కా జ్వర మేహ కాస శ్వాస కుష్ఠక్రిమిహరము. కాకరకాయ భేదము వాతహరము- జీర్ణించక పైత్యశ్లేష్మమును గురుత్వమును బలమును జేసి మూత్రబంధమును హరించును. పెద్దకాకరికాయ యించుకవేడి జేసి సకలరోగములను హరించి రుచ్యమై క్రిమిదోషహరమై చక్షుష్యము- లఘువు- దీపనము- సింహసమానబలమును జేయును. పొట్టికాకరించుకచేదు- దీపనము- కఫవాతహరము.

అనపచిక్కుడు వాతపైత్యస్తన్యమూత్రవృద్ధికరము- శ్లేష్మ విశుక్లహరము- విదాహ గురుత్వ విరేచనకారి- రుచ్యము- గళరోగకారి- జఠరమును నేత్రరోగమును నశింపజేయును. చిక్కుడుకాయలు వగరు- మధురము- వాతపైత్యస్తన్యవీర్యగురుత్వమలబంధవృద్ధులను జేయును.

ఉస్తికాయ శ్వాసకాసకఫపైత్యవికారారుచిహిక్కాజ్వరహరమై చేదై లఘువై రేచకమై యుండును.

వాకుడుపండు వుప్పనై వగరై వట్టగలిగి యించుకవేడిజేసి శ్లేష్మవాతక్షయకాస గుల్మోదరములను నశింపజేసి కఠినమగు పథ్యమై యుండును.

ఉశిరికాయ రేచకము- మేహహరము- చక్షుష్య మాయుష్యకరము- రు

చ్యము- భిల్లన- మాధుర్యము- వగరునుగలిగి దోషత్రయహారియై లఘువై శీ
తలము- వీర్యవృద్ధికరము. రసపుశిరికాయ స్వాద్వై వగరై కారముగలిగి శీతమై పై
త్యమును రక్తదోషమును హరించి పయినచెప్పినదానికంటె గురుత్వమును జే
యును. ఎండబెట్టిన పుశిరికపల్కు రుచ్యము- ఉష్ణము- గురుతరము- మలదోష
వాతకఫహరము. పరిపక్వమైన పుశిరికాయ వగరై చిక్కనై బహుగుణము
నుజేయును.

పొట్లకాయ రుచ్యము- పైత్యవాతహరము- హృద్యము- పాకమందు
మధురము- జ్వరక్రిమిదోషహరము- లఘువు- దీపనము- త్రిదోషహరమని గొం
దరందురు. చేదుపొట్లకాయ త్రిదోషారోచకకుష్ఠమేహజ్వరాక్షిరోగ వ్రణశో
ఫ పాండుమందాగ్ని మూలశంకా కామిలాక్రిమిహరము.

బీరకాయ కఫపిత్తహరమై హృద్యమై లఘువై చలువజేసి కుష్ఠమేహ
క్షయశ్వాసకాసారుచిహరము. గుత్తిబీరకాయ రసపాకమందు మధురమై పై
గుణమునే జేసును.

నారంజికాయ సుగంధి- హృద్యము- పైత్యవాతగుల్మహరము- పులు
సుగలిగి రుచ్యమై యుండును. తురంజీదబ్బకాయ రుచ్యము- వాతమూలశం
కాహరము- రసాయన మించుక పులుసుగలి మూర్ఛా ఛర్ది పిపాసాహరమై
యుండును. నిమ్మపండు వగరులేక కఫపైత్యరక్తదోషహరమై వీర్యమును శ
రీరకాంతిని రుచిని బుష్టిని దృష్టిని జేయును.

అంబాలపుకాయ జఠరదీప్తికరము- వాతపైత్యహరము- శ్లేష్మ రుచిశు
క్లకారి. గరుగుకాయ పులుసు వగరు గురుత్వము అగ్నిమాంద్యము రు
చి శ్లేష్మమును గలిగించి అనాహసూలకు పథ్యమైయుండును. కరమర్దఫలము
పైత్యరక్తప్రకోపమును రుచిని దీపనమును వేడిని ముఖశుద్ధిని జేసి సుగంధి
యై యుండునది పక్వమైన మిక్కిలి పైత్యమును జేయు నెండిన గురుత్వకఫము
ను జేయును.

చింతకాయ వాతహరము- పులుసు- పైత్యకరము- వీర్యము వేడిని దీప
నమును జేసి హృద్యమైయుండు నిమిగులపక్వమైన కఫవాతములను హరించు
ను. చింతపండుపులుసుతో మధురరసముగలిగియుండిన వాతహరమై దాహక
ఫరక్తదోషములనుజేసి రేచకమై యుండును. దీనిరసము లేపుజేసిన పొంగుల
ను వ్రణములను బోగొట్టును. చింతాకుదంపి యుడికించికట్టిన వాపురోగము

ను రక్తమును బోగొట్టును- దీనియందు బెరడు కాల్చినరోయి శూలమందాగ్నులను హరించును. కోలామ్లము లేతది వేడిని వీర్యమును కఫమును వాతమును హరించును- రక్తపైత్త్యమును జేసి రుచిని జేయుదు.

అనటికాయ లేతది మధురమైనప్పటికిని చిన్నదిగావున వగరై పైత్త్యమును హరించి చలువను రుచిని జేయును. ప్రొద్దూట భుజింపక తక్కువగా సీగుణమునే జేయును. దుంప క్రిములను, ఆకు శూలలను హరించును. పరిపక్వమగు ననటిపండు సువాసనగలిగి మధురమై బల్యమై శీతలమై పిత్తరక్తకఫక్రిమిహరము- గురుతరము- మందాగ్నిగలవానికపథ్యమగు నవుడే శుక్లవృద్ధిని పిపాసాశాంతిని దృప్తినిజేసి జఠరమధికముకలవానికి సుఖకరము. బొంతనటిపండు శీతలము తుష్టిపుష్టి గురుత్వవీర్యవృద్ధికరము- రక్తపిత్తహరము- తీవ్రాగ్నికి ప్రశస్తము. కొమ్మనటిపండు రుచ్యము- మధురము- రక్తపైత్త్యహరము- శీతలము- గురుత్వమందాగ్నిజనకము- దుర్జరము. పచ్చనటి మధురము- శీతలము- బల్యము- అన్నముతోదినిన దీపనకరము- పిపాసా దాహ మోచనము- కఫవీర్యగురుత్వకరము. చిన్ననటి శీతలము- స్వాదు- పరిపాకమందు రసవత్తరము- గురుత్వ పైత్త్యదాహాపహము- వీర్యావహమగ్నిమాంద్యకరము. కొండనటి శీతలము- మధురము- బల్యము- వీర్యవృద్ధి- రుచికారి- పిపాసాపిత్త దాహశోషశమనము- గురుత్వాజీర్ణకరము. నల్లనటి రుచ్యము- సుగంధి- మధురము- మేహపైత్త్యపిపాసాహరము- వృద్ధిని వాతమును లఘుత్వమును జేయును. సుగంధముగల నల్లనటి కొండనటియు ననటిఫలములలో నొకదానికంటె నొకటి నిందితములు. అనటిపండు త్వక్కు వగరై చేదై పైత్త్యహరమై లఘువై యుండును.

కొబ్బరికాయ గురుత్వము చమురును గలిగి శీతపైత్త్యమును హరించును. సగము ముదిరినది పిపాసాశోషశమనమై జీర్ణించకుండును. మధునారికేళము మధురము- శీతలము- దాహపిపాసాపైత్త్యహరము- బలపుష్టి కాంతి వీర్యవృద్ధికరము- రుచ్యము. మాధ్వీకనారికేళఫలము అతిమధురము- వేగముగ జీర్ణించక క్రిమిజనకమై శరీరమునకు మెరుగు తెచ్చి వాతాతిసారశ్రమ జఠరాగ్నిశమనమై దేహస్థైర్యమదనవికారవర్ధనమై పైత్త్యమును హరించును. కర్పూరనారికేళము చమురుగలిగి గురువై జీర్ణించక దాహమలబంధరుచి మలవీర్యవృద్ధులను జేయును.

పిండఖర్జూరము మధురము- దాహపైత్త్యపిపాసాశోభస్వేదశ్వాసకఫ

శ్రమలను హరించి తృప్తి పుష్టి వహ్నిమాంద్యశుక్లత్వబలవీర్యవర్ధనమై తమురు గలిగి హృద్యమై విషహరమై యుండును.

దాడిమఫలము రెండువిధములు- తియ్యనిది పుల్లనిదియు నిందుపుల్లనది వాతకఫహరము- తియ్యనది వా[illegible]పహరము- పథ్యము.

ద్రాక్షాఫలము మధురమ్లము- శీతపైత్యదోష మూత్రబంధహరము- రుచి తృప్తి వీర్యవృద్ధికరము. గోస్తనియను కిసుమిసిపండు మధురము- శీతలము- హృద్యము- మదహర్షకరము- దాహ మూర్ఛా శ్వాస పిపాసా హృదయకంపహరము. అంజూరపండు మధురామ్లసంయుక్తము- రుచికారి- రసయుక్తము- శీతలము- శ్వాసహృద్రోగనాశము- జనప్రీతికరము. ద్రాక్ష లేతది యించుకవెట్టజేసి పైత్యరక్తవిషోపద్రవకారియగును. సగము ముదిరినదియించుకరసముగలిగియుండును. దోరగానున్న జఠరాగ్నిదీప్తికరము. పరిపక్వమైతే మధురామ్లరసయుక్తము- పిపాసారక్తపైత్యహరము- పక్వమైయుండినది శ్రమార్తిహరము- తుష్టిపుష్టికరము. మరియును చల్లనై పైత్యరక్తదోషహరమై శరీరకాంతి నైగనక్యకరమై రుచ్యమై నేత్రహితమై శ్వాసకాసశ్రమవిషశోభ పిపాసాజ్వర దాహోద్మానభ్రమాదులహరించి తృప్తిని జేయును. ఈపండియుండిన ద్రాక్షాఫలము క్షీణవీర్యులను మన్మథకళాకేళీయుక్తులను జేయును. దీనికి ద్రాక్షాఫవ్యమని నామాంతరము గలదు.

అనాసపండు పచ్చిది రుచి- కఫపిత్త గురుత్వాన్న ప్రరోచనాహ్లాదకము- శ్రమక్లేశహరము. పక్వమగునది పైత్యహారి- స్వాదురసము- ఎండనుండు వారికి నిండుగ దండిజేయును. కమీరకమనుఫలము లేతది పులుసు వెట్టయును గలిగి వాంతినిహరించి పైత్యమునుజేయును. పక్వమైన కమీరకఫలము మధురామ్లరసయుక్తము- బలపుష్టిరుచిప్రదము. అమృతఫలము లఘుత్వము- వీర్యవృద్ధి స్వాదుగలిగి త్రిదోషహరమగును. ఈఫలము మద్దరదేశమందు బహుళముగా సంభవించును.

రేగుపండు మాధుర్యము- వగరు- పులుసుగలిగియుండును. పక్వమైనది మధురామ్లరసయుక్తమై వెట్టకఫమునుజేసి వాతాతిసార రక్తశ్రమశోషార్తిశమనమై రుచ్యమైయుండును- ఇది సాధారణగుణము- విశేషమును జెప్పుచున్నారము. గంగరేగుపండు మధురమై శీతమై దాహార్తి వాతపిత్తహరమై రక్తవీర్యవృద్ధికరమై శ్రమనణచును. భూబదరియన బొమ్మరేగు- దీనిఫలము మధు

రమామ్లము- కఫవాతహరము- పైత్యము- దీపనము- పాచనము- ఇంచుక పైత్యరక్తములను జేయును. రుచ్యమైయుండును. భూబదరీఅనగా చిరురేగు మధురమామము- ఇదిపక్వమైన కఫవాతహరమై రుచ్యమై స్నిగ్ధమై క్రిమికరమై యించుకపైత్యదోషమునుహరించును. రేగాకు లేపునకుమంచిది- జ్వరదాహనాశకము- రేగుత్వక్కు- పొక్కులనుబోగొట్టును. దీనిగింజ నేత్రరోగమును బాగుజేయును. బీజపూరమనగా దబ్బపండు పులుసుకలిగి వేడిజేసి శ్వాసకాస వాతశమనమై కంఠమును బాగుజేసి లఘువు- హృద్యము- దీపనము- రుచికారి- పాచకమైయుండును.

వెలగపండు మధురము- ఆమ్లము- ఇంచుకవగరుగలిగి శీతలము- వీర్యవృద్ధికరము- వాతపైత్యహరము- మలబంధకారి- వ్రణహారి యగును. పచ్చివెలగకాయ యించుకవెట్టజేసి గళగ్రాహియై వాతమునుజేయును. పరిపక్వమగు వెలగపండు మాధుర్యముగలది దోషత్రయహారియగును. పుల్లనది గురుత్వమునుజేయును. వెలగపండుగుజ్జు పంచదార పెరుగుతో గలపినది రుచ్యము దీపనము- క్రిమి శ్వాస కాస నానాతృష్ణ పాండు మేహ పైత్య శమనమై బలమును జేయును.

నేరేడుపండు వగరు- మధురము- శ్రమపైత్యదాహగళరోగక్రిమిశ్వాసాతిసారకఫవినాశకము. బంధకారియైనను రోచనము- పాచనముజేయును. అక్షోటకఫలము రేచకము- మధురము- గురుత్వమును, వేడిని, వృద్ధిని, వీర్యమును, బలమును, రుచిని జేయును. అకరోటుపిండి హృద్యమై క్షయరక్తవాతదాహమును గొట్టి రక్తపైత్యములను జేయును. సేబు అనేపండు వాతపైత్యహరము- వృద్ధికఫగురుత్వకరము. పరిపక్వమైనది మధురము- శీతలము-రుచి-శుక్లవృద్ధికరము. శీతాఫలము మధురము- శీతలము- పైత్యహరము- రుచికరము- వాతకఫకరము.

మామిడిపిందె వగరు- పులుసు- సువాసనగలిగి గళరోగహారియై వేడిపైత్యప్రకోపము వాతరక్తదోషమునుజేసి యరుచినిబుట్టించును. మామిడిపండు త్రిదోషహరము- పుష్టిని, ధాతువృద్ధిని, తృప్తిని, కాంతిని, పిపాసాశాంతిని జేయును. ఇది రాజామ్రమనియు, మహారాజామ్రమనియు, రసాలమనియు మూడుభేదములు. రాజామ్రము కోమలమై యుండును. కట్వామ్లము పైత్యదాహములను జేయును. పక్వమగునది రుచిని, మాధుర్యమును, పుష్టిని, వీర్యమును జేయును. ఈమూడువిధములగు భేదములలో నొకదానికంటె నొక

టి రసాధిక్యముగుటవలన నుత్తరోత్తరము గుణాధిక్యముగునని తెలియదగును. ఈరాజామ్రఫలపిందె కఫరక్తవాత శ్వాసాతిపైత్యకరము. సగము ముదిరినది అట్టిగుణమునే జేసి వగరు పులుసు నెక్కువై యుండును. పక్వమైనది త్రిదోష శాంతిమొదలగు పూర్వోక్తగుణమును జేయును. మామిడితొక్కు వగరుగలి గియుండును. పేరు సువాసనగలిగి శీతలమై మలబంధకారియై యుండును. పు ష్పము రుచిని, దీపనమును బుట్టించును. అతిసార పైత్యమేహరక్త దోషములను హరించి శీతలమై రుచికరమై మలబంధమును జేయును. పచ్చిమామిడివరుగు పులుసుగలిగి స్వాదు వగరు కఫవాతహరము భేదీకరము. పండువరుగు మధు రము- వీర్యవృద్ధికరము- గురుత్వబలకరము- వాతహరము- హృద్యము- కాం తికరము. చెట్టునపండినపండు గురుత్వవాతములనుహరించును. ఇంచుకమధుర మై పులుసుగలిగి పైత్యప్రకోపమును జేయును. కావులోపండినపండు పైత్య హరము- పులుసుగుణముపోయి మాధుర్యము వచ్చును గావున గుణమును జే యును. మరగినరసము రుచి బలవీర్యలఘుత్వకరము. శీతలము- జీర్ణకారి- వా తపైత్యహరము. మామిడిపళ్లరసము వడపోసినది బలమును గురుత్వమును విరే చనమును జేసి వాతమునుహరించును. తృప్తిని వృద్ధిని కఫమును జేయును. శో తకాయముక్కు గురుత్వమునజీర్ణము రుచిని వృద్ధిని బలమును చల్లదనమును వాతహరమును విరేచనమును జేయును. ఈరసము పాలతో పుచ్చుకొనిన వా తపైత్యహరము- రుచ్యము- వృద్ధి- బలవీర్యకాంతి-స్వాదుకరమగును- శీతలము ను జేయును. ఇంచుకవాతరోగము విషమజ్వరము రక్తరోగము ఉదరము బద్ధ గుదనామకోదరము నేత్రరోగము గలవారు దీన్ని వర్జించవలయును. అది రో గములను వృద్ధిబొందించును. తియ్యమామిడిపళ్లరసము యెండించినది యన గా తాండ్ర ఇది పిపాసావాంతిపిత్తహరము- రుచ్యము- సూర్యకిరణతప్తమైనది గావున లఘువై యుండును. మామిడిగింజ వగరు లఘువు యించుక పులుసుగల మధురము హృదయదాహాతిసారనాశనము. మామిడిచిగురు రుచ్యము కఫపై త్యహరము.

ఇటుమీద ఫలగుణములను సామాన్యముగ జెప్పుచున్నారము. ఫలము లయందు పరిపక్వమైనవానిగుణము యేది జెప్పబడినదో ఒకమారేడుగాయకు తప్ప తక్కిన్నాపచ్చికాయలయందు ద్విగుణాధిక్యముండును. ఫలగుణముతో స మముగ గుజురును గుణమునుజేయును. మంచు, దుష్టవాతము, పాము, పురు గు మొదలగువాటిచే దూషితమును అకాలమందు పుట్టినదియును కుచ్చితపు భూమియందు పుట్టినది యెండినను మిగులపండినదియును ఫలము దినదగదు.

అనటిదూట శ్లేష్మమును, మందాగ్నిని జేయును. అవకాడలు వేడిమిజేసి వాతశ్లేష్మవ్రణములను హరించును- క్రిమికండూకుష్ఠులను బోగొట్టును.

అథ కవకం॥ భూస్ఫోటకవకంఛత్రం భూమిఛత్రం శిలీధ్రకం । క్షితిగోమయకాష్ఠేషు వృక్షాదిషుచ తద్భవేత్॥ శ్రేష్ఠాశ్శుచిస్థలీకాష్ఠవంశగోవ్రజసంభవాః। నాతిదోషకరాస్తేస్యుశ్శేషాస్తేభోజ్యవిగర్హితాః॥ భూకందస్త్వతిదోషలాఇతి వాగ్భటస్త్వవిశేషాత్సర్వాణి నింద్యానీత్యుక్తవాన్ ॥ భూకందః భూస్ఫోటః కవకఇతియావత్॥ మనురపి॥ కవక మభక్ష్యం ద్విజైరితీరితవాన్॥ లశునం గృంజనంచైవ పలాండుం కవకానిచ। అభక్ష్యాణి ద్విజాతీనామమేధ్యప్రభవానిచేతి॥ కఫంపిపర్తి పూరయతీతిపలాండుః। పౄపాలనపూరణయోః। అశ్యతే భుజ్యతఇతి లశునం। అశభోజనే। గృంజ్యతే శబ్ద్యతే గృంజనః । గృజిశబ్దే॥ లశునందీర్ఘపత్రంచ పిచ్ఛగంధో మహౌషధం । పరణ్యశ్చ పలాండుశ్చ లతార్కశ్చ పరాకికా । గృంజనం యవనేష్టశ్చ పలాండోర్దశ జాతయఇతిసుశ్రుతేనోక్తత్వాత్ దశవిధలశునాశనేన ప్రత్యవాయీస్యాన్నరః॥ గృంజనంపత్రవిశేషః తదీయంచూర్ణం గాయకాః కంఠశుద్ధ్యర్థం భక్షయంతి। వేశ్యాశ్చ మదాద్యర్థం। మూలవిశేషోవా గృంజనాపరపర్యాయఇతి మాధవః॥ లశునాశనేనాతీవ స్త్రీవ్యసనాదిక ముపపద్యతఇతిచ కామవృత్తి సంకోచహేతోరభక్ష్యత్వం॥ అమేధ్యప్రభవాభక్ష్యకారణమస్మాభి శ్శౌచప్రకరణే ప్రకటీకృతత్వాత్పునరప్రపంచితం॥

ఇటుపైని కవకమును జెప్పుచున్నారము. కవకమనగా పుట్టకొక్కు ఇది భూమిబద్దలై గొడుగులవలె పుట్టును. గోమయమందు భూమియందు కఱ్ఱలను వెదుళ్లయందు గోష్ఠమందును బుట్టును. ఇవి మిక్కిలిదోషమును జేయును. మిగిలినస్థలములనుబుట్టినవి శ్రేష్ఠములుగావు. పైవాటికంటె నింద్యములు. ఈ పుట్టకొక్కు విశేషదోషకారియని యవిశేషముగ వాగ్భటుడు జెప్పెను. మనువుగారు పుట్టకొక్కు బ్రాహ్మణాది ద్విజులకభక్ష్యమని జెప్పిరి- ఎట్లనిన- లశునమనగానుల్లిపాయ. గృంజనమనగా గాజరి, లేక గంజాయి. పలాండుననతెల్లనియుల్లి. కవకమన పుట్టకొక్కు. ద్విజాతులకివియు నపవిత్రస్థలమందుబుట్టినవియు నభక్ష్యములని జెప్పుచున్నవి. కఫమును పూరించునది పలాండువు- పౄధాతువునకు పాలనము పూరణమునర్థములు. అశధాతువునకు భోజనమర్థము గావున భుజింపబడునది లశునమనబడును. గృజధాతువునకు శబ్దమర్థము- శబ్దమునుబుట్టించు గావున గృంజనమనబడును. లశునము, దీర్ఘపత్రము, పి

చ్ఛగంధము, మహౌషధము, హరిణ్యము, పలాండువు, లతార్క, పరాకికా, గృంజనము, యవనేష్టము పదివిధములై పలాండుజాతియుండునని సుశ్రుతము న జెప్పుటచేత నివి భక్షించిననరుడు ప్రత్యవాయియగును. గృంజనమనగా గంజాయి ఆకు- దీనిచూర్ణమును కంఠశుద్ధికొరకు గాయకులున్ను, మదము జేయుటకు ముదముతో పణ్యముదితలున్ను భక్షించెదరు. లేక గాజరియనుదుంపైన నగునని మాధవాచార్యులవారనిరి. ఉల్లిపాయలు భక్షించిన స్త్రీవ్యసనమతిశయించునని కామవ్యాపారమును తగ్గించుటకు నభక్ష్యమని చెప్పుట. అమేధ్యస్థలమున బుట్టినదాని నభక్ష్యమనుటకు హేతువును శౌచప్రకరణమున బ్రకటము జేసితిమి.

ఉపదంశాః.

అథోపదంశాః॥ తత్ర॥ స్వాద్వమ్లం విశదంహృద్యం తీక్ష్ణోష్ణం భక్త రోచనం। స్నిగ్ధం సుగంధం నారంగం బల్యం శ్లేష్మానిలక్రిమీన్। జయేదరుచినప్లీహక్రమాన్గుర్వగ్నికృత్సరం॥ జంబీరంస్వాదమ్లతీక్ష్ణం సుగంధం దంతహర్షణం। దీపనం రోచనం భక్తం పాచనం ముఖశోధనం। తృష్ణాశూలకఫక్లేశఛర్దిశ్వాసకృమిప్రణుత్। వాతశ్లేష్మవిబంధఘ్నం వర్ణ్యం బలకరంపరం॥ మధురోమధుజంబీరశ్శిశిరః కఫపిత్తజిత్। తుష్టికృత్తర్పణోవృష్యశ్శ్రమతృడ్దాహదోషజిత్ ॥ అమ్లం కందూకంనింబూకం గుల్మశ్లేష్మామవాతజిత్। వర్ణ్యంరుచ్యాగ్నికృత్పక్వం కంఠరుక్ఛర్దికాసజిత్॥ బాలం త్రిదోషాస్రకరం మధ్యం తాదృగ్విధం భవేత్॥ సహకారఫలంబల్యం కషాయామ్లం కఫప్రణుత్। వాతపిత్తహరంరూక్షం పీనసారుచికృద్గురు॥ ఉదాప్రమ్రం బాలమత్యుష్ణం కటుపాకే సమీరజిత్ । కఫపిత్తహరంరుచ్యం కదుష్ణం రక్తశోషణం॥ లవణామ్రఫలంరుచ్యం దీపనం వాతనాశనం। శ్రమక్లమహరం హృద్యం మదమూర్ఛాప్రలాపజిత్ ॥ మావికామ్లాకషాయోష్ణా కంఠ్యావాతబలాస్రజిత్ । రుచ్యాగ్నిదీపనీజ్ఞా వ్రణే కంఠామయే హితా॥

ఊరగాయలగుణములు.

ఇటుపై నూరగాయలను జెప్పుచున్నారము. ఊరగాయ వుల్లనైనది స్వాదు- విషహరము- హృద్యము- వెట్టజేయును- అన్నమును రుచింపజేయును. నారింజ ఊరగాయ సుగంధము- స్నిగ్ధము- బలకరము- శ్లేష్మవాతక్రిమి ప్లీహారుచిశ్రమహరము- గురుత్వకారి- జఠరమును వృద్ధిబొందించి విరేచనమును జేయును. నిమ్మకాయ ఊరగాయ వుల్లన- వెట్ట- సుగంధము- దంతహర్షము- దీ

పనము- రుచికరము- అన్నమును జీర్ణింపజేయును- ముఖమునుశుద్ధిపరచును. పి పాసాశూలకఫశ్రమచ్ఛర్ది శ్వాస క్రిమిహరము- వాతశ్లేష్మ మల బంధహరము- కాంతిబలకరము. తియ్యనిమ్మపండూరగాయ మధురమై- చల్లనై- కఫపైత్య హరమై- తుష్టి పుష్టి వీర్యవృద్ధి యును జేసి శ్రమపిపాసాదాహదోషకరము. పె ద్దనిమ్మపండూరగాయ పుల్లనై గుల్మశ్లేష్మాశ్మ వాతకంఠరోగ ఛర్దికాసలనుగొ ట్టి కాంతి రుచి జఠరములను వృద్ధిబొందించును. నేతనిమ్మకాయఊరగాయ త్రి దోషకరము- మధ్యమమట్టిగుణమునే జేయును. తియ్యమామిడి ఊరగాయ బ లకరము- వగరు- పులుసు- త్రిదోషహరము. పీనసగురుత్వరుచికరము. పుల్ల మామిడి లేతఊరగాయ మిక్కిలివెట్టజేసి కటువై వాతకఫపైత్యములనుహరిం చి రక్తమును బోషింపజేయును. మాగాయ రుచ్యము- దీపనము- వాతహర ము- శ్రమక్లేశమదమూర్ఛాప్రలాపహరము- హృద్యము. మావికయనునది పు ల్లనై వగరుగలిగి వెట్టజేసి కంఠమునుబాగుజేసి వాతబలరక్తములను బోగొట్టి రుచ్యగ్నిదీపనమై వర్ణమును జేయును- వ్రణరోగికి గళరోగికి హితము.

మాంస ప్రకరణమ్.

అథ మాంసభక్షణవిధిం వ్యాఖ్యాస్యామః॥ అథేతి సిద్ధాన్నసూపభక్ష్య దశవిధశాకవివేచనానంతరమితి॥ మన్యతే బలకరమితి మాంసం మనజ్ఞానే॥ త దుక్తం శ్రీమహాభారతే॥ నమాంసాత్పరమంకించిద్రసతో విద్యతేభువి। కృశక్షీ ణాభితప్తానాం గ్రామ్యధర్మరతాత్మనాం। అధ్వనాకర్శితానాంచ నమాం సాద్విద్యతేపరం। సద్యోవర్ధయతేప్రాణాన్ పుష్టిమగ్ర్యాందదాతిచ। నభక్ష్యో భ్యధికఃకశ్చిన్మాంసాదస్తి పరంతపేతి॥ యద్వా ఇహలోకే యస్య మాంస మ శ్నామి పరలోకే సమాం భక్షయిష్యతీతి ఏతన్మాంసశబ్దస్య నిరుక్తం పండితాః ప్రవదంతీతి మనురాహ॥ తద్యథా॥ మాంసభక్షయితాముత్రయస్యమాంస మి హాద్మ్యహం। ఏతన్మాంసస్య మాంసత్వం ప్రవదంతి మనీషిణఇతి॥

నను ప్రాణిహింసాతోన్యత్ర మాంసం నోపపద్యతె। తస్మాతాపితృని ఋత్తికాతీవహేయ శోణిత శుక్లమేళన శరీరమేవ తస్మాన్మాంసభక్షణవిప్యాప క్రాంతి రత్యంతాపాయప్రతిపాదికేతి బ్రూమస్తథాచ శ్రుతిస్మృతయః। న మాగ్ సమశ్నీయాదితిశ్రుతిః॥ నాకృత్వా ప్రాణినాం హింసాం మాంసముత్ప ద్యతేక్వచిత్। నచప్రాణివధస్స్వర్గ్యస్తస్మాన్మాంసం వివర్జయేత్॥ సముత్ప త్తించమాంసస్య వధబంధాంచదేహినాం। ప్రసమీక్ష్యనివర్తేత సర్వమాంసస్య భక్షణాత్॥ వర్షేవర్షేశ్వమేధేన యోయజేత శతంసమాః। మాంసానిచ నఖా

దేవ్యస్తయోః పుణ్యఫలం సమం॥ ఫలమూలాశనైర్మేధ్యైర్మున్యన్నానాం చ భోజనైః। న తత్ఫలమవాప్నోతి యన్మాంసపరివర్జనాత్॥ అనుమంతా విశసితా నిహంతా క్రయవిక్రయీ। సంస్కర్తా చోపహర్తా చ ఖాదకశ్చేతి ఘాతకా ఇతి మనుః॥ సర్వాన్కామానవాప్నోతి హయమేధఫలం తథా। గృహేఽపి నివసన్ విప్రో మునిర్మాంసవివర్జనాదితి యాజ్ఞవల్క్యః॥

తర్హి స్యాద్వైదికీ పశుహింసా యాగశ్రాద్ధాతిథిభోజనేష్వధర్మాయ। కిం చ భృత్యానాం చావశ్యభరణీయానాం వృద్ధమాతాపిత్రాదీనాం భరణాయ కుంభసంభవేనాంభోధ్యంభస్తంభితకుక్షింభరేణ సాక్షాద్భర్గాంశభవేన మృగయాక్రియాకారీతి మన్వాద్యుక్తిరనర్థా భవేత్। ప్రవాహానాదితయా నిత్యం పశుయాగాదివిధిం సర్వత్ర సర్వంసహాయాం బ్రాహ్మణేష్వార్యావర్తాంతర్వర్తి బ్రహ్మావర్తాదిదేశావస్థితగౌడేష్వతిథిశ్రాద్ధాదికామనయాద్యాప్యశ్నంతః పశ్యామః ప్రత్యక్షం। తస్మాదవిధానేన యో మాంసం ఖాదతి సమృతస్సన్ యస్మాంసం తేన భక్షితం తైః ప్రాణిభిః పరలోకే స్వరక్షణాక్షమః ఖాద్యత ఇతి మాంసశబ్దనిర్వచనమనూక్తిః। దేవతాతిథిశ్రాద్ధాదిష్వభ్యర్చ్య శాస్త్రానుజ్ఞాతమృగమత్స్యపక్షిణాం మాంసపురోడాశం భక్ష్యమేవ। కింతు దేవతాద్యుద్దేశమంతరేణ స్వజఠరపిఠరపూరణార్థమేవ మాంసభక్షణాదత్రైవ ప్రత్యవాయో హీనాయుర్గదీభవతీత్యేవ శ్రుతిస్మృతయో జ్ఞాపయంతి॥ యదగ్నీషోమీయం పశుమాలభతే వార్త్రఘ్న ఏవాస్య స తస్మాద్వాశ్యం॥ అస్యార్థః॥ అగ్నీషోమీయం అగ్నిషోమదైవత్యం పశుం ఆలభతే హంతీతి యత్ తత్ అస్య యజమానస్య వార్త్రఘ్నః పాపహారీ తస్మాత్ తస్మాత్కారణాదేవావశ్యం భక్షణార్హం అగ్నిషోమీయపశ్విడామాంసభక్షణీయమితి యాజుషశ్రుతిః॥

ప్రోక్షితం భక్షయేన్మాంసం బ్రాహ్మణానాం చ కామ్యయా। యథావిధినియుక్తస్తు ప్రాణానామేవ చాత్యయే॥ ప్రాణస్యాన్నమిదం సర్వం ప్రజాపతిరకల్పయత్। స్థావరం జంగమం చైవ సర్వం ప్రాణస్య భోజనం॥ యజ్ఞాయ జగ్ధిర్మాంసస్యేత్యేష దైవో విధిస్స్మృతః। అతోఽన్యథా ప్రవృత్తిస్తు రాక్షసో విధిరుచ్యతే। క్రీత్వా స్వయం వాప్యుత్పాద్య పరోపకృతమేవ వా। దేవాన్పితౄంశ్చార్చయిత్వా ఖాదన్మాంసం న దుష్యతి। నాద్యాదవిధినా మాంసం విధిజ్ఞో నాపది ద్విజః। జగ్ధ్వా హ్యవిధినా మాంసం విధిజ్ఞో నాపది ద్విజః। జగ్ధ్వా హ్యవిధినా మాంసం ప్రేత్య తైరద్యతేఽవశః। న తాదృశం భవత్యేనో మృగహంతుర్ధనార్థినః। యాదృశం భవతి ప్రేత్య వృథామాంసాని ఖాదతః। నియుక్తస్తు యథా

న్యాయ్యం యో మాంసం నాత్తి మానవః। స ప్రేత్య పశుతాం యాతి సంభవా
నేకవింశతిం॥ అసంస్కృతాన్పశూన్మంత్రైర్నాద్యాద్విప్రః కదాచన। మంత్రై
స్తు సంస్కృతానద్యాచ్ఛాశ్వతం విధిమాస్థితః॥ యావంతి పశురోమాణి తా
వత్కృత్వో హ మారణం। వృథా పశుఘ్నః ప్రాప్నోతి ప్రేత్య జన్మనిజన్మని॥
యజ్ఞార్థం పశవస్సృష్టాస్స్వయమేవ స్వయంభువా। యజ్ఞోస్యభూత్యై సర్వస్య
తస్మాద్యజ్ఞే వధోఽవధః॥ ఓషధ్యః పశవో వృక్షాస్తిర్యంచః పక్షిణస్తథా। య
జ్ఞార్థం నిధనం ప్రాప్తాః ప్రాప్నువంత్యుత్సృతీః పునః॥ మధుపర్కే చ యజ్ఞే చ పి
తృదైవతకర్మణి। అత్రైవ పశవో హింస్యా నాన్యత్రేత్యబ్రవీన్మనుః। ఏష్వర్థేషు
పశూన్హింసన్వేదతత్త్వార్థవిద్ద్విజః। ఆత్మానంచ పశూంశ్చైవ గమయత్యుత్త
మాంగతిం। బభూవుర్హి పురోడాశా భక్ష్యాణాం మృగపక్షిణాం। పురాణేష్వ
పియజ్ఞేషు బ్రహ్మక్షత్రసవేషు చ। గృహే గురావరణ్యే వా నివసన్నాత్మవాన్ద్వి
జః। నావేదవిహితాంహింసా మాపద్యపి సమాచరేత్। యా వేదవిహితా
హింసానియతాస్మింశ్చరాచరే। అహింసామేవ తాం విద్యాద్వేదాద్ధర్మోహి
నిర్బభౌ। యో హింసకాని భూతాని హినస్త్యాత్మసుఖేచ్ఛయా। స జీవంశ్చ మృత
శ్చైవ నక్వచిత్సుఖమేధతఇతి మనుః॥ ప్రాణాత్యయే తథా శ్రాద్ధే ప్రోక్షి
తం ద్విజకామ్యయా। దేవాన్పితౄన్సమభ్యర్చ్య ఖాదన్మాంసం నదోషభాగితి
యాజ్ఞవల్క్యః॥ సంయావం కృసరం మాంసం శష్కులీ పాయసం తథా। ఆ
త్మార్థం న ప్రకర్తవ్యం దేవార్థం తు ప్రకల్పయేత్। అభక్షయన్వృథామాంసమ
మాంసాశీ భవత్యుత। ప్రజానాం హితకామేన త్వగస్త్యేన మహాత్మనా। ఆర
ణ్యాస్సర్వదైవత్యాః ప్రోక్షితాస్తపసా మృగాః॥ విధినా వేదదృష్టేన తద్భు
క్త్వేహ న దూష్యతి। యజ్ఞార్థే పశవస్సృష్టా ఇత్యపి శ్రూయతే శ్రుతిః। అతోన్య
థా ప్రవృత్తానాం రాక్షసో విధిరుచ్యతే। క్షత్రియాణాంచ యో దృష్టో విధిస్త్వ
మపి మే శృణు। వీర్యేణోపార్జితం మాంసం యథాభుంజన్న దూష్యతి। ఆరణ్యా
స్సర్వదైవత్యాః ప్రోక్షితాస్తపసా మృగాః। అగస్త్యేన పురా రాజన్మృగయా
యేన పూజ్యతే। నాత్మానమపరిత్యజ్య మృగయా నామ విద్యతే। సమతా ముప
సంగమ్య భూతం హన్యతి హంతి వా। అతో రాజర్షయస్సర్వే మృగయాం యాం
తి భారత। నహి లిప్యంతి పాపేన నచైతత్పాతకం విదురితి శ్రీమహాభారతే ఆను
శాసనికపర్వణ్యుక్తం॥

యత్తూక్తం పారాశరీస్మృతివ్యాఖ్యాతృభిర్మాధవాచార్యైర్మాంసభక్ష
ణనిషేధస్తు నిషిద్ధప్రాణిహింసాపూర్వకమాంసభక్షణవిషయః। నతు క్రయా

విహాయ ప్రాప్తమాంసభక్షణవిషయః। ప్రాణివధనిందాపూర్వకనిషేధస్మరణాదిభిః। తదవిచారితరమణీయం। యస్మాత్క్రయక్రీతసత్త్వే ఘాతుకవిక్రేత్రోర్ద్వయో భవంతి తస్మాత్క్రేతృరుపయోగాత్ ప్రాణివధజనితదోషాః భవంత్యేవ క్రేత్రోర్వయత్॥ అనుమంతా విశసితా నిహంతా క్రయవిక్రయీ। సంస్కర్తా చోపహర్తా చ ఖాదకశ్చేతి ఘాతకాః॥ నాకృత్వా ప్రాణినాం హింసాం మాంసముత్పద్యతే క్వచిదిత్యాది పూర్వోక్తవాక్యాత్ మాంసాభక్షిణి దోషాభావ ఇత్యాశయః॥

మాంసప్రకరణము.

సిద్ధాంతమాంసభక్షణనిషేధవివేచనము జేసినపిమ్మట మాంసభక్షణవిధిని జెప్పుచున్నారము. బలకరమని పొరబడుచున్నది గావున మాంసమనబడును. మనగా తప్పువగు ప్రాణమర్మము. శ్రీమహాభాగవతమునందు దేవుడు జెప్పబడెను. మాంసముకంటెను బలకరమైనది లేదు. కృశించినవారికి క్షీణించినవారికి మార్గాయాసముపొందినవారలకును మాంసముకంటె విశేషబలకరములేదు. భక్షించుటమాత్రముచేతను బలపుష్టులను వృద్ధిపొందించును. మరియు నిహలోకమున నేమృగమాంసము నేను భక్షించుచుందునో దానిమాంస మామృగము పరలోకమున భక్షించునని మాంసశబ్దనిర్వచనము. మాం అనగా నన్ను సః నాచేదినబడినమృగము పరలోకమున భక్షించునుగావున మాంసశబ్దార్థమిటులని మనువచనము.

ఓయీ ప్రాణిహింసజేయకుండ మాంసము సంభవింపదు. ఈమాంసము తలిదండ్రుల శోణితశుక్లమేళనమువలన బుట్టి పెరిగిన శరీరముగావున మాంసమును భక్షింపవిధించుట మిక్కిలియపాయమునుబొందించుటగవారు నిన జెప్పుచున్నారము. ఇందుకు శ్రుతిస్మృతులు- మాంసము భక్షింపఁగూడదని యజుర్వేదము- ప్రాణిహింసజేయకుండ మాంసముబ్బదు- ప్రాణివధవలన స్వర్గములేదు- గావున మాంసమును వర్జింపవలయును- మాంసము పుట్టుగను న్న ఆమృగమును కట్టి పట్టి కొట్టి హింసించుటను జూచి బుద్ధిమంతుడు మాంసభక్షణనుండి మళ్లవలయును. నూఱుసంవత్సరములు నూఱశ్వమేధములుజేసినవానిపుణ్యమున్ను మాంసమునువర్జించినవానిపుణ్యమున్ను సమమనియును- మృగమును జంపుటకనుమతించినవాడును జంపినవాడును కోసినవాడును కొన్నవాడును అమ్మినవాడు నప్పగించినవాడును వండినవాడును దినినవాడును వీరందరును జంపినవారేయని మనువచనములు.

బ్రాహ్మణుడు గృహమందే యుండి మాంసమును వర్జించి మునివృత్తితోనుండిన నన్నూర్క్లల నశ్వమేధఫలమును నొందునని యాజ్ఞవల్క్యవచనము. అయితే యజ్ఞమందును శ్రాద్ధాదికమందును పశుహింస అధర్మజనకమగును. మరియును దనచేఁబోషింపదగిన భృత్యవృద్ధమాతాపితృ ప్రముఖుల బోషించుటకు చులికితజలధిసలిలుడు నలికవిలోచనాంశసంభవుడగు నాకుంభసంభవుడు వేటాడెనని వినుదుము. ఇట్లు శిష్టాచారమునకును మన్వాదిశాస్త్రములకును విరుద్ధముగనుండెను. ప్రవాహరూపముగ ననాదిగా పశుయాగమును జేయుచుండిరి. ఆర్యావర్తాంతర్వర్తిబ్రహ్మవర్తాది దేశమందుండు గౌడపండితులు అతిథిశ్రాద్ధాదిహేతువుగ నిప్పటికిని మాంసమును స్వీకరించుచుండిరి. వీటిని ప్రత్యక్షముగ జూచుచుంటిమి. ఇవివిరుద్ధముగాదు. అదిగావున మాంసభక్షణ చేయదగదను మన్వాదివచనములు శాస్త్రవిధిలేకుండా భక్షించదగదనుట-గాన దేవపిత్రర్చననకై శాస్త్రమున జెప్పబడిన మృగమత్స్యపక్షిమాంసములను సంపాదించి దేవతాదులకొసగి శేషమును భక్షించదగును. కేవలముదరపూరణార్థ మతిజిహ్వాచాంచల్యముచే విధినతిక్రమించి మాంసమును భక్షించిన నాయుష్యహానియును రోగోత్పత్తియును మిక్కిలి ప్రత్యవాయమగుననియును శ్రుతిస్మృతులు జెప్పుచున్నవి. ఎట్లనిన- అగ్నిషోమీయపశువును జంపుట యజమానుని పాపమును జంపుట గావున నగ్నిషోమీయ పశ్వదామాంసమవశ్యము భక్షించదగునని యజుర్వేదము. దేవాదిపూజానిమిత్తము ప్రోక్షితమగుమాంసమును భక్షించదగును. ఈస్థావరజంగమప్రపంచమంతయును ప్రాణసంరక్షణమునకై భోజనముగ బ్రహ్మచే నిర్మించబడెననియును యజ్ఞశేషము భక్షించవలెననియును దైవమగు విధి జెప్పబడినది. ఇంతకంటె నితరకారణములచే మాంసభక్షణమాసురవిధియని జెప్పబడుచున్నది. మాంసమునుకొనినదైనను తానుగొట్టితెచ్చినదైనను పరులచేనివ్వబడినదైనను దేవపిత్రర్చనముజేసి భక్షించిన దూష్యముగాదు. ఇట్టివిధినతిక్రమించి మాంసమును దినదగదు. విధిలేకుండగ నేమృగమాంసము నెవడుభక్షించునో వాడామృగముచే నరకమునందవశ్యుడై భక్షించబడును. ధనమునకై మృగములఁజంపుచు కిరాతునికైనను వృథామాంసమును భక్షించినవానిదోషమంత లేదనగా వృథామాంసాశికి కిరాతునికంటె నధికదోషమని దెలియదగును. విధిచే నియుక్తుడై యజ్ఞాదులయందు వ్యాయమగు మాంసము నెవడుభక్షింపడో వాడిరువదియొక జన్మమందు పశువై పుట్టును. మంత్రములచే పవిత్రమగు మాంసమును భక్షింపదగు నట్లుగాని వాని నాపదలేకుండ దినదగదు. వృథాపశుహింసను జేసిన

వాడా పశురోమములెన్నిగలవన్ని జన్మములందు పశువులై పుట్టి యటుల మరణమునొందుచుండును. బ్రహ్మచే యజ్ఞమునకై పశువులు సృజింపబడెను. యజ్ఞమీసర్వప్రపంచాభివృద్ధికగును గావున యజ్ఞమందలివధ వధగాదు. ఓషధులు, పశువులు, పక్షులు, వృక్షములు, తిర్యగ్జంతువులును యజ్ఞమందు మరణమునొంది యూర్ధ్వగతినొందును. మధుపర్కమునందును యజ్ఞమునందును పితృదైవతకర్మములందును పశుహింస గూడునని- ఇతరముగ నశాస్త్రీయహింస గూడదనియును- పూర్వోక్తకర్మలందు పశుహింసను జెప్పు వేదముయొక్క యథార్థవేత్తయగు ద్విజుడు దనను నాపశువుల నుత్తమగతిని బొందించుననియును భక్షణార్హమగు నాపశువుల పురోడాశములు ప్రాచీన యజ్ఞములందును బ్రహ్మక్షత్రయజ్ఞములందును పసియుక్తములాయెను. బ్రహ్మచర్యగార్హస్థ్యవానప్రస్థాశ్రమములందుండు ద్విజుడు వేదవిహితముగానిహింసనాపదయందైనను జేయనగదయును వేదవిహితమగు హింస యీచరాచరప్రపంచమందు నియతమైనదిగావున దాని నహింసయని దెలియదగును.

వేదమువలననగదా ధర్మముప్రకాశించుట. ఎవడఘాతుకములగు భూతములను దనసుఖమునకై హింసించునో వాడు జీవించియుండినను మృతప్రాయుడేను- వాడేలోకమందున్నను సుఖమునొందడని మనువు. ప్రాణాత్యయాపదయందును, శ్రాద్ధమందు బ్రాహ్మణేచ్ఛచేతను, దేవపితృర్చనలందును ప్రోక్షితమాంసమును భక్షించినవాడు దోషమునొందడనియును యాజ్ఞవల్క్యర్షి.

పైనివ్రాసిన గోధూమపిండిచే జేయబడిన సంయావమనుభక్ష్యమున్ను, పులగము, మాంసము, చక్కిలము, పాయసము నాత్మార్థమై వండరాదు. దేవతాదులకొరకు వండదగును.

వృథామాంసమునుభక్షించినవాడుమాంసాశియగును- ప్రజల హితవునుగోరినయగస్త్యులవారిచేత నరణ్యమందగు సకలదైవత్యమృగములున్ను ప్రోక్షించబడెను. వేదదృష్టమగు విధిచేతను మాంసభక్షణమును జేసి దూషించబడడు. పశువులు యజ్ఞార్థమై సృజింపబడినవని వేదమువినబడుచున్నది. ఇంతకంటె నన్యముగ నడచిన యది రాక్షసవిధియనబడును. క్షత్రియులకు జెప్పబడిన విధి నీవు వినుము. తనశక్తివలన సంపాదించిన మాంసమును భుజించిన దూషించబడడు. సర్వదైవత్యములగు నారణ్యమృగము లగస్త్యులవారిచే పూర్వమందుప్రోక్షించబడెను. వారిచేనవుడు వేట ప్రశస్తికెక్కెను. తననుపడని వేటయన్నదెలేదు. గాన సమతనొంది యోగ్యుడు ఘాతహింసజేయును. వాటిచే హింసించబడునుగావున రాజులెల్ల వేటలందు నిత్తు సమబుద్ధి జేతురు.

గావున బాపముచే లేపము బొందరిది పాపమనియును పెద్దలు సెప్పిరనుమను శ్రీ మహాభారతము దానుశాసనిక పర్వము.

మాంసభక్షణనిషేధము ప్రాణిహింసాపూర్వకమైన మాంసభక్షణవిషయముగాని క్రయాదిప్రాప్తమాంసభక్షణవిషయము కాదని పరాశరమాధవమునందును జెప్పబడినది. యిదివిమర్శించనివారికి రమ్యమై తోచును. ఎందువలననంటె- కొనువారుంచే అమ్మువారును జంపువారు మొదలగువారును గల్గెదరు- అధికారణమువలన సాక్షాత్తున్ను పరంపరచేతనున్ను ప్రాణివధవలన బుట్టినదోషమును కొనిమాంసమును దినువారును బొందగలరు. పైరివ్రాసినమను వచనములందు విక్రేతాదులకును దోషమును జెప్పియున్నది.

అథభక్ష్యాభక్ష్యమృగపక్షిమత్స్యమాంసాన్నివక్ష్యామః॥

పాఠీనరోహితరాజీవసింహతుండశకులవర్జం। సర్వమత్స్యమాంసాశనే త్రిరాత్రముపవసేత్। సర్వజలజమాంసాశనేషుచ। ఖరోష్ట్రకాకమాంసాశనే చాంద్రాయణం కుర్యాత్। ప్రాశ్యాజ్ఞాతం సూనాస్థం శుష్కమాంసంచ। క్రవ్యాదమృగపక్షిమాంసాశనే తప్తకృచ్ఛ్రం। కలవింక ప్లవ చక్రవాక హంస రజ్జువాల సారస దాత్యూహ శుక శారికా బక బలాక కోకిల ఖంజరీటాశనే త్రిరాత్రముపవసేత్। ఏకశఫోభయదంతాశనేచ। తిత్తిరికపింజల లావక వర్తికా మయూరవర్జం। సర్వపక్షిమాంసాశనేచాహోరాత్రమితి విష్ణుస్మృతౌ॥ క్రవ్యాదాన్ శకునీన్సర్వాంస్తథా గ్రామనివాసినః। అనిర్దిష్టాంశ్చైకశఫాంష్టిట్టిభంచ వివర్జయేత్। కలవింకం ప్లవంహంసం చక్రాంగం గ్రామకుక్కుటం। సారసం రజ్జువాలంచ దాత్యూహంశుకశారికే। ప్రతుదాన్జాలపాదాంశ్చ కోయష్టినఖవిష్కిరాన్। నిమజ్జతశ్చ మత్స్యాదాన్ సౌనం వల్లూరమేవచ। బకంచైవ బలాకాంచ కాకోలం ఖంజరీటకం। మత్స్యాదాన్విడ్వరాహాంశ్చ మత్స్యానేవచ సర్వశః। యోయస్యమాంసమశ్నాతి సతన్మాంసాద ఉచ్యతే। మత్స్యాదస్సర్వమాంసాదస్తస్మాన్మత్స్యాన్వివర్జయేత్॥ మాద్యతి మాంసజిహ్వయా మత్స్యః। మదీహార్షగ్లసంసటాః॥ పాఠీనరోహితావాద్యౌ నియుక్తౌ హవ్యకవ్యయోః। రాజీవాన్సింహతుండాంశ్చ సశల్కాంశ్చైవసర్వశః॥ పాఠీనః పృష్ఠమున్నమయతీతి పాఠీనః। భక్ష్యతయా శాస్త్రేపఠ్యత ఇతివా పాఠీనః। పఠవ్యక్తాయాం వాచి। మత్స్యనామకవచప్రాయాస్థూలాత్వక్శకలః తదోగాచ్ఛకః। రాజిః పంక్తిరస్యాస్తీతి రాజీవః। పద్మవర్ణాద్వా రాజీవః। రోహితత్వాద్రోహితః॥ నభక్షయేదేకచరానజ్ఞాతాంశ్చ మృగద్విజాన్। భక్ష్యేష్వపిసముద్దిష్టాన్సర్వాన్పంచనఖాంస్తథా। శ్వావిధంశల్యకంగోధాం ఖడ్గకూర్మశశాం

స్తథా। భక్ష్యాన్పంచనఖేష్వాహు రనుష్ట్రాంశ్చైకతోదత ఇతి మనుః॥ మేధా
మన్వః॥ ఆమం మాంసం యే భక్షయంతి తే క్రవ్యాదాస్తాన్సర్వాన్గృధ్రాదీన్పక్షి
ణో వర్జయేత్। తథా గ్రామవాసినశ్చ పక్షిణః పారావతాదీన్॥ తథాచ శ్రు
తౌ॥ కేచిదేకశఫా భక్ష్యత్వేన నిర్దిష్టాః। తథాచోష్ట్రాదాడబమాలభేత తస్యచ
మాంసమశ్నీయాదితి॥ కేచిద్వ్యాఖ్యాతా రాసభాదయస్తేషాం మాంసం పరివర్జ
యేత్। యేపి యజ్ఞాంగత్వేన విహితాస్తేషామపి యజ్ఞ ఏవ మాంసభక్షణం న
సర్వదా। టిట్టిభాఖ్యంచ పక్షిణం వర్జయేత్। కలవింకం చటకం తస్య గ్రామా
రణ్యోభయవాసిన ఏవ నిషేధః। అరణ్యస్యాప్యభక్ష్యత్వార్థం జాతిశబ్దేన ని
షేధః। ప్లవాఖ్యం పక్షిణం తథా। హంస చక్రవాక గ్రామకుక్కుట సార
స రజ్జువాల దాత్యూహ శుక శారికాఖ్యాన్పక్షిణో వర్జయేత్। వక్ష్యమా
ణ జాలపాద నిషేధేనైవ హంస చక్రవాకయోరపి నిషేధసిద్ధౌ పృథఙ్నిషే
ధోస్యైషా మాపది జాలపాదానాం వికల్పార్థః। సచ వ్యవస్థితో విజ్ఞేయః।
ఆపది భక్ష్యో నత్వనాపది ఇత్యేవ వికల్పస్య రాగత ఏవ ప్రాప్తేః। గ్రామకు
క్కుటేతు గ్రామగ్రహణం మారణ్యకుక్కుటాభ్యనుజ్ఞానార్థం। నత్వేతద్వ్యతి
రిక్త గ్రామవాసివికల్పార్థం। ఆపదర్థే గతప్రయోజనం భవతి। వాక్యాంత
రగతవిశేషావధారణపరత్వస్యాన్యాయత్వాత్॥ ప్రతుదానితు। ప్రతుదాంశ్చం
చ్వాక్షిప్య యే భక్షయంతి దార్వాఘాటాదీన్ జాలపాదానీతి। జాలాకారపాదా
న్నరారిప్రభృతీన్। కోయష్ట్యాఖ్యం పక్షిణం నఖవిష్కిరాన్నఖైర్వికీర్య యే భ
క్షయంతి తానభ్యనుజ్ఞాతారణ్యకుక్కుటాదివ్యతిరిక్తాన్ శ్యేనాదీన్। తథా నిమ
జ్య యే మత్స్యాన్ ఖాదంతి తాన్ మద్గుప్రభృతీన్। సూనా మారణస్థానం తత్ర
స్థితం యన్మాంసం భక్ష్యమపి వల్లూరం శుష్కమాంసం ఏతాని వర్జయేత్॥ బ
కంచైవేతి। బకబలాకా ద్రోణకాక ఖంజనాన్ తథా మత్స్యాదాన్పక్షివ్యతిరి
క్తాన్నక్రాదీన్ విడ్వరాహాంశ్చ విడితి విశేషణ మారణ్యసూకరాద్యనుజ్ఞానార్థం।
మత్స్యాంశ్చ సర్వాన్వర్జయేత్॥ మత్స్యభక్షణనిందామాహ॥ యో యస్యేతి॥
యో యదీయం మాంసం ఖాదతి స తన్మాంసాదః। ఏవం పరముపదిశ్యతే। యథా
మార్జారో మూషికాదః మత్స్యాదః పున స్సర్వమాంసభక్షకత్వేన వ్యపదే
ష్టుం యోగ్యః తస్మాన్మత్స్యాన్నఖాదేత్॥ ఇదానీం భక్ష్యమత్స్యానాహ॥ పాఠీ
నరోహితావితి। పాఠీనరోహితౌ మత్స్యభేదౌ భక్షణీయౌ హవ్యకవ్యయోర్ని
యుక్తావితి సమస్తవక్ష్యమాణభక్షణనిషిద్ధోపలక్షణార్థం। తేన ప్రాణాత్యయా
దావదోషః। తథా రాజీవాఖ్యాన్సింహతుండాంశ్చ సశల్కాశ్చ సర్వాన్వక్ష్య
మాణలక్షణోపేతానద్యాత్॥ మేధాతి గోవిందరాజౌతు। పాఠీనరోహితౌ

దైవపిత్రాదికర్మణి నియుక్తా వేవాదనీయా। సశల్కాస్తథా। రాజీవసింహతుండశ శల్కామత్స్యాస్తు హవ్యకవ్యాభ్యా మన్యత్రాపి భక్షణీయా ఇత్యాచక్షతుః॥ న తన్మనోహరం। పాఠీనరోహితౌ శ్రాద్ధేనియుక్తః శ్రాద్ధభోక్త్రైవ భక్షణీయౌ। నతు శ్రాద్ధకర్త్రాపి। రాజీవాదయో హవ్యకవ్యాభ్యా మన్యత్రాపి భక్ష్యా ఇత్య స్యాప్రమాణత్వాత్। ముఖ్యంశకైశ్చ రోహిత పాఠీన రాజీవాదీనాం తుల్య త్వేనాభిధానాత్॥ తథాచశంఖః॥ రాజీవాస్సింహతుండాశ్చ సశల్కాశ్చ తథైవచ। పాఠీనరోహితౌ చాపి భక్ష్యామత్స్యేషు కీర్తితాః॥ యాజ్ఞవల్క్యః॥ భక్ష్యాఃపంచనఖా శ్వావిద్గోధాః కచ్ఛపశల్యకాః। శశశ్చ మత్స్యేష్వపితు సింహతుండకరోహితాః। తథా పాఠీనరాజీవ సశల్కాశ్చ ద్విజాతిభిః॥ హారీతః॥ సశల్కామత్స్యాన్యాయోపపన్నాన్భక్షయేదితి॥ ఏవంచ॥ భోక్త్రైవాప్యా నకర్త్రాపి శ్రాద్ధే పాఠీనరోహితౌ। రాజీవాద్యాస్తథా నేతి వ్యాఖ్యానమునిసమ్మతా॥ రాజీవాద్యాః నిత్యభోజనే శ్రాద్ధభోజనేచ భక్ష్యాఇతి మాధవః॥ సభక్షయేదితి। ఏకాకినః ప్రాయేణచరంతి సర్పాదయః తానేకచరాంస్తథా విశేషాభియుక్త్యాపి నామజాతిభేదేనావధార్య విభాగతశ్చ మృగపక్షిణోఽజ్ఞాయంతే తాన్స్వ త్వేష్వపి సముద్దిష్టానితి సామాన్యవిశేషనిషేధాభావేనభక్ష్యపక్షిణినిషిద్ధాన్భక్ష్యేష్వపి సముద్దిష్టాంశ్చ తథా సర్వాన్పంచనఖాన్వానరాదీన్నభక్షయేత్॥ అత్ర ప్రతిప్రసవమాహ॥ శ్వావిదమితి శ్వావిధం సేధాఖ్యం పక్షిభేదకం శల్యకం తత్సదృశం। స్థూలలోమానం తథా గోధాగండక కచ్ఛపశశాన్పంచనఖేషు భక్ష్యాన్మన్వాదయః ప్రాహుః। తథా ఉష్ట్రవర్జితానేకపంక్త్యుపేతాన్। పంచనఖాశ్చశల్యకశశశ్వావిద్గోధాఖడ్గకచ్ఛపా ఉభయతోదతకేశలోమైకశఫ కలవింక ప్లవ చక్రవాక హంసాః। కాకకంకగృధ్రశ్యేన జలజా రక్తపాద తుండా గ్రామ్యకుక్కుట సూకరా ధేన్వనడుహా చాపన్నదావసన్న వృథామాంసాని బక బలాక టిట్టిభ మాంసాని తథా నక్తంచరా అభక్ష్యాః॥

ఇటుమీద భక్ష్యాభక్ష్యమృగపక్షిమాంసములను జెప్పుచున్నారము.

పాఠీనములు, రోహితములు, సింహమువంటిముఖముగలవి, పొలుసుగలవిగాక మిగిలినమత్స్యములలో దేనిదినినను త్రిరాత్రోపవాసమును జేయదగును. జలమందుబుట్టినయన్నిటిమాంసములున్ను గాడిదె, లొటిపిట, కాకము వీనిమాంసమును భక్షించిన చాంద్రాయణము జేయువలయును. జంతువేదో

తెలియుటకవకాశములేకుండ కటికవానిచేతను దెచ్చినమాంసమున్న, మాంస మునకైనియమ్యగాకున్న మాంసమున్న భక్షించిన దప్తకృఛ్రమును జేయవలయు ను. పిచ్చిక, నీటికోడి, చక్రవాకము, పల్లెలయందు నేపక్షి, హంసము, సారస ము, భరతపక్షి, నల్లనిమెడగలిగిన నీళ్లకాకి, చిలుక, కొంగ, బెగ్గురు, కోకిల, కాటుకపక్షి వీటిమాంసభక్షణము జేసినవాడు మూడుదినములుపవసింపవ లయును. ఒకడెక్కయయును క్రిందను పైనను దంతములుగలుగువాటిని దినినను నిదియె ప్రాయశ్చిత్తము.

క్రౌంచ. కపింజలపక్షి, లావుకపిట్ట, పూరేడుపిట్ట, నెమలిపిట్టయు మొద ల్ప మిగిలినపక్షులమాంసమును భక్షించిన యొకదినముపవాసమును జేయుమ నిరి స్మృత్యర్థ. మాంసమునుభక్షించుపక్షులన్నిటిని, గ్రామమందుండువాటిని, భక్ష్యములలో జెప్పబడనివాటిని, యొకడెక్కగలవాటిని, తీతువపిట్టను తినరా దు. పూర్వోక్త కలవింకాదులను, ముక్కునబొడుచుకొనితినునవియును, వ్రేళ్ల మధ్యనంటు చర్మములుగల బాతులుమొదలగునవియును, గోళ్లచేదువ్వి మే యునవియును, నీటమునిగిమత్స్యములను భక్షించునవియును, కటికవానియద్ది మాంసమును, ఎండబెట్టినమాంసమును, కొంగను, బెగ్గురును, మాలకాకిని, ఎఱ్ఱిరింబను, మత్స్యములనుభక్షించుపక్షులను, ఊరబందిని, ముందుజెప్పబడున విగాక శేషించినమత్స్యములను వర్జింపవలయును. ఏజంతువుమాంసమునేజం తువు దినునో దానిని దినువాడాజంతువుదినెడు మాంసమునుగూడ దిను నట్లు గావున మత్స్యమెల్లమాంసములను దిను నందువలన మత్స్యములను వర్జింపవ లయును. మత్స్యములలో పాఠీనరోహితములు హవ్యకవ్యములందు నియుక్త లకు భక్షణయోగ్యములగు ముందుగజెప్పబడె నటువలెనే రాజీవములను, సిం హతుండమువలెముఖముగలవాటిని, పొలుసుగలవాటిని భక్షించదగును. నిత్య భోజనమునందును, శ్రాద్ధభోజనమందును రాజీవాదులను భక్షింపవచ్చునని మాధవాచార్యులనిరి.

కున్నతపృష్టములుకలది లేక శాస్త్రములందుభక్ష్యమనిబరించబడునవి పా ఠీనము- పతధాతువు వ్యక్తవచనమందు వర్తించును. శరీరమందు కవచమువలె బలిసిన చర్మము పొలుసుడిగలది సశల్కము. రాజియన బంక్తి యుదిగలది రాజీ వము- లేక పద్మవర్ణముకలదియును. ఎఱ్ఱనిరంగుగలది రోహితము. ఏకాకిగా సంచరించుదానిని సామాన్యవిశేషనిషేధములేకుండ భక్ష్యములలో జెప్పబడిన నజ్ఞాతమృగపక్షులను వానరాదిపంచనఖములను భక్షించరాదు.

పంచనఖములయం దాలుగు, ఏదుబంది, ఉడుము, తాబేలు, కుందేలు, పిల్లి ఈఐదును, గొందరిమతముచే ఖడ్గమృగమును భక్షించదగునుగాని పంచనఖములన్నియునుభక్షించతగదు. ఏకదంతపంక్తిగలవాటినుష్ట్రములనుభక్షించతగదు. పచ్చిమాంసమును దిను గృధ్రములు మొదలగునవి క్రవ్యాదములు. గ్రామమందుండు పారువము మొదలగునవి నిషిద్ధములు. వేదమందొంటిడెక్కగలుగు లొట్టిపిట, గుఱ్ఱము మొదలగునవి యజ్ఞీయములుగా జెప్పబడుటవలన భక్ష్యములని గొందరందురు. ఏయజ్ఞమందేదిపశువో దానిమాంస మాయజ్ఞమందుగాని సర్వదా భక్ష్యముగాదు. పిచ్చిక గ్రామ్య మారణ్యము రెండువిధములివి నిషేధము. జాలపాదశబ్దముచే హంసచక్రవాకములకు నిషేధము సిద్ధమగుచుండ మరల హంసచక్రములని జెప్పుట వీటికంటె నితరములగు జాలపాదములనొకప్పుడాపదయందు భక్షించదగునని వైకల్ప్యముకొరకే యవస్థాపదయందునేగాని యనాపదయందునగాదు. గ్రామకుక్కుటమును నిషేధించుటవలన యరణ్యకుక్కుటము భక్ష్యమని దెలియవలెను. గ్రామ్యములగు పక్షులు మొదలగునన్నిటికని నిషేధమేను. కాళ్లచే దువ్వుకొని పొడుచుకొని దినువాటిలో ననుజ్ఞాతారణ్యకుక్కుటము నెమలి మొదలగునవిదప్ప నన్నిటికిని నిషేధము. సౌనమనగా కటికవానింటనున్నది. భక్ష్యమైన నట్టిమాంసము వర్జించదగును. అభక్ష్యమాంసమందులో కలుపుచున్నాడని నిషేధము. వల్లూరమనగా యెండినమాంస మదితినదగదనుట దీనియందు క్రిములు పుట్టియుండునని బక, బలాక, ద్రోణకాక, ఖంజన, జాలపాదాదుల, నక్రాదులను, విడ్వరాహాదులను భక్షించదగదనుట హేయమాంస క్రిమిమలాదులనివి దినునుగాన వీటిని దినినవాడు క్రిమిమలాదికమును భక్షించినవాడగునని యును వచనమువలన నిషేధించబడెను. విడ్వరాహశబ్దములో విటు అనే శబ్దముచే నరణ్యవరాహమునుభక్షించదగుననుట.

అథ భక్షణయోగ్యమృగపక్షిమత్స్యమాంసగుణాన్వదామః॥

జాంగలంచ తథానూపం సాధారణమితి త్రిధా। మాంసమాహార భేదేన గురులాఘవభేదతః॥ సుస్వాదుపాకపలలం పలలం హారిణ్యా ఐపాపహంస్యాన్మనసఃప్రియంచ। విబద్ధవిణ్మూత్రహరం సుగంధిపుష్టిప్రదం శీతలమామనంతి॥ ఐణేయం మధురంమాంసం కషాయం తిక్తకాన్వితం। విపాకే కటుకంబావి వాతపైత్యకఫాపహం। కషాయమధురో రూక్షస్తృష్ణాపైత్యజ్వరాపహః। బద్ధకృద్రోచనంబల్యో శుక్లరక్తవివర్ధనః॥ రూక్షానిలోదరవికారజగు

ర్శ్వరోగనాశంకరోతిచ పునః కటుకో విపాకే। గ్రాహీ కషాయమధురః కఫపి
త్తహర్తా శీతశ్చ నో బలకరో వితనోతి వహ్నిం॥ ఆజం స్యాత్పలలం సమీరణ
హరం దుర్నామనిర్నాశనం పైత్త్యఘ్నం కఫశోషణం వితనుతే కాయాగ్నిసం
దీపనం। హృద్యం గుల్మహరం కషాయమధురం శ్వాసంచ కాసంజయేచ్ఛూలా
ధ్మానబహూదరాదిషుహితంకార్శ్యవత్సూజితం॥ బలదం బృంహణం వృష్యం
శ్రమఘ్నమనిలాపహం। వన్యవారాహపిశితముష్ణం గురురుచిప్రదం॥ మేదస్థా
ల్యం మూత్రలం స్వాదుయుక్తం పైత్త్యంహన్యాద్ద్రదివాగోహమాంసం॥ వాతా
దిదోషత్రయనాశనంతా బలావహస్తిక్తకటుప్రదశ్చ। గోభాగ్నిమాంద్యజ్వ
రతీవ్రనాశస్స్వ్యస్సదా శ్వావిదశ్చ సౌఖ్యం॥ జాపకస్య తథామాంసం విపా
కే కటుకం తథా। క్రిమికుష్ఠహరంబల్యం వాతఘ్నం క్షయనాశనం॥ ఖడ్గమాం
సం కఫఘ్నంచ కషాయమనిలాపహం। పిత్య్రం పవిత్రమాయుష్యం బద్ధమూ
త్రవిమోచనం॥ రుచిప్రదం పుష్టిసుఖావహంచ దీప్తాగ్నిశుక్లంచ కరోతిబల్యం।
గిరిప్రవర్త్యాఖికమాంసభక్షణం కరోతిపుంసాం గురుమేధబుద్ధిం॥ గోధాకషా
యమధురా విపాకే విషనాశని। వాతపైత్త్యప్రశమనీ శుక్లదా బలవర్ధనీ। సర్వ
రోగేషు పథ్యాచ నిశిదృష్ట్యావరోధహా॥ గోధా పూర్వవిరోధితానిమగునా
లక్ష్మీ విధత్తే శ్రమం వాయోఃపైత్త్యవినాశని కఫహరా ధీపుష్టిసంవర్ధనీ। హృ
ద్యాసర్పవిషాదిసేవనతయా నిష్ఠా సదా సేవనే త్రైశ్చిస్సర్వవిరోధినిత్తి కధితా
సైషా విపాకేకటుః॥ అశ్వస్యదేవతాప్రోక్తమితిప్రోక్తంమహర్షిభిః। మేష్యంచ
మధురంస్నిగ్ధం కార్శ్యం పైత్త్యహరం గురు॥ ఋషేన రుష్టస్య విషైర్హతస్య త
థాతిసారక్షయరోగిణాంచ। బాలస్యచైవాధికమేదురస్య మాంసంసదా తత్ప
రివర్జనీయం॥ పైత్త్యశ్లేష్మవికారేషు సరక్తేషుకపింజలః। మందవాతేషు పథ్యం
స్యాత్పైత్యేచ మధురంలఘుః। అష్టిరోగహరశ్చైవ యక్ష్మహా బలకృత్తదా।
నాతిపథ్యం కేకిమాంసం సపైత్త్యం కర్ణరోగకృత్। నభుంజీయాత్సదా ధీమా
న్వాద్ధకే కఫవాతనుత్॥ దూర్వాశ్యామలదీర్ఘకంధలసితచ్ఛందాభిరామో మ
హాన్ నేత్రశ్రోత్రవయస్స్వరోదయకరో సామాన్యపథ్యం శిఖీ। హేమంతే శి
శిరే వసంతసమయే సేవ్యో విషాహార్యసౌ సోష్ణేసౌ ఘనకాలఘర్మశరదాం
ఘసేషు నేష్టఃక్వచిత్॥ నాతిహృద్యో లఘుః పథ్యో బలోపచయవర్ధనః। స్ని
గ్ధోష్ణమధురో వృష్యో వాతహావర్తవస్మృతః॥ తిత్తిరస్తేష్వపివరో మేధాగ్ని
బలవర్ధనః। గ్రాహీపైత్త్యానిలహరస్సన్నిపాతహరః పరం॥ పరం సమస్తేషువ
దంతి తిత్తిరిం సరక్తతుండం శశివక్త్రభాసురం। మేధాగ్నిశుక్లాది బలాదికార
ణం త్రిదోషవైవర్ణ్యహరం విబంధనుత్॥ హృద్యో లఘుః కాననకుక్కుటస్యా

త్రైత్వ్యాపహారీ మరుతాంశ్చ హంతి। సరాగచిత్రో మధురో విపాకే గాత్రస్య
త్తుకించిత్పరిఖస్య గాత్రః॥ లావుః కషాయో మధురో లఘుశ్చాగ్నివివర్ధనః। విపా
కే కటుకః పథ్యస్సన్నిపాతానిలేపరం॥ లావాశ్చతుర్ధా బలవర్ణవృత్తాః కో
ష్ఠాగ్నిదాస్స్వాదురసాః కషాయాః। ఛిందంతి దోషత్రితయప్రకోపం పథ్యా
మనోజ్ఞాః కటుకా విపాకే॥ నానావర్ణసమాయుక్తః కాంతః పారావత
స్స్మృతః। తన్మాంసం రక్తపిత్తఘ్నం కఫమేదోవివర్ధనం॥ కురవస్స్నిగ్ధమధురో
గురుశ్శ్లేష్మవివర్ధనః। శ్వాసకాసహరశ్శీతః క్షయఘ్నో గిరివర్తకః। వాతపైత్య
జ్వరాన్హంతి రాజయోగ్యః ప్రకీర్తితః॥ శిఖాశిత ఇవాంగేషు గోసర్గో నీలతుం
డకః। వాతపిత్తహరో రుచ్యః కఫహా వహ్నిదీపనః॥ స్థూలస్సపిచ్ఛలః కించిత్స
మీరణనిబర్హణః। గురుర్వృష్టికరో హృద్య స్స్వాదుస్స్నేహినీ శిఖీ॥ మత్స్యా
స్తు ద్వివిధాః ప్రోక్తా నాదేయాశ్చ సముద్రజాః। శంబూకాజలజామీనాః పా
ఠీనాద్యాశ్చ సింధుజాః। రక్తపైత్యహరాస్స్నిగ్ధా మధురా వాతనాశనాః।
స్వాదుపాకాః కఫంకుర్యుర్యుష్ణవీర్యా భవంతిచ। లవణా మధురాః పాకే ర
సాస్స్వాదేవ మూత్రళాః। శుష్కమేహక్రిమికరాః కించిద్వృష్యాస్సముద్రజాః।
మత్స్యాస్స్నిగ్ధాశ్చ వృష్యాశ్చ బహుదోషాః ప్రకీర్తితాః। లోహితప్రవరస్తే
షాం చిలిచీమత్స్యయోర్వరః॥ పాఠీనయుగ్మమపి దేహబలం ప్రకుర్యాదామం
త్రిదోషమచిరేణ నిహంతి కృచ్ఛ్రం। యత్పుంగిలో బలకరో వితనోతి వహ్నిం
మేహార్శసాం ప్రశమనం జ్వరహారిరుచ్యః॥ శ్లేష్మలాస్సరసిసంభవా గురుస్స్వా
దువృష్యసరసామరుత్ప్రభాః। మూత్రిలాశ్చ హ్రసనప్రదాస్సదా స్నేహశు
ష్కరుధిరప్రదాస్స్మృతాః॥ మహాహ్రదేషూద్భవినస్స్వల్పహ్రద్యా మహాబ
లాః॥ నద్యోద్భవాస్తేసువృషా కఫఘ్నాః రూక్షా నిలఘ్నా గురుపైత్యకారిణః।
వృష్యాస్సదా నిర్ఝరగాస్తు మేధ్యాశ్చక్షుశ్చిరాయుర్వ్యబలప్రదాశ్చ॥ వాపీ
జాతాస్సర్వరోగోద్భవాయ స్నిగ్ధావృష్యా మూత్రలా శ్లేష్మలాశ్చ। పాకే
చామ్లే పైత్యలాశ్చాగ్నిమాంద్యం కుష్ఠం కుర్యుర్గుల్మరోగప్రమాంద్యం॥

భక్షణయోగ్య మృగపక్షిమాంస గుణములు.

మాంసము జాంగలమనియనూపమని సాధారణమనిమూడువిధములు. అండజవిమృగపక్ష్యాదిమాంసములు జాంగలములు- అనూపమనగా జలసంబంధము గలిగి జలప్రాంతసంచారముగలవాటి మాంసము- సాధారణమన నన్నిచోటులఁదిరుగువాటిమాంసము. మాంసమొకటియైన గౌరవలాఘవభేదముచే గుణభేదముగలదు. దప్పిమాంసము పచనముజేసినది స్వాదు- విషహారము- మ

దోస్తంభకరము- మలమూత్రబంధహారి- సుగంధి పుష్టి- శీతలమును జేయును.

లేడిమాంసము, మధురము- యించుకచేదుతోగూడినవగరు- పాకమందు కటువు గలిగి వాతపైత్యకఫములనుహరించును. చెవులపిల్లి మాంసము వేడిచేతను వాతముచేతనుబుట్టినయుదరవికారములు గుల్మలను నశింపజేసి పాకమందు వర్రిగలిగి మలబద్ధకారియై వగరుతోగూడినమాధుర్యముగలదియై కఫపైత్యములను హరించి చలవను, బలమును, జఠరాగ్నిని జేయును.

మేకమాంసము వాతమును, దుర్నామకుష్ఠులను, పైత్య కఫములను, గుల్మశ్వాసశూలాధ్మాన వివిధోదరములను నశింపజేయును. కాఠిన్యము కలది వలెనుండి హృద్యమై జఠరాభివృద్ధిని జేసును. ఇది బహుపూజితము.

అడవిపందిమాంసము బలమును, వృద్ధిని, వీర్యవృద్ధిని, వేడిని, గురుత్వమును, రుచినిజేసి శ్రమను, వాతమును హరించును. మరియును క్రొవ్వును స్థౌల్యమును, మూత్రమును, స్వాదును జేసి క్షయరోగమును, పైత్యమును, మలబంధమును బోగొట్టును. ఆలుగుమాంసము త్రిదోషహరము- బలప్రదము- చేదును, వర్రియును గలది- శోభను, అగ్నిమాంద్యమును, తీవ్రజ్వరమును శాంతింపజేయును. సదా సేవించదగినది- సౌఖ్యమునుజేయును. ఏదుబందిమాంసము పాకమందు కటువై క్రిమి కుష్ఠవాత క్షయరోగములను హరించి బలమును జేయును. ఖడ్గమృగమాంసము వగరు- కఫమును, వాతమునుజేసి పవిత్రము- ఆయుష్కరము- పితృప్రీతికరము- మూత్రబంధవిమోచనము.

కొండగొఱ్ఱియమాంసము రుచిని, పుష్టిని, సుఖమును, దీప్తాగ్నిని, శుక్లమును, బలమును, గురుత్వమును, మేధాబుద్ధులను జేసును.

ఉడుముమాంసము వగరుతోగూడిన మధురము- పాకమందు విషనాశనము- వాతపైత్యహరము- శుక్లబలవర్ధనము- సర్వరోగములందును పథ్యము- రేచీకటినిగొట్టును. ఉడుము జూడగా నసహ్యమైయుండును. మిక్కిలి మధురము- చులకన- శ్రమను జేయును. త్రిదోషములనుహరించును. బుద్ధిని, పుష్టిని జేసును. సర్వవిషములనుహరించేదగుటవలన హృద్యమై నిత్యసేవకుపయోగి. ఇది కొందరిచేతను సర్వరోగములకును విరోధియనియు పాకమందు కటువనియు జెప్పబడెనని ఋషులనినమాట. తాబేటిమాంసము పవిత్రము- మధురము- స్నిగ్ధము. పైత్యహారము- గురువు. కుష్ఠురోగి, విషహతుడు, అతిసారక్షయరోగులు, బాలుడు, మిక్కిలి క్రొవ్వుగలవాడు వీరిచేనీమాంసమువర్జింపవ

లయును. కపింజల మాంసము పైత్యశ్లేష్మరక్తవికారములందును మందవాతమందును పథ్యము- మధురము- లఘువు. నెమలిమాంసము నేత్రరోగములను రాజయక్ష్మను గొట్టును. బలమును జేయును. మిక్కిలి పథ్యముకాదు. [illegible]క్తము. కర్ణరోగకారి. బుద్ధిమంతుడీమాంసమును నెల్లప్పుడును దినరాదు. వర్షకాలమందు కఫవాతములను హరించును. దూర్వములభంగిని శ్యామ[illegible]వాడవుగల కంఠముచే శిఖచే నేత్రములకును, శ్రోత్రములకును ప్రియమగు రూపమును, స్వరమునుగలుగు నీనెమలిసామాన్యపథ్యము. హేమంతశిశిరవసంతములందు సేవించినవిషహరమగును. వేడిగలుగును. దీనిని గ్రీష్మవర్షశరదృతువులందు భక్షించతగదు. పూరేమపిట్టమాంసము విశేషహృద్యముగాక లఘువై పథ్యమై బలమును, వీర్యమును వృద్ధినొందించి స్నిగ్ధమై మధురమై వాతహరమైయుండును. వీటియందు కౌంజుపిట్ట శ్రేష్ఠము. బుద్ధిని, జఠరాగ్నిని, బలమును వృద్ధినొందించును. మలబంధకారి- పైత్యవాతసన్నిపాతహారి. ఎఱ్ఱనిముక్కు తెల్లనిముఖము గలుగునది సమస్తపక్షులందును ప్రశస్తమైనది. మేధను, శుక్లమును, జఠరాగ్నిని వృద్ధిబొందించును. త్రిదోషమును వైవర్ణ్యమును బోగొట్టును. అడవికోడి హృద్యమై, లఘువై, పైత్యవాతహారియై, పాకమందు మధురమై, గ్రామ్యకుక్కుటముకంటె కొంచము చిన్నశరీరముగలిగి మెరుపురంగుపై చిత్రవర్ణముగలిగియుండును.

లావుకపిట్ట వగరు- మధురము- లఘువు- జఠరవృద్ధికరము- పాకమందు కటువు- సన్నిపాతవాతరోగములందు పథ్యము. లావుకపిట్టలు నాలుగువిధములు. బలమును, వర్ణమును జేసును. నానావర్ణములుగల పారువాపిట్టమాంసము రక్తపైత్యహరము- కఫమును, క్రొవ్వును జేయును. కరువపక్షిమాంసము స్నిగ్ధము- మధురము- గురువు- శ్లేష్మవర్ధనము- శ్వాసకాసక్షయహరము- శీతలము- ఇదిపర్వతమందుండుపిట్ట. గువ్వపిట్టమాంసము వాతపైత్యజ్వరహరము- రాజయోగ్యమనిచెప్పబడినది. పక్షిశరీరమందు తెల్లని నల్లని రంగుగలిగియుండును. ముక్కునల్లనై యుండును. నేలనమలిపిట్టమాంసము వాతపైత్య కఫహరము- రుచ్యము- జఠరదీపనము- ఇంచుకవాతమును గొట్టి గురుత్వమును, బుష్టినిజేసి హృద్యమై స్వాదైయుండును. మరియు నీపక్షి చిక్కనై స్థూలమై యుండును.

మత్స్యములు సముద్రమందుండునవియును నదులందుండునవియును రెండువిధములు. శంబూకము నదియందుబుట్టిన మీనపాఠీనాదులు రక్తపైత్యమును హరించి స్నిగ్ధములై మధురములై వాతహరములై పాకమందు స్వా

దుగలవై కఫమును, వేడిని, వీర్యవృద్ధిని జేయును. సముద్రమందు బుట్టినమత్స్యములు ఉప్పనై మధురసులై వాతహరములై పాకమందు రుచిగలిగి మూత్రవృద్ధిని కుష్ఠమేహాదులను సంచుకవీర్యవృద్ధిని జేయును.

సామాన్యముగ మత్స్యములు స్నిగ్ధములు వీర్యవర్ధకములు బహుదోషకరములని చెప్పబడెను. నదులలోనున్నమత్స్యములు పాండురోగము దేహబలమును జేయును. అనుమును త్రిదోషమును మూత్రకృచ్ఛ్రమును వేగమును హరించును. కింగిలమునునది ఒలనును జఠరాగ్నిని మేహ మూలశంకాశ్వాసి శాంతిని చేసి జేయును. సరస్సులయందు బుట్టిన మత్స్యములు శ్లేష్మమును, గురుత్వమును, స్వాదును, వీర్యవృద్ధిని, వాతమును, కాంతిని, మూత్రవృద్ధిని, వికాసమును, దనుకుదేహదార్ఢ్యమును చేయును. పెద్దమడుగులనుబుట్టినవి గుంమిడ హృద్యములై యాధికబలకరములగును. గాతలందుబుట్టినవి వీర్యవృద్ధిని జేసి కఫమును వాతమును హరించి గురుత్వమును, పైత్యమును, వేడిని జేయును. సెలయేళ్లను బుట్టినవి పవిత్రములు- వీర్యవృద్ధికరములు, నేత్రారోగ్య చిరాయుష్యబలప్రదములు. దిగుడుబావులందు బుట్టినవి సర్వరోగములను హరించును. చెరువులగలిగి వీర్యవృద్ధిని, శ్లేష్మమును, మూత్రవృద్ధిని జేసి పాకమందు పుల్లనై పైత్యమును, జఠరమాంద్యమును, కుష్ఠును, గుల్మరోగమును, మాంద్యమును జేయును.

మాంసపచనప్రకారః

అథ మాంసపచనప్రకారాన్ప్రవక్ష్యామః॥ పాకపాత్రే ఘృతంవా తైలంవా నిదలాఘతః। తత్ర హింగుహరిద్రాంచ భర్జయేత్తదనంతరం। ... గాదేరస్థిరహితం మాంసం తత్ఖండఖండితం। ధౌతం సచ్ఛిద్రితం తస్మిన్ప్రాగేవ ద్ధృత్వామేచ్చన్నైః। పాకయోగ్యం జలందత్వా లవణంచ పచేత్తతః। సుపక్వజాతేన సంపిష్య వేసవారంపరిక్షిపేత్ ॥ ద్రవ్యాణి వేసవారస్య నాగవల్లీదళానిచ। తండులాశ్చ లవంగాని మరిచాని సమానతః। అనేనవిధినా సిద్ధం శుద్ధమాంస మితిస్మృతం॥ వేసవార ఉపస్కృతఇతి వామనః॥ తద్రవ్యాణిచ నిఘంటౌ॥ జా జీమరీచశుంఠీచ గ్రంధిధాన్యానిశాహ్వయః। పిప్పలీ దాడిమంచేతి వేసవారగణోమతఇతి॥ హృదయదీపేతు॥ స్విన్నపిష్టం పిశితంగుడాజ్యాగ్ని ప్యాపాన్వితం స్యాదిహ వేసవారఇతి॥ శుద్ధమాంసంపరంవృష్యం బల్యంరుచ్యంచబృంహణం। త్రిదోషశమనం శ్రేష్ఠం దీపనంధాతువర్ధనం॥ పాకపాత్రేఘృతందత్వా హరిద్రాహింగుభర్జయేత్। సిద్ధేయోగ్యం జలందత్వా పచేన్మృదునరం యథా। రాజితాదియుతే తక్రే మాంసఖండాని ధారయేత్ ॥ తత్తక్రమాంస మిత్యు

క్తం॥ తక్రమాంసంతు రక్తఘ్నం లఘు హృద్యం బలప్రదం। కఫఘ్నం పిత్తలం కించి త్సర్వ్యాపహం ప్రపాచనం॥ పాకపాత్రేషు బృహతీ మాంసఖండాని నిక్షిపేత్। పానీయం ప్రమితం దద్యాత్ ప్రస్థం హింగుజీరకం, హరిద్రామార్ద్రకం శుంఠీం లవణం మరిచాని చ। తండులాన్ ... గోధూమాన్ జంబీరాణాం రసాన్ బహూన్ ... ఘృతపక్వం సుపక్వం భవంతిహి। తథా పచేత నిపుణో బహుమండస్థితథా। ఏషా ... వాతపిత్తాపహాగుణః। శీతోష్ణా శుక్రదా సిద్ధా ... । శుష్క ... మాంసం సమ్యక్ప్రసాధితం। ... ప్రోచ్యతే బుధైః। తలితం బలమే ధాగ్ని శుక్ల ... తప్తం ... స్నిగ్ధం ... వం బృంహణం పరం। ... ఖండాని ... ఘృతలవణం దత్వా నిర్ధూమే దహనే పచేత్। ... యుక్తం పాకకర్మవిశారదైః। ... ల్యం బల్యం సుధా ... ల్యం రుచ్యం ... లఘు। ... పథ్యం కించిత్పిత్తహరం హి తత్॥ శుద్ధమాంసం తనూకృత్య కర్తితం స్వేదితం జలే। లవంగుహింగులవణ మరిచాద్రక ... యుతం। ఏలాజీరక ధాన్యాక నింబూరస సమన్వితం। ఘృతే సుగంధే సంభృష్టం పూరణం ప్రోచ్యతే బుధైః। శృంగాటకం సమితయా కృతం పూరణపూరితం। పునస్తదపి సంభృష్టం మాంసం శృంగాటకం వదేత్। మాంసం శృంగాటకం రుచ్యం బృంహణం బలకృద్గురు। వాతపిత్తహరం వృష్యం కఫఘ్నం వీర్యవర్ధనం। స్నిగ్ధమాంసరసోరుచ్యః శ్రమశ్వాసక్షయాపహః। ప్రీణనో వాతపిత్తఘ్నః క్షీణానామల్పరేతసాం। విశ్లిష్టమగ్నిసంధానశ్చ ద్ధానాం శుద్ధికాంక్షిణాం। స్మృత్యోజో బలహీనానాం జ్వరక్షీణక్షతోరసాం। శస్యతే స్వరహీనానాం దృష్ట్యాయుశ్శ్రవణార్థినాం। ప్రక్షాళ్య ఖండితం మాంసం భాజనే కోష్ణవారిణా। పలాండుఖండాన్ జ్యేధ ప్రతప్తే ప్రక్షిపేత్పురా। తతో మాంసం వినిక్షిప్య పచేన్మృద్వగ్నినా చిరం। సంభారసంయుతం పక్వం వృష్యం రుచ్యం బలప్రదం। ... యోజయేచ్ఛాకపాకాదౌ పాకవిత్తమః॥ మాంసపాచనే పలాండుమేళనం నిషేధాతిశాంతానామేవ నేతరేషాం॥

ప్రకారాః కథితాస్సంతి బహవో మాంససంభవాః। గ్రంథవిస్తరభీతేన మయా నాత్ర ప్రదర్శితాః॥

మాంస పచన ప్రకారము.

ఇటుమీద మాంసపచనప్రకారమును జెప్పుచున్నారము. పచనపాత్రియందు నేయినైన లేకుండిన నూనెయైనను వేసి ... నిలో నింగువ ... పసపును

వేచి మేకలు మొదలగువాటిమాంసము నెముకలు లేకుండ నేరి కడిగి ఖండఖండ ములుగు వాసిని నాటముగా వేసి చందమాంసముగ మంటబెట్టి వేచవలయును నటు పైని పచనముగుటకు తగినయుదకమును గూడ వేసి యుడికించి వార్చి వేసవారమును వేసి యువ తోమాల పొంగ్లు, పిప్పళ్లు, లవంగములు, మిర్యములును గలిపి నూరినది దీనిని మసాలాయందురు. మరియొక గ్రంథమందు జాజికాయి, మిర్యము, శుంఠి, సరియాలు, జాపత్రి, పిప్పలి, దాడిమపల్లవము నివి వేసవారగణమని జెప్పబడెను. దీనిగలిపి సిద్ధము జేసినది సిద్ధమాంసమందురు. హృదయదీపమను గ్రంథమందు వుడికించి వార్చిన మాంసము, బెల్లము, ఘృతమును, శుంఠి, పిప్పలి, మిర్యముల చూర్ణము గలిపి నూరి మసాలాతో గలిపిన సిద్ధమాంసమనియుండెను. ఈ సిద్ధమాంసము వీర్యవృద్ధిని, రుచిని, బలమును, వృద్ధిని, త్రిదోషశాంతిని, దీపనమును, ధాతువృద్ధిని జేసి శ్రేష్ఠమైయుండును. పూర్వమందు జెప్పిన ప్రకారము సిద్ధపరచిన మాంసమును మసాలాతో గలిపిన మజ్జిగందు వేసిన నది తక్రమాంసమనబడును. తక్రమాంసము రక్తహారము- లఘువు- రుచ్యము- బలప్రదము- కఫహరము- పైత్యకారి- ఆహారము పచనము జేయును.

గొప్పదగు పాకపాత్రయందు మాంసఖండములనుంచి అధికముగు నీళ్లను, ఘృతము, ఇంగువ, జీలకఱ్ఱ, పసపు, అల్లము, శుంఠి, లవణము, మిర్యము, బియ్యము, గోధూమములు, అధికముగ నిమ్మపండ్లరసమును వేసి యీసకలవస్తువులను జక్కగా పచనమగుట జూచుచు నేర్పున బచనమొనర్చి విశేషముగ గొజ్జుగలిగేలాగున జేసిన హరీస యనబడును. ఇది బలమును, గురుత్వమును, వీర్యమును, నరములనెక్కుకుటయును జేసి వాతపైత్యములను హరించి సమశీతోష్ణమైయుండును. శుద్ధమాంసవిధానముచే జక్కగను వండిన మాంసమును దిరుగ నేయితో పచనము జేసిన యది తలితమనబడు నిది బలమును, మేధను, జఠరమును, శుక్లమును, తేజమును, వృద్ధినొందించి తృప్తిని, లాఘవమును, మేధను, రుచిని, వృద్ధిని జేయును.

గుండెకాయ మాంసపుముక్కలనినుపకడ్డీని గుచ్చి నేయి యుప్పును రాసి పొగలేని నిప్పులపైని పచనము జేసిన యది శూల్యమనబడును. ఇది యమృతతుల్యమై బలమును, రుచిని, జఠరమును, లాఘవమును, పథ్యమును గలిగించును. కఫవాతముల నించుక పైత్యమును శాంతింపజేయును.

శుద్ధమాంసమును చిన్నముక్కలనుగాగోసి యుదకముతో కొంచము డికించి లవంగములు, ఇంగువ, యుప్పు, మిర్యము, అల్లము, ఏలకులు, జీ...

ర్శి, ధనియాలు వీటిచూర్ణము నిమ్మకాయపులుసును గలిపి యాముక్కలను పట్టించి నేయిలో వేచిన సుగంధము గలుగును. అవుడు చక్కగ పచనమైనదని తెలియవలయు నిది వ్రాగ్ణమనబడును. దీనిని ప్రార్ణముగనునచి గోధూమపిండపైనిపొదిగి మరల నేయియందునవేచిన శృంగాటకమాంసమనబడు నిది రుచి వృద్ధి బలగురుత్వ వీర్యవృద్ధులను జేసి త్రిదోషములను హరించును.

సిద్ధమాంసపురిసము రుచ్యము- శ్రమ శ్వాస క్షయవాతపైత్యహరము- బలహీనులకు తృప్తిని, జఠరవృద్ధిని జేయును. స్మృతిని తేజమును జేయును. జ్వరముచేక్షీణించినవారికి వక్షస్థలమున నరుకునొందినవారికి స్వరహీనముగలవారికి నేత్రశ్రోత్రబలమునుగోరువారికిని నిది ప్రశస్తము.

మేకమొదలగువాటిమాంసమును ఖండములనుగాగోసి యింగువ వేసియగునీళ్లనుగడగి యుల్లిపాయముక్కలు ముందుగా నేయిలోవేచి యామీద నందులో నామాంసమును మృద్వగ్నిని వేచి మసాలాలనుగలపి పక్వముగునటి పిష్టమును, రుచిని, బలమును జేయు నీమాంసమును శాకపాకములను తెలియువారనేకరచనలు జేయుదురు. మాంసపచనమందుల్లిగలయుట సర్వప్రాతికూల్యంతవిషయమని తెలియదగును.

మాంసపచనప్రకారములు జెప్పబడె నింకబహుప్రకారములు గలవు- గ్రంథవిస్తరభీతిచే నిచట వ్రాయలేదు.

అన్నమశితం త్రిధావిధీయతే। తస్య యస్థవిష్ఠో ధాతుస్తత్పురీషంభవతి। యోమధ్యమస్తన్మాంసం యోఽణిష్ఠస్తన్మన ఇతి ఛాందోగ్యశ్రుతిః॥

పురుషుడు భుజించినయన్నమును జఠరమందు ర్యుడి కడుపులోనుండు జఠరాగ్నిచే పచనమైనదియై మూడువిధములనుగా వేరుచేయబడుచున్నది- ఆయన్నముయొక్క స్థూలభాగముగలదో యది మలమగుచున్నది- ఆఅన్నముయొక్క మధ్యభాగమేదిగలదో యది రసము మొదలగునవి క్రమముగ నగుచు మాంసమగుచున్నది- సూక్ష్మమగు నిగిలినయన్నరసము నాడులయందు ప్రవేశించి వాగింద్రియము మొదలగు సర్వేంద్రియ బలమును సంపాదించును- మనస్సుకు పుష్టినిజేసి మనస్సుద్వారా ఇంద్రియములు విషయములనొందిప్రారబ్ధకర్మానుభవమునొందునని శ్రుతి-

పానకగుణాః

అథ పానకాన్ప్రవక్ష్యామః॥ జలేనశీతలేనైవ ఘోలితా శ్వేతశర్కరా। ఏలాలవంగకర్పూరమరీచైశ్చ సమన్వితా। శర్కరోదకమాఖ్యాత శ్శుక్రలం శిశిరం పరం। బలంరుచ్యం లఘుస్వాదు వాతపిత్తాస్రనాశనం। మూర్ఛాఛర్దితృషాదాహజ్వరశాంతికరంపరం॥

అమమామ్రం జలస్విన్నం మర్దితం దండపాణినా । శీతాశీతాంబుసంయుక్తం కర్పూరమరిచాన్వితం। ప్రపానకమిదం శ్రేష్ఠం భీమసేనేననిర్మితం। సద్యోరుచికరం బల్యం శీఘ్రమింద్రియతర్పణం॥

అమ్లికాయాఃఫలంపక్వం మర్దితం వారిణావృతం । శర్కరామరిచోన్మిశ్రం లవంగేందుసువాసితం। అమ్లికాఫలసంభూతపానకం వాతనాశనం।పిత్తశ్లేష్మకరం కించిత్సురుచ్యం వహ్నిబోధకం॥

భాగైకం నింబుజంతోయం షడ్భాగం శర్కరోదకం। లవంగమరిచోన్మిశ్రం పానకం పానకోత్తమం॥ నింబూఫలభవంపానమత్యమ్లం వాతనాశనం । వహ్నిదీప్తికరం రుచ్యం సమస్తాహారపాచనం॥ శిలాయాం సానుసంపిష్టం ధాన్యకం వస్త్రగాలితం । శర్కరోదకసంయుక్తం కర్పూరాది సుసంస్కృతం। నవీనే మృణ్మయే పాత్రే స్థితం పిత్తహరం పరం॥

పానకగుణములు.

ఇటుమీద పానకములను జెప్పుచున్నాము. చల్లనినీరు వడపోసి యందు తెల్లని పంచదారయు నేలాలవంగకర్పూర మరీచిసహితముగ గలిపిన నిది శర్కరోదకము శుక్లకరము- బలకరము- శీతలము- విరేచనకారి- రుచ్యము- లఘువు- స్వాదు-వాతపిత్తహరము- మూర్ఛాఛర్దితృష్ణాదాహజ్వరశాంతికరము.

పచ్చిమామిడికాయ నుదకములో నుడికించి కరగ్రిసి నూరి పంచదారతో చల్లనినీళ్లయందు గలిపి కర్పూరమరీచియుక్తముగా జేసిన నిది ప్రపానకమనబడు భీమనిర్మితము శ్రేష్ఠమిది సద్యోరుచికరము- బల్యము- శీఘ్రముగ నింద్రియతృప్తిని జేయును.

చింతబొట్లుడికించి నీళ్లలో గట్టిగా పిసికి వడపోసి పంచదార మిర్యములుగలపి లవంగములు కర్పూరముచే వాసితముజేసిన నిది యమ్లికాఫలపానకము. వాతహరము- పైత్యశ్లేష్మకరము- ఇంచుకరుచ్యము- జఠరదీపకము.

ఒకవంతు నిమ్మపండ్లరసము ఆరువంతులు పంచదార పానకము లవంగ మరీచిమిశ్రితమందు జేసిన నిది పానకోత్తమము- నింబూసంభవమగుటచే పులుసై వాతహరము- జఠరదీప్తికరము- రుచ్యము- సకలాహారపాచకము. రాతిమీద ధనియాలునూరి వడపోసి పంచదారపానకములో కర్పూరాదులచే సంస్కరించి క్రొత్తకుండలో బోసిన నది పైత్యహరము.

ఆపఃపీతాస్త్రేధావిధీయంతే తాసాం యస్థవిష్ఠోధాతుస్తన్మూత్రం భవతి యో మధ్యమస్తల్లోహితం యోణిష్ఠస్సప్రాణః ఇతి ఛాందోగ్యశ్రుతిః॥

పురుషునిచే పానముచేయబడిన యుదకము మూడుప్రకారములగుచున్నది
అందులో నేదిగొప్పభాగము గలదో యది మూత్రమగుచున్నది. మధ్యభాగము రక్తమగు
చున్నది. ఏది స్వల్పభాగమో యది ప్రాణములకు తృప్తిని చేయుచున్నది.

క్షీరగుణాః

అథక్షీరప్రశంసా॥ విదాహీన్యన్నపానాని యాని భుంక్తేహిమానవః।
తద్విదాహప్రశాంత్యర్థం భోజనాంతే పయః పిబేత్ । సద్యశ్శుక్రకరం సా
త్మ్యం సర్వకాలే శరీరిణాం । జీవనం బృంహణం బల్యం మేధ్యం వాజీకరంప
రం।వయస్థాపకమాయుష్యం సంధికారిరసాయనం। విరేకవాంతివస్తీనాం తు
ల్యమోజోవివర్ధనం। జీర్ణజ్వరే మనోరోగే శోషమూర్ఛాభ్రమేషుచ । గ్రహ
ణ్యాం పాండురోగేచ దాహేతృషిహృదామయే। శూలోదావర్తగుల్మేషువ
స్తిరోగేగుదాంకురే।రక్తపిత్తేతిసారేచయోనిరోగేశ్రమేక్లమే। గర్భస్రావేచస
తతంహితంమునివరైస్స్మృతం॥ బాలవృద్ధక్షతక్షీణక్షుద్వ్యవాయకృశాశ్చయే।
తేభ్యస్సదాతిశయితహితమేతదుదాహృతం॥ ఇతిపయస్సామాన్యగుణాః॥

అథ పయోవిశేషగుణాః॥ గవ్యంక్షీరం పథ్య మత్యంతరుచ్యం స్వాదు
స్నిగ్ధం పిత్తవాతామయఘ్నం। కాంతిప్రజ్ఞాం బుద్ధిమేధాంగపుష్టిం ధత్తేస్ప
ష్టం వీర్యవృద్ధిం విధత్తే॥ తథా॥ స్వాదుపాకరసం స్నిగ్ధ మోజస్యం ధాతువ
ర్ధనం। వాతపిత్తహరంవృష్యం శ్లేష్మలం గురుశీతలం। ప్రాయఃపయోత్రగవ్యం
తు జీవనీయం రసాయనం। క్షతక్షీణహితంమేధ్యం బల్యంస్తన్యకరం సదా। శ్ర
మభ్రమమదాలక్ష్మీకాసశ్వాసాదితృట్క్షుధాం । జీర్ణజ్వరం మూత్రకృచ్ఛ్రం
రక్తపిత్తంచ నాశయేత్॥ క్షీరంహితం శ్రేష్ఠరసాయనంచ క్షీరంవపుర్వర్ణబ
లాయుషంచ। క్షీరంహి చాక్షుష్యకరం నరాణాం క్షీరం కవోష్ణం జ్వరనాశ
నంచ॥ ఇతిసుషేణోక్తవర్ణసామాన్యేన గవ్యగుణాః॥

అథ వర్ణవిశేషగుణాః॥ గవాం సితానాం వాతఘ్నం కృష్ణానాం పి
త్తనాశనం। కఫఘ్నం రక్తవర్ణానాం కపిలానాం త్రిదోషనుత్॥ గవాం వివిధ
వర్ణానాం వాతపిత్తహరం గురు । పయః కర్బూరవర్ణానాం ప్రాయః పీనస
కారణం॥

అథావస్థావిశేషేణ గుణాన్వదామః॥ ఘృష్టిక్షీరంతువాతఘ్నం మధ్య
మాయాస్తు పిత్తహృత్। ప్రవృద్ధాయాశ్చ కఫహృదవత్సాయా రసాయనం॥
ఏవమారోగ్యకరమపి దేవపిత్రాదికార్యేష్వయోగ్యమితి మనురాహ తద్వచన
మగ్రే దర్శయిష్యామః ప్రసూతిదోషాద్యత్క్షీరం పాకే విగ్రంథితంభవేత్। త
త్పీయూషమితిఖ్యాతం సర్వదోషకరం గురు। విభేదీమూత్రలం వృష్యం మధు

రం వహ్నిమాంద్యకృత్॥ అతఏవమనుః॥ అనిర్దశాయాగోః క్షీర మౌష్ట్రమైకశ
ఫంతథా। ఆవికం సంధినీక్షీరం వివత్సాయాశ్చ గోఃపయ ఇత్యేతద్వర్జయేది
త్యత్ర శ్లోకే కీర్తితా ద్రష్టవ్యాః సంధినీయా ఋతుమతీ। సంధినీ వృషస్యంతీ త
స్యాః పయో నపిబేత్ ఋతుమతీభవతీతి హారీతః॥ పయఃప్రసూతే స్సప్తాహా
మార్ధ్వమర్వాక్చ మాసతః। తత్ప్రమోరటకం విద్యాదుష్ణం గురుతరం స్మృతం।
సద్యదుగ్ధభవం పీరం మోరటం చోచ్యతే బుధైః। నష్టదుగ్ధస్య పక్వస్య పిండః ప్రో
క్తః కిలాటకః। అపక్వమేవ యన్నష్టం క్షీరశాకం హి తత్స్మృతః। దధ్నాతక్రేణ
వానష్టం దుగ్ధం బద్ధం సువాససా॥ ద్రవభాగేన హీనం యత్తక్రపిండస్స ఉచ్యతే॥
పీయూషంచ కిలాటంచ క్షీరశాకం తథైవచ। తక్రపిండ ఇమే వృష్యా బృంహ
ణా బలవర్ధనాః। గురవశ్శ్లేష్మలాహృద్యా వాతపిత్తవినాశనాః। దీప్తాగ్నీనాం
వినిద్రాణాం వ్యవాయేచాతిపూజితాః। పయోభిష్యంది గుర్వామం యుక్త్యాశృ
తముష్ణంతథా। భవేద్గరీయోతిశృతం ధారోష్ణమమృతం పయః॥ చతుర్థభాగం
సలిలం నిధాయ పలాద్యదావర్తితముత్తమం తత్। సర్వామయఘ్నం బలపుష్టి
కారి వీర్యప్రదం క్షీరమతిప్రశస్తం॥ క్షీరేణ సమాంశం పానీయం నిక్షిప్య విపచే
ద్యతః। క్షీరావశేషః కర్తవ్యః క్షీరపాకే త్వయం విధిః॥ వృష్యం బృంహణమగ్ని
వర్ధనకరం పూర్వాహ్ణపీతం పయో మధ్యాహ్నే బలదాయకం రతికరం కృచ్ఛ్ర
స్యవిచ్ఛేదకం। బాల్యేవహ్నికరం తతో బలకరం వీర్యప్రదం వార్ధకే రాత్రౌ
క్షీరమనేకదోషశమనం సేవ్యం తతస్సర్వదా॥ తథా॥ గవ్యం పూర్వాహ్ణకా
లేస్యాదపరాహ్ణేతు మాహిషం। క్షీరం సశర్కరం పథ్యం యావత్స్యాన్మంతు స
ర్వదా॥ క్షీరం తు హాయనక్రమసా ఉష్ణం యది పరిత్యక్తమేత ద్విక్కృతం ప్రియా
తి। వహ్నిగ్రహదోషం కురుతే నరాణాం విషోపమం స్యాదుషితం జనానాం॥ జీ
ర్ణజ్వరే ... క్షీరం స్యాదమృతోపమం। తదేవ తరుణే పీతం విషవద్ధంతిమా
నవం॥ పిత్తఘ్నం శృతశీతలం కఫకరం పక్వం తదుష్ణం భవేచ్ఛీతం తత్తున పాచి
తం సకఫిలం విష్టంభదోషప్రదం। ధారోష్ణం త్వమృతం పయశ్శ్రమహరం సి
ద్ధికరం కాంతిదం వృష్యం బృంహణమగ్నివర్ధనమతిస్వాదు త్రిదోషాపహం॥
మతాంతరే॥ ధారోష్ణం పవనప్రకోపశమనం దుగ్ధం గవాం పుష్టికృత్ పాండుం
కామిలకాం నిహంతి తరసా క్షీణోర్జకృచ్ఛ్రకరం। దాహం దేహగతం కరాం
ఘ్రినయనజ్వాలాంచ పిత్తోన్నతిం దుష్టాస్రం కృశతా కృశానుజనితాం కృ
చ్ఛ్రాంశ్చ రోగాన్ జయేత్॥ క్షీరం న భుంజీత కదాప్యతప్తం భుంజీత చేన్నో లవణే
న సార్ధం। పిష్టేన సార్ధేన కషాయముద్గకోశాతకం కందఫలాదికైశ్చ॥ క్షీరం
గవాజకాదేర్మధురం క్షీరం నవప్రసూతానాం। రూక్షం చ పిత్తదాహం కరో

తి రక్తామయంకురుతే॥ మధురంత్రిదోషశమనం క్షీరం మధ్యప్రసూతానాం। ల
వణం మధురం క్షీరం విదాహజనకం చిరప్రసూతానాం॥ గుణహీనం నిస్సా
రం క్షీరం ప్రథమప్రసూతానాం। మధ్యేవయసాం రసాయన ముక్తమిదం దు
ర్బలంతు వృద్ధానాం॥ తాసాం మాసత్రయాదూర్ధ్వం గుర్విణీనాంచ యత్ప
యః। తదాహి లవణం క్షీరం మధురం పిత్తదోషకృత్॥ స్యాన్నిర్జలం శృతం
యద్ధి త్రిషడష్టావశేషితం। యథాశృతం సమంసారం గురుబల్యతమంపయః।
అర్ధావశిష్టం పానంస్యాత్త్రిభాగం లేహకంభవేత్। షడ్భాగం పుష్టికామేతి శ
ర్కరాస్యాదథాష్టమే। తదేవాతిశృతంసర్వంగురుబృంహణముచ్యతే। ద్రవ్యాం
తరావిరోధిత్వాత్సరత్వాచ్చానుపానతః। క్షీరం భుక్త్వోత్తరం పథ్యం దీపనం
మలశోధనం। రక్తపిత్తానిలచ్ఛర్దిమూర్ఛాహిక్కాపహారిచ। ఖండేనసహితందు
గ్ధం కఫకృత్పవనాపహం। శితాశితోపలాయుక్తం శుక్రలం త్రిమలాపహం।
సగుడం మూత్రకృచ్ఛ్రఘ్నంపిత్తశ్లేష్మకరంపరం॥ తథా। క్షీరం సాత్మ్యాజ్జీవనంజ
న్మదంస్యాత్తద్ధారోష్ణంగవ్యమాయుష్యముష్ణం। ప్రాతస్సాయంగ్రామ్యధర్మా
వసానే భుక్తైఃపశ్చాదాత్మ్యసామ్యంకరోతి॥ వర్జయిత్వా స్త్రియస్స్తన్య మా
మమేవహి తద్ధితం। ధారోష్ణమమృతంక్షీరం విపరీతమతోచ్యతే। అనిష్టగంధమ
ల్లంచ వివర్ణం విరసంచయత్। వర్జ్యంసలవణం క్షీరం యచ్చవిగ్రథితంభవేత్।
రాత్రౌక్షీరం నభుంజీయాద్యదిభుంజీతనస్వపేత్। యఃస్వపేత్తమయాయుస్త
స్మాత్క్షీరం దివాశృతం॥ రాత్రౌక్షీరంనభుంజీయాదితియత్ తత్ప్రాతఃప్రభృ
త్యుషితక్షీరస్యైవ నతుసాయంతనదుగ్ధస్య॥ ధారోష్ణమమృతంపథ్యం ధారా
శీతం త్రిదోషకృత్। శృతశీతం త్రిదోషఘ్నం శృతోష్ణంకఫపిత్తజిత్॥ అజావికం
పథ్యతమం శృతోష్ణ మాజంపయోవా శృతశీతమేవ। ధారాసుశీతం మహిషం
పయశ్చ ధారోష్ణమేతద్ద్రుచికృచ్చగవ్యం॥ పిత్తఘ్నం మాహిషం క్షీరం వాత
ఘ్నం చావికంపయః। వాతపిత్తహరంగవ్యం త్రిదోషఘ్నమజాపయః॥ యద్య
ప్యావికంక్షీరం నింద్యమేవ తథాప్యజాక్షీరమిశ్రంచేద్గ్రాహ్యమిత్యుక్తం॥ ప్రా
యఃప్రాభాతికం క్షీరం గురువిష్టంభిశీతలం। రాత్రేస్సౌమ్యగుణత్వాచ్చ వ్యా
యామవిరహాత్తథా। దివాకరాభితప్తానాం వ్యాయామానిలసేవినాం। వాత
పిత్తహరంచైవ చక్షుష్యం చాపరాహ్ణికం। ముహూర్తపంచకాదూర్ధ్వం క్షీ
రంభజతివిక్రియాం। తదేవ ద్విగుణేకాలే విషవద్ధంతిమానవం। ఏషాం నసా
త్మ్యం క్షీరేణ పీతంచాధ్మానకారకం। తేషామర్ధజలేవత్వా నాగరంపిప్పలీయు
తం। ఆవర్తయేత్క్షీరశేషం తత్పీత్వాసుఖమేధతే॥ స్నిగ్ధత్వాద్గౌరవాజ్జాడ్యా
త్త్రికాలం నపిబేత్పయః। సమాగ్నిరపి కించాన్యో మందాగ్నిర్విషమేపివా। క్షీ

ష్ణాగ్నినాతుచాతవ్యం ద్వికాలమపిమాహిషం। తస్యధారోష్ణపచేదగ్నిర్యదా తే
న నసించతి॥ అథైణరస్యవిశేషగుణాః॥ అతః మాహిషస్య॥ మాహిషం బలవ
న్నోజో నిద్రాశుక్రబలప్రదం। తీక్ష్ణాగ్నిశమనం స్వాదు రసపాకేచ పుష్టిదం। వ్యా
యామశ్రాంతదేహస్య శ్రమఘ్నమనిలాపహం। పుష్కమస్యాపివృద్ధస్య స్త్రీ
షు కామప్రదాయకం। బలినస్తరుణస్యాపి విశేషాత్కామదాయకం॥ అథాజ
స్య॥ అజానామల్పకాయత్వాత్కటుతిక్తనిషేవణాత్। నాత్యంబుపానాద్వ్యా
యామాత్సర్వవ్యాధిహరం తథా॥ అజమగ్నిబలకృత్ క్షయకాసశ్వాసహృత్కఫ
హరం పరమంతథా। రక్తపిత్తహరం మధ్యాతిసారే రక్తజేచ కథితంహితమేతత్॥
గోదుగ్ధతస్స్యాదధికంగుణేషు క్షీణేషునేహేషు చ పథ్యముక్తం। స్థూలాజదు
గ్ధం కథితం పయోజ్ఞైస్సూక్ష్మాజదుగ్ధం స్వహ కించిదుక్తం॥ వర్జయేదమ్లలవణ
యుతం కస్త్రాదిక్యాల్యతః॥ ఇవంతుద్విష్టఫలం అతఏవ లవణయుతం క్షీరం గో
మాంససముచ్ఛదర్మశాస్త్రేషూక్తం॥

క్షీర గుణములు.

ఇటువైని క్షీరప్రశంసను జేసెదను. అన్నపానాదులేవి గర్భిణికపకర
ములయ్యుండునో వాటిశాంతికొరకు భోజనాంతమందు పాలును బుచ్చికొన
వలయును. పాలు పుచ్చికొనినప్పుడే శుక్లవృద్ధిని సమధాతువును జేయును. మరి
యును పాలు జీవనహేతువు- వృద్ధికరము- బల్యము- పవిత్రము- పుష్టికరము-
వయస్థాపకము- ఆయుష్కరము- సంధానకారి- విరేచన వమనోపవాసముల
తో గర్భదోషశోధనము తేజోవర్ధకము- జీర్ణజ్వర మనోవ్యథా శోభమూర్ఛా
భ్రమ గ్రహణీ పాండు దాహ పిపాసా హృద్రోగ శూల దావర్త గుల్మ వ
స్తిరోగ మూలశంకా రక్తపైత్యాతిసార యోనిరోగ శ్రమ క్లమ గర్భస్రావ
ములయందును, బాల వృద్ధ క్షత క్షీణ క్షుద్వ్యధాతిక్ర్శులగువారికిని మిక్కిలి
హితవునుజేయునని మునులచే జెప్పబడె నివి క్షీరసామాన్యగుణములు.

ఇటుమీద క్షీరవిశేషగుణములను జెప్పుచున్నారము. ఆవుపాలు ప
ము- మిక్కిలిరుచ్యము- స్వాదు మెరుగను దెచ్చును. వాతపైత్యహరము- కాం
తిప్రజ్ఞా మేధాబుద్ధిపుష్టివీర్యవృద్ధులను జేయును. మరియును కాగినవి స్వాదు
మిసిమిగలిగి తేజము ధాతువృద్ధి గురుత్వమును కఫమును జేసి నరుకులుగలవారి
కిని క్షీణదేహులకును హితవు. శ్రమను భ్రమను మదము నలక్ష్మిని కాసశ్వాస
పిపాసాత్యుష్ణాగ్రిక్షుధాజీర్ణ రక్తపైత్యములను హరించును. ఇంచుక వేడిగలి

గి పాలుపుచ్చికొనిన నేత్రహితమై జీర్ణజ్వరమును హరించునని సుషేణునిచే జెప్పబడినది. శ్వేతపీతాదిసర్వవర్ణసాధారణముగ జెప్పబడెను.

ఇటుపైని వర్ణవిశేషమును జెప్పుచున్నారము. తెల్లనిగోవు పాలు వాతహరము. నల్లనిగోవుపాలు పైత్యహరము. ఎఱ్ఱనిగోవుపాలు కఫహరము. కపిలగోవుపాలు త్రిదోషహరము. నానావర్ణములుగల గోవుపాలు తరుచుగ పీనసము జేయును.

ఈపైని వయోవిశేషముచేతను గుణవిశేషమును జెప్పుచున్నారము.

మొదటియీతపాలు వాతహరము- మధ్యవయస్సులోనున్న గోవుపాలు పైత్యహరము- ముసలావుపాలు కఫహరము- వత్సలేనిదానిపాలు రసాయనమైనను దేవపిత్రాదికార్యములయందు యోగ్యమని మనువచనముచే ముందగపరచెదను. ప్రసూతిదోషముచే పాలు గాచిన గట్టిపడునది పియ్యూషమనబడి సకలదోషములను, గురుత్వమును, విరేచనమును, మూత్రవృద్ధిని, జఠరమాంద్యమును జేసి మధురమయ్యుండును- గాన నిది పుచ్చికొనదగదిందకు మనువచనము- ఈనినపదినాళ్లలోని గోక్షీరమును లొట్టిపిటపాలును గుఱ్ఱముమొదలగు ఒంటిడెక్కగలవాటిపాలును గొఱ్ఱెయవాలును పొర్లుచున్నగోవుపాలును వత్సలేనిగోవుపాలును నపేయములని- పొర్లుచున్నగోవు ఋతుమతియగుటచే దానిపాలు నింద్యమని హారీతుడు.

ఏడవదినము మొదలు మాసపర్యంతము నాపాలు నవి విరిగిననీళ్లును మోరటమందురవి వేడిని గురుత్వమును జేయును. పక్వమైనవిరుగుపాలముద్ద కిలాటకమనబడుచుండును. పచ్చిపాలు విరిగినముద్ద క్షీరశాకమనబడును. పెరుగు చేసైనను పాలు తోడుబెట్టయది గట్టిబడిన మీద మంచిబట్టను గట్టిన ద్రవముపోవునది తక్రపిండమనబడును. పైనివ్రాసిన పియ్యూష కిలాటక క్షీరశాక తక్రపిండములు వీర్యమును వృద్ధిని గురుత్వమును శ్లేష్మమును జేసి హృద్యములై వాతపైత్యములనుహరించును. మంచిజఠరము గలవారికిని నిద్రలేనివారికిని వ్యాయామాసక్తులకు నివి మిక్కిలి పూజితములు. అనుకూలముగ గాచినపాలు ధాతువృద్ధిని గురుత్వము నామమును జేయును. మిగులగాచినవివి విశేషగురుత్వముజేయును. పితికిన వేడి చల్లారనిపాలమృతము- పాలకు నాలవభాగము నీళ్లుగలపి యవిహరించునట్టుగు గాచినపాలుత్తమము- సకలరోగహరము- బలపుష్టివీర్యప్రదము. పాలలో సగమువంతు నీళ్లుగలపి పాలుమిగులునట్లు గాచినం క్షీరపాకమునకిది ముఖ్యవిధి. ఈక్షీరము పూర్వాహ్ణమందు ధాతువృద్ధి నగ్ని

వృద్ధిని జేయును. మధ్యాహ్నమందు బలకరము- రతికరము- మూత్రకృఛ్రాది శమనము. బాల్యమందు జఠరవర్ధనము. యౌవనమందు బలకరము. వార్ధకమందు వీర్యకరము. రాత్రియందనేకదోషశమనము గాన సర్వదా క్షీరము సేవ్యము. పూర్వాహ్ణమందు గోక్షీరము పరాహ్ణమందు గేదెపాలును బుచ్చుకొనవలయును. క్షీరము పంచదారతో గలిపి జఠరాగ్నిగుణముగ బుచ్చుకొనదగును. క్షీరమారుగడియలలోపున గాచకుండిన వికృతినొందును నాలస్యముగ పాలుండిన జఠరవికారాదిదోషములను గలిగించును. రాత్రి నిలవయున్న పాలు విషతుల్యమగును. కఫములేని జీర్ణజ్వరము క్షీణత్వము గలవారికి క్షీరమమృతోపమము. తరుణజ్వరమునకిది విషమువలెదోషించును. కాచి చల్లార్చిన పాలు పైత్యహరము. వేడిపాలు కఫహరము. పచ్చిపాలు మలబద్ధాదిదోషములను జేయును. ధారోష్ణమమృతమని దీని విశేషము పైని వ్రాసియుంటిమి. మతాంతరమునదే ధారోష్ణగోక్షీరము పాండు కామిలా కరిపాద దాహ దుష్టరక్త కృశత్వ కృఛ్రాదులను శమింపజేయునని- పచ్చిపాలెన్నడును బుచ్చుకొనరాదు- బుచ్చుకొనిన లవణ పిష్ట కషాయ ముద్గ కోశాతకీ కందఫలాదులతో గలిపి పుచ్చుకొనరాదు. ఆవు మేక వీటి మునటియీత పాలు వేడి, పైత్యమును, దాహమును, రక్తరోగమును జేయును. మధ్యవయసుగల వాటి పాలు మధురము త్రిదోషహరము. చిరకాలమునకీనిన దాని పాలు ఘృతతోగలసి మాధుర్యము గలిగ ప్రమేహమును బుట్టించును. తొలిచూలి దాని పాలు నిస్సారము- గుణహీనము. మధ్యమవయస్సుగల దానిపాలు రసాయనము. వృద్ధగోవు పాలు దుర్బలము. ఈనిన మూడు నెలలైన దాని పాలును, చూలుదాల్చిన దాని పాలు నుప్పనై మధురమై పైత్యదోషమును జేయును. నీళ్లుగలియకుండ మూడు నాలు నెనిమిదవ భాగము శేషించునటుల గాచిన క్షీరము సారమై గురువై బల్యతమమై యుండును. అర్థావశిష్టమును పానమనియు, త్రిభాగావశేషమును లేహ్యకమనియు, షడ్భాగావశిష్టము పుష్టికామమనియు, యష్టభాగావశిష్టము శర్కరాఖ్యమనియు జెప్పబడు నిటుల మిగులగాచినక్షీరము గురుత్వమును వృద్ధిని జేయును. ద్రవ్యాంతరముతో విరోధములేకుండును. కావున భోజనానంతరమున క్షీరపానము జేయవలయును. పథ్యము-దీపనము-మలశోధనము-రక్తపిత్తవాతఛర్దనమూర్ఛాహిక్కాపహరము. చక్కెరపంచదారతోగలసిన పాలు వాతహరము- కఫకరము- చైనా పటికపంచదారలతోగూడినపాలు శుక్లవృద్ధిసిజేసి దోషత్రయమును హరించును. బెల్లముతోగూడినది మూత్రకృఛ్రమును హరించి పైత్యశ్లేష్మమును జేయును. క్షీరము సాక్షాజ్జీవనము సంతానకారణము- ధారోష్ణగ

వ్య మాయుష్కర ముష్ణము- ప్రాతస్స్నాయంకాలములందును మైథునానంతర భోజనానంతరములందును మిగుల గుణమును జేయును. స్త్రీస్తన్యమువినా మిగిలినవాటిపాలన్నియును ధారోష్ణమైన నమృతప్రాయమగును- గాన సదితప్ప పాలామమును జేయును. మరియు నుప్పుగలిసినదియు ననిష్టగంధము వైవర్ణ్యము రుచిలేకుండుట తోడుకుంటుటయును గలిగినపాలు వర్జించదగును.

రాత్రియందు క్షీరమును బుచ్చికొనదగదటులానర్చిన నిద్రించరాదు. నిద్రించిన నాయువు క్షయమగునను నిషేధము పగటిపాలు రాత్రి పుచ్చికొనినగాని రాత్రిపితికిన పాలకుకాదు. కావుననే ధారోష్ణమమృతమని ధారాశీతము త్రిదోషకరమనియును జెప్పబడెను. కాచిచల్లార్చినపాలు త్రిదోషహరము. ఇందుకవేడియు శీతముగల పాలు కఫపైత్యహరము. మేక గొఱ్ఱెయుల పాలు వేడిచల్లారకుండిన పథ్యము. కేవలము మేకపాలు వేడిచల్లారినను పథ్యమే. పితికిన వేడిచల్లారిన మహిషీక్షీరము ధారోష్ణమగుగోక్షీరమును శ్రేష్ఠము. గేదెపాలు పైత్యహరము. గొఱ్ఱె యపాలు వాతహరము. గోదుగ్ధము వాతపైత్యహరము. మేకపాలు త్రిదోషహరము. గొఱ్ఱెయపాలు త్రిదోషహరమైనను మేకపాలతోగలసిన శ్రేష్ఠమగునని యిచట జెప్పబడెను. తెనుముగా పగటిపాలు గురుత్వమును, మలబద్ధమును, శీతమును జేయును. రాత్రియందు వ్యాయామములేనందున గురుత్వమును జేయును. పగలుగోవులు వ్యాయామము వాయుసేవయును గలిగి సూర్యకిరణతప్తములగుగాన రాత్రిపాలు వాతపైత్యహరము- చక్షుష్యము- పథ్యము. అపరాహ్ణమందు పితికినపాలు నిటుల గుణమును జేయును. పదిగడియలకుపైని నిలవయున్న పాలు వికృతనొందు నిరువదిగడియలపర్యంతము నిలవయున్నవి విషమువలె చంపును.

ఎవరిదేహమునకు పాలుపడక కడుపుపొంగునో వారలు పాలలోసగము నీళ్లుకలిపి శొంఠి పిప్పళ్లును తగుమాత్రము వేసి క్షీరము మిగులునటులగాచి పుచ్చికొనిన సుఖమగును. పాలు మిసిమి గురుత్వము జడత్వమును గలవగుటవలన మూడువేళలందును పానముసేయగూడదు- ఇవి విశేషజఠరాగ్నిగలవారికైనను గూడదు. మందాగ్ని విషమాగ్నియును గలవారికి కూడదని వేరె చెప్పనక్కరలేదు. తీక్ష్ణమగు జఠరముగలవారికి రెండుకాలములయందు గేదెపాలైన సేవింపవచ్చునేమనుచేతననిన తీక్ష్ణజఠరముచే ధాతువులు హరించబడును. కావున వారికివ్వదగును. గేదెపాలు బలవర్ణతేజోనిద్రాశుక్లప్రదము- తీక్ష్ణజఠరశమము- స్వాదు- రసపాకమందు పుష్టిప్రదము- అలసినవారికి శ్రమహరం

ము, వాతహరము, నిషాక్రమునకును వృద్ధునకును స్త్రీవాంఛాప్రదము. బల వంతునకును, తరుణునకును విశేషకామప్రదము. మేక చిన్నశరీరముకలదై కటుతిక్తాహారమొనర్చి యల్పజలపానముజేసి యధికవ్యాయామముగలది గావున దీనిపాలు దాహహరము. అగ్నిబలకరము. క్షయ, కాస, శ్వాస, కఫ, రక్త, పిత్తహరము. రక్తాతిసారమందైనను హితము. మిగులచిక్కిన మేకపాలు గోక్షీరముకంటె పథ్యము. స్థూలమగు మేకపాలకంటె శ్రేష్ఠము. పులుసునుప్పును గలసినక్షీరము కుష్ఠాదిరోగకారి- ఇదిదృష్టఫలము. ధర్మశాస్త్రములందున లవణయుక్తక్షీరము గోమాంససమమని చెప్పబడెను.

క్షీ ర మి త్రా ణి.

సహకారఫలంచైవ గోస్తనీమాక్షికం ఘృతం। నవనీతం శృంగబేరం పిప్పలీమరిచానిచ॥ సితాస్పృధుకసింధూద్ధపటోలా నాగరాభయా। క్షీరేణసహశస్యంతే వర్గేషు మధురావిషు॥ ఆమ్లేష్వామలకంపథ్యం శర్కరామధురేషుచ। పటోలశ్శాకవర్గేషు కటుకేష్వార్ద్రకంభవేత్। కషాయేషుయవాశ్చైవ లవణేషు సైంధవం॥ కౌరంగకైస్తిత్తిరిభిర్మయూరైః కపింజలైశ్ఛాగశశాదిమాంసైః। సేవేత్పయఃకామమిదంచ పథ్యం శిరోక్షిరోగాన్ప్రబలాన్సదా హరేత్॥

క్షీ ర మి త్ర ము లు.

ఇటుపైని క్షీరమునకనుకూలించు వస్తువులను జెప్పుచున్నారము.

మామిడిపండు, ద్రాక్షాఫలము, తేనియ, ఘృతము, వెన్న, ఆర్ద్రకము, పిప్పలి, మరీచి, పంచదార, అటుకులు, సైంధవలవణము, చేదిపొట్ల, శుంఠి, కరక్కాయ ఇవి పాలతోగలసిన శ్రేష్ఠము. పుల్లనివాటియందుశిరికాయ, మధురములందు శర్కర, శాకవర్గమందు చేదిపొట్ల, వట్టలవాటియందల్లము, వగరుగలవాటియందు యవలు, ఉప్పులయందు సైంధవమును, క్షీరముతోగలసిన దోషములేదు. మరియును లేడి, కౌంజు, నెమలి, కపింజలము, మేక, చెవులపిల్లి, వీటిమాంసములతో పాలుగలసిన పథ్యము, శిరోనేత్రరోగహరము.

క్షీ ర వి రో ధి ద్ర వ్యా ణి.

శాకామ్లఫలపిణ్యాకకులుద్ధలవణైస్సహ। సౌవీరదధిమిశ్రంచేత్పాయః క్షీరం విరుధ్యతే॥ మత్స్యమాంసగుడముద్గమూలకైః కుష్ఠమావహతి సేవితం పయః। శాకజాంబవసురాదిసేవితం మారయత్యబుధమాశుసర్పవత్॥ నైకం

చ పయసాశ్నీయాత్సర్వం చోష్ణం ద్రవార్ద్రకం। మూలకాద్యాహరితకం స్తైలపిణ్యాకసర్షపాః॥ కపిత్థం జంబు జంబీరపనసం మాతులుంగకం। వాసంకరీరం బదరం కదళీచామ్లదాడిమం। ఫలమీదృగ్విధం చాన్యత్తద్విధ్యఫలాన్యపి। క్షీరే విరుద్ధాన్యేవంచ సహైవ భుజ్యతేయది। బాధిర్యమాంద్యవైవర్ణ్య మూకత్వం వాధమారణం॥ పరికరశేస్మిన్సురాపిణ్యాకాదిగ్రహణం క్షీరవిరుద్ధద్రవ్య గణనార్థమేవ నతుభక్షణార్హద్రవ్యాణిశబోధనార్థం॥ ధర్మఖండే॥ అలాబుం శిగ్రుకంచైవ రక్తమూలకమేవచ। ఉపోతకీం బహుబీజాం దూరతః పరివర్జయేత్॥ తత్రైవ॥ అలాబుంవర్తులాంచైవ రక్తంశిగ్రుకమేవచ। మూలకం రక్తమూలం చ దూరతః పరివర్జయేదిత్యుక్తత్వాదుభయోర్మధ్యే శ్వేతమూలకమేవ క్వచిద్దేశేషు స్వీకారః॥

క్షీర విరోధి ద్రవ్య ములు.

ఈపైని క్షీరమునకు విరోధించు పదార్థములను జెప్పుదుము.

శాకము, చింతపండు, తెలగపిండి, ఉలవలు, ఉప్పు, రేగుబండు, సౌవీరము, పెరుగు వీటితోగలసినపాలు తరుచుగా విరోధించును. మత్స్యమాంసములు, బెల్లము, పెసలు, ముల్లంగి, వీటితోగలసినపాలు కుష్ఠును బుట్టించును. శాకము, నేరేడుబండు, బెల్లముతోను ఇప్పపువ్వులతోను అన్నముతోను వండిన సారాయి, ఇవి పాలతోగలసిన పాముకాటువలె జంపును. పైని జెప్పినవాటిలో నొకదానినైన పాలతోగలపి పుచ్చుకొనదగదు. ముల్లంగిమొదలైనవియును, నూనియు, తెలగపిండి, యావ, వెలగపండు, నేరేడుపండు, నిమ్మపండు, పనసపండు, దబ్బపండు, వెదురకంజ, రేగుబండు, అనటిపండు, పుల్లదాడిమఫలము, మారేడుబండు, ఇటువంటి మరికొన్నిపదార్థములును చెముడు, గుడ్డి, వివర్ణత్వము, మూగి, లేదా మరణమైనను గలుగును. ఈపరికరణమందు సారాయి తెలగపిండి మొదలగువాటిని జెప్పుట క్షీరమునకు విరుద్ధద్రవ్యములయొక్క సంఖ్యకొరకుగాని భక్షణద్రవ్యములని బోధించుటకుగాదు. ధర్మఖండమునందు ఆనపకాయ, ములగ, ఎఱ్ఱనిదుంపగలముల్లంగి, బహుబీజములుగల బచ్చలి, ఇవి భక్షణార్హములు గావనియు, మరియు నచటనే గుండ్రనియానపకాయ; ఎఱ్ఱని ములగ, ముల్లంగి, ఎఱ్ఱని ముల్లంగియు, దూరముగ విడువుమని జెప్పుటవలన తెల్లనిముల్లంగిని కొన్నిదేశములలో స్వీకరించుచున్నారు.

దధిగుణాః.

ఇప్పపువ్వు, బొడ్డకాయలు, రావికాయలు వీటికి జువ్వికాయలు. మామిడిపంటికి వేడినీళ్లతో సౌవర్చలవణము. రేగుపంటికి వేడినీళ్లు, పాతఉశిరికపప్పుకు గాజిక. మారేడు నేరేడు పండ్లకు శుంఠి. తుమ్మికపండ్లకు పంచదార. పగడపంటికి జీలకఱ్ఱ. వెలగపంటికి తేనియ. పనస ఉశిరికపండ్లకు సర్జతరుబీజములు. మరికొన్ని చెప్పబడని ఫలములకును త్రికటుకము పచ్చిమామిడిగింజ. పనసకాయకు చిల్లగింజలు. మామిడిపంటికి అప్పములకు ఖురాసానీ వాముసీళ్లు. ఇవియె అటుకులకును. వంకాయ వెదురుకంజ ముల్లంగి వీటికి బచ్చలి. చేతపాల్లకు అనపకాయ. చిల్లికి తెల్ల ఆవాలు. పొట్లకాయ, వెదురు మొలక, కాకరకాయ, మామిడికాయ వీటికి బ్రహ్మదండిక్షార ముదకముతో బుచ్చికొనిన జీర్ణమగును. చక్రవర్తికూర, ఆవకూర, చంచలికూర ఇవి కాచునిన జీర్ణించును. కందకు నాగరంగమునకును బెల్లము. అలుదుంపలకు కడుగు. పత్రపుష్పఫలమూలములు భేదించి చెప్పబడకుండినను శాకములని జెప్పుటచే కూరకుపసికివచ్చేవన్నియునని దెలియదగును. ఆయాజీర్ణకారి ద్రవ్యక్షారము నూనియతో బుచ్చికొనిన నన్నియు జీర్ణమగును. తరవాణి యుప్పుతో మరిగించి పుచ్చికొనినపిండి జీర్ణమగును. యవముల్లు నేయిలోవేసి మరగించి యానేయి వేడినీళ్లలోవేసి బుచ్చికొనిన మాంసము జీర్ణించును. చామలు నివర ధాన్యములు వువ్వులు అగసివిత్తనములు అనువులు గంటెలు యవలు వష్టికాలు వీటియన్నము ఉలవలు చింతపండు యివి నూనియదాగిన జీర్ణించును. గోధూమములు మినుములు బొబ్బర్లు పెసలు వీటికి పుమ్మెత్తగింజలచే వమనము చేయుంచిన దోషించవు. తురంజీదబ్బకునుప్పు- కర్పూరము పోకచెక్క- తమలపాకు

కుంకుమపువ్వు జాజికాయ కస్తూరి వీటికి యిందుపుగాయ సముద్రఫేనమును నీళ్లతోబుచ్చుకొనవలయును. నిమ్మకాయ యవగంజి మజ్జిగ నిందులోనేదైన నేయినిజీర్ణింపజేయును. నువ్వులుమొదలగువాటిచమురు తరవాణిచే జీర్ణించును. అల్లపురసమైనను మోదుగక్షారము జలముతోనైన బుచ్చుకొనిన చెరుకు సంబంధమైనద్రవ్యములన్నియు జీర్ణించునని యగ్నివేశమునివచనము. గేదెపాలుప్పుచేజీర్ణించునట్లు సైంధవలవణముచే పులగము జీర్ణించును. అన్నమునకు తరువాణి- మత్స్యమాంసములకు సత్తుపిండి మరియు మత్స్యములకు ఖడ్డీనిదగల్చినిప్పులపైనిగాల్చినకేవలమాంసము- గువ్వ పావురము నెమలి కపింజలము వీటిమాంసమునకు గాజుచెట్టువేరును నీళ్లతోనూరి పుచ్చుకొనేది. మామిడి పంటికి శుంఠి పిప్పలి మిరియాలు- ఇందుకవేడిగల పెరుగుమీదనీళ్లచేపాలు జీర్ణించును. నారదబ్బ జంబీరఫలములకు శుంఠి- చందనము జేగురు జీలకఱ్ఱయును అరికన్నమును జీర్ణించును. చేదిపొట్ల శేపవారము- లవంగముచే ఫేణీ- ములగగింజలచే నప్పడము- పిప్పలిదుంపచే లాడూలు నప్పములు చక్కిలములు మడిగలు. ఆలుగు ఉడుము గండకీమృగములమాంసమునకు చిత్రమూలపువేళ్ల తైలము. అడవిపంది తాబేలు మొదలగువాటి మాంసమునకు యవాక్షారము. పాయసమునకు పెసరకట్టు. తరవాణికి ఉప్పు. ఉదకమువలనబుట్టిన యజీర్ణము చిరకాలమగునుదగా జీర్ణము వెండియైన బంగారమైన గాల్చి జలములో వేసి యవిచల్లార్చి పుచ్చుకొనిన శమించును.

గుమ్మడికాయ, గ్రంధితగరము, దోసకాయ, సీనాతకము ఇవి కాగుగింజరసమైన దానివేరురసమైనను బుచ్చుకొనిన జీర్ణించును. శుంఠి, ధనియాల కషాయము సకలామవికారములను శమింపజేయును. చమురువలనబుట్టిన యజీర్ణము పెసరపిండిచేబోవును. తుంగముస్తలరోచకమునుశమింపజేయును. తమలపాకునసున్నమెక్కువై నోరుమండిన పంచదార నూనియ రేగుకింజలచూర్ణమును గలపిన జలమును గండూషణజేసిన శమించును. చల్లనిదానికి వేడిది వేడిదానికి చల్లనిది, క్షారమునకు పులుసు- వడ్లకు నూనియ- దోసలకు పంచదారయును హితమని దివోదాసుడను కాశీరాజనిరి.

ముఖరోగములకు చల్లని నీళ్లు- నేత్రరోగమునకు చనుబాలు- ధూమాజీర్ణమునకు మేలకులరసము- అతివిరేచనార్తునకు పుశిరికాయ- పుల్లగుమ్మడికాయరసమును బెల్లమును గలిపి పుచ్చుకొనినవారికన్నము జీర్ణించును. ఈగుమ్మడిరసమె పంచదారనుగలిపి పుచ్చుకొనిన నుష్మైత్తకాయవికారమణచును.

షాగడగింజలు నూరి చల్లని నీళ్లను గలిపి తాగిన షోకచక్ర-వికారమణగును. ఆవనూనియలో వేచిన కపోతమాంసమును, వెచ్చజేసినవర్షోదకమును, తేనెయు పాయసము, పులగముతోగలిపినదియును, మజ్జిగ యనటిపంటను గలిసినది, మారేడుగాయతో కలిసిన పెరుగును, పదిదినములు కంచుపాత్రలో నిలవయున్న నేయి, సమముగాగలిపిన మధుఘృతములు, చల్లారినయన్నమును, కషాయములును, మరలవెచ్చజేసినవి వర్జింపవలయును. మృగపక్షిమాంసములొకటిగాగూర్చినవి భుజించిన విరోధించును. అటుకులకు ఉప్పైనను చిత్రమూలమైనను, పెసలకు మజ్జిగ, బెల్లమునకు గుమ్మడికాయ, అన్నాజీర్తికి మజ్జిగయు నావయు, తైలమునకు ఇంగువనకు మొగలియాకుడల రసము, కంచకు తాంబూలము, పనసకు శుంఠియైనను, నూనియైనను, చెరుకునకు శుంఠికషాయము, నిమ్మకాయకు పన్నీరు, ఖర్జూరమునకు భృంగరాజము, అనుపులకు చందనము, మేకమాంసమునకు జాజికాయరసము, మామిడికాయకు నుప్పుతోమజ్జిగ, చేవలపిల్లిమాంసమునకు గంజి, ఆవకు నేయి, చింతపంటికి పసపైనను,కడుగైనను, పెరుగుమీదినీళ్లుఅయినను, అనటిపంటికి మిర్యాను, మెంతులకు వాటిమషి, ఇట్లు ద్రవ్యగుణములనుదెలసి కాలమందు భుజింపవలయును. భోజనాదియందెల్లప్పుడు సైంధవలవణము నల్లమును గలిసిన భోజనము పథ్యము, అగ్నిసందీపనము, రుచ్యము, జిహ్వాకంఠవిశుద్ధికరము.

ఆహారమాఱువిధములు- అందు చోష్యము చెరుకుముక్క-లు, దాడిమగింజలు మొదలగు చప్పరించి పీల్చునవి. పేయము క్షీరాదికము. భోజ్యము రొట్టిలు మొదలగునవి. భక్ష్యము లడ్డూలు మొదలగునవి. చర్వ్యము చక్కిలములు మొదలగునవి.

తృప్తుడై యుత్తరపరిషేచనమునిమిత్తముదకము పుచ్చుకొని వేడినీళ్లతో వరిపిండి వేసి హస్తమును మీసములను గడిగి మత్స్య మాంస తిల సర్షపాదికము దంతములందు చిక్కు-బడును గావున నవి శోధించి గండూషముచే ముఖశుద్ధిజేసి యటుపైని రెండుమారులాచమనమునుజేసి తనదక్షిణపాదాంగుష్ఠమందు హస్తముతోనుదకమునువేసి యంగుష్ఠమాత్రుడగు పురుషుడంగుష్ఠము నాశ్రయించియుండును. జగదీశ్వరుడు విశ్వభోక్త జగత్తును తృప్తిని బొందించుచున్నాడు. ఇట్లు సమంత్రముగ భావనజేయవలయును. ముఖమందు దౌర్గంధ్యము లేకుండుటకు పళ్లుకుట్టిశోధించవలెను గాని విశేషముగ దంతపీడను జేసిన పళ్లమొదలుముపకి జబ్బుశేయునని. ఈయన్నము భగవంతునిచే నివ్వబడినది. అని

రక్తాదిధాతురూపమగుటయు నతనిచేతనే గావున సత్యస్వరూపుడగు నావై శ్వానరరూపముగల భగవంతునిచేతను నేను దినినయన్నము జీర్ణించుగావుత. అగస్త్యులు అగ్ని బడబానలము నాచేదినబడిన యన్నము జీర్ణింపజేతురు గావుత యని ప్రార్థింపవలయును.

పథ్యాపథ్యాభ్యాసత్యాగప్రకారః.

పాదేనాపథ్యమభ్యస్తం పాదపాదేనవాత్యజేత్, నిషేవేత హితం తద్వదేకద్విత్ర్యంతరీకృతం. అపథ్యమపిహి త్యక్తం శీలితం పథ్యమేవవా. సాత్మ్యాసాత్మ్యం వికారాయ జాయతే సహసాన్యథేతి॥ అయమర్థః॥ అభ్యస్తం అభ్యాసాత్సాత్మ్యతాం యాతం। అపథ్యం పాదేన చతుర్థాంశేన పాదపాదేన షోడశాంశేనవా త్యజేత్॥ హితం పథ్యం తద్వత్। అపథ్యత్యాగవత్ నిషేవేత్। యావతాఅంశేన పథ్యం త్యక్తం తావతాఅంశేన పథ్యంభజేదిత్యర్థః। నిత్యసేవ్యస్యాహారస్య యామాత్రా తస్యాః అపథ్యేన యోన్యూనాంశః తం పథ్యేన పూరయేదితి। ఏతదుక్తంభవతి। యదా పాదోనత్యాగః క్రియతే తదా ప్రథమేహని అపథ్యస్య త్రయఃపాదాః పథ్యస్యైకః। ద్వితీయే చత్వారోప్యపథ్యస్య తృతీయే ప్రథమవత్। ఇత్యేకాంతరీకరణం। చతుర్థే ద్వౌ పథ్యస్య ద్వావపథ్యస్య పంచమషష్ఠయోస్తృతీయవత్। సప్తమే చతుర్థవత్। ఇతి ద్వ్యంతరీకరణం। అష్టమేత్వపథ్యస్యైకః త్రయఃపథ్యస్య।నవమదశమైకాదశేషు సప్తమవత్। ద్వాదశేష్టమవత్। ఇతి త్ర్యంతరీకరణం। త్రయోదశే చత్వారోపి పథ్యస్య చతుర్దశేద్వాదశవత్। పంచదశే త్రయోదశవత్। ఇతిపాదేనాపథ్యత్యాగపూర్వపాదేనాపథ్యాభ్యాసే క్రమః పాదపాదేన త్వభ్యాసే ఏకద్విత్ర్యంతరీకరణస్య పంచకత్వే ఆవృత్తిః। తతఏకోత్తరీకరణం। ఏవంప్రషష్టిదివసైఃషోడశాః పూర్యంతే। ఇతిపాదపాదేన॥ మాత్రాయోగక్రియాదేశే కాలావస్థాదిభేదతః। తతస్తతో యతోదృష్టా స్తతే భావాస్తథాతథా॥ హితాహితత్వేప్యైక్యతస్మి యమోస్మాదనిశ్చితః॥

పథ్యాపథ్యాభ్యాసత్యాగప్రకారము.

అనంతరమందు పథ్యాపథ్యములయొక్క అభ్యాసముచేసే క్రమమును విడచుక్రమమును జెప్పుచున్నారము.

అభ్యసింపబడిన సమానత్వముబొందిన యపథ్యవస్తువను నాల్గవవంతు చేతనైనను పదియారవవంతుచేతనైనను విడువదగును. హితమునపథ్యమునవి

డచునటులనే సేవించవలయును. ఎంతయంశముచే నపథ్యము విడువబడినదో అంతయంశముచేత పథ్యమును పూర్తి సేయవలయును. ప్రతిదినమును బుచ్చికొనెడి పదార్థపరిమాణ మెంతో దానియొక్క అపథ్యముచేత నేతక్కువవంతు కలదో ఆవంతును పథ్యాంశముచేతను పూర్తి సేయవలయును. ఈయంశమునే వివరించెదను. ఎప్పుడు నాల్గవవంతు విడవబడుచున్నదో అప్పుడు మొదటిరోజున యపథ్యముయొక్క మూడువంతులున్ను పథ్యవస్తువయొక్క ఒకవంతును రెండవరోజున నాల్గవవంతులును అపథ్యవస్తువయే మూడవరోజున మొదటిదినమువలెనే- ఈలాగున నేకాంతరీకరణము. నాల్గవరోజున రెండువంతులు పథ్యమును రెండువంతులపథ్యము నైదారుదినములయందు మూడవదినమువలెనే ఏడవదినమునందు నాల్గవరోజువలెనే- ఈలాగున ద్వ్యంతరీకరణక్రమము. ఎనిమిదవవాసరమున నపథ్యమొకటియును పథ్యముమూడును. తొమ్మిది, పది, పదునొకండవదివసములయందు ఏడవనాటివలెనే- పన్నెండవరోజున ఎనిమిదవరోజువలెనే- ఈలాగున త్ర్యంతరీకరణక్రమము. పదమూడవరోజున నాలుగువంతులును పథ్యముయొక్కయె పదునాల్గవరోజున పన్నెండవరోజువలెనే- పదియేనవదినమున పదమూడవరోజువలెనే- ఈలాగున నాల్గవవంతపథ్యత్యాగపూర్వక పథ్యగ్రహణక్రమము. పదియారవవంతున నభ్యాసవిషయమై యేకత్వత్ర్యంతరీకరణమునకు అయిదొంటయందావృత్తి. అటుతరువాత నొక్కొకటి యావృత్తి సేయుట. ఈలాగున నరువదిమూడుదినములచేతను పదియారువంతులు పూర్తి కాబడును.

శరీరారోగ్యమునకౌషధస్వీకారముచేతనుపథ్యాభ్యాసాది క్రియలచేతను దేశకాలావస్థాదిభేదమువలన క్రమముగ నాయాయి శరీరదార్ఢ్యాది భావములగుపడుచున్నవి. ఇటులనపథ్యాశనమున ఔషధసేవను జేయకుండుటవలన శరీరదార్ఢ్యము తప్పును.

తాంబూలవర్గః.

భోజనోపస్పర్శనాచమ్య కర్తవ్యం తతస్తాంబూలభక్షణమితి మార్కండేయః॥ పూగీఫలంపైత్యహరం ప్రధానం విరేచనీయం లఘుదీపనంచ। ఈషచ్చ మాధుర్యరసేన యుక్తం జాడ్యాపహం వస్తివిశోధనంచ॥ చంద్రాపురాద్భవంపూగం కఫఘ్నం మలశోధనం। కటుస్వాదుకషాయంచ రుచ్యం దీపనపాచనం॥ ఆంధ్రదేశోద్భవంపూగం కషాయం మధురం పరం। వాతజిద్రక్తజాడ్యఘ్నమీషదామంకఫాపహం॥ పశ్చిమార్ణవదేశేతు క్రముకం పత్రమేవచ। కఫ

మారుతకోపంచ మందాగ్నిక్రిమివర్ధనం॥ ద్రావిడోద్భవపూగాని వృష్యాణి మధురాణిచ। కించిద్వాతప్రకోపాని పత్రం తద్గుణమాదిశేత్॥ ఘోంటా కటుకషాయోష్ణా కఠినారుచికారిణీ। మలవిష్టంభశమనీ పైత్యకృద్దీపనీచసా॥ హృద్యస్స్వాదుసుఖావహస్సతుపరం స్నిగ్ధోపిపైత్యాపహో వాతఘ్నః క్రముకః కఫప్రశమనస్సంతర్పణశ్చైకరాణః। వృష్యః పైత్యబలాపహస్సుకఠినో యోషా గురుస్థూలకస్సంభిన్నే శశమాంసకాంతిసుభగో భేదీలఘుస్సంమతః॥ ఆర్ద్రింపూగం కషాయం ముఖమలశమనం కంఠశుద్ధిం విధత్తే రక్తామశ్లేష్మపిత్తప్రశమన ముదరాధ్మానహానింకరస్యా। శుష్కాంకం కామయఘ్నం రుచికర ముదితం పాచనం రోచనంస్యాత్తత్ప్రాయస్తాపయుక్తం యదిజడ ముదితం పాండుపైత్యామయఘ్నం॥ వన్యంపూగఫలం మనోరతిహరం కుర్యాదతిశ్లేష్మకం సవ్యాంనైవభవేద్విరేచనకరం మోహంముహుఃకారయేత్॥ క్రముకంత్రితయాస్స్యాసాత్పత్రత్పత్రం సమాగతం। చూర్ణంత్రిరాత్రం సంత్యక్త్వా తాంబూలంభక్షయేన్నరః॥ ఏవంచేత్పూగానాం తైక్ష్ణ్యం పర్ణానా మామదోషం చూర్ణస్యోగ్రత్వం శామ్యతీతి॥ ఖండీకృతం వ్యపోత్తాగ్రైః కషాయం యత్సుఖండిభిః। కర్పూరాద్యైః ప్రసూనైశ్చ వాసితం తచ్చ భక్షయేత్। నోచేద్దంతస్య శైథిల్యం భవేద్దంతవిఘట్టనాత్। కర్ణరోగ శిరోరోగా హనుస్రంసస్తు జాయతే॥ అఖండిత పూగభక్షణేన కీటభక్షణమపి క్వచిద్భవేత్॥ పూగశ్చేన్మృగనాభిసంగభరిత స్తద్వాసితం భక్షయేత్కర్పూరేణ తథైవ దేవకుసుమైర్గంధైరసైకైస్తథా। తస్మాత్కాలశరీరదేశవికృతింజ్ఞాత్వాచ తద్భక్షణం పానీయాదిసమస్తవస్తుకరణం చోపాధిభేదాద్భవేత్॥

తాంబూలవర్గము.

శుద్ధాచమనానంతరమందు తాంబూలభక్షణమును జేయవలయునని మార్కండేయులు. పోకచెక్క పైత్యహరము- విరేచనకారి- లఘువు- దీపనము- ఇంచుకమధురము- జాడ్యహరము- గర్భశోధనము. నందాపురిపోకలు- కఫహరము- మలశోధనము- ఇంచుకవగరుగలిగిన మధురము- సుగంధము- రుచ్యము- దీపనము- పాచనము. ఆంధ్రదేశపుపోక- వగరుగల మధురము- వాతము- రక్తజాడ్యము- ఆమము- కఫము- వీటినిహరించును. పశ్చిమసముద్రతీరదేశమందగు పోకయును తమలపాకును వాతకఫప్రకోపమును మందాగ్నిని క్రిమిని బుట్టించును. ద్రవిడదేశమందగు పోకలు తమలపాకులును వీర్యవర్ధనము- మధురము- ఇంచుకవాతప్రకోపకరము. గొంటుచెక్క- వట్టి,వగరు,వేడి, కాఠిన్య

ము, రుచియును గలిగి విరేచకమై పైత్యకారియై దీపనమై యుండును.

వంగ్రహము- హృద్యము- స్వాదు- సుఖకరము- స్నిగ్ధము- త్రిదోషహరము- తృప్తికరము- వీర్యకరము- కఠినము- స్థూలము- బరువుగలది చెవులపిల్లి రక్తమువలె కత్తిరించిన నెత్తురంగుగలిగియుండును- విరేచనకారి- సర్వసమ్మతము. పచ్చిపోక వగరు- ముఖమాలిన్యహరము- కంఠశుద్ధికరము- రక్తామ్లశ్లేష్మపైత్యోదరములను, కడుపుపొంగును హరించును. ఎండుపోక- కంఠరోగశమనము- పాచనము- రుచికరము- పాండుపైత్యహరము. అడవిపోక మనస్తుష్టిని జేయక శ్లేష్మకరమై రేచకమై మూర్ఛను బుట్టించును. మూడుమాసములు పాతబడినపోకయును పదేనురోజులు నిలవజేసిన తమలపాకులును మూడుదినములు నిలవయున్న సున్నమున్ను తాంబూలమునకు ప్రశస్తము. ఇటుల జెప్పుట వరుసతో కస- పసరు- పొగరు అణగునని. పోకచెక్కలు కత్తిరించి యగ్రములు లేకుండ నలిపి కర్పూరము లవంగాదులచే వాసితమగు తాంబూలమును భక్షింపవలయును. ఇటులగాకున్న కఠినమగు పోకలు కొరకుటచే దంతములకు శైథిల్యమును కర్ణరోగ శిరోరోగాదులును అంగుటికి వరపును గలుగును. పోకచెక్కలు కత్తిరించకుండిన యందుగల కీటములనుగూడ భక్షించును.

పోకచెక్కలు, కస్తూరి, కర్పూరము, లవంగములు, మరియును గంధపుద్రవ్యములతో గలిపి దేహదేశకాలానుగుణముగ తగిన వస్తుమేళనముతో భక్షింపవలయును. ఇటుల జలము మొదలగు వస్తువులను దేశకాలపాత్రములనను సరించి సేవించిన యారోగ్యమగును.

అథ తాంబూలవల్లీదళం వ్యాఖ్యాస్యామః॥ తాంబూలీదళముష్ణపిచ్ఛిలమలప్రాగ్భూతదుర్గంధజిత్సర్వం తిక్తకషాయముష్ణవిశదం శ్లేష్మానిలఘ్నంపరం। సద్యశ్ఛేదితభక్షణం ముఖరుజాజాడ్యాపహం దోషకృద్దాహారోచకరక్తదాయి మలకృద్విష్టంభికాంతిప్రదం॥ కృష్ణంవర్ణం పర్ణముష్ణంకషాయం ధత్తేజాడ్యం వక్త్రదాహామలంచ। శుభ్రం పర్ణం శ్లేష్మవాతామయఘ్నం పథ్యం రుచ్యం దీపనంపాచనంచ॥ కర్పూరవల్లీజదళేత్ప్రమోదం మధురాలఘు। సక్షారదీపనీచోష్ణా శ్లేష్మఘ్నీరోచనీపరా॥ సక్షారంకటుదీపనంరుచికరం సౌభాగ్యసంపత్కరం వర్ణ్యంప్రీతివివర్ధనం లఘుతరం వక్త్రామయధ్వంసనం। కామోద్దీపనకృత్సుగంధివిశదం కర్పూరవల్లీదళం పథ్యంవాతకఫాపహం సుకృతిభిర్భూపైస్సదా సేవ్యతాం॥ తాంబూలవల్లీదళనంచ సాంద్రం సుశ్వేతహేమాభవతి వనాఖ్యం। వారాహకర్ణప్రతిమం సురక్తదేశోద్భవమాహు ర్ద్వివిధామయఘ్నం॥

కర్పూరగంధోదకభావితం తత్తాంస్స్యే కరండే కణపూరితంచ। విజ్ఞానవత్త్యాః కరపల్లవేన సుభక్షితం సౌమ్యదిశిప్రశస్తం॥ భక్షణంచూర్ణపర్ణస్య లక్ష్మీహానిర్ధనక్షయః। క్షీణపర్ణస్య శైథిల్యం గ్లానంచకురుతేగదాన్॥ పర్ణాగ్రం పర్ణమూలంచ చూర్ణపర్ణం చ్ఛిన్నపర్ణకం। శీర్ణపర్ణం జరత్పర్ణం వర్జయేద్బుద్ధిమాన్నరః॥ పర్ణమూలేభవేద్వ్యాధిః పర్ణాగ్రేపాపసంభవః। చూర్ణపర్ణం హరత్యాయుశ్శిరాబుద్ధివినాశనీ॥ తాంబూలవల్లీచ్ఛదనాని సమ్యక్ప్రశోధితాని క్రముకీఫలాని। చూర్ణంతుశుద్ధం మిళితం సమస్తం తాంబూలమిత్యేతదుదాహరంతి॥ ఏకపూగం పంచపర్ణం చూర్ణం నిష్పావమాత్రకం। కర్పూరేణ తదర్థంస్యాత్తక్కోలం త్రిచతుష్టయం। లవంగకుసుమంతద్వత్పార్థంజాతికాఫలం। క్రమేణ భక్షయేద్విద్వాంస్తాంబూలం సర్వదోషజిత్॥ పూగాంతర్గతకీటస్తు గళగండగదాన్నయేత్। పర్ణాంతర్గతకీటస్తు ముఖరోగానరోచిచ। చూర్ణస్యసూక్ష్మం పాషాణం సేవితంచాశ్మరీభవేత్। తస్మాత్పర్ణాదిశుద్ధించ కుర్యాత్తాంబూలలక్షణం॥ తాంబూలసేవాం విధినా విదధ్యాద్భుక్తేఃపురస్తాదిహసప్తపత్రం। భుక్త్వాథవా సప్తశయీత మర్త్యోద్వ్యసప్తసేవాం నితరాం నిశాసు॥ పూగాధిక్యంతు పూర్వాహ్ణే మధ్యాహ్నే చూర్ణముత్కటం। రాత్రౌచ పత్రబాహుళ్యం తాంబూలంభక్షయేన్నరః॥ రాగోభవేత్పూగదళేసమానే విరాగతా పూగఫలాధికత్వే। చూర్ణాధికేచాస్యసుగంధహానిస్సౌరభ్యమాస్యే బహుళేపలాశే॥ తత్కల్యంసేవితంరూక్షమరుచిర్వహ్నినాశనం। అవృష్యం పీనసశ్వాసపాండుకృద్ధిప్రమేహకృత్। పాండుత్వం దంతదౌర్బల్యం బాధిర్యంచాక్షిరోగతా। వాతపైత్యప్రకోపస్స్యాత్తాంబూలస్యాతిసేవనాత్॥ ఆకావిషోపమంపీతంమధ్యే దీపనపాచనం। అమృతప్రతిమంచాంతే త్రిధా తాంబూలలక్షణం॥ విష్టంభి శూలార్తిహరం క్రిమిఘ్నం హృద్యం సుగంధం వదనే దదాతి। దంతోష్ఠరాగం కురుతే నరాణాం రోగాతురాణామపి దీపనంస్యాత్॥ కామంప్రదీపయతి రూపమపి వ్యనక్తి సౌభాగ్యమావహతి వక్త్రసుగంధకారి। పూజ్యం కరోతి కఫజాంశ్చ నిహంతిరోగాంస్తాంబూలమేవ పరమంచగుణంకరోతి॥ ఉత్పత్తిర్నాగలోకే వహతి పరిమళం వాతపైత్యప్రభేదీ శృంగారే కామదూతీ రతిఫలసమయే సర్వకాలేషు భోగ్యం। దంతాన్నైర్మల్యంకరోతి స్ఫుటమణికిరణానుకుంకుమారక్తరేఖాంస్తాంబూలంశ్రీనివాసం తవవసతుముఖే యావదర్కేందుతారం॥ లాలాస్రుతింపాండురవర్ణహాన్యే దంతాదిదౌర్బల్యముపైతిజంతుః। విజృంభణం వక్త్రగళామయానాంనిశాసు తాంబూలముఖస్యనిద్రా॥ స్నాత్వాసంకృత్వా జలంపీత్వారతింకృత్వాఫలాదికం। భుక్త్వాక్షణంసమాశ్వాస్య తాంబూలంభక్షయేత్సు

ధీ॥ ఫలపత్రైస్సురాధీశబ్రహ్మవిష్ణుమహేశ్వరాః। తాంబూలదానకృత్ప్రా
ప్నోత్యర్థానముత్తమం॥ సుపత్రైః సుపూగేన సుచూర్ణేన సమన్వితం। సు
బ్రాహ్మణాయ దత్త్వా తాంబూలం ఖాదయేత్పృథగితి వశిష్ఠః॥ సభాప్రదేశే
శయనే వివాహే క్రతౌచయుద్ధే జననే ప్రయాణే। గ్రామప్రతిష్ఠాదిషు దేవకా
ర్యే తాంబూలదానం పరమంప్రశస్తం॥ క్షీరంకపిత్థం పనసం ఛామ్రం ఫలంక
దళ్యాశ్చ తథేక్షుఖండం। మద్యంచయూషంచ రసంకషాయం ఘృతస్నపానం
మధునారికేళం। పీత్వా విజహ్యాద్ఘటికాం నిరర్థికాం తాంబూలమత్రైవివిధంవ
దంతి॥ ప్రకరణేస్మిన్మద్యగ్రహణం తాంబూలవిరుద్ధద్రవ్యగణనార్థమేవ నతు పే
యార్హద్రవ్యమితిబోధనార్థం శూద్రస్యాప్యపేయశ్రవణాత్ ॥ మద్యమాంసప్రి
యంనిత్యం నీచకర్మానువర్తినం। తంశూద్రం వర్జయేద్విప్రశ్శ్వపాకమివదూరత
ఇతి పరాశరః॥ తాంబూలం పాండుమేహప్రకటిత నయనోన్మాద తృష్ణాతురా
ణాం సంశుద్ధక్షీరపీతశ్రమమదవిషపైత్యాస్రశోభాస్వితానాం। మూర్ఛాక్షే సా
రక్తనేత్రివ్రణవనిముఖదేహవాహర్దితానాం త్వగ్దోషాన్వితానాం క్షయగ
దవిషసర్పార్దితానాం నపూజ్యం॥

ఇట్టిపైని తాంబూలలక్షణమును జెప్పుచున్నారము. తమలపాకు నో
టకురుచుగట్టుటను దౌర్గంధ్యము మొదలగువాటిని బోగొట్టి నంచుకకేదు వగరు
వేడిగలిగి నిర్మలమై శ్లేష్మ వాతహరమై యుండును. అప్పుడుకోసిన పసరాకు
ముఖరోగమును జాడ్యదోషమును దాహమును అరుచిని రక్తదోషమును మల
బంధమును జేసి కాంతినణచును. నల్లనిరంగు కు వేడజేసి వగరై జాడ్యకరమై
నోరునెంచించును. తెల్లటపత్రము శ్లేష్మవాతహరము పథ్యము- రుచ్యము- దీ
పనము. కర్పూరవల్లిదళము సంతోషమును జేయును. మధురమును లఘువు కార
ము గలిగి దీపనము- ఉష్ణము- శ్లేష్మఘ్నము- రుచికరము. ఉప్పన వల్లియు నగలి
గి దీపనము రుచికరము సౌభాగ్యసంపత్కరము వర్ణ్యము స్త్రీ వర్ధనము లఘుత
రము ముఖరోగశమనము కామోద్దీపనము సుగంధము పథ్యము వాతకఫహర
ము విశదకరము ఇట్టికర్పూరవల్లిదళము రాజులచే సేవించబడుగావు. ఎఱ్ఱ
భూమియందుబుట్టిన తమలపాకు దళసరి తెలుపు సువర్ణకాంతియైనను గలిగి వ
రాహకర్ణాకారమై సౌమ్యరసమై వివిధరోగములనుహరించును. కర్పూరగంధో
దకముచే భావితము కంచుడబ్బిలో తాంబూలపట్టియుంచి యువతిశైత్యముగ
ల స్త్రీహస్తపల్లవముచే నివ్వబడి యుత్తరదిగభిముఖుడై భక్షించుట ప్రశస్తము.
సున్నముంచినయాకు నుభక్షించిన లక్ష్మీనశించియు ధనక్షయము నగును. వాడి

పోయిన చిరిగిపోయిన పత్రములను భక్షించిన రోగములను జేయును. పర్ణాగ్రమును మూలమును సున్నముంచిన యాకును రెండాకులొకమారు శీర్ణ జీర్ణ పర్ణములను బుద్ధిమంతుడు వర్జింపవలయును. పర్ణమూలము వ్యాధికరము. పర్ణాగ్రము పాపజనకము. చూర్ణపర్ణ మాయుష్యహరము. పర్ణమందగు నరములు బుద్ధినాశకరములు. స్వచ్ఛమగు తాంబూలదళములను, చక్కగా శోధింపబడిన పూగీఫలములను పరిశుద్ధమగు సున్నమును గూర్చబడిన తాంబూలమగును. ఒకపోకయు నైదాకులు ననపగింజంతసున్నము నందులో సగము కర్పూరము మూడునాలుగుతక్కోలములన్నియులవంగములు సున్నములోనాల్గవపాలు జాజికాయయును గలిసిన తాంబూలము సకలదోషహరముగావున విద్వాంసుడిట్లుభక్షించును. పోకచెక్కలోని పురుగు గళగండరోగమును బుట్టించును. పర్ణమందుండు కీటము ముఖరోగకరము. సున్నమందుండురాయి యశ్మరీరోగమునుబుట్టించును. కావున పర్ణాదిశుద్ధిని జేయవలయును. భోజనమునకు పూర్వమందైన నపరమందైనను నేడేసిపత్రములు భక్షించవలయును. రాత్రియందు పదునాలుగాకులు సేవించవలయును. చెక్కలధికముగ పూర్వాహ్ణమందును సున్నమధికముగ మధ్యాహ్నమందును ఆకులధికముగ రాత్రియందును తాంబూలమునుభక్షించవలయును చెక్కలాకులు సమముగనుండినరక్తిమకలుగును. చెక్కలధికమైన రక్తిమలేకుండును. సున్నమధికమైన సుగంధముపోవును. పర్ణములధికమైన సుగంధమధికమగును. మూడును సమముగనుండిన రుచికలుగును. ఈతాంబూలము ప్రాతఃకాలమందు సేవించిన వేడిని రుచిని అగ్నిమాంద్యమును వీర్యహానిని పీనసశ్వాస పాండుమూత్రకృచ్ఛ్ర ప్రమేహ రోగములను జేయును. విస్తరించి తాంబూలమును సేవించిన శరీరము తెల్లబడును. దంతపటిమతగ్గును. చెముడు నేత్రరోగము వాతపైత్యప్రకోపమునగును. తాంబూలమునమలి మొదటిరసము విషసముముగావున నుమియవలెను. మధ్యమరసము దీపనము పాచనము. అంత్యరసమమృతసమము మలబంధమును శూలను క్రిములను హరించును. హృద్యము. ముఖసుగంధకరము. దంతములకు నోష్ఠములకును రక్తిమను బుట్టించును. రోగాతురులకును దీపనమగును. కామోద్దీపకము. రూపప్రకాశకము. సౌభాగ్యముఖసుగంధకారి. కఫాదిరోగహారి. కావున తాంబూలము మిక్కిలి గుణకరము.

నాగలోకమందుదయించి పరిమళమునువహించి పైత్యహరమై శృంగారరసమందు కామమూర్తియై రతికాలమందు ఫలరూపమై సర్వకాలములందును

భోగ్యమై దంతములకు కెంపులవలె నింపుజేసి కుంకుమవంటి రక్తరేఖలు పెద వులందొదవజేసి లక్ష్మీనివాసయోగ్యమగు తాంబూలము ముఖమందు పైని జెప్పబడిన కాలములందుండుఁగావుత. తాంబూలము ముఖమందుండఁగ నిద్రించిన చొంగబడుటయును ముఖమందు పాండువర్ణమును దంతములకు దౌర్బల్యమును ముఖకంఠరోగోత్పత్తియును జేయును గావున నట్లు సేయరాదు.

ఇంచుకనిద్రించి లేచి జలపానముసేసి క్రీడించి ఫలాదులను భక్షించి క్షణమాత్రము విశ్రమించి తాంబూలమును భక్షించవలెను. ఆకులును పోకలును గలిసిన తాంబూలదానముచే బ్రహ్మవిష్ణుమహేశ్వరులు తృప్తులగుదురు గావున మంచిపర్ణములు చెక్కలు సున్నముతో యోగ్యమగు బ్రాహ్మణులకు ముందుగా తాంబూలమిచ్చి బుద్ధిమంతుడు తాంబూలమును భక్షింపవలయును.

సభయందు శయనమందు వివాహములందు క్రతువులందు యుద్ధమందు పుత్రాదిజన్మమందు ప్రయాణమందు గ్రామాదిప్రతిష్ఠాకాలమందు దేవకార్యమందును తాంబూలదానము ప్రశస్తము.

పాలు వెలఁగ పనస మామిడి యనటిపండ్లను చెరుకులను మద్యమును కట్టు రసాయనము కషాయము ఘృతమును తేనియను నారికేళమును బుచ్చికొనినయనంతరము తాంబూలము విషమగును గావున నొకగడియ విలంబమును జేసి యామీదను భక్షింపవలయును. ఈతాంబూలప్రకరణమందున మద్యగ్రహణము తాంబూలవిరుద్ధద్రవ్యగణనముకొరకుమాత్రమె గాని పానముచేయదగుననుటగాదు. శూద్రుడైనను మద్యపానమొనర్చిన చండాలునివలె వానివర్జింపుమని పరాశరస్మరణమువలన నత్యంతనిషేధముగలదు.

పాండుమేహనేత్రరోగోన్మాదపైత్యరక్తశోఫామూర్ఛాతిసారమూత్రకృచ్ఛ్ర ప్రదర వమన దేహదాహ తృట్శోషాపస్మార క్షయవిషోపద్రవ విసర్పిపీడితులగువారికిని పిపాసాతురులకును క్షీరపానము జేసినవారికిని శ్రమ మదావిష్టులకును తాంబూలమర్హముగాదు.

అథ తాంబూలచూర్ణప్రశంసా ప్రవక్ష్యామః॥ చూర్ణం శంఖాశ్మశంబూకశుక్తిమౌక్తికజంస్మృతం। క్షారం సలవణం శంఖచూర్ణం కాయాగ్నివర్ధనం। మేదోవిశోషణం రూక్షం క్రిమిఘ్నం శ్లేష్మవర్ధనం। అత్యుష్ణం తీక్ష్ణకటుకం చూర్ణంచాశ్మభవంలఘు। పిత్తప్రకోపనంరూక్షం విశేషాచ్ఛ్లేష్మనాశనం। చూర్ణంశంబూకజంభేదిరూక్షోష్ణం శ్లేష్మనాశనం। తీక్ష్ణోష్ణం శుక్తిజం చూర్ణంరో

చనంలఘుదీపనం। ముక్తాఫలోద్భవంచూర్ణం వాతజం పైత్యశూలజిత్॥

ఏలాచందనశేవ్యవాలుకలవంగాజాతికస్తూరికా చామంతీ శశిముక్తకుంకుమశతీతకోలమాంసీమధు। ఏతచ్చూర్ణసమాంశఖాదిరయుతం హైమాంబునా సేషితం ముద్గంమాత్రవటీకృతంవితనుతే తాంబూలగాగోదయం॥ స్త్రీసంభావణభూషణం గుణతరం స్త్రీణాంమనోహారిణాం లావణ్యం కురుతే సధాతుజనితం రాజ్ఞాంసదా సేవితం॥ అశ్వారోహే తథామార్గే రతికాలే తథాతపే। తృష్ణాపాసాధికే దోషే తాపేచంద్రం ప్రశస్యతే॥ సర్వాంగవాతేశోఫే చ మందాగ్నౌ దుర్దినే తథా। హనుగోగశిరోరోగే మృగనాభిఃప్రశస్యతే॥

ఇటుపైని తాంబూలచూర్ణప్రశంసను విశేషముగ జెప్పుచున్నారము- శంఖము రాయి గుల్ల ముత్యపుచిప్ప ముత్యపుచూరు. ఈయైదింటివలనబుట్టినది సున్నమని చెప్పబడినది.

శంఖచూర్ణము క్షారలవణములుగలిగి జఠరాగ్నివర్ధనమొనర్చును. మేదస్సును శోషించును. ఖారము. క్రిములనుబోగొట్టును. శ్లేష్మమునుజేసును. రాతిసున్నమతివేడిజేసును. తీక్ష్ణముగు కటువు- లఘువు- పైత్యవర్ధనము- ఖారము- విశేషముగ శ్లేష్మమును బోగొట్టును. గుల్లసున్నము విరేచనకారి- ఖారము- శ్లేష్మనాశనము- ముత్తియపుచిప్పసున్నము తీక్ష్ణోష్ణము- రోచనము- లఘువు- దీపనము. ముత్తియపు సూరు సున్నము వాతమువలన బుట్టిన పైత్యశూలలను గొట్టును.

ఏలకులు చందనము శేవ్యము వట్టివేళ్లు లవంగములు జాజికాయ కస్తూరి తెల్లచామంతి కర్పూరము తుంగముస్తలు కుంకుమపువ్వు పెద్దయాలకులు తక్కోలపుట్లు జటామాంసి యష్టిమధుకము యివిసమభాగములు వీటితోసమము కాచుబెట్టి పన్నీటితో మర్దనాజేసి పెసరగింజలంతేసిమాత్రలుజేసి తాంబూలముతో భక్షించిన లావణ్యముగలిగియుందురు. స్త్రీలకుమనోహరుడగును. ధాతువృద్ధికరము గావున రాజులెల్లప్పుడును సేవించదగియుండును.

పచ్చకప్పురము అశ్వారోహణమందును మార్గమందును రతికాలమందును తృష్ణాపాసాధిక్యమందును తాపమందును తాంబూలముతో సేవించదగును.

కస్తూరి సర్వాంగవాతమందును శోఫరోగమందును మందాగ్నియందును మేఘచ్ఛన్నదినమందును దవడలు పట్టుజేసినపుడును శిరోరోగమందును తాంబూలముతో బుచ్చికొనదగును.

భోజనానంతర కృత్యాని.

అథాపరాహ్ణకృత్యం వ్యాఖ్యాస్యామః॥ అథేతి ఇత్థం నిరూపితభోజనానంతరమపరాహ్ణేణ కర్తుం యోగ్యం కృత్యం కర్తవ్యజాతం మన్వాది స్మృత్యుక్తం వ్యాఖ్యాస్యామః। విశేషేణాభిధాస్యామః॥ భుక్త్వాచసుఖమాస్థాయ తదన్నం పరిణామయేత్। ఇతిహాసపురాణాద్యైష్షష్ఠసప్తమకౌ నయేత్॥ అష్టమే లోకయాత్రాచ బహిస్సంధ్యా తతః పునరితి దక్షః॥ బుద్ధివృద్ధికరణ్యాశు ధన్యానిచ హితానిచ। నిత్యం శాస్త్రాణ్యవేక్షేత నిగమాంశ్చైవ వైదికాన్॥ యథాయథాహి పురుష శ్శాస్త్రం సమధిగచ్ఛతి। తథాతథా విజానాతి విజ్ఞానంచాస్య రోచతఇతి మనుః॥ అస్యార్థః॥ శీఘ్రం బుద్ధివృద్ధిజనకాని తథా ధన్యాని ధనాయహితాని తథా హితాని దృష్టోపకారాణి తథా వేదార్థావబోధకాన్నిగమాఖ్యాంశ్చ గ్రంథాన్నిత్యమవేక్షేత పర్యాలోచయేత్। తదుక్తాచరణేన పురుషార్థచతుష్టయప్రాప్త్యుపాయజ్ఞానవాన్॥ యథాయథేతి॥ యస్మాద్యథాపురుషశ్శాస్త్రం సమ్యగభ్యస్యతి తథాతథాన్యశేషేణజానాతి శాస్త్రాంతరవిషయమపిచాస్య విజ్ఞానం రోచతే తద్బలంభవతి॥ పురుషార్థచతుష్టయావాప్తి హేతుభూతశాస్త్రాణ్యాశేనసాటీని ప్రదర్శయామః॥ విద్యాహ్యనంతాశ్చకలాస్సంఖ్యాతుంనైవశక్యతే। విద్యాముఖ్యాశ్చ ద్వాత్రింశ చ్చతుష్షష్టికలాస్స్మృతాః।యద్యస్యాద్వాచికంసమ్యకర్మ విద్యాభిసంజ్ఞికం। శక్తో మూకోపి యత్కర్తుం కలాసంజ్ఞంతు తత్స్మృతం। ఉక్తంసంక్షేపతో లక్ష్మవిశిష్టంపృథగుచ్యతే। విద్యానాంచకలానాంచ నామానితుపృథక్పృథక్। ఋగ్యజుస్సామ చాథర్వా వేదాఆయుర్ధనుఃక్రమాత్। గాంధర్వశ్చైవ తంత్రాణి ఉపవేదాః ప్రకీర్తితాః। శిక్షావ్యాకరణంకల్పో నిరుక్తంజ్యోతిషంతథా। ఛందష్షడంగానీమాని వేదానాంకీర్తితానిహి। మీమాంసాతర్కసాంఖ్యాని వేదాంతోయోగఏవచ। ఇతిహాసాఃపురాణాని స్మృతయోనాస్తికంమతం। అర్థశాస్త్రం కామశాస్త్రం తథాశిల్పమలంకృతిః। కావ్యాని దేశభాషాచ స్వరోక్తిర్యావనం మతం। దేశాదిధర్మాద్ద్వాత్రింశదేతావిద్యాభిసంజ్ఞితా॥ మంత్రబ్రాహ్మణయో ర్వేదనామప్రోక్తం ఋగాదిషు। జపహోమార్చనంయస్య దేవతాప్రీతిదంభవేత్। ఉచ్చారాన్మంత్రసంజ్ఞంతద్వినియోగిచబ్రాహ్మణం। ఋగ్రూపాయత్ర యేమంత్రా యాదృశోర్ధర్చశోపివా। యేషాహాత్రంసఋగ్భాగా సమాఖ్యానంచ యత్రవా। ప్రశ్లిష్టపఠితామంత్రా వృత్తగీతివివర్జితాః। ఆధ్వర్యవం యత్రకర్మ త్రిగుణం యత్రపాఠనం। మంత్రబ్రాహ్మణయోరేవ యజుర్వేదస్సఉచ్యతే। ఉద్గీథం యస్య

శస్త్రాదేర్యత్ర తత్సామసంజ్ఞకం। అథర్వాంగిరసో నామ హ్యుపాస్యోపాసనా
త్మకః। ఇతివేదచతుష్కంతు ఉద్దిష్టంతుసమాసతః॥ విందత్యాయుర్వేత్తి సమ్యగా
కృత్యౌషధిహేతుతః। యస్మిన్నృచశ్చోపవేద స్సచాయుర్వేదసంజ్ఞికః। యుద్ధశ
స్త్రాస్త్రవ్యూహాదిరచనాకుశలో భవేత్। యజుర్వేదోపవేదోయం ధనుర్వేదస్తు
యేనసః॥ స్వరైరుదాత్తాదిభిర్మైస్తంత్రీకంఠోద్ధితైస్సదా। సతాళైర్గానవిజ్ఞానం
గాంధర్వో వేదఏవసః। వివిధోపాస్యమంత్రాణాంప్రయోగాస్సువిభేదతః। కథితా
స్సోపసంహారాస్తద్ధర్మనియమైశ్చ షట్। అథర్వణాంచోపవేదస్తంత్రరూపస్స
ఏవహి। స్వరతఃకాలతస్స్థానాత్ప్రయత్నానుప్రదానతః। సవనాద్యైశ్చసాశిక్షా
వర్ణానాంపాఠశిక్షణాత్। ప్రయోగోయత్రయజ్ఞానాముక్తో బ్రాహ్మణశేషతః।
శ్రౌతకల్పస్సవిజ్ఞేయస్స్మార్తకల్పస్తథేరః। వ్యాకృతాప్రత్యయాద్యైశ్చ ధాతు
సంధిసమాసతః। శబ్దాయత్రవ్యాకరణమేకద్విబహులింగతః। శబ్దనిర్వచనంయత్ర
వాక్యార్థైకార్థసంగ్రహః। నిరుక్తం తత్సమాఖ్యానాద్వేదాంగంశ్రోత్రసంజ్ఞ
కం। నక్షత్రగ్రహగమనైః కాలోయేనవిధీయతే। సంహితాభిశ్చ హోరాభిర్గణి
తైర్జ్యోతిషంహితత్। భ్యరస్తజన్మగన్ధాతైర్యద్యాస్యత్రపరిమాణతః। కల్ప్యంతే
ఛందశ్శాస్త్రంతద్వేదానాం పాదరూపధృక్। యత్రవ్యవస్థితాచార్థకల్పనాదివి
భేదతః। మీమాంసావేదవాక్యానాం సంజ్ఞాయచ్చప్రకీర్తితః। భావాభావపదా
ర్థానాంప్రత్యక్షాదిప్రమాణతః। సవివేకోయతస్తర్కః కాణాదాదిమతంచతత్।
పురోషోఢాప్రకృతయోవికారాష్షోడశేతిచ। తత్వాదిసంఖ్యావైశిష్ట్యాత్సాంఖ్య
మిత్యభిధీయతే। బ్రహ్మైకమద్వితీయంస్యాన్నానానేహాస్తికించన। మాయికం స
ర్వమజ్ఞానాద్భాతి వేదాంతినాం మతం। చిత్తవృత్తినిరోధస్తు ప్రాణసంయమ
నాదిభిః॥ తద్యోగశాస్త్రం విజ్ఞేయం యస్మిన్ధ్యానసమాధితః। ప్రాగ్వృత్తకథ
నంచైకరాజకృత్యమిషాదితః। యస్మిన్న ఇతిహాసస్స్యాత్పురావృత్తస్సఏవహి।
సర్గశ్చప్రతిసర్గశ్చ వంశోమన్వంతరాణిచ। వంశానుచరితంయస్మిన్పురాణం తద్ధికీ
ర్తితం। వర్ణాదిధర్మస్మరణం యత్రవేదావిరోధకం। కీర్తనం చార్థశాస్త్రాణాం
స్మృతిస్సాచ ప్రకీర్తితా। యుక్తిర్బలీయసీయత్ర సర్వంస్వాభావికంమతం।కస్యా
పినేశ్వరఃకర్తా నవేదానాస్తికంహితత్। శ్రుతిస్మృత్యవిరోధేన రాజవృత్తాదిశా
సనం। సుయుక్త్యార్థార్జనంయత్ర హ్యర్థశాస్త్రంతదుచ్యతే। శశాదిభేదతఃపుంసా
మనుకూలాదిభేదతః। పద్మిన్యాదిప్రభేదేన స్త్రీణాంస్వీయాదిభేదతః। తత్కా
మశాస్త్రంసత్వాదేర్లక్ష్మ యత్రాస్తి చోభయోః। ప్రాసాదప్రతిమారామగృహ
వాప్యాదిసత్కృతిః। కథితాయత్రతచ్ఛిల్పశాస్త్రముక్తంమహర్షిభిః। సమస్యానా

దికత్వేనసారూప్యాదిప్రభేదతః । అన్యోన్యగుణభూషాతు వర్ణ్యతేలంకృతిశ్చ
సా। సరసాలంకృతాదుష్టశబ్దార్థంకావ్యమేవసత్। విలక్షణచమత్కారబీజం ప
ద్యాదిభేదతః। లోకసంకేతతోర్థానాం సంగ్రాహివాక్తు దైశికీ। వినాకౌశలశా
స్త్రీయసంకేతైః కార్యసాధికా। యథాకాలోచితా వాగ్యావసరోక్తిశ్చ సా
స్మృతా। ఈశ్వరఃకారణంయత్రాదృశ్యోస్తి జగతస్సదా।శ్రుత్యాదిభిన్నధర్మో
స్తి యత్రతద్యావనంమతం। కల్పితశ్రుతిభూలోకమూలో లోకైర్ధృతం సదా।
దేశాదిధర్మస్సజ్ఞేయో దేశేదేశే కులేకులే॥

పృథక్పృథక్తు విద్యానాంలక్షణంసంప్రకాశితం।కలానామపృథగ్నామ
లక్షణానీహకేవలం। పృథక్పృథక్క్రియాభిర్హి కలాభేదస్తుజాయతే।యాంయాం
కళాంసమాశ్రిత్య తన్నామ్నాజాతిరుచ్యతే। హావభావాదిసంయుక్తంనర్తనంతు
కళాస్మృతా। అనేకవాద్యవికృతౌ జ్ఞానంతద్వాదనే కళా । వస్త్రాలంకారసం
ధానం స్త్రీపుంసోశ్చ కళాస్మృతా । అనేకరూపావిర్భావకృతిజ్ఞానం కళా
స్మృతా। శయ్యాస్తరణసంయోగపుష్పాదిగ్రథనం కళా । ద్యూతాద్యనేక క్రీ
డాభిరంజనంతు కళాస్మృతా । అనేకాసన సంధానైః రతేర్జ్ఞానం కళా స్మృ
తా । కళాసప్తక మేతద్ధి గాంధర్వే సముదాహృతం । మకరందాసవాదీనాం
మద్యాదీనాం కృతిః కళా । శల్యమూలాహృతౌ జ్ఞానం సిరావ్రణవ్యధే క
ళా । పానాదిరస సంయోగాన్నాది సంపాచనం కళా । వృక్షాదిప్రసవారో
ప పాలనాదికృతిః కళా। పాషాణధాన్యాది హృతి స్తద్భస్మకరణం కళా।
యావదిక్షువికారాణాం కృతిజ్ఞానం కళాస్మృతా । ధాతుసాంకర్య పార్థక్య
కరణంతు కళా స్మృతా । సంయోగాపూర్వవిజ్ఞానం ధాత్వాదీనాం కళా
స్మృతా । క్షారనిర్హాసనం జ్ఞానం కళాసంజ్ఞంతు తత్స్మృతం । జ్వరాది రోగ
శాంత్యర్థ మౌషధాదికృతిః కళా । కళాదశక మేతద్ధి హ్యాయుర్వేదాగమేషు
చ । శస్త్రసంధాన విక్షేపః పదాది న్యాసతః కళా । సంధ్యాఘాతాకృష్టిభే
దైర్మల్లయుద్ధం కళా స్మృతా । బాహుయుద్ధంతు మల్లానా మశస్త్రం ము
ష్టిభి స్స్మృతం । మృతస్య తస్య న స్స్వర్గో యశో నేహాపివిద్యతే। బలదర్పంవినా
శాతం నియుద్ధంయశసే రిపోః। నకస్యాసీత కుర్యాద్వా ప్రాణాంతం బాహు
యుద్ధకం। కృతప్రతికృతైశ్చిత్రైర్బాహుభిశ్చ సుసంకటైః। సన్నిపాతావధూతై
శ్చ ప్రమాదోన్మథనైస్తథా। కృతంనిపీడనంజ్ఞేయం తన్ముక్తిస్తు ప్రతిక్రియా। కలా
భిలక్షితేదేశేయంత్రాద్యస్త్రనిపాతనం।వాద్యసంకేతతోవ్యూహరచనాదికళా
స్మృతా। గజాశ్వరథగత్యాతు యుద్ధసంయోజనంకళా। కళాపంచకమేతద్ధి ధ

నుర్వేదాగమస్థితం। వివిధాసనముద్రాభి ర్దేవతాతోషణంకళా। సారథ్యంచ గజాశ్వాదేర్గతిశిక్షాకళాస్మృతా। మృత్తికాకాష్ఠపాషాణధాతుభాండాదిసత్క్రియా। పృథక్కళా చతుష్కంతు చిత్రాద్యాలేఖనంకళా। తటాకవాపీప్రాసాదసమభూమిక్రియాకళా। ఘటాద్యనేకయంత్రాణాం వాద్యానాంతు కృతిఃకళా। హీనమధ్యాదిసంయోగవర్ణాద్యై రంజనంకళా। జలవాయ్వగ్నిసంయోగ నిరోధైశ్చ క్రియాకళా। నౌకారథాదియానానాం కృతిజ్ఞానంకళాస్మృతా। సూత్రాదిరజ్జుకరణవిజ్ఞానంతు కళాస్మృతా। అనేకతంతుసంయోగైః పటబంధః కళాస్మృతా। వేధాదిసదసజ్జ్ఞానం రత్నానాంచకళాస్మృతా। స్వర్ణాదీనాంతుయాథాత్మ్యవిజ్ఞానంచ కళాస్మృతా। కృత్రిమస్వర్ణరత్నాది క్రియాజ్ఞానం కళాస్మృతా। స్వర్ణాద్యలంకారకృతిః కళాలేపాదిసత్కృతిః। మార్దవాది క్రియాజ్ఞానంచర్మణాంతుకళాస్మృతా। పశుచర్మాంగనిర్హారక్రియాజ్ఞానంకళాస్మృతా। దుగ్ధదోహాదివిజ్ఞానం ఘృతాంతంతుకళాస్మృతా। సీవనేకంచుకాదీనాం విజ్ఞానంతుకళాస్మృతా। బాహ్వాదిభిశ్చ తరణం కళాసంజ్ఞంజలేస్మృతం। మార్జనే గృహభాండాదేర్విజ్ఞానంతు కళాస్మృతా। వస్త్రసంమార్జనంచైవ క్షురకర్మకళేహ్యుభే। తిలైరండాదిస్నేహానాం కళానిష్కాసనే కృతిః। సీరాద్యాకర్షణే జ్ఞానం వృక్షాద్యారోహణేకళా। మనోనుకూలసేవాయాః కృతిజ్ఞానంకళాస్మృతా। తృణవేణ్వాదిపాత్రాణాం కృతిజ్ఞానం కళాస్మృతా। కాచపాత్రాదికరణవిజ్ఞానంతుకళాస్మృతా। సంసేచనంసంహరణం జలానాంతు కళాస్మృతా। లోహాభిసారశస్త్రాస్త్రకృతిజ్ఞానంకళాస్మృతా। గజాశ్వవృషభోష్ట్రాణాం పల్యాణాదిక్రియాకళా। శిశోస్సంరక్షణేజ్ఞానం ధారణే క్రీడనేకళా। సుయుక్తతాడనజ్ఞానమపరాధిజనేకళా। నానాదేశీయవర్ణానాం సుసమ్యగ్లేఖనం కళా। తాంబూలరక్షాదికృతివిజ్ఞానంతు కళాస్మృతా। ఆదానమాశుకారిత్వం ప్రతిదానం చిరక్రియా। కళాస్యుర్ద్వౌగుణౌ జ్ఞేయౌ ద్వేకళే పరికీర్తితే। చతుష్షష్టికళాహ్యేతాస్సంక్షేపేణ నిదర్శితాః॥ గ్రంథాంతరకళాభేదాంశ్చ వదామః॥

అథేతిహాసాగమౌచ కావ్యాలంకారనాటకం। గాయత్వంచ కవిత్వంచ కామశాస్త్రం దురోదరం। దేశభాషావిధిజ్ఞానం లిపికర్మచవాచికం। సర్వాణి చావధానాని సర్వశాస్త్రంతు శాకునం। సాముద్రికం రత్నశాస్త్రం రథాశ్వగజకౌశలం। మల్లశాస్త్రం సూదకర్మభూరుహాణాంచదోహదం। గంధవాదో ధాతువాదః ఖన్యావాదోరసస్యచ। జాలవాదోగ్నిసంస్తంభః ఖడ్గస్తంభోజలస్యచ। వాచస్తంభో వయస్తంభో వశ్యాకర్షణమోహనం। విద్వేషణోచ్చాటనంచమా

రణం కాలవంచనం। పయసిప్లవచాతుర్యం పాదుకాసిద్ధిరేవచ। వాక్సిద్ధిర్ఘుటికా సిద్ధిరైంద్రజాలికమాదిచ। అంజనం పరదృష్టేస్తు వంచనం స్వరవంచనం। మణి మంత్రౌషధానాంచ సిద్ధయశ్చోరకర్మచ। చిత్రలోహాశ్మమృద్దారువేణుచర్మాంబరక్రియాః। అదృశ్యకరణి ర్దూతీకరణీ మృగయాగతిః। వాణిజ్యం పాశుపాల్యంచ కృషిరాసవకర్మచ। లావకుక్కుటమేషాదియుద్ధకారకకౌశలం। చతుష్షష్టికళాశ్శైతాః కళావిద్భిః ప్రకీర్తితాః। ననిశాకరవజ్జాతు కళావైకల్యమాత్రతః। ప్రకాశతేస గాంమధ్యే బుధవత్మగనిసంస్థితః॥

వయోబుద్ధ్యర్థవాగ్వేషశ్రుతాభిజనకర్మణాం। ఆచరేత్సదృశీంవృత్తి మజిహ్మమశఠాంతథా॥ అస్యార్థః॥ వయఇతి॥ వయోబాల్యయౌవనాది। బుద్ధిస్త్వైసర్గికీ లౌకికవైదికవ్యవహారేషు। అర్థోవిత్తంగృహక్షేత్రాదిః। వాక్ప్రకాశనం। వేషోవస్త్రమాల్యాదివిన్యాసః। శ్రుతింపురుషార్థశాస్త్రశ్రవణం। అభిజనంకులం। కర్మవృత్త్యర్థప్రతిగ్రహాదిః। ఏతేషాంవయఃప్రభృతీనాం సదృశీ ముచితాం వృత్తిమాచరేత్ స్వీకుర్యాత్। యథావృద్ధస్యోచితాం నవయౌవనోచితాం। ఏవం బుద్ధ్యాదిష్వపియోజనీయం। అజిహ్మమవక్రాం। అశఠామనుత్రాం॥ అహింసా సత్యమస్తేయం శౌచమింద్రియనిగ్రహః। దానందమో దయాక్షాంతిస్సర్వేషాం ధర్మసాధనమితియాజ్ఞవల్క్యః॥ ఇంద్రియార్థేషుసర్వేషు నప్రసజ్యేత కామతః।అతిప్రసక్తించైతేషాం మనసా సన్నివర్తయేత్। క్షత్రియంచైవసర్పంచ బ్రాహ్మణంచబహుశ్రుతం। నావమన్యేతవై భూష్ణుః కృశానపికదాచన। ఏతత్త్రయం హిపురుషం నిర్దహేదవమానితం। తస్మాదేతత్త్రయం నిత్యం నావమన్యేత బుద్ధిమాన్। నాత్మానమవమన్యేత పూర్వాభిరసమృద్ధిభిః। ఆమృత్యోశ్శ్రియమన్విచ్ఛేన్నైనాంమన్యేతదుర్లభాం। మంగళాచారయుక్తానాం నిత్యంచ ప్రయతాత్మనాం। జపతాంజుహ్వతాంచైవ వినిపాతోనవిద్యతే। యద్యత్పరవశంకర్మ తత్తద్యత్నేనవర్జయేత్। యద్యదాత్మవశంతుస్యాత్తత్తత్సేవేతయత్నతః। సర్వంపరవశందుఃఖం సర్వమాత్మవశంసుఖం। ఏతద్విద్యాత్సమాసేన లక్షణం సుఖదుఃఖయోః। యత్కర్మకుర్వతోస్యస్యాత్పరితోషోంతరాత్మనః। తత్ప్రయత్నేన కుర్వీత విపరీతంతు వర్జయేత్। అధార్మికో నరోయోహి యస్యచాప్యనృతం ధనం। హింసారతశ్చయోనిత్యం నేహాసౌసుఖమేధతే॥ అస్యార్థః॥ అధర్మేణవ్యవహరతీత్యధార్మికః। శాస్త్రప్రతిషిద్ధాగమ్యాగమనాద్యనుష్ఠాతాయోమానుషః। యస్యచసాక్ష్యవ్యవహారనిర్ణయాదౌ మిథ్యాభిధానమేవధనోపాయః।అసత్యమభిధాయోత్కోచధనంయోగృహ్ణాతీత్యర్థః। యశ్చ పరహింసాభిరతః నాసావిహ

లోకే సుఖయుక్తోవర్తతే। తస్మాదేతన్నకర్తవ్యమితినిందానిషేధః॥ నసీదన్నపి ధర్మేణ మనోఽధర్మేనివేశయేత్। అధార్మికాణాంపాపానా మాశుపశ్యన్విప ర్యయం। నాధర్మశ్చరితోలోకే సద్యఃఫలతి గౌరివ। శనైరావర్తమానస్తు కర్తు ర్మూలానికృంతతి। యదినాత్మనిపుత్రేషు నచేత్పౌత్రేషు నప్తృషు।నత్వేవతుకృ తోధర్మఃకర్తుర్భవతినిష్ఫలః॥ అస్యార్థః॥ యది స్వయంకర్తుర్దేహధనాదినాశం ఫ లంనజనయతి త దా తత్పుత్రేషునోచేత్తత్పౌత్రేషుజనయతి నతునిష్ఫలఏవభవతి। నను అన్యకృతస్యకర్మణః కథమన్యత్రఫలజనకత్వం॥ ఉచ్యతే॥ పుత్రాదినాశస్యాపి తుఃఖహేతుత్వాచ్ఛాస్త్రీయత్వాచ్చాస్యార్థస్యనావిశ్వాసఃకార్యః॥ అధర్మే ణైధతే తావత్తతోభద్రాణిపశ్యతి। తతస్సపత్నాన్జయతి సమూలస్తు వినశ్యతి తిమనుః॥ శుచిరాస్తిక్యపూతాత్మా పూజయేద్దేవతాస్సదా। దేవతావద్గురుజ నమాత్మవచ్చ సుహృజ్జనం। ప్రణిపాతేనచగురూన్సతోనూచానచేష్టితైః। కుర్వీ తాభిముఖాన్భూత్యై దేవాన్సుకృతకర్మణా। సద్భావేనహరేన్మిత్రం సంభ్రమే ణచబాంధవాన్। స్త్రీభృత్యాన్ప్రేమదానాభ్యాం దాక్షిణ్యేనేతరాన్జనాన్। అ నిందాపరవృత్తేషు స్వధర్మపరిపాలనం। కృపణేషుదయాళుత్వం సర్వత్ర మధు రాగిరః। ప్రాణైరప్యుపకారిత్వం మిత్రాయావ్యభిచారిణే। గృహాగతేపరిష్వం గశ్శక్త్యాదానం సహిష్ణుతా। స్వసమృద్ధిష్వనుత్సేకః పరవృద్ధిష్వమత్సరః। నా న్యోపతాపివచనం సర్వద్వంద్వసహిష్ణుతా। బంధుభిర్బంధుసంయోగస్సుజనేచ తురశ్రతా। తచ్చిత్తానువిధాయిత్వమితివృత్తంమహాత్మనాం॥ సనాతనేవర్త్మని సాధుతిష్ఠతామయంహిపంథా గృహమేధినాంమతః। అనేనగచ్ఛన్నియతం మ హాత్మనా మిమంచలోకం పరమంచవిందతి॥

భోజనానంతర కృత్యములు.

పూర్వోక్తమగు భోజనానంతరమందుమిగిలిన పగటిలో జేయదగినకృ త్యమును మన్వాదులుసెప్పినప్రకారము విశేషించిచెప్పుచున్నారము.

భోజనమొనర్చి సుఖముగగూర్చుండి యాయన్నమును జీర్ణింపజేయవల సినది. ఇతిహాసపురాణగోష్ఠితో ౨౧ గడియమొదలుకొని ౨౮ గడియల పర్యం తమును గాలమునువెళ్లించి పైని సంధ్యాకాలపర్యంతమును యథేచ్ఛగా లోక యాత్రను నడపి యనంతరమందు సాయంసంధ్యాకృత్యమును జేయదగునని ద క్షుడు. బుద్ధినివృద్ధినొందించునవియును ధనార్జనసాధనములును దృష్టఫలోపకా రములగు శాస్త్రములును వేదార్థగ్రంథములు నెంతమట్టుకీశాస్త్రములను జూ చుచునుండునో అంతమట్టుకు తెలివిగలిగిపురుషుడనుభవముకలవాడగునని మనువు.

పురుషార్థచతుష్టయమునొందుటకు హేతువులగు వాశనసాది శాస్త్రములను గనపరచుచున్నాము.

విద్యలనంతములు కళలసంఖ్యలు ఇందులో ముఖ్యములగు విద్యలు ముప్పదిరెండు కళలరువదినాల్గని చెప్పబడెను.

ఏదివాచకమగు కర్మ యదివిద్యాసంజ్ఞికము. మూగవాడైనను జేయుటకర్హమగునది కళాసంజ్ఞికము. సంక్షేపముగ వేరువేర నీవిద్యలకును కళలకును నామములను చిహ్నములతోడ జెప్పుచున్నాము.

ఋగ్యజుస్సామాథర్వణవేదములు నాలుగు, ఆయుర్ధనుర్గాంధర్వతంత్రములు నాలుగును వరుసగా నుపవేదములు. శిక్షా,వ్యాకరణ,కల్ప,నిరుక్త,జ్యోతిష,ఛందస్సులు ఈయారును వేదములకంగములు. మీమాంసా, తర్క, సాంఖ్య, వేదాంత, యోగశాస్త్రములును, ఇతిహాస పురాణ స్మృతి స్వాభావిక మత నాస్తికమతార్థశాస్త్ర కామశాస్త్ర శిల్పాలంకార కావ్యములును దేశభాషలన్నియును స్వరోక్తియును యావనమతము దేశాటధర్మను నీముప్పదిరెండును విద్యాసంజ్ఞికములు.

మంత్రబ్రాహ్మణములు రెంటికిని ఋగాదివేదనామము చెప్పబడెను. జపహోమమును అర్చనమును దేవతాప్రీతికరమై దేనియుచ్చారణవలన నగుచుండునదిమంత్రసంజ్ఞికమును దానివినియోగమును దెలియజేయునది బ్రాహ్మణము.

ఏవేదమందు మంత్రములు పాదార్చలతో ఋగ్రూపములై యుండునో వేటికిప్రయోజనము హోత్రమగుచున్నదో యది ఋగ్వేదము. వృత్తగీతి వర్జితములై ఏవేదమందలి మంత్రములు కల్పి పఠించబడుచున్నవో ఆధ్వరకర్మ దేనికి ప్రయోజనమో మంత్రబ్రాహ్మణములు గలసిన యది యజుర్వేదము. యజ్ఞమందు శస్త్రాదికమునౌద్గాత్రము దేనికిప్రయోజనమో యది సామవేదము. అథర్వాంగిరసమను వేదముపాస్యదైవము నుపాసించుమంత్రములకలది. సంక్షేపముగ నిట్లు వేదచతుష్టయముద్దేశించబడెను. ఆకారౌషధాది హేతువులవలన నాయువుదేనియందున దెలియబడుచున్నదో యది ఋగ్వేదమునకు నుపవేదమగు నాయుర్వేదము. యుద్ధశాస్త్రవ్యూహాదిరచనాకౌశలముదేనిచే దెలియబడునది యజుర్వేదోపవేదమగు ధనుర్వేదము. ఉదాత్తాదిస్వరధర్మములచే వీణయందును గాత్రమందును తాళయుక్తముగ గానజ్ఞానము దేనిచేనగు నదిగాంధర్వమనువేదము. నానావిధములగు నుపాస్యమంత్రముల ప్రయోగములు భేద

ముగానుపసంహారములతో నారుప్రకారములుగలిగి నియమాది ధర్మయుక్తము గునదియథర్వణవేదోపవేదము తంత్రమనిశెప్పబడును. ఉదాత్తాదిస్వరములు ఏకమాత్రాదికాలము తాల్వాదిస్థానములు స్పృష్టాది చతుర్విధాభ్యంతరప్రయత్నములు వివారాద్యేకాదశవిధబాహ్యప్రయత్నములు వీటివలన ప్రాతిస్వవాదులతో వర్ణములపాఠమును శిక్షణము చేనియందుగలదో యది శిక్షయనబడును. బ్రాహ్మణము పరిశిష్టముగలిపి యజ్ఞములకు ప్రయోగము దేనియందు చెప్పబడుచున్నదో యదిశ్రౌతమని స్మార్తమని ద్వివిధమగు కల్పమనబడును. ధాతువులు, సంధులు, సమాసములు, వీటివలన ప్రత్యయములతోగూడ ఏకద్విబహువచనలింగభేదముతో శబ్దములు దేనియందు నిరూపించబడుచున్నవో యదివ్యాకరణమనబడుచున్నది.

దేనియందుశబ్దములకర్థము నిర్ణయించి వాక్యార్థసంగ్రహము జేయబడుచున్నదో యదినిరుక్తమనబడును. నక్షత్ర గ్రహగమనాదులచే కాలము దేనివలన విధించబడుచున్నదో సంహితాహోరాగణితాదులతో నదిజ్యోతిషమనబడును. భగణ యగణ రగణ సగణ తగణ జగణ నగణ మగణ గురు లఘుభేదములచే ఋక్పాదాదిప్రమాణము దేనియందు కల్పించబడుచున్నదో యది ఛందస్సనబడును.

వేదవాక్యములకు యజ్ఞములందు విధిభేదమువలన దేనియందర్థకల్పనావ్యవస్థ సేయబడునో యది మీమాంసాశాస్త్రము. భావాభావపదార్థములకు ప్రత్యక్షానుమానోపమానశాబ్దప్రమాణములవలన దేనియందు వివేకయుక్తముగు తర్కము సేయబడుచున్నదో యది కాణాదిమతమైన తర్కశాస్త్రము. పురుషుడు అష్టప్రకృతులు షోడశవికారములు యిట్టి తత్వాదులసంఖ్యతోకూడుకొనుటవలన సాంఖ్యశాస్త్రమనబడును. అద్వితీయబ్రహ్మమొకటయెగాని యీప్రపంచమందించుకన్నైన నానావేదజ్ఞానమువలన మాయకమగు సర్వమును భాషించుచున్నదిదివేదాంతమతము.

ప్రాణాదివాయుధారణాదులవలనను ధ్యానసమాధులవలనను చిత్తవృత్తుల నిరోధించడము దేనివలన తెలియబడుచున్నదది యోగశాస్త్రము.

ఒకరాజు కృత్యమును దేనియందు మిగగాజేసి పూర్వవృత్తాంత కథనము జేయబడుచున్నదో యది ఇతిహాసము. సృష్టి,లయము, వంశము, మన్వంతరములు, వంశానుచరితములు దేనియందు జెప్పబడునది పురాణము. బ్రాహ్మ

ణాదివర్ణధర్మము మొదలగు ధర్మములు దేనియందు వేదావిరోధముగ జెప్ప బడునదిస్మృతియనబడును దేనియందు యుక్తిబలవత్తరమై యుండునో సర్వ ముస్వభావముచేనగుచున్నది దేనికీశ్వరుడు కర్తగాడు వేదములబద్ధములు ఇ ట్లు దేనియందుజెప్పబడు నది నాస్తికశాస్త్రము. శ్రుతిస్మృతులకు విరోధము లేకుండునట్టి లెస్సగు యుక్తిచే రాజవృత్తాదిశాసనమును ధనార్జనమును దే నియందుజెప్పబడు నది యర్థశాస్త్రము. శశాదిభేదముగల పురుషుల కనుకూల ముగ పద్మిన్యాదిస్త్రీభేదములలో స్వీయాదిభేదములనుభయులకు సాత్వికాది భావములును మొదలగునవి దేనియందువివరించబడునది కామశాస్త్రము. మే డలు కోటలు తోటలు వాపాద్యములు లెస్సగా రచియించుప్రకారము దేనియం దు జెప్పబడు నది శిల్పశాస్త్రము.

సమన్వ్యానాధికత్వముచే సాదృశ్యాదిభేదమువలన నన్యోన్యగుణభూ షావర్ణనము దేనియందు చెప్పబడు నది యలంకారశాస్త్రము. సరసాలంకా రయుక్తములగు శబ్దార్థముల విచక్షణ చమత్కారకారణముగ పద్యాది భేద మువలన నిర్దుష్టముగ దేనియందు రచించబడు నది కావ్యము. లోకసంకేతము వలన నర్థసంగ్రహముగల వాక్కు దేశభాష. కౌశలశాస్త్రీయ సంకేతములు లేకుండ కార్యసాధకమగు యథాకాలోచితమగు వాక్యమవసరోక్తి. దేని యందు ఈశ్వరుడు కారణమనియు జగత్తులోగనుపడనది లేదనియును వేదము లకువ్యత్యాసముగలిగియుండునట యవనమతము. కల్పించబడిన వేదలోకమూ లమగు ధర్మము లోకులచే నెల్లప్పుడును ప్రతిదేశమందును ప్రతకులమందును జేయబడునది దేశాదిధర్మము.

వేరువేర ముప్పదిరెండువిద్యలకును లక్షణములు ప్రకాశింపజేయబడె నింక నరువదినాల్గుకళలకు నామలక్షణములు వేరువేర నీగ్రంథమందులేవు. పృ థక్క్రియలచే కళాభేదమగుచున్నది. ఏయేకళ నాశ్రయించి యేజాతీయుడు నాజాతికాకళానామము జెప్పబడును. హావభావాదియుక్తమగు నర్తనము క ళయనబడును. ౧. అనేకవాద్యవికృతిగల తద్వాదనమందలి జ్ఞానము కళ. ౨. స్త్రీపురుషులకు వస్త్రాలంకారసంధానము కళ. ౩. అనేకరూపావిర్భావకర ణమందగుజ్ఞానము కళ. ౪. శయ్యాస్తరణాది సంయోగముగల పుష్పాదిగ్రహ ణమందగు జ్ఞానము కళ. ౫. జూదము మొదలగు నాటలచే మనోరంజనము క ళ. ౬. అనేకాసనసంధానముతో రతిజ్ఞానము కళ. ౭. ఈయేడుకళలును గాంధర్వవేదమందు జెప్పబడెను

మకరందము, ఆసవము, మద్యము మొదలగువాటిని జేయు నేర్పుకళ. ౮. చిల్లబానములంగములందు గాడినసవి తీసి సరములందగుప్రణములను వ్యసనలేకుండబాగుసేయుట కళ. ౯. పానాదిరససంయోగము అన్నాదిపచనజ్ఞానము కళ. ౧౦. వృక్షములకు పుష్పములుగలుగజేయుట, మొక్కలువేయుట, వాటిని బోషించుటయుందలినేర్పుకళ. ౧౧. పాషాణములు గింజలు మొదలగునవి తెచ్చి వాటినిభస్మముచేయు నేర్పు కళ. ౧౨. చెరుకుపానకము కే ననేకప్రకారములుగ పంచదారమొదలగువాటినొనర్చునేర్పు కళ. ౧౩. సువర్ణాది ధాతువులను సంక్రమింపజేయుటకును మరలవిభజించుటకును నేర్పు కళ. ౧౪. అన్యోన్య సంయోగముకంటె పూర్వమందగు ధాత్వాదిజ్ఞానము కళ. ౧౫. క్షారములు జేయునేర్పుకళ. ౧౬. జ్వరాదిరోగశాంతికొరకౌషధాదికల్పనము కళ. ౧౭. ఇవి పదియాయుర్వేదోచితములు.

శస్త్రసంధానను లేత్రప్రయోగము ఆలీఢాది పదన్యాసము నెరుగుటకళ. ౧౮. శరీరసంధులయందు బొడచుట ఆకర్షణము మొదలగువాటిచేసగు మల్లయుద్ధజ్ఞానము కళ. ౧౯. మల్లులకు శస్త్రములేకుండ ముష్టికూర్పాదులచేనగు బాహుయుద్ధమునందు మృతులైన స్వర్గములేదు. ఈలోకమునందుకీర్తియును లేదు. బలదర్పములేకుండ తీక్ష్ణమగుబాహుయుద్ధము కీర్తికొరకు శత్రువునికై తలపగూడదు. తలపబడినబాహుయుద్ధము ప్రాణాంతమగును. కఠినములగు బాహువులచే జేసినదానికి బ్రతిజేయుచు డాయుచు బాయుచు చిత్రముగనొకరినొకరు దూలింపుచు మొత్తుచు నెత్తివేయుచు జేయబడిన పీడవలన విముక్తియే ప్రతిక్రియ.

చూడబడినప్రదేశములందగు లక్ష్యయంత్రములందు శస్త్రనిపాతనముకళ. ౨౦. వాద్యసంకేతనమున వ్యూహవిరచన కళ. ౨౧. గజాశ్వరథగతులతో యుద్ధమొనర్చుట కళ. ౨౨. ఈయైదుకళలును ధనుర్వేదమందు జెప్పబడెను.

నానావిధములగు నాసనముద్రాదులచే దేవతాతోషణము కళ. ౨౩. సారథ్యమును గజాశ్వాదిగమనశిక్షయునుకళ. ౨౪. మట్టి కఱ్ఱ రాయి సువర్ణాదిధాతువులు యీనాలుగింటిచేతను భాండాదిరచనాజ్ఞానము వేరువేరనాల్గుకళలు. ౨౮. చిత్రాద్యాలేఖనముకళ. ౨౯. తటాకవాపీప్రాసాదసమభూమిక్రియకళ. ౩౦. గడియారముమొదలగు యంత్రములను వీణామృదంగాది వస్తువుల నురచించుజ్ఞానముకళ. ౩౧. నీలపీతాదివర్ణములయోగముచే లేతమధ్యమ గాఢములగు రంగులుజేయునేర్పు కళ. ౩౨. ఉదకము వాయువు నగ్ని వీటిసంయో

గనిరోధాదులచే జేయుపనికళ. ౩౩. వాడలు రథములు మొదలగు యానముల రచన కళ. ౩౪. సూత్రములు మొదలగు గ్రంథములను రచించుటకళ. ౩౫. అనేకతంతుసంధానముచే పటనిర్మాణము కళ. ౩౬. రత్నాదులకు రంధ్రములు చేయుట వాటి సదసజ్జ్ఞానము కళ. ౩౭. సువర్ణాదుల యథావస్తు జ్ఞానము కళ. ౩౮. కృత్రిమస్వర్ణరత్నాదిక్రియాజ్ఞానము కళ. ౩౯. స్వర్ణాద్యలంకార రచనకళ. ౪౦. లేపాదిసత్కారము చర్మమార్దవ క్రియాజ్ఞానము కళ. ౪౧. పశ్వాదులశరీరమువలన చర్మమునుదీయునేర్పుకళ. ౪౨. పాలుపిదుకుట మొదలు నేయిగాచువరకును నేర్పు కళ. ౪౩. అంగరక్షా మొదలయినసకలమగు కుట్టుట కళ. ౪౪. జలమందు బాహ్వాదులచే తేలుచుటకళ. ౪౫. గృహభాండాది మార్జనజ్ఞానము కళ. ౪౬. వస్త్రసంమార్జనముకళ. ౪౭. క్షురకర్మజ్ఞానముకళ. ౪౮. నువ్వులామదములు మొదలగువాటిచమురును దీయుటకళ. ౪౯. దున్నుటమొదలగువాటిజ్ఞానముకళ. ౫౦. వృక్షాద్యారోహణజ్ఞానముకళ. ౫౧. మనోనుకూలసేవాజ్ఞానముకళ. ౫౨. గడ్డి వెదురు మొదలగువాటిచే పాత్రలను రచించుజ్ఞానముకళ. ౫౩. లాంతరులు మొదలగు గాజువస్తురచనాజ్ఞానముకళ. ౫౪. నీరుకట్టుట తీయుటయందగు నేర్పుకళ. ౫౫. లోహాదులచే సారములగు శస్త్రాస్త్రములరచించుట కళ. ౫౬. గజాశ్వవృషభోష్ట్రముల పైని వేయు ఝూల్ చార్జామా మొదలగునవి కట్టునేర్పుకళ. ౫౭. శిశువులను సంరక్షించుటకళ. ౫౮. ఎత్తుకొనుటాడించుట కళ. ౫౯. అపరాధినియుక్తముగ కొట్టునేర్పు కళ. ౬౦. నానాదేశీయులధర్మములను జక్కగవ్రాయుటకళ. ౬౧. తాంబూలపు పట్టీలనుగట్టునేర్పుకళ. ౬౨. పుచ్చికొనుటలోశీఘ్రకారిత్వముకళ. ౬౩. ఇవ్వడమందుచిరకారిత్వముకళ. ౬౪. ఇవియరువదినాలుగుకళలు సంక్షేపముగ జెప్పబడెను.

గ్రంథాంతరమందలి కళాభేదములను జెప్పుచున్నారము. ఇతిహాసము, ఆగమము, కావ్యాలంకారనాటకము, గాయకత్వము, కవిత్వము, కామశాస్త్రము, ద్యూతము, దేశభాషావిధిజ్ఞానము, సకలలిపులనువ్రాయుట, చదువుట, అవధానములన్నియును, సర్వశాస్త్రములును, శకునశాస్త్రము, సాముద్రికము, రత్నశాస్త్రము, రథాశ్వగజారోహణాది కౌశలము, మల్లయుద్ధశాస్త్రము, పాకశాస్త్రము, వృక్షదోహదము, గ్రంథవాదము, ధాతువాదము, గనులనుదెలియుశాస్త్రము, రసజ్ఞానము, జలసంబంధమగువాదము, అగ్నిస్తంభనము, ఖడ్గస్తంభనము, జలస్తంభనము, వాక్స్తంభనము, వయస్స్తంభనము, వశ్యము, ఆకర్షణము, మోహనము, మారణము, విద్వేషణము, ఉచ్చాటనము,

కాలవంచనము, నీటిలోఁ దేలియుండుట, పాదుకాసిద్ధి, వాక్సిద్ధి, ఘుటికాసిద్ధి, ఇంద్రజాలము, అంజనము, పరదృష్టివంచనము, స్వరవంచనము, మణిమంత్రౌషధసిద్ధులు, చోరకర్మ, చిత్రక్రియ, లోహక్రియ, శిలాక్రియ, మృత్క్రియ, దారుక్రియ, వేణుక్రియ, చర్మకర్మ, వస్త్రరచన, అదృశ్యకరణి, దూతీకరణి, వేట, వాణిజ్యము, పశుపాలనము, కృషి, ఆసవకర్మ, లావకుక్కుటమేషాదియుద్ధకరణకౌశలము ఇవి యఱువదినాలుగు కళలు కళావిదులచేఁ జెప్పఁబడెను. కళావైకల్యముచే సత్యభామయందు చంద్రునకీవలెను బుధునకు ప్రకాశత కలుగదు.

శ్రేయస్సాధన కృత్యములు.

బాల్యయౌవనాదివయస్సు, లౌకికవ్యవహారములయందు నైసర్గికమైన బుద్ధి, గృహక్షేత్రాదిధనము, వక్తృత్వము, వేషము అనఁగా కులానుసారము ప్రతిగ్రహాదికర్మ, వీటికి ఉచితమైన వృత్తిని బుద్ధిమంతుఁడు స్వీకరించవలయును. ఎట్లులనిన ముసలివాఁడు యౌవనము గలవాని వృత్తి నాచరించిన నుచితము గాదు. ఇటుల బుద్ధ్యాదులయందు యోజించవలయును. అట్టివ్యాపారము వక్రములేక మాత్సర్యము గాకనుండవలయును. అహింస, సత్యము, చౌర్యము లేకుండుట, శుచిత్వము, ఇంద్రియనిగ్రహము, దానము, దమము, దయ, సహనము, ఇవి సకలమైనవారికిని ధర్మసాధనములని యాజ్ఞవల్క్యులు.

సర్వేంద్రియవిషయములందును కామమువలన నాసక్తుఁడు కాకూడదు. కానవిషయాసక్తిని మనస్సుచే మళ్లింపవలయును. క్షత్రియుని, సర్పమును, బహుశ్రుతబ్రాహ్మణుని యవమానించఁదగదు. వీరు నీరసించియున్నను యవమానించినవారిని దహించుదురు. కావున బుద్ధిమంతుఁడు వీరిని యవమానించఁగూడదు.

పూర్వమందగు తనలోపమును జెప్పి తనను దానవమానించుకోఁదగదు. ఆమరణాంతము లక్ష్మీప్రాప్తిని గోరుచుండవలయును గాని లక్ష్మీదుర్లభమని యూహింపఁదగదు. మంగళాచారములను జేయుచు నియతచిత్తుఁడై జపహోమాదులను జేయువానికి వినిపాతము లేదు. ఏయేకర్మ పరాధీనమైయుండునో దానిని విడువవలయును. ఆత్మవశమగు దానిని బ్రయత్నముచే జేయవలయును. సర్వమును బరవశము దుఃఖము. ఆత్మవశము సుఖము.

సంగ్రహముగా సుఖదుఃఖలక్షణము నిదిగా దెలియవలయును. ఏకర్మ జేసిన నంతరాత్మ సంతోషించునో దానిని జేయవలయును. అటులగాని దానిని వర్జింపవలయును. అనృతపరుఁడు, అధార్మికుఁడు, హింసారతుఁడగువాఁడును సుఖ

మునొందదు. తానుక్షీణించియుండినను ధర్మయుక్తమగు మనస్సు నధర్మమం
దుపెట్టతగదు. అధార్మికులగు పాపకర్ములదుఃఖమును జూచుచునుండునుగదా-
అధర్మమాచరించబడి యప్పుడె గోవువలెనుఫలించదు. మెల్లన తిరిగితిరిగి వచ్చి
యధర్మకర్తయొక్క మూలచ్ఛేదమును జేయును. అధర్మముజేయువానియందా
ఫలముకనపడకుండిన బుత్త్రులయందైన పౌత్త్రులయందైన మునిమనమలయందై
నయధర్మఫలమగు కష్టము నగపడునుగాని వ్యర్థముగాదు. ఒకడుచేసిన పాపఫ
లమొకడనుభవించునాయనిన బుత్త్రాదులకువచ్చిన కష్టములు తండ్రికి దుఃఖహే
తువులగుటవలనను శాస్త్రీయమగుటచేతను దీనియందవిశ్వాసము జేయదగదు.
అధర్మముచే వర్ధమానుడై శుభములనొంది శత్త్రువులనుజయించినను సమూల
ముగ నశించుననిమనువు. కావున నధర్మాచరణముగూడదు.

శుచిస్స్నాతుడై యాస్తిక్యముచే పూతాత్ముడై దేవతలనెల్లప్పుడు బూ
జింపవలయును. దేవతలబూజించునట్లు గురుజనులనారాధించవలయును. తన
వలెను మిత్త్రజనమును బరామర్శింపవలయును. నమస్కారముచే గురువులను స
దాచారకృత్యములచే సత్పురుషులను సత్కర్మచే దేవతలను సద్భావముచే మి
త్త్రులను సంభ్రమముచే బాంధవులను ప్రేమదానములచే స్త్రీలను భృత్యులను,
దాక్షిణ్యముచే నితరజనులను ఐశ్వర్యమునుగోరువాడు తనకభిముఖులనుగా జే
యవలయును. పరులవ్యాపారమందు నిందగూడదు. స్వధర్మమునుబరిపాలించు
ట దీనులయందు దయ సంపన్నుడలను వాక్మాధుర్యము మంచిమిత్త్రునకు ప్రా
ణములచేనైన నుపకారముచేయుట ఇంటికివచ్చినవానిని మన్నించి యథాశక్తి
గానిచ్చుట సహనశీలత్వము తనకైశ్వర్యమున్నప్పుడు గర్వించకుండుట పరుల
వృద్ధికినోర్చుట ఇతరులకుపీడాకరముగ మాటలాడకుండుట సుఖదుఃఖాదిద్వంద్వ
ములనుసహించుట బంధువులతో బాంధవ్యమునెరపుట సుజనులయందు సమత
సజ్జనచిత్తానుసరణముగ నడచుట నివియాపత్తును మహాత్ములవ్యాపారము గా
వున సనాతనమగు నీమార్గమందు లెస్సగా గృహస్థులు నడువవలయును. ఈ
మార్గముగా నడచిన యిహపరసౌఖ్యముల నొందుదురు.

దివాష్టభాగకృత్యమ్.

అష్టమేలోకయాత్రాచ బహిస్సంధ్యా తతఃపునరితి దక్షోక్తదినస్యాష్ట
మభాగకృత్యంచవదామః॥ లోక్యతే ఆలోక్యత ఇతి లోకః। లోకృదర్శనే। లోక
శబ్దేన శిరఃపాణ్యాద్యంగసంస్థానవిశేషయుక్తం తిర్యగ్వ్యతిరిక్తం మనుష్యాది

ప్రాణిమాత్ర ముచ్యతే । లోకైర్యాత్రా లోకయాత్రా సుహృజ్జనై రుద్యానాదివనవిహరణమిత్యయావత్॥ తదుక్తం॥ గహనాని విసర్జయన్విశుద్ధం బహిరుద్యానవనం సమభ్యుపేయాత్। విహరన్మధురంవయోనురూపైర్నచమాద్యేద్విషయోపభోగరోగాత్॥ నవంవయోహారి వపుర్వరాంగనా స్సఖాః కలావిత్కలవల్లకీస్వనః। ధనానిసర్వం విఫలంసుఖైషిణోవినావిహారోపవనానిదేహినాం॥

దినాష్టమభాగకృత్యములు.

దినముయొక్క యెనిమిదవభాగమందు లోకయాత్రనొనర్చి యటుపైని సాయంసంధ్యావందనమును వెలుపలనొనర్చుమనిన దత్తోక్త దినాష్టభాగకృత్యమును జెప్పుచున్నారము.

చూడబడేదికాగా లోకము లోకృఅనేధాతువుదర్శనార్థముకలది. లోకశబ్దముచేతను శిరస్సు హస్తము మొదలగు నవయవవిశేషములుగల తిర్యగ్వ్యతిరిక్తమగు మనుష్యాదిప్రాణిమాత్రమని బలుకబడుచున్నది. లోకులచేతను జేయబడుయాత్ర లోకయాత్ర యనగా స్నేహితులతో నుద్యానాదివనవిహరణమని నిశ్చయార్థము. అదిచెప్పబడెనది యెటులనిన- దుర్గమములగు వనములను విడచి పరిశుద్ధములగు బాహ్యోద్యానముల నొందవలెను. వయోనురూపులగువారితో మనోహరముగ విహరించుచు విషయభోగములనుంచి మదించగూడదు. నూతనమగు మనోహరమైనవయస్సు చక్కనిరూపము శ్రేష్ఠమైనస్త్రీలు కళావేత్తలగుసఖులు మనోహరమగు వీణాధ్వని సకలధనములును సుఖేచ్ఛగల దేహులకు విహరించదగు నుపవనములు లేకుండిన విఫలములు.

వృక్షాయుర్వేదః.

శ్రీమదంతులూరి నారాయణగజపతిరాజ విరచితం శాస్త్రం । వృక్షాయుర్వేదాఖ్యం వితనోతు ముదం సదా విదుషాం॥

నను మనుజానాం బాహ్యాంతరేంద్రియవతాం సుఖదుఃఖ మనుభవతాం పంచమహాభూతవికారసముదాయాత్మక శరీరిణామివ వృక్షాణా మాయుర్వేదోక్తిః కథమిత్యాశంక్య వదామః॥

హితాహితంసుఖందుఃఖమాయుస్తస్యహితాహితం । మానంచ తచ్చయత్రోక్తమాయుర్వేదస్సఉచ్యతఇతిచరకే॥ అస్యార్థః॥ హితంచాహితంచ ద్వయోస్సమాహారఇతి హితాహితం। హితమహితం సుఖందుఃఖంచేతి చతుర్విధమాయుః । వర్ధనరక్షణభేదాద్ద్వివిధమేవా శైథిల్యజనకాహారాచారభేషజాదికం

హితంహ్రాసాతిహ్రాసరూపశైథిల్యజనకమహితంచ । మానమాయుషఃపరిమాణం । చకారాదనుక్తమప్యాయుషోఽప్రమాణం । తచ్చ మానామానమప్యాయుషః। తద్యథా । ప్రమాణ మాయుషస్త్వర్థేంద్రియ మనోబుద్ధి చేష్టాదీనాం స్వేనాభిమానతస్య వికృతిలక్షణైరుపలభ్యతేఽనిమిత్తైః । ఇదమస్మాత్క్షణముహూర్తాత్ దివసాత్ త్రిపంచసప్తదశ ద్వాదశాహాత్। పక్షాన్మాసాత్సంవత్సరాద్వా స్వభావమాపత్స్యత ఇతి। తస్య స్వభావః ప్రవృత్తేరుపరమః మరణం అనిత్యతా। నిరోధ ఇత్యేకోర్థః। ఇత్యాయుషఃప్రమాణమతో విపరీతమప్రమాణ మష్టాధికారే దేహప్రకృతిలక్షణమధికృత్యచోపదిష్టమాయుషఃప్రమాణమాయుర్వేద ఇతి। తచ్చేతి। తత్ స్వరూపలక్షణాత ఆయుశ్చ ఇత్యేతత్సర్వం యతోక్తం స ఆయుర్వేద ఉచ్యతే। విద విచారణే విద లాభే విద జ్ఞానే ఇత్యేష్వర్థేషు వేదయతి విందతి వేత్తి వానేనాస్మిన్స్వేతి వేద ఇతి॥

వృక్షాదేరపి బాహ్యేంద్రియ రహితస్యాయుష్మత్త్వ మాభ్యాంతరేంద్రియవత్త్వాత్। శరీరేంద్రియాదివిభాగో మరణమితి పురుషో జీవతి మ్రియతేచ స్థూలశరీరేంద్రియాదిమత్త్వాత్ ఏవం వృక్షోపి । వృక్షాదీనాం సజీవానామస్తి చాదృష్టమస్తి సుఖదుఃఖాదికం చాయురితి బోధ్యం తదుక్తం శ్రీమహాభారతే శాంతి పర్వణి భృగుభరద్వాజసంవాదే॥ ఘనానామపి వృక్షాణా మాకాశోస్తి నసంశయః। తేషాంపుష్పఫలవ్యక్తిర్నిత్యంసముపపద్యతే। ఉష్మతో మ్లాయతే పర్ణం త్వక్ఫలంపుష్పమేవచ। మ్లాయతే శీర్యతే చాపి స్పర్శస్తేనాత్రవిద్యతే। వాయ్వగ్న్యశనినిర్ఘోషైః ఫలంపుష్పం విశీర్యతే। శ్రోత్రేణ గృహ్యతే శబ్దస్తస్మాచ్ఛృణ్వంతి పాదపాః। పుణ్యాపుణ్యైస్తథా గంధైర్ధూపైశ్చవివిధైరపి। అరోగాః పుష్పితాస్సంతి తస్మాజ్జిఘ్రంతి పాదపాః । పాదైస్సలిలపానాచ్చ వ్యాధీనాంచాపి దర్శనాత్। వ్యాధిప్రతిక్రియత్వాచ్చ విద్యతే రసనం ద్రుమే। వక్త్రేణోత్పలనాలేన యథోర్ధ్వం జలమాదదేత్। తథాపవనసంయుక్తః పాదైఃపిబతి పాదపః॥ సుఖదుఃఖయోశ్చ గ్రహణాచ్ఛిన్నస్యచ విరోహణాత్॥ జీవంపశ్యామివృక్షాణా మచైతన్యం నవిద్యతే। తేనతజ్జలమాదత్తం జరయత్యగ్నిమారుతౌ। ఆహారపరిణామాచ్చ స్నేహోవృద్ధిశ్చజాయత ఇతి॥

శాస్త్రాణితావదవలోక్య మయామునీనా మర్థస్సఏవ కథితః పరమార్థయుక్త్యా । ఏవం విలోక్య నిఖిలంచ విచారయంత స్సంతస్స్వభావసరలా ముదమాప్నువంతు॥

వృక్షాయుర్వేదము.

శ్రీదంతులూరినారాయణగజపతిరాజవిరచితమగు వృక్షాయుర్వేదమనే పేరుగలిగిన యీశాస్త్రము విద్వాంసులకెల్లప్పుడును సంతోషమొనర్చుగాక.

ఓయీ బాహ్యాంతరేంద్రియములు గలిగి సుఖదుఃఖము లనుభవించుచుండిన నైదుమహాభూతమయములగు శరీరములుగలిగిన మనుష్యులకువలెను వృక్షములకు నాయుర్వేదమును జెప్పుటెట్లని శంకించుకొని జెప్పెము.

హితము నహితమును సుఖము దుఃఖమును నాలుగువిధములైయాయువుండును. వర్ధన రక్షణభేదమై రెండుప్రకారములియ్యవే. శరీరదార్ఢ్యముపొందించు నాహారాచారౌషధములు హితము. శరీరాపాటమునొందించి శిథిలమొందించుట స్వరూపముగాగలది యహితము ఆయుఃపరిమాణము మానమవియచట జెప్పబడినదో ఆగ్రంథమాయుర్వేదమనబడును. వృక్షములు అభ్యంతరేంద్రియములు గలవాటవలన బాహ్యేంద్రియములులేనివైన నాయుర్దాయము గలిగియుండు శరీరమింద్రియములుగలిగియుండుటే జీవించడము. అవి విడచుటమరణము. స్థూలశరీరేంద్రియములు గలిగియుండుటవలన మనుష్యుడు జీవించుచున్నాడను వ్యవహారము- ఈలాగుననే వృక్షమునకును.

జీవించియుండిన వృక్షాదులకదృష్టము సుఖదుఃఖాదిక మాయువును గలదని దెలియదగును. అటుల శ్రీమహాభారతమందు జెప్పబడెను.

కఠినమగు వృక్షములకు నాకాశగుణముకలదు. వాటికిపుష్పఫలములయొక్క ప్రాదుర్భావమెల్లప్పుడున్ను గలుగుచున్నది. వెట్టనుంచియాకు, చర్మము, ఫలము, పుష్పము, వాడుట- పర్ణములు రాలుట చర్మశిథిల మగుటచేతతనున్న వృక్షములందు స్పర్శ కలదు. వాయువుయొక్క అగ్నియొక్క పిడుగుచేతను ఫలపుష్పములు శిథిలమగుచున్నవిగానశబ్దముగ్రహించబడివృక్షములువినుచున్నవి.

వృక్షమును తీగెచుట్టుకొని యంతటను ప్రాకుచుండుటచేతను వృక్షములు చూచుచున్నవి. సుగంధదుర్గంధములచేత ననేక ప్రకారములగు ధూపములచేతనున్ను రోగరహితములై పుష్పించుచున్నవి. గాన వృక్షములాఘ్రాణించుచున్నవి. వేళ్లచేతనుదకమును గ్రహించడమువలన రోగములుగలవై చూడబడుటవలన నారోగములు ఔషధాదికముచేత మళ్లించుటవలన వృక్షమందు రసనేంద్రియముకలదు. వంకరగు కలువకాడచేతను జలమునుమీదికిపీల్చునటుల వాయుసంయుక్తమై వృక్షము వేళ్లచేతను జలమును బీల్చును.

సుఖదుఃఖములను గ్రహించుటవలన ఛిన్నమైనవి తిరుగనంకురించుటవలనను వృక్షములకు చైతన్యముకలదు. అవృక్షముచేతను స్వీకరించబడిన యాజలమును నగ్నిమారుతములు జీర్ణింపజేయుటనుంచి యాహార పరిణామమున్ను గలదు. స్నేహాము వృద్ధిని గలుగుచున్నవి.

నాచేతను మునీశ్వరులచే జెప్పబడిన శాస్త్రములనుజూచి యాశాస్త్రార్థమునిర్యేవే వాస్తవోక్తిచేతను జెప్పబడినది. ఇటులసకలమును జూచి విమర్శించినటువంటి యోగ్యస్వభావముగల సత్పురుషులానందించుదురుగాక.

వృక్షారోపణమహిమా.

ఉలవకషాయము, మోదుగ, మర్రి, తక్కిలి చెట్లచెక్క కషాయము ఉప్పునీళ్లనుబోసిన వెంటనే పుష్పఫలములు రాలిపోవును. నానావిధమైన రంగుల చేకూర్చబడిన దుంపగల కలువమొక్కకాడ తంతువచేతను ఘటనజేసి నేయి, తేనెయయునుపూసి విత్తనముపాతిన ఆయారంగులుగలపుష్పములను పుష్పించును. గేదెపేడయును మూత్రమునుగలిపి కలువగింజలు తడిపి యేడుదినములు యెండించి పాతిన గన్నేరుచెట్టు అగును. గుమ్మడు వంకాయ పొట్లవిత్తనములు వసలోనానబెట్టి పాతి వసోదకముచేతడిపిన సర్వకాలమును గింజలు లేని గొప్పకాయలను గాచును.

వృంతాకబీజము నేయి తేనెయచేతను దడిపియుండించి గోమయముచే బూయబడిన గుమ్మడికాయను దొలిచి యందునవేసి యాగుమ్మడిపండు పండినతరువాత నాబీజములనుదీసి పాతినను విశేషముగఫలించును. మందారచెట్టు దొలిచి గుమ్మడిలతను దానినుండిదీసి మృత్తికను గోమయమును అచ్ఛాదించి యుదకమునుచెట్టుకుబోయుచుండిన మొల్లపుష్పమునుకాచును. పందిరక్తము కొవ్వుచేతను తడిపి ఊడుగుగింజలతైలముచే భావనజేసిన యాముదపు గింజ పాతిన కాకరకాయ కాసును. గాడైన గుజ్జువులద్దెలయందుంచి కాల్చబడిన ఇర్డీచేతను మొదటియుందద్దముగా గుచ్చబడిన యనటి యేనుగతుండమువంటి గొప్పఫలములనుఫలించును. పందిరక్తముచేతను లేక నెదడుచేతను ఊడుగతైలముచేతనైన తడిపినయనటి యుత్తమమగు దాడిమపండ్లనుబండును.

మనుష్యమాంసము నెదడు రక్తము యేనుగుదంతముల పొడుముతో కలిపినయుదకముతో తడపిన యనటి మామిడిపండ్లనుబండును. ఊడుగకషాయముతో తత్కాలమందైన మనుష్యమాంసముకవంటు పాలతోకలిపి తెలగపిండితోమిశ్రితముచేసి తియ్యమామిడిమొదటవేసిన ద్రాక్షలతవలె సర్వదా ఫలించును. ఇదినిశ్చయము. సమస్తమైనవారికి నాశ్చర్యమును జేసును. చెవులపిల్లి తాబేలు రక్తములలో ననేకపర్యాయములు తడపబడిన మామిడిటెంక పాతి పాలు బోసిన సర్వకాలము కాచును.

విడంగము, యష్టిమధుకము, పాలు, బెల్లము వీటిచేతను ప్రయ్యబడిన తాటిచెట్టు స్వభావముచే చేదైన మధురఫలములను ఫలించును.

తరుచికిత్సా.

నరాణామివవృక్షాణాం వాతపిత్తకఫాగదాః। సంభవంతినిరూప్యాథ కుర్యాత్తద్దోషనాశనం॥ కీటజగ్ధాగ్నిసంప్లుష్టే వాతభగ్నేఽశనిక్షతే। వృక్షచ్ఛేదో

ఁకారాదిపీడితేచ పృథక్క్రియాః । కృశోదీర్ఘో లఘూముండో నిద్రాహీనో౽ల్పవేదనః। సన్నత్తేఫలపుష్పాణి వాతప్రకృతికస్తరుః॥ ఆతపాసహనః పాండుశ్శాఖాహీనో౽ముహుర్వ్యధి। అకాలఫలపాకీస్యాచ్ఛక్తిపిత్తాత్మకస్తరుః। స్నిగ్ధశాఖాదలశ్శాఖీ సస్యక్పుష్పఫలోజ్జ్వలః॥ లతాపలితగాత్రస్తు కఫవాన్పరిమండలః॥ కటుతిక్తకషాయరసైః పవనః పిత్తం కటూష్ణలవణామ్లైః । స్నిగ్ధమధురామ్ల లవణైశ్శ్లేష్మా కాయాతితరోః॥ స్నిగ్ధైః పిశితరసైః ప్రయాతివాతస్సంస్నిగ్ధైర్మధురహిమైస్తిక్తైశ్చపిత్తం। కట్వమ్లైరహితజలైః కషాయరూక్షైశ్శ్లేష్మాపి క్రిమివిహితైః ప్రయాతినాశం। శాఖ్యం గ్రంథిఘుటికావాతాద్వృక్షస్యజాయతే నిత్యం। గోవిట్శ్లోథ్రవచాకుణపజలైస్సజయో౽పిభవేదేవం॥ దోషైర్యస్యపి ప్రవాళకుసుమమ్లానిర్విరూపంవపుర్మ్లాతే తస్య తరోర్భవంతి కృమయో యత్నాచ్చ తానుద్ధరేత్। గోమూత్రాజ్యవిడంగసర్షపయుతైర్హిత్వాత్ప్రలేపైస్తతస్సిక్తాక్షీరజలైరుపేతిసహసా ధూపైశ్చ ధూపాయితః॥ కరంజారగ్వధారిష్టసప్తపర్ణత్వచా కృతః। ఉపచారః క్రిమిహరః మూత్రమిస్తవిడంగవాన్॥ కుణపజలఘనో నిషిక్తమూలస్సరసిజకందవిలిప్తసర్వగాత్రః। తరురనుదినమేవ బిభర్తిభూయోమరకతకాంతినిభానిపల్లవాని॥ ప్లక్షోదుంబరత్వగ్ఘృత మధుమధూచ్ఛిష్ట దుగ్ధైర్విలిప్తస్తంభైయుత్తంభ్యరుజ్జా పరికలితవపుః పూరితప్లక్షవృద్ధ్యై। సిక్తః క్షీరేణభూయోజలభరితతలశ్చండవాతాదిభగ్నస్స్వస్థో౽భూత్వంఘ్రిపాయీకుసుమఫలభరంవ్యాతనోతిప్రకామం॥ వృక్షస్యాశనిదగ్ధస్య జీవనం శృణుభేషజం। ఘనోశీరమధూకైశ్చ ముద్గామాషాయవాస్తిలాః॥ పిష్ట్వాక్షీరాంబుసంసిక్తైస్సేచయేత్తమభీక్ష్ణశః। సంసేకాత్స్యాయతశ్శీఘ్రం ప్రకృతిస్థో భవేత్తరుః॥ జనయిత్వాఫలకుసుమేయః ప్రనరుపయాతి వృద్ధతాం శాఖీ। సక్షీరః కుణపజలైర్వ్యాయస్సిక్తః ఫలత్యేవ॥ అసేకతో౽త్యంతనిషేకతశ్చ శాఖావిశోష్యం ఫలినో౽సిరూపః। సప్తాహమాత్రం ఘృతమేవసర్పివిడంగదుగ్ధేన నిషేచనీయః॥ ఉన్నిద్రతా మత్స్యసుగంధితా చ ప్రవాళహానిస్సపిపీలికత్వం। త్వగ్భ్రంశతా వారికృతా దజీర్ణాత్తరోర్భవేత్తత్ర చికిత్సనీయం॥ తన్మూలదేశే పరశుప్రహారైర్విసావితం దోషరసంనిహత్య॥ క్షౌద్రాజ్యజంతుఘ్నతిలైః ప్రసిక్తం మృత్పూరితం దుగ్ధజలైర్నిషించేత్॥ శరభరాశిలగోక్షీరవారిసేకాత్తథాతరోః। శోషశ్శామ్యతివృక్షస్య లేపాద్ధూపోపచారతః॥ ప్రియంగువత్సతరాభీరీ వేతసార్జునవల్కలైః। క్షీరసిద్ధైర్విలిప్తానాం

సాన్ద్రశ్యామ్యతిశాఖినాం॥ సురభిసుమనోలబ్ధామోదాం నిధాయచమృత్తికాం ధవఖదిరయోః క్వాథాంభోభిస్సుగంధనిరీక్షణాత్। మలయజరజోలేపాద్ధూపాద్ఘృతస్యచభూరుహాం వ్రజతికుసుమసిర్గంధా నామతీవసుగంధతాం॥

తరుచికిత్స.

మనుష్యులకువలెను వృక్షములకు వాతకఫపైత్యరోగములుపుట్టుచున్నవి. అవి నిదానమునుజేసి నివారణనుజేయవలయును. పురుగుచేతతినబడినను అగ్నిచేకాల్చబడినను వాతముచేవిరిగినను పిడుగుచేతకొట్టబడినను గొడ్డలిచేతను ఛేదించబడినవాటికిన్ని వేరువేరుగ చికిత్సలను జేయవలయును.

వాతమువలన రోగనిదానమును జెప్పెదము. కృశించియుండుట, పొడవుగ మొదిగిపోవుట, స్థూలముగ మాను బలచుట, కఠినముగనుండుట, నిద్రలేకుండుట, స్వల్పాయాసమునగా ఎండకొంచమునకె తగిలినా వాడును. జలముతగిలితే ఊటగలుగుటయునుగలవృక్షము వాతప్రకృతికలది ఫలపుష్పములను కలిగియుండదు. పైత్యప్రకృతిగలవృక్షము ఎండకు సహించకుండును. తెల్లబడును. మాటిమాటికి కొమ్మలు పుల్లవిరిగిపోవును. అకాలమందు ఫలములుపండును. శ్లేష్మప్రకృతిగల వృక్షము దట్టమైన కొమ్మలాకులుగలదియై యుండును. ఫలపుష్పసమృద్ధిగలదై యుండును. లతలచేతను పెనచికొనును. చుట్టును సాంద్రముగలిగియుండును.

ఈపైన చికిత్సలనుబల్కెదను. వట్టి చేదు కషాయరసములను బోసిన చెట్టుకువాతముపుట్టదు. వట్టియు, నుప్పును, పులుసును, వెచ్చనయును బోసిన పైత్యమునశించును. సాంద్రముగా మధురమును పులుసును ఉప్పును యీరసములనుబోసిన శ్లేష్మమణగును.

సాంద్రమైనమాంసరసములచేతను వాతము మధురశీతజలముచేతను పైత్యము వట్టియును పులుసును వెచ్చనయునుబోసిన శ్లేష్మము నశించగలదు. కఠినపుగు కణుపులు వాతముచే వృక్షమునకు బుట్టును. ఆరోగము ఆవుపేడయు, లొద్దుగచెక్క, వస, కుణపజలములచేతనుబోవును. ఏవృక్షమునకు వాతపైత్యశ్లేష్మదోషములు లేకపోయినను పుష్పపల్లవములు వాడుటయు రూపహీనతయును గలుగునో దానిమూలమందు పురుగులుండును. వాటిని ప్రయత్నముచేతను దీసివేసి గోమూత్రము, నేయి, విడంగములు, ఆవాలు, నువ్వుపిండియునుగలిపి పూయవలెను- పురుగులుపోయినతరువాతను పాలు నీళ్లచేతను తడిపి ధూపద్రవ్యములచేధూపమును వేయబడినవై శీఘ్రముగ చెట్టువృద్ధిగనుండును.

కాకు, కేల, తెల్లఉల్లి, పిడాకనటాదిప్పలు, గోమూత్రము, తుంగదుంపలు, వాయువిడంగములున్ను మొదటవేసిన క్రిమిహరించును. కుణపజలము, పాలు వీటిని మొదటబోసి తామరదుంపనమును మొదలుమొదలుకొని వృక్షమునకు లేపనముజేసిన యగ్నిహానియగు వృక్షము మరుగ పచ్చలవంటి పల్లవములు కలదగును.

జువ్వి, జిల్లేడు, మేక పెంటికక్క, నేయి, తేనె, మద్యము, పాలు, వీటిచేతను చెట్టుకు లేపనముచేసి స్తంభములచేతను మొత్తి ఉన్నగా నిలుపబడిన మొదలుకలదిగజేసి జువ్విచెట్టుయొక్క మట్టిచేతను మునటకూరి పాలుబోసి తిరిగి నీటిచేతడిపిన ప్రచండవాతముచే పడినచెట్టు స్వస్థమైనదై కాపుఫలించును.

పిడుగుచే కాలినచెట్టును జీవింపజేసెడి యోగమును జెప్పుచున్నారు. ముత్తుంగముస్తలు, వట్టివేళ్లు, ఇప్పపళ్లు, [illegible], [illegible], [illegible], [illegible] వి పిండిజేసి పాలతోగాని నీళ్లతోగాని కలిపి చెట్లను మొదల్లప్పుడును తడుపవలసినది. అందువలనవృష్టి [illegible] నేర్పడవలెనునుచును. ఫలములను కాయలను కొన్నిరోజులవఱకు కాచి ఆచెట్టు వృద్ధిపొందునట్లు [illegible] కుణపజలము పాలును కలిపి తడిపిన తిరుగ [illegible] ఫలించును. నీళ్లు విశేషముగపోయడమువల్లనైన తడపకుండుటవల్లనైన వృక్షముయొక్క కొమ్మలు [illegible] యుండడము పళ్లు రాలిపోవడమును జూచి [illegible] నేయి, పాలు, [illegible]గములును కలిపి తడపవచ్చును. [illegible] వంటివాసన [illegible] వృక్షమునకు [illegible] చికిత్సను చేయుదగును. ఉదకాజీర్ణముగలిగిన వృక్షముయొక్క మూలమందు గొడ్డలిచేతను నాల్గుగొట్టి దోషరసమును స్రవింపజేసి తేనెయ, నేయి, విడంగము, తిలలును గలిపి తడపి మృత్తికచేపూరణజేసి పాలును నీళ్లనుబోయవలెను. పంచదార తిలలు ఆవుపాలు నీళ్లను పోయడముచేతను లేపనమువలన ధూపమునుం చిన్నిశోషము శమించుచున్నది. ప్రేంఖనపుచెట్టు, తక్కలిచెట్టు, వస, ద్రాక్షచెట్టు, మద్దిచెట్టు వీటికాకు పాలతోగలిపి లేపనముసచ్చిన వృక్షములస్రావమున శమించుచున్నది. పుష్పములకు పరిమళము పోయినపుడు పరిమళయుక్తమైన పుష్పములతో మృత్తికనుకలిపియుంచి ధవము, కాచును కషాయమునుబెట్టి దానితో సుగంధద్రవ్యమునుగూడవేసి యదిచెట్టు మొదటబోసి చందనలేపనమునుజేసి నేయి ధూపమువేసినపుష్పములకు సుగంధత్వముగలుగును.

సస్యనిష్పత్తిజ్ఞానమ్.

ఫలకుసుమపత్రవృద్ధిం వనస్పతీనాం విలోక్య విజ్ఞేయం। సులభత్వం ద్రవ్యాణాం నిష్పత్తిశ్చాపి సస్యానాం॥ న్యగ్రోధేనతు యవకా స్తిందుకవృద్ధ్యాచ షష్టికాభవతి। గోధూమశ్చ మధూకైర్యవవృద్ధి స్సప్తపర్ణేన॥ కరిణశ్చ హస్తికర్ణైర్నిర్దేశ్యావాజినోశ్వకర్ణేన। అశ్వత్థేనత్వేతా నిష్పత్తి స్సర్వసస్యానాం। జంబూభిస్తిలమాషాశ్శిరీషవృద్ధ్యాచ ముద్గనిష్పత్తిః। గావశ్చపాటలాభిఃకదళీభిరజావికంభవతి। ఆమ్రైః క్షేమం భల్లాతకైర్భయం పీలుభిస్తథారోగ్యం। ఖదిరశమీభ్యాందుర్భిక్షమర్జునేన శోభనావృష్టిః। పిచుమందనాగకుసుమైస్సుభిక్షమప్యమారుతఃకపిత్థేన। నిచులేనావృష్టిర్వ్యాధిభయం భవతికుటజేన॥ రంభారామే ప్రథమఫలితే ప్రాక్భద్రంచ వహ్నౌ పుష్పంచేచ్ఛస్త్రవృద్ధిః కీనాశదిశిచేత్స్యాత్సుహృద్బంధునాశః। నైఋత్యాంపుత్రలాభో వరుణదిశి విపన్మారుతే నేత్రరోగః కౌబేర్యాం సర్వసంపద్భవతి హరదిశి శ్రీస్తదారామవృద్ధిః॥

ఫలకుసుమనిష్పత్తిచేతను సస్యవృద్ధిని జెప్పుట.

మఱ్ఱిఫలించడముచేతను యవలు, తుమ్మికచెట్టు ఫలించుటచే షష్టికములు, ఇప్పచెట్టు ఫలించుటచే గోధూమములు, ఏడాకులనటచే యవలు, కరిణములు హస్తికర్ణములచే, వాజులనేవి వృద్ధిఫలించుటచేతను, రావి కాచుటచే సకల సస్యవృద్ధి. నేరేడుచేతను మెరకమినుములు, శిరిశవుచెట్టుచేతను పెసలు, పాటలముచే గోవృద్ధి, అనటచే మేకలయొక్క గొఱ్ఱెలయొక్కవృద్ధి, మామిడిచెట్ల కాపువలన ప్రజాక్షేమము, నల్లజీడికాపుచేభయము, పీలుఅనేవృక్షము ఫలించిన యారోగ్యము, చండ్ర, జమ్మి వీటిచే దుర్భిక్షము, తెల్లమద్దిచే శోభనమగు వృష్టి, బివ్వి నాగవృక్షములచే సుభిక్షము, వెలగవల్ల గాలిలేకుండుటను, ప్రబ్బచే అనావృష్టి, అంకుడునుంచిరోగభయము.

అనటితోటలో మొదట ప్రాగ్దిశని గలవేసిన మంగళము. ఆగ్నేయదిశను శస్త్రవృద్ధి. దక్షిణదిక్కున బంధుసుహృన్నాశనము. నైఋతిదిశను పుత్రలాభము. పశ్చిమదిశను విపత్తి, వాయువదిక్కున నేత్రరోగము. ఉత్తరమున సంపత్తి, ఈశాన్యదిశను సంపదయు, నాతోటయొక్కవృద్ధిన్ని జెప్పవలెను.

శయనాదివిధిః.

సర్వర్తుషుదివాస్వాపో ప్రతిషిద్ధోన్యత్రగ్రీష్మాత్। మేదస్వేదకఫరసరక్తక్షీణానామజీర్ణినాంచ ముహూర్తం దివాస్వపన మప్రతిషిద్ధం రాత్రావపి

జాగరితవతాం జాగరితకాలాదర్ధమిష్యతే దివాస్వప్నః। వికృతిర్హి దివాస్వాప్నో నామ। తత్రస్వపతామధర్మః సర్వధర్మప్రకోపశ్చ। తత్ప్రకోపాశ్చ కాసశ్వాసప్రతిశ్యాయశిరోగౌరవాంగమర్దారోచక జ్వరాగ్నిదౌర్బల్యాని భవంతి। రాత్రావపి జాగరితవతాం వాతపిత్తనిమిత్తాస్తఏవోపద్రవా భవంతిచాత్ర॥ తస్మాన్నజాగృయాద్రాత్రౌ దివాస్వప్నంచవర్జయేత్। జ్ఞాత్వా దోషకరావేతౌ బుధస్స్వప్నంమితంచరేదితిసుశ్రుతః॥ ఉపాస్య పశ్చిమాం సంధ్యాం హుత్వాగ్నీంస్తానుపాస్యచ। భృత్యైఃపరివృతో భుక్త్వా నాతితృప్తోథసంవిశేదితి యాజ్ఞవల్క్యః॥ పునఃపాకముపాదాయ సాయమప్యవనీపతే। వైశ్వదేవనిమిత్తంవైపత్న్యాసార్ధంబలింహరేత్। తత్రాపిశ్వపచాదిభ్యస్తథైవాన్నంబలింహరేత్॥ అతిథించాగతంతత్ర స్వశక్త్యాపూజయేద్బుధః। కృతపాదాదిశౌచస్తు భుక్త్వా సాయంతతోగృహీ। గచ్ఛేదస్ఫుటితాం శయ్యామపి దారుమయీం నృప। నావిశాలాంనవై భగ్నాం నాసమాంమలినాంనచ। నచజంతుమయీం శయ్యాం త్వధితిష్ఠేదనాస్తృతామితి విష్ణుపురాణే॥ నావిశాలామితి। అవిశాలాంసంకుచితాంపరలుంఠితుమనుపయోగినీత్వాత్। భగ్నాంశిథిలాంబాధోహేతుపతనభూమావితి। అసమాంవిషమామధితిష్ఠన్ప్రాణేద్వేదనామితి। మలినామశుభ్రాంధివసతోయుక్ప వతేతి। జంతుమయీం మత్కుణవతీం నిద్రాద్రావయిత్రీస్యాదితి అనాస్తృతాం కశిపూద్యాస్తరణశీలామంగసౌష్ఠవభంగినాభవతీత్యేతాదృశశయ్యాంనాధితిష్ఠేదిత్యుక్తం॥ ప్రదోషపశ్చిమాయామౌ వేదాభ్యాసేనతౌనయేత్। యామద్వయంశయానశ్చ బ్రహ్మభూయాయకల్పతేత్యతిదక్షః। రాత్రిసూక్తంజపన్స్మృత్వా సర్వాంశ్చ సుఖశాయినః। నమస్కృత్యావ్యయంవిష్ణుంసమాధిస్థస్స్వపేన్నిశి॥ అగస్త్యోమాధవశ్చైవ ముచికుందో మహామునిః। కపిలో మునిరాస్తీకః పంచైతే సుఖశాయినఇతిగోభిలః॥

శయనాదివిధి.

సర్వఋతువులయందును పగలు నిద్రించతగదు. గ్రీష్మర్తువునమాత్రము రెండుగడియలు నిద్రింపవచ్చును. మేద స్వేద కఫ రస రక్త క్షీణులకున్ను అజీర్ణరోగులకున్ను ముహూర్తమాత్రము పగలు నిద్రింపవచ్చును. రాత్రియందు నిద్రలేకుండిన నాకాలములో సగము పగలునిద్రింపవచ్చును. దివాస్వాపము వలన వికృతియగు ననగా అధర్మము. సర్వధర్మములకుహాని. కాసశ్వాసశిరోరోగాంగమర్దారోచకజ్వరాగ్నిదౌర్బల్యములుబుట్టును. రాత్రియందు మిక్కిలి మేలుకొనినవారికిని వాతపిత్తరోగములు బుట్టును- గావున రాత్రియందు జాగరణము

దివాస్వాపమును వర్జింపవలయును- ఇట్లు దెలసి బుద్ధిమంతులుడుచితముగ నిద్రింపవలయునని సుశ్రుతము.

సాయంసంధ్యావందనము నగ్నిహోత్రమును జేసి భృత్యులతో గూడ మితముగ భుజించి శయనించవలయునని యాజ్ఞవల్క్య వచనము. రాత్రిపచింపినయన్నముచే సాయంవైశ్వదేవబలిహరణ శ్వపచాది బలిహరణప్రముఖములను పత్నితోగూడ జేసి యతిథిపూజగావించి శేషముభుజించి పాదప్రక్షాళనము జేసి గృహస్థుడు గట్టిది దారుమయము విశాలమగునది భగ్నముగాకుండునది విశేషముగ మలినముగాకుండునది నల్లులుమొదలగుజంతువులులేనిది ఆస్తృతమగునదియగు శయ్యయందు బరుండవలయునని విష్ణుపురాణము.

శయ్యవిశాలముగాకుండిన పరిగిలుటకు నుపయోగించదు- భగ్నమైన నారోహణముచేయరాదు. విషమమైనశ్రమకలుగును. మలినమైనరోగముగును. నల్లులుమొదలగుజంతువులుండిన నిద్రలేకుండును- ఆస్తరణ లేకుండిన శరీరమువత్తును- గానమంచిశయ్యయందు శయనించవలయును. రాత్రిమొదటిజామును కొనజామును వేదాభ్యాసముచే వెళ్లించి మధ్యయామములు రెండింటిని నిద్రించిన ముక్తికర్హుడగునని దక్షుడు-

రాత్రిసూక్తమునుజపించి సుఖశాయులగు అగస్త్య, మాధవ, ముచికుంద, కపిల, ఆస్తీకులను స్మరించి యవ్యయుడగు విష్ణువును నమస్కరించి బుద్ధినంతర్యామితో గలిపి నిద్రింపవలయునని గోభిలుడు-

స్త్రోపగమః.

శతాత్రిపస్తంబః॥ సదానిశాయాం దారాన్ప్రత్యేలంకుర్వీత॥ విష్ణుపురాణే॥ స్నాతస్స్రగ్గంధధృక్ప్రీతో నాధ్మాతః క్షుధితోపివా। సకామాంసానురాగశ్చ వ్యవాయంపురుషోవ్రజేత్। లఘ్వాహారాం స్త్రియం కుర్యాదేవం సంజనయేత్సుతం। చతుర్దశ్యష్టమీచైవ అమావాస్యాథపూర్ణిమా। పర్వాణ్యేతానిరాజేంద్ర రవిసంక్రాంతిరేవచ॥ బృహస్పతిః॥ ఋతుకాలాభిగమనం కుర్యాత్పర్వాణివర్జయేత్। స్త్రియాశ్శుక్రోధికేస్త్రీస్యాత్పుమాన్పుంసోధికే భవేత్। తస్మాచ్ఛుక్లవివృద్ధ్యర్థం వృష్యంస్నిగ్ధంచభక్షయేత్। తాసామాద్యాశ్చతస్రస్తు నిందితైకాదశీచయా। త్రయోదశీచశేషాస్తు ప్రశస్తాదశరాత్రయః।చతుర్భిరితరైస్సార్ధమహోభిస్సద్భిర్గర్హితైరితిచమనుః। నకేవలంరజోదర్శనాదారభ్య చతస్రుషు రాత్రిషు స్త్రీగమనే సద్విగర్హితమాత్రం। కింతు। రజస్వలాంప్రాప్తవతో న

రస్యానియతాత్మనః। దృష్ట్యాయుస్తేజసాం హానిరధర్మశ్చ తతో భవేదితి సుత్రోక్త్యా దృష్ట్యాదిహానిరూపదృష్టఫలమపిదృశ్యతే॥

హంతవిజ్ఞానమునినా స్వదారసురతంఋతౌ। నబ్రహ్మచర్యస్ఖలనదోష శ్శ్రాద్ధేపివిద్యతే। ఇతీరితంమితాక్షర్యాం పశ్యేచాశితసంజ్ఞికే। దృష్ట్వా నిబంధనమిదం విజ్ఞానమునినాకృతం। పాయసంప్రాశికాలజ్ఞాస్స్వపత్నీశేషంయదేచ్ఛయా। భుంజానాభార్యయాసార్థం స్మృతా రతిముపాగతః। కారయిష్యంత్యవిద్వాంసో కామభూతాభవంచితాః। జైవేశ్వరాత్ర గతోయ శ్లోకస్త్రం వచ్మి సాదరాత్। వ్యనిశంబ్రహ్మచారీస్యాచ్ఛ్రాద్ధకృచ్ఛ్రాద్ధహృత్తస్సహ। యాజ్ఞవల్క్య ఇతిప్రాహ శ్రాద్ధేనిందితమైథునం। మూలానుసారిణీవ్యాఖ్యాభవేన్నానువిరోధినీ। మన్వాదిస్మృతికర్తౄణాం స్వసంప్రదాయసవిద్యతే। పృథ్వీచంద్రోదయకృతా మాధవేనాపి తైర్వచః। దేవానందేనకుల్లూకభట్టాద్యైశ్చ వినిందితం। నిబంధనంతునగ్రాహ్యం విజ్ఞానమునినాకృతం। శ్రాద్ధకృచ్ఛ్రాద్ధభోక్తారస్తాంనిశాం స్వస్త్రియాసహ। రమేయుర్నేతియత్ప్రోక్తం మునిభిస్స్మృతివేదిభిః। అనృతాయాంమృతాక్షేయ మిత్యాహకమలాకరః। సోయం వ్యవస్థాం కృతవానృతౌ శ్రాద్ధసంభవే సతి। ఏకాదశ్యాంచశ్రాద్ధేవా కార్యం స్వస్త్రీనిషేవణం। పదమేతద్విరుద్ధ్యుక్తం కాశీనాథేన సూరిణా। కమలాకరభట్టస్య వ్యవస్థానోచితాకృతా। వ్యవస్థోజ్జీవకంమూలంమృగ్యమేతద్విచక్షణైః। సమయస్త్వేవసాధూనామస్మిన్నర్థేనవిద్యతే। సోపి వేదవదిత్యాహ మునయస్త్వదర్శనః। నిమంత్రితస్తుయశ్శ్రాద్ధే మైథునం సేవతేద్విజః। శ్రాద్ధందత్వాచ భుక్త్వాచ యుక్తస్స్యాన్మహతైనసా। ఋతుకాలే నియుక్తోవా నైవగచ్ఛేత్ స్త్రియంక్వచిత్। తత్రగచ్ఛన్నవాప్నోతి హ్యనిష్టాని ఫలానితు। శ్రాద్ధంకరిష్యన్కృత్వావా భుక్త్వావాపినిమంత్రితః। ఉపోష్యచతథా భుక్త్వా నోపగచ్ఛేదృతావపి। భోక్ష్యన్కరిష్యన్ శ్వశ్శ్రాద్ధం పూర్వరాత్రౌ ప్రయత్నతః। వ్యవాయంభోజనంచాపి ఋతావపివిసర్జయేత్। శంఖేనవృద్ధమనునాచాశ్వలాయనమహాసినా। ప్రోక్తాన్యేతాని దృష్ట్వాత్ర సంశయస్త్యజ్యతాం బుధైః। నియతంబ్రహ్మచర్యంస్యాచ్ఛ్రాద్ధేనైరతిజల్పితం। ఋతుస్నాతాంతుయోభార్యాం సన్నిధౌనోపగచ్ఛతి। ఘోరాయాంభ్రూణహత్యాయాం యుజ్యతే నాత్రసంశయః। ఏషదోషస్తు ద్వేషేణ యదికామీ నసంవ్రజేత్। వైరాగ్యేణవ్రతార్థేన ఋతుత్యాగీనదోషభాక్। శ్రీధరార్యాదిశిష్టానామిష్టమేతన్మతంకృతం॥ శ్రీదంతులూరినారాయణగజపతిరాజవర్యరచితమిదం। సంతోనుగృహ్యమోదంతాం కరుణావరుణాలయాస్స్వాంతే॥

ఋతుకాలాభిగామీత్యత్ర కేచిదేవ మాచక్షతే । అజాతపుత్రస్యైష నియమః। నతుజాతపుత్రస్యేతి। ఉపపాదయంతిచకూర్మపురాణే॥ ఋతుకాలాభిగామీస్యాద్యావత్పుత్రో నజాయత ఇతి॥ ఋణాపకరణార్థంహి పుత్రోత్పాదనం తదర్థమేవ దారోపగమః। అపత్యార్థం స్త్రియస్సృష్టాః స్త్రీక్షేత్రంబీజినో నరాః। క్షేత్రం బీజవతేదేయం నాబీజీ క్షేత్రమర్హతీతిమనుః॥ జాయమానో వై బ్రాహ్మణస్త్రిభిరృణవాన్ జాయతే బ్రహ్మచర్యేణర్షిభ్యో యజ్ఞేన దేవేభ్యః ప్రజయాపితృభ్య ఏషవా అనృణో యఃపుత్రీ యజ్వా బ్రహ్మచారీవాసీతి శ్రుతేః॥ ఋణమస్మిన్సన్నయత్యమృతత్వంచగచ్ఛతి। పితాపుత్రస్యజాతస్య పశ్యేచ్చేజ్జీవతో ముఖమితి॥ మంత్రవర్ణోపి: పితౄణామనృణశ్చైవ సతస్మాత్సర్వమర్హతి। తస్మిన్నృణంసన్నయతి యేనచానంత్యమశ్నుతే॥ సఏవధర్మజఃపుత్రః కామజానితరాన్విదురితి మనుః॥

బహుపుత్రత్వముపశ్రూయతే॥ ఇమాంత్వమింద్రమీఢ్వస్సుపుత్రాగ్ం సుభగాంకృణు దశాస్యాంపుత్రానాధేహి పతిమేకాదశంకృధీతి॥ నను జ్యేష్ఠేనైవానృణ్యసిద్ధేః నిరర్థకం పుత్రాంతరోత్పాదనం తన్న సర్వేషాంపుత్రాణామానృణ్యహేతుత్వాత్। నహిపుత్రజననమాత్రేణపితురానృణ్యం। కింతర్హి సమ్యగనుశిష్టేన పుత్రేణ శాస్త్రీయేషు ధర్మేష్వనుష్ఠితేషు పశ్చాదానృణ్యం సంపద్యతే॥ వాజసనేయబ్రాహ్మణే పుత్రానుశాసనవిధిరామ్నాతః॥ తస్మాత్పుత్రమనుశిష్టం లోకహితమాహుస్తస్మాదేనమనుశాసతి సయద్యనేనకించిదక్ష్ణయాకృతం భవతి తస్మాదేనగ్ం సర్వస్మాత్పుత్రోముంచతి తస్మాత్పుత్రోనామసపుత్రేణైవా అస్మిన్లోకేప్రతితిష్ఠతీతి॥ అస్యాయమర్థః॥ అస్తికించిత్సంప్రతినామకం కర్మ యదా పితృఋణాదిలోభనంభవతి తదా పుత్రమాహూయ వేదాధ్యయనే యజ్ఞే లౌకికవ్యాపారేచ యద్యత్కర్తవ్యతయా జ్ఞాతం తస్యతస్య సర్వస్య సంప్రదానంకర్తవ్యం। తస్యాంచసంపత్తౌ యస్మాదనుశిష్టఏవ పుత్రోధికారీ తస్మాదనుశిష్టపుత్రంహి లోకహితమాహుశ్శాస్త్రజ్ఞాః। అతఏవపుత్రానుశాసనం కుర్యుః। పితరంసచానుశిష్టఃపుత్రః యత్కించిత్స్వపిత్రా శాస్త్రీయంకర్మ అక్ష్ణయావ్యాపకత్వేన శాస్త్రవైపరీత్యేనచ కృతంభవతి తస్మాత్పాపాదేనం పితరం స్వదేయం శాస్త్రీయం సమ్యగనుతిష్ఠన్ మోచయతి।తస్మాత్పున్నామ్నో నరకాత్త్రాయత ఇతి వ్యుత్పత్త్యా పుత్రోనామ నచ పితా స్వయంమృతః పుత్రశరీరేణాస్మిన్మర్త్యలోకే యథాశాస్త్రం కర్మకుర్వన్ననుతిష్ఠతీతి। ఏవంచసతి బహూనాం మధ్యే యథావదనుశాసనం। ప్రజ్ఞామాంద్యాదిప్రతిబంధకబాహుళ్యాత్కస్య

చికేవసంపద్యతే। అనుశిష్టే వ్యతిబహూషు యః భావదనుష్ఠానం కస్యచి దేవ। అతో జ్యేష్ఠజననిష్ఠోవా యః స్త్రాద్యశస్సవివాదుర్య హేతుః అతఏవ ఏకవ్యాబహావః పుత్రా యజ్జ్యేష్ఠోతిగయాం వ్రజేదితి స్మృతిః। దశాస్యాం పుత్రానాధేహీతి మంత్రశ్చ ఏవంసతి బహుపుత్రవిధిముపోద్బలయతి యత్తుకామజానితరాన్విదురిత్యుదాహృతం। తదనుశిష్టవిషయం। జ్యేష్ఠంగుణవయఃకృతమితి స్మరణాత్। తస్మా జ్జాతపుత్రో ఋతౌ ఉపేయాదేవ॥

పాణిగ్రాహ్యం శిరశ్చన్నం యామ్యాయా మథవాస్పృశ। సత్రైవస్యపతః ఫలంసో విపక్తం తురో గదమితః శ్రీవిష్ణు పురాణే నిషేధిత త్వాదుత్తరదిశి శిరస్థితస్య సనం రోగ హేతుత్వాద్దృష్టఫలమేవ। దిక్సాధనయంత్రేవర్ధ వసతి ప్రాగ శిరో గతబుద్ధ్యా కషణాదున్నత్తో భవతి। పాణిమ శోన్మత్తా స్సప్తంక్త్యభీప్సిత మస్తకాఏవ॥

దారోపగమనము.

ప్రతిరాత్రియందును భార్యలలంకరించుకొనవలెను. స్నానముసల్పి చందనాది సుగంధద్రవ్యములను ధరించి ప్రీతితో మిక్కిలి తృప్తితుడును అత్యాహారముచే కష్టపడుగుకలవాడును గాక కామవిశిష్టుడు ననురాగయుక్తుడునై పురుషుడు వ్యవాయము నొందవలయును. కొంచెమాహారముగల స్త్రీ నొందిన పుత్రోత్పత్తి యగును. చతుర్దశి నష్టమి నమావాస్యను పూర్ణిమను రవిసంక్రాంతిని పర్వములగు వీటిని వర్జించి ఋతుకాలమందు స్త్రీసాంగత్యమును జేయవలయును. స్త్రీయొక్క శోణితమధికమైన స్త్రీ జనించును. పురుషుని శుక్ల మధికమైన పురుషుడు బుట్టును గావున శుక్లవృద్ధికొరకు వృష్యములును స్నిగ్ధములును పురుషుడు భుజింపవలయును.

ఋతుదినములలో మొదటివి నాలుగుదినములు ౧౧వ దివసము ౧౩వ దివసమును వర్జించి మిగిలినబదిదినములును ప్రశస్తములుగావున స్త్రీ నొందుటకు ప్రశస్తములనిమనువు. రజస్వలయగు స్త్రీ నొందుట శిష్టగర్హితమె కాదు- నియమములేక రజస్వలా స్త్రీ నొందిననరునకు దృష్టియు నాయువు తేజమును ధర్మమును నశించుననిసుశ్రుతము. మనువునిటులనిందితముగ జెప్పెను. దృష్టాదిహానిరూపమగు దృష్టఫలమందువలన గనబడుచున్నవి. ఆశ్చర్యమగుచున్నది విజ్ఞానేశ్వరులవారిచేతను ఋతుకాలమందున స్వస్త్రీ రతమొనర్చిన బ్రహ్మచర్యస్ఖలన దోషము ప్రాప్తమందున్ను లేదని మితాక్షరి యనఁబడు సంజ్ఞగల శ్లోకవ్యాఖ్యయందు సెలవిప్పియున్నది.

ఈనిబంధనను బట్టి పరమాన్నము పూరీలు లాడూలు మొదలగు పిత్రు శేషమును స్వేచ్ఛగా భుజించి ఋతుకాలమున రత్యుత్సవమును స్వరమణితో కామపిశాచావిష్టులగువారలాచరింపుదురు. ఈయర్థమందు బృహస్పతివచనమును జెప్పుచున్నాను. శ్రాద్ధము నర్చువాడు భోక్తలతోకూడా రెండుదినములు బ్రహ్మచారిగానుయుండవలెను. లేకుండిన నరకగామియగునని యాజ్ఞవల్క్య. భోక్తలతోకూడా శ్రాద్ధము నర్చువాడు ఆరోజున బ్రహ్మచారియై యుండవలసినదని శ్రాద్ధదినమందు రతినిషేధమును జెప్పెను

మూలమునకనుగుణముగా వ్యాఖ్యానమున్నప్పవలెనుగాని విరోధముగా చేయగూడదు. మన్వాదిస్మృతికర్తల యొక్క మతముచేతనున్ను పృథ్వీచంద్రోదయకారులు, మాధవాచార్యులు దేవానందకమలాకరభట్టాదులవల్లనున్ను యీవిజ్ఞానేశ్వరమతము నిందించబడినది. గాన యీవిజ్ఞానేశ్వరనిబంధన గ్రహింపదగదు. కమలాకరభట్టు శ్రాద్ధము నర్చినవాడును భోక్తలును ఆరాత్రి తనస్త్రీతోకూడా రమించకూడదనే మునివాక్యములు ఋతువ్యతిరిక్తదినములయందాచరణకుగాని ఋతుదివసములయందు ఏకాదశ్యైనను శ్రాద్ధదినమైనను స్వస్త్రీగమనమావశ్యకమనెను. కాశీనాథపండితులచే ఈకమలాకరభట్టుయొక్క వ్యవస్థసంగీకరించబడలేదు ఈవ్యవస్థనుజ్జీవింపజేయు దగినవచనములు వెతకదగియున్నవి. సకలఋషిమతముచేతనున్ను వేదతుల్యమని యెప్పకొనేటి శిష్టాచారమున్ను యీయర్థమందు లేదు.

శ్రాద్ధమందు భోక్తలనుగా నియమించబడిన బ్రాహ్మణులును కర్తయున్ను స్వదారగమనమును జేయరాదనియును, జేసిరేని పాతకియగుననియును జెప్పిన శంఖ వృద్ధ మను ఆశ్వలాయన వచనములనుబట్టి యీయర్థమందు పెద్దలచేత సంశయము త్యజించబడవలయును.

అయితే ఋతుస్నాతయగు భార్యను సన్నిధియందుండి బొందకుండిన ఘోరమగు భ్రూణహత్య నిస్సంశయముగ బొందుననెడివచనము ద్వేషముచేతను కామకుండై యుండియు స్వస్త్రీగమనమొనర్పనివాని విషయముగాని వైరాగ్యముచేతనైనను వ్రతముకొరకైనను ఋతుత్యాగి దోషమునొందడని శ్రీధరాచార్యులు మొదలగు శిష్టులకిష్టమగు మతమును జేయబడెను.

శ్రీదంతులూరి నారాయణగజపతిరాజ రచితమగు యీవ్యవస్థనుగూర్చి కరుణాసముద్రులగు సత్పురుషులనుగ్రహించి సంతుష్టులగుదురుగాక.

ఋతుకాలాభిగమననియమము పుత్రోత్పత్తిపర్యంతమని కూర్మపురా

ణమందు చెప్పబడెను. పితృఋణనివృత్తికొరకు పుత్రోత్పత్తిని గోరుట- తదర్థమే వివాహోపయోగము. స్త్రీలు సంతానముకొరకు సృజించబడిరి. స్త్రీ క్షేత్రభూతురాలు. పురుషుడు బీజవంతుడు- గాన బీజముగల పురుషునకే క్షేత్రముగల స్త్రీని యివ్వవలయును గాని నిర్వీర్యుడగువానికివ్వదగదని మనువు. బ్రాహ్మణుడు పుట్టుకతో మూడుఋణములు గలవాడగుచున్నాడు- గాన బ్రహ్మచర్యముచే ఋషిఋణమును యజ్ఞముచే దేవఋణమును సంతానముచే పితృఋణమును దీర్చినవాడగును. బ్రహ్మచారియు యజ్వయు ప్రజావంతుడునగువాడు ఋణములేనివాడగునని శ్రుతి.

కుమారుడు పుట్టినమాత్రమున తండ్రి యున్నవాని ఋణమును దీర్చిన ఋణవిముక్తుడై మోక్షమునొందును. మనుమడు పుట్టుటచే ఋణభారమంతయు నాశ్వాసము హొందును గాన ప్రపౌత్ర దర్శనానంతఫలము నొందును గాన ప్రథమపుత్రుడే ధర్మ్యమైన పుత్రుడు ఇతరులు కామజులని మనువచనమున్నదైనను శ్రుతియందు బహుపుత్రత్వము అపేక్షితమని చెప్పబడియున్నది.

ఓ ఇంద్రుడా యీకన్యకను మంచిపుత్రులు గలదానిగాను సౌభాగ్యముగలదానిగాను జేయుము. ఈస్త్రీయందు పదిమంది పుత్రులను గలిగించి దీనిభర్తను పదకొండవవానిగా జేసి రక్షించుమని వివాహకాలమందింద్రుని బ్రార్థించు మంత్రము. ఓయీ శ్రేష్ఠపుత్రునిచే ఋణవిముక్తి నొందుచుండ పుత్రాంతరోత్పత్త్యపేక్ష నిరర్థకమనియుండరాదని అర్థముగాదు. అందరిపుత్రులవల్ల నారోగ్యముగలుగుటవలన పుత్రజననమాత్రముచే పితృఋణవిముక్తి కాదు. మరియేమి యనిన పుత్రులను సకలసంస్కారములను విద్యలను గలుగజేసినవారలు శాస్త్రీయధర్మముల జేయుచుండిన దిమ్మట తండ్రి ఋణవిముక్తుడగును. ఈవిషయమై వాజసనేయబ్రాహ్మణమందు పుత్రానుశాసనవిధి చెప్పబడియున్నది.

ఎప్పుడు పితృఋణవిముక్తిని బురుషుడు గోరునో యప్పుడు పుత్రులకు వేదాధ్యయనమందును, యజ్ఞమందును, లౌకికవ్యాపారమందును దెలియదగినది శేషమిగినదియేదో దానినంతను జెప్పి శిక్షితులనుగా జేసినన్ శిక్షితులగువారిలో నెవడు యోగ్యుడైయుండునో పుత్రుడే లోకహితకారియైయుండునని శాస్త్రజ్ఞులు జెప్పుచున్నారు. గాన తండ్రికి పుత్రానుశాసనమావశ్యకము. అట్టియోగ్యుడగుపుత్రుడు తండ్రి ప్రమాదముచే నశాస్త్రీయకర్మాచరణమును జేసిన నా పాపమువలన దండ్రి నాపుత్రుడు తాను జేయు సత్కర్మచే విముక్తిని జేయునని యును పున్నామనరకమువలన రక్షించును గావున బుత్రుడగునని పుత్రశబ్ద వ్యు

త్పత్తి వలనను దానులోకాంతరగతుడైనను పుత్రరూపముచే నిత్యలోకమం
దు యథాశాస్త్రానుకరణ జేయుచుండుననియును జెప్పబడియున్నది.

ఇట్లుగావున బహుసంతతిపుత్రులలో బుద్ధిమాంద్యాది ప్రతిబంధకమగు
శాస్త్రాధ్యయనాదిశిక్షనొందిన యొకడు సత్కర్మానుష్ఠాతయగుచుండును. ఆ
పుత్రుడు జ్యేష్ఠుడైన కనిష్ఠుడైన నట్టివానిచేతనే తండ్రి యానృణ్యము నొందును.
బహుసంతతికుమారులను గనిన నందొకడు గయాప్రవజనమైనను జేయునని ధర్మ
శాస్త్రము. దీనికిపదిమందికుమారులను గలుగజేయుమను వివాహకాలమందలి
శ్రుతికిని తాత్పర్యమిదిగావున దీని శ్రుతి బలపరుచుచున్నది. జ్యేష్ఠపుత్రు
కుండెనిగారులు కాపుబాలనువచనతాత్పర్యము శిక్షితులుగా కుండిన యవిద్వాంసు
లవిషయము. జ్యేష్ఠత్వగుణముచేతను వయస్సుచేతనుగూడ నాలోచింపవలయు
నను స్మృతివచనమువలన కేవలము జన్మజ్యేష్ఠుడు జ్యేష్ఠుడుగాడు. గుణజ్యేష్ఠు
డే జ్యేష్ఠుడు. గానబుత్రోత్పత్తియైనబిమ్మటనుగూడ దానోపగమమావశ్యకము.

ప్రాగ్దిశగా, లేక దక్షిణదిశగా శిరస్సునుంచి పరుండుట ప్రశస్తము. ఎ
ల్లప్పుడు నితరమగు నుత్తరపశ్చిమదిశలను బరుండిన రోగమిచ్చునని శ్రీవిష్ణుపురా
ణవచనము. ఎల్లప్పుడనుటచే ప్రయాణేపశ్చిమంశిరః అనేవచనానుజ్ఞచే ప్రయా
ణములో పశ్చిమదిక్కున శిరస్సునుంచి పరుండవచ్చును. ఉత్తరదిక్కుగా శిరస్సు
నెప్పుడునుంచి నిద్రించరాదు. రోగహేతువగుటచే దృష్టఫలమియ్యవే దిక్సాధన
యంత్రమువలె ధ్రువనక్షత్రాకర్షణ శిరస్సునందుండు బుద్ధికిని గలుగుచున్నందు
న వెఱ్ఱివాడగుచున్నాడు. తరుచుగా వెఱ్ఱివాళ్లు శిరస్సునుత్తరముగానుంచి ని
ద్రించుచున్నారు.

నన్వఖండనిరతిశయానందావాప్తి లక్షణత్వేనాభ్యర్హితత్వాన్మోక్షపు
రుషార్థ ఏవ ముఖ్య ఇతి సకలమతసిద్ధాంతః కించార్థోపగమ ఉపకార్యత ఇత్య
తోచ్యతేఽస్మాభిః। ప్రసూతిభాజో విశ్వస్య స్త్రీపురుషాభ్యామేవ నిష్పన్నత్వా
త్కామస్య పితృఋణవిమోచన హేతుభూతతయా సమ్మతం మహాపురుషపరి
గ్రహాత్పురుషార్థ ఇతి నందికేశ్వర శ్వేతకేతు పాంచాల వాత్స్యాయనాది
పూర్వసిద్ధాంతః॥

ఏవంసతి పూర్వాలాభే పరఃపర ఇతి న్యాయాత్ ముఖ్యకల్పాలాభేనుక
ల్పవ్యాఃవిహితత్వాన్మోక్షపురుషార్థసాధనప్రవృత్త్యలాభే, కామపురుషార్థసాధ
నేషువా అవశ్యం ప్రవృత్తిః కర్తవ్యేత్యనుసంధానమేవ స్వాత్మోపగమనముప
న్యస్తం। కించ పశుపక్ష్యాదిజంతూనామపి గార్హస్థ్య[illegible]ర్థాః। మను

[illegible]నాంవానందినో భవంత్యేవ తస్మాత్ స్త్రియః పతివ్రతాః పతయస్త్వేక[illegible]వ్రతపరా భవేయుః అన్యథాప్యరాగాదివ్యత్యాక్షేప్యం యుక్తేరన్॥ తదుక్తం[illegible]పదీపే॥ స్వస్వామిన్యేవరక్తా స్యాత్కామశాస్త్రవిశారదే। భవేన్నతివ్రతానాంతుప్తింతత్ర ప్రపద్యయాత్। ఏతచ్ఛాస్త్రానుసారేణ యోరతింప్రాప్తుమిచ్ఛతి। కాలాదిసాధనజ్ఞానాన్నసోవేగంయుగ్ధియత్। తతస్సాపదీనచిత్తస్సాన్యత్రపసన్నస్సాన్యవ్యోనరః॥ ఇతిహేతోరిదంశాస్త్రంజ్ఞేయంమనసిధీజనైః॥ ధర్మార్థకామమోక్షాణాంప్రాప్తిర్భవతిన్చితమితి॥

ఉక్తమానందస్వరూపం వ్యాఖ్యాస్యామః॥ రసోవై సః రసగ్గ్హ్యేవాయంలబ్ధ్వానందీభవతీతిశ్రుతిః। అస్యార్థః। రసోఆనన్దోనిత్యశ్చేతిద్వివిధః।తత్రాద్యోవాస్తేషుకాలాదిసప్రసన్నాదింద్రియపంచక విషయానందాబ్ధి లహరీమగ్నానామఖండనిరతిశయానందావాప్తిహేతుర్యానో ర్గందఫల్యోర్గర్శనాలింగనచుంబన మధురవచనాకర్ణన ముఖగంధాస్వాదన బాహ్యాభ్యంతరసంభోగశృంగారాఖ్యోరసః॥ ప్రియయాసంపరిష్వక్తో న బాహ్యం కించన వేదనాంతరమేవమాయంపురుషఃప్రాజ్ఞేనాత్మనాసంపరిష్వక్తోనబాహ్యంకించనవేదనాంతరమితిశ్రుతేః॥ న కేవలంప్రియయాసహాలింగనపరిష్వంగే విగళితవేద్యాంతరత్వేనబ్రహ్మానందసదృశత్వం। ఆనందానుభావి శేషసంభవశంసనం॥ తత్త్వాఖ్యాంపరతత్త్వవేదనమహానందోపిముఖ్యార్థః॥ కింపాంపిందతిసూక్ష్మమన్మథకళావైచిత్ర్యమూహాగోజనః। ప్రౌఢాలింగనచుంబనాదిరతసుఖం ప్రాప్యన్న వేద్యాంతరం॥ బాహ్యామాభ్యంతరం చేతిసురతంద్వివిధంస్మృతం। తత్రాద్యం చుంబనాశ్లేషనఖదంతక్షతాదికం। ద్వితీయంసురతంసాక్షాన్నానాకరణకల్పితం॥ అనుకూలేనిషేవేతేయతోన్యోన్యంవిలాసినః। దర్శనస్పర్శనాదిని ససంభోగ ఉదాహృతః॥ అటశబ్దేసమనసాసహానేత్రేంద్రియాణాం స్వేషువిషయేష్వానుకూల్యతః ప్రవృత్తిరేవ కామాపరనామసంభోగఇత్యుచ్యతే న కేవలం దర్శనస్పర్శనాదినా॥ తదుక్తం॥శ్లో॥ శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణానామాత్మసంయుక్తేన మనసాధిష్ఠితానాంస్వేషు స్వేషు విషయేష్వానుకూల్యతః ప్రవృత్తిః కామ ఇతి॥ ప్రేమాదిదృష్టౌరమ్యేషుతచ్చింతాత్వభిలాషకః। రాగస్తత్సంగబుద్ధిస్స్యాత్స్నేహస్తత్ప్రవణక్రియా। తద్వియోగాసహంప్రేమరతిస్తత్సహవర్తనం। శృంగారస్తత్సమం[illegible]సంభోగస్సప్తధాక్రమఇతినాత్స్యాయనః॥

[illegible]జాతీయపరిణ[illegible]ర్యధరపల్లవ రసాస్వాదనమప్యుచ్ఛిష్టత్వాచ్ఛిష్టై[illegible]మష్టేయ[illegible]ధరవాత్స్యాయనాదిభిరాచరితుముక్తమితిచేదుచ్యతే స్మృతిః॥ నిత్యం[illegible]ణాంశకునిఃఫలపాతనే।ప్రసవేచశుచిర్వత్సశ్శ్వా[illegible]

స్పృగ్గ్రహాణేషు చిరకాలమనుస్మరణాత్తద్వ్యాపారరమణీయతానుభూతమేవ। రస్య తేఽనాస్వాద్యత ఇతి వ్యుత్పత్త్యా రస ఇత్యుచ్యతే॥ తదుక్తం॥ రసతే స్వాదనార్థత్వా ద్రస్యంత ఇతి తే రసాః। వ్యంజనాదిసంయోగో యథాన్నం స్వాదుతాం నయేత్। ఏవం నయంతి రసతామితరే స్థాయిసంశ్రితాః। ద్రాక్షాపాకస్సకథితో బహిరంతస్స్ఫురద్రస ఇతి॥

నను॥ నిదాఘశరదోర్బాలా పథ్యా విషయిణో భవేత్। హేమంతే తరుణీయోగ్యా ప్రౌఢా వర్షావసంతయోః। సతతం సేవ్యమానాపి బాలా ప్రదయతే బలం॥ బాలాస్యాత్షోడశాబ్దా తదుపరి తరుణీ వింశతేర్యావదూర్ధ్వం ప్రౌఢాస్యాత్పంచపంచాశదవధి పరతో వృద్ధతామేతి నారీత్యుక్తత్వాత్ప్రౌఢాయాం వర్షావసంతసమయా సుమశరసమరయోగ్యావితి శాస్త్రోక్తమనాదృత్యాకేవలం యూనోర్దంపత్యోర్బాహ్యాభ్యంతరసంభోగసంభ్రమ ఏవ సముదాహృత ఇత్యాశంకాయాముచ్యతే॥ ఆలింగనం లంబపయోధరాణాం స్త్రీణాం చ దుఃఖం త్రయమేవ భూమౌ॥ కవిమార్గ ఘూహ్యాహ॥ అయమతిజవరాః ప్రకామగుర్వీ రలఘువిలంబిపయోధరోపరుద్ధాః। సతతమసుమతామగమ్యరూపాః పరిణతదిక్కరికాస్తటీర్బిభర్తి॥

అత్ర స్త్రీణాం పురుషాణాం చ యావ్వనకృతసురతమేవ రమణీయమితి తాత్పర్యం॥ లంబకుచాలింగనతో లికుచకుచాపాదతాడనం శ్రేయః। స్త్రీణాం తావత్స్తనపతనావధికమేవ రతం వరమితి-లంబస్తననితంబినీసంభోగస్త్వబలా రమణీపాదతాడనాదపి వేదనాహేణ సుఖాహ ఇత్యభిప్రాయః॥

చుంబనాలింగనాది బాహ్యాభ్యంతర సురతగుణాశ్చ బాలాద్యవస్థా స్త్రీసంభోగజగుణదోషాశ్చ చరకేభిహితాః। తదభిమత మభిజ్ఞానామిత్యత్రాభిధాస్యామః॥

నారీదోషహారం సుదీపనకరం భూపైస్సదా సేవ్యతే॥ అధరామృతేన పైత్యం నశ్యతి వాతః పయోధరాలింగైః। అథ సురతేన కఫం త్రిదోషహారం వపుః స్త్రీణాం॥ కించిదుష్ణమనోహర్ష ందీపనం దేహలాఘవం। నాడీనాం నిర్మలత్వం చ బాల స్త్రీభోగలక్షణం॥ పంచేంద్రియప్రీతికరం చ సౌఖ్యం దోషత్రయఘ్నం బలపుష్టిదం చ। కేకాగతిర్నాడిషు యౌవనస్త్రీసంభోగచిహ్నాం సముదాహరంతి॥ జ్ఞానం చ దీపనత్వం చ మన్మథోద్రేకతా లఘు। రాజహంసగతిర్నాడీ ప్రౌఢస్త్రీభోగలక్షణం॥ మాంద్యం జడత్వం మందాగ్నిరరుచిశ్శారులోద్భవః। మహావస్య గతిర్నాడీ వృద్ధస్త్రీభోగలక్షణమితి॥ ఉత॥ యస్యాం మహ[illegible]బంధస్తస్యామ్బుద్ధి

రత్యాపస్తంభోక్తేశ్చ॥ ద్రవీభూతంమనోయత్రదర్శనే చ ప్రమదాయితి లజ్జా ద్యూనోస్త్రీపురుషయోరన్యోన్యం ప్రేమాస్పదంభవిష్యతీతి తస్మాద్వ్యాఖ్యానకృత సురతమేవోక్తం। ఉదయద్యౌవనా ముగ్ధా లజ్జావిజితమన్మథా। లజ్జామన్మథమధ్య స్థా మధ్యమోదితయౌవనా। స్మరమందీకృతవ్రీడా ప్రౌఢా సంపూర్ణయౌవనేతి వాత్స్యాయనీయే॥ ముగ్ధామధ్యాప్రగల్భాచ త్రివిధాః స్త్రియో మతాః॥ ఏకాం తే ప్రియసంగృహీతవదనా కామం తనుం కంపతే మూకీభావముపాగతా నవపతి ప్రౌఢోరుసారోహిణీ। సంభోగాయనయాతి తల్పమథవా సంప్రాప్తతల్పాప రా వస్త్రంనక్షిపతి స్థితా సువదనా యా సైవ ముగ్ధా భవేత్॥ లజ్జానమ్రముఖీ ప్రి యేణవిదితా కించిద్వదత్యాదరాద్గాఢాలింగితవత్యపి క్రియతమేనాత్యంతహ ర్షోన్నతా। సంభోగాయమనోనియచ్ఛతి నఖక్షతానేకృతే తాడితే జాతస్మేరము ఖీ ప్రియప్రణయినే మధ్యా స్మృతా సా వధూః॥ బహుప్రియా తీవ్రరతోత్సవప్రి యా స్వనాయకం శాసతి తోషయత్యహో। గతత్రపా గానరతా స్వచేష్టితైర్వశం నయత్యాశుజనాన్విలోకయన్॥ ప్రగల్భా స్యాద్గతవ్రీడా ఇతి వాత్స్యాయనీయేభి హితత్వాత్ప్రౌఢాయాః వ్రీడారాహిత్యముక్తం। తస్యాః నిర్లజ్జాయాః విలాసో పి వికారాయతే వివేకదృశాం। బాలాతరుణాతు సవ్రీడాలోకనేనైవ స్వాభిమతమ భినయంత్యా సత్యావితి సంచారీభావః। కుచకుంభదోర్మూలాచ్ఛాదనవదనవిని మన దరనిమీలిత నయనత్వానుభావక మనస్సంకోచనరూపా వ్రీడా॥ చేతస్సం కోచనంవ్రీడానంగరాగస్తనాదిభిరితిలక్షణాత్ ॥ అభిరూప మకార్పణ్య మంగా నాంచాతిమార్దవం। ఏవమాదిగుణావస్థా ప్రథమేయౌవనే భవేత్॥

ఏతాదృశీంయౌవనావిర్భావవిభావభవావిర్భావసభ్రూవిభ్రమక టాక్షసస్మితస్నేహావలోకనవిలాసశృంగారరససర్వస్వస్వర్ణపుత్త్రికాముత్తమ నాయికామత్యుత్కటకామశాస్త్రజ్ఞః ప్రాజ్ఞః ప్రాజ్యయౌవనో నాయకోత్యం తసుకుమారాంగసందర్భాం కైశికీమివ రసజ్ఞోవలంబయేదితి బ్రూమః॥ తదు క్తంరతిరహస్యే॥ దత్వాయథేష్టంఘనభూషణాని విచిత్రవస్త్రాణిమృదూక్తిజా తైః। తాంసాంత్వయన్మన్మథశాస్త్రవేదీముగ్ధాంరమేతాధికధైర్యయుక్తః ॥ మ ధ్యాప్రగల్భేస్త్రియా వశీకర్తుం విశదీకృతవాన్రతిసర్వస్వే॥ విచిత్రసురతైఃపూ ర్వాంకశాభిర్మన్మథోద్భవైః। వశంనయేత సుకృతీ మధ్యాం కాంతాం మనోహ రాం॥ హాసైర్వచోభిర్ఘనముష్టిఘాతైర్నఖక్షతైర్గాఢతనిపీడనైశ్చ। విశ్వాసవాచా మణితైఃప్రసిద్ధైర్వశం నయేత ప్రమదాం ప్రగల్భామితి॥

ఓయీ మోహతగాని దానికదియె సమమగు నానందస్వరూపము గాగల

యుత్తమమగు మోక్షపురుషార్థము ముఖ్యమని సకలమతసిద్ధాంతము. ఇట్లుండ దారోపగమమే మనియుపక్రమించిరనిన జెప్పుచున్నారము. సంతానోపయోగమగు కామము ప్రపంచాభివృద్ధికైయగును. అట్టిప్రపంచము స్త్రీపురుషులచేనిష్పన్నమగుచున్నది. మరియునట్టికామము పితృఋణవిమోచన హేతువగుటచేనంతయేమును మహాపురుషులచే నాచరించబడుచున్న పురుషార్థమని నందికేశ్వర శ్వేతకేతు పాంచాల వాత్స్యాయనాదిపూర్వుల సిద్ధాంతము.

ఇట్లగుచుండ పూర్వములభించకున్న పైపైటి గ్రహించతగినదను న్యాయమువలనముఖ్యకల్పాలాభమునందనుకల్పము విహితమగుటవలన మోక్షపురుషార్థసాధనప్రవృత్తి లేకున్న కామపురుషార్థసాధనమునకైన ప్రవృత్తి యవశ్యకర్తవ్యమని స్వదారోపగమము న్యసించబడెను.

మరియును పశుపక్ష్యాదిజంతువులకును మైథునము సాధారణము. మనుష్యులైతే కామకళాజ్ఞానముచే నానందాతిశయమొందుదురు. అందువలన నన్యోన్యానురాగముచే స్త్రీలు పతివ్రతలును పతులేకపత్నీవ్రతులునగుదురు. అట్టినైపుణ్యములేకుండిన స్త్రీపురుషులవల యథేచ్ఛవ్యాపారముగలవారగుదురు. ఇది రసప్రదీపమందుచెప్పబడినది. కామశాస్త్రప్రవీణుడైన భర్తయందే స్త్రీలనురక్తలగుదురు గాన పతివ్రతలగుదురు. భర్తవలననే భోగపరితుష్టయగుచుందురు. ఈకారణముచేనీశాస్త్రము పశ్యము జ్ఞేయము. ఈశాస్త్రమునుసరించిన త్యానంద మొందుటకెవడిచ్ఛయించునో నాలబంధాదిసాధ్యజ్ఞానముచే వాడు మనోవేగమునరికట్టును. అందువలన స్వాధీనచిత్తుడై క్రమముగ జితేంద్రియుడగును. కావుననీహేతువుచేతనీశాస్త్రము తెలియదగినదని మనంబున దలచినక్రమంబుగా పురుషార్థచతుష్టయాధికారి యగుచున్నాడు.

చెప్పబడినయానందమును విశేషించుచున్నాము. రసమే బ్రహ్మస్వరూపము. రసానుభవముగలవాడే యానందియగుచున్నాడనిశ్రుతి. రసమనగా నని త్యమని నిత్యమనియును ద్వివిధము. అందుమొదటిది, ద్రాక్షేక్షు రసాలాది రసగ్రహణముచే నానందించు రసనేంద్రియమువలె సకలేంద్రియములకును నానందముగలిగించు తత్తద్విషయానందాబ్ధిలహరీమగ్నులకు నఖండనిరతిశయానందావాప్తికి హేతువు. యౌవ్వనవంతులగు దంపతులకు దర్శనాలింగనచుంబనమధురవచనాకర్ణన ముఖగంధాస్వాదనాది రూప బాహ్యాభ్యంతర సంభోగ శృంగారాఖ్యమగురసము.

ప్రియురాలిచే కౌంగలించబడినప్రియుడితరమగు బాహ్యము నించుకైన

కాలియదు. అట్టి యవకాశమె బ్రహ్మస్వరూపమని శ్రుతి. ప్రియురాలియత్యంత గాఢాలింగనమందితర మేమిదెలియకుండుటచే బ్రహ్మానందముగల బ్రహ్మజ్ఞాని సుఖమువంటిసుఖమనిప్రశంసించుటయెగాదు. పరతత్వజ్ఞానముచేనగు మహానందముతోసమమని స్త్రీసంభోగసౌఖ్యమును సూక్ష్మమగు మన్మథకళావైచిత్ర్యమందు మూఢుడగు జనుడెవడో తెలుసుకొనును గాని ప్రౌఢాంగనాగాఢాలింగనచుంబనాదిజనితామితసుఖమితరజ్ఞానమేమియు లేకుండ జేయుచు నుండ నాసుఖమిట్టిదట్టిదని జెప్పుటకు శక్యమగునా?

బాహ్యమని యాభ్యంతరమని సురతమును రెండువిధములు. అందుమొదటిది చుంబనాశ్లేషనఖదంతక్షతాదికము. రెండవది అనేకబంధాది సాధనముల చేనగు సాక్షాత్సురతము. అనుకూలురగు విలాసవంతులైన దంపతులన్యోన్యదర్శనస్పర్శనాదులచే దేనియందు సంతుష్టులగుదు రది సంభోగశృంగారము. రమ్యవస్తువులందగు ప్రేమ దిదృక్ష. దానియందగు చింత యభిలాష. తత్సంగమమగుబుద్ధి రాగము. తదధీనమగుక్రియ స్నేహము. దానివియోగము నసహించకుండుట ప్రేమ. ఆవస్తువుతోగూడ ప్రవర్తించుట రతి. అన్యోన్యసమక్రీడ శృంగారము. సంభోగశృంగారమిటులేడుభేదములని వాత్స్యాయనులు.

ఓయీ సజాతీయవివాహితవనితాధరపల్లవరసాస్వాదనమైన నుచ్ఛిష్టమగుటవలన శిష్టులచేననుభవింపదగదు. వాత్స్యాయనాదిఋషులచే నిట్టిదెట్లు చెప్పబడినదనిన సమాధానమును జెప్పుచున్నాము.

స్త్రీ ముఖము నిత్యశుచిత్వముకలది. ఫలపాతసమందు పక్షిముఖమును, పాలుపిదుకునప్పుడు గోవత్సముఖమును, వేటలో మృగగ్రహణమందు శునకముఖమును శుచితమములని మనువచనమువలనపరిణీతసజాతీయరమణీరదచ్ఛదయందనుమతి జేయబడెను.

ఆస్వాదించబడును గాన రసమనబడును. రసధాతువు కాస్వాదనమర్థము గాన యాస్వాదించబడునవిరసములివి యిష్టవస్తువుయందిచ్ఛపూర్ణము గాకుంఠితనదిరతియనుస్థాయీభావసంశ్రితములై అన్నముకూరలుమొదలగువ్యంజనములతోకూడిననైస్వాదుత్వమునేలాగుబొందించబడునట్లురసములుసార్థకములగును. బాహ్యాంతరములందుస్ఫురించుచుండురసముద్రాక్షాపాకమని జెప్పబడెను.

ఓయీ గ్రీష్మశరదృతువులందు బాలయును, హేమంతర్తువందు తరుణియును, వర్షావసంతర్తువులందు ప్రౌఢయును, భోగుల కుపభోగయోగ్యయనియును, సర్వకాలమందును బాల బలమును జేయుననియును జెప్పబడియున్న

ది. బాలయనగా పదియారవవత్సరములపర్యంతము, ఆపైని యిరవైసంవత్సరములమట్టుకు తరుణి, ఆమీద యాబదేనవవత్సరముమట్టుకును ప్రౌఢ, ఆపిమ్మట వృద్ధయనబడును. ఇట్లుజెప్పబడుటవలన వసార్తవసంతసమయములయందుప్రౌఢాంగనలగతి పథ్యమనుశాస్త్రమునాదరించక కేవలము యౌవ్వనవంతులగు దంపతులకుమాత్రము బాహ్యాభ్యంతరసంభోగశృంగారరససంభ్రమము జెప్పబడెనేమియనిన సమాధానము జెప్పుచున్నారము.

లంబపయోధరపల్లవాధరాలింగనము దుఃఖకరమనియును, మాఘకావ్యమందును లంబపయోధరులగు జరఠాంగనలు దిగ్దంతులచే పొడవబడినయొల్లవలెను ప్రాణులకగమ్యరూపలనిజెప్పబడియున్నదిగావున స్త్రీపురుషులకు యౌవ్వనమందగు సురతము రమణీయమని తాత్పర్యము. లంబకుచాలింగనముకంటె లికుచకుచాపాదతాడనమైనను శ్రేయస్కరమనియునుజెప్పబడియున్నది. స్త్రీలకుస్తనపతనముమట్టుకే రతము వరమని లంబస్తననితంబినీపరీరంభము బాలాహేలాపాదతాడనముకంటె దుఃఖకరముగాని సుఖకరముగాదని తాత్పర్యము.

చుంబనాలింగనాదిబాహ్యాభ్యంతర సురత గుణదోషములను బాలాద్యవస్థా స్త్రీసంభోగసంభూత గుణదోషములను చరకగ్రంథానుసారముగా వ్రాయుచున్నారము.

స్త్రీ, దోషహరము- దీపనకరము- అని రాజులచే నెల్లప్పుడును సేవించబడుచుండును. అధరామృతము పైత్యహరము. ఆలింగనము వాతహరము. సురతము కఫహరము గావున స్త్రీశరీరము త్రిదోషహరము. బాలస్త్రీసంభోగము ఇంచుకవెట్టను, మనోహర్షమును, దీపనమును, లఘుత్వమును, నాడీనైర్మల్యమును జేయును. యౌవ్వనస్త్రీసంభోగము బలమును, పుష్టిని, పంచేంద్రియములకును బ్రీతిని, సౌఖ్యమును, దోషత్రయనాశమును నెమలివంటి నాడీప్రచారమును జేయును. ప్రౌఢస్త్రీసంభోగము జ్ఞానమును, దీపనమును, మన్మథోద్రేకత్వమును, లఘుత్వమును, రాజహంసవంటి నాడీప్రచారమును జేయును. వృద్ధస్త్రీసంభోగము మాంద్యమును, జడత్వమును, మందాగ్నిని, అరుచిని, వాతరోగమును, మహిషగతివంటినాడీప్రచారమును జేయును.

మరియు నేస్త్రీనిజూచిన మనస్సు నేత్రము కట్టబడు నాస్త్రీయందు సుఖసమృద్ధియనియాపస్తంబులు. ఏస్త్రీనిజూచిన ప్రేమపుట్టి మనస్సు ద్రవీభూతమగు నాస్త్రీసంభోగయోగ్యయని జెప్పుటవలన యౌవ్వనవంతులగు స్త్రీపురుషుల కన్యోన్యప్రేమబుట్టును గాననట్లుజెప్పబడెను.

ఉదయించుచున్నయౌవ్వనముగలదై లజ్జచేజయించబడిన మన్మథావస్థగలది ముగ్ధ. పూర్ణయౌవ్వనముగలదై లజ్జామన్మథమధ్యస్థ మధ్యను. మన్మథునిచే మందమై జేయబడిన లజ్జగలదై మిగులయౌవ్వనముగలది ప్రౌఢ.

ముగ్ధాదిలక్షణములను జెప్పుచున్నారము. ఏకాంతమందు ప్రియునిచే గ్రహించబడినముఖముకలదై కంపించును. మూగివలెమాటలాడకుండును. తరుచుగకోపముకలదైయుండును. సంభోగముకొరకు తల్పమును జేరకుండును. ప్రియుడాకవేళ జేర్చినవస్త్రమువదలకుండును. ఇట్టిగుణములుగలది ముగ్ధ. లజ్జచే నమ్రముఖియై ప్రియుడడిగినమాటకించుకయుత్తరమును జెప్పుచు ప్రియునిచే గాఢాలింగితురాలై మిక్కిలి హర్షించును. సంభోగముకొరకుమనసిచ్చును. నఖక్షతాదులు జేయబడినమందహాసముఖారవిందయగునిట్టిగుణములుకలది మధ్య. అధికమైనప్రీతిగలిగి తీవ్రరతోత్సవప్రియురాలై తననాయకుని కోపముబుట్టించి శాసించును. లజ్జవిడుచును. గాఢానురక్తయగును. తనచేష్టలచే ప్రియుని వశుని జేయును. ఇట్టిగుణముకలదిప్రౌఢ. అతిలజ్జారహితమైయుండునని వాత్స్యాయన తంత్రమందు జెప్పబడెను. లజ్జారహితయగుదానివిలాసమున్ను వివేకులకు వికారమగుచున్నది. బాలాతరుణులైతే లజ్జాయుక్తమగు దృష్టిమాత్రముచేతను యానుకూల్యప్రకాశమును జేతురని కామతంత్రమందు జెప్పబడెను. లజ్జాదృష్టిచేతను తమ అభిప్రాయమును గూఢముగా నభినయించుట సంచారీభావము.

కుచకుంభములుదోర్మూలములనాచ్ఛాదించుట, మొగమునువంచుకొనుటయు, నించుకనిమీలితములగుచంచలనయనములుగలుగుట- ఇవిమొదలగునను భావములచే గనబడు మనస్సంకోచనము వ్రీడ యనబడును. స్తనాదిగోపనముచేననంగరాగచేతస్సంకోచనము వ్రీడయగునని లక్షణగ్రంథము.

సౌందర్యము తైన్యము అవయవములయందతిమార్దవము ఇవి మొదలగు గుణావస్థలు ప్రథమయౌవ్వనమందగును. ఇట్టినూతనయౌవ్వనముచేసగులావణ్యముతో బాడమిన మన్మథావిర్భావముచేనగు భ్రూవిక్షేపకటాక్ష మందస్మితయుక్తములగు స్నేహావలోకనవిలాసములుగల శృంగారరససర్వస్వమగుబంగరుబొమ్మతెరంగున రంగగు నుత్తమనాయికను ఉత్కృష్ట కామశాస్త్రజ్ఞానముచే ప్రాజ్ఞుడై పూర్ణయౌవ్వనముగల నాయకుడు సుకుమారార్థసందర్భముగలదై కైశికీవృత్తినవలంబించిన రసజ్ఞునివలె శృంగారరసనిర్మగ్నుడై తదానందమనుభవింపవలయునని జెప్పుచున్నాము.

యథేష్టముగా భూషణములను విచిత్రవస్త్రములు నొసంగి మృదువచనరచనలచే నచ్చికజేయుచు ననంగశాస్త్రకుశలుడగు ధీరుడు ముగ్ధాంగనాసంగసుఖమునసనుభవింపవలయునని రతిరహస్యమందున జెప్పబడెను. మధ్యాప్రగల్భాస్త్రీలనువశముగా జేయుటకు రతిసర్వస్వమందు విశదపరచెదను. విచిత్రములగుసురతములచే మదనమన్మథకళాభిజ్ఞుడై సుఖమునుబుట్టించుచు మధ్యనాయికను వశముగా జేయవలెను. హాసోక్తులచేతను ముష్టిఘాత దంతక్షత నఖక్షతాది పీడనముచేతను విశ్వాసవాక్యములవల్లను రతికూజితములచేతనుప్రౌఢను వశముగా జేయవలెను.

అథ తస్యాఃకటాక్షస్నేహస్మితవిలాస శృంగారలక్షణాని లక్షయిష్యామః॥ యద్దర్శనేవిరక్తోపి క్షుభ్యతేతత్సమన్మథః। కుతూహలం రస్యదృష్టౌచాపలం పరికీర్తితం। శిశుక్రియాతె తాపేయేనతన్మధురం స్మృతం। యద్గతాగత విశ్రాంతవైచిత్ర్యేణవివర్తనం। తారకాయాఃకళాభిజ్ఞాస్తంకటాక్షం ప్రచక్షతే॥ స్యాద్భ్రూవిలాసక్షేపకస్యాపకరేచితం। ద్వయోర్మూలసమక్షేప కౌటిల్యాద్భ్రుకుటింవిదుః। ఆకస్మికంతుహాసినోయౌవ్వనాదివికారజం॥ బాల్యయౌవ్వనసంధావుత్పన్నశృంగారవిషయఃప్రథమాంతఃకరణభావః॥ ఈషద్దృష్టవికారిస్స్యాద్భావో హావః ప్రకీర్త్యతే ఇత్యుక్తత్వాత్। విస్రంభేసమాంకాష్ఠామారూఢేదర్శనాదిభిః। స్మేరాంతరంగంద్రవతిసస్నేహఇతికథ్యతే॥ లీలాప్రియానుకరణంవాగ్భిర్గత్యాదిచేష్టయా॥ స్తంభరోమాంచస్వేదాది సాత్వికభావైః హర్షోత్సుక్యావహిత్థాదిసంచారిభావైస్సహైవ శృంగారచేష్టావిశేషైరితి ద్రష్టవ్యం॥ తదుక్తం॥ భావోహావశ్చహేలాచమాధుర్యంధైర్యమిత్యపి॥ లీలావిలాసవిచ్ఛిత్తిర్విభ్రమఃకిలికించితః। మోట్టాయితంకుట్టమితంబిబ్బోకోలలితంతథా। కుతూహలంచచకితంవిహృతం హాసఇత్యపి। ఏవం శృంగారచేష్టాస్యు రష్టాదశవిధామతాఇతి॥ కుట్టమితిలక్షణముక్తం॥ కేశాధరాదిగ్రహణే మోదమానాపిమానసే। దుఃఖితేవబహిఃకుప్యేదేతత్కుట్టమితంవిదుః॥ రాగస్త్వలబ్ధవిషయేవేదనామహతీతయా। సంశోషణేతుగాత్రాణాం తాముత్కంఠాం విదుర్బుధాః॥ చత్వారోవిరహిణాంవినోదాః। నేపథ్యాఅపితావంతఏవ॥ తదుక్తం॥ వియోగేచాయోగేప్రియజనసదృక్షానుభవనం తతశ్చిత్రంకర్మస్వపనసమయేదర్శనమపి। తదంగస్పృష్టానాముపగతవతాంస్పర్శనమపి ప్రతీకారః కామవ్యథితమనసాంకోపికథితః॥ కచధార్యం దేహధార్యం పరిధేయం విలేపనం। చతుర్ధాభూషణంప్రాహుస్త్రీణామన్యత్తుదైశికమితిరసాకరే॥

ఇటుపైనట్టియువతులకటాక్షస్నేహస్మితవిలాసశృంగార లక్షణములను తెల్పుచున్నారము.

ఎవనిదర్శనముచే విరక్తులైననురక్తుడగునో నట్టిది మన్మథావిర్భావము. రమ్యమగుదృష్టియందలిచాపల్యముకుతూహలమనబడును. దేనిచే మన్మథతాపము శీతలమగునదిమధురమనబడును. గతాగతవిశ్రాంతివైచిత్ర్యముచే నేత్రతారకావివర్తనము కటాక్షమనబడును. కనుబొమలలోనొకదాని యాక్షేపము రేచకము. రెండింటియొక్కమూలసముత్క్షేపయుక్తమగుకౌటిల్యము భ్రుకుటియనబడును. యౌవనాదివికారములవలనబుట్టినయాకస్మికమగునగవు హసితమనబడును. బాల్యయౌవనసంధియందుత్పన్నమగుశృంగారవిషయాంతఃకరణవికారము భావమనబడును. ఇంచుకప్రకటనమగుకామవికారముగల భావము హావమనబడును. విశ్వాసమందు పరాకాష్ఠనొంది దర్శనాదులచే నంతరంగము దేనివలనద్రవించునది స్నేహము. వాక్కులచే,నడవడిచే, చేష్టలచే క్రియానుసరణము లీలయనబడును. స్తంభనమనగా నిశ్చేష్టత, రోమాంచము, స్వేదము మొదలగునవి సాత్త్వికభావములు. హర్షమౌత్సుక్యము మొదలగునవి సంచారిభావములిట్లుశృంగారచేష్టావిశేషములని తెలియదగును. వాటిని జెప్పుచున్నారము.

హావము, హేల, మాధుర్యము, ధైర్యము, లీల, విలాసము, విచ్ఛిత్తి, విభ్రమము, కిలికించితము, మోట్టాయితము, కుట్టమితము, బిబ్బోకము, లలితము, కుతూహలము, చకితము, విహృతము, హాసము ఇవిపదునెనిమిది శృంగారచేష్టలు. కేశాధరాదిగ్రహణముచే నంతరంగమందు మోదించుచు పైకి దుఃఖముగలిగినట్లభినయించునది కుట్టమితమనబడును. పొందబడినదానియందలి యభిలాషచే గాత్రసంశోషణయగు మహావేదన యుత్కంఠయనబడును. విరహులకుకాలయాపనోపాయములు నాలుగు. కొన్నిదినములు కలిసియుండి దేశాంతరగమనాదికముచే స్త్రీపురుషులు విడిగానుండుట వియోగము. వినికిడివలన స్త్రీపురుషులన్యోన్యము ననురాగమొంది కలయగోరుటయె అయోగము. ఈ రెండింటియందును ప్రియజనసదృశవస్తువునుజూచుట, వారి చిత్తరువును వ్రాసి జూచుట, స్వప్నదర్శనము, వారిచేస్పృశించబడినవస్తువును స్పృశించుటయును. ఈనాలుగును కాలవ్యథితమనస్కులకు కాలక్షేపసాధనములు. కొప్పుయందు ధరించునది, దేహమందు ధరించునది, పరిధానముసేయునది, శరీరమందు బూయునది, స్త్రీలకలంకారమిట్లు నాలుగువిధములు. తదితరము దైశికమని రత్నాకరము.

అథానంగావస్థాః బ్రూమః॥ నయనప్రీతిః ప్రథమా చిత్తాసంగస్తతోఽథ సంకల్పః। నిద్రాచ్ఛేదస్తనుతా విషయనివృత్తిస్త్రపానాశః। ఉన్మాదో మూర్ఛా మృతిరిత్యేవంస్మరదశా దశైవస్యురితి రతిప్రదీపే॥ ఏకాదశధావస్థా ఇతి రతిరహస్యే॥ తదుక్తం॥ శ్రవణం చక్షుఃప్రీతిర్మనస్సంగోఽథసంకల్పః। నిద్రాచ్ఛేదస్తనుతా విషయనివృత్తిస్త్రపానాశః। మోహోమూర్ఛామృతిరిత్యేకాదశధా స్మృతావస్థాః। స్త్రీణామపి పురుషాణామేతాస్సందర్శనేన సంజాతాః॥

శ్రవణంయథా॥ స్మరస్వరూపవానేషస్సంభోగకుశలశ్శ్రుతిః। ఇత్యేకాంతే ప్రియతమా సఖ్యాసంబోధితా యథా॥ గ్రామేఽస్మిన్మదనాధికోజ్జ్వలతనుర్వాగ్మీవలద్భూషణో దారో మన్మథశాస్త్రతంత్రవిభవజ్ఞానేరతః కః పుమాన్। ఇత్యేవంస్వసఖీజనేన పరిత స్సంబోధితా కామినీ తం పశ్యామి కదేతిసత్వరవతీ మార్గేసదావర్తతే॥ అథ చక్షుఃప్రీతిః॥ పూర్వం మయాహి గదిత స్సోఽయమిత్యాప్తకాంతయా। యా స్త్రీ సందర్శితా తస్యాశ్చక్షుఃప్రీతిర్భవేత్తదా॥ సందర్శితా చాప్తసఖీజనేన యం యాతి యావన్నిజదృష్టిమార్గం। తావద్వ్యథాస్తం శ్రుతపూర్వరూపమపత్యపాతం హి దదర్శసాక్షాత్॥ అథమనస్సంగః॥ మనస్యాదాయ తం కాంతా విసృజాన్యప్రయోజనం। ఆత్మాగామాభవేద్యత్ర చిత్తసంగోఽయమీరితః॥ అథసంకల్పః॥ సర్వోపాయైస్తమేవాహం యాస్యామీతిస్పృహాయుతా। సత్వరం వర్తతేచిత్తే సంకల్పస్సంభవేత్తథా॥ అథజాగరః॥ ఏవం తదీయార్పితమానసాయా మనోజబాణవ్యథితాంగయష్టిః। దివానిశం తత్రవిచారయంతీ నయాతినిద్రాం నలినాయతాక్షీ॥ అథకార్శ్యం॥ కృష్ణచంద్రఇవసంతతనిద్రాచ్ఛేదతః ప్రతిదినం నిజదేహం। దర్శనీయమతిసౌష్ఠవయుక్తం యాతి కార్శ్యమబలా కమలాక్షీ॥ అథారతిః॥ స్రక్చందనేషు మణిమౌక్తికభూషణేషు భోజ్యేషు వస్తుషుచ నిస్పృహతాంప్రవిష్టా। హానాథ హారమణ ఇత్యభితోలపంతీ సామానసేతువిషయద్విషతామవాప॥ అథహ్రీత్యాగః॥ పశ్యత్సుబంధుషు సమస్తజనేషుమార్గే చాహూయ వాంఛతి కథాః కథితుం తమేషా। పశ్చాత్తదీయగృహమంటప మధ్యమాప్తమిచ్ఛావతీపరిహృతత్రపతామవాప॥ అథమోహః॥ మజ్జీవితేశ్వరమనుప్రియనాథ కిం త్వమాదాయ మాం నరమసే నిజమందిరాంతే। ఇత్థంసఖీపురతఏవ సదాలపంతీమోహంగతా మదనపంచశరానువిద్ధా॥ అథమూర్ఛా॥ తదాలపంతీ నిజనాయకస్యగుణాననేకాన్పరితాపయుక్తా। సఖీపురస్సంతతబాష్పవర్షా పునఃపునర్మోహమవాప మూర్ఛాం॥ అథచరమః॥ అత్యంతమోహాయుక్తాపి తదభావాత్తనుం త్యజేత్। ఏవంభవతిపుంనార్యోరవస్థా మోహసంభవాః॥

ఈపైని మన్మథావస్థలను జెప్పుచున్నారము. చక్షుఃప్రీతి, మనస్సంగము, సంకల్పము, జాగరము, కృశించుట, విషయనివృత్తి, లజ్జాత్యాగము, ఉన్మాదము, మూర్ఛ, మృతి, ఈయదియును మన్మథావస్థలని రతిప్రదీపము- రతిరహస్యమందు శ్రవణమొకటికలిపి పదకొండవస్థలని జెప్పబడెను.

వాటి లక్షణములను జెప్పుచున్నారము.— సౌందర్యౌదార్యాది గుణయుక్తుడని సఖిచే నాయిక బోధించబడుట శ్రవణము. స్వానురూపుడని తలసి నాయకుని జూడగోరుట చక్షుఃప్రీతి, చూడబడినవాని మనస్సుయందు విడజాలకుండుట చిత్తస్సంగము, సకలోపాయములచేతను వానినొందనుద్యోగించుట సంకల్పము, ప్రియునియందర్పితమగు మనస్సుగలదగుటను నిద్రలేకుండుట జాగరము, నిద్రానాశముచేతను చింతాపరంపరచేతను జీర్ణించుట కృశత, స్రక్చందనభోజనాదులయందు స్పృహలేకుండుట యరతి, తనప్రియుని గుణములనుజెప్పి తత్సంయోగాభిలాష సఖిజనమెదుట ప్రకటించుట లజ్జాత్యాగము. ప్రియునుద్దేశించి తత్సమాగమవిషయములగు మాటలనుబలివించి శరీరము దెలియకుండుట మూర్ఛ, అత్యంతమోహయుక్తనై యప్పటికిని ప్రియసమాగమము లేకుండిన మృతినొందనది చరమావస్థ. ఇవి మోహముచేతను స్త్రీపురుషులకు బుట్టెడి యవస్థలు.

నను స్వీయా పరకీయా సాధారణా ఇతి త్రివిధా నాయికాః తాసాం బాహ్యాభ్యంతరసురతసుఖం తుల్యమేవ కిమర్థం స్వీయాయాస్సంభోగసంభ్రమాడంబరమాత్రమత్రోక్తమితిచేత్తదవిచారితరమణీయమిత్యుచ్యతేస్మాభి శ్లోకచతుష్టయేన॥ అకీర్తికరమస్వర్గ్యమనాయుష్యమితిస్ఫుటం। పరదారాభిగమనం శ్రుతిస్మృతివినిందితం। యథాస్వదారారక్ష్యాంతే తథైవాన్యాంగనా అపి। ఇతిమత్వా త్యజేత్సుబుద్ధిః పరదారాభిమర్శనే। పరద్రవ్యం యథాచోరా యత్నాదత్యంతభీతితః। హరంతి చ తథాచాన్యాం విటా విషయచేతసః। తస్మిన్నవసరే బాహ్యాభ్యంతరరతేస్సుఖం। కథం భవేచ్ఛ వేద్యావిదుఃఖ మత్యంతభీషణం॥ తదుక్తం వసంతతిలకే॥ దిశిదిశివిలోలనయనం సహసా సహసేతి సరససల్లాపం। అవిగళితనీవిబంధం తస్కరసురతం నమామితస్వాంగ్యా ఇతి॥ పరదారాభిగమన నిషేధం ప్రబ్రూతే శ్రుతిస్స్మృతిపురాణేతిహాసైః॥ నపరదారాన్గచ్ఛేదితి శ్రుతిః। నహీదృశమనాయుష్యం లోకే కించనవిద్యతే। యాదృశం పురుషస్యేహ పరదారోపసేవనం॥ పరదారాభిమర్శేషు ప్రవృత్తాన్నౄన్మహీపతిః। ఉద్వేజనకరైర్దండైశ్చిహ్నయిత్వా ప్రవాసయేత్॥ భర్తారం లంఘయేద్యాతు స్త్రీజాతిగుణదర్పితా।

తాంశ్వభిఃఖాదయేద్రాజా సంస్థానే బహుసంస్థితే॥ పుమాంసం దాహయేత్పా
పం శయనేతప్త ఆయసే। అభ్యాదధ్యుశ్చకాష్ఠాని తత్రదహ్యేత పాపకృదితిమ
నుః॥ మానసమపి పరదారగమనం నిషిద్ధతయా వివక్షితం విష్ణుపురాణే॥ పర
దారాన్నగచ్ఛేతమనసాపికదాచన। పరదారగతిఃపుంసాముభయత్రాపిభీతిదా।
ఇతిమత్వాస్వదారేషు ఋతుమత్సుబుధోవ్రజేదితి॥ స్కాందపురాణేప్యుక్తం॥ కో
ధర్మఃకఃపరోలోకః కామాంధానాందురాత్మనాం। నైహికో నపరోధర్మో న
బంధుర్నపరంధనం। న్యక్కుర్వంతివిషీదంతి బాలవృద్ధాస్తథాస్త్రియః। జారం
దృష్ట్వా జనాస్సర్వేయథాచోరప్రవాదినమితి॥ రతిర...స్యాపి పరకామినీరతి ర
నీతిరితి చౌర్యవద్దర్శయతి. సంకేతితస్థలంప్రాప్తాంనిర్భీకఃపరకామినీం। యభేద
సకృతీధీమాన్త మసావృతరాత్రిషు॥ ధర్మేచార్థేషుకామేషు భార్యాంనాతిచరా
మ్యహం। ఇతివైవాహికేకాలే గుర్వగ్నిద్విజసన్నిధౌ। శపథఃకారితఃపుంసా తం
త్యక్త్వాన్యాంస్త్రియంవ్రజేత్। పాతకీభవతీత్యేషాభాషావేదేషు దృశ్యతే। శ్రీమ
హాభారతావౌతుపుంసఃకామోధికస్త్రియాః। ఇతీరితం మునీంద్రైశ్చ లోకేప్యస్మి
న్దృశ్యతేఽథా। అతృప్తస్సన్యథాదారేష్వమాన్...మయతేపరాం। తథాభర్తృ
రిచాతృప్తాపరమిచ్ఛతికామినీ। ఇత్యాత్మనోపమాంకృత్వా స్వదారనిరతో భ
వేత్॥ ప్రబూత్సత్యంకతరోంగనానాం దోషోస్తి యోనాచరితో మనుష్యైః।
ధాష్ట్యేన్యనపుంభిఃప్రమదానిరస్తాగుణాధికాస్తాస్సునాత్రచోక్తం॥ బ్రాహ్మ
ణాఃపాదతోమేధ్యాగావోమేధ్యాస్తుపృష్ఠతః। అజాశ్వాముఖతోమేధ్యాస్త్రి
యోమేధ్యాస్తుసర్వతః॥ స్త్రియఃపవిత్రమతులంనైతాదూష్యంతికర్హిచిత్। మా
సిమాసిరజోహ్యాసాందుష్కృతాన్యపకర్షతి। జామయో యాని గేహాని శపంత్య
ప్రతిపూజితాః। తానికృత్యాహతానీవ వినశ్యంతిసమంతతః॥ దంపత్యోర్వ్య
త్క్రమేదోషస్సమశ్శాస్త్రేప్రతిష్ఠితః॥ నరానవమవేక్షంతే తేనాత్రవరమంగ
నాః॥ బహిర్లోమ్నాతుషణ్మాసా న్వేష్టితః ఖరచర్మణా। దారాతిక్రమణేభిక్షాం
దేహీత్యుక్త్వావిశుధ్యతి॥ పరాశరేణగీతోయశ్లోకస్తంవచ్మిశృణ్వతాం। యథా
భూమిస్తథానారీతస్మాత్తాంనతుదూషయేత్। అహోధార్ష్ట్యమసాధూనాం
నిందతామనఘాస్త్రియః। ముష్ణతామివచోరాణాం తిష్ఠచోరేతిజల్పతాం॥

ఓయీ స్వీయా, పరకీయా, సాధారణలను నాయికలందు బాహ్యా
భ్యంతరసురతసుఖము సమమగుచుండ స్వీయా సంభోగసంభ్రమాడంబరము
మాత్రమిచట నింతవిస్తరించితి రేయనిన నాయికాత్రితయ సంభోగసౌఖ్యసమా
నోక్తి యవిచారితరమణీయమని శ్లోకచతుష్టయముచే వివరించుచున్నాను.

పరస్త్రీగమనము కీర్తిని, స్వర్గమును, ఆయువ్యమును నశింపజేయునని స్ఫుటముగ శ్రుతిస్మృతులందు నిందింపబడియున్నది. తనభార్యలెట్లు రక్షింపబడు దురట్లన్యాంగనలుగూడ రక్షింపబడవలయునని తెలిసి పరదారగమనబుద్ధినివిడువవలయును. చోరులెట్లుశంకితులగుచు బ్రవేశింతురట్లువిటులన్యగృహమందు బ్రవేశించి ముందనక్రిందదెలసిన దనకుదారుణదుఃఖముగునను భీతితో బాహ్యాభ్యంతరరతిసుఖము నెట్టియనుభవించగలఁడు? మరియును వసంతతిలకమను టీకవిషయమందునజెప్పబడెను. పదిదిశలందున జలించు నేత్రములు గలిగి వేగము వేగముగ నిమ్మనుసరససల్లాపములతో నీవీబంధమైనను విగళితముగని కామినీతస్కరసురతమునకు దండమని- పరదారాభిగమనము నిందితమను శ్రుతిస్మృత్యర్థములనువివరించుచున్నారము.

పరదారనొందగూడదనిశ్రుతి- పురుషునకు పరదారగమనమువంటి యనాయువ్యకరమగునది లోకమందేదియు లేదని- పరదారగమనప్రవృత్తిగల బురుషులను రాజు భయంకరముగదండించి మదనసదనసదృశచిహ్నమును వదనమందునగాల్పించి దేశమునువాటింపవలయునని- దర్పితురాలైనస్త్రీ భర్తనుల్లంఘించి వ్యభిచరించునాస్త్రీని బహుజనులుగల సభాస్థలమందు శునకములచే గరిపింపవలయునని- పరదారాభిగమనముజేయు పురుషుని గాలినయినపశయ్యయందువేయించి కట్టెలువేసి యాపాపాత్ముని గాల్చవలెననువు. మానసమగు పరదారగమనమైనను నిషిద్ధమనివిష్ణుపురాణమందుజెప్పబడెను. పరదారగమనము పురుషులకిహపరభీతిప్రదము గావున మనస్సుచేతనైనను పరస్త్రీగమనము తలచరాదిట్లు దెలిసి ఋతుకాలమునందు స్వదారలతో భోగింపవలయునని- పరదారలందుకామాంధులగు దురాత్ములకు ధర్మము పరలోకము ఐహికము బంధువులు ధనము ఇవియేవియునుండవు. అట్టివానిజూచిన బాలవృద్ధస్త్రీజనులందరునుదిట్టెదరు- దుఃఖించెదరు- సర్వజనమును చోరునిజూచి నిందించినట్లుజారునిజూచి నిందించుదురని స్కాందపురాణము.

రతిరహస్యమందును బరకీయారతి నీతికాదనియును చౌర్యమువంటిదనియును జెప్పబడెను. సంకేతస్థలమునొందించినబరస్త్రీనికుశలుడైనను బుద్ధిమంతుడైన నంధకారబంధురరాత్రియందైననుభయములేనివాడై యెవడుభోగించును?

ధర్మార్థకామములందు భార్యను నేనతిక్రమించనని వైవాహికకాలమందు ద్విజగుర్వగ్నిసన్నిధిని పురుషునిచే శపథము చేయ్యబడెను. దానినివిడచి పరస్త్రీసంగమమొనర్చిన పాతకియగునని యీమాట వేదములయందుజూడబడుచుండె

ను. శ్రీమహాభారతాదిగ్రంథములయందు పురుషులకంటె స్త్రీలకధిక కామమని శ్రేష్ఠులగు మునులచే జెప్పబడెను. లోకమందునగూడ జూడబడుచుండెను.

పురుషుడు దానెట్లు స్వదారయందునదృష్టి నొందక నితరస్త్రీ నిచ్ఛయించునో అటులనే స్త్రీగూడ స్వపురుషునివలన దృష్టి లేకుండిన బరపురుషుని బరిగ్రహించునని తనసామ్యమునేదలంచి పురుషుడు స్వదారపరుడై యుండవలెను. పురుషులకంటెనధికదోషము స్త్రీలయందేమియున్నదో సెప్పవలెను. స్త్రీ పురుషులకంటె గుణాధికులని మనువుగారు సెప్పినారు. పురుషులు ధార్ష్ట్యముచేత స్త్రీని త్యజింపుదురు. బ్రాహ్మణులపాదములు గోవులపృష్ఠములు గుఱ్ఱముల యొక్క మేకలయొక్క ముఖములు స్త్రీలశరీరమంతయును బవిత్రమనియును సాటిలేని పవిత్రత స్త్రీలకుగలదు. ప్రతిమాసమును రజస్రావము వారల దుష్కృతమును బోగొట్టుచున్నది. స్త్రీలెవరిగృహమందుసత్కరించబడక శపింపుదురో వారిగృహములు కృత్యాహతములూవలెను నశించును. దంపతులన్యోన్యమన్యధానటించుటచే దోషము సనముగనే శాస్త్రమందు నిరూపించబడినది. పురుషులు స్త్రీలను తమకంటె తక్కువగా జూతురుగాని స్త్రీ పురుషునికంటె శ్రేష్ఠము. లోమములు పైకినపడేటిగా డేదచర్మమునుగట్టి కప్పబడి యారునెలలు భైక్షమాచరించిగాని దారాతిక్రమణమును జేసినవాడు శుద్ధినొందడు.

పారాశరీశ్లోక మొకటిజెప్పెదనువినవలెను. భూమివలె స్త్రీ పవిత్రత కలది గావున దూషించరాదనిరి. దోషరహితలగు స్త్రీలను దూషించెడి యసాధువుల ధార్ష్ట్యమునుగూర్చి యాశ్చర్యపడియెదము. దొంగిలిచుండెడివాంగలు తామితరులను నిలువుదొంగయని గర్జించుచు భర్జించినటులుండెను.

సాధారణా చాతుర్వర్ణ్యసాధారణా। పణ్యస్త్రీ యథాపణే సర్వైర్వస్తు క్రమేణ వశీక్రియతే తద్వన్మూల్యపజీవిన్యపి కామార్థం నీచాయ కుష్ఠాద్యనిష్టారిష్టరోగిష్ఠాయ చాంధకుబ్జపంగ్వాదిభ్యస్స్వశరీరమర్పయతి తస్యాఅధరం జాతినీతికులాచారధర్మజ్ఞః కోపినచుంబతీతి భర్తృహరిణాభిహితం॥ తద్యథా॥ జాత్యంధాయచ దుర్ముఖాయచ జరాజీర్ణాఖిలాంగాయచ గ్రామీణాయచ దుష్కులాయచ గళత్కుష్ఠాభిభూతాయచ। యచ్ఛంతీషు మనోహరం నిజవపుర్లక్ష్మీలవశ్రద్ధయా పణ్యస్త్రీషు వివేకకల్పలతికాశస్త్రీషు రజ్యేతకః॥ కశ్చుంబతి కులపురుషో వేశ్యాధరపల్లవంమనోజ్ఞమపి। చారభటచోరచేటకవిటనటనిష్ఠీవనశరావమితి॥ వృషలీఫేనపీతస్య నిశ్వాసోపహతస్యచ। తస్యాంచైవ ప్రసూతస్య నిష్కృతిర్నవిధీయత ఇతి॥ వృషల్యధరరసపాననిశ్వాస సేవనాపత్యోత్పాదనేనై

కదాపి ద్విజస్య శుద్ధిర్నోపదిశ్యత ఇత్యాహ మనుః॥ వృషలీలక్షణముక్తం స్కాందే నగ్నఖండే॥ చండాలీబంధకీవేశ్యారజస్థా యా చ కన్యకా। ఊఢా యా చ సగోత్రా స్యాద్వృషల్యః పరికీర్తితాః। యః కరోత్యేకరాత్రేణ వృషలీసేవనం ద్విజః। తద్భైక్షభుగ్జపన్నిత్యం త్రిభిర్వర్షైర్విశుధ్యతి॥ ఏకరాత్రేణేతి సకృత్సేవనే ప్రాయశ్చిత్తముక్తమసకృద్యది నివృత్తిర్నాస్తీతి మనువచనముత్యావిరోధః॥

అత్రాహ మితాక్షరాకారః। వేశ్యాఖ్యా కాచిజ్జాతిరనాదిర్వేశ్యా యా ముత్కృష్టజాతేస్సమానజాతేర్వా పురుషాదుత్పన్నా పురుషసంభోగవృత్తిర్వేశ్యేతి బ్రాహ్మణ్యాదివల్లోకప్రసిద్ధిబలాదభ్యుపగమనీయం నచ నిర్మూలేయం సిద్ధిః॥ స్మర్యతే హి స్కాందపురాణే॥ పంచచూడా నామ కాచనాప్సరాస్తత్సంతతిర్వేశ్యాఖ్యా పంచమీ జాతిరితి। అతస్తాసాం నియమేన పురుషపరిణయనవిధి విధురతయా సమానోత్కృష్టజాతీయపురుషాభిగమనే నాదృష్టదోషో నాపి దండః తాసు చానవరుద్ధాసు గచ్ఛతాం పురుషాణాం యద్యపి న దండస్తథాప్యదృష్టదోషోఽస్త్యేవ। స్వదారనిరతస్సదేతి నియమాత్॥ పశువేశ్యాభిగమనే ప్రాజాపత్యం విధీయత ఇతి ప్రాయశ్చిత్తశ్రవణాచ్చేతి నిరవద్యమితి। తదవిచారిత దృష్టదోషాభావోక్తిరితివదామోవయమిదం సదృష్టాంతం పరంపరయా దృష్టదోషం దర్శయామః॥

శౌచాచారహీనమస్పృశ్యమమేధ్యం రోగదూషితం। మూత్రోపలిప్తలాక్షాదిపుత్రికామివశోభనం। వివేకినః ప్రపశ్యంతి హేయం వేశ్యాకళేబరం। తదేవ రమతే మూఢో విట్కీట ఇవ రంజయన్॥ అర్థానర్థస్తు ప్రథమో దేహదూషణరుక్తతః। ద్యూతం తతస్తలోపత్త్ర ద్రవ్యసేవనమిష్యతే। ద్రవ్యహీనే తు చోరత్వం వేశ్యాసంగమజం ఫలం॥ చౌర్యేణ రాజదండస్స్యాద్దృష్టదోషమతో విదుః॥ ధర్మఖండే స్కాందే తు యద్వేశ్యాగమనే స్మృతం। తద్దృష్టదోషం ప్రబ్రూమో శృణ్వంతు స్వస్థబుద్ధయః। అంగ నిదృష్ట్వా వేశ్యాయాః కథం మోహవశంగతః। అస్పృశ్యం ప్రథమం విదిశౌచాచారవివర్జితం। దుర్గంధస్రావిసచ్ఛిద్రం జారస్త్రీణాం కళేబరం। జరారోగాదిభిర్వ్యాప్తం పిత్తశ్లేష్మవిదూషితం। దేహదూషణరోగస్థ మాపదశ్రేయసాం గృహం। వ్యాధిభిర్దేహనాశస్స్యాద్వ్యసనైరర్థనాశనం। పరనాశో ధర్మహాన్యా కులనాశశ్చతుష్టయాత్। సర్వం తృణమివాభాతి దుర్జనే స్త్రీవిమోహితే॥ తద్ధితం కర్తుకామేన స్వర్గార్థీ చోరతాం వ్రజేదితి॥

రతిరహస్యేపి వేశ్యాగమనమతీవానర్థమితి సమర్థయతి॥ కలక్వణితకంకణారణితమేఖలాకింకిణీవిశాలజఘనస్తనారణితరత్నభూషోజ్జ్వలా। విగంతసహితేక్షణా ప్రసవక్లుప్తవేణీభరా గతాధికతరత్రపా గతభయైవ వారాంగనా॥

సా వేశ్యా ద్రవిణప్రియా న్యా ప్రియం న తు యత్ప్రియా। తేన త్యాద్రవిణం తాసాం తాసు మయాధారముత్సృజ్య॥ వాగ్విస్రీపిక కైర్విలోకనశతైస్సంతర్జనైస్సస్మితైః క్రీడైరాషణసంప్రతత్రపులికిభిః కృత్వావశం నాయకం। హృత్వా తస్య సమస్త వస్తునిచయం త్యక్త్వా తతస్సృంనరం సేవంతే నిధనం వ్యాధైవసతతం వారాంగనానాం రతిరీతిః॥

సాధారణయన నాలుగువర్ణములవారికిని సామాన్యస్త్రీ. ఈపణ్యాంగన బజారులోని వస్తువుసు క్రయధనమిచ్చి యెట్టివాడైన తనవశము జేసికొనునో అట్లేవిని కాచముకైనను నీచునకు కుష్ఠాద్యనిష్టరిష్టరోగిష్ఠులకు నంధకుబ్జపంగ్వాదులకును దనశరీరము నమ్మికొని వారివశమును జేసును. కులాచారధర్మజ్ఞుడగు నెవడు వారాంగనాధరచుంబనమును జేయునని భర్తృహరి. జాత్యంధుడు దుష్టమగుముఖముగలవాడు ముసిమిచేజీర్ణమగు సర్వావయములు గలవాడును నాగరికుడుగానివాడును కులహీనుడు కుష్ఠాదిరోగములచే నవయవములు దెగిపడుచుండపీడితుడగువాడును ఇట్టిహేయస్వరూపులగు నెట్టినీచజనులకును మనోహరమగు తనశరీరమును డబ్బుయందగునాసచే నమ్మికొనుచు వివేకకల్పలతాచ్ఛేదమునకు శస్త్రధారలవలెనుండు పణ్యస్త్రీలయం దెవడనురక్తుడగును. వేశ్యాధరపల్లవ మెంతమనోహరమై గనుపడినను చారులు చోరులు భటులు విటులు నటులు మొదలగువారుమియనమర్చిన ఛీకు డానువలెనుండునని దెలిసి సత్కులీనుడగు నెవడు చుంబనము జేయగోరును. వృషలీవనితాధరపానము చేసి దానినిట్టూర్పుచే నుపహతుడై దానియందు సంతానముగనిన వ్రాబానకు శుద్ధిలేదని మనువు. చండాలి, జార, వేశ్య, రజస్వల, కన్యక, తనగోత్రమందు బుట్టినస్త్రీ, వీరలు వృషలీశబ్దవాచ్యలని స్కాందపురాణము. ఒకరాత్రియందేద్విజుడు వృషలీసంసర్గనొందునట్టివాడు నిత్యము భిక్షాన్నభోజియై జపించుచునుండిన మూడుసంవత్సరములకు శుద్ధుడగును. ఏకరాత్రిశబ్దముచే నొకమారు సంసర్గనొందినయని తాత్పర్యము. అనేకమారులట్టిపాపము జేసిన ప్రాయశ్చిత్తములేదనిన మనువచనార్థమునకు విరుద్ధములేకుండును.

ఈవిషయమై మితాక్షరకారులు సెప్పిరి. వేశ్యానామకమగు నొకజాతియనాదిగానున్నది- అది వేశ్యయందు తనకంటెనుత్కృష్టజాతియైన సమానజాతియైనగలిగినబురుషునివలనబుట్టించబడి సంభోగముప్పత్తిగాగల వేశ్యయనిబ్రాహ్మణీ మొదలగువాటివలె లోకమందు ప్రసిద్ధిబలమువలన బోల్చదగియున్నదిగానియిది మూలములేనిదిగాదు- స్కాందపురాణమందు పంచచూడయను నప్సర

స్సంతతి వేశ్యయను నైదవజాతియగుచున్నదని చెప్పబడెను గావున వేశ్యలకు ని యతమగు నొకపురుషుని వివాహము జేసికొనుట లేనందున స్వసమానోత్కృష్ట జాతీయులగు పురుషుల సాంగత్యముచే నదృష్టదోషమును దండమును లేదు. ఆవే శ్యలు వకరియావరణలోనివారు కారు గావున వారలను బొందిన పురుషులకును ఆ లోచింపగా దండము లేదు. అయినను అదృష్టదోషము కలిగియున్నది. సర్వదా స్వ దారనిరతుడై పురుషుండవలయునని నియమమువలన పశువేశ్యాభిగమన దో షనివృత్తికి ప్రాజాపత్యవ్రతము ప్రాయశ్చిత్తము విధించబడియున్నది గాన పైని జెప్పినది నిష్కళంకమయ్యున్నది. అదివిమర్శించనివారికి రమ్యమయ్యున్నది. దృ ష్టదోషాభావోక్తి యని- సదృష్టాంతరముగా పరంపరచే దృష్టదోషము వివ రించుచున్నాము.

శౌచాదరహితము, అస్పృశ్యము, అపవిత్రము, రోగదూషితముగావు న హేయమగు వేశ్యాకళేబరమును రంపపుపొట్టు, గజాశ్వాదివిష్ఠలు మొదలగు వాటిచే బురదచేజేసి పైనిలక్కబూసిన చక్కనిబొమ్మవలె వివేకముగలవారలు జూచి విడుతురు. మూఢుడు దీనియందు విట్కీటమువలె రంజనమునొంది రమిం చును. ముందుగా ధననాశము- అటుపైని దేహదూషణకరమగు రోగము- అ టుపైద్యూతము- పిమ్మట మాదకద్రవ్యసేవనము- తమద్రవ్యము నశించినమీద ట చోరత్వము- దానిచే రాజదండనము- వేశ్యాసంగఫలమిట్టిది గావున నిది దృష్ట దోషమని దెలియదగును. స్కాందమందలి ధర్మఖండమందు వేశ్యాగమనవిషయమై యేది చెప్పబడెనది దృష్టదోషమని చెప్పుచున్నాము బుద్ధిమంతులువిందురుగాక.

వేశ్యాంగములను బూచి యెట్టుగా మోహవశుడగునో మొదట నా వేశ్యా శరీరము శౌచాచారవర్జితము గావున నస్పృశ్యము- దుర్గంధముగా స్రవించు క్షుద్రక్రిములతో గూడినది గదా? జారస్త్రీకళేబరము ముదిమి, రోగము మొదలయి నవాటిచే వ్యాప్తమై పైత్యశ్లేష్మాదిదూషితమై దేహదూషణ రోగము గలిగి యాపదలకును ఆశ్రయమునకు నాలయమైయుండును. రోగములచే దేహనాశ ము, వ్యసనములచే ధననాశము, ధర్మహానిచే పరనాశము, సాంకర్యముచే కు లనాశనము, ఈనాలుగును వేశ్యాశ్రయముచే సంభవించును. వేశ్యాస్త్రీలోలు డగు దుర్జనునకు తనసత్కర్మాదికము గడ్డిపరకవలె దోచుచుండును. దానిహి తవుకొరకు ధనార్థియై కొసకు చోరుడగును. రతిరహస్యమందున వేశ్యాగమన ము మిక్కిలి యనర్థకరమని జెప్పెను.

అవ్యక్తమధురమగు రోయు కంకణములును గంటల యొడ్డాణమును ర

స్త్నాలంకారములను గండపత్రలగు జఘనస్థలమును గర్బిగుప్పటను దిగంతి ముఖప్రసన్నదుకలిత ఫలమును పుష్పసంధరితమగు వేణీభరమును లజ్జాభావ ముగలిగిన వారాంగన నిర్భయురాలై యుండును. అట్టి వేశ్య ధనప్రీతిచే ప్రియు ని నటింపజేయును. ఆప్రియుడు ధనమిచ్చి యావేశ్యలతో మూఢుడై రమించును. చిత్రము! మంచిమాటలచే, చిక్కిలిచూపులచే, దరహాసముచే, తర్జనాదులచే, క్రీడాదులచే, నౌషధమంత్రతంత్రాదులచే నాయకుని వశునిగా జేసి వానిసకలవ స్తువులను రావించి నిర్ధనుడైనబిమ్మట విడచి మరియొకరిని సేవింతురు. వారాంగనారతి వృథామరణమని చెప్పబడియున్నది.

యఃశృఙ్గవాన్సదాచారః కులీనో విజితేంద్రియః । ధర్మాధర్మవివేకజ్ఞ స్స్వభార్యాయాం రమేతసఃఇతి రతిరహస్యే॥ హేమంతేసౌధమధ్యే పరిమళసహితే శైశిరేసద్వనాంతే వాసంతేగ్రీష్మకాలే జలసహితగృహే ధూపయుక్తే ష్మగేహే। వర్షాకాలేశరత్సు ప్రకటవిధుకళాపూర్ణజాలాంతరాళే కళ్యాణీభిర్వధూభిస్సమమతివిరలో నాయకస్సంవసేత॥ అతిస్త్రీసంప్రయోగాచ్చరక్షేదాత్మానమాత్మవాన్। శూలకాస జ్వరశ్వాసకార్శ్య పాండ్వామయ క్షయాః॥ అతివ్యవాయాజ్జాయంతే రోగాశ్చాక్షేపకాదయః। ఆయుష్మంతో మందజరావపుర్వర్ణబలాన్వితాః। స్థిరోపచితమాంసాశ్చ భవంతిస్త్రీషు సంయుతాః॥ త్రిభిస్త్రిభిరహోభిర్హి సమీయాత్ప్రమదాంనరః। సర్వేష్వృతుషుఘర్మేషు పక్షాత్పక్షాద్వ్రజేద్బుధః॥ రజస్వలామకామాంచ మలినా మప్రియాంతథా। వర్ణవృద్ధాంవయోవృద్ధాంతథావ్యాధిప్రపీడితాం। హీనాంగింగర్భిణీంద్వేష్యాం యోనిదోషసమన్వితాం। సగోత్రాంగురుపత్నీంచ తథాప్రవ్రజితామపి। సంధ్యాపర్వస్వగమ్యాంచతథామధ్యందినేషుచ। లజ్జాసమావహేదేశేవివృతేతుద్ధఏవచ। క్షుధితోవ్యాధితశ్చైవక్షుబ్ధచిత్తశ్చమానవః। వాతవిణ్మూత్రవేగీచపిపాసురతిదుర్బలః। తిర్యగ్యోనావయోనౌచ పాప్తశుక్రవిధారణం। దుష్టయోనౌ విసర్గంతుబలవానపవర్జయేత్। శీతసఙ్ఘాతమాత్రంతు మూర్ధావరణమేవవా। స్థితాడత్తానశయనేవిశేషేణైవగర్హితం।క్రీడాయామపి మేధావీహితార్థీ పరివర్జయేత్॥

లింగినీంగురుపత్నీంచ సగోత్రామథపర్వసు। వృద్ధాంచసంధ్యయోశ్చాపి గచ్ఛతోజీవితక్షయః। గర్భిణ్యాంగర్భపీడాస్యా ద్వ్యాధితాయాం బలక్షయః। హీనాంగీంమలినాంద్వేష్యాం కామంవంధ్యామసంవృతే। దేశేఽశుద్ధేచ శుక్రస్య చనసశ్చక్షయోనచేత్। క్షుధితఃక్షుబ్ధచిత్తశ్చ మధ్యాహ్నే తృషితోఽబలః। స్థితస్యహానింశుక్రస్య వాయోఃకోపంచవిందతి। అతిప్రసంగాద్భవతి శోషశ్శుక్ర

తః యావవహః। వ్యాధితస్య బుభుక్షితస్య తృష్యగ్న్యార్త్యా చ జాయతే। ప్రాతశ్చ పశ్చార్ధరాత్రే చ వాతపిత్తే ప్రకుప్యతః। తిర్యగ్యోనావయోనౌ చ దుష్టయోనౌ తథైవ చ। ఉపదంశస్తథా వాయోః కోపః శుక్రస్య చ క్షయః। ఉచ్చారితే మూత్రితే చ రేతసశ్చ విధారణే। ఉత్తానేన భవేచ్ఛీఘ్రం శుక్రాశ్మర్యాస్తు సంభవః। సర్వం పరిహరేత్తస్మాదేతల్లోకద్వయే హితం। శుక్రం చోపస్థితం మోహాన్న సంధార్యం కథంచన। వయోరూపగుణోపేతాం తుల్యశీలాం గుణాన్వితాం। అధికా మోభికామా స్తు హృష్టో హృష్టామలంకృతాం। సేవేత ప్రమదాం యుక్త్యా వాజీకరణబృంహితః। భక్ష్యస్సశర్కరా క్షీరం రసిక సరసైవ చ। స్నానం సవ్యజనం స్వాపో వ్యవాయాంతే హితాని త్వతిసుశ్రుతే॥ ఉపదంశో నానారూపం వదా॥ హ్యాదో గదుష్కృతమలాఖిలలోనరాణాం దోషాఖిలత్సుతిభవాదుపదంశరోగాః॥ పాండుశ్వాసారోచకభగ్నహిక్కా ... డకాసాహ్యా దృజాస్సోపదంశాః॥ త్యక్తస్త్రీసంగమస్య వ్రతమతిభజతః స్త్రీసంగమాద్యాం ప్రసూతాం దుష్టాం వా యోనిమన్యాం పశుమలినతరాముజ్ఝితక్షాళనస్య। దుష్టాంభస్స్త్రీక్షకేశోత్కరనఖదశనాఘూతతస్త్రీక్షలేపాదోధాన్యుత్రస్య కోపా విదధతి కుపితా జాఃహీనో లింగరోగాన్॥ వాతోపదంశే వివిధా రుజా స్యాద్దాహః ... రాభశ్చ యథుశ్చ పిత్తాత్। స్నిగ్ధోతికంఠూః కఠినః కఫేన రక్తేన రక్తస్రుతిక్షణకోతః॥

పురుషార్థేష్వర్థకామౌ రోగస్తే బహుశోభనా ధర్మమోక్షౌ నిరాలంబబ్రహ్మానందరసాశ్రయా। విషయాన్ ధ్యాయతే చిత్తం వశం నో యాతి కస్యచిత్। అభ్యాసపాటవే నైవ వశం దుర్ధ్యాన దేభవత్। కామార్థే తన్మయో భూత్వా పశ్చాజ్జ్ఞానముపాభవేత్॥ ఆత్మా సహైతి మనసా మన ఇంద్రియేణ స్వార్థేన చేంద్రియమతిక్రమ ఏష శీఘ్రః। యోగోఽయమేవ మనసః కిముగమ్యమస్తి యస్మిన్మనో వ్రజతి తత్ర గతోఽయమాత్మా॥ ఆత్మాయమాత్మనిగతో హృదయేఽతిసూక్ష్మే గాఢోచ్చలేన మనసా సతతాభియోగాత్। యోఽయం విచింతయతి యాతి స తన్మయత్వం యస్మాదతో మునివరైః కథితోఽతికామః॥ కామయజ్ఞ ఇతి ప్రాహుర్గృహిణామేవ సర్వదా। అనేన లభతే పుత్రం సంసారార్ణవతారకం॥ అథోచ్యతే ద్వితీయోఽయం రసో బ్రహ్మైక్యబోధకః। తద్వశోత్పన్నరాగాచ్చ గ్రహణం రససేవనం। యథోపలీషు గాంగేయ సారం జ్ఞాతుం ప్రకర్షతి। ధర్మావిరుద్ధకామేన తథా బ్రహ్మరసస్య చ। తస్యానందస్వరూపస్య సాక్షాత్కారే ... ః। ధన్యో ... వమానందసుఖమాప్నోతి శాశ్వతం।

ధర్మాధర్మజ్ఞానము కలవాడు, సదాచారసంపన్నుడు, జితేంద్రియుడు, పుణ్యాత్ముడనగువాడు స్వభార్యాగమనమును జేయునని రతిరహస్యము. హిమంతర్తువునందు పరిమళసహితమగు సౌధమందున్ను శిశిరర్తువునందు ద్యానవనమధ్యమందు వాసంత గ్రీష్మర్తువులందు ధారాజలగృహములందును వార్షిక దివసములందు ధూపయుక్తములగు వెచ్చనిగృహములందు శరదృతువులందు నిర్మలమగు చంద్రకళలచే నంతటా వ్యాపింపజేయుగవాక్షములుగల గృహములందును మంగళయుక్తులగు స్వస్త్రీలతో నిర్మలుడును సమమతిగలవాడునగు నాయకుడు గూడియుండవలెను.

నియమించబడిన ఇంద్రియములుగల జనుడు విశేషముగా స్త్రీలయొక్క సంబంధమువలన దనను సంరక్షించుకొనవలెను. స్త్రీలను సర్వదా గూడియుండుటవలన శూల- దగ్గు, ఉష్ణము, వగర్పు, కృశించుట, పాండురోగము, క్షయరోగము సంభవించును. స్త్రీలతో నియమముగా కలుసుకొనువారు ఆయుర్దాయముకలిగి ముదిమి వేగము రాకుండును. తేజము, బలము, దృఢమైన వృద్ధి బొందించబడిన మాంసముగలవారునగుదురు. తెలిసినవాడు గ్రీష్మవ్యతిరిక్త సకలఋతువులందును మూడేసిరోజులకు స్త్రీనిబొందవలెను. వేసవియందు పక్షమునకొకసారిబొందవలెను. రజస్వలాస్త్రీని, కామములేనిదానిని, మలినముగానున్నదానిని, ఇష్టములేనిదానిని, అధికవర్ణస్త్రీని, వయోవృద్ధను, రోగములచే పీడించబడినదానిని, అవయవలోపముగలదానిని, గర్భిణీస్త్రీని, ద్వేషముగలదానిని, యోనిదోషముగలదానిని, సమానగోత్రస్త్రీని, గురుభార్యను, యోగినీస్త్రీని, సంధ్యాకాలములయందు, పర్వములందు, మధ్యాహ్నవేళలను, లజ్జకలిగేస్థలములందు, శుభ్రమైయుండనిస్థలములను, ఆకలి రోగము చలచిత్తమునుగలదానిని, వాతవిణ్మూత్రవేగముగలవాడై తృషితుడై దుర్బలుడై పశ్వాదియోనులను రజస్వలగానికన్నియలయోనులను రోగయుక్తమగుయోనులను బలముగలవాడైనను రేతోత్సర్జనమొనర్చదగదు. విశేషముగా రేతస్సునువదలడము రేతఃపతనకాలము నరికట్టడము వెల్లగింతలపరుండియును హితవునుగోరువాడు క్రీడలందైనను రేతస్సును విడుచుటయునిందితము.

ఆయాయి వేషములనుధరించే దాత్యాదిస్త్రీలను గురుపత్నిని సగోత్రిస్త్రీని పర్వకాలములందున తనకంటెవయోధికను సంధ్యలందున బురుషుడురతియొనర్చినయాయువు క్షీణించును. గర్భిణీగమనమువలన గర్భపీడయగును. వ్యాధితోనున్నదానిగమనము బలక్షయకారి. హీనావయవి మాలిన్యముగలది ప్రతి

కూలిని కేవలవంధ్యను ఆవరణలేకుండినచోటను అపవిత్రస్థలమునగూడిన శుక్ల
ము యొక్క మనస్సుయొక్క క్షయమగును. ఆకలితోనున్ను చలచిత్తముతోను
న్ను మధ్యాహ్నవేళలందును రతియొనర్చినవాడు దాహముగలవాడును బలము
లేనివాడునయ్యెను. మరియు నుండినశుక్లమునకు హాని వాతప్రకోపమునున్ను
బొందును. అతిప్రసంగముచేతను శుక్లక్షయకరమైన శోషపుట్టును. వ్యాధితుడ
గువానికి క్లేశాయనురోగము మూర్ఛ మృతియునగును. ప్రాతఃకాలమందర్ధ
రాత్రియందు వాతపైత్యప్రకోపమగును. పశ్వాదియోనులను రజస్వలకానియో
నియందు రోగయుక్తమగుయోనియందు ఉపదంశమనేరోగమున్ను వాతప్రకో
పమున్ను శుక్లక్షయమున్ను గలుగును. విశేషముగ రేతోత్సర్జనమును జేయక
యు మూత్రమును విడచుట రేతస్సునుబంధించుట వెళ్లగింతలపరుండి రేతస్సు
నువిడుచుటవల్లనున్ను శుక్లము రాళ్లవలె ఘనీభవించును. అదిహేతువుచేతను
ఐహికాముష్మికముల కహితమగు పైనిజెప్పినవన్నియును విడవవలెను.

మోహముచేత నుత్పన్నమైన శుక్లమును ధరించరాదు. తనతోతుల్య
మగు రూపవయోగుణశీలములున్ను వాంఛయునుగలిగి హృద్యముగా నలంకరిం
చుకొంటి హృష్టురాలైయున్న స్వస్త్రీయందు శుక్లవృద్ధికరమగు నౌషధముల
నుసేవించినవాడు రతియొనర్చవలెను.

పంచదారతోగలిపినపాలును, లేకపంచదారతోరసద్రవ్యమైనను బుచ్చి
కొనవలెను. స్నానము, విశిష్టగాలి, నిద్రయును వ్యవాయానంతరమునుదుహి
తములని సుశ్రుతమందు జెప్పబడెను.

చతుర్విధపురుషార్థములలో నర్థకామములు రెండున్ను విశేషైహికసౌ
ఖ్యకరములుగా నున బహుజనులకు ఇష్టములవుచున్నవి. ధర్మమోక్షములు రెండు
న్ను నిరాలంబమైన బ్రహ్మానందరసమునకు ఆశ్రయములవుచున్నవి. స్రక్చంద
నాదిభోగములను ధ్యానింపుచుండెడి చిత్తమెవరికినివశ్యముకాదు. అట్టిమనస్సు
నుఅభ్యాసకౌశలముచేతనె మదగజమునువలె కాలక్రమముచేతను వశ్యముగా
జేయవలెను.

మొదటకామభోగరతమై తన్మయుడై పిమ్మట వైరాగ్యముగలిగి జ్ఞాన
మయుడుగావలయును. ఆత్మ మనస్సుతోనున్ను మనస్సుఇంద్రియములతోనున్ను
చక్షుఃప్రభృతీంద్రియములు స్వార్థములైన రూపాదులతోనున్ను శీఘ్రముగాను
క్రమముచేతను సంబంధించును. తత్తదింద్రియద్వారా సకలపదార్థములలో
నూ సంబంధముగలిగియుండును. గనమనస్సునకు అప్రాప్యములేదు. మనస్సు

నుచటికి నడచునో తద్వారా ఆత్మయున్ను అచటికి చేరును. శరీరమందలి హృదయప్రదేశగతమైన యతిసూక్ష్మమగు ఆత్మ నిశ్చలమైన మనస్సుచేతను సంతతయోగాభ్యాసమువల్లను గ్రహించతగినది. ఏపదార్థమును చింతించుదురో వారు తన్మయత్వమును బొందుదురు. గానగృహస్థునకు కామము యజ్ఞమని మహర్షులు చెప్పుచున్నారు. ఇట్టి కామయజ్ఞము చేతను గృహస్థులు సంసారసముద్రమును తరింపజేసే పుత్రులను బొందుచున్నారు.

ఈపైని బ్రహ్మైక్యబోధకమైన బ్రహ్మానందానుభవరూపమైన ద్వితీయ రసము చెప్పబడుచున్నది. శృంగారావస్థయందు ఉత్పన్నమైన రాగము చేతను బాహ్యాభ్యంతర సంభోగాదిన్యాయసేవనము స్వర్ణము యొక్క వన్నాతిశయమును తెలియుకొరకు ముందుగా గీటురాయిపైని గీటుబెట్టి పరీక్షించుటవంటిది గాన ధర్మావిరుద్ధమైన కామము చేతను ముందుగా అనిత్యరసానుభూతి కలవారై పిమ్మట నిత్యమైన బ్రహ్మరసానుభవమునందు ప్రవర్తించుచున్నారు. అటుపైని యానందస్వరూపమైన బ్రహ్మయొక్క సాక్షాత్కారముచేతను ధన్యుడనైతిననుభావనాపూర్వకముగా శాశ్వతమైన బ్రహ్మానందాస్వాదన సౌఖ్యమును బొందుచున్నారు.

భగవానాపస్తంబో మునిర్గృహ్యసూత్రే యః ప్రవాసేచ్ఛుస్స్వజాయాయాం జారరేతోత్సర్గేణ సంకరం భవేత్స్వకులమితి భీతస్సన్వసతి తస్మై పరమకారుణ్యేనోక్తమిదం॥

అసంభవేచ్ఛుః పరేషాగ్ స్థూలా ధారికా జీవచూర్ణాని కారయిత్వోత్తరయాసుప్తాయాస్సంబాధ ఉపవపేత్॥ అస్యార్థః॥ అసంభవేచ్ఛుః పరపురుషాసంభవేచ్ఛుస్స్థూలాయా ధారికాయా జీవంత్యాశ్చూర్ణాన్యస్యైవ కారయితి। ఆధారికా కాళికా సరీసృపవిశేషః యా కీటచరకా నామ। సా చ ద్వివిధా గ్రామ్యా చారణ్యా చ తయోరారణ్యా స్థూలా గ్రామ్యాతస్స్వ జీవచూర్ణాని చర్మాదినా మహతా ప్రహారేణ మార్యమాణాయా భవంతి తతస్తాని చూర్ణాని। ఉత్తరయా ఆజ్ఞామివఛన్నస ఇత్యేతయా। సుప్తాయా భార్యాయాస్సంబాధే యోనావుపవపేత్। ఏవంకృతే సంబాధ ఉపభోగయోగ్యో న భవతి॥

గృహ్యసూత్రమందు సర్వజ్ఞులైన యాపస్తంబమునీంద్రులెవడు ప్రవాసమును జేయదలంచి తనభార్యయందన్య రేతోత్సర్జనము సర్చబడెనేని స్వకులమునకు సంకరము కలుగునను భీతి కలవాడై యుండునో వానికొరకత్యంత దయాళులై యీయోగమును గూర్చి వివరించినట్లు చెప్పె.

పరపురుషసంసర్గదోషభార్యను [illegible] యని [illegible] స్థూలమైన
యిడుపదోకలప్పుడను వర్తించుపోకుండ [illegible] చినూర ఉత్తరయా
ఆజ్యామివధన్వయను మంత్రము చేసెను నిద్రించిన భార్యయొక్క నగవాస్యస్థలద్వా
రమందు లేపన మొనర్చినయెడల యావిధము పురుషునకు పభోగయోగ్యము గాకుండును.

అథయ నాంపరపురుషశంకా వ్యాప్నోతి తదా స్వశుక్లసంభవసిద్ధ్యర్థం భై
షజముచ్యతే॥

సిధ్యర్థేబభ్రుమూత్రేణ ప్రక్షాళయీత॥ అస్యార్థః॥ కపిలాగోమూత్రే
ణసంబాధం ప్రక్షాళయీత॥

పరపురుషసంసర్గసంశయనివృత్తి మైనపైని దన రేతోత్సర్జనముకొరకు
తిరుగ నౌషధము చెప్పబడుచున్నది.

కపిలాగోమూత్రముచేత నా ద్వారమును కడిగివేయవలెను.

అవ్యభిచారిణీభర్త్రోర్న్వాల్లభ్యం భార్యాయాశ్భవితుం తేనైవ స్వగృ
హ్యసూత్రేసూచితమిదం॥

యంకామయేతనాయంమచ్ఛేద్యేత జీవవిషాణే స్వం మూత్ర మానీయ
సుప్తముత్తరాభ్యాం త్రిః ప్రసవ్యం పరిషించేత్॥ అస్యార్థః॥ యం భర్తారం సప
త్న్యాదిసమస్యాం స్యాంవేంద్రియ దౌర్బల్యాదనురక్తం యాస్త్రీ కామయేతాయం భ
ర్తా మత్ మత్తో నచ్ఛిద్యేత అస్మన్మయ్యేవిచ్ఛేదేన స్నేహవాన్స్యాదితి సాస్త్రీ
జీవవిషాణే జీవంత్యాగోర్విషాణే బలాత్పాటితే స్వంమూత్రమానీయ తేన భ
ర్తారంసుప్తం ఉత్తరాభ్యాంపరిత్వాగిరేరమిహామితే తాభ్యాం త్రిః ప్రసవ్యం
పరిషించేత్। అత్రచానీయేతి వచనాత్పూర్వమన్యస్మిన్పాత్రేమూత్రయిత్వా తా
చంక్రత్వా తతో విషాణేనోపనయనం॥

పతివ్రతయగు స్త్రీ భర్తయొక్క ప్రేమను విశేషముగ నొందుటకు యాప
స్తంబులవారిచేత నీయందు గుననివరించిన కృత్యము తమ గృహ్యసూక్తము
నందు సూచన జేయబడెను.

ఇంద్రియవశుడగు యేపురుషుడు తన సపత్నియందనురక్తుడై యుండెనని
తనయందు విశేషవాత్సల్యము కలిగెడి కొరకు జీవించియున్న గోవిషాణమును
బలాత్కారముగదీసి భార్య వేరొక పాత్రయందదివరకు మూత్రించి శోధన మొ
నర్చికొని యామూత్రమును గోవిషాణమందునించి నిద్రించియున్న భర్తకు చు
ట్టూ మూడుపర్యాయములు ఉత్తరాభ్యాం పరిత్వాగిరేరమిహామితేతాభ్యాం మ
నే మంత్రమునుచ్చరించి పరిషేచన జేయవలసినది.

స్వప్నఫలాని.

అథస్వప్నఫలాని తచ్ఛాంతివిధీంశ్చ వ్యాఖ్యాస్యామః॥ అథ వారోపగణానంతరం స్వప్నఫలాని స్వప్నప్రపంచదృష్టమనుస్మృత్య భావిశుభసూచకస్వప్నభేదాంశ్చ శుభనివృత్తిహేతుభూతశ్రుతిస్మృతిపురాణేతిహాసాద్యనుగ్రాహకశాంతిప్రకారాంశ్చ ప్రబ్రూమ ఇతిసూత్రార్థః॥

నను శశవిషాణవత్ స్వప్నస్య మిథ్యాత్వేన కథం తత్ఫలానిచ దుష్టఫలనివర్తనోపాయశ్చోచ్యతే। సత్యం మాయాకార్యత్వంస్వప్నస్య నిద్రాజాగరయోస్త్వనుభూతత్వాత్తాసూన్యతావిత్యవదామః। తదవిచారితరమణీయం॥ చక్షురాదీంద్రియైర్జనితార్థవిషయానుభవో జాగ్రత్। స్వప్నోంతఃకరణజన్యానుభవః। జాగ్రత్స్వప్నయోః వాసనాజ్ఞానవిరోధిరూపబీజంసుప్తం। అతస్త్రితయమపిమిథ్యైవ। అస్యత్రయఆవసథాస్త్రయస్స్వప్నా ఇతిశ్రుతేః। స్వప్నావస్థాయాంతజ్జనితసుఖదుఃఖాద్యనుభూతింమన్యతే సత్యమితి। నతుప్రబోధే। తజ్జాగ్రదవస్థాయామనుభూతం తజ్జ్ఞానావస్థాయామైంద్రజాలికవన్మన్యతేజ్ఞానీ। తథాచశ్రుతిః॥ ఆనందమంతర్నిజమాశ్రయంతం మాయాపిశాచీ మవమానయంతం। ఆలోకయంతంజగదింద్రజాలమాపత్కథంమాంప్రవిశేదసంగం॥ మాయోపాదానకరణరూపసుషుప్తిరపి తథావిధఇతి తథ్యం। జాగరాదిష్వస్వేతోయమాత్మా తేభ్యోవ్యతిరిక్తవస్తుతఏవసత్యం। సత్యంజ్ఞానమనంతం బ్రహ్మేతి శ్రుతేః॥ మనఃకేవలంస్వప్నజాగ్రదవస్థోపాదానకారణమితి॥ స్మృతిఃప్రత్యక్షమైతిహ్యమనుమానశ్చతుష్టయం। విశిష్టశిష్టసంమతం। మనసా హ్యేవ పశ్యతి మనసా శృణోతీత్యాదిశ్రుతయః॥

వ్యావహారికీ పారమార్థికీ ప్రాతిభాసికీతి త్రివిధాసత్తా॥ కటకమకుటాద్యర్థక్రియాకారిత్వం వ్యావహారికత్వం। యావద్దర్శనం తావత్కాలస్థాయిత్వం ప్రాతిభాసికత్వం। కాలత్రయాబాధ్యత్వం పారమార్థికసత్యత్వం। ఉక్తాస్మాభిః పారమార్థికీ।జ్ఞానకాలస్థాయ్యపిస్వప్నదృష్టంవ్యావహారికశుభాశుభసూచకత్వేనానుభవసిద్ధం అతః అనుమానప్రమాణగమ్యం। దుస్స్వప్నారిష్టనివారక శాంతిజపతపోహోమాద్యుపదేశక శ్రుతిస్మృతి రూప శబ్దప్రమాణకం॥ మాయామాత్రంతుకార్త్స్న్యేనానభివ్యక్తస్వరూపత్వాదితిబ్రహ్మసూత్రం॥ అస్యార్థః॥ అనాదిమనోగతాన్సంస్కారాన్స్వేచ్ఛామాత్రేణేశ్వరఃప్రదర్శయతివాస్యేనసాధనేన సమ్యగనభివ్యక్తస్వరూపత్వాత్। బ్రహ్మాండపురాణేచ॥ మనోగతాంస్తు సంస్కారాన్స్వేచ్ఛయాపరమేశ్వరః। ప్రదర్శయతిజీవాయ సస్వప్న ఇతి గీయతే

ఇతి। సాధనానంతరాభావేపి భావాభావసూచకత్వేనచేశ్వరో దర్శయతి। యదాకర్మసుకామ్యేషు స్త్రియంస్వప్నేషుపశ్యతి। సమృద్ధింతత్రజానీయాత్తస్మిన్స్వప్ననిదర్శన ఇత్యాదిశ్రుతే॥

స్వప్నఫలములు.

ఇటుపైని స్వప్నఫలములను దుష్టస్వప్నశాంతివిధులను జెప్పుచున్నాము.

దారోపగమానంతరమందు స్వప్నప్రపంచదృష్టములగువాటి ననుసరించి శుభాశుభములను అశుభనివృత్తికి శ్రుతిస్మృతిపురాణేతిహాసములయందు జెప్పబడిన శాంతివిధులను జెప్పుచున్నామని సూత్రార్థము.

ఓయి శిష్యులకిల్లకొమ్మువలె అబద్ధమగు స్వప్నము శుభాశుభసూచకమనియును దానియశుభనివృత్తికి శాంత్యుపాయమును జెప్పుచున్నామనుటయెట్లనిన వివరించెదము.

స్వప్నము మాయాకారియనుట సత్యము. నిద్రాజాగ్రదవస్థలనుభూతములగుటవలన సత్యములని జెప్పుచున్నారమదియును విచారించక రమ్యము. చక్షురాదీంద్రియములచే విషయానుభవము జాగ్రదవస్థ. అంతఃకరణజన్యానుభవము స్వప్నావస్థ. ఆరెంటికిని వాసనాబీజమై జ్ఞానవిరోధిరూపము సుషుప్తి గావున నీమూడవస్థలు నసత్యములె. ఈసంసారియగు జీవునికట్టియవస్థలు మూడును స్వప్నములవంటివై మూడునివాసస్థానములగుచున్నవని శ్రుతి. స్వప్నావస్థయందగు సుఖదుఃఖానుభవమపుడు సత్యముగానే తెలియును గాని మేలుకొనినయపు డింద్రజాలమువలె దెలిసికొనుచున్నాడు. ఇందుకు శ్రుతి. స్వానందమును లోపలనాశ్రయించి యాశయనుపిశాచి నవనాశించి లోకమునింద్రజాలమువలె నాలోచించునసంగుడనగు సన్నాపద యెటులొందునని- మాయ ముఖ్యకారణముగాగలసుషుప్తియు నిట్టిదే- సత్యము. జాగ్రదాద్యవస్థలతో గూడినయాత్మయీయవస్థాత్రితయముకంటె వ్యతిరిక్తమగు వస్తువిదియె సత్యము బ్రహ్మము సత్యజ్ఞానానందస్వరూపమని శ్రుతి. స్వప్నజాగ్రదవస్థలకు మనస్సె ముఖ్యకారణమని- వేదము ప్రత్యక్షము ఇతిహాసము అనుమానము నీనాలుగును యోగ్యులగుశిష్టజనులకు సంమతమగు ప్రమాణము.

మనస్సుచేతను వినుసీయర్థముగలవి మొదలగు శ్రుతులు వ్యావహారికీ, పారమార్థికీ, ప్రాతిభాసికీ యని ప్రకారత్రయమయ్యున్నది. కటకమకుటాదిప్రయోజనక్రియను జేయునది వ్యావహారికసత్తా- ఎంతపర్యంతము రజ్జువందుసర్పజ్ఞానముండు నంతమట్టుకనుభూతమగు నాస్వప్నస్థితి ప్రాతిభాసికసత్తా. శ్రు

ల్తుతియమందును బాధించబడక నెప్పటివలె నేకరీతినుండునది పారమార్థికసత్తా. పూర్వమందె పారమార్థికసత్తాస్వరూపము మాచే జెప్పబడెను. స్వప్నమందున జూడబడిన వస్తువు స్వప్నమున్నంతకాలము మాత్ర ముండినదైనను వ్యావహారిక శుభాశుభములను సూచించేదగుట యనుభవ సిద్ధమయ్యున్నది. ఇందువలన ననుమాన ప్రమాణ గమ్యమగుచున్నది. దుస్స్వప్నమువలన బుట్టిన యరిష్ట శాంతికై జప హోమాదులను జెప్పెడు శ్రుతి స్మృతి రూపశబ్దప్రమాణము గలదై యున్నది. అనాదిగా మనోగతములగు సంస్కారములను స్వేచ్ఛామాత్రమునచే యీశ్వరుడు జూపించుచున్నాడు గాని మరివకసాధనముచేగాదు. లెస్సగాస్ఫుటముగాని స్వరూపముగలదాటవలెయని బ్రహ్మసూత్రార్థము. బ్రహ్మాండపురాణమందును మనోగతమగు సంస్కారములను స్వేచ్ఛచే పరమేశ్వరుడు జీవునకు జూపించుచున్నాడు. ఇదస్వప్నమని జెప్పబడుచున్నది. సాధనాంతరములేకున్నప్పటికిని కలిమిలేములనుసూచించేదిగాస్వప్నము ఈశ్వరునిచే జూపించబడుచున్నది. ఎట్లుకామ్యకర్మలయందు స్త్రీలనుస్వప్నమందుజూచిన సమృద్ధియగునని యాస్వప్ననిర్ణనవిషయమై తెలియదగుననిశ్రుతి.

స్వప్నోద్వివిధః ఇష్టఫలోనిష్టఫలశ్చేతి॥ అథసుస్వప్నసూచితఫలప్రమాణాన్యుచ్యంతే॥ వాతకంపైత్తికంస్వప్నం కఫజంచింతితంత్యజేత్। స్వప్నేతిపైత్తికపశ్యేత్తుంగాద్య్యోమలంఘనం। స్వర్ణరత్నాగ్నిమాల్యాని స్వప్నే పశ్యతి వాతకే। సరత్తోయావగాహాదశుక్లంపుష్పంకఫోద్భవే। అభీప్సితంవా దృష్టంవా చింతితంతముదాహృతం। దృష్టంనశక్యతేవక్తుం యన్నిబంధంతుతంత్యజేత్। త్రిద్వేకవర్షాన్మాసాత్ఫలంయామక్రమాద్భవేత్। పక్షాదుషసిసప్తాహాత్ఫలంస్వప్నోరుణోదయఇత్యాత్రేయః॥

యస్సూర్యాచంద్రమసోర్బింబం గ్రసతేసమగ్రమపిపురుషః। కలయతి దీనోపిమహీం ససువర్ణాంసార్ణవాంనియతం॥ యోమానుషీయ మామిష మాత్మీయంవామానవస్సార్ద్రం। స్వేచ్ఛంఖాదతిస్వప్నే సామ్రాజ్యంరాజ్యమాప్నోతి॥ ప్రాసాదస్యశృంగే భుక్త్వాపస్తరతి తోయధేర్గాధం। దాసాభిజనేజాతో మనుజపతిగ్గాయతేమనుజః॥ లింగచ్ఛేదే లభతే సౌభాగ్యంచ సుయోషితః పురుషః। యోనిచ్ఛేదేలభతే యోషావరపూరుషానులంభఫలం॥ ఛిద్యేత యస్యజిహ్వా శస్త్రైః కేనాథవాస్వప్నే। క్షత్రియపురుషోరాజా శేషస్తువిశేషోధిపతిః॥ యోమానుషస్యమస్తకచరణభుజస్యాపి భక్షణంకురుతే। రాజ్యం కనకసహస్రం తదర్థమాప్నోత్యసందిగ్ధః॥ మద్యంసహ్యోమాంసం రుధిరంవసాం స్వాదయతేలభతే।

తాభ్యాముంగాభ్యాంగోయస్యభవేత్తస్యధనవృద్ధిస్స్యాత్॥ నళినీదళేషుభక్తో మ
ధ్యేసలిలాశయేపరమాన్నం। ఘృతఖండయుతంభుంక్తే భూజ్యస్సచ రాజ్యమా
ప్నోతి॥ మూత్రంవాశుక్రశోణితంపిబతినగర్హితేతదైతేషాం। యస్యావలోకనమ
నులేపనంచతస్యాపివృద్ధిస్స్యాత్॥ భక్షయతిచవీక్షతేశుభఫలకుసుమాన్యతాన్య
వాప్నోతి। స్వప్నేతస్యముహుర్గృహాగణా లుంపంతిఖలు లక్ష్మీః॥ ఆరోహ్యధను
ర్మౌర్వీరవనిర్భరసకలదిగ్వలయం। యోహంతిశత్రుసైన్యంప్రాప్నోతి ససంప
దంసపది॥ భక్షయతి క్షైరీయంప్రాసాదక్షీరవృక్షస్థః। యస్సకరజతపాత్రే ప్ర
కథ్యతేపార్థివపదంతస్య॥ నగనగరగ్రామవనైస్సహితాంభూమింసముద్రసహి
తాం। ఉత్తరతియోజానుభ్యాంనీచోపాచిరేణసనృపస్స్యాత్॥ యోవేలా మధి
రోహతితస్యానుత్తరతిభృశమభిన్నా। యానాత్ప్రాప్యప్రవాసమాసాద్య
తత్కృత్యస్సపునరాయాతి॥ మ్రియతేవి రేణపురీషంయఃపిబతిపిషంనిర్భయఃపురుషః।
ఉపచీయతేసభోగైర్రోగైస్సంత్యజ్యతేసద్యః॥ యోరక్తాభ్యక్తాంగస్స్వప్నేవివా
హామీక్షతేదక్షః। జగతిధనధాన్యలక్ష్మ్యాన్నృపలక్ష్మీస్తముపలక్షయతి॥ రుధిరధు
నీషునిమజ్జనమథవాపానంయస్యరుధిరేణ। రుధిరస్నానం గాత్రస్యభృశం భ
వతిధనధాన్యం॥ యస్స్వయమభిధావతిస్వప్నేయద్వాభిద్యతేచశిరః। లభతేక
నకసహస్రం సభూమిభోగాంశ్చభూమిపతేః॥ యానాసనభావంసగోపియో
షిత్తనుంచయోలభతే। తౌవర్ధతేసార్థం కుటుంబవృద్ధ్యా సహబుద్ధ్యా॥ ఆరు
హ్యమత్తకరిణందేహాసమన్వంచయుధ్యతేయుధియః। యద్యజాయతేనభీతో ధృ
వంతస్యలాభస్స్యాత్॥ మూత్రపురీషైఃపురుషస్స్వప్నేయస్స్వపతితిప్తసర్వాం
గః। మధ్యేశ్మశానమభయం ప్రాప్నోతి కళత్రపుత్రరాజ్యాని॥ పార్థివ ఇతి యః
ప్రధితఃప్రథమంచోపస్తతోధనంయాతః। ధ్రువమనుసరతిస్వప్నే సబుధ్యతేప్రా
జ్యరాజ్యాయ॥ యోయాతిదిశముదీచీం ప్రాచీంవా గౌరగోయుతంయానం। అ
ధిరూఢోజాగర్తిచబాఢంతస్యార్థలాభస్స్యాత్॥ అంగప్రత్యంగయుతా నఖరో
మవివర్జితాతనుర్యస్య। వృద్ధింసమేతితం నరమనుసరతికళత్రమివ లక్ష్మీః॥ యః
ప్రాతఃపయసిముదా ఖేలన్ ద్వారంచ తస్యవివృణోతి। వ్యసనాత్ప్రముచ్యతే
సౌ త్వరితంప్రాప్నోతి ధనధాన్యం॥ అజ్ఞాతనిబిడనిగళైర్గోభుజబంధేన బధ్యే
త। భవతిసుతస్తస్యపునఃపదంప్రతిష్ఠాంచ కష్టేన॥ నిమ్నాత్కూపాత్త్రోయాద్గ
ర్తాదుదధిర్వాతస్థలంభితః। దిష్ట్యాసమేధయావా సమేధతే వివిధధాన్యేన॥ ఖా
దంతివేష్టయంతిచ యంస్వప్నేమశకమక్షికాదంశాః। ఆప్నోతిప్రేషితమపిసయో
షితోవిత్తమచిరేణ॥ సరిత స్సరాంసి కమలాన్యుద్యానా న్పర్వతాం స్తథా సా

ధాన్। యఃపశ్యతిశోకార్తో శోకేనసముచ్యతేత్వరితం॥ నవధాన్యైఃపత్రఫలప్ర
సూనైఃపూర్యతేవక్షైత్రైః। యస్యస్వప్నేసయాతిం సంప్రాప్నోతిశ్రియం మహా
తీం॥ పీతంఫలంప్రఫూతం రక్తంఫలందీయతేహ్యేషాం। కనకస్యభవతిలాభస్స
పద్మరాగస్యవాతేషాం॥ పశ్యతిసకళకమలాం శుచిచేలాముత్తమాం సనా
రీం। లక్ష్మీస్సరస్వతీవా తస్యప్రకటీభవతినియతం॥ శుభ్రాంగరాగమండన వస
నందధతీ సయువా నాయువతీ। యంపరిరంభతిస్వప్నే భవతి శ్రేస్తస్య సర్వతోభి
ముఖీ॥ కర్ణేకుండలయుగళం ముక్తాహారో గళే శిరసిముకుటం। యస్యాంగదం
భుజయోగేమహీంమహీయ్యాసింసపాలయతి॥ శుభ్రాంబరతా శోచనరోదనపరి
దేవనాని మరణంవా। యస్యస్వప్నేససుఖంలభతేఖలుసర్వతోభిముఖం॥ ఇందు
సమైస్సితకుసుమైరుపహారంయోగృహాంగణేధత్తే। నరపతిలక్ష్మీః కురుతే కింకర
తాంస్వయంతస్య॥ శ్వేతేమణిపర్యంకే యోమణిసింహాసనే సముపవిశతి। పుర
మైస్సహాప్తవేష్టైస్సకలశుభంజాయతేతస్య॥ దేహోవాసోవసనం యస్యప్రా
సాదమాసనంశయనం। జ్వలనజ్వాలాకులితం తస్యశ్రీస్సర్వతోభిముఖీ॥ యోవా
సోభిరదక్షైర్భక్షైఃపరివేష్టితస్స్వప్నే।దహనేనదహ్యతేఖలు సశ్రీయోభా
జనంభవతి॥ యఃకోశభవంపుష్పం ఫలంచ భక్షయతి వీక్షతే లభతే। కాంతాని
కేశలానిచ సవిందతే సంపదంసపద॥ వృష్టినిపాతంబహుళం ఛాయాకుసుమై
ర్యుతంనగైశ్శ్యామలం। జ్వలదనలంయఃపశ్యతి భవేద్ధ్రువంతస్యవశ్యాశ్రీః॥ శకునించ
శుష్కంవాయస్స్వప్నేసనుధిగన్యబుధ్యేత। రూపవతీంసతులంభతే కాంతాంస
పరిచ్ఛదాంనియతం॥ గోవృషమానుషకుంజరతురగప్రాసాదశైలశృంగాణి। ఆ
రుహ్యాపిబతిసలిలం బుధ్యేతతదైవస్యపతిస్స్యాత్॥ శిరసిజ్వలినీకేతుర్గ్రామపరీయ
స్థితోజాగరితః। సద్యోసాసప్తదినైర్మనుజస్సామ్రాజ్యమాప్నోతి॥ యః ఫణివృ
శ్చికకీటశ్శ్వాపదవిహంగైర్వితుద్యతేవశ్యం। నఖలుహృదిభవతిభీత స్సవిత్తమాసా
దయేత్సద్యః॥ శాంతేపయసిస్నానంఖేలనమవగాహనంకురుతే। పూర్ణాబంధుజ
నైస్సహాతస్యభవేద్రాజ్యధనవృద్ధిః॥ మాతాపితరౌదేవాన్స్వాధూన్నృపతీంశ్చ
వీక్షతేమర్త్యః। ముక్తోరోగాద్రోగీవిజయోభవతిధ్రువంహివిపరీతే॥ సితవిహగ
స్సితతురగస్సితమాతంగస్సితభవనానియః। పశ్యత్యారోహతిగిరిశృంగంయోవ
నస్పతింఫలితం। సఫలం చింతితమచిరాత్తస్యభవేత్తాన్యస్యసందేహః॥ క్షీరద్రు
ఘమధిరోహతిబహుళఫలంచ ఘనచ్ఛాయం। జాగర్తిచపదత్రస్తస్స్వప్నేప్రా
ప్నోతిశయనాని॥ స్వప్నేధ్వజశత్ర్వాన్నగజరథదేవాయతనమంచకాదీనాం। వీక్షణ
మధిరోహణాన్యాంధనవృద్ధయేభవతి॥ ప్రాకారబంధయానకకాంచనతోరణ

సితాతపత్రాణాం। దర్శనమప్యధిరోహో ధాన్యకరో భవేన్నృణాం॥ శై
లాగ్రగ్రహతారాణాంతటిత్వపామృపామితభాసాం। గర్జిత సజలఘనా
నాం ప్రదర్శనంశుభకరంభవతి॥ పానంజలధినదీనాం తరణంచ విలుంపనం ప్ర
సూనానాం। భక్షణమపూపాదీనాం యఃకురుతేభవతి తస్యశివం॥ మృణ్మయ
భాండావాప్తేర్ధనధాన్యతాపశుప్రాప్తిః।ఘూమితలంస్యాద్భూమేస్లాధాన్యం
త్రిస్యమంత్రత్వం॥ పశుగోదోహంస్వముఖేనాపరివాదనంచయఃకురుతే। హ
సనంనిజపత్నీనాం ససంపదాయుజ్యతేసపది॥ మిత్రాణాంబంధూనాంస్వజనా
నాంచ గురువేషాణాం। వీక్షణమథమాలానాంధారణమిష్టంనృణాంస్వప్నే॥యో
వృషముత్తుంగసురభిమాతంగఖగపతీన్స్వప్నే। పశ్యత్యారోహతిలభతేధనంశు
భంభవతి॥ సింహాసనరత్నమయప్రాసాదనృపసురవిమానానాం।వీక్షణము ధ్యా
రోహణంచ భవతివావృద్ధయేపుంసాం॥ ఓదనదధిదుగ్ధానాందర్శనమశనంధనాప్త
యేభవతి। భక్ష్యాణామపరేషామపి పరమాన్నస్యచస్వప్నే॥ కలహంస బాష
సారసచాతకసితికంఠచక్రవాకానాం। ఆలోకసంనినాదఃపుంసాంధనధాన్యదో
భవతి॥ శుకశారికాచకోరక పారావతబోధకక్రౌంచానాం। ఘనసంపత్తినిమి
త్తంప్రదర్శనంభవతిశబ్దోపి॥ యశ్శ్వేతేస్వహస్త్యగారామిషపుష్పనికరేషు। తస్య
ధనధాన్యవృద్ధిస్సిద్ధిర్వాభవతిసకలస్య॥ క్షేత్రాన్యాసవనాని ద్విజరాజమస్యాగ
గురూన్దేవాన్। యస్స్వప్నేపశ్యతిఘనసన్నైస్వసతేసభ్యంతం॥ స్వప్నే సంప్రాప్తాని
శాకరదినకరయోస్సుహోదయంగతయోః। యస్యాద్యాస్సంస్యాద్రాజ్యశ్రీరాజతే
తస్య॥ వృక్షంసమీక్షతేయఃఫలితంవాపుష్పితంవాప్యారోహతే। ఫలితేచింతితమసి
రాత్పుష్పితేత్వర్థసంవిత్తం॥ యఃపశ్యతిసర్వజ్ఞాంవిగళితేపూజాంస్వదేవతాం
వాపి। తస్యభవేద్ధనలాభోవిపులతరాబుద్ధిసిద్ధిరపిచ॥ స్వప్నే బడబాంక్రౌంచీం
లబ్ధ్వాయస్సపదిజాగర్తి। విందతిసధనాంకన్యాం ప్రియంవదాం సదసం వాసః॥
పిబతిస్నిగ్ధందుగ్ధం భాండస్థితం సఫేనంయః। స్యాత్తస్య సోమపానం నియతం
మాంగళ్యమన్యదపిచ॥ లాభేప్రదర్శనేవాగోధూమానాం ధనాగమః పుంసాం।
యజ్ఞాగమోయవానాంవిద్యాధిగమస్సర్షపాణాంస్యాత్॥ నృపావిప్రాగావో
దేవాఃపితరశ్చలింగినస్స్వప్నే। యద్యద్వదంతిపురుషంతత్తత్తథ్యంతథైవస్యాత్॥
ధ్వజభుజసంఘారోహోజపాతరువల్లిగుల్మరోహణంభూమౌ। స్యాద్యస్యసోపి స
త్యంసతతంసంపూజ్యతేచలక్ష్మ్యా॥ సితవిహగైస్సితతురగైర్భవతిహయస్యదిగ్గ
మనం। త్రిదశవిమానైశ్చతథాసమహీమురరీకరోతికృత్స్నాం॥ యఃపశ్యతిచా
త్మానంస్వప్నేఘనసంవియత్యతిగాఢం। ధూమాయుతంవా సరస్తస్య విఘాతిర్మ

హతీభవతి॥ క్షేత్రేవారివిమోక్షో దర్శనలాభేచజాతధాన్యానాం। ఏషాంభవతిస్వప్నేహావనిశుభమావహతి తేషాం॥ గ్రహసంఖ్యానంచతథా పుంసాంసంపత్తిసుఖహేతూ। గమనమగమ్యస్త్రీణాంయద్భక్షణమగమ్యవస్తూనాం॥ స్వప్నేమృగవిహగానాంవారిస్థా మీనశంఖశుక్తీనాం। క్రమణంచేద్భవతిధ్రువంకళ్యాణకరంసదాపుంసాం॥ గ్రసనంవసుధారాయా జలసేతోర్బంధనం విధత్తే యః। వ్యాళస్యమౌళిగ్రహణంభవతిశుభంతస్యమనుజస్య॥ విద్రుమవల్లీ శంఖాన్శుక్తీముక్తాకపర్దకాన్యతః। యఃపశ్యతివిందతివా సవిత్తమాప్నోత్యచిరేణ॥ కేయూరహారమకుటగ్రైవేయకకంకణాంగుళీయాని। యఃకర్ణాభరణంవాలభతేపశ్యతివాతస్య॥ నందావర్తస్వస్తికదీపపతాకాకుసుమమృత్తికాదూర్వాః। మాంగళ్యాన్యపరాణ్యపియఃపశ్యతితస్యభవతిశుభం॥ వ్యంజనశృణికలశభాజన ముకుటధ్వజచామరాతపత్రాణాం। లాభస్స్వప్నేశరీరస్పర్శోవావృద్ధయేపుంసాం॥ కేళిర్విలాసినీభిర్వస్త్రాలంకారమండనయుతాభిః। యస్యచకన్యాలాభశ్శుభసంపత్తిర్భవేత్తస్య॥ కాముకచక్రాదీని స్వప్నేశస్త్రాణ్యథాతధారాణి। పశ్యత్యథ లభతేయఃస్వక్రీడతి మేదినీచక్రే॥ కలధౌతకనకరూప్యమరకతవైడూర్యవజ్రశోణమణీన్। నార్యఃపశ్యతిలభతేవా శుభలాభోభవతి తస్య భృశం॥ మానతులాభాండానాంశయనాసనధాన్యవస్త్రాణాం। స్వప్నేశుభాయలాభో దర్శనమపి శస్తమేతేషాం॥ షష్టికశాలితండులముద్గకణాన్యోయుగంధరాన్నానం। పశ్యతి లభతేభుంక్తేప్రజాయతే తస్యధనధాన్యం॥ స్వప్నేదర్శనలాభోవీణాయా వాదనం యదిస్యాత్॥ యోవ్యవహితవత్తూర్యరవంశృణోతిసంపద్భవేత్తస్య॥ వాపీకూపతటాకగ్రామారామేషుయఃపరిభ్రమతి। దేవగృహేషుస్థానం రచయత్యచిరేణ తస్యశుభం॥ సర్వజ్ఞప్రతిమాయాంయాత్రాస్నపనోపహారపూజాదీన్। యోవిదధాతిస్వప్నేతస్యభవేత్సర్వతోవృద్ధిః॥ లక్ష్మీం సరస్వతీంవా దినోపాంతేవిబుధ్యతేప్రీతః। యోమంత్రిదేవతావాధ్రువంభవేత్తస్య ధనధాన్యం॥ స్వప్నేపి యూషరసంపురుషోయఃపిబతిదేవతాదత్తం। ఆరోహతిగరుడంవా వహతిమహీం సువర్ణార్ణవయుతాం॥ సురభిప్రసూనమాలామమ్లానాంవీక్ష్యతేయోలభతే। నిక్షిపతికంఠపీఠే నృపలక్ష్మీస్స్వయంవృణుతే॥ ఆజ్యంప్రాజ్యంస్వప్నేయోవిందతివీక్షతేవశస్తస్య। తస్యాభ్యవహరణంవాక్షీరాత్తైనైవసహాశస్తం॥ గీతధ్వనిహాసితసింహనాదహయహేషాః। యోభృశమాకారయతి ప్రజాయతేతస్యశుభలాభః॥ మేరుగిరౌకల్పతరౌ భవనస్థానంకరోతివిలసతివా। శాద్వలభూమిం పశ్యతి సుఖధనసంపద్భవేత్తస్య॥ పుంనాగనాగకేసరచంపకశిరీషనికరాణాం। కుసుమ

ఫలసంకులానాం పరిదర్శనంశోభనంస్వప్నే॥ కదళీఫలబదరీఫలదాక్షిమ నారంగ మాతులుంగానాం। స్పర్శనదర్శనవిటపారోహణకుసుమఫలావాప్తిరపిశోభనం స్వప్నే॥ ఏలాలవంగవల్లీకర్పూరఫలాని సురభిగంధీని। జాతీఫలంచ పశ్యతి యస్స్వాదయతి తస్యభవతిశివం॥ ప్లక్షశ్రీఫలబిల్వన్యగ్రోధకపిద్థపాదపాస్స్వప్నే। అపరస్తుక్షీరతరుస్తత్ఫలలాభాశనంచశివం॥ ముచిళింద జాతివిచకల నవమల్లికా ప్రసూనాని। యోలభతేపశ్యతివాతస్యశివంసజాయతేసతతం॥ ఇక్షులతాతాం బూలీదళానిభక్షయతివీక్షతేలభతే। యస్యమనుజస్యస్వప్నే హస్తగతం తస్య ధనధాన్యం॥

స్వప్నము రెండుప్రకారములు ఇష్టఫలదమని యనిష్టప్రదమని ఇటుపైని సుస్వప్నసూచితఫలములను జెప్పుచున్నారము.

వాతపైత్యశ్లేష్మవికారములవలనను చింతాసాంతత్యమువలననుబుట్టిన స్వప్నములకు ఫలములేదు- గావున వాటిని విడువవలయును. పైత్యోద్రేకము వలనబుట్టినస్వప్నము ఉన్నతమగుగిరులను గగనమును దాటినట్లగును. బంగారు రత్నములను వహ్నిని జూచినట్లును వాతాధిక్యమువలన గనబడును. నదీజలమున మునిగినట్లును తెల్లనిపుష్పములను జూచినట్లునగు స్వప్నముకఫోద్భవము- కోరబడినవస్తువు జూడబడినదియు కనబడుస్వప్నము చింతితోద్భవము. స్వప్నమందగుచరితము జెప్పుటకుశక్యముగాకుండునట్టి దానికి ఫలములేదు- స్వప్నము మొదటి జామునందైన మూడుసంవత్సరములకు రెండవజామునందైన వత్సరమునకును ఉషఃకాలమందైన నొకపక్షమునకు నరుణోదయమందైన నేడుదివసములకును ఫలమగునని యాత్రేయులు.

సూర్యచంద్రుల తేజస్సునంతను మింగినట్లయిననాపురుషుడు దీనుడైనను సువర్ణార్ణవాదియుక్తమగు భూమికధిపతియగును- మనుష్యమాంసమును తన మాంసము నైనను బచ్చిది స్వేచ్ఛగ బుచ్చికొనిన సాంమ్రాజ్యపదవినొందును. సౌధాగ్రభాగమందు భుజించి సముద్రోదకమును తరించినట్లు స్వప్నమైన బురుషుడు దాసకులమునబుట్టినను నరపతియగును- లింగఛేదమగునట్లు స్వప్నమైన బురుషుడుతన భార్య యొక్కసౌఖ్యము నొందును- యోనిఛేదనమైనట్లు స్వప్నమైన స్త్రీతనభర్తతోమిగులసౌఖ్యమునొందును.

శస్త్రముచే జిహ్వాచ్ఛేదమగునటులైన క్షత్రియుడు రాజగును. ఇతరులుమిగుల నాధిపత్యమునొందును. నరశిరోమాంసము దిన్నట్లయిన రాజ్యమును, పాదముల మాంసముదినినట్లయిన సువర్ణ సహస్రమును, భుజముల మాంస

ముదిసినట్లయిన నేనూరు సువర్ణములలాభము నొందును. మద్యమును పచ్చిమాంసమును రక్తమును మెదడును దినినట్లయినను వీటిని బూసికొనటులయినను ధనవృద్ధియగును. చెరువులో తామరాకుపైని పరమాన్నము ఘృతఖండయుక్తముగ భుజించినటులయిన బూజ్యుడై రాజ్యము నొందును. మూత్రమును శుక్లశోణితములను దాగి యసహ్యాపడకుండినటులైనను వంటికి బూసికొనునటులైనను జూచినటులైనను వృద్ధియగును. ఫలములనుభక్షించినట్లు పుష్పములను బూచినటులైనను వాడిగృహమునుపట్టకుండ లక్ష్మీసమృద్ధి యగును. ధనస్సు నెక్కు పెట్టి గుణధ్వనిచే దిక్కులుపిక్కటిలజేయుచు శత్రుసైన్యము సంహరించునటులైన శీఘ్రముగ సంపదనొందును. మేడమీదనైన పాలచెట్టుపైననుండి కనకరజతపాత్రలందు క్షీరసంబంధమగుదాని భక్షించిన రాజసంపద నొందును. నగ నగర గ్రామ వనసముద్రములతోగూడ భూమిని జానువులతో దాటినటులైన నీచుడైనను రాజగును. నావపై నెక్కి యీయొడ్డునుంచి యావలయొడ్డుకు సముద్రమునుదాటి జేరినటులైన ప్రవాసముజేసి యొకమాసమునకు కృతార్థుడై వచ్చును. ఒకవీరునిచే దాను జంపబడినటులైనను బురీషమును విషమును భక్షించినటులైనను నిర్భయుడై దాగినటులైనను భోగసమృద్ధిగలిగి రోగములనపుడేవిడవబడును. రక్తముచేతడసిన శరీరముగలవాడైనను పెళ్లిపెద్దయినటులైనను ధనధాన్యసమృద్ధమగు రాజ్యలక్ష్మినొందును. రక్తనదియందు మునుగుచు రక్తపానముజేసినటులైనను శరీరమందు రక్తము స్రవించినటులైననుధనధాన్యసమృద్ధియగును. తనపేరును దాజెప్పినటులైనను దనశిరస్సు పగిలినట్లయినను ధనధాన్యసమృద్ధిగలిగి సువర్ణసహస్రమొందును. రాజైన భూమిని భోగముల నొందును. స్త్రీ పురుషుడైనట్లును బురుషుడు స్త్రీయగునట్లును స్వప్నమైన కుటుంబవృద్ధిగలవాడగును. మదకరినెక్కి యొకనితోయుద్ధమొనర్చినటులై భయముబుట్టకుండిన శాశ్వతమగు లాభమునొందును. మూత్రపురీషలిప్తాంగుడై శ్మశానమధ్యమందు వాటియందున బవళించినటులై భయమునొందకుండిన కళత్రపుత్రరాజ్యసౌఖ్యమునొందును. తానురాజైనట్లు పిదప చోరుడైనట్లు ధనము నొందినట్లును స్వప్నమై మేలుకొనిన ప్రాజ్యమగు రాజ్యమొందును.

తెల్లనిగోయానమునెక్కి తూర్పుదిశకైనను, యుత్తరదిశకైనజనుచు మేలుకొనిన యధికధనలాభమగును. కేశనఖరహితమైన సర్వావయవ సంపన్నమగు నేవనిశరీరముస్వప్నమందగపడు వాడు వృద్ధినొంది కళత్రమువలె లక్ష్మిచే ననుసరించును. ప్రాతఃకాలమందు జలమందాడుచున్నటులైనను యచటినుంచి

యొద్దకువచ్చినట్లైన వ్యసనములనుంచి నివృత్తుడై ధనధాన్యసమృద్ధినొందు ను. శృంఖలాబద్ధుడై బాహుబంధన యుక్తుడగు నట్లైన వానికి పుత్రప్రాప్తియు రాజ్యలాభమును గలుగును. కష్టముచే ప్రతిష్ఠనొందును. లోతుగలనూతి వలన నుదకము వలన గర్తము సముద్రము తటాకము మొదలగునవి- వీటివలన భయము గలవాడయి బుద్ధిపూర్వకముగానయిన నవశుడైనను లేచి స్థలము నొందినటుల స్వప్నమయిన ధాన్యాభివృద్ధియగును. దోమలు యీగలు యుదలగు నవి శరీరము నాచ్ఛాదించి భక్షించుచున్నట్లైన వాడు భృత్యుడయినను భార్యాసుఖము ధనసమృద్ధియు నొందును. నదులు సరస్సులు పద్మాలు ఉద్యానములు పర్వతములు మేడలు వీటిని శోకార్తుడెవడుస్వప్నమందున జూచునో వాడాశోకము వలన విముక్తుడగును.

నవ ధాన్యముల చేతను పత్ర ఫల పుష్పముల చేతను వజ్రముల చేతను పూర్ణము లగు పాత్రలను జూచినటులయిన గొప్ప సంపద నొందును. పచ్చని దొమ్మని ఫలము తనకొకరిచ్చినట్లు స్వప్నమైన పద్మరాగయుక్తమగు సువర్ణలాభమగును. విలాసకనులము, శుభ్రవస్త్రము గల యుత్తమస్త్రీని జూచినటులయిన లక్ష్మీలాభమైనను సరస్వతీ లాభమైనను గలుగును. తెల్లని గంధమాలంకారము వస్త్రము వీటిని ధరించి యావ్వనము గలస్త్రీ స్వప్నమందెవని కౌగలించునో వానికి లక్ష్మీప్రాప్తియగును. కర్ణములందు కుండలములు కంఠమందు ముక్తాహారను తలను కిరీటము భుజములందంగదములు యెవనికి ధరించినటులగునో వాడు విస్తారమగు భూమిని బాలించును. తెల్లని వస్త్రము గట్టినట్లును దుఃఖించినట్లును రోదనము జేసినట్లును విలపించినట్లును తాను మృతి నొందినట్లును స్వప్నమైనవాడు సుఖము నొందును. చంద్రుని భంగిని తెల్లనగు పుష్పోపహారము తమ గృహాంగణమందు ధరించినట్లు స్వప్నమైన రాజ్యలక్ష్మీకింకరియై ప్రాప్తించును. రత్నశయ్యయందు పరుండినట్లును- సింహాసనమందు తగిన వేషముగలపురుషుడు కొలువు కూర్చుండినటులైనను సకల శుభములనొందును-దేహమునధరించిన వస్త్రమున తనమెడను ఆసనమున శయ్యను అగ్నిజ్వాలలగపడిన లక్ష్మీప్రాప్తియగును. ఎవడు శుభ్రమగు శ్రేష్ఠవస్త్రములచేతను జుట్టబడి వహ్నిచే గాల్చబడినట్లు స్వప్నమైనవాడు శ్రేయమునొందును. పట్టుబట్టపుష్పము ఫలము మనోహరములగు వీటినిధరించినట్లును భక్షించినట్లు నివి దొరకినటులైనను స్వప్నమైనవానికి సంపదగలుగును. అధికమగు వర్షము, ఛాయ, పుష్పములును గల వృక్షములతో గూడిన బర్వతము ప్రజ్వలించుచుండిన వహ్ని వీటిని స్వప్నమం

దు జూచినవానికి లక్ష్మీవశ్యయగును- పక్షినైన పుష్పకమునైన నెక్కినట్లు స్వప్నమైన మేలుకొనిన రూపవతి సాలంకారయు నగునువతినొందును. గోవృషభము నరుడు గజమశ్వముమేడ శైలశృంగము వీటినధిష్ఠించి జలపానము జేసినట్లైన మేలుకొనిన వేగమె నరపతి యగును. తలపైని మండుచున్న ధ్వజముండగా గ్రామమందు దిరుగుచున్నట్లు స్వప్నమైన మేలుకొనిన నేడుదినములకు సామ్రాజ్యమొందును. పాము తేలు కీటకము చిట్టపులి పక్షులు వీటిచే కరవబడి చిత్తభీతి లేకుండిన వాడధికమగు ధనలాభమును వేగముగా నొందును. నిర్మలోదకమందు స్నానము క్రీడయవగాహనము జేసినట్లైన బంధుజనులతో వానికి రాజ్యధనసమృద్ధి గలుగును- తలిదండ్రులను దేవతలను సాధులను రాజులను స్వప్నమందునజూచిన రోగిరోగములబాయును. నిరోగి విజయము నొందును. పక్షి గుఱ్ఱము గజము గృహము వీటిని తెల్లగ నున్నవిగా జూచిన బర్వతాగ్రమును ఫలములు గల వృక్షమునెక్కినట్లైన జింతితఫలము శీఘ్రముగనొందు నిందుకు సందియము లేదు. అధికమగు ఫలములు నీడగలిగిన పాలచెట్టునెక్కి పదములు వణకినట్లైన మేలుకొనిన మంచిశయ్యాల నొందును. ధ్వజము, శత్రువులు, గజములు, రథములు, దేవాలయములు, మంచకాదులు వీటిని స్వప్నమున జూచిన ధనవృద్ధిగలుగును. ప్రాకారము, యానము, స్వర్ణము, తూణీరము, శ్వేతఛత్రము, వీటిని జూచినట్లైన ధాన్యప్రాప్తిగలుగును. ఉల్కాగ్రహములు, తారలు, మెరుపులు, అధిక తేజస్సులు, గర్జితము, వర్షమును గలిగిన మేఘము వీటినిజూచిన శుభప్రాప్తియగును. సముద్రనదీజలములను ద్రావినట్లు తరించినట్లును స్వప్నమైన మంగళముగును. మట్టికుండ దొరికినట్లైన ధనప్రాప్తియగును. భూమిదొరికినట్లైన భూప్రాప్తియగును. మంత్రము దొరికినట్లైన మంత్రప్రాప్తియగును. గోవులు మొదలగు పశువుల పాలుపితికినట్లును వేణుగానము జేసినట్లును తనపక్షమగువారి సంహారమైనట్లును స్వప్నమైన సంపదగలుగును. మిత్రులు, బంధువులు, స్వజనము, సుందరమగు వేషములను ధరించినవారినిగా జూచినట్లును మాలికలను ధరించినట్లును స్వప్నమైన నిష్టసిద్ధియగును. ఉన్నతములగు వృషభము గోవు, గజము, గరుత్మంతుడు, వీటినిజూచినట్లైన యెక్కినట్లైన ధనమును శుభమును బొందును. సింహాసనమును రత్నమయసౌధమును రాజయానమును దేవవిమానమును వీటిని జూచినట్లైన యెక్కినటులయిన వృద్ధియగును. అన్నము, పెరుగు, పాలు, వీటినిజూచిన దినిన ధనప్రాప్తియగును. భక్ష్యములను పరమాన్నమును దినినటులయిన ధనప్రాప్తియగును- కల

హంస, చమరకాకి, సారసపక్షి, చాతకము, నెమలి, చక్రవాకము వీటినిజూచిన వీటిపలుకులను వినిన ధనధాన్యప్రాప్తియగును. చిలుక, గోరు, చకోరము, పావురము, కోడి, క్రౌంచము, వీటిజూచిన వీటినాదమువినిన ధనసంపత్తి గలుగును. పగటియందైన రాత్రియందైన గృహమందు మాంసమందు పురీషమందు పరుండినట్లు స్వప్నమైన ధనధాన్య కనకవృద్ధియగును. క్షేత్రముద్యానవనము బ్రాహ్మణులు రాజులు గురువులు దేవతలు వీరినిజూచినటులైన నధికముగు ధనము గలుగును. పూర్ణచంద్రుని, సూర్యుని, యుదయించినకాలమందు జూచినటులైన రాజ్యలక్ష్మినొందును.

వృక్షమును ఫలయుక్తమగు దానిజూచిన నుత్తమవిత్తమగును. సర్వజ్ఞుడగువానిని సిద్ధమగుపూజను శ్రేష్ఠదేవతను జూచినటులయిన ధనలాభము బుద్ధిసిద్ధియగును. ఆడగుఱ్ఱమును ఆడకోంగను దైకొని మేల్కొనిన ధనయుక్తయు ప్రియవక్తయునగు కన్యకను మంచిగృహము నొందును. సురగతో గూడి యెక్కిన గు చక్కని పాలకుండయందుండగ త్రావినటులయిన వానికి సోమపానమైనను మిగుల మాంగళ్యమైనను సంభవించును. దొరకడము గాని జూడడముగాని గోధూమములకు ధనాగమము యవలకు యజ్ఞసిద్ధి ఆవాలకు విద్యాసిద్ధి యగును. రాజులు బ్రాహ్మణులు గోవులు దేవతలుపితరులు లింగధారులు వీరు స్వప్నమందగపడి యేమిజెప్పెదరది సత్యమగును. ధ్వజస్థాపనము జేసినట్లు భుజములధికముగ గలిగినట్లు మందారవృక్షము లతలు గుల్మములు వీటిని భూమియందు పాతినట్లు స్వప్నమైన నది సత్యమగును. భుజోత్పత్తికి ఫలము లక్ష్మీప్రాప్తి. గుఱ్ఱములను పక్షులను తెల్లనగువాటిని దేవవిమానముల నెక్కి యొకదిక్కునకు నడచినట్లైన వానికి సకలభూమండలాధిపత్యము గలుగును.

ఎవడు స్వప్నమునం దంతరిక్షమందు మేఘములతో గలసినటులైనను ధూమముతో గూడినటులైనను జూచునతనికధికైశ్వర్యము గలుగును. క్షేత్రమందుదకము ప్రవహించినట్లు జూచిన నాజలము తనకు లాభించినటులైనను వానికి యజ్ఞశుభప్రాప్తియగును. గ్రహములను లెక్కపెట్టినటులైన సంపత్తియు నగమ్యాగమనము నభక్ష్య భక్షణమును జరిగినటులైన సుఖ ప్రాప్తియగును. గరుత్మంతునెక్కినటులైనభూలాభమునొందును. పరిమళపుష్పమాలవాడిపోనిది స్వప్నమందు నగపడిన దొరకిన కంఠమందు ధరించిన వాని రాజ్యలక్ష్మి వరించును. ప్రాజ్యమగు నాజ్యముజూచిననది లాభించిన భోజనసుఖము శ్రీరాదియుక్తముగ నగును. గీతము, హసితము, సింహనాదము, హయహేష, వీటి

సెవడు వినునో వానికి శుభమగును. మేరుగిరియందు కల్పతరువందును నివసించి నట్లైనను పచ్చికబట్టను జూచినట్లైనను సుఖము ధనము సంపదయును గలుగును. కుసుమఫలాదులచే వ్యాప్తములగు పొన్న, సంపెంగ, నాగకేసరము, శిరీష మీచెట్లను జూచినట్లైనను శోభనమగును. అనటి, రేగు, దాడిమ, నారంజి, దబ్బ, వీటిఫలములను జూచినట్లైన ముట్టినట్లైన వీటి కొమ్మలపై నెక్కినట్లైన పుష్పఫలములను గైకొనినట్లైన శోభనమగును.

ఏలకులు లవంగములు కర్పూరము జాజికాయ సువాసనగల వీటిని జూచిన వినిన మంగళమగును. జువ్వి మామేడు మఱ్ఱి వెలగ యీవృక్షములను మరియును పాలుగలిగిన వృక్షములను స్వప్నమందు జూచిన వాటిఫలములు దొరికినట్లైన దినినట్లయిన శుభమగును. బొండుమల్లియలు జాతీపుష్పములు మదనబాణములు నవమల్లికాపుష్పములు వీటిని జూచినను దొరికినట్లయినను శుభమగును. చెరుకు తమలపాకులు వీటినిజూచిన భక్షించిన హస్తగతమైన ధనధాన్యసిద్ధియగును.

అథా నిష్టఫలసూచక స్వప్నాన్యుచ్యంతే॥ నాభేరన్యత్రగాత్రే తృణతరుకుసుమోద్భవ స్స్నేహపానం క్రీడాయానోపభోగః ఖర మహిష సృగాల వ్యాళగృధ్రైశ్చ సత్వైః। స్నానంస్యాల్లేపనంవా కలుష జలమయైర్గోమయైస్స్నేహపంకైర్దంష్ట్రోదంత బాహుప్రపతన మథవానర్థశోకప్రదాతే॥ గీతక్రీడిత ఘోషిత గ్రహసిత ప్రేంఖోళితాచ్ఛేదితాదర్కేందు ధ్వజతారకానిపతనం స్రోతోవహాధోగమః। రజ్జుచ్ఛేదనితాప్రపాత జననీ గాత్రప్రవేశస్తథా స్వప్నేకాక విఘూర్ణ నంచశిరసి క్లేశాపహంయానర్థదం॥ శ్మశ్రుకేశ నఖచ్ఛేద్యః కల్పవా వానరీ వికృత నార్యుపాసనం। రక్తవస్త్రమనుజాంగ మర్దనం రోగమృత్యుభయశోక తాపదం॥ స్థలపశుమృగకోపైస్సంక్షయశ్చాండజానాం ప్లవనముదక రాశౌ వారివాహోత్సవోవా। సరసిజజతుభాండ క్రీడనం నర్తనంవా మలినవివసనత్వం చారుశోకప్రదాని॥ పుండ్రస్యనాశే సుహృదాంవియోగ శ్ఛేదశ్చ పాణ్యోశ్చ రుజావహశ్చ। ప్రాసాదవేశ్మాద్రి గుహావతార స్స్వప్నేషు నేష్టా ఇతి సంప్రదిష్టా॥ మిత్రావాప్తిస్స్యాద్ద్వికోశాసిలాభే వైశ్యోరాజా యోవదేత్తస్యనామ్నా। సర్వేకర్ణంనాసికాంవాప్రవిష్టైతచ్ఛేదస్యాద్వైపునశ్చానుబంధః॥ ఖరోష్ట్ర మహిషంవాపి వరాహంచాధిరోహతి। తత్రస్థస్తువిబుద్ధ్యేత శీఘ్రంమృత్యుమవాప్నుయాత్॥ చోరకృద్ధష్టభ వ్యాఘ్రకేశబంధశ్చ కర్షణం। మాహిషం వ్యాధికృత్స్వప్నే రాజపీడాభవా భవేత్॥ శుష్కంకంటకినం వృక్ష మేకాకీయో

ధిరోహతి। తతశ్శీఘ్రమవాప్నుయాత్॥ కేశాయస్యవిశీర్యంతె దంతాశ్చైవపతంతివై। ధనానాశో భవేత్తస్య పీడావాపి శరీరజాః॥ ఖరాదిభిర్యుక్తరథై ర్యాయాద్యాదక్షిణాముఖం। రక్తవస్త్రధరస్స్వప్నేరక్తమాల్యానులేపనం। కూపె పంకితతస్యాపి వ్యాధితోవాపి మృత్యుభాక్। అభిద్రవంతి యంస్వప్నే శృంగిణో దంష్ట్రిణో మృగాః। వానరోవావరాహోవా భవేద్రాజకులాద్భయం॥ అభ్యంజితస్సతైలేన పయసాపిఘృతేనవా। స్నేహేనవా తథాస్నేన వ్యాధిస్తస్యవినిర్దిశేత్॥ పీతాంబరధరానారీ పీతగంధానులేపనా। ఉపగూహతియంస్వప్నే నిందాతస్య వినిర్దిశేత్॥ ఏరండకింశుకజపాకరవీరమనర్థకృత్॥ దీర్ఘమేఘం మహావర్ష మన్నతౌ కలహప్రదం॥ తుంబికూశ్మాండ తక్కోల పటోల్యాది లతాఫలం। బృహత్యాదిఫలంస్వప్నే భిందాద్యాద్వంశశిశోర్మృతిః॥ దేవతాశ్చద్విజాగావోలింగినఃపితరస్తథా।యత్రనృత్యంతి గాయంతి రటంతిచ చరంతి చ। ఆస్ఫోటయంతి ధావంతి దేశస్తస్య వినశ్యతి॥ రవేర్ధ్వజస్యచంద్రస్య ప్రాసాదానాం వనస్పతేః। చైత్యప్రతిమయోః పాతస్స్వప్నే రాజవినాశనం॥ ఛింద్యాద్వనస్పతేశ్శాఖాం రాజవల్లభనాశనం॥ పాశబద్ధంగృహంద్రృష్ట్వా స్వప్నే గ్రామభయంభవేత్॥ గ్రామంస్వప్నే పాశబద్ధం తద్దేశాధిపతేర్భయం॥ అన్యాన్యప్యనుభుక్తాని కార్యోన్నేయానిపండితైః॥

ఇటుమీద ననిష్టఫలసూచక స్వప్నములను జెప్పుచున్నారము. నాభికంటె నితరశరీరమందు తృణము,వృక్షము, పుష్పము వీటివలనబుట్టినచమురు రాసికొనినట్లును వీనితాళ్లకట్టబడినట్లును గర్దభమహిషజంబుకసర్పములనెక్కిక్రీడించినట్లును గోమయము చమురుబురదవీటిచేకలుషమగుజలములో మునిగినట్లు ఇవివంటికిరాసినట్లైన దృష్టిభేదమైనట్లును దంతములు బాహువులుపడినట్లైన ననర్థమైన మరణమైన శోకమైనను గలుగును. గీతము క్రీడ యలంకారము నగవు దాటడము గలిగినట్లైన సూర్యచంద్రధ్వజతారకలు పడినట్లును ప్రవాహములో మునిగిపోయినట్లును పట్టినదారిడుదెగి క్షితియందుబడినట్లును తల్లిశరీరమందు ప్రవేశించినట్లును కాకధ్వని వినినట్లును అదితలనెక్కినట్లును స్వప్నమైన కష్టము రోగము ననర్థమును సంభవించును. ముఖరోమములు,కొప్పు,గోళ్లుమిగులబాధవైనట్లు, కోతిభంగిబరిస్ఫుతిగలస్త్రీని సేవించినట్లు,ఎఱ్ఱనిబట్టగట్టిన నరుడుశరీరమందు కొట్టినట్లు,స్వప్నమైన రోగమృత్యుభయశోకములగును. భూమియందు పశు మృగపక్షికోపముచే తనకు నాశమైనట్లును పక్షులనెక్కి యుదకముపైనితేలి యాడినట్లును వర్షమున దడిచినట్లును పద్మములు, లక్కపాత్రలను బ

ట్టిక్రీడించినట్లును నటించినట్లును మలినవస్త్రము గట్టినట్లును దిగంబరుడైనట్లు
నుస్వప్నమైన శోకమగును. బొట్టుతుడిచినటులైన మిత్రవియోగమగును. హస్త
ములు ఛేదించినటులైన రోగమగును. మేడలు, యిళ్లు, పర్వతములు, గుహలు,
వీటివల్లనుండి దిగువకుజారినట్లు స్వప్నమైన యనిష్టఫలమగును. వరలేనికత్తిదొరి
కినటులైన మిత్రవియోగమగును. సర్పము కర్ణమందైన నాసికయందైనప్రవేశిం
చినట్లు స్వప్నమైనవానికి ఛేదమగును. గాడిద లొట్టిపిట పోతుపంది వీటినెక్కి
దిగకుండ మేల్కొనినవానికి శీఘ్రముగ మృత్యువగును. చోరులు కోపముగల వృ
షభములు వ్యాఘ్రములు మహిషములు వీటిచే బాధితుడై కేశాకర్షణమైనటు
లైన వ్యాధియైన రాజపీడయైన యగును. ముళ్లుగలిగిశుష్కమగువృక్షమునేకా
కిగానెక్కి దిగకుండ మేల్కొనిన శీఘ్రముగ వానికి మృత్యువగును. కేశములూ
డినట్లును దంతములూడిపడినట్లును స్వప్నమైన ధనహానియుశరీరపీడయునగును.
గాడ్దెలబూన్చినట్టి యరదమెక్కి దక్షిణాభిముఖముగ జనినటులైననురక్తవస్త్ర
మాల్యాను లేపనుడై కూపమందుబడి పంకిలాంగుడైనటులైనను వ్యాధితుడైన
మృతుడైనయగును. కొమ్ములు కోరలుగల మృగములైన వానరులైన పందులైన
యెదిరించి పీడించినటులైన రాజభీతిగలుగును. తైలము, ఉదకము, నేయి మరి
యేదియయిన చమురుచే నన్నముచే తలయంటికొనినట్లు స్వప్నమైన వ్యాధి
కలుగును. పీతాంబరగంధానులేపనయగు నారి కౌగలించినటులైన నిందయగు
ను. ఆముదము, నోదుగ, మందారము, గన్నేరు, వీటినిజూచినటులైన యనర్థ
మగును. పెద్దమేఘమునకాలమందగు నధికవర్షమును, అనప, గుమ్మడి, పుచ్చ, పొ
ట్ల మొదలగు తీవలకాయలను వాకుడుములగ మొదలగువాటికాయలను స్వప్న
మందుజూచినవంశకరుడగుశిశువుప్పుతుడగును. దేవతలు బ్రాహ్మణులు గోవులు
లింగధారులు పితృదేవతలెచట నటించుచు పాడుచు ధ్వనిజేయుచు మల్లజరచు
చు పరుగెత్తుచు సంచరింతురా దేశమునశించును.

బ్రాహ్మణుడు చంద్రుడు మేడ వనస్పతి రచ్చచెట్లు దేవతాప్రతిమలు బ
డినట్లు స్వప్నమైన రాజనాశనమగును. వనస్పతిశాఖను ఛేదించినటులైన రాజ
వల్లభుడునశించును. త్రాడుచేగట్టబడిన గృహమునుబూచిన గ్రామమునకుభయ
మగును. గ్రామము పాశబద్ధమగునటుల జూచిన దేశాధిపతికి భయమగును. మిగి
లినకొన్నియనుభూతములగువాటిని గ్రంథముచేపండితులు పోల్చదగియుందురు.

అథ శాంతివిధిర్వ్యాఖ్యాయతే॥ స్నాత్వాతిలాన్నవాసోగాదద్యాత్త్రిస్తే
తవాగ్యతః। సుస్వప్నంబహుళ్ణోబ్రూయా ద్దుస్వప్నంగోపయేన్నరః॥ దుస్వప్నం

శ్రావమేద్వాచాపశ్యేద్యద్వావ్రనస్స్వపేత్॥ఉపోష్య పాయసంకృత్వా రాత్రిసూ
క్తేనప్రత్యృచం। హుత్వాశేషంతతోశ్నీయాదన్యాన్నేనద్విజాశనం।జపేద్వాణ్ణా
తవేదస్యశతమైంద్రద్వయంతువా॥నోర్ధ్వం స్వప్యాచ్ఛోభనే స్వప్నదృష్టే పశ్చా
ద్దృష్టేయస్సుపాకంవిధత్తే। శంసన్నేష్టం తచ్చసాధుద్విజేభ్యస్తైరాశీర్భిః పూజ
యేయుర్నరేంద్రాః॥ భూపపుత్రస్యస్నపనంచాన్యకథనం గంగాభిషేకోజపవర్ణం
తిస్వచ్ఛజలాభిషేచనమతిపావిత్రస్తరాంస్వస్థధీః। విప్రేభ్యశ్చతిలాన్నహేమమణిసు
మైఃపూజాయథాశక్తితః పుణ్యాభారతకీర్తనంచకథితం దుస్స్వప్నవిచ్ఛిత్తయే॥
గంగాభిషేకోగంగాజలధారిణాం। అథవాశుద్ధజలేనస్నాత్వాదానానికుర్యాత్॥
వినాయకఃకర్మవిఘ్నసిద్ధ్యర్థంవినియోజితః। గణానామాధిపత్యేన రుద్రేణబ్రహ్మ
ణాతథేతియాజ్ఞవల్క్యః॥ ఏవంవినాయకస్యాధికారముక్త్వా జ్ఞానకహేతుప్రద
ర్శనార్థమాహసఏవ॥ తేనోపసృష్టోయస్తస్య లక్షణానినిబోధత। స్వప్నేవగాహ
తేత్యర్థంజలంముండాంశ్చ పశ్యతి। కాషాయవాససశ్చైవక్రవ్యాదాంశ్చాధిరో
హతి। అంత్యజైర్గర్దభైరుష్ట్రైస్సహైకత్రావతిష్ఠతి। వ్రజన్నపితథాత్మానం మన్య
తేనుగతంపరైః॥ విమనావిఫలారంభ స్సంసీదత్యనిమిత్తతః। తేనోపసృష్టో లభ
తేనరాజ్యం రాజనందనః। కుమారీనచభర్తారమపత్యంగర్భమంగనా। ఆచార్య
త్వం శ్రోత్రియశ్చనశిష్యోధ్యయనంతథా। వణిగ్లాభం నచాప్నోతి కృషించాపికృ
షీవలః॥ స్నపనంతస్య కర్తవ్యం పుణ్యేహ్ని విధిపూర్వకం। గౌరసర్షప కల్కే
నసాజ్యేనోత్సాదితస్యచ। సర్వౌషధైస్సర్వగంధైర్విలిప్తశిరసస్తథా। భద్రాస
నోపవిష్టస్య స్వస్తివాచ్యాద్విజాశ్శుభాః। అశ్వస్థానాద్గజస్థానాద్వల్మీకాత్సంగ
మాద్ధ్రదాత్। మృత్తికాం రోచనాం గంధాన్గుగ్గులుంచాప్సు నిక్షిపేత్। యాఆ
హృతాహ్యేకవర్ణైశ్చతుర్భిః కలశైర్హ్రదాత్।చర్మణ్యానడుహేరక్తేస్థాప్యం
భద్రాసనంతతః॥ సహస్రాక్షం శతధారమృషిభిః పావనంకృతం। తేనత్వామభి
షించామి పావమాన్యఃపునంతుతే। భగంతేవరుణోరాజా భగం సూర్యో బృ
హస్పతిః। భగమింద్రశ్చవాయుశ్చ భగంసప్తర్షయో దదుః। యత్తేకేశేషుదౌర్భా
గ్యం సీమంతేయశ్చమూర్ధని। లలాటే కర్ణయోరక్ష్ణోరాపస్తద్ఘ్నంతు సర్వదా।
స్నాతస్యసార్షపంతైలం స్రువేణౌదుంబరేణతు॥ జుహుయాన్మూర్ధనికుశాన్సవ్యే
నపరిగృహ్యతు।మితశ్చసంమితశ్చైవతథాశాలకటంకటౌ।కూష్మాండోరాజపుత్ర
శ్చేత్యన్తేస్వాహాసమన్వితైః।నామభిర్బలిమన్త్రైశ్చనమస్కారసమన్వితైః।దద్యాచ్చ
తుష్పథేశూర్పేకుశానాస్తీర్యసర్వతః। కృతాకృతాంస్తండులాంశ్చ పలలౌదనమే

వచనాత్సర్వకామాంస్తథావామాస్తాంస మేతౌ తదేవతు॥ పుష్పంచిత్రంసుగంధం
చాసురాంచత్రివిధామపి। మూలకంపూరికాపూపాం స్తథైవోండ్రేరకాన్సజః॥ద
ధ్యన్నంపాయసంచైవ గుడపిష్టంసమోదకం। ఏతాంత్సర్వాంత్సమాహృత్యభూ
మౌకృత్వా తతశ్చరః। వినాయకస్యజననీ ముపతిష్ఠేత్తతోంబికాం। దూర్వాస
ర్షపపుష్పాణాం దత్వార్ఘ్యంపూర్ణమంజలిం। రూపం దేహియశోదేహిభగంభ
వతిదేహిమే। పుత్రాన్దేహిధనందేహిసర్వాన్కామాంశ్చదేహిమే। తతశ్శుక్లాం
బరధరశ్శుక్లమాల్యానులేపనః॥బ్రాహ్మణాన్భోజయేద్దద్యాద్వస్త్రయుగ్మంగురో
రపి। ఏవంవినాయకంపూజ్యగ్రహాంశ్చైవవిధానతః। కర్మణాంఫలమాప్నోతిశ్రి
యమాప్నోత్యనుత్తమామితి॥

యోమేరాజన్యజ్ఞాతివా సఖావాస్వప్నే భయంభీరవేమహ్యమాహ। స్తే
నోవాయోదిప్సతినోవృకోవాత్వం తస్మాద్వరుణ పాహ్యస్మానితిఋచా సూర్యో
పస్థానే దుస్వప్ననాశః॥ అథ స్వప్నస్యనిర్వేదేభుంజతశ్చరేవతః। ఉభాతా బస్రీ
రస్యతణతి ఋగ్జపాద్వా। యద్వా శ్రీమహాభారతభగవద్గీతాస్తవరాజానుస్మృ
తి గజేంద్రమోక్షశ్రీమద్రామాయణాదిపాఠోవా దుస్వప్న నాశకః॥ తదుక్తం
శ్రీమహాభారతే॥ భజంతం గజరాజాన మవదన్మధుసూదనః। యేమాం త్వాం
చ నరశ్చైవ గ్రహస్యచవిదారణం। గుల్మకీచక వేణూనాం రూపంచైవసమా
శ్రితం। అశ్వత్థం భాస్కరంగంగాం నైమిశారణ్యపుష్కరం। ప్రయాగంబ్రహ్మ
తీర్థంచ దండకారణ్యమేవచ। పురాణం రామచరితం భారతాఖ్యానముత్తమం।
విభూతించ కురుక్షేత్రం గరుడం మేరుపర్వతం। రూపంకాంచనగుల్మానాం రూ
పంమేరోస్సుతస్యచ। యేస్మరిష్యంతిమనుజాః ప్రయతాస్థిరబుద్ధయః॥దుస్వప్నో
నశ్యతే తేషాం సుస్వప్నశ్చభవిష్యతీతి॥

శ్రీవంతులూరి నారాయణ గజపతి రాజవిరచితాథస్మ్యా। మునిభావబో
ధినీయంవితనోతు పరాంముదంసదావిదుషాం॥

అసూయా మతివాచాలా హరిష్యంతీతిశంకయా। సదుక్తిరత్నహారస్య
మంజూషైసా మయాకృతా॥

ఇతిశ్రీమదశేషస్తుతిపాత్రవిశ్వామిత్రగోత్ర ధనంజయసగోత్ర సుంత్రక్ష
వ్రతిస్ఛత్రకులపవిత్ర శ్రీదంతులూరి నారాయణరాజపుత్రేణారుంధతీసమాన పా
తివ్రత్యాద్యగణిత సుగుణమణినికురుంబ శ్రీబుచ్చివేంకయాంబా గర్భశుక్తి ము
క్తిరత్నేన శ్రీనారాయణ గజపతిరాజస్యేవ విరచితాయాం మునిభావబోధిన్యా
మాచారకాండే స్మిన్నాహ్నికోనామ ప్రథమోధ్యాయః॥

ఇటుపైని శాంతివిధిని జెప్పుచున్నారము- స్నానముజేసి తిలలు అన్నము గోవులు వస్త్రములు వీటినిదానమొనర్చి వాక్కుయుతుడై యుండవలెను. సుస్వప్నమును బహుగా జెప్పవచ్చును. దుస్స్వప్నముదాచవలయును. దుస్స్వప్నము వినిపించినటులయిన మరల నిద్రించిన నగుస్స్వప్నముచే నగుఫలమును దెలియదగును. ఉపవాసము చేసి పాయసాన్నమును రాత్రిసూక్తమంత్రములచే హోమమును జేసి యాశేషమును దానుభుజించి పృథక్పాకముచే బ్రాహ్మణభోజనమును జేయించవలయును. జాతవేదమంత్రమైన నైంద్రమంత్రద్వయమైన నూరుమార్లు జపించియటుపైని పఠించవలయును. మరలసుస్వప్నమై మంచిఫలమగును. ఇష్టమగుదాని జెప్పిసాధులగు బ్రాహ్మణులచే రాజులాశీర్వచనమొందవలయును.

రాజుస్వప్నమైన నితరులకు జెప్పక గంగాభిషేకమైన స్వచ్ఛజలస్నానమైన జేసి ప్రాతఃకాలమున శాంతిపఠనమొనర్చి స్వస్థబుద్ధియై బ్రాహ్మణులకు తిలలన్నము సువర్ణమునిచ్చి పుష్పములచే యథాశక్తిగ బూజించి భారతశ్రవణమును జేసిన దుస్స్వప్ననివర్తియగును. గంగాభిషేకమనగా గంగ జలమునుజల్లుకొనుట. అది సంభవించకుండిన శుద్ధజలమందు స్నానమొనర్చవలెను.

